శ్రీః

వైదిక ఛందఃశాస్త్రము

(పిఙ్గల ఛందఃసూత్రవృత్తి ఆంధ్ర టీకా)

ఛందోవిశేషానుబంధ సమేతము

గ్రంథకర్త

పొన్నాడ కోటేశ్వరశర్మ

808.1
కొటే - - వైది
70064

శ్రీ వేదభారతి

హైదరాబాదు - 500 038.

శ్రీః

వైదిక ఛందఃశాస్త్రము

(పిఙ్గల ఛందఃసూత్రవృత్తి ఆంధ్ర టీకా)

ఛందోవిశేషానుబంధ సమేతము

గ్రంథకర్త

పాన్నాద కోటేశ్వరశర్మ

శ్రీ వేదభారతి

హైదరాబాదు - 500 038.

సర్వహక్కులు గ్రంథకర్తవి

ప్రథమ ముద్రణ 2000

500 ప్రతులు

డెమీ 1/8

వెల రూ.150/-

C-6120

808.1

గ్రంథకర్త/సంపాదకుడు :-

పొన్నాడ కోటేశ్వర శర్మ

20-107, దయానంద నగర్,

మల్కాజ్‌గిరి, హైదరాబాదు - 500 047.

ఫోను నం. 705 4894

శ్రీ ఆమంచర్ల రామమూర్తి మెమోరియల్ సొసైటీ వారి ద్రవ్య సహాయంతో ఈ గ్రంథము ముద్రించి ప్రచురించడమైనది.

గ్రంథములు దొరుకుచోట్లు - 1) గ్రంథకర్త 2) ప్రచురణ కర్తలు

ప్రచురణ కర్తలు :

శ్రీ వేదభారతి

H.No. H-34, మధురానగర్,

హైదరాబాదు - 500 038.

దీప్తి కంప్యూటర్స్

గాంధీనగర్, హైదరాబాదు - 500 080.

ACN 70064

500 044.

కీ. శే. ఆమంచర్ల కృష్ణమూర్తి గారు, B.Sc., LL.M., Advocate

జననము 30.7.1937 దివంగమునము 20.3.2000.

ఘుల్లెలో వీరు 6000 నియోగులలో కౌశిక గోత్రమునందు జన్మించిరి. వీరి జనకులు రామమూర్తి గారు. కీ.శే. రామమూర్తి గారు చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (ఆం.ప్ర.) పదవిని నిర్వహించిరి. తల్లి లక్ష్మీనరసమాంబ గారు, కృష్ణ మూర్తి గారి విద్యాభ్యాసము గుంటూరులో జరిగెను. 1960 సం.లో. బి. ఎల్. లోను, 1962 లో ఎల్ఎల్.ఎమ్, లోను ఉత్తీర్ణులై సుమారు 38 సంవత్సరములు న్యాయవాది ప్రాక్టీసు చేసిరి. ఆలిండియా చేంబర్ ఆఫ్ కామర్స్ లో మెంబరుగా నుండిరి. అనేక విద్యా, సాంస్కృతిక సంస్థలలో క్రియాశీల సభ్యుడుగా పాల్గొనుచూ ఉదారముగా ధనసహాయమునందించుచుండిరి.

వీరు న్యాయశాస్త్రము మీదను, లా ప్రాక్టీస్ మీదను ఉపన్యాసములను ఇచ్చెడివారు.

శ్రీమద్భాగవతమును, భారతమును క్షుణ్ణముగా నధ్యయనము చేసిరి. భారతములో సర్వధర్మములు చెప్పబడుట చేత దాని యందు ఎక్కువ మక్కువ. ధర్మస్వరూపమును ధర్మసూక్ష్మములను గూర్చి ప్రశ్నించుటయును, ఎట్టిపరిస్థితులలోనైనను ధర్మమును విచారించి స్వయం నిర్ణయము చేయుటయును, ఆదర్శము పెట్టుకునే ఏపని అయినను చేయుటయును, ఎవరైనా సరే ధర్మ విషయంలో తప్పుగా వాదిస్తే దానిని ఖండించి తన స్వతంత్రనిర్ణయము స్థాపించుటయును వీరి నిత్యకృత్యము.

తనకు విద్యాభిలాషయుండుటయేగాక విద్యార్థులకు ధనసహాయము చేయుచు విద్యాభివృద్ధికి తోడ్పడిరి, శృంగేరి శ్రీవిరూపాక్ష పీఠ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ రామానంద భారతీ తీర్థుల వారి ద్వారా త్రిపురసుందరీ పర్యంతము దీక్షామంత్రోపదేశము గాంచి ఉపాసనా పరులై వదాన్యులై పుణ్యమూర్తు లై జీవించిన కృష్ణమూర్తి గారిని ఛాయా చిత్రములో చూచినను మనము ధన్యులమే.

విదేశములలో నుండిన వీరి సోదరులు ఇచటికి వచ్చి ఈయనకు ఉత్తమలోకము గలిగించి ధన్యులైరి.

శ్రీ. కృష్ణమూర్తి గారు " శ్రీ ఆమంచర్ల రామమూర్తి మెమోరియల్ సొసైటీ " ని ఏర్పరచి విరాళములిచ్చుచుండిరి. ఈ గ్రంథ ముద్రణము ఇట్టి ధనసహాయముతో సాధ్యపడినది. ఆ జన్మబ్రహ్మచారిగా నుండి పోయిన ఈయన పేరును కారుణ్యపితృ తర్పణము పట్టిక చివర చేర్చుకొని, భీష్మ తర్పణం చేసినట్లు చేయుచు మనము ఋణము తీర్చుకొనదగు నని పించుచున్నది.

ఓమ్

మంగలాచరణమ్

శ్రీ విశ్వనాథగురుపఞ్చకమ్

శ్రీ విశ్వనాథ గురురాణ్మహనీయమూర్తిః
యస్తైత్తిరీయ జయదుందుభినాదకీర్తిః।
యోఽధ్యాపనే పరమకారుణిక స్వభావః
మేనిత్య కర్మసు గురుస్మరణే విభాతు॥

తం జన్మచక్ర సువిచారణ కార్యదక్షం
చాధ్యాపనే చ గణితే యుగపత్ప్రవృత్తిమ్।
అష్టావధానవిధబోధనసావధానం
శ్రీ విశ్వనాథ ఘనపాఠినమాశ్రయేఽహమ్॥

స ప్రాతిశాఖ్యగతసూత్ర విలోడనేన
వ్యాసోక్త లక్షణ విశిష్ట మృదుస్వనేన।
ఆమ్నాయ కల్పతరుపక్వ ఫలైరసాలైః
శ్రీ శంకరాఖ్యమఠకీరగణం బిభర్తి॥

శ్రీవిశ్వనాథ ముఖవారిజఘోషితాభిః
పఞ్చాశతాం పదఘనక్రమభాషితాభిః।
త్రిశ్శ్రావణేన జడశిల్పఘటామృదంగాః
కణ్ఠస్థితేన యజుషా ప్రవదన్తి చిత్రమ్॥

శ్రీ విశ్వనాథ పదపఙ్కజ బంభరేణ
వేదాగ్రకోశమకరన్ద సుతర్పితేన।
కోటేశ్వరేణ కృత పద్య సుపఞ్చకేన
ప్రీతో దదాతు నిగమ స్థిత సర్వవిద్యామ్॥

॥దైవస్తుతిః॥

కం॥ గణపతికి, వేదవాఙ్మయు। గణపతికి తమోవినాశ గణపతికి మహో।
గణపతికి సకల ఛందో గణపతికి బృహస్పతిసమగణపతికి నతుల్॥

శ్లో॥ సర్వపుణ్యాహ కార్యేషు వేద పారాయణేషు చ।
యం వదంతి స్వరం పూర్వం తం వచ్మి ప్రణవం ధ్రువమ్॥

శ్లో॥ ఛందసాం మాతరం వందే వేదవేదాంగ గోచరామ్।
ఋషిదైవ స్వర ఛందోవర్ణ గోత్ర విరాజితామ్॥

శ్లో॥ సచ్ఛోర్ధర్చశ్చానవానం[1], వ్యాహృతీభిశ్చ యాం బ్రువన్।
బ్రహ్మయజ్ఞాంశ్చాచరన్తి, తాం గాయత్రీం నమామ్యహమ్॥

శ్లో॥ ఋగ్వేదాధిపతిం గురుం సురవరం, శుక్రం యజుర్వేదపం
సామాధీశముముం ధరాసుతనయం[2], సౌమ్యం బుధం సుందరం
అథర్వాంగిరసోఽధిపం; ప్రణమతాం వేదాస్పదం మందగం[3]
సంస్మృత్వా ప్రణమామి భక్తిసహితం, వేదాధిపాః పాన్తుమామ్॥

॥ఋషిస్తుతిః॥

శ్లో॥ కశ్యపోఽత్రిర్భరద్వాజో, విశ్వామిత్రశ్చ గౌతమః।
జమదగ్నిర్వసిష్ఠశ్చ, సప్తర్షీన్సంస్మరామ్యహమ్॥

శ్లో॥ ప్రజాపత్యాదికాణ్డర్షీన్, సంహితీర్దేవతాభిధాన్।
హవ్యవాహం స్వయంభువం వారుణాన్ సదసస్పతిమ్॥

శ్లో॥ ఛందర్షీన్ ఛందసాంగోత్రకారాన్ ఛందోఽధి దేవతాః।
స్వరవర్ణాంశ్చ తాన్ సర్వాన్ మనసాపూజయామ్యహమ్॥

శ్లో॥ పాణినిం లగధం యాస్కం పిఙ్గలం కల్పశిక్షకాన్।
శౌనకం జైమినిం చైవ నారదాదీన్నమామ్యహమ్॥

సూచన:- 1. పాదములుగను, అర్థ ఋక్కులుగను, అనవానం అంటే మధ్య అవసానం లేకుండా మొత్తముగను, 2. ధరా -సుతనయః అంటే అంగారకుడు, (నరకుడు

మంచివాడు గాదుగదా!) 3. శనికి, వేదాప్రద స్వభావుడని పేరుగలదు.

॥ఆపస్తంబస్తుతిః॥

శా॥ ఆపస్తంబమునీంద్ర సంగ్రథితమై యాంధ్రప్రదేశాదిగా
వ్యాపింపన్నిల సాళ్వాసులును సర్వ ద్రావిడ స్థలీ విధి
ఖ్యాపప్రౌఢ మటంచు చెప్పుకొనగా యజ్ఞక్రియా బోధకం
బై పారమ్యము గాంచెనో ఎవని సూత్రౌఘంబు వర్ధిల్లె నా
యాపస్తంబుని పాదపద్మముల మాహాత్మ్యంబు జింతించెదన్.

ఉ॥ ముప్పదిరెండు ప్రశ్నములు ముప్పుల గూర్పగ శ్రౌతసూత్రముల్
చెప్పెడి ధర్మసూత్రములు, శుల్బము, గృహ్యము, సర్వధర్మముల్
చెప్పిన వేదవేత్త, పరిశేషము లేకయె పారిభాషికం
బొప్పగ గూర్చె, నాతనికి నొద్దిక మ్రొక్కెద కల్పకర్తకున్.

కం॥ పాపములు ప్రత్యవాయము
లోపములను తీర్చుకో సులోచనమనగా
నోపెడు స్మృతిరచియించిన
యాపస్తంబర్షి కరుణ యలరెడు గాతన్.

ఆంధ్ర భాష

ఉ॥ బమ్మెర పోతనార్యకృత భాగవతంబు బఠింపవచ్చు, లే
కిమ్మహి త్యాగరాజకృతులీప్సిత భేషల గ్రోలవచ్చు గా,
కమ్మని భారతంబనెడు గారెల దిన్పన జేసిపెట్టె రా
రమ్మని నేర్పరే తెలుగు; వ్రాయుడె పింగళ ఛందమిందులో-

ఉ॥ అందరు వేదవాణి, తన యర్థము భద్రముగా ధరించు నే
కొందలు పుణ్యమూర్తులకొ కూర్పగ యజ్ఞఫలంబు, లందుచే
నిందు షడంగ శాస్త్రముల నెన్నిక గాంచిన పింగళోక్తమీ
ఛందము వేదపాదముల పందముఁజెప్పు; పఠించి చూడరే!

విషయసూచి

మంగళాచరణమ్

విశ్వనాథ గురుపఞ్చకమ్

దైవస్తుతిః

ఋషిస్తుతిః

ఆపస్తంబస్తుతిః

ఆంధ్రభాష ప్రశంస

సంక్షేప చిహ్నముల వివరణములు I

అభిప్రాయములు III

అవ్వధ్యాయము వ్యవృందము III

బ్రా॥శ్రీ॥ రే. సూర్యప్రకాశ శాస్త్రి గారు వ్రాయుచున్నారు VII

శ్రీ RVSS అవధానులు గారు వ్రాయుచున్నారు XII

అవతారిక XIV

ఉపోద్ఘాతము XXIX

వంశోత్కర్ష LXII

అథాఽతో వేద సంరక్షా LXIX

అభివందనములు LXX

పిఙ్గలచ్ఛన్దఃసూత్రమ్ 1

(సమగ్రమూల పాఠము)

పరిచ్ఛేదములలో సూత్ర సంఖ్య 7

ముద్రిత పాఠములలో ఎక్కువ తక్కువలు 7

పిఙ్గలచ్ఛన్దఃసూత్రమ్ 13

(మూలము - భట్టహలాయుధ వృత్తి - తెలుగు టీక)

షడ్వింశతిచ్ఛందాంసి 90

అనుబంధములు 91

A0 - పిఙ్గళ ఛందఃసూత్రముల అకారాద్యనుక్రమణిక 91

A1 - అక్షర ఛందోదాహరణములు 100

అమసాన A2 - ఆర్య ఛందస్సులు 118

A2 - 00 ఆర్ష అనుక్రమణిక 118

A2 - 100 ఆర్ష పాదఛందస్సుల మరికొన్ని ఉదాహరణములు 131

A2 - 200 ప్రగాథ ఛందస్సులు 141

A2 - 300 ప్రగాథములు - సామవేద సంహితలో 144

A2 - 400 ప్రగాథ విషయ చర్చకు - ఋక్సంప్రదాయ నిర్వచనములు 152

A3 - ప్రాగ్గాయత్రీ ఛందస్సుల విశేషములు 168

A4 - న్యూనాధిక ఛందస్సులు 171

A5 - వ్యాకరణ విశేషణములు - నిర్వచనములు 184

A6 - ఛందస్సుల బీజగణిత సూత్రములు 193

A7 - ఛందస్సుల వర్గీకరణము 196

A8 - స్వాధ్యాయము - వైదిక ఛందఃశాస్త్రము 200

A9 - వేదములందు ఛందఃప్రశంసలు 210

A10 - ఋషిదేవతా ఛందః సంబంధములు 225

A11 - ఛందశ్చక్రములు 243

A12 - ఛందోవర్ణవిచారము 248

A13 - స్వర విచారము 250

A14 - సందిగ్ధ ఛందోనిర్ణయానికి - శౌనకోక్త పద్ధతి 275

A15 - గణవృత్తా విర్భావము 289

A16 - గద్యపద్య సమన్వయము 300

A17 - బృహద్వృత్తము 313

A18 - సప్తసంఖ్యా 318

A19 - అవాస్తవిక ఛందస్సులు 327

A20 - ఛందోవాఙ్మయ పూజా విధానమ్ 349

A21 - ఋగ్వేద ఛందస్సులపై పాశ్చాత్య పరిశోధన 369

A22 - గ్రంథాంతరముల సూచి 391

A23 - మంత్రోదాహరణ సూచి 395

ఆదర్శ ప్రశ్నపత్రము 409

పట్టికలు - చక్రములు - రేఖా పటములు

సంక్షేప విన్యాసముల వివరణములు		I
అధ్యాయ పరిచ్ఛేద సంబంధము		XLII
పరిచ్ఛేదములో సూత్రసంఖ్య		7
ముద్రిత పాఠములలోనెక్కువ తక్కువలు		7
గణములు		14
గణచక్రము		21
ప్రథమ సప్తక చక్రము		31
షడ్వింశతిచ్ఛందాంసి		90
పింగళ సూత్రముల అకారాద్యను క్రమణిక	A0	91
అక్షర ఛందోదాహరణములు	A1	100
ఆర్ష ఛందస్సుల అనుక్రమణిక	A2-00	118
ఆర్షపాద ఛందస్సుల మరికొన్ని ఉదాహరణములు	A2-100	131
ఋగ్వేద ప్రాతిశాఖ్యలో శౌనకుడు వ్యాఖ్యానంలో ఉవటుడు		
ప్రగాథములకు ఇచ్చిన ఉదాహరణములు	A2-201	142
ప్రగాథములు సామవేద సంహితలో	A2-300	144
ప్రగాథ విషయ చర్చకు ఋక్సంప్రదాయ నిర్వచనములు	A2-400	152
ప్రగాథములలో ముఖ్యభేదములు	A2-425	154
ప్రాగ్గాయత్రుల నామధేయములు / నామాంతరములు	A3-001	168
ప్రాగ్గాయత్రి పంచకము	A4-010	171
ప్రాగ్గాయత్రి న్యూనఛందస్సులు 1-20	A4-015	172
న్యూనాధిక ఛందశ్చక్రము 21-106	A4-020	173-177
గాయత్రి అక్షరఛందస్సులలో భేదములు	A4-051	182
ద్వితీయ సప్తకము	A6-04	195
వాఙ్మయము వైదిక / లౌకికము	A7-03	198
	A7-04	199
నైరుక్తకాభిప్రాయ చక్రము	A10-03	229

న్యాసాధికాదులకు దేవతలు	A10-07	233
ఛందస్సుల ఋషిదేవతా స్వరములు	A10-11	241
ఛందశ్శ్రుక్రమములు	A11-	244
		247
౧. పింగళ సూత్ర ప్రకారము		
౨. ఋ. ప్రా. ప్రకారము		
౩. ఉప. ని. సూ. ప్రకారము		
౪. శు. యు. ప్రకారము		
౫. శేషవిషయములు.		
ఏకవింశతి ఛందస్సుల స్వరక్రమము	A13-01	250
స్వరక్రమ వ్యత్యాసము	A13-02	251
సామస్వరము	A13-05	256
స్వరవిజ్ఞాన చక్రము	A13-07	259
ఋగ్విరామముల సూచనా పద్ధతి	A14-10	285
అష్టగణలక్షణ చక్రము	A15-01	287
		288
గణగుణ చక్రము	A15-03	291
ఛందస్సులకు లౌకిక వృత్తోదాహరణములు	A15-06	293
ఋగ్వేదములో వృత్తోదాహరణములు	A15-07	295
		296
దర్శనములందు వృత్తములు	A15-08	297
లౌకిక ఛందసాముత్పత్తిః	A15-10	298
వృత్త గన్ధి గద్య	A16-11	307
ముక్తక గద్య	A16-12	308
బృహద్వృత్త ప్రత్యయములు	A17-05	315
		316
సప్త సంఖ్యా	A18-0	318
నమస్తే అనువాకము	A19-03	329

రుద్రాభిషేకము ప్రయోగంలో శ్రీరుద్రనమకమనబడు		
నమకాధ్యాయవివరణము-	A19-04	331
నమస్తే అనువాకానికి చూపదగు శు. య. మంత్రములు	A19-07	336
మన్త్రోదాహరణములు	A19-09	339
గ్రంథోదాహరణములు	A19-10	344
ఛందోవాఙ్మయ పీఠము	A20-	348
పరిభాష	A21-04	373
గణములకు ఇంగ్లీషు	A21-05	375
గ్రంథాంతరముల సూచి	A22-	391
భాష-లిపి పట్టిక	A22-	394
మన్త్రోదాహరణ సూచి	A23-	395-408

సంక్షేపణ చిహ్నముల వివరణములు

సూచన: పింగళ సూత్ర సంఖ్యా నిర్దేశము నిర్ణయ సాగర్ ప్రెస్ వారి మూలము ప్రకారము పరిచ్ఛేద సంఖ్య - సూత్ర సంఖ్య ఇవ్వబడినది. 'పి.సూ.' అను సంకేతము లేనిది యీ గ్రంథ సూత్ర నిర్దేశమే, ఉదా: (4-5)., అధ్యాయము సూత్రము తెలుగు అంకెలలో ౪-౦౫ తోను చూపబడినవి.

అ	అష్టకము
అ	అ- తరువాతిది అధ్యాయము
అను	అనువాకము
అథ	అథర్వ వేద సంహితా
అ.వే	,,
అ.లోపం	ఉ,(వివృతి మన్త్రములో)
ఆ.లోపం	ఉఉ
అ.పా.	అపపాఠము
ఆ.వి.స.	ఆర్ష విజ్ఞాన సర్వస్వము
ఋ.ప్రా.	ఋగ్వేద ప్రాతిశాఖ్యము
ఛ.మీ	వైదిక ఛందో మీమాంస
తై.ఉ.	తైత్తిరీయోపనిషత్
తై.ప్రా.	తైత్తిరీయ ప్రాతిశాఖ్యము
తై.బ్రా.	తైత్తిరీయ బ్రాహ్మణము
తై.ఆ.	తైత్తిరీయ ఆరణ్యకమ్
తై.సం.	తైత్తిరీయ సంహితా
నిరు.	నిరుక్తము- యాస్కునిది
పా.శి.	పాణినీయ శిక్షా
ప.	పనస
పం.	పంచాశత్తు
పాఠా.	పాఠాన్తరం
పా.సూ.	పాణినీయ వ్యాకరణ సూత్రము
పి.సూ.	పింగళ సూత్రమ్
౪ - ౫	4వ అధ్యాయము 5వ సూత్రము
4-5	4వ పరిచ్ఛేదము 5వ సూత్రము (ఈ గ్రంథ ప్రకారము)
ప్ర.	ప్ర పాఠకము, ప్రశ్న
మీ.	జైమినీయ మీమాంసా
మం.	మండలం (ఋగ్వేదంలో)
సూ.	సూక్తము
మం.	మంత్రము
ప్రాగ్గా.	ప్రాగ్గాయత్రీ పంచకం
ఋ.	ఋగ్వేదసంహితా

శు.య.	శుక్ల యజుర్వేదీయా సంహితా
మా.సం.	శుక్ల మాధ్యందినీయా సంహితా
కా.సం.	కాణ్వ సంహితా
యా.ప్ర.	యాదవప్రకాశకృత పింగళచ్ఛందో విచితి భాష్యము
వృ.ర.	వృత్తరత్నాకరం
గు	గురువు
U	గురువు
ల	లఘువు
I	లఘువు
ర్షీ	ఆర్షీ ఛందస్సు అక్షర సంఖ్య
ర్చీ	ఆర్చీ ఛందస్సు అక్షర సంఖ్య
ఆ	ఆసురీ ఛందస్సు అక్షర సంఖ్య
దై	దైవీ ఛందస్సు అక్షర సంఖ్య
ప్రా	ప్రాజాపత్యా ఛందస్సు అక్షర సంఖ్య
మ్నీ	సామ్నీ ఛందస్సు అక్షర సంఖ్య
యా	యాజుషీ ఛందస్సు అక్షర సంఖ్య
హ్మా	బ్రాహ్మీ ఛందస్సు అక్షర సంఖ్య
ఋ.స.	ఋక్సర్వాను క్రమణీ
ఋ.అ.	ఋగ్వేదానుక్రమణీ వేంకట మాధవ వ్యాఖ్యా సమేతా
ఛం.అ.	అందులోనే 6 అధ్యా
కా.ఋ.అ.	కాత్యాయనీయా ఋక్సర్వానుక్రమణీ
గాం.వే.	గాంధర్వ వేదః, శార్ఙ్గ దేవకృత సంగీత రత్నాకరం
వే.మీ.	వేదిక్ మీటర్ ఇన్ ఇట్స్ హిస్టారికల్ డెవలప్‌మెంట్
నా.శి.	నారదీయ శిక్షా
నా.శా.	నాట్య శాస్త్రము (భరతముని)
ఛం.అ.	ఛందోఽను శాసనమ్ (హేమ చంద్ర సూరి)
సా.సం.	సామవేద సంహితా
శ్రు.	శ్రుతబోధః (కాళిదాస కృతః)
ఛం.మం.	ఛన్దో మఞ్జరీ
మం.మ.	మన్దార మరన్దమ్
వా.వ.	వాగ్వల్లభమ్
ఛం.కౌ.	ఛన్దః కౌస్తుభః
ఛం.ఉ.	ఛాందోగ్యోపనిషత్
ఆశ్వ.శ్రౌ.	ఆశ్వలాయన శ్రౌత సూత్రమ్
ఆప.ధ.	ఆపస్తంబ ధర్మ సూత్రమ్
ఆప.శ్రౌ.	ఆపస్తంబ శ్రౌత సూత్రమ్
ఛం.మ.మీ	ఛందో మర్మ మీమాంసా
ఛం.మీ.	వైదిక ఛందో మీమాంసా

అభిప్రాయములు

అన్వధ్యాయము - 'స్వ'చ్ఛందము

''స్వాధ్యాయ ప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః తద్ధితపస్తద్ధి తపః'' ఉపాసనతోనే అనగా ఓంకారం మరియు బ్రహ్మయొక్క ఉపాసనతోనే అన్నీ సిద్ధిస్తాయి. బ్రహ్మను ఉపాసకుడు చేరుతాడు అని ఉంది కదా ఇక చేయవలసిందేమీ లేదు, కర్మ మొదలయినవి, అనే ప్రశ్నకు సమాధానంగా ఋతం, సత్యం, తపస్సు, దమం, శమం, అగ్నిహోత్రం, అతిథిపూజ, గార్హస్థ్యం, సంతతి అనే వాటిని, వేదాన్ని తాను చదవడం, బోధించడంతో బాటు చేయడం పొందడం అవసరమని చెప్తుతుంది ఉపనిషత్తు. మౌద్గల్యుడైన నాకముని స్వాధ్యాయ ప్రవచనాలే తప్పక ఆచరింపదగిన ఉపాసక కర్మలు, ధర్మము, ఎందుకంటే, అదే తపస్సు కనుక అని ఉద్ఘోషిస్తాడు. ఈ తపస్సునే ఆచరిస్తూ అమల్లో పెడ్తున్న శ్రీ పాన్నాడ కోటేశ్వర శర్మగారు వృత్తిపరంగా రక్షణ శాఖలో Analytical Chemistry లోను Chemical Technology క్షేత్రములలోను కృషి చేశారు. అయినా ప్రవృత్తి వేదాధ్యయనముగా పెట్టుకొని తెలుగువారికి అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు పింగళుని ఛందశ్శాస్త్రాన్ని తెలుగులోనికి అనువదించి మరువలేని మహోపకారం చేసినారు. ఎంతో శ్రమకు ఓర్చి వీరు ఉదాహరణముల మూలములను సేకరించి వ్యాఖ్యానానికి మెరుగులు దిద్దారు. ''అవిదిత్వా ఛందో......'' అని ఛందోజ్ఞానం లేకుండా బ్రహ్మ యజ్ఞం చేయవద్దని ఉన్నది కూడ.

గ్రంథారంభమున గురుదేవతాస్తుతి తర్వాత గ్రంథం ఆవశ్యకత, అధ్యాయ చతుష్టయం లో చాలా బాగా వివరించారు గ్రంథకర్త. పాతకాలములో అంటే నేను సీతారాం బాగ్ కళాశాలలో చదివే రోజులలో 1956-63 లలో వేదమునకు సంస్కృతానికున్నంత ప్రాధాన్యం లేకుండెడిది. వేదము మాత్రమే చదువుకొన్న వారిని ఛాందసులని ఎగతాళి చేస్తుండటం మనం చూస్తూనే ఉన్నాము.

శాస్త్రము, విజ్ఞానము, సూత్రము, భాష్యము మొదలగునవి ఏమిటో వాటిని

వ్రాయుటకు గావలసిన యోగ్యతలేమిటో బాగుగా వివరించారు. ఛందస్సు పుట్టు పూర్వోత్తరములను, వాటి-అనేక విశేషములను చక్కగా తెలిపారు. లౌకిక ఛందస్సులు వేదాల్లో ఎట్లా ఉన్నాయో సోదాహరణముగా చూపారు. సకల భారతీయ ఛందస్సుల వేదమూలకత్వాన్ని బాగా ప్రతిష్ఠించారు. సుదీర్ఘమైన, 47 పుటలలో, ఈ విషయాలను అవతారిక+ఉపోద్ఘాతము పేరున స్పష్టపరచినారు.

ఇక అసలు మొదటి అధ్యాయములో గణములు, గురు లఘువులు మొదలయిన సర్వవిశేషాలను, ధీశ్రీస్త్రీ అను శ్లోకం వ్యంగ్యార్థాన్ని, పెద్ద వృత్తం ధీ అనే అక్షరంతో మొదలు పెట్టడంలోని పరమార్థం - అన్నీ విపులంగా చర్చించినారు. పాదముల అక్షర సంఖ్య కొరకు వరేణియం, తువమ్ అని. చదివినా సంహితా పాఠములో వరేణ్యం, త్వం అనే చదవాలని బాగాతెలిపారు. ఛందస్సుల వివరణ తర్వాత సందేహమున్న చోట్లలో ఛందోనిర్ణయానికి దేవతా స్వర (షడ్జము మొ॥) గోత్రములతో ఏ ఛందస్సు అని నిర్ణయింపవచ్చునని మూలములో, అనుబంధములో విస్తృతముగా చర్చించి నిరూపించినారు. రచయిత నిష్పక్షపాత బుద్ధితో శాస్త్రసమ్మతమైన విషయమును చెప్పుతూ వ్యాఖ్యాత యయిన భట్ట హలాయుధుని కూడా పరామర్శించుటకు వెనుకాడలేదు. చూ॥ 7-06; 7-07; 7-08 సూత్రముల విషయము. తన అధ్యయనానికి తోచనిదాన్ని ఇంకా వెతుకవలయును అనే చెప్పుతాడు. పు.79 .సుభేషజ సూక్తము ఏది? ప్రగాథములు ఏవో బాగుగా నిరూపించి యాజ్ఞిక ప్రక్రియలో ఇట్లు 'కల్పించడం' (కల్పః) తప్పు గాదని అపౌరుషేయతకు లోపం రాదని తెలుపుతూ వేదప్రయోజనాన్ని గుర్తు జేసారు. రెండవ అనుబంధములో రచయిత వేదార్థం తెలియడానికి శిక్షా వ్యాకరణం నిరుక్తం ఛందస్సు మాత్రమే చాలవని వీరి ప్రగాఢవిశ్వాసము, వాస్తవము కూడ. ''ఇతిహాస పురాణాభ్యాం వేదం సముపబృంహ యేత్'' అని ఉండనే ఉన్నది గదా!

గణ వృత్తావిర్భావము అను అనుబంధంలో ఎట్లా అవి పుట్టాయో వేద ఛందస్సే దానికి ఎట్లా కారణమో సోదాహరణంగా నిరూపించి క్రొత్త విషయాన్ని ప్రతిపాదించారు రచయిత.

సప్త సంఖ్యను గూర్చిన పరిశోధనాత్మక వివరణము ఆనందాన్ని కలిగిస్తుంది. అనేక మంత్రోపాసనా కరన్యాసాదికములలో అనుష్టుప్ ఛందః అనటం ఆనవాయితీ. అయితే ఇది పద్ధతి కాదని వాటి ఛందస్సులని సవిమర్శగా చూపారు.

వీరు పూర్వసూరుల ఛందఃపరిశోధనను గూర్చి సాధికారంగా మూలంకషంగా చర్చించి బాగోగులు నిర్ణయించారు. వీరు వేదిక్ మీటర్ VEDIC METRE ఆర్నాల్డు గురించి వ్రాసినది ఆయనకు ఘాటుగా సమాధానం చెబుతుంది. కానీ ఆయన లేడుగా. అందుకని గ్రంథకర్త ఈ భాగమును A CRITIQUE OF VEDIC METRE by VERNON E ARNOLD అని ఇంగ్లీషులో వ్రాస్తే బాగుంటుందని నా గట్టినమ్మకము. నేను మొదటనే చెప్పినట్లు గ్రంథకర్త వృత్తి ప్రమాణ పరిరక్షణము భారత రక్షణ పరిశోధన విభాగములో అయినా ప్రవృత్తి వైదికం అక్షరాలా అంటే అధీతి, ఆచరణప్రచారణంలో నన్నమాట. ఇప్పుడు ఈ పుస్తకంలో అనేక వేద విషయాలను ముఖ్యంగా ఛందో విశేషాలను తమ నిరంతర పరిశ్రమతో, అనేక గ్రంథాధ్యయనం తో (32వరకు వీరు పరిశోధించి చదివినవి). తత్పూర్వం గురు ముఖతః వేదం చదువుకుని ఇతరులకు బోధించాలనే తపనతో తపస్సుతో మాత్రమే పుస్తకరూపంగా వెలువరిస్తున్నారు. ఇట్లా చతుర్థశత్వం వేదానికి కల్పించినవారయ్యారు.

వేదానికి అసలు ''పఞ్చ'' దశత్వం అని చెప్పారు 'వేద స్వీకరణం పూర్వం విచారోఽభ్యసనం జపః। తద్దానం చైవ శిష్యేభ్యో వేదాభ్యాసోహి పఞ్చధా ॥'' అని బహుశ గ్రంథకర్త ఈ గ్రంథం ద్వారా ఐదవదయిన 'శిష్యదానాన్ని' చేస్తున్నట్లున్నారు.

చాలా నిక్కచ్చితమైన అభిప్రాయాలను వెల్లడించారు. ఇది ఒక ఛందో విజ్ఞాన సర్వస్వము. సర్వులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైదికులు, ఛాందసులు, అవధానులు అందరికి తెలుగులో విషయాలను చాలా స్పష్టంగా తెలియపరచే ఉద్గ్రంథము. తెలుగువారు, ఈ విజ్ఞానం అవసరమయిన వారు బ్ర॥శ్రీ॥ పన్నాడ కోటేశ్వర శర్మగారికి సర్వదా సర్వథా ఋణగ్రస్తులే. దీన్ని వైదిక ఛందస్సు పాఠ్య గ్రంథంగా విద్యాలయాలు నిర్ణయించవచ్చును.

వీరి ఈ సిద్ధాంత గ్రంథం ఇప్పుడు వస్తున్న వైదిక పరిశోధన గ్రంథాల వరుసలో సర్వోత్తమంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ గ్రంథము లక్షణ గ్రంథము

దీనివలన, అజ్ఞులు, 'లక్షణజ్ఞులు' కావచ్చును. వారే అన్ని కర్మ ఫలాలను శుభాన్ని పొందుతారు. ''లక్షణజ్ఞోహి మన్త్రాణాం సకలం భద్రమశ్నుతే'' అని గదా ఆర్షోక్తి. గ్రంథకర్తకు ఫలం, శుభం కలుగుతుంది.

ఈ గ్రంథం -

శ్లో॥ పొన్నాడ వంశ వరుణాలయ కౌస్తుభేన
కోటేశ్వరేణ గురులబ్ధధియామహాత్మా।
జిజ్ఞాసు ఛాత్రగురు వైదిక లోకహేతోః
గ్రంథో వ్యధాయి భవతాద్బుధ కర్ణహారః ॥

అని కోరుతూ, 11ఆగష్టు1999

సహృదయ విధేయుడు,
శ్రీమాన్. బి. నరసింహాచార్యులు
Prof. B. NARASIMHACHARYULU,
HEAD & FORMER CHAIRMAN B O S
DEPARTMENT OF SANSKRIT
OSMANIA UNIVERSITY,
HYDERABAD - 500 007

బ్ర॥శ్రీ॥రేమెళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి గారు వ్రాయుచున్నారు

శ్రీః

"MAHAMAHOPADHYAYA"	''మహామహోపాధ్యాయ''
"Rashtrapathi Awardee"	''రాష్ట్రపతి అవార్డు గ్రహీత''
"Veda Meemamsa Saarvabhouma"	''వేద మీమాంసా సార్వభౌమ''
"VEDARDHA SAMRAT"	''వేదార్థ సామ్రాట్''
"SASTRA RATNAKARA"	''శాస్త్రరత్నాకర''
Remella Suryaprakasa Sastry	రేమెళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి
Retd. PRINCIPAL	టి.టి.డి. వేదపారాయణ స్కీమ్ ఇ.సి. మెంబర్
S.G.V.P. ORIENTAL COLLEGE	Sithampeta
T.T D. Vedaparayana Scheme E C. Member	RAJAHMUNDRY - 533 104.
	Phone No: 78280

శ్రీయుతులు పాన్నాడ కోటేశ్వర శర్మగారు (హైదరాబాదు) వీరు బొంబాయిలో ఉద్యోగము చేయుచూ అచట గల శంకర మఠములో యున్న వేద పాఠశాలయందు బ్రహ్మశ్రీ విశ్వనాథ ఘనాపాఠీ గారి వద్ద వేదాధ్యయనము చేసి సంస్కృత సాహిత్యమును కూడా సంపాదించిరి. వీరికి పరమేశ్వర ప్రేరణచే వైదిక ఛన్ద శాస్త్రమందు పరిశోధన చేయవలెనను సంకల్పము కలిగినది. తదాదిగా ఈ శాస్త్రమునకు సంబంధించిన అనేక గ్రంథములను మన దేశములో గల అనేక గ్రంథాలయములకు, ఆయా పండితుల వద్దకు వెళ్ళి సేకరించి వాటిని చాల పరిశోధన చేసిరి. ఆ పరిశోధన పత్రములను తీసుకొని నావద్దకు వారేస్వయముగ వచ్చి నాలుగురోజులు వినిపించిరి. మిగిలిన గ్రంథమును కొంతభాగమును చూడవలసినదిగ యిచ్చిరి. దానిని శక్యమయినంతలో చూచి వీరి పరిశోధన అనన్య సాధారణముగ యున్నదని గ్రహించితిని.

"షడఙ్గో వేదో అధ్యేయోజ్ఞేయశ్చ" అను విధి వాక్య ప్రకారము అధ్యయనం చేయదగిన వేద వేదాఙ్గములలో ఛన్ద శాస్త్రము కూడా వేదాఙ్గము. ఛన్ద శాస్త్రమునకు సూత్రకర్త పింగలాచార్యుడు. దీనికి భట్ట హలాయుధ వృత్తి కలదు. వేద వేదాఙ్గములను అధ్యయనం చేయువారు ప్రాయికముగా ఇంత మాత్రమునే అభ్యసించెదరు. దీని వలన ఋఙ్మన్త్రములకు మాత్రమే ఛన్దస్సు ఋషి దేవత గలిగినట్లు గ్రహించగలరు. యజుర్వేదములో గాయత్రీ మన్త్రమునకు, "గాయత్రియా గాయత్రీ చ్ఛన్దో, విశ్వామిత్ర ఋషిస్సవితా దేవతాఽగ్నిర్ముఖం", ఇతి. శ్రుతిచే గాయత్రీ ఛన్దస్సు విశ్వామిత్రుడు ఇత్యాది విశేష జ్ఞానము తెలియబడినట్లు విస్తారము ఇతర ఋక్కులకు గాని, యజుస్సులకు గాని ఛన్దఋషి దేవతా విజ్ఞానము తెలియబడుట లేదు. ఆర్షేయబ్రాహ్మణములో, "యో హ వా అవిదిత అర్షేయచ్ఛన్దో దైవతం వృణీతే," అను శ్రుతి ప్రతి మన్త్రమును ఛన్దఋషి దేవతావిజ్ఞానములో అధ్యయనం చేయవలెనని, ఆవిధముగా జపపారాయణాదుల యందు వినియోగించుకోవలెనని చెప్పుచున్నది. కాని యజుర్వేద విషయములో అధ్యయన అధ్యాపనములలో దానిని పాటించుటలేదు. పింగలఛన్దస్సు యొక్క హలాయుధ వృత్తిలో యజుర్వేదమునకు సంబంధించిన ఉదాహరణలు కానరావటం లేదు. యజుర్వేదములో తత్తచ్ఛన్దోయుక్త మన్త్రములచే యాగములయందు స్తోత్రము చేయుట, ఇష్టకలను ఉపధానము చేయుట, కొన్ని స్థలములలో ఛన్ద శబ్ద ఘటిత మన్త్రములచేత ఉపధానం చేయుట అను ప్రక్రియల యందు వినియోగము చెప్పబడినది. ఉదాహరణ॥ "అష్టాక్షరా గాయత్రీ, గాయత్రం ప్రాతస్సవనమ్, ఏకాదశాక్షరా త్రిష్టుప్ త్రైష్టుభం మాధ్యం దినగ్ం సవనమ్, ద్వాదశాక్షరా జగతీ జాగతం తృతీయ సవనమ్" ఇత్యాది శ్రుతులు, యజ్ఞములో ప్రాతస్సవనమందు గాయత్రీ ఛన్దో యుక్తములచే సామగానం చేయుట వలన ప్రాతస్సవనం గాయత్ర మని, త్రిష్టుప్ఛన్దో యుక్త మన్త్రములచే గానం చేయబడునది మాధ్యందిన సవనం గనుక త్రైష్టుభం మాధ్యం దినగ్ం సవనమని, జగతీఛన్దోయుక్తమన్త్రములచే

తృతీయ సవనంలో గానం చేయబడినందున తృతీయసవనం జాగతమని పేర్కొన్నవి. అశ్వమేధ ప్రకరణములో 'తిస్రోఽనుష్టుభశ్చతస్రో గాయత్రియః' అను శ్రుతి మూడు అనుష్టుప్ఛన్దస్కఋక్కులను నాలుగు గాయత్రీ ఛన్దస్కములుగా విభజించి అనగా మూడు అనుష్టుప్‌లకు 96 అక్షరములు, వాటిని నాలుగు గాయత్రిలుగా చతుర్వింశత్యక్షరా గాయత్రి గనుక 4X24లు=96 అక్షరములుగా విభజించి సామగానం చేయవలెనని విధించినది. ఈ ప్రకారం స్తోమములలో ఛన్ద స్సంబంధం చెప్పబడినది.

1.తై.సం. 5-3-8 అను. ''ఛన్దాగ్ం స్యు పద ధాతి, గాయత్రీః పురస్తాదుపదధాతి, త్రిష్టుభ ఉపదధాతి, జగతీరుపదధాతి'', ఇత్యాది శ్రుతులు అక్షరసామ్యముచే గాయత్ర్యాదిచ్ఛన్దోలక్షణ లక్షితములైన గాయత్ర్యాదిచ్ఛన్దో యుక్త మన్త్రములచే ఇష్టకలను ఉపధానం చేయవలసినదిగా విధించుచున్నవి. ఇచట గాయత్ర్యాది ఛన్దోలక్షణములు ఏవియను సంశయమును నివారించుకొనుటకు ఛన్దశాస్త్రమే శరణము. కాని అది మనకు తెలియకపోయినను, ఈ వినియోగింపబడు మన్త్రములు, వాస్తవముగా అక్షర పరిగణనచే తత్తచ్ఛన్దస్కము గనుక కల్పసూత్ర ప్రకారం యాజ్ఞికులు ఆ మన్త్రములను ఆయా క్రియలయందు వినియోగించుచున్నారు. సాయణాచార్యులు మన్త్రములకు అర్థం వివరించిరి. ఇట్లే ''మా ఛన్దః ప్రమాఛన్ద'', అను శ్రుతి వ్యాఖ్యానావసరములో ''మా ఛన్దః ప్రమాఛన్దః ఇత్యాది శబ్దాభిధేయాః ఛన్దో విశేషాః కేచిత్ వేదే ప్రసిద్ధాః కేచిత్ లోకే ప్రసిద్ధాః'' అని మాత్రం వ్యాఖ్యానించిరి. గాని ఛన్దో విశేషములను మాత్రం ఛన్ద శ్శాస్త్రములో తెలుసుకోవలెననే అభిప్రాయముతో వివరించ లేదు. గాని సామాన్యముగా తత్తన్మన్త్రములకు అర్థము తెలియుచున్నది.

కొన్ని ఛన్దస్సులు స్వర్గాదిలోకములలో యున్నట్లు వేదంలో పేర్కొనబడినది. ''ఏవచ్ఛన్దో వరివశ్ఛన్ద ఇతి తా ఉపాదధత'' ఇతి శ్రుతి. అనగా ''ఏవశ్ఛన్దః వరివశ్ఛన్దః'' ఇతి ఛన్ద శ్శబ్ద ఘటిత మన్త్రములచే ఉపధానం చేయవలెనని. ఈ ఛన్దస్సులు

స్వర్గలోకములో గలవని ఆ ఛన్దస్సులను వినియోగించి దేవతలు స్వర్గలోకమును బొందిరని. ''యానివై ఛన్దాగ్ంసి సువర్ణ్యాన్యాసన్ తైర్దేవా స్సువర్గం లోకమాయన్'' అను శ్రుతి ప్రతిపాదించుచున్నది. దీనిని బట్టి ఈ విధమయిన ఛన్దస్సంబంధము యజుర్వేదములో వినబడుచున్నది గాని ఫలానా మన్త్రమునకు ఫలానా ఛన్దస్సు, ఫలానా ఋషి ఇత్యాది విశేషాకారముగా వేదములో గాని, పింగళ ఛన్ద సూత్రములలో గాని, భట్ట హలాయుధ వృత్తిలో గాని వివరింపబడలేదు. ఇట్లుండగా శర్మగారు ఋగ్వేదాది ప్రాతిశాఖ్యలో ఋగ్వేదాధ్యయనం చేయువారలకు ఉపయుక్తముగా ఋగ్వేద మన్త్రములకు ఋషి ఛన్దోదేవతలను, ప్రదర్శించిరని, పింగళ ఛన్దస్సుయొక్క యాదవ ప్రకాశ భాష్యములో మాత్రము ఎక్కువ యజుర్వేద మన్త్రములకు కూడా ఛన్దస్సులను సమన్వయపరచి చూపబడినది అని వ్రాసిరి. ఇట్లే అనేక గ్రంథములను వారు చూచినట్లు పేర్కొనిరి. గాయత్రులను, ప్రాగ్గాయత్రి, అర్ష గాయత్రి మున్నగునవి అనేకములున్నట్లు వ్రాసిరి. పింగళ ఛన్దస్సు లోనే గాక అనేక విషయములను ఇతర గ్రంథములనుండి సేకరించి ఒక అపూర్వతను చూపిరి. ఇట్లే పాశ్చాత్యుల యొక్క విమర్శను కూడా చూపుచూ కొన్ని స్థలములలో వాటిని ఖండించి సప్రమాణముగా గ్రంథమును విస్తరించిరి.

ఋగ్వేద, సామవేద, అథర్వ వేదములలో ఋఙ్మన్త్రములే బహుళముగా యున్నందున వాటికి ఛన్దోజ్ఞానం మూలగ్రంథమునకే ఆవశ్యకము అయినది, అని యజుర్వేదములో జప పారాయణాదుల యందు వాటి జ్ఞానము ఆవశ్యకమయినను గాకున్ననూ, అర్థ వివరణ సందర్భములో ఛన్దోజ్ఞానం ఆవశ్యకమయినందున కేవలం పింగళ ఛన్దస్సు, దాని యొక్క వృత్తి గ్రంథములో ప్రసిద్ధములయిన ఛన్దస్సులు అనుట కంటే విశేష జ్ఞానము కొఱకు అనేక గ్రంథముల పరిశీలన అవసరమయి యున్నది. గాని బహు గ్రంథ పరిశ్రమ పాఠకులకు యాజకులకు, అర్థ జ్ఞానపిపాసకులకు గలకుండా, అనేక శ్రమలనోర్చి బహుగ్రంథ పరిశ్రమ జేసి సప్రమాణముగా యుండుటకై అనేక గ్రంథముల యొక్క సముచ్చయములో రచించిన

శర్మగారి యొక్క ఛన్దః పరిశోధనాత్మక గ్రంథము చాలా శ్లాఘనీయమనుట అతిశయోక్తి గాదు. ఇట్లు విశేష కృషి సల్పిన శ్రీ శర్మగార్కి పరమేశ్వరుడు ఆయురారోగ్యాదుల నీయవలెనని, వీరి శ్రమను గుర్తించి ప్రభుత్వము వారు, పాఠకులు కూడా వీరి గ్రంథమును వినియోగించుకొని వారి శ్రమకు సాఫల్యమును చేకూర్చుదురు గాక యని నా ఆకాంక్ష

ఇట్లు,

రేమెళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి — 17 ఫిబ్రవరి 1999

శ్రీ RVSS అవధానులు గారు వ్రాయుచున్నారు.

కంప్యూటర్ - గణితానికి ఛందస్సుకు అతిదగ్గఱ సంబంధం కనిపిస్తోంది. ఛందస్సు పూర్తిగా గురులఘు విభాగంతో నిండి ఉంది. గణములన్నీ కూడ గురులఘు సంయోగంతో ఏర్పడ్డాయి. ఈ గణముల యుక్త సముదాయంలో రకరకాల వృత్తాలు ఏర్పడ్డాయి. గణితంలో సంఖ్యామానం పునాది వంటిది. సంఖ్యామానాలలో మనకు బాగా పరిచయమున్నది దశాంశ విధానం. కాని అది ఒక్కటే విధానం కాదు. చాలా విధానాలున్నాయి. దానిలో ముఖ్యమయినదీ, కంప్యూటర్లలో వినియోగమయ్యేదీ - binary number system, ద్విసంఖ్యామానం. అందులో వాడే సంఖ్యలు **0** (సున్న) మరియు **1** (ఒకటి) మాత్రమే. వాటి సంయోగంతో ఏర్పడేవే అంకెలు (digits), అక్షరాలు (alphabets) ప్రత్యేక వర్ణాలు (special characters). ఈ అంకెలు, అక్షరాలు ప్రత్యేక వర్ణాల పరస్పర సంయోగాలతో ఏర్పడేవే కంప్యూటర్ భాషాపదాలు. ఈ విధంగా సాగే కంప్యూటర్ భాషా నిర్మాణానికి మూలములు సున్న, ఒకటి. ఇవి పూర్తిగా లఘు, గురువులతో పూర్తి పోలికలు కలిగిఉన్నాయి.

ఈ రకమైన పోలికలు ఒకవైపున ఉంటే గణితానికి సంబంధించిన ద్విపద సిద్ధాంత సంఖ్యలు, వాటి విస్తృతి ఛందఃసూత్రంలో అతిస్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు **Fundamental Algorithms** అనే గ్రంథంలో Donald.E.Knuth (Stanford University) అనే గ్రంథకర్త ఈ క్రింది విధంగా వ్రాశారు.

The binominal coefficients have a long and interesting history. Table 1 is called "Pascal s triangle" because it appeared in Blaise Pascal s **Traité du triangle arithmétique** in 1653. Th s treatise was significant because it was one of the f rst works on probab lity theory, but Pascal did not invent the b nomial coeff cients (which were well-known in Europe at that t me). Tab e 1 also appears in the treatise **Sze-yuen Yü-chien** ("The Precious Mirror of the Four Elements") by the Chinese mathematician Chu Shih-cheih in 1303, where they are said to be an old invention. The earliest known appearance of binomial coefficients is in a tenth centuary commentary, due to Halāyudha, on an ancient Hindu class c, the Chandah-Sūtra. In about 1150 the Hindu mathematician Bháscara Āchárya gave a very clear exposition of binomial coefficients

in his book Lilavati, Section 6, Chapter 4.

Table 1

TABLE OF BINOMIAL COEFFICIENTS

(PASCAL S TRIANGLE)

$\binom{n}{0}$	$\binom{n}{1}$	$\binom{n}{2}$	$\binom{n}{3}$	$\binom{n}{4}$	$\binom{n}{5}$	$\binom{n}{6}$	$\binom{n}{7}$	$\binom{n}{8}$
1	0	0	0	0	0	0	0	0
1	1	0	0	0	0	0	0	0
1	2	1	0	0	0	0	0	0
1	3	3	1	0	0	0	0	0
1	4	6	4	1	0	0	0	0
1	5	10	10	5	1	0	0	0
1	6	15	20	15	6	1	0	0
1	7	21	35	35	21	7	1	0
1	8	28	56	70	56	28	8	1

పైన పేర్కొన్న అంశమే కాకుండా పతాకా ప్రస్తారంలో గూడా Pascal's triangle లో వచ్చే సంఖ్యలు కూడా కనిపిస్తున్నాయి. కాని ఆధునిక పాశ్చాత్య వైజ్ఞానికుల పేర్లతో ప్రసిద్ధి పొందిన గణితశాస్త్ర అంశాలు కొన్ని వేల సంవత్సరాల పూర్వమే ఛందఃశాస్త్రంలో స్పృశింపబడ్డాయి. తర్వాత కాలాల్లో వివరింపబడ్డాయి కూడ. వేదగణితం యొక్క లోతుల్లోకి వెళ్లి పరిశోధనలు చేసి ఫలితాలు సాధించే ముందు అసలు ఛందశ్శాస్త్రం యొక్క లక్షణం ఏమిటి, నిర్మాణం ఏమిటి విషయం ఏమిటి అనే అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి, దానికి శ్రీ పొన్నాడ కోటేశ్వరశర్మగారు రచించిన ఈ వైదిక ఛందశ్శాస్త్రము ఒక సింహద్వారం వలె ఉపయోగిస్తుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

RVSS AVADHANULU (Sd)

Deputy Director

Computer Facility,

Nizam s Institute of Medical Sciences,

HYDERABAD - 500 082. Ph: 040-339 6561

అవతారిక

సనాతన ధర్మావలంబులైన వారికి ఆర్యులన్నను ద్రావిడులన్ననూ వేదమే సర్వ జీవితావసరములకు శరణ్యము. వేదము ఇహలోక సుఖ జీవితమునకును పరలోక సుఖములకును మరియును పునరావృత్తిరహిత పరమశ్రేయస్సునకును (మోక్షమునకును) మార్గదర్శకము.

పరమేశ్వరుడీ జగత్తును సృష్టించి దీని స్థితి కొరకు మరీచ్యాది ప్రజాపతులకు ప్రవృత్తి ధర్మమును, సనకసనందనాదులకు నివృత్తి ధర్మమును అనుగ్రహించెను. ఈ రెండువిధముల విజ్ఞానమును వేదమని చెప్పబడినది. వేదము స్వతఃప్రమాణము, ఇది కల్యారంభమున ఋగాది వేదములుగ వేదవ్యాసుని చేత తన శిష్యులకు బోధింపబడి, పరంపరగా శాఖాప్రవర్తకుల పేర్లతో వర్ధిల్లుచుండుట విదితమే. నాలుగువేదములలోను విజ్ఞానము ఋగ్యజాస్సామాత్మకముగనున్నది. ఋగ్యజుస్సులను మాటలు ఛందో వైశిష్ట్యము వలనను, సామమనునది గాన యోగ్యమంత్రములుండుట వలనను వచ్చినవి. అథర్వవేదము, ఋగ్యజురుభయలక్షణాత్మకమై అథర్వర్షిచే ప్రచారముగన్నది. ఈ వేదముల యొక్క స్వరూపమును గాపాడుటకు మహర్షులు షడంగములనేర్పరిచిరి. ఇవియును ఈశ్వరానుగ్రహమువలన తమకు దక్కినట్లు మహర్షులు చెప్పుకొనిరి. అయోధ్యానగరంలో ద్విజులందరును షడంగ వేదవేత్తలని రామాయణములో వాల్మీకి వ్రాసెను. వ్యాస మహర్షి యుత్తరవర్తులు షడంగములను గ్రంథస్థము చేసినట్లు వినుచున్నాము. వీరు గ్రంథస్థము చేయక మునుపు షడంగములు లేవని చెప్పజాలము. ఏ రూపంలో నుండెనో ఊహింపవలసినదే. లేకున్న వాల్మీకి వ్రాయునా? అనాగా అబహోః కాలమునుండి షడంగాధ్యాయము గలదు. అప్పటికి నిప్పటికి శాస్త్రతాత్పర్య మొక్కటియే యైనను సాదృశ్యమే గాని సమానత్వము లేక పోవచ్చును. మౌలికైక్యమున్నదని వాదింపగలము.

నేడు వేదశాఖలు కొన్ని గ్రంథాలయములలో మాత్రము గలవు. కొన్ని లిఖిత పుస్తకభాండాగారములలోనే దొరకును. పెక్కుశాఖలు పారంపరిక అధ్యయనవిధిలో లేవని సర్వేక్షణ (Survey) వల్ల తెలియుచున్నది. అమూల్య విజ్ఞానమును కాపాడుటకు

మనదేశములో ''వేదరక్షణ విధి'' గలదు. ''వేద భారతి'' యను సంస్థ నవీనమార్గమున్వేషించి గ్రంథముల పరిరక్షణకు ప్రయత్నశీలమైయున్నది.

గూటెన్బర్గ్ జర్మనీ లో ముద్రణాయంత్రమును కనిపెట్టిన తరువాత గ్రంథప్రచురణము సులభమైనది.

ఒక ప్రక్కన భారతదేశంలో బౌద్ధజైన మహమ్మదీయ క్రైస్తవ, నాస్తికమతప్రచార వ్యాప్తివలనను మరి కొన్ని సాంఘిక పరిస్థితులవల్లను, (అధిదైవిక ప్రభావము గూడ గలదు). ద్విజులు వేదవేదాంగములందు ఆదరము సన్నగిల్లి భ్రష్టులు కాజొచ్చిరి. సాహిత్యము సంగీతము అభినయము, చిత్రకళ మున్నగునవి యొక ప్రక్కనాకర్షించుచుండగా, కొందరు విదేశీ సంస్కృతి వ్యామోహములో కొట్టుకొని పోవుచున్నారు. వేదోక్త కర్మాచరణము నందు గౌరవము సన్నగిల్లుటయే గాక అనాదరణ ప్రారంభమైనది. ద్విజులకు ప్రకృతియేగాక ప్రభుత్వములు గూడ ఎదురు తిరుగనారంభించినవి. అనుష్ఠానప్రామాణ్యము క్షీణించుట యొకటి. దానిఫలితము గానే శ్రుతులు ద్విజులకు విముఖములై పోవుచున్నవి.

గృహ్యసంస్కారములైన ఉపనయనము, ఉపాకరణము (ఇక వేదవ్రతములగూర్చి చెప్పనేల?) మున్నగునవి శ్రోత్రియుల కుటుంబములలోనే నిర్లక్ష్యము చేయబడుచున్నవి. అధ్యయనమునకు వేదగ్రహణమునకు వయోలభ్యాతమైనవి, వర్ణాశ్రమ విధులు. బ్రహ్మచర్యవిధులు విస్మరించుటయే ఈ పరిస్థితికి కారణమని చెప్పవచ్చును. కుమారులకు వేదవిద్యగరపింపక వేదరూప బ్రహ్మమును శిష్యులద్వారా నిలుపక వేదరూపప్రజాతంతువును విచ్ఛేదముచేసి బ్రహ్మహత్యాపాతకమునకొడిగట్టుచున్నారు. మోక్షహేతువగు బ్రహ్మజ్ఞాన సముపార్జనమునకు ఈ రూపమగు బ్రహ్మహత్య మహావిఘ్నముగ నిలిచియుండును. గట్టెక్కవలెనన్న త్రిసుపర్ణమన్త్రములలో మొదటిదానిని జపింపుమని ఆదేశము గలదు.

వేదవిజ్ఞాన విషయములో అనేక విషయములలో పాశ్చాత్య పండితులతో గూడ నేడు పోటీ చేయ లేక పోవుచున్నాము. భారతదేశవాసులు పెక్కురు చాలవెనుకబడి యున్నను మొత్తము మీద దేశమును వికాసశీల (developing) దేశమని విదేశీయులు సాంస్కృతిక సంబంధములు కోరుచున్నారు. మన ప్రాచీన సంస్కృతి యే వారినాకర్షించినది. ఈ నాటి

మన సంస్కృతితో వారికి పనిలేదు. నూటికి 90 పాళ్ల నేడు దిగుమతి యైన సంస్కృతి, అంధాను కరణంలోనే అనుసంధానము (Research). ప్రభుత్వం ప్రపంచఖ్యాతి నిలుపుకొనవలెనని, వేదవిద్యా బోధన కొరకని మహావిద్యాలయములను పెట్టి వ్యాపారులలో తమ రాజకీయ సిద్ధాంతానుగుణముగ నడుపుచున్నది.

''వినాయకం ప్రకుర్వాణో రచయామాస వానరమ్'' అనునది గూడ జ్ఞప్తికి వచ్చును. విద్యావిధానములెట్లున్నవో, రోజు రోజును పెద్దమార్పులనే కావలయునను చున్నారు. గొప్ప విద్యాసంస్థలు నెలకొల్పిన చోట ఉపాధ్యాయుల యెన్నిక మున్నగువానిలో గొప్ప అన్యాయములు జరుగుచునేయున్నవి.

సోమకుడను దానవుడు వేదసంతతిని దొంగిలించి గొని పోయెనట, పురాణగాథ. శ్రీమహావిష్ణువు వేదముల నుద్ధరించెను.

తమ విజ్ఞానవికాసముల కొరకు పాశ్చాత్యులు వేదశాస్త్రములను తమ దేశములకు తీసుకొనిపోయి కొన్ని సంస్కరణలు చేసి మనదేశీయులకు మరల ప్రసాదించిరి. ఇది దేశ చరిత్ర, ఇందులో కొంత మేలు జరిగెను. కీడులో మేలు అని యూరకయునిరా?

పాశ్చాత్యులు - పండితులు, విధివత్తు వేదారంభము గాని, అక్షరాభ్యాసము గాని లేకపోయినను తీవ్రేచ్ఛాప్రధానులై, శ్రద్ధతో సంస్కృతమును వైదిక భాషను గూడ నేర్చి శ్రుతులను, శాస్త్రములను పరామర్శించి మన కిచ్చియున్నారు. ఈ సందర్భములో కొన్ని గ్రంథములు జర్మనీ భాషలోను కొన్ని ఆంగ్లములోను నిలిచిపోయినవి. కొందరు సంస్కృత భాషలో వ్రాసినవి వారాణ సి, లాహోర్, కలకత్తా నగరములలో పునర్ముద్రణముగాని ప్రథమ ముద్రణమును గాని నోచుకొన్నవి. వీని ప్రచారము దేవనాగరిలిపి, సంస్కృతభాష లేదా హిందీ మొదలైన భాషలలో సంపాదకీయములు వచ్చి ఉత్తర భారతములోనే స్థిరపడిపోయినవి.

ఇతర శాఖలను గూర్చిగాని వాని భాష్యములు, శాస్త్రములు మున్నగు వానిని గూర్చి తెలుసుకొనవలెనన్న కాశీ ప్రయాగ, అయోధ్య, వెళ్లవలసినదే. కొందరు దక్షిణాత్య పండితులు ఈ విధముగ గొప్ప విద్యావేత్తలైరి. అప్పటనే శాస్త్రాదులనెఱుంగుటకు, మిక్కిలి అవకాశములు గలవు.

మన ఆంధ్రదేశమునందు శ్రౌతయజ్ఞాచరణము నేటికిని కొనసాగుచున్నది. వేదరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానములు (అనగా శ్రీమహావిష్ణువే), శంకరాచార్య పీఠములు ఆర్యసమాజము, ఇతర సంస్కృత వైదిక విద్యాసంస్థలును ప్రయత్నశీలములై యున్నవి.

పరపాలనవలన మన వేదశాస్త్రములడుగంటుట జరిదగినదని యందురు. మనదేశమునకు స్వాతంత్ర్యము 52 సంవత్సరముల క్రితము వచ్చినది. వేదశాస్త్రముల విద్యావ్యాప్తియందు మనము సాధించినయభివృద్ధిని తెలియజేయుగణాంక వివరణములు దుర్లభములు. విశ్వవిద్యాలయములలో జరుగు సదస్సులయందు చర్చింపబడు పత్రముల సారాంశములు ప్రొసీడింగ్స్‌గా ప్రచురించుట గలదు, గాని వేదసదస్సుల ఫలితాంశములు గ్రంథస్థమగుట లేదు. వికృతుల పారాయణములు, స్వస్తి వాచనములతో మాత్రమే ముగియుచున్నవి. శంకవహిరణ్య ప్రదానములతో పఠితలుగౌరవము నొందుచున్నారు. పూర్వ పక్షములు, సమాధానములు రాద్ధాంతములు గానరావు. జ్యౌతిష(లౌకిక) మున కున్న ఆదరణ మిగిలిన వేదశాస్త్ర ములకు లేదు. మీమాంసా, దర్శనములను పఠించువారున్నారుగాని వేదభాష్యములు షడంగములు అధ్యయనము చేసెడివారు మిగుల తక్కువ.

మహర్షి దయానంద్‌లు ఇచ్చిన స్ఫూర్తితో ''ఆర్యభాష'' అనబడు హిందీలో కొన్ని వైదికగ్రంథములు ఆర్య సమాజ శాఖల ద్వారా వచ్చుట వలననే ఈ నాడు గూడ గ్రంథములు కొన్ని దొరకుచున్నవి. వైదికవర్ధిని ప్రెస్ లిమి. నిర్ణయ సాగర్ ముద్రణాలయములు కొంతవరకు మూతబడినవి. వావిళ్లవారుగూడ వైదిక గ్రంథప్రచురణము మానివేసిరి. కొందరు మరల మొదలు పెట్టిరి.

యజుర్వేద (తై) మూల గ్రంథములు రామానుజ జ్యౌతిషి, మైసూరువారు ముద్రించుచుండిరి. అనువాకాదులకు ప్రయోగవశ శీర్షికలుగాని, ఋష్యాదికము గానిలేదు. ఉపోద్ఘాతము లేదు.T.T. D. వారు ముద్రించిన వైదిక గ్రంథములు వారి వితరణ విక్రయ శాలలోనే దొరకుటలేదు. బయటికివచ్చినవి పునర్ముద్రితములగుట లేదు.

మహర్షి ప్రోక్తములైన శాస్త్ర గ్రంథములు వాని భాష్యములు సులభశైలిలో నుండక ప్రౌఢప్రబంధములుగానుండి విద్యార్థుల కందుబాటులో లేవు. మరియును శాస్త్రములందు వచ్చు వర్ణాంశములు యొక్క సందర్భములు ఉదాహరణములును ఏ ఒక్కశాఖకు పరిమితము గాక నాలుగు వేదముల సంహితాదుల శాఖలలోనికి జొరబడి వానికి సంబంధించిన బ్రాహ్మణారణ్యక శ్రౌతగృహ్యకల్పములన్నిటి లోనికి ప్రవేశించియుండును. ఒక శాఖనే బోధించు పండితునికి (ఆచార్యునికి) తన బోధనా క్షేత్ర పరిధిలోనికి కొన్ని విషయములు రాక పోవుట సంభవము.

మరియును విద్యార్థులు వ్యాకరణము, షడ్దర్శనములు పఠించువారేగాని ఛందస్సును, నిరుక్తమును చదువు వారలు దొరకుటలేదు. వైదిక ఛందస్సుతో పరిచయమున్న వారు గూడ దుర్లభమని యనుటలో నతిశయోక్తి లేదు.

ఈ పరిస్థితికి కారణమేమియని విచారింపగా ప్రధానభూతములైనవి :-

1. ఆంధ్రలిపిలోగాని, నాగర లిపిలోగాని వైదిక ఛందశ్శాస్త్ర గ్రంథములు దొరకక పోవుట. 2. వైదిక ఛందో గ్రంథములున్నవి గూడ శుక్లయజుర్వేదమునకుగాని ఋగ్వేదమునకుగాని ప్రయోజనకరములుగా నుండవచ్చును. వీనియందలి మంత్రములను మాత్రమే నిరూపించుప్రయత్నము జరిగెను. దక్షిణభారతములో మిక్కిలి వ్యాప్తిలో నున్నది తైత్తిరీయయజుర్వేదము యొక్క సారస్వతపాఠము. వేదగ్రంథసంపాదకులు (Editors & Printers) ఋక్కులు ఏవో యజుస్సులేవో గూడ చూపకుండుట. 3. తైత్తిరీయములోను వాధ్యందినీయములోను సంహితాబ్రాహ్మణములలో (శు.య.నకు శతపథబ్రాహ్మణము) రెంటిలోను, ఛందస్సుల ప్రస్తావన అడుగడుగునా స్తోత్రములలోను, యజ్ఞములలోను, వచ్చియున్నది. వేదార్థ గ్రహణమునకు ఛందస్సు అవసరమగుచున్నది. (I). ఛందస్సు నెఱిగి చేయు కర్మల ఫలితములు (II). ఛందస్సు నెఱుగక పోవుట వలన ప్రత్యవాయము. (III). విపరీతఛందస్మరణము వలన దోషములు (IV). A9 అనుబంధములో కొన్ని సందర్భములెత్తి వ్రాసియున్నాను. తప్పక చదువ వలయును.

ఋషిఛన్దస్స్మరణము అడుగడుగున చేయవలెనన్న పుస్తకావశ్యకత యుండును, గ్రంథములందున్న మంత్రములనే కంఠస్థము చేయుచున్నారు. కొందరు "ఇషే త్వోర్జే త్వా వాయవ స్థ" "సత్యమవాదిషం పంచ చ" మున్నగునవి గూడ నేర్చుట లేదు. ఇది తైత్తిరీయుల విషయము. ఋగ్వేదుల కిట్టి జ్ఞాపికలు లేకపోవుటచే కాత్యాయనసర్వాను క్రమణిక కంఠస్థము చేయువలయును లేదా ఋష్యాదికము వ్రాసియున్న ఋగ్వేద ప్రతిని చూచుకొనుచు పఠింపవలెను. (కొన్ని చోట్ల ఛన్దశ్శబ్దము సామాన్యముగ వేదములకు వాడబడెను. కావున ఛందస్సుల విషయము నేర్చుట మిక్కిలి ఆవశ్యకము.

4. వేదాంగము చెప్పిన ఛందస్సులను వేదములో వెదకి చూడవలసిన క్లేశమొకటి.

5. యజుర్వేదములో చెప్పిన ఛందస్సులు వేదాంగంలో దొరకక పోవుట వేదములో వచ్చిన ఛందోనామములకు పెక్కింటికి ఉదాహరణములు ఏ వేదభాగములలోను దొరకక పోవుట అనునవి క్లేశములు.

ఋగ్వేదములో గూడ ఛందస్సుల ప్రసక్తిగలదు.

"అగ్నేర్గా॒య॒త్ర్య॑భవత్స॒యుగ్వో॒ష్ణిహ॑యా సవి॒తా సం ब॑భూవ।
అ॒నుష్టు॒భా సోమ॑ ఉ॒క్థైర్మహ॑స్వా॒న్ బృహ॒స్పతే॑ర్బృహ॒తీ వాచ॑మావత్॥
వి॒రాణ్మి॒త్రావరు॑ణయో॒రభి॒శ్రీరింద్ర॑స్య త్రి॒ష్టుబి॒హ భా॒గో అహ్నః॥
విశ్వా॒న్దేవా॒న్ జగ॒త్యావి॑వేశ॒ తేన॑ చాక్లృప్ర॒ ఋష॑యో॒ మను॑ష్యాః" ॥ (A9-58)

ఋషిదైవచ్ఛందఃస్మరణము ఋగ్వేదప్రయోగములో నుండనే యున్నది. అథర్వణమునకు గూడ గ్రంథస్థమైయున్నది. సామవేదములో నెక్కువ భాగము ఋఙ్మంత్రములు (కొలది మార్పులున్నను) ఉండుట చేత ఋక్సంప్రదాయపు ఛాయలు గలవు. ఇక యజుర్వేదము తై.సం. మున్నగునవి ఋషిదైవచ్ఛందస్మరణములను నూటికి దూరంగతమైనవి. ముఖ్యముగా మైసూరులోను, తెలుగు నాటను, దక్షిణ ప్రాంతములలోను ఈ పరిస్థితి గలదు.

యజుర్వేదానికి ఛందస్సేమిటి ? అనే వారున్నారు. తెలియకపోతే ఏమి చేయగలము "యజుశ్ఛందః " అని చెప్పండి అంటున్నారు. పెక్కుమంది దురవగాహములైన కృష్ణయ జుశ్శాఖల జోలికి (పాశ్చాత్యులుగూడ) రాకపోవుట చేత నీస్థితి నెలకొని యున్నది.

సాధారణప్రయోగములందు ఛందస్సు :-

1. తైత్తిరీయోపనిషచ్ఛాయలో ఆంధ్రులు "గాయత్ర్యాం గాయత్రీచ్ఛందః" అని సంధ్యాగాయత్రి జపవేళ స్మరింతురు.

2. దక్షిణదేశీయద్రావిడులు, తమిళులు, కేరళీయులు, తై.మన్త్రకోశః, 2భా శ్రీరామకృష్ణ మఠమ్ (1976) 56 పేజీలో నున్నట్లు నిచృద్గాయత్రీచ్ఛందః అని చెప్పు కొనుచున్నారు.

3. తైత్తిరీయోపనిషత్తు, ఆంధ్రటీ కాతాత్పర్య వివరణ సహితము,వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, (1992) సంపాదకుడు. కుమర్తి మార్కండేయ శర్మ - పే, 284లో అందు మన యీ గాయత్రికి "ప్రాజాపత్య" యని పేరు. ప్రాజాపత్యాఉష్ణా, పిఙ్గలచ్ఛందః, 2-5 (దీనికి బాదమునకు ఎనిమిది అక్షరములని ఎఱుంగునది" అని వ్రాసిరి.

అష్టాక్షరమాత్రమైన ఏకపద ఋక్కు ప్రాజాపత్యగాయత్రి మరియు అష్టాక్షరపాదములు పూర్తి ఋక్కులో ఉన్నవి. "తత్సవితు" అనే మన్త్రము ప్రతి చోటను త్రిపదా ఋక్కుగా ఉండి 23/24 అక్షరములు కలిగి యుండును.

23 అక్షరములని మతభేదముతో గ్రహించినవారు మాత్రము నిచృద్గాయత్రి యనుట యు, నిచృద్ - శబ్దము నచ్చనివారు " ఇయాదిపూరణః సూత్రమును అడ్డము పెట్టుకొని 24 అని సరిపెట్టుకొనుటకు "ణియం" అని భావించుటయు, ఉపనిషత్పాఠములో చతుర్వింశత్యక్షరా అనబడి " ఓంతత్స" అనియుండుటయును, సంధ్యా జపములో ఓం పూర్వముగా మన్త్రం జపించుటయును తలంచిన వారు గాయత్రి-

త్రిపదా అని స్మరించుటయును తెలిపి మతభేదములను సమర్థింపవలసి యున్నది.

అట్లే ''అస్య శ్రీరుద్రాధ్యాయ ప్రశ్నమహామన్త్రస్య అఘోరఋషిః అనుష్టుప్ఛన్దః ...'' ఇత్యాదిగా దాక్షిణాత్యులు చెప్పుదురు. ''సకలస్య శ్రీరుద్రాధ్యాయస్య । రుద్రో దేవతా । ఏకాగాయత్రీచ్ఛన్దః త్రిస్రో ఽనుష్టుభః తిస్రఃపఙ్క్తయః సప్తానుష్టుభో ద్వేజగత్యౌ'' అని (ఆంధ్రులు పెక్కుమంది) అందురు. ''మహాన్యాస పూర్వక స శాస్త్రీయ రుద్రాభిషేకవిధి'' గ్రంథసంపాథకులు శ్రీ కూచి వీరభద్ర శర్మగారి గ్రంథము 171వ పేజిలోను గలదు. వావిళ్ళ వారి గ్రంథములును ఇంతే.

ఇక చమకాను వాకములు '' ఆద్యా గాయత్ర్యాగ్ని వైష్ణవీ శిష్టం యజుః'' అని ఉన్నది. యజుస్సులు అని త్రోసి వేసినవో ,ఎట్లు? నమకములో గూడ యజుస్సులు చాలా ఉన్నవి గదా? వీనికి ''ఛందాంసి'' యను పేరు ఘృతకోశాతకీ న్యాయమగుట లేదా? ఇవి వేదభాగములు కాక పోవుటెట్లు? అను ప్రశ్నలుదయించును.

సౌరాష్టాక్షరీ మన్త్రము దీనికి మార్కండేయ శర్మగారు. శ్రీ దై.కోటీశ్వరశాస్త్రిగారి '' మహాసౌరమన్త్ర విధానము'' (1914) గ్రంథము మొదటి పుటలో ''గాయత్ర్యాది సప్త ఛందాంసి'' అని గలదు - పూర్వప్రణవము లేకుండ ఏడే అక్షరములు - మన్త్రము పేరులోనే ''అష్టాక్షరి'' గదా! మరల సావిత్ర బ్రాహ్మణం అష్టాక్షరత్వము నిరూపించినది. సూర్యాథర్వ శీర్షములో అష్టాక్షరత్వము చూపబడినది. ''సప్తఛందాంసి'' అనుటకు మూలము తెలియుటలేదు. ఋగ్వేదీయము గాదు. ఋక్కు గూడ గాదు, అష్టాక్షరత్వ పక్షంలో- ప్రాజాపత్యా గాయత్రి'' యను యజుస్సుగా నిర్ణయించవలెను.

సప్తాక్షరము స్వీకరించిన దైవీ జగతియగును. కాని శ్రుతి విరుద్ధము. మరొక గ్రంథములో (తమిళ) త్రిష్టుప్ఛందః అని వున్నది. ఏకపదాగాయత్రి గా వచ్చును, (ఏకపదా అనుష్టుప్ గావచ్చు?) ఇట్టి అవాస్తవిక - ఛందో వర్ణనములు సాధారణ అనుష్ఠానపరులకు భయకారణములగుచున్నవి. మహా మన్త్రములు మిక్కిలి రహస్యముగా నుంచబడుచు వేదము

వలె పదుగురిలో పఠన పాఠనములేక ''యథోపదేశం '' అను సంప్రదాయమును శిరసావహించుటచే దోషములకు ఆస్కారముగలదు. ''తాతస్యకూపోయమితి బ్రువాణాఃక్షారం జలం కాపురుషాః పిబన్తి'', ఉప్పునీటి బావి, మంచినీటి బావియును గలిగియున్న వాడు తన తండ్రి ఈ బావినే త్రవ్వించెను గదాయని ఉప్పునీరు తెప్పించుకొని త్రాగవచ్చునా!

గ్రంథము యొక్క ప్రవచనము (నోటితో చెప్పుదురు) - శ్రవణము (చెవితో విందురు), మార్గముగా విద్య లభించినను లిఖిత గ్రంథముల ద్వారా శాస్త్రములను పునఃపునః పరామర్శించుకొనక తప్పదు. సరస్వతి, శారదాంబ బ్రహ్మ, ఆది శంకరుల మూర్తులను, పుస్తకధారులుగా చూచుచున్నాము, భావమేమి?

యజుస్సులకే గాక గాథలకు గద్యలకు గూడ ఛందస్సు గలదు. ఈ గ్రంథము అను బంధములో చూడగలరు.

కృష్ణ యజుర్వేదమునకు యాస్కుడు సర్వానుక్రమణి వ్రాసినాడని వినుట తప్ప గ్రంథము కనబడుట లేదు. వేదపారాయణ కాలములో మూలంలో చెప్పినట్లు అడుగడుగున ఛన్ద, ఛన్ద అనుట తప్ప ఛన్దస్సులు విడమరచి చూచుకొనుట లేదు. ఛన్దస్సుల జోలికి పోవుటలేదు(A9-చూడుడు)

ఋక్సామములకు (ప్రయోజనాత్మకముగా ఛన్దస్సులు వాడదగియున్నను చాలమంది అనుక్రమణికల నిర్దేశముతో ఋషిఛందాదులను పరిపెట్టుకొను వారేగాని పింగల శాస్త్రాధ్యయనం వల్లగాని, ఋ. ప్రా. సూచనలను విమర్శించు కొనిగాని జపానుష్ఠానములందు మన్త్రములు ప్రయోగించుచున్నట్లులేదు. కేవలము శ్రౌతులు మాత్రము ఛందశ్శాస్త్రము తెలిగియుందురని ఆశించదగియున్నది.

స్వాధ్యాయము - పిఙ్గల ఛందశ్శాస్త్రము

వేదములు వేదోక్త కర్మలు త్రైవర్ణికులు పెక్కుమంది విస్మరింపకపోయినను నిర్లక్ష్యము చేయుచున్నారు. ఉపనయనములు జరిగినను బాలకులు పాఠశాలకు వెళ్లి వేదాభ్యాసము చేయుట చాల అరుదు.

బ్రాహ్మణ కుటుంబముల వారుగూడ స్వాధ్యాయ విషయమునెఱుంగక, రామచరితమానస్ చదువుటయో, సుందరకాండ చదువుటయో, విష్ణుసహస్రనామ పారాయణమో, భగవద్గీత చదువుటయో స్వాధ్యాయమని తలచువారు గలరు. ఉత్తర భారతములో పలువురిట్లే తలచుచున్నారు.

యాజ్ఞవల్క్యుడు :-

శ్లో॥ యజ్ఞానాం తపసాంచైవ శుభానాందైవకర్మణాం ।

వేద ఏవద్విజాతీనాం నిశ్రేయసకరః పరః ॥

అన్యత్ర

శ్లో॥ వేదఃశివః శివో వేదః వేదాధ్యాయీ సదాశివః ।

తస్మాత్సర్వప్రయత్నేన వేదమేవ సదా జపేత్॥

''స్వాధ్యాయోఽధ్యేతవ్య :'', 'బ్రాహ్మణస్యనిష్కారణోధర్మః', అనియును చెప్పబడినది. వేదములు నాలుగని చెప్పబడుచున్నను వేదముల ప్రయోజనము యజ్ఞకర్మయందును, బ్రహ్మ జ్ఞాన విషయమునందును ఐక్యమత్యము గాంచుచున్నవి. వానికి రూపభేదమే గాని వాని ముఖ్యోద్దేశ్యములో భేదములేదు. ఋగాది వేదములందు ఛందస్సుగాక విషయవైవిధ్యము గూడ శాఖా భేదమునకు కారణము. వేదమునకు అర్థము తెలుసుకొనవలెనన్నచో ఒక్క గ్రంథముయొక్క అర్థము చెప్పించుకొన్న చాలదు. నానా గ్రంథములకు ప్రవేశసాధనములుగానున్న వేదషడంగముల విజ్ఞానము అవసరము. ఒక్కొక్క శాఖలో విశేషజ్ఞానము సంపాదించుటకు తత్తచ్ఛాఖాసంబంధ గ్రంథములు కూడా చదువవలయును - సామాన్య జ్ఞానమునకు షడంగములు మాత్రమే యవసరము. కావున

నేశాఖవారైనను వేదారంభమునుండియే బ్రహ్మయజ్ఞము నారంభింపవలయును. బ్రహ్మయజ్ఞములో - షడఙ్గాధ్యయనము విహితము.

వేదమునకు అంగభూతములై శిక్షా, వ్యాకరణం, ఛందోనిరుక్త జ్యోతిష కల్పముల అధ్యయనము అనివార్యము.

నియమపూర్వకముగా చేయు వేదభాగములయొక్కయు సంబంధిత గ్రంథముల యొక్కయు స్వాధ్యాయము హవిఃప్రదానాది గుణములుగలిగి యజ్ఞగౌరవముతో బ్రహ్మయజ్ఞమని వ్యవహరింపబడును. ఇది బహుళప్రయోజనకారి. దీనివలన పుణ్యానికి పుణ్యము, పాపవినాశనము, దేవర్షిపితృ ఋణ విముక్తి కారణమగుటవలన జ్ఞానసాధనయందు అడ్డంకులు తొలగి ముక్తిహేతువు గూడనగుచున్నది, పెద్దలు చెప్పిరి. శ్రుతి చెప్పియేయున్నది. వేదాంగములు బ్రహ్మయజ్ఞము నందు క్రమముగా పఠింపబడుచున్నవి. బ్రహ్మయజ్ఞమును శ్రద్ధతో చేయువారియొక్క మహత్ప్రయోజనము కొఱకు పిఙ్గళఛందఃశాస్త్రము ఆంధ్ర భాషలో వ్రాయబడుచున్నది. పింగళ సూత్రము యొక్క సమగ్రపాఠము అందువలనే యీ గ్రంథములో ముద్రింపబడెను.

స్వాధ్యాయమును నిజానికి బ్రహ్మయజ్ఞవిధానముగ చేయునప్పుడు జ్యోతిష గ్రంథములలోను, స్మృతులలోను, ఆపస్తంబధర్మ సూత్రములోను నిషేధించిన అనధ్యాయ నిమిత్తములకు జంకవలసిన పని లేదు. బ్రహ్మయజ్ఞవిధి, ప్రయోజనము, తత్వము, విధినిషేధములు, ముఖ్యవిధానమున కతిరిక్తమైన అనుకల్పవిధానమును, తత్క్షణమే తెలియుటకు అనుబంధము (A8) లో సంక్షిప్తముగా చేర్చియున్నాను. మూలోద్దేశము బ్రహ్మయజ్ఞము స్వాధ్యాయమే యైనను శాఖాంతరములను బట్టి గ్రంథప్రాధాన్యము తర్పణవిధులును సహజ భేదములు గలిగియుండును.

లౌకిక ఛందస్సుల విజ్ఞానము : కావ్యములు శ్రవ్యములు, దృశ్యములు అని ప్రధానముగానున్నవి. పురాణశ్రవణము, మహాభారతాదీతిహాస శ్రవణము ఒక విధము గానున్నవి. హరికథా శ్రవణము నందుగాన-లక్షణములేగాక కొంత దృశ్యమానమగు అభినయము చోటు చేసుకొనును. నాటకాదులు దృశ్యలక్షణము ప్రధానముగాగలవి.

వీనియందు లౌకికఛందస్సులు పద్యములును గీతములును ప్రయోగింప బడును. వైదిక వాఙ్మయమునందు ఋక్కులైనను గావచ్చును యజుస్సు లైనను గావచ్చును గద్యలక్షణములు కలిగియున్నను గురు లఘువుల పునాది రాళ్లపై నిర్మితములైన గణములు, మాత్రలు అను నియమముల జోలికి పోలేదు. మన్త్రకర్తలన్నా మంత్ర ద్రష్టలన్నా అనవచ్చు - వారు పాదబద్ధవార్ణికములు కొన్ని పాదవ్యవస్థలేని వార్ణికములు కొన్ని ప్రకటించిరి.

మన్త్రములను పఠించునప్పుడు ఒకానొక విధముగులయ కనుపించును. అక్కడక్కడ లౌకిక ఛందస్సులుండియుండవచ్చును. వేదములో లౌకిక ఛందస్సుల జోక్యమెంతయున్నది? వేదమూలముగా లౌకిక ఛందస్సు లెట్లా విర్భవించినవి? మున్నగు ప్రశ్నలకు సమాధానములను అనుబంధములో చూడవలెను.

లౌకికములు, వైదికములు అని చేయబడిన ఛందోవిభజనము శాస్త్రకారులందరును స్వీకరించినదే! హలాయుధ భట్టుమాత్రము వైదిక - లౌకిక అను రెండు లక్షణములు గల మూడవప్రకారపు ఛందస్సులను గూడ సూచించినాడు (7-01,02) లౌకిక ఛందస్సుల మీద విస్తృతములును, ప్రౌఢములునగు గ్రంథములు చాల గలవు. చాలవరకు గ్రంథాలయములందు దొరకును. ఇవి కొన్ని ప్రాకృత భాష మున్నగు భాషల ఛందస్సులుగూడ సోదాహరణముగ చర్చించును. ఛందశ్చంద్రిక, శ్రుత బోధము వంటివి విద్యాసంస్థలలో పరీక్షోపయోగి గ్రంథములుగా పరిగణింపబడుచున్నవి. ఛందోమంజరి, వృత్తరత్నా కరము ప్రసిద్ధములు.

వైదికచ్ఛందోగ్రంథములు పునర్ముద్రణములు లేకపోవుట చేతను నాగరలిపిలో నుండుట చేతను కొన్ని మాత్రము హిందీ వ్యాఖ్యలతో ప్రచురింపబడుట చేతను దక్షిణభారతములో పఠన పాఠనములు సన్నగిల్లినవి. ప్రచురణకర్తలు గూడ ఉదాసీనత వహించిరి.

ఏ గ్రంథమైనను సూత్ర పద్ధతిలోనున్న చో వేరుగా ప్రయోజనకారిగాదు. భాష్యములు/వ్యాఖ్యానములను చూడకతప్పదు. వ్యాఖ్యానములు ప్రతిభావంతముగానున్నను సులభగ్రాహ్యములు గావు. భాష్యకారులు, నానా వేద గ్రంథములనుండియు వ్యాకరణము,

నిరుక్తము, మీమాంస మున్నగు గ్రంథములనుండియు నుదాహరణములనిచ్చిరి. సందర్భములు అక్షరస్వరాది స్ఖాలిత్యములు అపపాఠములు గలిగియుండి సాధారణ పాఠకునికి దిగ్భ్రాంతి కలిగింపక మానవు. ప్రాచీన భాష్యకారులు చూపిన సందర్భములు దొరకవు. ఆ వేదశాఖలే అంతరించినవి. పూర్తిగా అదృశ్యమైనవి. హనుమంతుడు నవవ్యాకరణవేత్తయని రామాయణములో గలదు. ఆ వ్యాకరణములేవి?. అన్ని విశిష్ట గ్రంథములు లేవు. పెక్కురు కొన్ని గ్రంథముల పేర్లు వినని వారుగూడా ఉందురు.

అందుచేత అవశ్యప్రమాణవాక్యములను, ఉదాహరణములను సంపాదించి, వాని తాత్పర్యమును వ్రాసి ప్రధానగ్రంథము యొక్క పఠన పాఠనములలో నుత్సాహము గలిగించుట, ఉదాహరించిన సందర్భములున్న గ్రంథములందు ఉత్సుకతరేకెత్తించుట, బ్రహ్మయజ్ఞము యొక్క స్థూల స్వరూపమును ప్రదర్శించుటయును గ్రంథముఖ్యోద్దేశములు. బ్రహ్మయజ్ఞము, బ్రహ్మయజ్ఞమనుచున్నారు, దీని సంగతియేమిటియని గ్రంథము పరిశీలించినచో మనము శక్తికొలది నియమపూర్వకముగ నధ్యయనము చేయవలసిన మత గ్రంథముల మొదటనున్న ప్రతీక వాక్యములు గనుపించును. ఇవి మనలను గొప్పదారి పట్టింపగలవు.

ఈ విధముగనే వివిధ వైదిక వాఙ్మయపు గ్రంథములు పరిశీలించుటలో నాకు స్ఫూర్తి కలిగినది.

సంస్కృత భాషాజ్ఞానము : అనేక సంస్కృత గ్రంథములకు భాషాంతరీకరణములు, అనువాదములు తెలుగులో గలవు. వేదాంతగ్రంథములు, మూలములు పునర్ముద్రణములగుటయే గాక తెలుగులోనికివచ్చి ప్రచారము గాంచుచున్నవి.

హిందూధర్మము కేవలం ఆధ్యాత్మిక చింతగాదు. మన మతము మానవుని సంపూర్ణ జీవనమునకు మార్గచోదకముగానుండి ప్రకృతి, వాతావరణమునకు విరోధము కలిగింపక సర్వపురుషార్థములను గూర్చునది. వైదిక పరంపరాప్రాప్తములగు సనాతన ధర్మగ్రంథములు మనదేశభాషలలో లేవు. గృహ్యకర్మ సంబంధమైనవి సంస్కృతము - తెలుగుటీక చేర్చి తెలుగు లిపిలో ముద్రింపబడినవి. మిగిలిన భాషలలో గూడ పరిస్థితి యించుమించుగా నిట్లేయున్నది.

శ్రౌతకర్మ నిర్వహణము చేయువారికి వ్యాకరణ తర్క మీమాంసా శాస్త్రములు నేర్చుకొనియుండుట వలన భాషాజ్ఞానము మెండుగా నుండి వైదిక విషయములేవైనను సులువుగా గ్రహింపగలరు.

కొందరు ఏకాగ్నికాండము గూడ చూడకయే ప్రయోగగ్రంథములతో గృహ్యము నడిపింప గలవారు గూడగలరు. కొంచెము భాషాజ్ఞానము చాలును. పితృకర్మజోలికి పోయినచో ధర్మశాస్త్రముల మీద మంచిపట్టుండవలయును. కేవలము పౌరోహితుడు విద్వాంసుడైనచో ప్రయోజనములేదు, యజమానునికి కర్మజ్ఞానము ఎక్కువ లేకపోయినను, కర్మప్రయోజనము తెలిసి విశ్వాసము ఉండి తీరవలెను. ''కర్మసమృద్ధిరస్తు వేదసమృద్ధిరస్తు'' అను వాక్యముల ఫలము చేకొనవలసి యుండును. ఫలమునుద్దేశించి సంకల్పముచేసియే కర్మారంభము. గృహ్యసంస్కారములార్భాటముతో జరుగుచునేయున్నవి. అవి యెట్లు జరుగుచున్నవో విడియో దర్శకులకు తెలియును; విజ్ఞులూహింపగలరు.

వైదిక విధానపరమైన కర్మకాండవలన సాధించు ఫలము (పుణ్యము అనిగూడ అనవచ్చును) ఆయురారోగ్యైశ్వర్యాదులు. ఇవి చిరకాలమనుభవింప దగినవి. కేవలయుక్తియుక్త ఉద్యోగము ద్వారా ఆర్జించినవి అల్పకాల భోగ్యములై స్వజనులకు గూడ కష్టములు గూర్చునవే, ఇచ్చట చెప్పవలసిన దేమనగా యజమానుడు స్వయముగా కొంతైనా అధ్యయనము చేయవలెను. వేదతత్వమును గ్రహింపని వారు వ్రాసిన గ్రంథములు చదివి లాభము లేదు. మూల స్తంభములుగానున్న శాస్త్రగ్రంథములను రుచి చూడక తప్పదు.

మరి మంచిగ్రంథములు హస్తలిఖితములు గానుండినవి. కొన్నింటిని పాశ్చాత్యులు, పండితులైనవారే, ఉద్ధరించి ముద్రింపించుటచే వెలుగులోనికి వచ్చినవి, వీని వ్యాఖ్యానములు జర్మను, ఇంగ్లీషు భాషలలోను కొన్ని సంస్కృతములోను గలవు. సంస్కృత గ్రంథములు నాగరలిపిలో ఉన్నవి. రాష్ట్రభాషయగు, హిందీకి ఒక మంచి ఉపయోగము గలదు. వారాణసి నుండి పెక్కు గ్రంథములు ఈ శతాబ్దిలో వెలువడినవి, ఇప్పుడు గూడా యాదిశలో గ్రంథప్రచురణము జరుగుచునేయున్నది.

బహుభాషాజ్ఞానములేక తెలుగు మాత్రమే వచ్చినవారికి నా ఈ గ్రంథము పనికివచ్చును.

... 044.

కొందరీగ్రంథము ఇంగ్లీషులో వ్రాయరాదా యనిరి. సంస్కృత శబ్దములు, మన్త్రములు స్వరచిహ్నములు ఇంగ్లీషులో పెట్టుటకు పాశ్చాత్యులు పడిన తంటాలు పడవలసి వచ్చును. అది చదువగలుగుటకు ఇవ్వవలసిన సూచనలేయొక గ్రంథమగును. కొంచెమో, గొప్ప అనుష్ఠానము చేసుకొనువారు కేవలం ఇంగ్లీషుమీద ఆధారపడరు. సంధ్యావందనము ఈ మధ్య ఇంగ్లీషులో వచ్చినది. అది చూచి చేయు వారెవరో ఊహింపజాలము. ఇట్టి గ్రంథములు సార్వజనీన సభావేదికల వద్ద ప్రచార సాధనముగ వితరణము చేయబడుచున్నవి.

ఇంగ్లీషులో వ్రాసినచో గ్రంథము, పాశ్చాత్యులకైనను భారతీయులకైనను, కళాత్మక, వ్యావహారిక, చారిత్రక, భారత శాస్త్ర (INDOLOGICAL) పరిశోధకులకు పనికి వచ్చునేమోగాని వారికి ఛందస్సుల ముఖ్యప్రయోజనములేదు. ఈ గ్రంథము చివర యీ విషయమునకు ఉపపత్తి ఇచ్చియున్నాను.

మనకిట్టుగాదు, 'ఛన్దాగ్ంసీవా ఆజ్యమ్' తై. బ్రా, 3-3-24. ఛన్దస్సులు,కర్మలో నేయి ఎంతముఖ్యమో అంతముఖ్యము. కొన్నిటికి వేద సందర్భములు చూడదగును, ఛందస్సంబంధము అడుగడుగునా తెలుసుకొనవలసినదే. శ్రౌతయజ్ఞములు కొన్ని దేశకాలపరిస్థితుల నెదుర్కొనుచు గూడ చేయబడుచున్నవి. వాజపేయములు మున్నగునవి యీ మధ్యనే జరిగినవి. ఋగ్యజుస్సుల రూపము తెలియుటకును, అర్థగ్రహణమునకును ఛందోజ్ఞానము మిక్కిలి ఉపయోగకరము.

ఇట్టి బహుళప్రయోజక గ్రంథములు దక్షిణ దేశీయులందరికి నుపయోగపడును. కావున భాషాంతరీకరణము చేసుకొనవచ్చును. ఇంగ్లీషు గ్రంథమైనను ఉపయోగించుకొన వలెనన్న అనువాదము చేసుకొనవలసినదే. అందుచేత తెలుగు నేర్చుకొని ఆవశ్యకముగు సాంకేతిక విషయములు పఠింపవచ్చును, శ్రద్ధగలవారిట్లే చేయుదురు - పదవతరగతివరకు చదివిన వారికి బోధపడవలెనని కొన్ని విషయములు పునఃపునఃవ్రాసితిని.

ఇట్టి ప్రయోజనము దృష్ట్యా యీగ్రంథము ఈ రూపములో నవతరించినది.

---o---

ఉపోద్ఘాతము

వేదము అనాదిగను అనంతముగను సంపూర్ణ విజ్ఞానమును గల ఏకైక దీపప్రకాశము. భగవత్కృపాలేశము చేత మంత్రద్రష్టలగు మహర్షులకు వేదవిజ్ఞానము గోచరించినది. అది అక్షర రూపమై వాగ్రూపమై ఛందోలక్షణ విశిష్టమై అవిచ్ఛిన్న ప్రవచన శుశ్రూషా పరంపరాగతముగా ప్రవర్తిల్లుచున్నది. కల్యారంభమును దృష్టిలో నుంచుకుని వ్యాస మహర్షి (నారాయణుడు) వేదమును నాలుగు విధములుగ జేసి వైశంపాయనాది ఋషులద్వారా వ్యాపింపజేసెను. అవియే మహర్షులద్వారా సంహితలని బ్రాహ్మణారణ్యక - ఉపనిషత్తులని ప్రసిద్ధిగాంచినవి . గ్రంథములను భద్రపఱచి పాఠకులకు ప్రయోజనము చేకూర్చుటకొఱకు గ్రంథాలయములున్నట్లు, వేదములను ధరించుటకు విప్రులు నియమింపబడిరి. ప్రవృత్తి ధర్మము - వేదోక్తవిషయమును ప్రవర్తిల్ల జేయు ధర్మమును విస్తరింపజేయుటకు చాతుర్వర్ణ్యవ్యవస్థ, దేవ పితృ మనుష్య గంధర్వాదికము, నానాయజ్ఞసంస్థలు, హవ్యకవ్యనిష్పాదనార్థము కృషి వాణిజ్యాదికము, జీవన సౌకర్యము కొఱకు చతురాశ్రమ వ్యవస్థ విధినిషేధములు, చతుర్విధపురుషార్థములను మిషతో ఈశ్వరుడు అనుగ్రహించియున్నాడు.

వేదములను ధరించుటకు విప్రులు భాండములవలె నుండిరి (తాళపత్ర గ్రంథములను భాండములందుంచెడివారు), పాత్రలు, శుభ్రముగ పవిత్రముగను ఉండి రంధ్రాదు లేకుండ ఉండవలెను. లేనిచో ద్రవమువలె విద్య ఛిద్రములనుండి స్రవించిపోవును. పాత్రలు క్రిమి కీటకాదులచే దూషితమైనచో వస్తువు భ్రష్టమగును. బ్రాహ్మణధర్మసంరక్షణమే శ్రీ కృష్ణావతార రహస్యము. వేదము యొక్క స్వస్వరూపము చెడకుండుటకు, ఆదిదేవుడే శాస్త్రములను సూత్రప్రాయముగ ప్రవచించి - పరంపర ఏర్పరచినట్లు విదితము. వేదములను రక్షించుటకు షడంగములు ఏర్పడినవి.

వేదమే సర్వరక్షకముగానుండగా వేదములను మఱొకటి యెట్లురక్షింపగలదు? వేదములు దుష్టుల యధీనములో బడి పోయినప్పుడు స్వయముగా భగవానుడే ''వేదానుద్ధరతే'' యను శ్లోకములో జెప్పినట్లవతారమెత్తి వేదములను విప్రులను రక్షించుట పురాణప్రసిద్ధము. ''ధర్మోరక్షతి రక్షితః'' యన్నప్పుడు, ధర్మమును వికృతము చేసి యధర్మము చేయక కాపాడుకొన్నచో ధర్మము ఐహికాముష్మికములను సుఖప్రదము చేయును. మనుష్యుని శరీరచర్మము, శరీరమును శీతోష్ణములనుండి కాపాడుటవంటిది.

శిక్షావ్యాకరణ ఛందోజ్యోతిష నిరుక్త కల్పములు సంహితాదులతో సహకరించును, పరస్పర పోషణము పాలనము చేసుకొనుట చే అంగాంగీభావము. ఈ శాస్త్రములు షడంగములు, అంగి యెవరు? వేదపురుషుడు. ''శిక్షా ఘ్రాణంతు వేదస్య''; ''ఛందః పాదౌ తు వేదస్య'', ఇట్లు వేదపురుషునికి శాస్త్రము లేయే యంగస్థానీయములో చెప్పబడినవి. ఒక వ్యక్తి చెవిటి యైనను, గ్రుడ్డియైనను, కుంటియైనను అసమర్థుడు, అసంపూర్ణుడు, అసమర్థుడు, అయోగ్యుడు. కావున సశాస్త్రం వేదమును అధ్యయనము చేయవలెను.

వేదాన్ని సాంగంగా గ్రహించిన తరువాతనే స్వయంగా అర్థజ్ఞానము కలిగేది. అర్థజ్ఞానమునకువ్యాకరణమే గాక స్వరశాస్త్రమగు శిక్ష; మంత్రస్వరూపమును, పరిమాణమును, ఋషి దేవతా అర్థనిర్ణయమ ప్రయోజనములు, వినియోగమును,బీజమువలె గలిగియుండు ఛందస్సును మిక్కిలి యవసరము. నిరుక్తప్రక్రియ వేదమునకు అన్వయము చెప్పుటకు నిర్వచన పద్ధతి నవలంబించి మార్గదర్శకము. వేదము యొక్క కడపటి ప్రయోజనమును జ్యోతిషము, కల్పముల ద్వారా సాధింపవలయును. పుత్రకామేష్టినుండి అశ్వమేధ పర్యంతము యజ్ఞ సాధ్యములే. యజ్ఞము బహులార్థసాధకము. కృషివ్యవసాయములకు జనని. మనోవాక్కాయములను సర్వ ధర్మములను నొక్కచోటయే

ఐక్యము చేయును. కర్మాచరణమును బ్రహ్మోపాసనగ విద్వాంసులు చూతురు. శ్రేష్ఠతమ కర్మ యజ్ఞమే.

దక్షిణాయనములో 5 నెలలు సంహితాబ్రాహ్మణారణ్యకములను ఉత్తరాయణములో ఏడు నెలలు షడంగాధ్యయనము, యజన యాజనములను ప్రత్యక్షముగా నెఱుగుటయును జరుగుచుండెడిది. నేడు విద్యార్థులకు ధారణాధ్యయనము సంపూర్ణమైనతరువాతనే మిగిలిన చదువులు తలపెట్టుచుందురు. అంతవరకు పారాయణమునందే ప్రసక్తి గల్గియుండుట చూచుచున్నాము.

ఛందశ్శాస్త్ర గురుపరంపర—



నోటు : ఈ రెండు పరంపరలేగాక యుగానుసారముగ 30 మంది గల ఋషి పరంపర లను గూడ యుధిష్ఠిర మీ మాంసక్ చూపి యున్నాడు. ఈ ప్రక్కన చూపబడినవి యాదవప్రకాశభాష్య గ్రంథమునందు సంపాదకునిచే చూపబడినవి.

పూర్వోక్త పింగళ శాస్త్రమొక్కటియే ఉపలభ్యము. గరుత్మంతుని గ్రంథము గూడ గానరాదు.

పింగళుడు శేషవాసుకిలవలె నీశ్వరసాన్నిధ్యమును గాంచిన నాగుడని చెప్పబడినది. నాగులు గూడ కామరూపత్వము గలిగినవారు. ఈతడు శివప్రసాదముచేత విశుద్ధమతి, ఈశ్వర కృప కలిగినచో ఛందఃశాస్త్రప్రవక్తృత్వముగాని మహర్షిత్వముగాని యసంభవములుగావు. కొందరు ఈయన నాగవంశీయుడని, మానవ ప్రకృతి గలిగిన మహర్షియని కొందరు!

సూత్రములలో సైతవస్య అని యాస్కస్య అని యుండుటవలన పింగళపూర్వవర్తులని వీరిని పరంపరలో చేర్చి యుందురు. వీరందరును పూర్వాచార్యులు గాక పోవచ్చును. ఈయన యొక్క గురుపరంపరలో వారైనచో ఒక సూత్రములో గూడ బేదాభిప్రాయము శిష్యునకు దగునా?

దీని యర్థమేమనగా ''ఆయా ఆచార్యులు తమతమ తావులందు తమ పాఠశాలలలో బోధింపగా పింగళునియొక్క అభిప్రాయముతో ఒకటి రెండు చోట్ల విభేదమున్నట్లు గోచరింపగా పింగళుడు స్వపక్షముతో బాటు అన్య పక్షముల గుణమును గూడ గౌరవించుట చే వారి నామధేయములు పింగళసూత్రములలో నెక్కాను. వారిలో కొందరు ఈయన సమకాలీనులు గూడ గావచ్చును. సైతవ మాండవ్యాదులు ఛందోగ్రంథకర్తలు గూడ నగుదురా? గ్రంథము లెప్పటను లేవు గనుక వారు ఛందశ్శాస్త్రమును రచించిరన జాలము.

వీరికి ఆచార్యత్వము / ఉపాధ్యాయత్వముగాని యుండి శిష్యులకు ఒకటి రెండు

విషయముల యందు మాత్రము తమ స్వకీయమతముగా బోధించుచురాగా ఆయా విషయములలోనే పింగళుడు తన శాస్త్రములో వారి మతములకు కొంచెము స్థానము నిచ్చెననవచ్చును. ఇవి చరిత్ర కందిన విషయములుగావు. పురాణములలో చెప్పబడిన పరంపరలు ఏకల్పములోనివో ఏ మన్వంతరములోనివో - దేశకాల భేదములు దురూహ్యములు. పింగళుని పాణిని యొక్క అనుజుడని షడ్గురు శిష్యుడు తన వేదార్థదీపికలో చూపియున్నాడు. పింగళ శబ్దవాచ్యుడు మరొకడు పాణినికి కనిష్ఠ భ్రాతయట! పతంజలినే పింగళుడని తలచిన వారు గూడనున్నారు.

మరి, ''మాఠరః పింగలో దండశ్చండాంశోః పారిపార్శ్వకాః॥ (ఇత్యమరః॥ దిగ్-౧౦౪) సూర్యుని పారిపార్శ్వకులలో నొకడట!

ఈయనను, నాగవంశీయుడని, నాగలోక వాసియని తలచుటయే మంచిది. భూలోకము అటు స్వర్గలోకీయులకు నిటు పాతాలాద్యధోలోకీయులకు గూడ విహారస్థలమే - కర్మభూమి ! పింగలాచార్యుడని పింగల మహర్షియని తలంపవలెనేగాని ఆయూరు వాడని, యీయూరి వాడని, నిరాధారముగా చర్చించుట వృథాయను తలంపుతో చారిత్రకాంశమును విరమించుచున్నాను.

ఒక కథనము - పిగళుడు ఒకనాడు సముద్రతీరమున విహరించుచున్నాడట. గరుత్మంతుఁడు ఆక్రమించుటకు (Attack) రివ్వునగదిగెనట, ''నిన్ను భక్షింతును. సర్పము లు నాకాహారముగా నిర్ణయింపబడినవి''. అని పలుకగా పింగళుడు చకితుడై ''గరుత్మంతా! నీవు మహాబలశాలివి. నిన్నెవరాపగలరు? నీవు నన్ను సంహరించినచో నాయందు ధారణారూపములో నున్న ఛందశ్శాస్త్రము అంతమొందును. కావున ఈ శాస్త్రమును సావధానముగా విన్నచో నేను శరీరత్యాగమునకు భయపడవలసినది లేదు'' - అనెను. గరుడుడు సత్వరము శుశ్రూషోన్ముఖుడాయెను. పింగళుడు ప్రవచనము జేసిన దంతయు గరుడుడు గ్రహించి యానంద సంభ్రమమున నాగభక్షణమును విస్మరించెను.

గరుడునికి ఛందస్సులతో కడుపు నిండినది. పింగళుడు, గరుడుని తత్కాల ప్రకృతిని, శాస్త్రములో తాదాత్మ్యమును గమనించి ''చతుర్భిర్యకారైర్భుజంగ ప్రయాతః'' అను జగతీ ఛందస్సు లక్షణంను పాడుకుంటూ సముద్రమార్గముగా తన లోకమునకు వెళ్లి నాడు'' - అని ప్రతీతి. గోవ్యాఘ్ర సంవాదమువలె ఇదిగూడ నొక యుపదేశమును ప్రసాదించునాఖ్యాయిక. ఇది - డా॥ వేణీరామ్ శర్మగారి గ్రంథములోనిది.

''ఛందోజ్ఞాననిధింజఘాన మకరో వేలాతటే పింగలమ్ '' అను పద్యభాగము పంచతంత్రములోనిది విష్ణు శర్మ వ్రాసినది. అంతమాత్రము చేతనే పింగళుడు సముద్రతీర ప్రాంతనివాసియని చెప్పలేము.

ప్రాకృతపైంగళమనియు, ప్రాకృత పింగళ సూత్రమనియు ఒక గ్రంథముగలదు. దాని కర్త గూడనీ పింగలమహర్షియే యని కొందరి యభిప్రాయము. '' పైంగలమను'' శబ్దము ఛందశ్శాస్త్రమను పదమునకు పర్యాయవాచి. ఛందోఉను శాసన సంపాదకులు డా.॥ హెచ్. డి. వేలంకర్ , ప్రాకృతపైంగల సూత్రములను 'ఛందోఉను శాసన' గ్రంథములో చూపి యుండిరి. అవియును సంస్కృత భాషలోనే ఉన్నవి.

భట్టహలాయుధుడు : సంస్కృత సాహిత్య చరిత్రలో భట్టహలాయుధుడను, పేరుగల యుద్దండ విద్వాంసులు పలువురున్నట్లు తెలియుచున్నది. పింగళ ఛందః సూత్రమునకు మృతసంజీవనీ నామ వృత్తిని వ్రాసిన దెవ్వరు? ఎవరో! కింవదంతులే యున్నీ. భట్టహలాయుధుని గూర్చిన కొన్ని వివరములను గ్రంథాంతరములనుండి గ్రహించి సంగ్రహపఱచి యుదాహరించుచున్నాను. ఈయన --

1. వంగదేశాగత భట్టనారాయణ పండితుని వంశములో 12వ తరము వాడవియును, మరియును లక్ష్మణ్ సేన్ మహారాజు యొక్క సభాపండితుడు (12వ శతాబ్దిలో) అని.

2. గౌడదేశీయుడు - పదవశతాబ్దియని, యొకవాదము గలదు.

3. శాలి. శక 15 వ శతాబ్ది, హలాయుధకృత "కవిరహస్యము" నందు విజయనగర సామ్రాజ్య - కృష్ణరాజువర్ణనవలనను, (హర్షచరితాదులలో గూడ గన్పడుచున్న) నమస్తుఙ్గశిరశ్చుంబి చంద్రచామరచారవే " యను శ్లోకములో వర్ణన కృష్ణదేవరాయల సాధారణ చిత్తరువులలోని కిరీట కేతనములకు (కుచ్చు) సరిపడుటవలనను విజయనగర సామ్రాజ్యానికి ఈయన యొక్క సమకాలీనత్వం ప్రతీతము.

భట్టహలాయుధుడు, దాక్షిణాత్యుడని, గౌడదేశీయుడని, వంగదేశీయుడని, విదేహవాసియని, మైథిలీ బ్రాహ్మణుడని గంగా తీరనివాసియని నుడివిరి. దర్భంగా జిల్లాలో భట్టశబ్దపూర్వక నామములతో నాలుగు గ్రామములు గలవు. భట్ సిమ్రీ (భట్టశిరోమణి), 2. భట్ గా మా (భట్టగ్రామము) 3. భట్పురా, (భట్టపురము) 4. భట్రా (భటవరా) - ఇందొక గ్రామము ఇతనిదని యనుకొనుట జరిగెను. భట్టహలాయుధుడు దీర్ఘఘోష వంశజుడనియును, దీర్ఘఘోషులు మైథిలీ బ్రాహ్మణులలో నే యుండుటవలన మిథిలా ప్రదేశీయుడని, 1030 శకాబ్ద ప్రాంతమువాడని డా॥ శ్రీ వేణీరామ్‌శర్మగౌడ్ వ్రాసెను. "విదేహామైథిలే సమే " అని అమరకోశము.

భట్టి, భట్టు, భట్ల, భొట్లు - ఆంధ్రవిప్రులయింటిపేర్లలోనేగాక, అన్నంభట్టు, నన్నయభట్టు మున్నగు వానిలో 'భట్టు' నామాంతశబ్దితమైయుండు వారాంధ్రులలో గలరు. భట్టిప్రోలు గ్రామము ప్రసిద్ధమే. భట్టుమూర్తి, కాశీభట్ట, రాంభట్ల మున్నగు ప్రసిద్ధ పదములు గలవు.

పింగళ ఛందః సూత్రప్రాశస్త్యము - వైదిక ఛందశ్శాస్త్రమునకు ప్రాచీన ముఖ్య గ్రంథములు :-

1. ఋక్ప్రాతిశాఖ్యమ్ (16,17,18 పటలములు) శౌనకోక్తమ్. ఉవటవ్యాఖ్యగలదు.

2. ఋక్సర్వానుక్రమణీ - పరిభాషాప్రకరణము (కాత్యాయన కృతము షడ్గురు శిష్యుడు భాష్యకర్త).

3. ఋగ్వేద సర్వానుక్రమణీ -వేంకట మాధవ కృతము

4. నిదాన సూత్రము - పతంజలికృతము

5. ఉపనిదానసూత్రము - గార్గ్యప్రోక్తము (1,3 అధ్యాయములు)

6. శాంఖాయన శ్రౌతసూత్రము - సప్తమాధ్యాయాంతిమ భాగము

7. ఋగర్థ దీపిక - వేంకటమాధవ ప్రోక్తము

వైదిక - లౌకిక ఛందస్సుల రెంటిని వర్ణించినవి.:-

1. పింగళనాగ ప్రోక్త ఛందసూత్రమ్ (ఛందోవిచితిః) దీనికి భట్ట హలాయుధుడు వృత్తిని, యాదవప్రకాశులు వ్యాఖ్యానము వ్రాసిరి.

2. జయదేవప్రోక్తం ఛందః సూత్రమ్,

కాత్యాయనీయ సర్వాను క్రమణీ భాష్యకారుడు, షడ్గురు శిష్యుడు తన వేదార్థ దీపికయను గ్రంథంలో ''సూచ్యతే హి భగవతా పిఙ్గలేన పాణిన్యనుజేన క్వచిన్నవకాశ్చత్వారః'' అని భగవచ్ఛబ్దముతో గౌరవించెను. ''పి. సూ. 3-33 ఉదహరించెను ''

'మ గణము వలె సర్వగురుత్వము గలవాడు ఆచార్యుడని పింగళుని శబరస్వామి తనశాబరభాష్యములో ప్రశంసించెను.

శౌనకీయ ఋగ్వేదప్రాతిశాఖ్యంలో కొన్ని (1.) సూక్ష్మభేదములు చూపబడినవి (2.) లఘువులు గురువులే గాక లఘీయ గరీయములు వర్ణింపబడినవి (3) రెండక్షరముల న్యూనాధికత్వములు గల ప్రతి ఛందస్సునకు (21కి) విశేషనామకరణము (±2 మార్పులకు) చేయబడినది. (4) యజుషాంషట్ ,సామ్నాంద్విః, ఋచాంత్రిః, అను పైంగళములకు ఋ. ప్రా. లో వ్రాయబడినది అను వాదరూపమే. (5) ప్రగాథముల ప్రశంస ఛందశ్శాస్త్రంలో లేదు. కావున పింగళ ఛందశ్శాస్త్రమునే ప్రాచీనతరముగ గుర్తించిరి. (విశల్యకరణి వ్యాఖ్య.)

కాత్యాయన ఋక్ సర్వానుక్రమణీ, అనేక సూత్రములను యథాతథము ఋగ్వేదమునకు పనికి వచ్చునవి పైంగలమునుండి గ్రహించినది. ఈయనే రచించిన శుక్లయజుస్సర్వానుక్రమణి ఋక్సర్వానుక్రమణి యొక్క దారినే నడిచినది. అగ్ని పురాణం 328 అధ్యాయమునుండి 335 వరకు ఛందస్సులను చక్కగా వర్ణించినది. 328-1 శ్లో. లో ''ఛందోవక్ష్యే మూలశబ్దైః పిఙ్గలోక్తం యథాక్రమమ్ ।'' అని యున్నది. పింగళసూత్రగ్రంథము యొక్క తప్పొప్పులను ప్రక్షిప్తవిషయములను, విస్రంసిత విషయములను అగ్నిపురాణ సాహాయ్యమున నెఱుఁగుచున్నారు.

గరుడపురాణం పూర్వఖండం 207 నుండి 212 అధ్యాయములలో అనేక ఛందోవిషయముల వృత్తలక్షణములువచ్చినవిగాని వైదిక ఛందోవిషయం దీనియందు వర్ణింపబడలేదు. విష్ణుధర్మోత్తరపురాణంలో 3 వ అధ్యాయములో గాయత్రి నుండి కృతి వరకు ఛన్దస్సుల సామాన్య లక్షణములున్నవి, లఘుగురు నియమము, ప్రస్తారమును గలవు. వృత్తముల వర్ణనలేదు నారదీయ పురాణంలో 57 వ అధ్యాయములో లౌకికవైదిక ద్వైవిధ్యము, గణసంజ్ఞలు, సమ అర్ధ సమాది లక్షణములు, ఉక్తాదులు గలవు, ప్రస్తారం వర్ణింపకుండగనే ''ప్రస్తారభేదములవలన అనన్తవృత్తములు పుట్టు చుండును'' అని విరమింపబడెను. ఛందోఽనుశాసనాది గ్రంథములు లౌకిక ఛందస్సంబంధులగుటచే వానిని చర్చించుట లేదు.

పింగల సూత్రము:-

1. పైనుడివిన గ్రంథములన్నిటి యందును ప్రాచీనతమము

2. మిగిలిన గ్రంథములు - అనగా పూర్వవర్తులేవియును కానరావు

3. సూత్రగ్రంథమున కుండవలసినవి గుణములుగలిగి సలక్షణముగానున్నది.

4. నాలుగు వేదములకును సామాన్య విషయమును, లౌకిక ఛందస్సును గూడ ప్రతిపాదించుటచేతను ప్రాచీనస్మృతి కారులు, పౌరాణికులును దీనికి షడంగత్వమును చెప్పుట జరిగినది. ఇది వేదాంగము.

సూత్ర విధానము : - శాస్త్రగ్రంథములు మనకు మూడు రూపములలో గలవు, (1) శ్లోకరూపము (2) సూత్రరూపము (3) గద్యరూపము (గద్యపద్యాత్మకములు గూడ లేకపోలేదు. సూత్రముల వైశిష్ట్యత యేమి? ప్రయోజనమేమి? సూత్ర నిర్మాణమెట్టిది? అను విషయములు విద్యార్థులకు తెలుపవలయును.

సూత్ర - విధానము మిగతా శాస్త్రరచనలతో భేదించుట యేలననగా - ఎక్కువ విజ్ఞానము అల్పాక్షరములతో సూటిగ చెప్పబడును. సూత్రము సంపూర్ణవాక్యముగానుండదు. మొదట సర్వశాస్త్రమును అర్థము చేసికొనుటకు కావలసిన ముఖ్యసూత్రములుండును. వీనిని ప్రత్యాహార సూత్రములందురు. ఒక్కొక్క పరిచ్ఛేద విషయమును వర్ణించుటకుముందు, అధ్యాయారంభములో గూడ అధికారిక సూత్రములుండును. ఈ అధికారిక సూత్రములయధికారమెంత వరకు అనగా నెన్ని సూత్రముల వరకు సాగునోదానికి సంకేతములు దొరకును. సూత్రములు పద ప్రామాణ్యము, వాక్యప్రామాణ్యమును గలిగి విస్పష్టత చూపుతూ పూర్వాపరవిషయములలో సందిగ్ధత కల్పించక ఇటుక మీదనిటుక పేర్చినట్లు పక్కాటి క్రమముతోనుండి స్వయం పరిపూరకమై స్వమతమును స్థాపించుచు, మతాంతరములయౌచిత్యమును యథోచితము ప్రదర్శించుచు స్వతః ప్రామాణ్యమును సంతరించుకొని అధీతశాస్త్రులకు కొంగుబంగారముగనుండి అధ్యేతలకు మార్గ బోధకముగుచుండును. సూత్రములే నిత్యక్రియలు, బహుళవ్యాప్తి అపవాదములు మున్నగునవి సూచించును. సూత్రగ్రంథములో సూత్రములు వృత్తాంతర్భాగములు గానున్నవి కంఠస్థము చేయుట సులువు. అంతర్విరోధము గలిగిన చోట పరిష్కారము కూడా సూత్రములందే ఉండును.

పింగళ సూత్రములో అధ్యాయ సమాప్తి ''ఇతి'' శబ్దముతో సూచించబడెను. ఇతర సూత్రగ్రంథములలో అధ్యాయ పరిసమాప్తికి,ప్రశ్న పరిసమాప్తికి. ''ద్విరుక్తిః ప్రశ్న సమాప్త్యర్థా'' అను లక్షణము గ్రహితము.

ఉదాః- యచ్చాన్యత్పరిచక్షతే యచ్చాన్యత్పరిచక్షతే ॥ అ. ఛ. సూ. 1-32-11 వివర

శాస్త్రములు :- ఒకే విజ్ఞానశాస్త్రమును క్రోడీకరించుటలో గణితము భౌతిక విజ్ఞానము రసాయనిక శాస్త్రము మున్నగునవి విడిగా ఏర్పడినవి. ఏర్పడినది విడిగా ఐనను శాస్త్రవిషయములను సాధించునప్పుడు తగువిధముగా కలుపుకొనవలసినదే.

వేదము:- దీనిని శంకరులు శాస్త్రమనియే చెప్పిరి. వివిధ శాస్త్రములు వేదము యొక్క సేవయందు భాగము వహించి ఆస్తికుల విజ్ఞాన సంపదయైనది. పాణినీయ శిక్ష సూత్రరూపము ఒకటి శ్లోక రూపమొకటి కలదు. పాణిని వ్యాకరణమష్టాధ్యాయి సూత్రగ్రంథము, వేదాంగ జ్యోతిషము, నారదీయ శిక్షా, వృత్తరత్నాకరము, ఋగ్వేద ప్రాతిశాఖ్యము శ్లోక రూపములకు ఉదాహరణములు. ఋగ్వేదానుక్రమణి శ్లోకాత్మకము, ఆపస్తంబ గృహ్య - శ్రౌత - ధర్మ సూత్రములు సూత్రములే. వైదిక నిఘంటువు సూత్రాత్మకము. కీ.శే. వర్ల గణపతి శాస్త్రి గారు దీనిని శ్లోక రూపములో ''గణపతి వైదిక నిఘంటువు'' గా రచించిరి. పదపాఠస్వరముల చిహ్నములతో ఉన్న నిఘంటువు శ్లోక రచనలో సంధులు వేయుటయను క్లేశము పొందెను. వారు స్వరచిహ్నములను విసర్జించిన యశస్సును వరించిరి. నిరుక్తము గద్యాత్మకముగానున్నది. పద్యమైనను గద్యమైనను పైనుడివిన అల్పాక్షరత, విస్పష్టత మున్నగు గుణములున్నచో సూత్రగ్రంథమనబడును. అమరకోశ శ్లోకములలో సూత్రములు స్పష్టము.

శాస్త్రముల భాష్యములు, వార్తికములు, కారికలు కొన్ని పద్యాత్మకములు కొన్నిగద్యాత్మకములు కొన్ని ఉభయాత్మకములు.

సూత్ర ప్రయోజనము : - నిత్య సంభాషణములో నిత్యః,ధార్యః, తోర్లి, గ్రుల్, అనుమాటలకు అర్థము శబ్దార్థము మాత్రమే. తోర్లి, గ్రుల్ కి అర్థమేమియులేదు. (1) నిత్యః '' ఆ. గృ. 2-5-15, (2)ధార్యః 2-5-16 సూత్రము యజుర్వేదికి (1)ఔపాసనాగ్ని గ్రహణముతప్పదు - అన్ని గృహ్యకర్మలు చేయుటకు కావలెను. (2) బ్రహ్మచారికి ధార్యాగ్నిలేదు గృహస్థునికి అవిచ్ఛిన్నమగు ధార్యాగ్ని గృహమునందుండును. ఈ విధముగ రెండక్షరముల సూత్రమునకు గొప్ప అర్థముండును. తోర్లి, పా.సూ. 8-4-59 ఇది వ్యాకరణసూత్రము, సత్+లాపము, సల్లాపము మున్నగు సంధులయందు

ప్రయోజనము. 'గ్రుల్' ఛందస్సూత్రము. లఘువును నిర్వచించుటకు లక్ష్య లక్షణాత్మక సూత్రము. దీనికి ఛందోగ్రంథములో పెద్ద వ్యాఖ్యానము దొరకును.

వట్టి సూత్రములు ఏ మాత్రము శాస్త్ర విజ్ఞానమును గలిగింపవు. దివ్యదృష్టి గలవారికి వానియర్థము తెలియ వచ్చునుగాక ! పాండిత్యమున్నంతమాత్రమున నెవ్వరును వ్యాఖ్యానింప జాలరు. ముందు శాస్త్రమును మూల గ్రంథముతో అన్వయించుట తెలియవలెను. అట్టి వారే సూత్ర గ్రంథములకు వ్యాఖ్యానములు వ్రాయగలరు. శాస్త్రమధ్యయనము చేసినవారికి సూత్రపాఠము ప్రయోజనకారి. సూత్రములకు భాష్యము వ్రాసినవారు దివ్య దృష్టితో మాత్రమే గ్రహించి వ్రాయలేదు. ఈ శాస్త్రములకు ప్రవచనాధ్యయనములు - పఠనపాఠనములు నడచుచుండినవి. అవి అవిచ్ఛిన్నముగా నున్నరోజులలో అధ్యయనము చేసినవారిలో యోగ్యులు విజ్ఞానవంతులు ఋషి ప్రాయులు మాత్రమే భాష్యములను వ్రాయ సమకట్టిరి. భట్ట హలాయుధుడు అట్టివాడే. యాదవ ప్రకాశుడు గూడనట్టివాడే. సూత్రకారుడు, బాదరాయణుడు శారీరకమీమాంస సూత్రీకరించక మునుపు శాస్త్రము లేకపోలేదు. సిద్ధాంతపూర్వాపరములను తపః శ్శక్తివలననెఱింగి బ్రహ్మసూత్రమును కూర్చెను. బ్రహ్మసూత్ర కంఠపాఠముతోబాటు తచ్ఛాస్త్రము గూడ పరంపరగా అధ్యయనములో నుండినదే. ఆదిశంకర, రామానుజ, మధ్వ - త్రిమతాచార్యులు ఆశాస్త్రమును గ్రంథస్థము చేయుటకు జరిగిన ప్రయత్నములే వారి వారి భాష్యములు - వారు విశేషములను చూపకపోలేదు.

అనగా శాస్త్రము దాని సిద్ధాంతముతో బాటు ప్రయోజనములు తెలియుటకు ఉభయప్రజ్ఞలందు వారి తేరుటకు నిరంతరాభ్యాసముగా వలయును. సూత్రములు (Aphorisms), జ్ఞాపనార్థసహాయికలు (Mnemonics = కొండ గుర్తులు) గానుండి యొక తీగలాగినచో డొంక యంతయు కదలునన్నట్లు అర్థసౌలభ్యమును గూర్చునవి. భట్టహలాయుధుడు, యాదవప్రకాశుడు ఉవటుడు మున్నగు వారు పరంపరాగత ఛందః

శాస్త్రమభ్యసించిన వారు, వృత్తి వ్యాఖ్యానాదులు వ్రాయకయే గతించియున్న మనకు వట్టి సూత్రములు మాత్రము పుస్తకములో మిగిలియుండెడివి. మణి సూత్రమెంతో శోభాయమానమైనను తద్ధారణాంతర్యమునెఱుగక పోయిన నేమి లాభము?

పింగళసూత్ర విశేషములు :- సూత్రోద్దిష్ట వాక్య నిర్మాణమునకు సూత్రపదముల విభక్తి వచనములు, అర్థము, వ్యాప్తి సూత్రముల అనువృత్తి, కారణభూతములు. లక్షణములు చెప్పదలచుకున్న వానిని, ఉదాహరణతోనే జెప్పుట. ఉదా :- ధీశ్రీస్త్రీమ్ - ఇదిమగణలక్షణము, మగణమని పేరు. మగణము లక్ష్యము, 3 గుర్వక్షరములు లక్షణమును చూపినవి.

యతినిర్దేశము - (లౌకిక ఛందస్సు భాగంలో) పింగళుడు ప్రథమతోనే చెప్పెను. వృత్త రత్నాకరంలో కేదార భట్టు తృతీయతో చెప్పెను.

షడంగములు సర్వవేదములకు మూలస్తంభ ములు సామాన్య ప్రధాన విషయ ములనే వర్ణించును. ఒక్కొక్క శాఖకు తత్తద్వ్యాఖా సంబంధగ్రంథము విశేషవిజ్ఞానమును గూర్చును. ఋ. ప్రా. మున్నగునవిగూడ చదువవలెను.

రచయిత యొక్క వేదాధ్యాపక గురువుల మీద విశ్వనాథపఞ్చకమనునది గురుస్తోత్రము, ఆయన తిరునల్వేలి జిల్లావారు. బొంబాయి శంకరమఠములో వేదాధ్యాపకులు గానుండిరి. వారి నామధేయము, (కీ. శే.) హెచ్. విశ్వనాథన్ ఘనపాఠిగారు (తిరువైయూరు)

మంగళాచరణమునందు గణపతిని ప్రణవమును గాయత్రిమంత్రమును, వేదాధిపతులను సప్తర్షులను తైత్తిరీయుల కాండర్షులను, ఛందర్షి, గోత్రకార, ఛందో ఽధిదేవతలు స్వరములు వర్ణములు స్తుతించి, షడంగ కర్తలను కల్పకర్తలను స్తుతించి, వైదిక ఛందస్సు పఠించుటకు ఆంధ్రభాష యుక్తమని, ఇట్టి కారణము చేత ఆంధ్ర భాషనేర్చుకొనుట కూడ సమర్థనీయమని చెప్పబడినది.

అవతారిక :- వేదవిజ్ఞానవిషయములోను షడంగ విషయములోను పఠనపాఠనములందు నెలకొన్న పరిస్థితులు, విద్యాగ్రహణార్హత గలవారి నిరాకరణ, వేదవాఙ్మయముపై నిరాదరణ, స్వాధ్యాయము యొక్కయు, ఛందః శాస్త్రము యొక్కయులోపము, విస్తారముగా నుండుట తలచి సులభగ్రాహ్యముగునట్లు వైదిక ఛ్ఛందశాస్త్రము మూల ప్రమాణ సందర్భములతో తెలుగులోనికి దిగుమతి చేయవలసి వచ్చినట్లు - అవతారిక.

పిఙ్గలఛందస్సూత్రమూల పాఠము : ఇది భాష్యప్రయోజనము కొరకు గాక కేవలం కంఠస్థము చేయువిద్యార్థులకు పనికి వచ్చునట్లు 19 పరిచ్ఛేదములుగ కూర్చబడి 19వ దానిలో పరిచ్ఛేదానుక్రమణి - మాలగ నున్న ఆర్ష పాఠము. ఇది పరిపుష్టముగ గమనించుము వైదికముతో బాటు లౌకిక ఛందస్సూత్రములను గూడ గలిగి యుండి స్వాధ్యాయ శ్రద్ధాళువులకు మిక్కిలి ప్రీతిదాయకమని చెప్పవలెను. ఇందలి సూత్ర సంఖ్య సాధారణముగా పరిచ్ఛేదారంభమునుండి ప్రారంభింపబడెను - 20వరకు నుండును. కొన్నిటియందు తక్కువయెక్కువలు గలవు. ప్రకరణాను సారముగ నుండుటచేత, సూత్ర సంఖ్యానముకొన్ని పరిచ్ఛేదములకు కలిపియే యున్నది. హలాయుధుని వృత్తిలో లేకపోయినను నేను కొన్ని పింగళ సూత్రములను,(మూడు నాలుగు)చేర్చియుంటిని. ~~ఇవి పింగళసూత్రములను మూడు నాలుగు చేర్చియుంటిని.~~ ఇవి నేను వ్రాసిన టీకలోగాని అనుబంధములో గాని వచ్చును.

ఈ మూల పాఠము వేదషడంగాని యును నిర్ణయసాగర్ ప్రెస్వారి గ్రంథమును అనుసరించినది. దీని అపపాఠములు గూడ సరిచేసితిని.

అధ్యాయ - పరిచ్ఛేద సంబంధము

పరిచ్ఛేదము సంఖ్య	1	2	3	4	5	6	7	8	8	9	10
సూత్రములు	12	15	16	20	20	21	8	7	13	20	13
అధ్యాయ క్రమ సంఖ్య	1		2	3				4	4		

అధ్యాయము సంఖ్య 1 2 3 4 4

										మొత్తం ↓
పరిచ్ఛేదము క్రమ సంఖ్య	11	12	13	14	15	16	17	18	★ 19	౧౯
మాత్రములు	20	20	3	20	18	20	15	17	18	౨౯౮
అధ్యాయము క్రమ సంఖ్య		5		6		7		8	-	౮

సూచన:-''అథలౌకికం'' - విభాగము ------ద్వారాచూపబడెను •

★ పింగలోక్తము కాదు!

చివరి పరిచ్ఛేదము 19లో అథానుక్తం '' సప్తదశాఽష్టాదశ'' అని చెప్పబడినది - దీని యర్థమేమనగా 18వ పరిచ్ఛేదములో ''అథాఽనుక్తం '' మొదలైనవి 17 అని. ఇక19వ పరిచ్ఛేదము చిట్టె.

మాత్రవృత్తి - తెలుగుటీక :- సాధారణముగా ప్రతిసూత్రమునకును / శ్లోకమునకు సూత్రవృత్తికిని దిగువనే టీక యిచ్చితిని. 'మయరసతజభనలగ'ముండి పింగళసూత్రములుగా స్వీకరింపబడెను. అష్టగణములకు నాంధ్రభాషలో వాడుచున్నట్లు గురు - లఘు సంకేతములు ,U,I, గా విధింపబడినవి. భట్ట హలాయుధుడు పేషించిన పెక్కు విషయములు చర్చించబడెను. ఉదా : దశవర్ణం, త్రివిరామం, ప్రత్యయహేతవః, సూ1-12

'ధీ శ్రీ స్త్రీ ....గృహే, అను బృహద్వృత్త ఆవిష్కరణము, గణదేవతలు, గణఫలములు చేర్చితిని. "ధీ శ్రీ స్త్రీ...." ఆవిర్భావప్రయోజనముచూపితిని, 26 ఛందస్సులు అని సీమితము, కారణమేమి?

భట్టహలాయుధుడు ఉట్టంకించిన పాణిని సూత్రములు బాలావబోధముగా నుండుటకు అనుబంధములో విశదము చేయబడెను. "ధీ శ్రీ స్త్రీ ...గృహే" వృత్త వ్యంగ్యార్థప్రయోజనమును సమర్థించితిని. ఇంతవరకు ప్రథమాధ్యాయము ప్రతిసూత్రమునకును ఇంగ్లీషు (అరబ్బీ) అంకెలలో పరిచ్ఛేద గత సూత్రసంఖ్యయును బ్రాకెట్లలో అధ్యాయగత సూత్రసంఖ్య తెలుగు అంకెలలోను చూపబడినవి. గ్రంథ మేదో నిర్దేశములేని సూత్ర సంఖ్య సందర్భపడినచో నదియీ పింగలసూత్ర గ్రంథ సంఖ్యయే యని తెలియవలెను. అనగా 2-14 అన్నచో 2వ పరిచ్ఛేదములో 14వ సూత్రమని ప్రధాన గ్రంథపాఠములో చూడవలయును. తెలుగులో వ్రాయునపుడు ఆర్షాణిఛందాంసి, అనుటకు బదులు ఆర్షీఛందాంసి అని అచ్చటచ్చట లింగవ్యత్యయము గలదు. గాయత్ర్యాదులు స్త్రీలింగములగుట వలన, ఆర్షీ, దైవీ, బ్రాహ్మీ అని గూడగలదు.

ఛందోక్షరవృద్ధి, క్రమము చూపుటకు 3+1 అని, 15-1=14 వివర్శగా చూపితిని.

విషయ సంపాదనము : తృతీయాధ్యాయ పాద-ఛందస్సులకు, హలాయుధుడు ఒక్కొక్క ఉదాహరణమునిచ్చినాడు. ఇతరగ్రంథములనుండి పెక్కు ఉదాహరణములను తీసు కొనుట జరిగెను. కొందరు ఉదాహరణీయమంత్రములకు ఛందోక్షరగణన చేయక అట్లే తీసుకొనిరి. నేను చాల మంత్రముల ఉదాహరణములను స్వయముగా అక్షరగణన చేసి చూచితిని. ఇతర ఛందశ్శాస్త్రకర్తల అజ్ఞానమునుచూపుట, అవిద్వాంసులని నిరూపించుట యందు వృథాప్రయాస పడలేదు. నాకు చేతనైనవి సంశోధించి చేర్చితిని.

ఛందశ్శాస్త్ర గ్రంథములలో ఉదాహరణములన్నియును శుక్లయజుర్వేదము నుండిగాని ఋగ్వేదమునుండి గాని చేకొన్నవే యచ్చట గలదు. దక్షిణదేశములో విశేషప్రాచుర్యముగల

తైత్తిరీయమునుండి గాని సామాథర్వణములనుండిగాని ఉదహరింపరాయెను. ఈ విషయములో నాకు మిక్కిలి అసహనము గలిగినది. కృష్ణయజుర్వేదీయ ఉదాహరణములు సేకరింపవలెనని వేదపండితులను పలువురునాశ్రయించితిని. కొందరు కృష్ణయజుర్వేదమునకు ఋషి ఛందాదికము స్మరించు వాడుక లేదనిరి. గోమఠం వారి గ్రంథములో పంచాశత్సంధి విగ్రహము అనువాకాంత విరామము తప్ప ఏమియులేదు. భాష్యగ్రంథములు దొరుకుటలేదు. ఐదారు మంది వద్ద గ్రంథమున్నదిగాని పరిశీలించుట కవకాశములేదు. లైబ్రరీలలో అథవా ఇట్టి అరుదైన గ్రంథములున్నను రిఫెరెన్సు సెక్షను పుస్తకములుగానున్నవి. నేను ఇక్కడ ప్రాత విద్యార్థిగాదు, ప్రాత టీచరుగూడ గాదు. రిటైరై కొన్ని సంవత్సరములగుటవలన గ్రంథస్థ విషయ సేకరణ నా మిక్కిలి కష్టముగా పరిణమించినది.

చివరకి ఎట్లో విషయసేకరణ చేసితిని. గ్రంథాంతమున నేనిచ్చిన గ్రంథాంతరనామ పట్టిక, ఉదాహరణలను చూచినచో నా 'గృహపరిశ్రమ'' Home work ఎట్టిదో గ్రహింపగలరు.

వేదాంగము నాలుగు వేదములకును - సంబంధిత వాఙ్మయమునకు మిక్కిలి బాంధవ్యము గలది. ఋఙ్మంత్రములు యజుర్వేదములోనున్నను, నానావిధముల ఋక్ఛందస్సులు ఋక్సంహితలో చూడవలసినదే. శుక్లయజుర్వేదమునకు ఋషిదైవాదులు చెప్పబడియుండుటచే శాస్త్రకారులు చేయి వేసిరి. పం. కేదారనాథ్ సంపాదిత పింగళ సూత్రములోను (నిర్ణయ సాగర్), యాదవ ప్రకాశ వ్యాఖ్యానముతోనున్న పింగళసూత్ర గ్రంథములో మాత్రమే కృష్ణయజుర్వేదీయ, తైత్తిరీయ, మైత్రాయణీ, కఠ, మున్నగు శాఖలనుండి సందర్భములు చూడగలిగితిని. యాదవప్రకాశుడు చాలాప్రాచీనుడు. ఆయన గాని భట్టహలాయుధుడుగాని ఒకరి వ్యాఖ్యానము నొకరు చూడలేదు. కనీసమువిన్నట్లు గూడ కనపడదు.

నాకు మొదట తెలుగు చేయవలెనను నుద్దేశ్యము కలిగినప్పుడు, పింగళసూత్రము - హలాయుధ వృత్తి - 4 అధ్యాయములు, అనగా వైదికభాగమేదొరకినది. చిరకాలమునకు

పూర్తి గ్రంథము దొరకినది. ప్రథమార్ధములో పూర్తిగా తెలియవలెన్న కొన్ని లౌకిక ఛందస్సూత్రముల అవశ్యకతయున్నట్లు గుర్తించుటచే మొత్తము గ్రంథము చూచిన పిదపనే గ్రంథము పూర్తి అయ్యెను.

కేవలం వేదాంగము పఠించినను, వైదిక ఛందమునందనేక విషయములు తెలుసుకొనవలసియుండును. ఈ వైదికచ్ఛందమే ప్రతి వేదమునకు కొన్ని విశేషములు గలిగియున్నది - విశేష సూత్రములేగాక ఆయా సంప్రదాయానుగతమైన పరిభాష, పదజాలము వ్యవహారములో వైవిధ్యమును సంతరించుకొన్నది.

ఋగ్వేదము విషయములో కొంచెము పాటవము సంపాదించవలెనన్న ఋగ్వేద సర్వానుక్రమణీ, ఋక్సర్వాను క్రమణీ (కాత్యాయనీయా) ఋగ్వేదప్రాతి శాఖ్యం 16-18 పటలములు కనీసం,చూడవలయును. ఇట్లే మిగిలిన వేదభాగములు గూడ, కృష్ణయజుర్వేదమునకు, యాస్కకృతమని చెప్పబడు సర్వానుక్రమణి చూచుటకు గూడ దొరకలేదు. కొంతవరకు భట్టభాస్కరులు వేద భాష్యములో నిచ్చిన ఛందస్సులు చూచు కొనవచ్చును. అచ్చటఛందః శాస్త్రచర్చలేదు. తైత్తిరీయ సంహితారణ్యక బ్రాహ్మణములలో, మూడింటిలోను, ఋక్కులు గూడా చాలాగలవు. మంత్ర భాగమునకేగాక బ్రాహ్మణ భాగమునకు గూడ ఛందస్సున్నది. మన్త్ర ప్రశ్నద్వయము (ఏకాగ్నికాండ) అంతయును మంత్రాత్మకమే, యజుస్సులుగావి ఋక్కులుగాని, వట్టి మాటలు లేవు.

ఛందోదాహరణములు : హలాయుధుడు ప్రథమసప్తకమునకును, ద్వితీయసప్తకమునకుగాని ఉదాహరణములనీయలేదు. ఇవి చాల వరకు ఇతరగ్రంథములనుండి సేకరించినవే. హలాయుధుడు ఋక్సంహితాంతర్గత పాద బద్ధ చందస్సులనుదహరించినాడు. ఇదియును కేవలము తృతీయాధ్యాయమునకు పరిమితము. మరికొన్ని ఇట్టివే ఆర్షపాద ఛందస్సులు అనుబంధము A2-100లో చూడగలరు. అందు వలన ప్రథమసప్తకము ఉదాహరణలు A1 అనుబంధములో నిచ్చితిని. రెండవసప్తకం, A2-131 నుండి 158 (ఆర్ష) వరకు, తృతీయ సప్తకము ఉదాహరణములు చతుర్థాధ్యాయము సూ.౪-౦ ౧ వెంటనే యివ్వబడినవి. శుక్ల

యజుర్వేదము, ఋగ్వేదములనుండి మాత్రమే కాదు, తైత్తిరీయ సంహితా(బ్రాహ్మణారణ్యకములు, సామవేదము, అథర్వవేదముల మంత్రములు సంపాదించి, కొంత సంశోధించి వేసితిని. దీనికి ప్రయోజనముగలదు. పాఠకమహాశయుల ఆవశ్యకతను తలపోసితిని. (A1) లో ప్రథమసప్తక ఉదాహరణములున్నవి.

1. వేదవిజ్ఞానవేత్తలు, వారికి అన్ని గ్రంథములు అందుబాటులోనుండును.
2. ఏదో ఒకశాఖ మాత్రము పఠించినవారు- సూత్రోక్తవిషయమునకుదాహరణములు కొన్ని వారు పఠించిన వేదభాగములో లేకపోవచ్చును.
3. మిగిలిన వారు, ఉపాస్త్రతులై వేదవిషయము పఠింపవలెనను నివృగలవారు.
4. గ్రంథములు కాలక్షేపము కొఱకై చదివెడి వారు. ఉదాహరణములు 2,3 వర్గములను దృష్టిలో నుంచుకొనియే చేర్చితిని.

హలాయుధుడు తనవృత్తిలో పరిగ్రహింపని సూత్రములు : ఈ సూత్రములు, అగ్నిపురాణము, వృత్తరత్నాకరము ఛందో గ్రంథములు, ఋగ్వేదప్రాతిశాఖ్యము మొ॥ వానిలోనుండి మిక్కిలి ప్రయోజకత్వము గలిగియుండుట చేత నా టీకలో 7-06,7-07, 7-08 గా చేర్చితిని - ప్రాగ్గాయత్ర ఛందస్సులిట్లే చేరినవి.

షడ్వింశతిశ్ఛందాంసి (26 ఛందస్సులు) : ఇందలి ప్రాగ్గాయత్రులు + మూడుసప్తకములు, మొత్తం 26. వీనిని రేఖాచిత్రపటము ద్వారా పరస్పర సంబంధము తెలియునట్లు చూపితిని. అవాంతర భేదములు గమనింపుడు. ఇవి సర్వఛందస్సులకు మూల భూతములు.

అనుక్రమణికలు - ఇవి అకారాదిగ చేర్చబడినవి : (i) పింగళ సూత్రానుక్రమణిక: సూత్రమూలగ్రంథములో లౌకిక ఛందస్సూత్రములు గూడగలవు. కావున మొత్తము సూత్రములకు వేయబడినది. ఇంగ్లీషు అంకెలు మూలపాఠం నిర్ణయసాగర్ పుస్తకము ప్రకారమున్నవి. 8-08 నుండి పైవన్నియును లౌకిక ఛందస్సులు. ఈ గ్రంథమునందు అనగా లౌకిక భాగములో వాలసూత్రములు లేవు. మరియును నేను మొదట చూచిన రెండు వైదిక ఛందస్సు ప్రతులలోనూ లేవు. కాని కొన్ని పింగళనాగ ఛందో వివితి భాష్యమునకు

యాదవప్రకాశులు వ్రాసిన భాష్యములోను మరి కొన్ని, హలాయుధవృత్తితో ముద్రితమైన 8 అధ్యాయములఛందశ్శాస్త్రములోను గలవు. కొన్ని ఋ. ప్రాతి శాఖ్యము, ఋక్సర్వానుక్రమణి (కాత్యాయనీయా) ఋగ్వేద సర్వానుక్రమణి, (వెంకటమాధవీయ) భాష్యములోను గలవు.

ఈ అతిరిక్త సూత్రములకు ఉదాః- 17-01A, 17-01B ఇట్లు ABCDలు చేర్పబడినవి. కొన్నిటికి తెలుగంకెలు మాత్రమే గలవు. ఈ అంకెలు గల సూత్రములు వైదికభాగం - నా టిప్పణి గ్రంథములో దొరకును.

తరువాత తెలుగంకెలతో ఛం.శా, అనిగాని యా.ప్ర, అనిగాని ఋ.సర్వా, ఋగ్వేదసర్వా అనిగాని చేర్పబడినవి. 3-౫౭ (ఛంశా) ఇదే 3-౫౬ (యా.ప్ర) లో ఉండును. ఋ. సర్వా. ఇవి పైన వివరింపబడినవి. ఒక్కొక్క సూత్రము, ఛందస్సుగా గూడ చూపబడినది. (A0-000 అనుబంధము)

(ii) అకారాది ఆర్షపాదఛందోఽనుక్రమణిక - (అనుబంధము A2-000) ఈ ఛందస్సులను ఋఙ్మంత్రములనుచున్నాము. ఇవి అన్నివేదములలో గలవు. ఇందులో పైంగళములతో బాటు అపైంగళములను, పాదముల పేర్లతో గాని ఛందస్సుల పేర్లతోగాని, పాదాక్షర సంఖ్య, పింగళ సూత్ర సంఖ్య P, RP, VP, J, VC. R, అను సంకేతములతో నిచ్చితిని - ఆర్షపాద ఛందస్సులు వైదికములు గనుక, ఇతరముల కొరకు దీనియందు వెదుకవలదు. మరియును N. నిదానసూత్రము, UN ఉపనిదాన సూత్రము సంక్షేపముల సూచిలో చూడవచ్చును.

(iii) అకారాది మన్త్రోదాహరణ సూచి చేర్పబడెను, దీనిని గ్రంథము చివర -A23 అనుబంధంగా చూడగలరు.

ప్రగాథ ఛందస్సులు : [అక్షర ఛందస్సులు A1 అనుబంధం లో చూడగలరు] (A2) అనుబంధములో ఋగ్వేదీయములు 38 ఋ.ప్రాతిశాఖ్యంలోని సూత్రంతోను చూపబడినవి. సామవేదీయములు - 64 ఇచ్చితిని - ప్రగాథవర్ణకు సంప్రదాయనిర్వచనములు 15 ప్రగాథములకిచ్చి, ప్రగాథముఖ్య భేదములు, అభ్యాస పద్ధతి

చూపబడినవి. ప్రగాథము లక్షణములు, వాని ఆవశ్యకత, క్షేత్రము వాని నామకరణ వైవిధ్యము, ప్రగథమైన తరువాతను, ఏకవారాభ్యాసము, త్రిస్స్వారము లైనప్పుడు ఛందస్సు ఏమైనట్లు ? వర్ణించితిని. - ఛందస్సుల పరివర్తనము గూడ నిట్టిదే - ఛందస్సుల మార్పిడి సందర్భమెట్టిదో తెలిపితిని.

ప్రయోగకాలంలో మన్త్ర ఛందస్సేమగుచున్నది. యజుస్సుగా మారుచున్నట్లు విధానము చూపించితిని.

ప్రాగ్గాయత్రులు ! వేద సంహితలలో చెప్పబడుట చేత హలాయుధుడు చెప్పలేదని ఆగక యాదవప్రకాశః మున్నగు వారి యాధారముగ A3 లో సోదాహరణముగ ఇచ్చితిని.(A3)

కృతాది భేదములు (A4) ప్రాగ్గాయత్రులతో సహా ఆర్షీఛందస్సులయొక్క న్యూనాతిరిక్త ఛందస్సులు, వేద సంహితలు, పి. సూ., ఋ. ప్రా., ని. సూ., వృ.ర., యాదవప్రకాశుని గ్రంథముల ప్రకారము - 26 ఛందస్సులకు కృతాది భేదములు, ఆయా శాస్త్రకారుల ప్రకారము ప్రామాణిక ఛందోనామములు రెండు సారణిలలో చూపబడినవి (A4-02) (A4-015) ఒక్క గాయత్రి అక్షర ఛందస్సులోనే 37 అవాంతర భేదములు సంభవమని తెలియగలదు. (A4-051)

నిర్వచనాదులు (A5) వ్యాకరణ, నిరుక్త, ప్రాతిశాఖ్యములు మీమాంస మున్నగు గ్రంథములనుండి సూత్రార్థవివరణము, నిర్వచనము, వ్యుత్పత్త్యర్థములు, వృత్తిలో హలాయుధుడు సూచించిన వృత్తముల లక్షణములును సద్యః కాలావలోకనార్థము A5 అనుబంధములో నిచ్చుట యొకవిశేషము.

బీజగణితము (A6) గాయత్రికి 24 అక్షరములని, దైవీగాయత్రికి 1 అక్షరమని తెలియుటవలన, నానా ఛందస్సుల అక్షర సంఖ్య తెలుసుకొనుటకు సులభబీజగణిత సూత్రములను చేర్చితిని. ఇది విద్యార్థులకు మిక్కిలి కుతూహలము కలిగించువిషయము.

ఛందస్సుల వర్గీకరణము (A7) ఛందస్సుల వ్యావహారిక సంబంధము తెలియుగలందులకై వైదిక, లౌకిక, వైదిక+లౌకిక అను విభజనము హలాయుధునిది, ఛందోగ్రంథము యొక్క లౌకికవిభాగములో నుండుటవలన ఆ విషయమును A7 అనుబంధములో ప్రదర్శించి, నానా ఛందస్సుల పరస్పర సంబంధము వంశవృక్షము వంటి చార్టుద్వారా చూపితిని.

స్వాధ్యాయంలో - ఛందశ్శాస్త్రము (A8) ఛందస్సు యొక్క వేదాంగత్వము, బ్రహ్మయజ్ఞావిర్భావము, బ్రహ్మయజ్ఞమను పేరుయొక్క సార్థకత్వము, దాని విధానము, అశక్తునికను-కల్పవిధానము. సాధారణ అనధ్యాయ హేతువులు ఈ విధముగునధ్యయనము సందర్భములో నిరస్తమగుటయును, బ్రహ్మయజ్ఞ ఫలశ్రుతియును, తైత్తిరీయారణ్యకము యొక్క ఛాయలో ప్రదర్శింపబడినవి.

ఛందస్సుల ప్రసంగవముగల వైదికసందర్భములు (A9-01నుండి A9-59) వేదములలో ఛందస్సులను పేర్కొనుట, వానితో చేయబడుక్రియలు, దేవతాసంబంధము, నానా ఫలప్రాప్తి ప్రశంసించు మంత్రములు, బ్రాహ్మణములు తైత్తిరీయశ్రుతులు మున్నగు వానినుండి యథాతథము సస్వరపాఠములు చేర్చితిని, సంస్కృతము తెలిసిన వారికి భాష్యము లేకపోయినను పలుసందర్భములలో చెప్పిన పరమార్థము స్థూలముగ తెలియుగలదు.

ఛందస్సులకు వేదములందే తల్లివేరు, వానికి ఊడలు గూడ విస్తారముగ నుండుట చూచినచో సంఖ్యా ప్రభావవముగల ఛందశ్శాస్త్రము కిరీటములో పింఛము వలె అలంకారమాత్రముగాదనియును యజ్ఞావశ్యక సూచకమని తెలియుగలదు. ఇది A9 అనుబంధములో చూడవచ్చును.

ఋషి-దేవతా - ఛందోవిచారము (A10) : వేదములో కాండర్షి యొకరు, మన్త్రం మొత్తానికి మరొక ఋషి, ఒక్కొక్కయజుస్సు కొక్కొక్క ఋషి. ఇట్లే దేవతలు గూడ వినియోగము బట్టి మారుచుండుట- ఛందస్సును గూడ మార్పిడి చేయుట

చూపుచున్నాము. దేవతల సంఖ్య పరిమితమా అపరిమితమా? వీనిపై శాస్త్రాభిప్రాయములెట్టివి? ఇంద్ర, ఇంద్ర అనిమంత్రంలో ఉంటుంది దానిని సూర్యదేవతాకమంటాడు ! ఛందః శాస్త్రకారుడు ప్రతి ఛందస్సునకు దేవతలను నిర్దేశించినాడు. ఛందఃస్వాభావిక దేవతలకు మన్త్రోక్తదేవతలకు పృథక్త్వంవచ్చిన చోట పరిహారమన్వేషణీయము గాదా? దేవత తెలిసినచో ఛందస్సుల మధ్య చిక్కువిడదీయువచ్చుననిరి గాని మంత్రదేవతలనుండి ఛందోన్నిర్ణయానికి ఏమిమార్గమో? నిరుక్తంనుండి ఋగ్వేదప్రాతిశాఖ్యం, బృ.దే, ఉప. ని. సూ.మున్నగు గ్రంథములనుండి యభిప్రాయములు సేకరించుట జరిగెను. వీని మధ్యగూడ కొంత విరోధము లేకపోలేదు. అనుక్రమణికల కర్తలు, వినియోగ కల్ప నిర్మాతలు వారు చేసిన నిర్ణయములకు ఇట్టి మార్గములనుసరించి, ఆలోచనచేసి యుందురని దిగ్దర్శనము.

ఛందోవైచిత్ర్యములు :- ఒక ఛందస్సుగర్భములో మరియొకటియుండుట, యజుస్సుల స్వభావము, చిన్నయజుస్సులుగా దయానంద సరస్వతి చేసిన విశ్లేషణ, దేవతా-స్వర-వర్ణములు ఛందస్సులకు మతభేదమును బట్టియేవిధము గానున్నవో చందశ్చక్రములద్వారా చూపబడును.

ఛందఃస్వరము :- ఛందస్సులకు పింగళుడొక్కడే స్వరము నిర్ణయించెను, అతి ఛందస్సుల సంగతియేమి? ప్రతి మన్త్రమునకు ఉదాత్తాది స్వరములుగలవు - గాన స్థాయి స్వరములు వేఱని చూపుట, దయానంద స్వామి ప్రతిమన్త్రమునకు స్వరనిర్దేశము చేయుట, గాన ప్రయోజనమునకని శాస్త్రకారుడొకరు చెప్పినను, ఋగ్యజురథర్వణములకు గానము లేదు, సామ వేదములోనున్న "గాన గ్రంథముల మన్త్రములే గానము చేయవలెననియును" పింగళోక్త ఛందస్స్వరమును మంత్రపఠనవేళ మధ్యమ స్వరముగా మాత్రమే యుంచుకొని ఉదాత్తానుదాత్తములు పలుకవలెననుటయు, ప్రణవము నాసరాగా చేసుకొని మధ్యమలో గొంతు సవరించుకొనవలెననియును, మనుష్యుల కంఠస్వరములు దేశకాల పరిస్థితులవలన

అవాస్తవికమగును గావున వసంతకాలగానకోకిల కంఠము మున్నగు ప్రాకృతిక శబ్దముల స్వరములు శిక్షాగ్రంథములలో (పాణినీయ-, నారదీయ శిక్ష) చెప్పినవిధముగా మనము గొంతు సవరించుకొనుట (Tuning) కు పనికివచ్చునవియును, ప్రాతిశాఖ్యములు శిక్షాగ్రంథములనుండి సంగీత శాస్త్రము నుండియును ఉపపత్తితో చెప్పితిని. సమన్త్రయ పాఠస్వరములు, ఏకశ్రుతి పాఠము, త్రైస్వర్యగౌణస్వరము - వ్యాకరణోక్తముగానిదియును, సోదాహరణముగా చూపి, ఛందఃప్రయుక్తస్వరము లెంతవరకు వివిధ పఠనవేళలలో వాడగలుగుదుమో విచారింపబడినది.

అంతర్గత ఛందస్సులు : ''సప్తఛందాంసి చతురుత్తరాణ్యన్యో అన్యస్మిన్నధ్యర్పితాని'' అను అథర్వవేదోక్తికి అంతర్గతఛందస్సులు చూపియున్నాను. ఈ విధముగా వేదంలోనున్న ప్రతి ముక్కయొక్క భావము వెదుకవలసినదే. గద్యమంత్రాలండి! అవి మనవారు తీసిపారవేసిన వానిలో, పద్యములు దొరికినవి.

''అష్టావనువాకాస్త్రియజూగ్ంషి'' అని కాశకృత్స్నుడు. కాశకృత్స్నుని పక్షము విచ్ఛిన్నపు పక్షపాతి, శాకపూణి యాస్కులు మాత్రము ప్రయోగదృష్టితో యజుస్సులను విడదీసిరి.

స్వామిదయానందులు పెద్దమన్త్రములను త్రుంచిన విధానము శు. య. లో నుండి చూపబడినది. ఈ కాల్పనిక ఛందస్సులన్నియును కల్పక్రమములను - వినియోగమును దృష్టిలో పెట్టుకొని చేసిరి.

ఛందశ్శాస్త్రములలో ఛందస్సులు :- శాస్త్రకర్తలే, స్వరములు షడ్జములు, గోత్రములు, ఛందోదేవతలు, లోకములు చూపిరి. శు. య.లో గూడ నిర్వచనముగలదు. ప్రవచన కర్తల మతభేదములు చూపించితిని. న్యూనాతిరిక్తతలవలన పింగళ వ్యతిరిక్త శాస్త్రకారులు స్వరవర్ణగోత్రదేవతాది విషయములన్నిటియందును పూర్తిగా పరిణామమును స్వీకరించుచున్నారు.(A11)(A12)

స్వరవిచారము : పింగళుడు ప్రథమ సప్తకమునకిచ్చిన స్వరములు అతిఛందస్సులకు గూడ వర్తింపజేసిరి -వీనిక్రమ నిర్వహణములో పొరపాటులు సంభవము. అతిచ్ఛందస్సులకు దేవత, వర్ణము, గోత్రములు. అనావశ్యకములుగావా?(A13)

శిక్షోక్తస్వరములు : త్రైస్వర్య ప్రధానలక్షణము, నారదీయ శిక్షోక్త- సప్తస్వరములు - మన్ద్రమధ్యతారములు - స్వరోత్పత్తి, తైత్తిరీయ ప్రాతిశాఖ్య విశేషములు, సామస్వరవిశేషములు - గానసంహితల రూపము, ప్రతిస్వరానికి ఉచ్చాది స్థానము, దేవతా,వర్ణము, గోత్రము, పరస్పర సంబంధము, ఛందస్సును గలవు. ఇక్కడ ప్రతిస్వరానికి ఒక ఛందస్సును స్మరించుకోవాలి. ప్రతి ఛందస్సుకు పింగళుడొక స్వరముని నిర్ణయించిన కథ వేరు. స్వర విజ్ఞానము సంహితోపాసకుని క్షేత్రము. ముద్రితవేద గ్రంథములలో ఋషి, దైవతములు, వినియోగమును బట్టి ఛందస్సు పింగళ/లేదా ఋ.ప్రా.మున్నగు ఛందశ్శాస్త్రమును బట్టి యుండును, ఛందస్సును బట్టి స్వర వర్ణాదులను పింగళోక్తమైనను ఎవ్వరును చేర్చలేదు. ఋ. సం./శు.య.సంలో చేర్చిన వారు స్వామిదయానందులు మాత్రమే అని పం. యుధిష్ఠిర్ మీ మాంసక్ వ్రాసెను.

''త్రైస్వర్యము'', ''ఏకశ్రుతి'' ఏవి? నారదీయ శిక్షలో ''స్వరమేది''? అని ప్రశ్నించినాడు, శైక్షికులు మంత్రమునకు సాధారణశ్రుతి యేదో వివరించిరి. ఈ సాధారాణశ్రుతిని పట్టుకొనుట యెట్లు, తై.ప్రా/శిక్షాగ్రంథములలో ప్రణవోచ్చారణ విధానమును నానాప్రకారములుగ జెప్పిరి. ప్రణవమును కొండ గుర్తుగ పెట్టుకొని మన్త్రపఠనముపక్రమింపవచ్చునా? ఇట్లు జరుగుచున్నదా?

మనుష్యులకు దేశ కాలపరిస్థితులను బట్టి వారి కంఠోత్పన్న స్వరములు వికారము చెందుట మిక్కిలి స్వభావసిద్ధము, వేదము చదువవలసిన వారు ముఖ్యముగ మనుష్యులేగదా. వీనికి శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరములో ప్రకృతి ప్రసాదించిన చైతన్య జీవనాదయుక్త స్వరములనాశ్రయింపవచ్చునని చూపియున్నాను.

శిక్షోక్త సవనత్రయ మంద్రమధ్యమతార-పఠనమును, ఏకశ్రుతి పాఠములకును, త్రైస్వర్య పాఠములకును గూడ ప్రయోగింపవలెను.

యజుర్వేదములు చదువునప్పుడు ఎంతవరకు పఠనక్రమునననుసరించి ఛందస్సు తెలియునో ఆఛందఃప్రయుక్త స్వరముతో సాధారణ స్వరముగా గొంతెత్తుటన్యాయము.

ఛందస్సులప్రకారము స్వరముతో పఠించుట వాడుకలో లేదు. ఏయుగములోనైన నీవిధముగ పఠించుచుండిరేమో ఊహకందదు.

సందిగ్ధ ఛందోనిర్ణయుము (A14) / : ఛందస్సు విషయములో సందేహములు రెండువిధములు, ఇది నా వివరణ

1. సాధారణ సందిగ్ధ ఛందస్సులస్వరూపము 'పిఙ్గళ ఛందస్సూత్రం 6-60, 6-61, సూత్రములవృత్తికి నేను వ్రాసిన చిత్రపటము వల్ల విస్పష్టము, ఇవి యజుస్సులకుగావి ఋక్కులకుగాని ముఖ్యంగా సమపాదఋక్కుల విషయంలో, ద్విపదలలోను పనికివచ్చును. ఒక ఋక్కును కలగలుపుగా గద్యమంత్రంవలెవ్రాసి యున్నచో ఈ సూత్రములు పనికిరావు.

2. అట్టి సందర్భములలో ''ఋగ్వేదప్రాతిశాఖ్యము''లో శౌనకుడు 17వ పటలంలో చూపిన మార్గము కొంతవరకు పనికివచ్చును.

సంగ్రహముగా పద్ధతి :- 1. పాదాక్షరసంఖ్య ముఖ్యము 2. వ్యూహనము - ఎంతవరకు కావలయునో అంతవరకు చేసుకొనవలెను - ఏయే సంధులకు వ్యూహనము చేయవచ్చునో చెప్పెను. 3. ప్రాయ-వృత్త- అర్థములు, విచారింపవలెను, ప్రతి ఒక్కగుణ సంపద విచారించినచో ఒకే వృత్తపాదము సిద్ధింపక భేదాభిప్రాయము రావచ్చును. వీనియందు ఒకదానికంటె ఒకటి వరుస క్రమములో బలహీనమనియునెను. అనగా ప్రాయః అనునది పాదాక్షర సంఖ్య అత్యంత ప్రాధాన్యముగలది. ప్రాయము అర్థము, ప్రాయము వృత్తము, అర్థమువృత్తములను రెండు రెండు గుణముల విరుద్ధసందర్భములలో పాద నిర్ణయమెట్లు చేయబడినదో చూపబడెను.(A14).

ప్రాయః శబ్దానికున్న రెండవ అర్థమును చర్చించితిని. శౌనకుడు గురు, గరీయ, లఘు లఘీయ అని వర్ణములను విశేషముగా విభజించెను. పింగలమహర్షి గురువులు లఘువులుఅని రెండువిధములే చూపెను. ఈ విధముగా వీనితో ప్రాయః నిర్ణయప్రయోజనము, ఋ. ప్రా. వ్యాఖ్యాకారులుగూడ చూపలేదు. వృత్తనిర్ణయమునకు ఉపోత్తమాక్షరము గురువో లఘువో తెలిసినచో ఋక్కు పాదము గాయత్రి/ జగతులు గావచ్చునా, త్రిష్టుప్/ విరాట్‌లలో ఒకటి కావచ్చునా అను విషయ సూచన దొరకును గదా! నేను ప్రయోగాత్మకముగా కొన్ని మన్త్రముల యొక్క, గురు గరీయ లఘు లఘీయముగ అక్షరసంపద పరిశోధించితిని. ఈ పరిశోధన ఫలితము మిక్కిలి సంశయాస్పదము. ఇట్లు (శౌనక సూత్రప్రకారము) విలువకట్టిన ప్రాయము, ప్రయోజనహీనము. నేను ఎక్కువ మన్త్రములను పరిశీలింపలేదు. గణాంకపద్ధతిగా (Statistics) అపరిమిత సంఖ్యలో ఋక్కులను పరిశోధించినను ప్రయోజనము శూన్యము. ఏలననగా కొన్ని మన్త్రములకు పనికిరాని సిద్ధాంతము నావిష్కరించిలాభములేదు.

ఇచ్చట 8/12 అక్షరపాదములలో ఉపోత్తమం అనగా 7వది/11వది లఘువు అన్నాడు. లఘువుండునన్న చోట లఘీయసి కూడ సమ్మతమే. గురువుండవలెనన్న చోట గరీయసి చెల్లును.

శౌనకుడు ఋగ్విరామము లక్షణములు, ఏపదములలో పాదారంభములు నిషిద్ధములో, ఏస్వరముల పదముల సరళి పాదారంభమున కూడదో, నియమములకు అపవాదములేవియో పూర్తిగా యిచ్చియున్నాడు. ఇవి పాదారంభము పాదాంతములు తెలుసుకొనుటకు ఉపయోగపడును. పాదావసానము నియమము తెలిసినగాని, పాదములు తెలియ జాలము. వీనివి అష్టపాదఋక్కులవరకు చూపినాడు.

వినియోగప్రకారము మంత్రోక్తదేవతకు సాహచర్యమును నిరుక్త శాస్త్రోక్తమార్గములో వెదకిన ఛందోదేవత తెలియును, ఛందస్సు తెలియును. ఛందస్సునకున్నవర్ణము, గోత్రము,

స్వరము పింగళప్రోక్తములే. ఇట్లు ఛందోలక్షణము సమగ్రముగానెఱింగిన గొప్ప ఫలము చెప్పబడినది.

గణవృత్తావిర్భావము :-(15) మగణాది ప్రతిగణమునకును దేవత, రూపము, జాతి, జన్మవారము, మాసము, పక్షము, తిథి, వర్ణము (రంగు), దేశము, పురి, పర్వతము, ఫలము, మిత్రాది, శుభాశుభఫలము, సంబంధిత స్త్రీ, దేవతయని, 16 అంశములు ఛందోగ్రంథములలో చెప్పబడినవి. ఇట్టి రహస్యమును ప్రకటించినారే గాని, గణములకు ఈ గుణములను వేదముల నుండి ఎట్లు గ్రహించిరో, ఆ విష్కర్షకు తామెట్టి విచారము జేసిరో తెలియుటలేదు. వేదమునుండియే లౌకిక వృత్తములు వచ్చినవి.

కోటానుకోట్లు వృత్తములు ప్రస్తారవిధిగా వచ్చుచుండగా ప్రతిఛందస్సులోను కొలది వృత్తములనే కవీశ్వరులు ఎందుకు వాడినారు? శుభాశుభములలో గణమైత్రి, అక్షరమైత్రి, యతిమైత్రి, అక్షరముల శుభాశుభస్థానములు కవీశ్వరులు విచారించిరి. శార్ఙ్గదేవుడు (సంగీతరత్నాకర గ్రంథకర్త), జయదేవుడు (అష్టపది గ్రంథకర్త) వృత్తములందు గీతములందు స్వయంవ్యక్తమగు లయను, నాదమును రచనలలో వినియోగించిరి. నాట్యశాస్త్ర కర్త భరతుడు శ్రవ్యకావ్యరచన, దృశ్యములో వలసిన సర్వవిధరస ప్రకటనమును మనస్సులో నుంచుకొని తగిన వృత్తములనే యెన్నుకొన్నాడు. గణగుణములను, రస ప్రాధాన్యమును సాహిత్యములో చేరినవి. వైదికములో వేదమునకు సన్నిహితమైన శ్రుతులు, స్మృతులు, పురాణములు, ఆగమములు, శాస్త్రములు, దర్శనములు- కేవలము సుస్పష్టముగా సత్యప్రకటనమునే మూలసూత్రంగా పెట్టుకొని వచ్చినవి. వీని ప్రధానాశయము ఋతము, సత్యము మాత్రమే ప్రదర్శించుట.లౌకిక ఛందస్సులకు ఋగ్వేదము బీజము అని వక్కాణింపబడినది.

ఛందస్సులకు మూలమేమి? లౌకిక ఛందస్సులకు వైదిక ఛందస్సులు మూలము. మరి వైదిక ఛందస్సులకు ఋగాది వేదములే మూలము. ప్రతి ఛందస్సుకును, ఉక్తా నుండి

ఉత్కృతి వరకు వృత్తజాతులు ఉదాహరణములు చూపితిని. ఏ ఛందస్సులకు మొత్తమెన్నివృత్తములు సంభవము? 1,2,3,4 పాదముల గణములు మారిన, పాదములు వ్యత్యస్తములైన విషమవృత్తములెన్ని రాగలవు? ఒక్క ఉత్కృతికి సమపాదవృత్తములే **6,71,08, 864** సంభవము గదా!

ఋగ్వేదములో మన లౌకిక ఛందశ్శాస్త్ర వర్ణిత వృత్తములు గలవా? ఉండకనేమి, వృత్తములో, వృత్త భాగములో, షడ్గుర్శనాది సూత్రగ్రంథములలో, పాణినీయ అష్టాధ్యాయి వ్యాకరణములోను, సప్రమాణముగ చూపడినవి. (1986) డా॥ శ్రీమతి పీతాంబర్ ప్రభాశర్మ గారు (పంజాబ్) అత్యంత ప్రశంసనీయమగుకృషిని చేసియున్నారు. ''ఛందశ్శాస్త్రమ్'' గ్రంథప్రస్తావన (1994) లో పం. అనంతయజ్ఞేశ్వర్ ధూపకర్ శాస్త్రి, కేదారనాథ్ గారి గ్రంథము పురోగమింపచేయుచు లౌకిక ఛందస్సులకు వేదమేమూలమను విషయము ధ్రువీకరించియున్నారు. నేను డా॥ శ్రీమతి. పీతాంబర్ ప్రభాశర్మ గారి గ్రంథమునుండి 23 ఉదాహరణములను (ఋగ్వేదీయవృత్తములు), 8 ఉదా.లు ఛందశ్శాస్త్రం నుండియును తీసుకున్నందుకు వారికి నా కృతజ్ఞతలు.

కవులలో, ముఖ్యముగా దేశభాషా కవులలో నేడు తిరుగుబాటును స్వభావముగా గలవారు దీనిని సబబు కాదనుట సహజమే.

సకల వేద ఛందస్సులకు, లౌకిక ఛందస్సులకు గూడా (ప్రాకృతం తెలుగు, మలయాళం ఏభాషైనా) వేదమే మూలమని యేనుగు నెక్కి గట్టిగా చెప్పవలసియున్నది.

ఆధునికులలో ముఖ్యంగా పాశ్చాత్యుడొకడు ఋగ్వేదములో చతురక్షర మీటరులు (మీటర్ అంటే గణసమూహంలాంటిది) భావించుకొని వానికి లయను, ముఖ్యంగా అయాంబిక్ లయ వెతుక్కుంటూ 8 అక్షర పాదములను రెండు అంగములుగను, ద్వాదశ (ఏకాదశ) అక్షర పాదములను మూడు అంగములుగను విభజించుకొని విశాల వ్యాఖ్యానములు మున్నగునవి చేసి, ఋగ్వేద నిర్మాణ చరిత్రమూహించుచు, లాటిన్, గ్రీక్, ఇంగ్లీషు, ప్రాతపారశీక భాష (ఇరానీయుల - జెండ్ అవేస్తాయున్నది) లోని పద్యకవిత్వంతో

అనేకపోలికలు చూపియున్నాడు. మనదేశంలో వేదములు విశాలముగ వ్యాపించిన కాలమొకటి యున్నది. ఆ సమయమునుండి యేదో యొకవిధముగ ఛందశ్శాస్త్రము దేశాంతర వాఙ్మయములందు ప్రవేశించినదనుటకు డా॥. వి. ఆర్నాల్డు వ్రాసిన ''వేదిక్ మీటరు'' తార్కాణము. భారతీయులకు దీని ప్రయోజనము లేదు. ''వేదిక్ మీటర్'' విషయము కొంచెమనుబంధంలో ప్రస్తావించితిని (A21).

గద్య పద్యములు : (A16) వచనమంతటను ఛందస్సంబంధము గలదు. నా ప్రియవృత్తము వసన్తతిలకము వచనములో నిక్కడే లేదేమియని యనుకొందురుగాక ! ఏదో ఒక వృత్తమో పేరు లేని జాతియో అవశ్యముదొరకును. నిజానికి పింగళమహర్షి అనుక్తములలో ''గాథాః'' అన్నాడు. నానాదండకములు, గాథలు, త్రివిధగద్యలు విషమ ఛందస్సులు, విచ్ఛందస్సులు తిరుగుబాటు కవి గూడ వ్రాయజాలని విషమాతివిషమ ఉపజాతులు నన్నిటికిని ఛందశ్శాస్త్రము గోవర్ధనగిరివలెనుండి యాచ్ఛాదించుచున్నది. నిజానికి విషమవృత్తములకు ''మధ్యేజ్యోతి త్రిష్టుప్'' వంటి ఋక్ఛందస్సులే దారిదీపనవి.

స్రగ్ధర వంటి వృత్తము యొక్క పద్యములో నాలుగు తడవల కిర్మీరవృత్తము, మధువృత్తము ధూరిధామా వృత్తము వరుస తప్పకవచ్చుచున్నవి. విభిన్న సంయోగ జన్యములు, వృత్తావృత్తి వృత్తములు, విలోమ పాతజాయమాన వృత్తములు గమనింపగా, గద్యాంతర్గత వృత్తములు దర్శనమిచ్చును.(A16).

నేను లౌకిక ఛందశ్శాస్త్రములోనికి వెళ్లవలెనని గాదు. గద్యలవంటి మన్త్రములు కృష్ణయజుర్వేదములోనున్నవి. పద్యములు ఋగ్వేదములోనే యున్నవి. మిగిలినవానిలో గూడ. కావున వైదిక ఛందస్సులు, లౌకిక ఛందస్సులు ద్వివిధ వేద సంహితాలక్షణములవలన వైదిక ఛందః శాస్త్ర విహారక్షేత్రమే యగుచున్నది.

వివిధ గద్య లక్షణములు వాని వృత్త గర్భిణీత్వము . డా॥. పీతాంబర్ ప్రభా శర్మాగారి మహాగ్రంథము నాధారముగా చేసుకొని చూపబడినవి. గద్యలు, చూర్ణికలు, మహాసంకల్పము, వేంకటేశ్వర గద్య, హరికథలు దృశ్యకావ్యములు, చంపూగ్రంథములు, ఆశీర్వచన గద్యలు గలవు. గద్యలు వైదికులకు (ఛాందసులకు) మిక్కిలి సన్నిహితములు.

బృహద్వృత్తము : ఉత్కృతి వృత్తము- పింగళమహర్షి గ్రంథారంభములో పెట్టిన కీలకము ''మయరస తజభనలగమ్''. దాని విజృంభణమే ''ధీ శ్రీ స్త్రీ వరాసాకాగుహా వసుధా సాతేక్ష కదాస కింవద నహస గృహే'' - ఛందోమహాసూత్రము! 26 అక్షరములు గనుక దీనిని బృహద్వృత్తమనుచుంటిని, శాస్త్రకారులు పాపము దీనికి పేరుపెట్టలేదు. వారికి తెలిసిన 3,4 వృత్తములలో నిదిలేదు. ఇది 3,32,12,041 వది, 26వ ఛందస్సులో - దీనిని గుర్తుపట్టుటకు ఈ సంఖ్య చాలును.

ఇది ఉద్దిష్ట విధానము (ప్రత్యయము) తో వచ్చుటచే చదువరులకు కించిత్తు ప్రత్యయ పద్ధతిరుచి చూపించితిని.(A17)

ఛందస్సులు- సప్తసంఖ్య :-(A18) ఋగ్వేదములో ఒకచోట 1-164-23 ప్రకారం ముఖ్య ఛందస్సులు 3 అని - ''గాయత్రి, త్రిష్టుప్, జగతి''లని. ఇతరత్ర చాలుగని యున్నారు. 14 ఛందస్సులు,"గాయత్ర్యుష్ణిగనుష్టుప్ ....నప్తేతిచ్ఛంద సాం కవయో విదుః" ॥ 2., ననుచాతిజగతి.... ఇమాని ఛందాంసి చతుర్దశేతి 3,4., ఛందోఽనుక్రమణీ 1. వ అధ్యా. (వేం.మా).నేను హలాయుధవృత్తి, శౌనకుని ఋగ్వేదప్రాతి శాఖ్యంప్రకారం సప్త,సప్త, సప్త - గాయత్ర్యాదులు వర్ణించియున్నాను. ఋగ్వేదమొక్కటే సర్వమూగాదు. ఋగ్వేద పక్షము నెక్కువ ప్రశంసించుచున్నాము. ఋక్కులు ముఖ్యముగా మూడు ఛందస్సులతోను విరాట్ (పంక్తి)లతోను అనుష్టుప్ లతోను (గాయత్రములకు సహోదరములు) ఉన్నవి.

ఇక సంఖ్యా ప్రశంసనుండి 'సప్త' అను సత్తమ సంఖ్యను గౌరవింపవలెను.

అవాస్తవిక ఛందస్సులు :- అవాస్తవిక ఛందస్సులు బ్రాహ్మణములలోను, (ప్రయోగ) కల్పములలోను, అనుక్రమణీలలోను కొన్ని సందర్భములలో చెప్పబడినవి కావి వేదాంగం దృష్ట్యా అసంగతములు. ఇవి ఋషి ప్రోక్తములగుటచే శిరోధార్యములు.

పాపిష్ఠములనుకొనుట మూర్ఖత్వం చూపును. కావున పింగళశాస్త్రవ్యతిరిక్తములనే అవాస్తవికములని యనుచున్నాను. ఇది ఆధునికులకు పరిశోధనకు క్షేత్రముగాదు. ఋషి ప్రోక్తమును సమర్థింతును. దీనికే యీ ప్రయాస.

ఇకపోతే అవాస్తవికత యొక్క ప్రకృతి తెలుపుటకు గొప్పచర్చ లేకుండగనే ఉదాహరణములద్వారా వివరించి పరిహారమునకు మార్గముచూపుటకు ప్రయత్నించడమైనది. (రుద్ర) అభిషేకప్రయోగములో శ్రీరుద్రము, కొన్ని గ్రంథాధ్యాయములు, కొన్ని మహామంత్రములు, కొన్ని సంహితలు చర్చలోనికి వచ్చినవి.(A19)

వైదిక పైంగళము, సామాన్య (General) ఛందఃశాస్త్రము. పింగళమహర్షి శాఖా బహుళ్యముగల వాఙ్మయమును వృత్తమునకు దారులు చూపినాడు, గాని పూర్వ ఋషులు పెంచిప్రోది చేసిన దానిని బాధించుటకు గాదు. ఋగ్వేదప్రాతిశాఖ్యము, నిదాన సూత్రము, మున్నగునవి, విశేష శాస్త్రములు, (Special Sciences). సామంజస్యమును విచారించి సంబంధిత శాస్త్రములోనే ఛందోనిర్ణయము చేయుట ఉచితము. (A19) - అనగా ఆ ఛందస్సునే స్వీకరించుటమంచిది. మనము క్రొత్తగా చేయువలసిన ఛందో నిర్ణయములేమి యుండును? బ్రాహ్మణములను, వేదసంహితలను, ఆధారము చేసికొనియే శ్రౌతసూత్రకర్తలు ఛందస్సులు చెప్పిరి - కొన్నింటికి మాత్రమే వారు నిర్ణయించిరి. సర్వానుక్రమణికలు సంపాదిత గ్రంథములే. సంపాదనకాలములో సంగ్రహపరచి వ్యాఖ్యానించిరి. ఇవి మూలగ్రంథములుగావు.

ఆగమములయందును, పురాణములయందును తదుక్తకర్మలకు, ఋష్యాదికము చెప్పబడియే యున్నది.

ఛందః శాస్త్రవిజ్ఞానమున్నచో ప్రకరణానుసారము సర్వ ఛందస్సుల యొక్క సామంజస్యమును స్వయముగా విమర్శించుకొను సమర్థత కలుగును. దీనియందు ఛందఃశాస్త్రసర్వవిషయములను క్రోడీకరించి ఛందఃసర్వస్వముగా దిద్దు ప్రయత్నము చేయబడలేదు. కాని ఈ గ్రంథము వైదికఛందఃశాస్త్రమార్గముగా వేదవాఙ్మయము యొక్క గాంభీర్యమును చక్కగా ప్రకాశింపజేయుగలదు.

ఛందసాం మాతేదం బ్రహ్మ జాతస్య మే!

సా॥ కోటేశ్వర శర్మ

రచయితవంశోత్కర్ష

C.S.PRACASA RAO,

RETD.REGIONAL MANAGER,SBI,

102.G-10 SBI OFFICER'S COLONY

BAGHAMBERPETA, HYDERABAD

PIN : 500 013.

PHONE : 7631982

రచయిత యొక్కపూర్వ పురుషుడు పొన్నాడ బ్రహ్మయ్య గారు తూర్పు గోదావరి జిల్లా రాజోలు వదలి ఇప్పటి గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా భట్టిప్రోలు గ్రామములో నివసింపదొడగిరి. వీరి కుమారుడు శంకరప్ప. ఈయన కుమారుడు రామస్వామి. రామస్వామి నరసమ్మ దంపతులకు ఐదుగురు కుమారులు ఇరువురు కుమార్తెలు. వీరి జ్యేష్ఠ కుమారుడాయుర్వేదమున అందె వేసిన చేయి. పరశు చెన్నయ్యగారి సన్నిధిలో బ్రహ్మ విచారమొనర్చుచూ బ్రహ్మైక్యమునొందిరి. రెండవ కుమారుడు సుందర రామ సోమయాజి అగ్నిష్టోమాది క్రతువులు జేసి కడకకు తురీయాశ్రమమును స్వీకరించి సిద్ధిపొందిరి.

మూడవవారు రామచంద్రయ్యగారు – వీరు ఈ గ్రంథకర్తకు ప్రపితామహులు. వీరి జీవిత విశేషములు పెక్కు తెలిసి యుండుటచేత వీవివి తరువాత ప్రసంగించెదను.

నాల్గవవారు సంజీవ దీక్షితులు. శ్రీ వందిరాజా లక్ష్మీ నారాయణ దీక్షితుల వారి శిష్య ద్వాదశకములో ద్వితీయ స్థానమున నుండిరి. అగ్న్యాధానము చేసిరి. యత్యాశ్రమమును గూడ పాలించిరి. సంజీవ దీక్షితులుగారి చతుర్థ పుత్రుడే పొన్నాడ రామకోటి. 1935 లో తహసిల్దారుగరిటైరై ఈయన స్పెషల్ ఫస్టుక్లాస మేజిస్ట్రేటుగా నుండెడివారు. రాజోలు తాలూకా ఏనుగుల మహల్ గ్రామములో అగ్నిష్టోమమును, రెండుసంవత్సరములలోపునే మిగిలిన శ్రౌతయజ్ఞములను చాతుర్మాస్యక్రతువును గూడ చేసిరి. అయిదవ వారు శేషాచలంగారు

వీరు జ్ఞాననిష్ఠులు. నిజామ్ రాష్ట్రములో స్థిరపడిరి. వీరి సోదరి వెంగమ్మగారు. రాజయోగమందు ఆరూఢ. ఈమెకు శిష్యురాండ్రు ఉండిరట. రెండవ సోదరిని గూర్చి తెలియదు. ఇది రచయిత ప్రపితామహవర్గము.

రామచంద్రయ్యగారు భట్టిప్రోలులో నివసించిరి. యజ్ఞానుష్ఠానపరులు. జ్యోతిషమునందు ప్రజ్ఞావంతులుగా నుండిరి. యాత్రలు చేయుచూ తిరువాన్కూర్ వెళ్ళి యచ్చట నొక రాజవంశీయునకు పుత్రోదయము మున్నగునవి చెప్పిన భవిష్య వాణి సత్యమగుటచే నా రాజు ఈయనకు అగ్రహారములిచ్చె దననెనట. రామ చంద్రయ్యగారు '' అయ్యా! నేను ఇచ్చట నుండెడివాడను గాను. మా మండలములో (అప్పటి కృష్ణా మండలం)లో ఏదియైనను భూమిని ఇప్పించు ఏర్పాటు చేయుడు''ని యనెను. రేపల్లె తాలూకాలో ఈయనకు భూములు ఈ విధముగనే లభించినవి. పాకయజ్ఞములు, హవిర్యజ్ఞములు చేసి త్రేతాగ్నులకు నిత్యము ఆతిథ్యము చేసెడివారట. వర్షపశుసోమము మొదలు చయనాంతము చేసి రామచంద్ర చయనులని పేరు బడసిరి. వీరి పత్ని మహాలక్ష్మి సోమిదేవమ్మ. వీరి కుమారులు సూర్యనారాయణగారు, లక్ష్మీనారాయణగారు. ఇద్దరును పాకయాజులు. వేదము - కల్పములెఱిగి యుండుటచేత తండ్రిగారు ఇష్టులు చేయునప్పుడు తామే ఆధ్వర్యము చేయగల సమర్థులు. చయనుల వారు గొప్ప భాస్కరోపాసకులు శ్రౌతానుష్ఠానము తరువాత వింజామరము చేఁబూని ఒంటికాలి పై నిలిచియుండి త్రిచములోను మహాసౌరములోను నమస్కారములును అరుణముతో నుపస్థానమును చేసెడివారట. ఆయన పూజించిన సూర్యయంత్రము ప్రపౌత్రులు గూడ చూచిరి. మరియును ఆయనచే నాహ్వానింప బడెడి దేవతలు ఆయనకు ప్రత్యుత్తరము లిచ్చుట గలదు. వృద్ధాప్యములో నున్న రోజులలో ఒకమారు తాను సభావిజయము నొందవలెనని తిరుమలేశుని ప్రార్థించుకొని వెళ్ళగా ధన గౌరవములు దక్కినవట. తిరిగి వచ్చునప్పుడు వేంకటేశ్వరునికి ధనమును చూపి మా ఇంట జరుగబోవు శుభకార్యమునకు ధనము కావలెనని

నిన్ను ప్రార్థించుచుంటిని, అని చెప్పి ఆ ధనముతో స్వగ్రామమునకు బయలుదేరెనట. మార్గమధ్యమున చోరులు దొంగిలించి ఆయనను గూడ తీసుకొని వెళ్ళి ఒక శిథిలగృహములో కట్టిపడవేసిరి. ఆయన సూర్యోదయము కొఱకు చింతించుచుండెను. దొంగల నాయకుడు 'ఏమయ్యా! మాటిమాటికి తల ఎత్తి ఎందుకు చూచుచున్నావ'ని అడిగెను. నేను సూర్యోదయము కొఱకు వేచియున్నానని బదులు చెప్పెను. అతడు ఈయనను సమీపించి, ఊరూ పేరూ అడిగి తెలుసుకొని క్రమముగా గుర్తుపట్టి ''ఓ అయ్యా! ఒకనాడు గ్రామాధికారికి జోస్యము చెప్పి మీరు బయటికి రాగానే ఆయన బంట్రోతు గానున్న నేను నాకు మంచి యోగము కలదేమో చెప్పవలసినదని బ్రతిమలాడగా, 'నీవు దొంగల ముఠాకి నాయకుడవగుదువని' సెలవిచ్చి విసవిసా వెళ్ళిపోయిరి. మీరు కోపగించుకొని ఈ మాట అన్నట్లు తలచి నేను ఆమాట నమ్మలేదు. తదుపరి విస్మరించితిని గాని కాలక్రమమున దొంగలనాయకుడ నైనానని, జరిగిన అపరాధమును మన్నింపుడని క్షమాపణ చెప్పుకొని, అపహృత ధనముతోమరికొంత ధనమును ఇచ్చి సాగనంపెను. చయముల వారిని అరణ్య మార్గములో ఇతర చోరులను ముఠాలు నిరోధింపకుండుటకు ఒక కొన్ని సాంకేతిక పదములను (code words) చెప్పి సగౌరవముగా పంపినాడట.

ఇట్లే మఱొక సమయములో మార్గమధ్యములో చోరులు ఆయన ధనము నపహరించిరి. కాని ఇంటికి చేరిన తరువాత ఆయన సూర్యనమస్కారములో పరవశించియుండగా ప్రకాశవంతములైన కుండలములు ధరించిన బ్రాహ్మణుడొకడు కొందరు చూచుచుండగానే డబ్బుమూటను తులసి కోటమీద పెట్టి వెళ్ళినాడట. ఈ ఉదంతమును పలువురు చెప్పుకొనుచుండెడివారు. ఆయన చయనము చేసి గరుడ ప్రతిష్ఠ చిత్తూరు సమీపములో గావించెనట. అచ్చటి మట్టి స్పర్శ మాత్రముచేత రోగ నివారణ చేయుచుండినట్లు బాపట్ల వాస్తవ్యులు చిదానంద శర్మగారు చెప్పినారు.

కాలినడకన సోమిదేవమ్మతో కాశీనగరము వెళ్ళిరట. ఒక గుఱ్ఱము మీద సామగ్రిని పెట్టుకొని, రెండవ కుమారుడు లక్ష్మీనారాయణను దానిమీదనే కూర్చుండ

బెట్టుకొని, పెద్దకుమారుడు సూర్యనారాయణ, సోమిదేవమ్మ గారు వెంట నడుచుచుండగా కాలినడకతో వారణాసి వెళ్ళి యచ్చట కొంతకాలము నివసించిరి. సోమిదేవమ్మగారు తృతీయ పుత్రుని అచ్చటనే ప్రసవించినది. ఆయనకు విశ్వనాథం అని నామకరణం చేసిరి. ఈయన వైశ్వదేవము చేయుచు పాకయాజి యనబడుచుండెను. యోగాఽభ్యాసము నందును ప్రస్థాన త్రయమునందును మిక్కిలి ఇష్టము గలిగియుండెనట.

చయనుల వారికి తమ మారక సమయము తెలిసియుండెను. సూర్య నమస్కారము చేయుచుండగా అస్వస్థత కలుగుట నిమిత్తమని ఆతుర సంన్యాసము గొని వెంటనే బ్రహ్మీభూతులైరి. "యావజ్జీవ మగ్నిహోత్రం జుహోతి" అను మాట వీరి చరిత్ర యందు నిరూపితమాయెను.

ఆయన జీవితకాలములో పాండిత్య స్పర్ధ వలన ఒకడు బ్రహ్మ రాక్షసిని ఈయనపై ప్రయోగించెను. సదాచార పరుడైన ఈయనను బ్రహ్మ రాక్షసి స్పృశింప లేకుండెను గాని, నిర్ణీతియై శౌచార్థము బహిర్దేశమునకు వెళ్ళినప్పుడు మాత్రము ఛాయారూపముగా వెంటాడు చుండెడిదట.

ఈయన కుటుంబీకులు ఒకరిద్దరు స్త్రీలు, ఈయన వద్ద జ్యోతిషమును, యోగాభ్యాసమును వేదాంత శాస్త్రమును నేర్చుకొనిరట.

బ్రహ్మీభూతులైన చయనులవారిని దేహమును బరువురాళ్ళుకూడా నుంచిన గంపలో గూర్చుండబెట్టి శిష్యులు నదిలో నిమజ్జనము చేసిరి. ఆ సమయములో సమీపమున లేని పుత్రులు మరుసటిరోజు నదీ సమీపమునకు వెళ్ళగా యోగపట్టం ధరించినట్లు కూర్చుని నీటిపైన దర్శనమిచ్చి యదృశ్యమైనట్లు చెప్పిరి. వీరి ప్రభావ శాలిత్వం వలన భట్టిప్రోలు లో వీరు నివసించిన ఒక వీధికి పన్నాడ వారి వీధి యని పేరు.

విశ్వనాథం గారి జ్యేష్ఠసోదరుడు లక్ష్మీనారాయణ పాకయాజి. దీక్షితుల వారారంభించిన పద్ధతిలో స్మార్త పాఠశాలను బాపట్లలో నడిపిరి. అరణ్యము వంటి జీడి మామిడి తోటలో మోదుగ చెట్లు నేరేడు చెట్ల నీడలలోనే ఆనాడు విద్య నభ్యసించెడివారు. బాపట్ల ఊరికి దొరకాల్వ పొలిమేర గా నుండెను. దొరకాల్వకి తూర్పుగావీరి నివేశన

స్థలములుండుట చేత, శివాలయము లేనిచోట మంచినీళ్ళు గూడా త్రాగరాదని నానుడి ఉండుట చేతను సోదరులు శివాలయమును గట్టించిరి. తపఃఫలమును శివప్రతిష్ఠలో ధారపోసిరి. అప్పటినుండి ఆ చోటునకు పొన్నాడ వారి అగ్రహారమని పేరు వచ్చెను. పొన్నాడ వారి వీధియుగలదు. ఈ అగ్రహారము తపాల శాఖవారి పుణ్యానికి సత్యనారాయణ పురాగ్రహారమైనది. మూడవవారు విశ్వనాథం గారు తాలూకాఫీసులో పనిచేయుచూ నిత్యానుష్ఠానము నిర్విఘ్నముగా జరుపుకొనెడివారు. వీరికి లక్ష్మినారాయణ, సదాశివరావు,మహేంద్ర పర బ్రహ్మం, పూర్ణ చంద్ర భాస్కరరావు,శ్రీరాములు అను అయిదుగురు కుమారులు. కుమార్తె లిరువురు. సౌభాగ్యమ్మను మతుకుమల్లి వారికిని, శేషమ్మను చల్లాపల్లి వారికిని ఇచ్చిరి. పుత్రులందరును ఉద్యోగములు చేయుచుండినను అనుష్ఠానపరులు. చల్లాపల్లి శేషమ్మ - రంగారావు గార్లు నా మాతాపితరులు. మా పెదతల్లి సౌభాగ్యమ్మగారు, భర్తృవియోగానంతరము తండ్రి పెత్తండ్రుల వద్ద వినికిడి గలిగి భారత భాగవతములకు అర్థము చెప్పుటయందును, వేదాంత విషయమునందు గూడ మంచి ప్రవేశము గలిగియుండెడిది.

శ్రీరాములు - సీతమ్మగార్ల జ్యేష్ఠ పుత్రుడు ఈ గ్రంథకర్త. జ్యేష్ఠతమ పితృవ్యులు లక్ష్మినారాయణ గారివద్ద శివార్చనము సూర్యనమస్కారమును నేర్చినాడు. మద్రాసు యూనివర్సిటీ, కెమిస్ట్రీ గ్రాడ్యుయేట్, డిఫెన్సు R&D లో పని చేసి Quality Assurance Department లో, Group Officer, Officer - in Charge Labs, Sec-in-Command గను, Instrumental Analytical Chemistry, Chemicals, Drugs & Pharmaceuticals, Paints& Varnishes, Petrol Oil Lubricants, Chemical Pesticides మొ॥ క్షేత్రములలో all rounder గను పని చేయుచూ సంస్కృతమును నేర్చుకొని కాన్పూరులో సంస్కృత / హిందీ గ్రంథముల ద్వారా వైదిక గ్రంథములను పఠించెను. బొంబాయిలో ఉన్నప్పుడు బొంబాయి శంకర మఠంలో బ్రహ్మశ్రీ ॥ H. విశ్వనాథన్ ఘనపాఠిగారి వద్ద తైత్తిరీయ సంహితలో కొన్ని భాగములు పఠించెను. ఈ సమయములోనే లక్షణ గ్రంథముల

యందాసక్తి కలిగినది. వేదాంగములు ఆకర్షించినవి. చిన్నప్పటినుండి తెలుగు పద్యములల్లుచుండినను బొంబాయి లోనే సంస్కృత శ్లోకముల వ్రాయుట నేర్చెను. ఆరణ్యక భాగములుకొన్ని ''కల్యాణ్ వాధ్యార్''- బ్ర॥శ్రీ॥ గణేశన్ ఘనాపాఠీ గారు చెప్పిరి. హెచ్. విశ్వనాథన్ ఘనాపాఠీ గారు తైత్తిరీయ ప్రాతిశాఖ్య సూత్రములను అప్పుడప్పుడుదహరించెడివారు. కొన్ని సందేహములకు ''వ్యాస శిక్ష'' చూడవలసి నదని ఆదేశించిరి. బొంబాయిలో MAX MUELLER BHAVAN లో జర్మన్ భాషా గ్రంథములు చదువగా నితనికి కొన్ని వైదిక విషయములకు అర్థము తెలియవచ్చెను.

1990 లో రిటైరై, మల్కాజిగిరి లో ఇల్లు క్రయము చేసి స్వగృహంలో దేవతా ర్చనాదికము, స్వాధ్యాయము చేసుకుంటూ సార్థకముగా జీవితము గడుపుచున్నాడు.

రచనలు : (i) శ్రీనివాస లహరి - తెలుగు పద్యములు - మహామహో పాధ్యాయులు బ్రహ్మవిద్యారసిక ॥శ్రీ॥ మూలువూరు సుబ్రహ్మణ్య శాస్త్రి గారి మన్నన బడసినది. (ii) స్వధర్మ ప్రకాశిని మాస పత్రికలో ధార్మిక విషయ వ్యాసములు (iii)మహాలక్ష్మి సుప్రభాత స్తోత్రము - సంస్కృతశ్లోకములకు నా ప్రేరణ చేతనే తెలుగు అర్థము వ్రాసి ముద్రించెను. మేమిద్దరము ఈ గ్రంథమును సదాచారవంతులకు ఉచితముగా నిచ్చుచుంటిమి.

ఇప్పటి రచన వైదిక ఛందఃశాస్త్రము - పింగళ సూత్రములకున్న హలాయుధ వృత్తికి, తెలుగు టిప్పణి యే గాక అనేక ఛందో విషయములు - వైదిక విషయములను గూర్చిన పరిశోధన - ఇందులో ఇతని స్వతంత్ర రచన ఎక్కువగా చేరినది.

వైదిక ఛందఃశాస్త్రము వ్రాత ప్రతినుండి, అవతారిక, ఉపోద్ఘాతము, కొన్ని అనుబంధములను VEDIC METER in its historical development by VERNON E. ARNOLD అను ఇంగ్లీషు గ్రంథము మీద చేసిన విమర్శను మధ్యమధ్య మా యింటికి వచ్చి కొంత విశదముగను కొంత సంక్షేపముగను చదివి వినిపించినాడు. ఈ శాస్త్రము నందు నాకు ప్రవేశము లేక పోవుటచే గ్రంథము నందలి ప్రతి విషయము యొక్క గుణాగుణ వివేచనము నేను చేయుదగదు కాని మొత్తము మీద గ్రంథములో నున్న విజ్ఞాన విషయముల ప్రతిపాదన

పరలి చూచితిని. ఇది వైదికులకు, శాస్త్ర పరిశోధకులకును కరదీపిక కాగలదని ఆశించుచున్నాను. ఈ గ్రంథము విద్వజ్జనుల ఆదరణ గాంచగలదు.

వీరి వంశ చరిత్ర నాకెట్లు తెలియును? నేను వ్రాయుటకు కారణమేమెమో చెప్పవలెయును - నేనునూ ఈ గ్రంథ రచయితయును మేము మేనత్త మేనమామ కొడుకులము. బాల్యము నందే మాతృవియోగము కలిగిన నాకును నాసహోదరునికిని మాతామహులు, మాతృభగిని,మేనమామలున్నూ, సన్నిహితులై యుండిరి. ప్రతియేట వారింట కొంతకాలము గడుపుచుండెడి వారము. నా తమ్ముడు వెంకటేశ్వర రావు మా భాస్కర రావు మామయ్యకు రెండవ అల్లుడాయెను. ఈ గ్రంథము వ్రాత ప్రతి చూడగా నా మాతృ వంశ చరిత్ర సినిమా ఫిల్మ్ రీలు వలె గిఱ్ఱున తిరిగి స్మృతి పథములోనికి వచ్చినది. నా మాతృదేవత చల్లాపల్లి శేషమ్మను స్మరించుకొని ఈ వంశోత్కర్షను గ్రంథస్థము చేయుటలో పరమానందము కలుగుచున్నది. ఈ దివ్యానుభూతిని దాచుకొనుటగూడ కష్టమే! పూర్వజుల స్మరణ పుణ్యోపేతమే గాక నాకు గర్వకారణమగుచున్నది.

నేను అలవాటు ప్రకారము ''మా కోటికి'' అని అంటూ చిరంజీవి కోటేశ్వర శర్మకు చతుర్వేద పురుషుడైన సూర్య భగవానుడు -

ఆయురారోగ్య దృఢ గాత్రతయును, విద్వాంసులకును సాధారణ విప్రులకును ప్రయోజనకర గ్రంథములు ఇంకను వ్రాసి ప్రచురించు అభినివేశమునను గూడ ప్రసాదించుగాక యని శుభాశీస్సులు ఇచ్చుచున్నాను.

ఇట్లు:

చల్లాపల్లి సూర్య ప్రకాశరావు. 10-8-1999.

"అథాఽతో వేద సంరక్షా"

। త్వదీయంవస్తు గోవింద తుభ్యమేవ సమర్పయే ॥

ఈ వైదిక ఛందశాస్త్రమన్న గ్రంథము ఆంధ్ర వాఙ్మయానికే యొక అపూర్వమణిహారము. యావద్విశ్వము వైదికమే! సమగ్ర మానవసమాజము యొక్క జీవన విధానము - ఎవరంగీకరించినను, అజ్ఞానముతో అంగీకరించకున్నను - వేద ప్రతిపాదితమే! పరాత్పరుని సృష్టిలో కాకతాళీయము (accidental) అన్న దేదియును లేదు. అంతయునాతని పథకముననుసరించియే జరుగును. ఆ పథకము అనుల్లంఘనీయము, సమగ్రము, త్రికాలాఽబాధ్యము సర్వవ్యాపకము ననుటలో సందేహము లేదు.

వేదమంత్రము ఎవరో భావించినట్లు పసులకాపరుల యుబుసుపోక పాటలుగావు. పూర్వాపర విద్యలతో కూడినవి, ఐహికాముష్మికములను రెంటిని పుష్కలంగా పండించేవియైన ఛందస్సులవి. గురు లఘువుల బిగింపుతో కూడిన ఛందస్సులనే యుక్కు చట్రాలను బ్రద్దలు చేస్తామని, అగ్గిపుల్లలను, కుక్కపిల్లలను కథావస్తువులను చేసి కాళిదాసాదుల కళ్లు తెరిపిస్తామని యుద్యమించే వారి యుద్యమాలు కూడా ఛందోబద్ధములే సుమా యని సోదాహరణంగా ప్రకటిస్తున్నదీ వైదిక ఛందఃశాస్త్రమన్న గ్రంథము. అపురూపమైన విషయాన్ని అత్యంత శ్రమకోర్చి, పరిశోధించి మనకందిస్తున్న శ్రీ పాన్నాడ కోటేశ్వర శర్మగారు ఆంధ్రుల మన్ననలందుకొనదగినవారు.

వేదశబ్ద పరిరక్షణకు, వేదమంత్రముల యందంతర్గర్భితములుగానున్న జ్ఞాన విజ్ఞానములను సమగ్రమానవ సమాజమునకు వారి వారి భాషలలో అందించుటకు అహర్నిశలు పరిశ్రమించుచున్న శ్రీ వేదభారతి యీ గ్రంథకుసుమాన్ని సమాజ పరమేశ్వర పాదముల యందర్పించుటలో నిమిత్తమై తన జన్మకు సార్థక్యతను సంతరించుకొన్నదని, "త్వదీయం వస్తు గోవింద, తుభ్యమేవ సమర్పయే"యని సవినయంగా మనవి చేస్తోంది.

ప్రచురణకర్తలు

శ్రీ వేదభారతి

(Sd) K.B. సోమయాజులు

అభివందనములు

సుమారు 30 సంవత్సరముల క్రితము, పూర్వాశ్రమములో నున్నప్పుడు నా లేఖకు ప్రత్యుత్తరమిచ్చి పరిచితులై శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య వర్యులు శ్రీ శ్రీ శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామివారు నా గ్రంథమును కొంతకొంత నాచే చదివించుకొని విన్న ప్రప్రథమ శ్రోత, మార్గదర్శకులు, సంధ్యారాధనమును మానసిక పూజావిధానమును ప్రసాదించి అనుగ్రహించినారు. వారి చరణములకు ప్రణామములు.

సురభారతి సమావేశము ద్వారా ప్రొఫెసర్ బి.నరసింహాచార్యులు గారితో కలిగిన పరిచయభాగ్యము రచనయందు నైరుక్తికుల ధోరణిని, పాశ్చాత్యుల వైఖరిని స్పృశింపజేసినది. వారి స్వచ్ఛందాన్వధ్యాయములో ఇచ్చిన గుణవత్తాశ్వాసనము గ్రంథ ముద్రణకు తగు సాహసమును ధైర్యమును ఇచ్చినది. ఎంతయో కృతజ్ఞుడను.

మహామహోపాధ్యాయులు బ్ర॥శ్రీ॥ రేవెల్ల సూర్యప్రకాశ శాస్త్రిగారు ''వేదార్థ జ్ఞాన దీపిక'' కు మెఱుగులను దిద్ది ముద్రణకీయవలసిన సమయంలో నా గ్రంథమును నేను వినిపింపవలెనని వెళ్లినప్పటికి అందలి భాగములను సావధానముగావిని యభిప్రాయము వ్రాయించి యిచ్చినారు. వారిచ్చిన ఆతిథ్యములోనే ఐదురోజులు ఈ తపస్వితో సహవాసము చేసి ''జ్యోతిష్కృదసి సూర్య!'' అను భావము నిలుపుకొంటిని. శాస్త్రిగారికి అభివాదనపూర్వక కృతజ్ఞతలు.

మహామహోపాధ్యాయులు డా. పుల్లెల శ్రీరామ చంద్రుడుగారు గ్రంథభాగముల కొన్నిటిని అవధరించి శ్లోకములను పరిష్కరించి గ్రంథము ప్రకటించుటకు యోగ్యముగా ఉన్నదని వచించిరి. వారికి అభివందనములు.

ఛందస్సుల ప్రశంసలు ప్రసంగములు వేదమునందలి పలుచోట్ల గలవు. ఆ యనువాకముల అర్థము అప్పుడప్పుడు బ్ర॥శ్రీ॥ యేడిద సూర్యనారాయణ మూర్తి గారి వద్ద యడిగి తెలుసుకొనెడివాడను. ''జ్యోతిషాం జ్యోతిరుత్తమమ్'' అని స్మరించి నమస్కరింతును.

వేద విజ్ఞానాభిలాషులకు స్ఫూర్తినిచ్చువిధముగా రచయిత వంశవృక్షము పై సూర్యప్రకాశము పడునట్లు చేసిన శ్రీ పి.ఎస్. ప్రకాశరావు గారికి అభివందనములు.

రచనా కాలములో మధ్యమధ్య కొన్ని భాగములను శిష్యగణము సమ్ముఖమున పలుమారు చదివించుకొని విన్నవారిలో ప్రప్రథమ వందనీయులైన "బ్రహ్మవిద్యాలంకార" బ్రహ్మశ్రీ సూరి రామకోటి సోమయాజులు గారికి వందనములు.

మల్కాజ్‌గిరివాసులు బ్రహ్మశ్రీ కంచిభొట్ల విశ్వనాథ శాస్త్రిగారు, శ్రీ ఎస్. జానకిరామన్‌గారు, శ్రీ డి. పాండురంగారావు గారు మిక్కిలి ప్రోత్సాహము నిచ్చుచుండిరి. వీరికి కృతజ్ఞతలు.

వైదిక ఛందశ్శాస్త్ర గ్రంథరచనా కాలములోను కంప్యూటర్ కూర్పు సమయంలోను, పరిశోధన ముద్రణావసరములోను, తగు విధముగ సహాయమును ప్రోత్సాహమును అందించుచున్న శ్రీ RVSS అవధానులు గారికి మిక్కిలి కృతజ్ఞుడను.

కంప్యూటర్ కూర్పు విషయంలో బ్రహ్మశ్రీ కె.బి. సోమయాజులు గారు అవసరమైన సలహాలిచ్చుచుండిరి. ఈ గ్రంథములోని ఛందోవాఙ్మయ పూజావిధానము అను అనుబంధము ఆయనను మిక్కిలి ఆకర్షించినది. వార్షికవేదసభలు మున్నగు ఉత్సవములందు దీనిని విఘ్నేశ్వర పూజ వలె అనివార్యమగునట్లు చేయించు తలంపు గలదని విశేష ఆదరణము గ్రంథముపై చూపియున్నారు. మరియును శ్రీ వేదభారతి దీనిని ప్రచురించుటకు ముందంజ వేయుట ముదావహము.

వదాన్యులగు ఆమంచర్ల రామమూర్తి మెమోరియల్ సొసైటీ హైదరాబాదు వారి ద్రవ్య సహాయముతో ఈ గ్రంథము ముద్రించి ప్రచురించడమైనది. గ్రంథపరిచయ మాత్రముననే దీని వలన వైదిక విప్రవర్గమునకు మహత్ప్రయోజనము సంభవమని గుర్తించి ముద్రణార్థము ద్రవ్యానుదానము చేయించిన న్యాయమూర్తి బ్రహ్మశ్రీ పమిడికంతం కోదండరామయ్య గారికి అనేక కృతజ్ఞతాభివందనములు.

ఇట్లు
రచయిత

పిఙ్గలచ్ఛన్ద : సూత్రమ్

(సమగ్రమూల పాఠము)

అథ ప్రథమోఽధ్యాయః

శ్రీగణేశాయ నమః ॥ హరిః ఓమ్॥

శ్లో॥ మయరసతజభనలగ సంమితం భ్రమతి వాఙ్మయం జగతి యస్య॥-1

స జయతి పిఙ్గలనాగః శివప్రసాదాద్విశుద్ధమతిః॥ - 2

త్రిగురుంవిద్ధి మకారం లఘ్వాది సమన్వితం యకారాఖ్యమ్॥ - 3

లఘుమధ్యమం తు రేఫం సకారమంతే గురునిబద్ధమ్ ॥ - 4

లఘ్వంత్యం హి తకారం జకారముభయోర్లఘుం విజానీయాత్ ॥ - 5

ఆది గురుం చ భకారం న కారమిహ పైంగలే త్రిలఘుమ్ ॥ - 6

దీర్ఘం సంయోగపరం తథా వ్యంజనాంతమూష్మాన్తమ్ ॥-7

సానుస్వారం చ గురుం క్వచిదవసానేఽపి లఘ్వంత్యమ్॥ - 8

ఆది మధ్యావసానేషు యరతా యాంతి లాఘవమ్ ॥ - 9

భజసా గౌరవం యాంతి మనౌతు గురులాఘవమ్ ॥ -10

త్రివిరామం దశవర్ణం షణ్మాత్రమువాచ పింగలః సూత్రమ్ ॥ -11

ఛందోవర్గ పదార్థప్రత్యయ హేతోశ్చ శాస్త్రాదౌ॥ - 12 (1)

॥ ౨ ॥

[1]ధీ శ్రీ స్త్రీ మ్ । [2]వరా హా య్ । [3]కా గుహా ర్ । [4]వసుధా స్ । [5]సా తే క్వ త్ । [6]క దా స జ్ [7]కిం వదభ్ । [8]న హస న్ [9] గ్ల్ । [10]గన్తే । [11]ధ్రాది పరః । [12-5]హే । [13]శా షః । [14]గ్లా । [15] అష్టౌ వసవ ఇతి (2)

అథ ద్వితీయోఽధ్యాయః ॥ ౩ ॥

1 ఛందః । 2 గాయత్రీ । 3 దైవ్యేకం । 4 ఆసురీ పంచదశ । 5 ప్రాజాపత్యాష్టౌ । 6 యజుషాం షట్ 7 సామ్నాం ద్విః 8 ఋచాం త్రిః 9 ద్వౌ ద్వౌ సామ్నాం వర్ధేత 10 త్రీం స్త్రీ నృచామ్ 11 చతురశ్చతురః ప్రాజాపత్యాయాః 12 ఏకైకం శేషే 13 జహ్యాదాసురీ 14 తాన్యుష్ణిగనుష్టుబ్బృహతీపంక్తి త్రిష్టుబ్జగత్యః 15 తిస్రస్తిస్రః సనామ్న్య ఏకైకా బ్రాహ్మ్యః 16 ప్రాగ్యజుషామార్ష్య ఇతి(3)।

అథ తృతీయోఽధ్యాయః-॥ ౪ ॥

1 పాదః 2 ఇయాది పూరణః 3 గాయత్ర్యావసవః 4 జగత్యా ఆదిత్యాః 5 విరాజో దిశః 6 త్రిష్టుభో రుద్రాః 7 ఏకద్విత్రి చతుష్పాదుక్తపాదమ్ ॥ 8 ఆద్యం చతుష్పాద్ఋతుభిః । 9 క్వచిత్త్రిపాదృషిభిః 10 సా పాదనిచృత్ । 11 షట్కసప్తక యోర్మధ్యే ఽష్టా వతి పాదనిచృత్ । 12 ద్వౌ నవకౌ షట్కశ్చ నాగీ । 13 విపరీతా వారాహీ । 14 షట్కసప్తకాష్టకైర్వర్ధమానా । 15 విపరీతా ప్రతిష్ఠా । 16 తృతీయం ద్విపాజ్జాగతగాయత్రాభ్యామ్ 17 త్రిపాత్రైష్టుభైః । 18 ఉష్ణిగ్గాయత్రౌ జాగతశ్చ । 19 క కుమ్మధ్యే చేదంత్యః । 20 పుర ఉష్ణిక్పురః ॥ (4)

॥ ౫ ॥

21 పరోష్ణిక్పరః । 22 చతుష్పాదృషిభిః । 23 అనుష్టుప్ గాయత్రైః 24 త్రిపాత్క్వచిత్ జాగతాభ్యాం చ 25 మధ్యేఽన్తే చ 26 బృహతీ జాగతస్త్రయశ్చ గాయత్రాః । 27 పథ్యా పూర్వశ్చేత్తృతీయః । 28 న్యంకు సారిణీ ద్వితీయః । 29 స్కంధోగ్రీ విక్రాన్తుతేః । 30 ఉరోబృహతీ యాస్కస్య । 31 ఉపరిష్టాద్బృహత్యన్తే । 32 పురస్తాద్బృహతీ పురః 33 క్వచిన్నవకాశ్చత్వారః । 34 వైరాజా గాయత్రా చ 35 త్రిభిర్జాగతైర్మహాబృహతీ । 36 సతోబృహతీ తాండినః । 37 పంక్తిర్జాగతా గాయత్రా చ 38 పూర్వౌ చేదయుజౌ సతః పంక్తిః 39 విపరీతాచ (5)

॥ ౬ ॥

40 ఆస్తారపంక్తిః పరతః । 41 ప్రస్తార పంక్తిః పురతః । 42 విష్టారపంక్తిరన్తః । 43 సంస్తారపంక్తిర్బహిః 44 అక్షరపంక్తిః పంచకాశ్చత్వారః । 45 ద్వావప్యల్పశః 46 పద పంక్తిః పంచ । 47 చతుష్క షట్కౌ త్రయశ్చ । 48 పథ్యా పంచభిర్గాయత్రైః । 49 జగతీ షడ్భిః 50 ఏకేన త్రిష్టుబ్జ్యోతిష్మతీ 51 తథా జగతీ । 52 పురస్తాజ్జ్యోతిః ప్రథమేన 53 మధ్యే జ్యోతిర్మధ్యమేన

[54]ఉపరిష్టాజ్జ్యోతిరన్త్యేన ।[55]ఏకస్మిన్పంచకే ఛందః శంకుమతీ । [56]షట్కే కకుద్మతీ।[57]త్రిపాద విష్ఠమధ్యా పిపీలిక మధ్యా । [58]విపరీతా యవ మధ్యా।[59]ఊనాధికేనైకేన నిచృద్భురిజౌ । [60]ద్వాభ్యాం విరాట్స్వరాజౌ ।[61]ఆదితః సంధిగ్ధే । (6)

॥ ౭ ॥

[1]దేవతాదితశ్చ ।[2] అగ్నిః సవితా సోమో బృహస్పతిర్మిత్రా వరుణావింద్రో విశ్వేదేవా దేవతాః ।[3]స్వరాః షడ్జ ఋషభగాంధార మధ్యమ పంచమధైవతనిషాదాః । [4]సిత సారంగ పిశంగకృష్ణ నీలలోహిత గౌరావర్ణా ॥ [5]అగ్ని వేశ్య కాశ్యపగౌతమాంగిరస భార్గవకౌశిక వాసిష్ఠాని గోత్రాణి ।[6]శ్యామాన్యతి చ్ఛందాంసి । [7]రోచనాభాః కృతయః । [8]అనుక్తానాం కామతో వర్ణా ఇతి॥ (7)

అథ చతుర్థో౽ధ్యాయః- ॥ ౮ ॥

[1]చతుః శతముత్కృతి ॥ [2]చతురశ్చతురస్త్యజేదుత్కృతేః । [3]తాన్యభి సంవ్యా(పే)భ్యః కృతిః । [4]ప్రకృత్యా చోపసర్గవర్జితః । [5]ధృత్యష్టి శక్వరీజగత్యః। [6]పృథక్పూర్వత ఏతా న్యేవైషామ్ । [7]ద్వితీయంద్వితీయ మతితః ।[8]అథ లౌకికం । [9]అత్రైష్టు భాచ్చ యదార్షమ్ ।[10]పాదశ్చతుర్భాగః । [11]యథా వృత్తసమాప్తిర్వా । [12]లః సముద్రాగణః। [13]గా గంతమధ్యాదిర్హ్లశ్చ । [14]స్వరా అర్ధం చార్యార్థమ్ । [15]అత్రాయుజ్ నజ్ । [16]షష్ఠో జ్ । [17]న్లౌ వా। [18]న్లౌ చేత్పదం ద్వితీయాది । [19]సప్తమః ప్రథమాది । [21]అంత్యే పంచమః ॥ 8 ॥

॥ ౯ ॥

[1]షష్ఠశ్చ ల్ । [2]త్రిషు గణేషు పాదః పథ్యాచ । [3]విపులాన్యా । [4]చపలా ద్వితీయ చతుర్థౌ గ్మధ్యే జౌ । [5]పూర్వే ముఖపూర్వా । [6]జఘన పూర్వే తరత్ర । [7]ఉభయోర్మహాచపలా । [8]ఆద్యర్థ సమాగీతిః । [9]అంత్యేనోపగీతిః । [10]ఉత్క్రమేణోద్గీతిః । [11]అర్ధే వసుగణ ఆర్యాగీతిః । [12]వైతాలీయం ద్విః స్వరా అయుక్పాదే యుగ్వ సవో౽ం తే ల్గ్ ॥ [13]గౌపచ్ఛందసకం। [14]ఆపాతలికా భ్గాగ్ । [15]శేషే పరేణ యుఙ్న సాకమ్ । [16]షట్చామిశ్రాయుజి। [17] పంచమేన పూర్వః సాకం ప్రాచ్యవృత్తిః ।[18]అయుక్తృతీయే నోదీ చ్యవృత్తిః। [19]ఆభ్యాం యుగపత్ప్రవృత్తకమ్ [20]అయుక్చారుహాసినీ। (9)

॥ ౧౦ ॥

[1]యుగవరాన్తికా । [2]గంతా ద్విర్వసవో మాత్రా సమకం ల్నవమః । [3]ద్వాదశ్యా వానవాసికా । [4]విశ్లోకః పంచమాష్టమౌ । [5]చిత్రా నవమశ్చ । [6]పరయుక్తే నోప చిత్రా। [7]విభిః పాదకులకమ్ ।[8]గీత్యార్యా లః ।[9]శిఖా వి పర్యస్తార్ధా।[10]లః పూర్వశ్చే జ్యోతిః ।[11]గశ్చేత్సౌమ్యా ।[12] మాలికైకాన్న త్రింశదేకత్రింశద ంతే గ్ ।[13] సాగ్యేన న సమాలాం గ్ల ఇతి ॥ (10)

పాఠాంతరమ్ - 12 మాలికైకోన త్రింశదేక త్రింశదన్తే గ్ ॥ సాగ్ యేన న సమా లాం గ్ల ఇతి॥ నాల్గవ అధ్యాయసమాప్తి.

అథ పంచమోఽధ్యాయః- ॥ ౧౧॥

[1]వృత్తమ్।[2] సమమర్ధసమం విషమం చ।[3] సమంతావత్కృత్వ : కృతమర్ధ సమం విషమం చ। [4]రాశ్యూనమ్।[5] గ్లితి సమానీ।[6]ల్గితి ప్రమాణీ।[7]వితానమన్యత్ ।[8]పాదస్యానుష్టు బ్వక్త్రమ్ ।[9]న ప్రథమాత్స్నౌ ।[10]ద్వితీయ చతుర్థ యో రశ్చ ।[11]వాన్యత్ ।[12]యుచ్చ చతుర్థాత్ ।[13]పథ్యా యుజో జ్ ।[14]విపరీతైకీయమ్ ।[15]చపలాయుజో న్ ।[16]విపులా యుగ్లః సప్తమః।[17]సర్వతః సైతవస్య।[18]భ్రౌ న్తౌ చ ।[19]ప్రతిపాదం చతుర్వృద్ధ్యా పదచతురూర్ధ్వమ్ ।[20]గావంత ఆపీడః(11) ।

॥ ౧౨ ॥

[1]గావాదౌ చేత్ప్రత్యాపీడః । [2]ప్రత్యాపీడో గావాదౌ చ। [3]ప్రథమస్య విపర్యాసే మంజరీలవల్యమృతధారాః ।[4]ఉద్గతామేకతః స్జౌ స్లౌ, న్సౌ జ్గౌ, భ్నౌ జ్లౌ గ్, స్జౌ స్జౌగ్ ।[5]తృతీయస్య సౌరభకం ర్నౌభ్గౌ । [6]లలితం నౌ సౌ। [7]ఉపస్థితప్రచుపితం పృథగాద్యం మ్సౌ జ్భౌ గౌ, స్నౌజ్రౌ గ్, నౌ స్, నౌ న్ జ్యౌ । [8]వర్ధమానం తృతీయే నౌ స్నౌ న్సౌ। [9]శుద్ధవిరాడృషభం తజ్రాః। [10]అర్ధే ।[11]ఉపచిత్రకం సౌ స్లౌ గ్, భౌ భ్గౌ గ్ ।[12]ద్రుతమధ్యా భౌ భ్గౌ గ్, న్జౌ జ్యౌ।[13] వేగవతీ సౌ స్గౌ, భౌ భ్గౌ గ్ ।[14]భద్రవిరాట్ త్జౌ ర్గౌ, మ్సౌ జ్గౌ గ్ ।[15] కేతుమతీ స్జౌ స్గౌ భ్రౌ న్గౌ గ్ ।[16]ఆఖ్యానకీ తౌ జ్గౌ గ్, జ్తౌ జ్గౌగ్ ।[17]విపరీతాఖ్యానకీ జ్తౌ జ్గౌ గ్, తౌ జ్గౌ గ్ ।[18]హరిణప్లుతా సౌ స్లౌగ్, న్భౌ భ్రౌ ।[19]అపరవక్త్రం నౌ ర్లౌ గ్న్జౌ జ్రౌ ।[20]పుష్పితాగ్రా నౌ ర్యౌ న్జౌ జ్రౌ గ్॥ (12)

॥ ౧౩ ॥

1యువమతీ ర్జౌ ర్జౌ జ్రౌజ్రౌ గ్। 2 శిఖై కాన్నత్రింశదే కత్రింశదంతే గ్। 3ఖఞ్జా మహత్యయుజీతి। (13)

అథ షష్ఠోఽధ్యాయః ॥ ౧౪ ॥

1యతిర్విచ్ఛేదః। (గాయత్ర్యామ్) 2 తనుమధ్యా త్యౌ। (ఉష్ణిహి) 3కుమారలలితా జ్సౌగ్।(అనుష్టుభి) 4మాణవకా క్రీడితకమ్ భ్తౌ ల్గౌ। 5చిత్రపదా భౌ గౌ। 6విద్యున్మాలా మౌ గౌ।(బృహత్యామ్) 7భుజగశిశుభృతా నౌ మ్। 8 హలముఖీ ర్నౌ స్। (పఙ్క్త్యాం) 9శుద్ధ విరాణ్మ్సౌ జ్గౌ 10పణవో మ్నౌ య్గౌ। 11రుక్మవతీ భ్మౌ స్గౌ। 12మయూరసారిణీ ర్జౌ ర్గౌ। 13మత్తా మ్భౌ స్గౌ। 14ఉపస్థితా త్జౌజ్గౌ। 15ఏకరూపం సౌ జ్గౌగ్। (త్రిష్టుభి) 16ఇన్ద్రవజ్రా తౌ జ్గౌ గ్। 17ఉపేన్ద్రవజ్రా జ్తౌ జ్గౌ గ్। 18వాద్యన్తా వుపజాతయః। 19దోధకం భౌ భ్గౌ గ్। 20శాలినీ మ్తౌ త్గౌ గ్ సముద్ర ఋషయః। (14)

॥ ౧౫ ॥

1వాతోర్మీ మ్భౌ త్గౌ గ్ చ। 2భ్రమరవిలసితం మ్భౌ న్లౌ గ్। 3రథోద్ధతా ర్నౌ ర్లౌ గ్। 4స్వాగతా ర్నౌ భ్గౌ గ్। 5వృత్తా నౌ స్గౌ గ్। 6 శ్యేనీ ర్జౌ ర్లౌ గ్। (జగ త్యామ్) 7జగతీ 8వంశస్థా జ్తౌ జ్రౌ। 9ఇన్ద్రవంశా తౌ జ్రౌ। 10ద్రుతవిలంబితం న్భౌ భ్రౌ। 11తోటకం సః। 12 పుటో నౌ మ్యౌ వసుసముద్రాః। 13జలోద్ధతగతి ర్జ్సౌజ్సౌ రసర్తవః। 14భుజఙ్గ ప్రయాతమ్ యః। 15స్రగ్విణీ రః। 16ప్రమితాక్షరా స్జౌ సౌ। 17వైశ్వదేవీ మౌ యావింద్రియ ఋషయః। 18నవమాలినీ న్జౌ భ్యావితి।

అథ సప్తమోఽధ్యాయః (15)

॥ ౧౬ ॥

1ప్రహర్షిణీ మ్నౌ జ్రౌ గ్ త్రికదశకా। 2రుచిరా జ్భౌస్జౌగ్ సముద్ర నవకా। 3మత్తమయూరా మ్తౌ య్సౌ గ్।

(శక్వర్యామ్)[4]అసంబాధా మ్తౌ న్సౌ గావింద్రియనవకా।[5]అపరాజితా నౌ ర్సౌ ల్గౌ స్వరఋషయః।[6]ప్రహరణకలితా నౌ భ్నౌల్గౌ చ।[7]వసంత తిలకా త్భౌ జౌ గౌ।[8]సింహోన్నతా కాశ్యపస్య।[9]ఉద్ధర్షిణీ సైతవస్య। (అతి శక్వర్యామ్)।[10]చంద్రావర్తా నౌ నౌస్।[11]మాలర్తు నవకా చేత్।[12]మణిగణ (గుణ)నికరో వస్వృషయః।[13]మాలినీ నౌ మ్యౌ య్ చ।, (అష్టౌ)[14]ఋషభగజవిలసితం భ్రౌ నౌ న్గౌ స్వర నవకా। (అత్యష్టౌ) [15]హరిణీ న్సౌ మ్రౌ స్లౌ గ్ ఋతు సముద్ర ఋషయః।[16]పృథ్వీ జ్సౌ జ్సౌ య్లౌ గ్ వసునవకా।[17]వంశపత్రపతితం భ్రౌ న్భౌ న్లౌ గ్ దిగృషయః।[18]మన్దాక్రాన్తా మ్భౌ న్తౌ త్గౌగ్ సముద్రర్తుస్వరాః।[19]శిఖరిణీ య్మౌ న్సౌ, భ్లౌగ్ ఋతురుద్రాః। (ధృత్యామ్)[20]కుసుమితలతావేల్లితా మ్తౌ న్యౌ యౌ ఇంద్రియర్తుస్వరాః। (16)

॥ ౧౭ ॥

(అతిధృత్యామ్)[1] శార్దూలవిక్రీడితం మ్సౌ జ్సౌ తౌగా ఽఽదిత్య ఋషయః। (కృతౌ) [2]సువదనా మ్రౌ భ్నౌ య్భౌ ల్గౌ స్వరఋషి రసాః।[3] గ్లితి వృత్తమ్, (ప్రకృతౌ) [4]స్రగ్ధరా మ్రౌ భ్నౌ యౌ య్ త్రిః సప్తకాః। (ఆకృతౌ) [5] మంద్రకం భ్రౌ న్రౌ న్రౌ న్గౌ దిగాదిత్యాః। (వికృతౌ) [6] అశ్వలలితం న్జౌ భ్జౌ భ్లౌ గ్రుద్రాదిత్యాః।[7]మత్తాక్రీడా మౌ త్నౌ నౌ న్లౌ గ్ వసుపఞ్చదశకా।[8]తన్వీ భ్తౌ న్సౌ భౌ న్యౌ ద్విరాదిత్యాః(తన్వీ భ్తౌన్సౌ భౌ న్యావిన్ద్రియస్వరమాసాః)। (అభికృతౌ) [9]క్రౌఞ్చపదా భ్మౌ స్భౌ నౌ నౌ గ్ భూతేన్ద్రియ వస్వృషయః। (ఉత్కృతౌ)[10] భుజఙ్గ విజృంభితం మౌ త్నౌ నౌ ర్సౌ ల్గౌ వసురుద్ర ఋషయః।[11]అపవాహకో మ్నౌ నౌ నౌ న్సౌ గౌ నవ(క)ర్తురసేన్ద్రియాణి (విచ్ఛందాంసి)[12] దండకో నారః।[13]ప్రథమశ్చండ వృష్టి ప్రపాతః।[14] అన్యత్ర రాతమాణ్డవ్యాభ్యామ్।[15] శేషః ప్రచిత ఇతి। (17)

అథ అష్టమోఽధ్యాయః:- ॥ ౧౮ ॥

[1]అత్రానుక్తం గాథా।[2]ద్వ్యకోగ్లౌ।[3]మిశ్రౌచ।[4]పృథగ్లా మిశ్రా ॥[5]వసువస్త్రికాః।[6]లర్థే।[7]సైకే గ్।[8]ప్రతిలోమగుణం ద్విర్లాద్యమ్।[9]తతో గ్యేకం జహ్యాత్।[10]ద్విరర్థే।[11]రూపే శూన్యం।[12]ద్విః శూన్యే।[13]తావదర్థే ద్విగుణితం।[14]ద్విర్ద్వ్యూనం।[15]తదం తానాం।[16]ఏకోనేఽధ్వా।

[17]పరేపూర్ణంపరే పూర్ణమితి। (18)

[1]మయ ద్వాదశ, [2]ధీః పంచదశ, [3]ఛందః షోడశ, [4]పాదః, [5]పరోష్ణి [6]క్రుస్తా ర పంక్తిర్వింశతి ర్వింశతిరేక వింశతి [7]ర్దేవ తాది తో ఉష్ణా [8]చతుః శతం, [9]షష్ఠో వింశత్తి ర్వింశతి, [10]ర్యుగ పరాంతికా త్రయోదశ [11]వృత్తం, [12]గావాదౌ వింశతి ర్వింశతి, [13]ర్యవమతీ త్రీణి, [14]యతి ర్వింశతి, [15]ర్వాతోర్మివంష్టా దశ, [16]ప్రహర్షిణీ వింశతిః, [17]శారద్దాలవిక్రీడితం పంచదశా, [18]త్రానుక్తం సప్తదశాష్టాదశ । (19)

ఇతి వేదాంగ ఛందః సమాప్తః

పరిచ్ఛేదములలో సూత్రసంఖ్య

1-12	7-8	13-3
2-15	8-20	14-20
3-16	9-20	15-18
4-20	10-13	16-20
5-20	11-20	17-15
6-21	12-20	18-17

(19-18 ఇది చిట్టె)

ముద్రిత సూత్ర పాఠములలో నెక్కువ తక్కువలు

నిర్ణయ సాగర ప్రెస్ వేదాంగ పాఠము	పింగల సూత్రము	పం.కేదార నాథ సంపాదిత ఛందశ్శాస్త్రము	యాదవ ప్రకాశకృత ఛందోవిచితి భాష్యము	వేదాంగ గ్రంథంలో పాఠము
లేదు	హంస ఋతం మ్నో గా	6-07	లేదు	14-06A
లేదు	విలాసినీ జ్రౌ జ్గౌ గ్	6-26	లేదు	15-06A

14-15	ఏకరూపం సా జ్గా	లేదు	6-15	ఉంది
14-18	ఆద్యంతా ఉపజాతయః	6-17	-	భేదము
15-05	వృత్తా	-	6-25	ఉన్నది
లేదు	వృన్తా	6-25	-	-
లేదు	వృన్తా	6-25	-	-
లేదు	ప్రత్యవబోధా భ తౌన గౌగ్	లేదు	6-27	లేదు
లేదు	ప్రముదిత వదనా నౌరౌ	లేదు	6-34	15-12 a
లేదు	తతం నౌ మ్రౌ	6-40	లేదు	15-13 a
లేదు	కుసుమ విచిత్రా న్యౌన్యౌ	6-35	లేదు	15-13 b
లేదు	చ ఞ్చలాక్షికా నౌరౌ	6-36	లేదు	15-13 c
17-05	భద్రకం, మద్రక, మంద్రకం	7-26	7-25	-
13-02	శిఖైకోన త్రింశ దేకత్రిం శదన్తేగ్ (పాఠభేదము)	5-43	5-38	ఉన్నది
16-02	....చతుర్నవకా	7-02	7-09	-
17-11	అపవాహకో..నవర్తు రసేన్ద్రియాణి (పాఠభేదము)	-	7-32	-
17-15	' ఇతి' శబ్దములేదు	-	7-35	-
16-03	మత్తమయూరం మ్తౌ య్సౌగ్ సముద్రనవకా	7-03	7-03	పాఠభేదాలు

లేదు	గారీ నా న్నాగ్	7-04	లేదు	16-03A(లేదు)
లేదు	కాన్త్రోత్రీడా ధ్మాస్మో	6-40	6-42	15-16A
లేదు	వాహినీ త్యా మ్యా			
	వృషికామ శరాః	6-42	లేదు	15-17A
17-02	(i)సువదనా మ్రా భ్నా			
	య్త్రోల్గా వృష స్వరర్తవః	7-23పాఠభేదం	-	-
	(ii)కృతిఃసువదనా మ్రా భ్నా య్భో ల్గా			
	స్వర ఋషి రసాః	-	7-22	-
17-08	తన్వీ భ్తాన్సా			
	భాన్యావిద్రియ మాసాః	7-29	7-28	-
		(పా.భే)		
18-01	అత్రాఽనుక్తంగాథా।	8-01	-	-
	అత్రాఽసిద్ధం గాథా	-	8-01	-
18-04	పృథగ్ గ్లో మిశ్రాః ।	8-22	8-04	-
		పా.భేదము	పా.భేదము	
18-09	తతోఽహ్యకం జహ్యాత్	8-27	8-09	-
			(పా.భే)	
18-13	తావదర్ధే తద్గుణితమ్	8-31	8-13	-
		పా.భే	పా.భే	
18-14	ద్వియూన్యూనమ్	-	8-14	-
			(ఒకే సూత్రంగా)	

18-15	తదన్తానామ్॥			
	ద్విర్ద్వ్యానం। తదన్తానామ్	8-32	18-14	18-15
18-16	ఏకోనాఉ_ధ్వా (పా.భే)	8-33	8-15	-
18-17	పరే పూర్ణమ్ ।	8-34	8-16	18-17a
లేదు	పరే పూర్ణమితి	8-35		
11-20	గావన్త ఆపీడః	5-21	-	11-20
	గణావన్త ఆపీడః	-	5-20	”
11-10	ద్వితీయ చతుర్థయో రశ్చ	5-11	లేదు	11-10
12-02	ప్రత్యాపీడో గావాదౌ చ	5-23	లేదు	12-02
12-03	ప్రథమస్య విపర్యాసే మఞ్జరీ			
	లవల్యమృతధారాః	5-24	లేదు	12-03
12-01	ఆదౌ చేత్ ప్రత్యాపీడః			
	గావాదౌ చేత్ప్రత్యాపీడః	5-22	లేదు	12-01
12-04	ఉద్గతామేకతః స్జౌ,స్లౌ,న్సౌ			
	జ్సౌ,భ్నౌ,జ్లౌ,గ్, స్జౌ			
	స్జౌ, గ్	5-25	లేదు	12-04
		త్రిష్టుభి		
లేదు	కుడ్మలదన్తీ భ్తౌ న్స్లౌగ్			
	ఇంద్రియరసాః।	8-2	లేదు	18-01A
		జగత్యామ్		
లేదు	వరతను ర్నస్జౌ జ్రౌ షడ్రసాః	8-3	”	”B
లేదు	జలధరమాలా మ్భౌ స్మౌ			
	సముద్రవసవః	8-4	”	”C
”	గౌరీ నౌ రౌ	8-5	”	”D
”	లలనా భ్తౌ న్సావిన్ద్రియర్షయః	8-6	”	”E
		(అతి జగత్యామ్)		

"	కనకప్రభా స్జౌ స్జౌ గ్	8-7	"	"F
"	కుటిలగతిర్నౌ తాగ్ స్వరర్తవః	8-8	"	"G
		(శక్వర్యామ్)		
"	వరసున్దరీ భ్జౌ స్నౌ గా।	8-9	"	"H
"	కుటిలా మ్భౌ న్యౌ గా వేద రస సముద్రాః	8-10	-	18-01I
		(అష్టౌ)		
"	శైలశిఖా భ్రౌ న్నౌ భ్గౌ భూతరసేన్ద్రియాణి	8-11	లేదు	"J
"	వరయువతీ భ్రౌ య్నౌ న్గౌ	8-12	"	"K
		(అత్యష్టౌ)		
"	అతిశాయినీ సౌజ్సౌ జ్గౌ గ్ దిక్స్వరాః	8-13	"	"L
"	అవితథం న్జౌ భ్జౌ జ్లౌ గ్ కించిద్భేదములో	8-14	లేదు	18-01M
"	వస్వింద్రియ సముద్రాశ్వై త్కోకిలకంధృతా	8-15	లేదు	18-01M
		(ధృతౌ)		
"	విబుధ ప్రియా ర్సౌ జా భ్రౌ వసుదిశః	8-16	"	"N
"	నారాచకం నారా రా	8-17	"	"O
		(అతిధృతౌ)		
"	విస్మితా య్మౌన్సౌ రా గ్ రసర్తు స్వరాః	8-18	"	"P
		(కృతౌ)		

శశివదనా న్ష్టా ఘ్ష్టా జ్ జ్రా

రుద్రదిశః । 8-19 " "Q

(అతి శక్వరీకి. వీనియందు (లౌకిక) వృత్తము యొక్క లక్షణము లేదు). ఇది పైంగలమగు వేదాంగ ఛందమే. ఇతర లౌకిక ఛందశాస్త్ర గ్రంథములలో వీనికి పెక్కువృత్తములు లభించును.)

NB:- చూపబడిన పాఠభేదములన్నియును లౌకిక భాగములోనే కనపడు చున్నవి

ఓం

పిఙ్గలచ్ఛన్దః సూత్రమ్

ప్రథమోఽధ్యాయః

(మూలము + భట్టహలాయుధ వృత్తి + తెలుగుటీక)

శ్లో॥ నమస్తుఙ్గ శిరశ్చుంబిచంద్రచామరచారవే।
త్రైలోక్యనగరారమ్భ మూలస్తమ్భాయ శమ్భవే॥ - 1

ఉన్నతమైన శిరస్సును తాకుచున్న చామరము (వింజామరము) వలెనున్న చంద్రరేఖచేత అందమైనవానికి, ద్యావాపృథివ్యంతరిక్షములకు, భవనాత్మకమైన సర్వప్రపంచమునకును: మూలస్తంభముగా ఉన్న శివునికి నమస్కారము. (ఇది గ్రంథాంతరములయందు గూడ గలదు.)

శ్లో॥ శ్రీమత్పిఙ్గలనాగోక్తచ్ఛందశ్శాస్త్రమహోదధౌ।
వృత్తాని మౌక్తికానీవ కానిచిద్విచినోమ్యహమ్ ॥ - 2

శ్రీ పింగలనాగాచార్యునిచే చెప్పబడిన మహాసముద్రం వంటి ఛందశ్శాస్త్రమునుండి ముత్యాలవంటి కొన్ని పద్యములను (శ్లోకములను) సేకరించి కూర్చుచున్నాను.

శ్లో॥ వేదస్య ప్రథమాఙ్గస్య కవీనాం నయనస్య చ।
పిఙ్గలాచార్యసూత్రస్య మయా వృత్తిర్విధాస్యతే ॥ - 3

వేదము యొక్క మొదటి అంగమై, కవులకు నేత్రప్రాయమైన పింగలాచార్యుని సూత్రానికి నేను భాష్యము చేయుచున్నాను. (ఈ విధముగా హలాయుధభట్టు వ్రాసెను)

శ్లో॥ క్షీరాబ్ధేరమృతం యద్వదుద్ధృతం దేవదానవై :।
ఛందోబ్ధేః పిఙ్గలాచార్యైచ్ఛందో ఽమృతం తథోద్ధృతమ్ ॥ - 4

పాలకడలినుండి దేవదానవులు అమృతమును ఏవిధముగా పైకి తీసిరో సముద్రప్రాయమైన వేదవాఙ్మయమునుండి (''అనన్తా వై వేదాః'' అంటారు. అందుకే సముద్రం అన్నాడు) పింగళాచార్యుని చేత ఛందోఽమృతము తీయబడెను. పెక్కుమంది పని దానొక్కడే చేసెను.

సూత్రారంభః।

। మయరసతజభనలగ - సమ్మితం భ్రమతి వాఙ్మయం జగతి యస్య 1-01
స జయతి పింగలనాగః శివప్రసాదాద్విశుద్ధమతిః ॥ 1-02

। త్రిగురుం విద్ధి మకారం లఘ్వాదిసమన్వితం యకారాఖ్యమ్ । 1-03
లఘుమధ్యమం తు రేఫం సకారమన్తే గురునిబద్ధమ్ ॥ 1-04

। లఘ్వన్త్యం హి తకారం జకారముభయోర్లఘుం విజానీయాత్ । 1-05
ఆదిగురుం చ భకారం నకారమిహ పైఙ్గలే త్రిలఘుమ్ ॥ 1-06

। దీర్ఘం సంయోగపరం తథా ప్లుతం వ్యఞ్జనాన్తమూష్మాన్తమ్ । 1-07
సాఽనుస్వారం చ గురుం క్వచిదవసానేఽపి లఘ్వన్త్యమ్ ॥ 1-08

॥ ఆదిమధ్యావసానేషు య-ర-తా యాన్తి లాఘవమ్ । 1-09
భ-జ-సా గౌరవం యాన్తి మ-నౌ తు గురులాఘవమ్ ॥ 1-10

జగత్తునందెవరి యొక్క వాఙ్మయం (అంటే పరమేశ్వరునిచే నిశ్వసింపబడిన అపౌరుషేయమగు వేదము) తో ''మయరసతజభనలగం'' కూర్పబడినదై యున్నదో ఆ శివప్రసాదముచేత విశుద్ధుడైన పింగలనాగ మహర్షి విజయము చేయుచున్నాడు.(1-01,-02)

॥ త్రివిరామం దశవర్ణం షణ్మాత్రమువాచ పిఙ్గలసూత్రమ్ । 1-11
ఛన్దోవర్గ పదార్థప్రత్యయ హేతోశ్చ శాస్త్రాదౌ ॥ 1-12

శ్లో॥ త్రిగురుంవిద్ధి .... త్రిలఘుమ్। ఇచ్చట గురు లఘుసంజ్ఞలు గల మూడక్షరముల 8 గణములను ప్రతిపాదించెను. తొమ్మిదవది 'లగ' మనునది. రెండక్షరములు మాత్రమే గలది.

గణములు

UUU మ	UUI త
IUU య	IUI జ
UIU ర	UII భ
IIU స	III న

IU లగ

ఇచ్చట 1-03, నుండి 1-06 సూత్రములకు అర్థము విశదీకరింపబడినది.

1-11వ సూత్రములో దశవర్ణము లివే. ''మయరసతజభనలగ''. ఈ 12 సూత్రములు గూడ పింగళప్రోక్తములే. ఏలనన హలాయుధ వ్యాఖ్యానములోనే గాక ఇవి యాదవప్రకాశ భాష్యములో గూడ గలవు. ''స జయతి పిఙ్గలనాగః'', ''విశుద్ధమతిః'' అని ప్రథమతోమా, ''పైఙ్గలే(త్రిలఘుమ్'' అనుటచేత ఈ వాక్యములు మరొకనివి అనిపించకమానవు. ఇట్లే శిక్షా(గ్రంథంలో'' పాణినీయమతం''అని వుంటే పాణిని మాటలుగావు అని అంటారు గాని ఈవిధంగా గ్రంథకర్తలు చెప్పుకోవడం ఉన్నది.

న గణం తరువాత ''పైంగలే త్రిలఘుమ్'' అని, స్వమతం అని ప్రకటించుకున్నాడు. ఆవాడు యీ గణవిషయంలో మతభేదమున్నట్లు చెప్పలేదు.

ఉత్తరవర్తి జానాశ్రయాకృత గ్రంథంలో 18 గణములు గలవు. రత్నమంజూషలో 12 గణములు మాత్రము ఇతర నామములతో ఉన్నవి. హేమచంద్రసూరి, ఛందోఽనుశాసనమ్, ప్రథమాధ్యాయము 2వ సూత్రంలో గణనామములివియేకాని, 3వ సూత్రంలో మాత్రాగణముల పేర్లు విభేదము కలిగియున్నవి.

1-07 దీర్ఘం సంయోగపరం ... ... గురువు అక్షరము - అని లక్షణం నిర్వచించుచున్నాడు. దీర్ఘాక్షరములు గురువులు. (ఉదా : పా,చీ,త్రై,కౌ,క్రా) సంయుక్తాక్షరములకు పూర్వమందున్న అక్షరములు, ప్లుతములు అనగా ప్లవనం చేసి ఉచ్చరించబడు అచ్చులు (ఉదా : దేవదత్తా3) గలవి. వ్యంజనాంతములు అనగా హలంతములు. ఉదా : కుర్వన్, సముమ్, ఆసన్, ధుక్.

ఇచట ఉపధ్మానీయ, జిహ్వామూలీయ విసర్గలకు పూర్వాక్షరములు, అనుస్వారము పూర్ణబిందు (చూ.A5-01) సంకేతముతో ఉన్నవి గురువులు.మరియును పాదాంతమునందు గుర్వక్షరలక్షణములు లేనిది, అనగా లఘువుగా ఉన్న యక్షరము ఒక్కొక్కప్పుడు గురువుగా వ్యవహరింపబడును (1-08).

ఉదా : వసన్తతిలకవృత్తంలో 'త భ జ జ గ గ' అని క్రమము. పాదాంతములో యతి. దిగువ రెండున్నూ వసంత తిలకాలే.

॥ సింహోన్నతేయముదితా మునికాశ్యపేన,
ఇచ్చట చివరి ''న''ను,
॥ ఉద్ధర్షిణీతి కథితాముని సైతవేన
రామేణ సేయ ..... ॥ (పిం.సూ 1-07,1-08)

ద్వితీయపాదంలో 'రా' అని దీర్ఘాక్షరం వచ్చింది గాని సంయుక్తాక్షరం కాదు గనుక సైతవేన లోని ''న'' - లఘువే గదా ! - పాదాంతంలో ఉన్నందున వీనిని గురువులుగా గ్రహింపవచ్చును - లేనిచో వృత్తభంగము. ఒక్కొక్కప్పుడు పాదాంతములో హ్రస్వము, తరువాత పాదములో మొదట వచ్చిన సంయుక్తాక్షరము వలన గురుత్వం గాంచుట సంభవమైనను, ఛందోఽనురోధము వలన, గుర్వక్షర సామాన్యమైన ఇతర లక్షణములు, అంటే దీర్ఘాదులు లేనిచో లఘువుగా గూడా గ్రహింపవచ్చును.

ఉదా : ఆర్యావృత్తం - ఇది మాత్రా ఛందస్సు గల వృత్తము.

॥ తరుణం సర్షపశాకం, నవౌదనం పిచ్ఛిలాని చ దధీని ।
అల్పవ్యయేన సుందరి! గ్రామ్యజనోమిష్టమశ్నాతి ॥

ఇచ్చట ఒక విషయము, శ్లోకములను రామాయణాదులయందు రెండు పంక్తులుగా వ్రాసినప్పటికిని అవి 4 పాదములు గలిగిన వృత్తములు. అట్లే పై ఉదాహరణములో సుందరి లోని 'రి' తో 3వ పాదం పూర్తి యగును. 4వ పాదంలో 'గ్రా' సంయుక్తాక్షరమైనప్పటికిన్నీ పూర్వమున్న 'రి' అక్షరమునకు గురుత్వం క్రమసంధి సిద్ధము. ఇది సహజమైనప్పటికన్నూ పాదాంతములో ''క్వచిదవసానేపి'' అన్న వెసులుబాటు వలన 'రి'ని లఘువుగా తీసుకుని, 3వ పాదమునకు 12 మాత్రలు సరిపెట్టుకొనుట జరుగును. (ఆర్యాలక్షణం A5 - 046).

శ్లో॥ (1-09) య,ర,త గణములలో క్రమముగా ఆది యందును, మధ్య యందును, చివరి యందును లఘువు ఉండును. అనగా ఈ గణములలో మిగిలిన 2 అక్షరములు గురువులే అని గ్రహింపవలెను. భ,జ,స అను (1-10) గణములకు ఆది, మధ్య, అవసానము లందు గురువు ఉండును. 'మ' గణంలో అన్నీ గురువులే. 'న' గణంలో 3 అక్షరములూ లఘువులే.

శ్లో॥ (1-11) త్రివిరామం --3 అక్షరములతోనే విరమించి అనగా 3 అక్షరముల చొప్పున గ్రహించి ఏర్పరచిన 8 గణములు గలది గనుక ''త్రివిరామం'' - అన్నాడు. మయరసతజభనలగం - అనునది దశవర్ణాత్మిక.

మ -6; య, ర, త - మూడున్నూ 5 ; భ,జ,స - మూడున్నూ 4; న-3;ల, గ - 3 చొప్పున ఈ విధంగా గణములయందు మాత్రల సంఖ్య గలిగియున్నవి. 3 నుండి 6 మాత్రల వరకు ఉన్న గణములతోనే శాస్త్రమును ప్రపంచించెను. (చూడు. సూ.2-01 నుండి 13 వరకు)

శ్లోకము ॥ (1-12) ఋగ్వేదమునందు అష్టకములు అధ్యాయములు వర్గలు, సూక్తములు మున్నగు విభాగము గలదు. ఛందోవర్గమనగా వేదములన్నిటికినీ పదముల అర్థము చెప్పుటకును, అభిప్రాయగ్రహణమునకును, నిర్ధారణమునకును ఉపయోగపడుటవలన శాస్త్రము మొదట ప్రవచించుట తగియున్నది. వేదవాఙ్మయమే గాక లౌకికపద్యవాఙ్మయమును, యజుర్లక్షణం గలవి యగు గద్యమంత్రములను గూడా చేర్చి ఛందోవర్గమనెను. మరియొక భావమేమనగా ఇది ఈ శాస్త్రములో ముందు చెప్పబోవు ఛందస్సుల ప్రస్తారములో నుద్దిష్ట వృత్తస్థానము నెఱుంగుట ''ప్రత్యయము'' ఇది విజ్ఞాస హేతువు (అన. 8 17-).

వ్యాకరణ శాస్త్రములో విభక్తి ప్రత్యయములు, తద్ధితప్రత్యయములు మున్నగునవి ఉండును. ఇచ్చట ఛందఃశాస్త్రములో షట్ప్రత్యయములు గలవు.

కం॥ క్రమమున బ్రస్తారము, న
ష్టమునుద్దిష్టమును వృత్తసంఖ్యయు మఱి పెం
పమరులగ ప్రక్రియయును, న
ధ్వములన షట్ప్రత్యయములు దనరు ముకుందా!
(అనంతుని ఛందోదర్పణం - 3 ఆశ్వా, 65వ పద్యము)

ఇక సప్తమ ప్రత్యయము, సమవృత్తముల మొత్తము సంఖ్య తెలుసుకొనుట.

ఇహ హి త్రైవర్ణికానాం సాంగవేదాధ్యయనమామ్నాయతే । అర్థావబోధనపర్యంతశ్చ అధ్యయనవిధిః । వేదాంగం చ ఛందః। తతః తదధ్యయనం విధిబోధితత్వాదనుష్ఠేయమ్ । అథ''[1]అనుష్టుభా యజతి, బృహత్యాగాయతి, గాయత్ర్యా స్తౌతి'', ఇత్యేవమాది శ్రవణాత్, అర్థాయాతమనుష్టుబాదిజ్ఞానమ్ । కిం చ ఛందసామపరిజ్ఞానాత్ప్రత్యుత ప్రత్యవాయః శ్రూయతే। యథా - ''యో హ వా అవిదితా ఽఽర్షేయ ఛ్ఛందోదైవత వినియోగేన బ్రాహ్మణేన మన్త్రేణ యాజయతి వాఽధ్యాపయతివా, స్థాణుం [1]వర్చ్ఛతి [2] గర్తం వా పద్యతే

ప్రమీయతే వా పాపీయాన్ భవతి,"యాతయామాన్యస్య ఛందాంసి భవన్తి"(ఛం.బ్రా. 3-7-5). తస్మాచ్ఛన్దఃపరిజ్ఞానం కర్తవ్యం, తదర్థమిదం శాస్త్రమారభ్యతే తత్ర లఘునోపాయేన శాస్త్రావబోధసిద్ధ్యర్థం సంజ్ఞాః పరిభాషతే సూత్రకారః ।

ఇచట త్రైవర్ణికుల సాంగవేదాధ్యయనము చెప్పబడుచున్నది, అర్థమును తెలుసుకొను పర్యంతం అధ్యయనము చేయుట విధి. త్రైవర్ణికులందరికి సాంగాధ్యయనము విహితము. ఛందస్సు వేదాంగమే. కావున దీని అధ్యయనం విధింపబడుట చేత తప్పక చేయవలెను. మరియును అనుష్టుప్పుతో యాగము చేయును బృహతితో గానము చేయును. గాయత్రితో స్తుతించును మున్నగునవి శ్రూయమాణములు (వినవచ్చునవి) అంటే శ్రుత్యుక్తములు. అనుష్టుబాదిఛందోవిజ్ఞానము అభీష్టార్థమును సిద్ధింపజేయునది (అర్థవాదము) మరియును ఛందపరిజ్ఞానము లేనిచో ప్రత్యవాయదోషము కలదని శ్రుతి తెలుపుచున్నది.

ఎట్లనగా, ఎవడైతే ఋషిదైవఛందో వినియోగాదులు తెలియక బ్రాహ్మణములు, మన్త్రములు ప్రయోగించి యాగము చేయించునో, అధ్యాపనము చేయునో వాడు వృక్షాదులగును (అరణ్యంలో చెట్టుమొద్దుగ పడివుండును, లేదా నరకమును పొందును, అల్పాయుష్కుడగును, పాపి యగును). అట్టివాడు లౌకికమునందు ప్రయోగించిన మంత్రములు, యాతయామములగును. జాము కొలది ఉంచిన పక్వాహారము వలె రసహీనమై, రుచి చెడి, నిష్ప్రయోజనమై (అంతేకాదు పాచి వస్తువులు రోగకారణములు గూడ) నట్లు, చేయించిన శ్రౌత స్మార్త కర్మలు, నిత్యనైమిత్తికములు గూడా ఫలవంతములు గాజాలవు.

అందుచేత ఛందఃపరిజ్ఞానము అవశ్యకమని శాస్త్రము ప్రారంభింపబడుచున్నది. సులభోపాయముచేత శాస్త్రము అర్థమగుట కొఱకు సూత్రకారుడు శాస్త్రమందంతటను వినియోజ్యమగు సాంకేతిక పదజాలమును చెప్పుచున్నాడు.

ధీ శ్రీ స్త్రీ మ్ -। (01) (౧-౦౧)॥

ధీ శ్రీ స్త్రీ ఇత్యనేన గురుత్రయం సంజ్ఞిత్వేనోపలక్షయతి,

మ కారశ్చ సంజ్ఞాత్వేన తతశ్చాయమర్థః ।

సర్వగురోస్త్రికస్య (UUU) 'మ' ఇతి సంజ్ఞాపరిభాష్యతే ।

ధ్యాదీనాముపాదాన ప్రయోజనముపరిష్టాద్వక్ష్యామః । మ ప్రదేశా : విద్యున్మాలామౌగా

(పిం సూ. 14-06) ఇత్యేవమాదయః ॥ (A5-030)

ధీ శ్రీ స్త్రీ యనుదానిచేత మూడు గురువులకు '' సంజ్ఞి'' అని సలక్షణోదాహరణము మగణమునకు ఇచ్చినాడు. 'మ'-మకారము 'సంజ్ఞా' త్వానికి ఉపలక్షణము. అనగా ముందు చెప్పబోవు గణములకు గూడా వర్తించునట్టి లక్షణము, అంటే అన్నీ గురువులే ఉన్న త్ర్యక్షరాత్మక గణమునకు (త్రికము) మ అను సంజ్ఞ పెట్టబడెను. సంజ్ఞ= పేరు, దీనిని 'మ్' అని వ్యంజనంగా ఉంచినాడు. 'ధీ' మొదలైన వాని మౌలిక ప్రయోజనమును ముమ్ముందు చెప్పబోవుచున్నాడు. అనగా ''అష్టౌవసవ ఇతి'' అను సూత్రం తరువాత చూడవలెను. మప్రదేశములు విద్యున్మాలావృత్తం నిర్వచించే (పిం.సూ. 14-06) గణములు మమగగ మొదలైనవి.

ఇప్పటినుండి పింగళుడు ఎనిమిది గణములకు స్వరూపమును నిర్దేశించి, ప్రతిసూత్రములో మొదట సంజ్ఞిని, చివరి 4వ అక్షరం ద్వారా సంజ్ఞను ఏర్పరచినాడు. మ్ - అంటే మగణం. గురువులు మూడిడ 'మ' గణము అని సూత్రార్థము.

వరా సా య్ । (2-02) (౧-౦౨)॥

వరా సా ఇత్యనేనా ఉ_ఉదిలఘొ త్రికస్య । 'య' ఇతి సంజ్ఞా పరిభాష్యతే। యః ప్రదేశా : భుజంగ ప్రయాతం యః ॥ (పిం.సూ. 15-14) ఇత్యేవమాదయః ॥ ప్రథమంలో లఘువు మధ్యలోను చివరలోను గురువులు. అట్టి త్రికమునకు 'య' గణమని పేరు. భుజంగప్రయాతానికి నాలుగు యగణములు (A 5-031) మొదలైనవి.

కా గుహా ర్। (2-03) (౧-౦౩)॥

కా గుహా ఇత్యనేన మధ్యలఘొ త్రికస్య 'ర' ఇతి సంజ్ఞా పరిభాష్యతే । ర ప్రదేశాః॥ (''స్రగ్విణీ రః'' - పిం.సూ. 15-15) (A5-033)

ఏ మూడక్షరముల గణములో మధ్య వర్ణం లఘువును, ఆది అంతములందు గురువులును ఉండునో ఆ త్రికం 'ర' గణము (U I U) స్రగ్విణీ వృత్తానికి 4 రగణములు. ఇట్లే మిగిలినవి.

వసుధా స్। (2-04) (౧-౦౪)॥

వసుధా ఇత్యనేనాన్త్యగురో త్రికస్య (I I U) 'స' ఇతి సంజ్ఞా పరిభాష్యతే । సప్రదేశా :,''తోటకం సః ।''(A 5-034) (పిం.సూ.15-11) ఇత్యేవమాదయః ।

ఏ మూడు వర్ణముల చివరి వర్ణం గురువుగా ఉండి ఆది మధ్యాక్షరములు లఘువులతో ఉండునో ఆ గణమునకు 'స' గణమని పేరు.

హా తే క్ష త్। (2-05) (౧-౦౫)॥

హా తే క్ష ఇత్యనేనాన్త్యలఘోస్త్రికస్య (U U I) ''త'' ఇతి సంజ్ఞాత్వేనోపదీయతే । త ప్రదేశా : । ''తనుమధ్యాత్యౌ''॥ (పిం.సూ. 14-02)ఇత్యేవమాదయః । (A5-035) తను మధ్య పాదానికి రెండే గణాలు త, య.

ఏ మూడు వర్ణముల చివరి వర్ణం లఘువుగా నుండి మొదటి మధ్య వర్ణములు గురువులుగా నుండునో అట్టి త్రికమునకు 'త' గణమని పేరు.

కదా స జ్। (2-06) (౧-౦౬)॥

కదా స ఇత్యనేన మధ్య గురోస్త్రికస్య (I U I) 'జ' ఇతి సంజ్ఞా పరిభాష్యతే । ''జ'' ప్రదేశాః ''కుమారలలితా జ్సౌగ్'' (పిం.సూ. 14-03) (A 5-036) ఇత్యేవ మాదయః ॥

మధ్య గురువున్నూ ఆద్యంతముల యందు లఘువులున్నూ ఉన్న వర్ణత్రికమునకు 'జ' గణమని పేరు. కుమారలలితావృత్తానికి లక్షణం - జ స గ, ఇది జగణం ఉదాహరణం. ఇట్టి వృత్తములే ఉదాహరణములు.

కిం వద భ్। (2-07) (౧-౦౭)॥

కిం వద ఇత్యనేనాది గుంోస్త్రికస్య (U I I) 'భ' ఇతి సంజ్ఞా జ్ఞాప్యతే। భ ప్రదేశాః। ''చిత్రపదా - భౌ గౌ'' (పిం.సూ. 14-05) ఇత్యేవమాదయః॥ (A5-037).

ఆది గురువున్నూ మధ్యలో అంతములో లఘువులు గల వర్ణత్రికమునకు భగణ సంజ్ఞ. దీనికి చిత్రపదావృత్తం మొదలుగా గలవి ఉదాహరణములు.

న హస న్। (2-08)(౧-౦౮)॥

న హస ఇత్యనేన సర్వలఘోస్త్రికస్య (I I I) 'న' ఇతి సంజ్ఞోపదిశ్యతే । న ప్రదేశా : । దణ్డకో నౌ రః (పిం.సూ. 17-12) ఇత్యేవమాదయః॥ (A 5-038).

మూడక్షరములున్నూ లఘువులుగా నుండి ఏర్పడిన వర్ణత్రికమునకు ''న'' గణ సంజ్ఞ (సంస్కృతంలో) దండకం లక్షణం న న, ర ర ర.....

A C N. ...

గణచక్రము :-

ధీ శ్రీ స్త్రీ మ్ సూత్రము నుండి న హస న్ సూత్రపర్యంతము ఇచ్చుట చూపబడును.

సంఖ్య	గణనామము		గణస్వరూపం	గణదేవత	గణఫలము
1.	మ	గణము	U U U	భూమి	లక్ష్మి
2.	య	గణము	I U U	జలము	వృద్ధి ఆయువు
3.	ర	గణము	U I U	అగ్ని	దాహము
4.	స	గణము	I I U	వాయువు	దూరగమనము
5.	త	గణము	U U I	వ్యోమము	శూన్యము
6.	జ	గణము	I U I	సూర్యుడు	రోగము
7.	భ	గణము	U I I	చంద్రుడు	యశస్సు
8.	న	గణము	I I I	స్వర్గము	సుఖము

గ్ర్ల్ । (2 - 09) (౧-౦౯)॥

గ్ర్ ఇత్యనేనోపలక్షితస్య హ్రస్వస్య (।) 'ల' ఇతి సంజ్ఞా పరిభాష్యతే। ల శబ్దశ్చ, లఘువాచకః । తేన హ్రస్వమక్షరం లఘుసంజ్ఞం భవతీత్యేవమర్థః ప్రపద్యతే । లప్రదేశాః ''లసముద్రాగణః'' (పి.సూ. 8-12) (౪-౧౨) ఇత్యేవమాదయః॥

గ్ర్ - అను పదము ఒక వర్ణమే, హ్రస్వాక్షరబోధకము. వ్యాకరణంలో పాణిని ''హ్రస్వం లఘు''- (పా. 1-4-10) అంటున్నాడు. లఘువు చూపడానికి అనేక అక్షరములుండగా''గ్ర్''ను నిలబెట్టిన కారణము తరువాత విశదమగును. (A5-039).

గన్తే ॥ 2-10 (౧-౧౦)

గ్ర్ - గ్రహణమనువర్తతే । 'గ్ర్' శబ్దోపలక్షితస్య హ్రస్వాక్షరస్య పాదాన్తే వర్తమానస్య గురుసంజ్ఞావిధీయతే ।... ఇతి ప్రథమాక్షర - ప్రతీకేన గురుశబ్దస్య గ్రహణమ్ । నను ''గ్లితి

సమానీ'' ఇత్యాదీనాం వర్తమానస్య ('హ్రస్వస్య గురుత్వం న దృశ్యతే। నైష దోషః। సర్వత్ర పాదాన్తే వర్తమానస్య) హ్రస్వస్య గురుత్వముత్సర్గసిద్ధమ్। తచ్చ లకారశ్రుత్యప వాదేన బాధ్యతే [2] ॥ యథా ''శ్లిలిసమానీ'' (11 - 05)(౫-౦౭)

గీత్యార్యా లః (10 - 09) (౪-౪౭) ఇత్యాదౌ। (A 5-042) సామాన్యేన విశేషస్య బాధః కస్య న సమ్మతః, తస్మాత్ కుచోద్యమేతత్ ॥

కేచిదిదం సూత్రం వ్యవస్థితవిభాషయా వ్యాచక్షతే । ''శ్లిలిప్రవాణీ'' [3] (11-06,౫-౦౮) ఇత్యాదీనామన్తే గురుత్వమేవ, ''సమానీ'' (11-05) ఇత్యాదీనాం లఘుత్వమేవ। తస్మాదియం వ్యవస్థా ప్రమాణమ్ । శేషాణామిచ్ఛయా గురుత్వం లఘుత్వం వేతి, తదనుపపన్నమ్ । వికల్పస్యాప్రస్తుతత్వాత్కస్య వ్యవస్థేతి న విద్మః॥

నను కేనాప్యుక్తమ్ ''వా పాదాన్తే గ్స్వ్ర :'' (వృ.ర.1-9) ఇతి గురుత్వమ్। సత్యముక్తమ్ దురుక్తం హి తత్ । వాన్తే గ్స్వ్ర ఇతి ప్రోక్తం యైస్తు [4] శ్వేతపటాదిభి :। ఉత్సర్గస్యాపవాదేన బాధ స్తైర్నావధారితః ॥ ఇత్యుక్తే : ఇచ్ఛయా గురుత్వం లఘుత్వం వ నోపపద్యతే । కస్యేచ్ఛా ? కిం శాస్త్రకారస్య? కవేర్వా ? । న తావదాద్య : పక్ష :, సూత్రే హ్యదర్శనాత్ । నాపి ద్వితీయః, కవేరపీచ్ఛాయాం వ్యవస్థాభావాత్ । కో జానాతి కస్య కీదృశీచ్ఛేతి ?

అన్యే త్వాహు : - నను పాదాన్తే వర్తమానస్య హ్రస్వస్య పాణినినా గురుసంజ్ఞా న కృతా । తేనోక్తం ''సంయోగే గురు'' (పా 1-4-11), ''దీర్ఘం చ'' (పా.1-4-12)'' ఇతి । నాయం సంయోగాదిర్న చ దీర్ఘ :। తస్మాత్ 'గ్వన్తే' ఇతి సూత్రమయుక్తమ్ ॥

అత్రోచ్యతే - పాణినినా స్వశాస్త్రప్రయోజనార్థం గురుసంజ్ఞా కృతా। ''గురోశ్చ హలః'' (పా 3-3-103) ఇత్యకార ప్రత్యయో యథా స్యాత్ కుణ్ఠా, హుణ్డేత్యాదౌ, ఈహాఞ్చక్రే, ఊహాఞ్చక్రే, ఇత్యేవ మాదిషు ''ఇజాదేశ్చ గురుమతోఽనృచ్ఛః'' (పా.3-1-36) ఇత్యామ్ ప్రత్యయశ్చ । పాదాన్తే వర్తమానస్య లఘోర్గురుత్వాదిదేశే పాణినే : ప్రయోజనమేవ నాస్తి । కిఞ్చానుస్వారాది పూర్వస్య వర్ణస్య ''బలమ్'' 'సంపది' త్యాదౌ స్థితస్య గురుసంజ్ఞా పాణినినా న కృతా. కిమేతావతాన్యైరపి న కర్తవ్యా ? తస్మాత్సూత్రమిదం ''గ్వన్తే'' ఇతి। గప్రదేశా : ''గావన్త ఆపీడ :'' (11-20) (౫-౨౧)ఇత్యేవమాదయః.

మునుపటిది ''గ్ల్'' సూత్రము - పాణిని యొక్క సూత్రీకరణ పద్ధతి వేఱుగా నున్నది. ''హ్రస్వంలఘు'' అన్నాడు. లేకక ఛందశ్శాస్త్రములో విషయమంతా గురులఘువులు - మాత్రలు అనునవే కలిగి ఉడును. ''లఘుః''ను యాభై శాతం సంగ్రహపరచి సూత్రీకరించిన వారిలో ప్రథముడు. ఇది తరువాత వృ.ర. మున్నగు వానిలో స్వీకరింపబడిన ప్రక్రియ. మరియును 'హ'కి పూర్వము ''గ్ల'' నిచ్చి 'గ్లహ' నుమాట చెప్పదలుచుకొన్నాడు. అందుకని 'గ్ల'కి బదులు మరొకటి వాడలేదు. 15వ సూత్రవృత్తితో విశదమగును.

9వ సూత్రంలో ''గ్ల'' అనువర్తించును. ఇది హ్రస్వము లఘువు. ఇట్టిదైనను మరియేదైనను హ్రస్వాక్షరము (పద్య) పాదాన్తమున ''గురు'' సంజ్ఞ గాంచును. గు-రు అను పదములో ప్రథమాక్షరము నుండి 'గ్' (గ)ను గురువునకు సంజ్ఞగా గ్రహించెను.

''గ్లితి సమానీ'' (11-05) (౫-౦౬) ఇచ్చట, గలగల ... అను క్రమము వలన పాదాన్తములో నుండిన లఘువునకు గురుత్వము ఉత్సర్గసిద్ధము. ఉత్సర్గ సిద్ధమనగా సామాన్య నియమము వలన వచ్చినది. కాని ''ల''కారమని చెప్పబడుట వలన సూత్రము వేధింపబడుచున్నది. ''గ్లితి సమానీ'', ''గీత్యార్యాలః'' (10-18) (౪-౪౯) అను విశేష సూత్రములు చెప్పిన చోట లఘువుగానే ఉండును.

''గన్తే'' సూత్రము (సామాన్యసూత్రము) అధికారము అచ్చట చెల్లదు.

కొందరీ సూత్రమునకు విభాషావ్యవస్థ యున్నదని యనిరి. ''గ్లితిప్రమాణీ'' 11-06, ౫-౦౭ చివర గురువు. ''గ్లితి సమానీ'' 11-05, ౫-౦౬ లఘువు చివర యుడుట. గీత్యార్యాలః (10-08) ౪-౪౯ దీనితో గూడ లఘువే ఉండుట వ్యవస్థ. ఇట్టి వ్యవస్థ లేనిచోట ఇష్టము వచ్చినట్లు గురువుగనే లఘువుగనే గ్రహించుట యను ఏర్పాటును సమ్మతించిరి. ఇది వ్యవస్థా ప్రమాణం గలదనిరి. ఇష్టము ప్రకారము లఘుత్వము గురుత్వము ఉపపన్నము గావు. ఏలననగా వికల్పత్వమప్రస్తుత మగుటచే యీ వ్యవస్థ ఎట్లు సంభవము? అదువలన పాదాన్త హ్రస్వము గురువగుటయు, విశేషవిధి యున్నచోట లఘువగుటయు ('సమానీ'లో) సిద్ధము.

నిజమే ఎవరో ''వా పాదాన్తే త్వసౌగ్వక్రః'' అన్నారు. ఇది కేదారభట్టు (వృ.ర.1-9) ''వాన్తేగ్వక్ర'' ఇతి యైస్తు శ్వేతపటాదిభిః । ''వాన్తేగ్వక్రః'' హేమచంద్రసూరి (జైనుడు) ఛందోఽనుశాసనములో 1-6 సూ (హెచ్.డి. వేలంకర్ సంపాదకుడు), ''ఆదిభిః''

అనటం వల్ల కేదారభట్టు మున్నగువారు (A5-043) పాదాన్త లఘువు వికల్పంగా గురువు అని ధారణ గలవారు. వ్యవస్థితవిభాషతో సమాధానము చేయుట సబబేగాని వారు ఉత్సర్గశాస్త్రము (General Rule), అపవాద శాస్త్రము (Exception) (శాస్త్రం=శాసించునది) ను బాధించున్నదన్న విషయమును విచారింప లేదు.

నియమమును నిరాకరించి కేవలం ఇష్టప్రకారము గురువుగనో లఘువుగనో స్వీకరించినచో, ఈ వ్యవస్థ ఎవరి ఇష్టప్రకారము జరుగును? శాస్త్రకారునిదా, కవిదా? శాస్త్రకారుడగు పింగలమహర్షి పాదాన్తాక్షరము వికల్పముగా గురువో లఘువో కావచ్చునని సూత్రము చేయులేదు గనుక, ఇది శాస్త్రకారునికి సమ్మతము గాదు. కవీశ్వరుల స్వేచ్ఛకు వ్యవస్థలేకపోవుట వలన ఈ పద్ధతి రెడవ పక్షముగా కూడ స్వీకరించుటకు వీలులేదు. ఎవరి యిచ్ఛ ఎట్లున్నదో తెలియజాలము గదా. (చూ. A5-043)

కొందరు విద్వాంసుల ఆక్షేపణ యేమనగా - నిజమే పాదన్తములో నుండు హ్రస్వమునకు పాణిని గురువని సంజ్ఞ పెట్టలేదు. ఆయన సంయోగంలో గురువు అని, దీర్ఘాక్షరమున్నూ గురువని మాత్రము సూత్రీకరించినాడు. అయితే ఇక్కడ సంయోగముతో గాని, దీర్ఘముతో గాని ప్రసక్తి లేదు. కావున పింగళ కృత ''గన్తే'' సూత్రము యుక్తము గాదు అని. దీని సమాధానము - పాణిని తన వ్యాకరణశాస్త్రము ప్రయోజనార్థం ''గురు''వు సంజ్ఞ చెప్పెను. అనగా గురువు లక్షణము సూత్రీకరించెను.

''గురోశ్చహలః '' సూత్రము, వ్యంజనాంత ధాతువులలో గురువున్నప్పుడే 'అ' ప్రత్యయము చేరును. ''కుడి దాహే, కుడి వైకల్యే, హుడి సంఘాతే, హుడి వరణే'' అని ధాతుపాఠార్థములు. '' ఇదితోనుమ్ ధాతోః'' అను సూత్రమువలన నుమ్ వచ్చి 'ణ్డ' అయ్యెను. దీని ముందటి అక్షరము 'కు' ఇది గురువు. గురు నిర్దేశ మెందుకు? గురోశ్చహలః, అని గదా! 'అ'కార ప్రత్యయము నాహ్వానించుటకు. సంయుక్తాక్షరము పూర్వము దీర్ఘాదులు లేని అక్షరము గురువని విశదీకరించుటకే 'సంయోగే గురు'' అని పాణినికి చెప్పవలసిన ఆవశ్యకత కలిగినది.

అట్లే ఇజాదుల సూత్రము. 'ఇచ్' మొదలైన ఏకాక్షరధాతువులు, ఈకారాది, ఊకారాది. ఉదా : '' ఈహ, చేష్టాయాం, ఊహవితర్కే'' అని ధాతుపాఠము.

'' ఇజాదేశ్చ గురుమతో ఽనృచ్ఛః'' - ' ఋచ్ఛ్' ధాతువు తప్ప మిగిలిన ఇజాదులకు, ఆమ్ ప్రత్యయమును తెప్పించుటకు చేసినదే ''గురుమంతధాతువు'' అనుట. ఇచ్చట గురుత్వము, దీర్ఘాక్షరము వలననే. (**A 5-044b**) చూడవలెను. ఛందశాస్త్రములోనేగాక, సంయోగ పూర్వాక్షరములు, దీర్ఘాక్షరములు గురువులను మాట వ్యాకరణములో గూడ ప్రయోజనము కలిగియున్నది. కాని, పాదాన్తములో హ్రస్వాక్షరము గురువు అను విషయం ఛందశ్శాస్త్రమునకే పరిమితము. పాణిని పద్యలక్షణముల గ్రంథము వ్రాయలేదు గదా! మరియును పాదాన్తవర్తమాన లఘువుకి గురుత్వమతిదేశించుట వలన పాణినికి ప్రయోజనమేమియు లేదు. అయినప్పటికి అనుస్వారాదులు (బలమ్ సంపత్ మొదలగు వానిలో) ఉన్న అనుస్వార పూర్వాక్షరముకు పాణిని గురువని పేరు పెట్టలేదు. సరియే. అంతమాత్రంచేత ఇతర శాస్త్రకారులు గూడ నిర్దేశం చేయరాదా? (అనుస్వారాదుల లనగా విసర్గజిహ్వామూలీయ ఉపధ్మానీయములు, వ్యంజనాంతములు. ఉదా :-(ధ్మన్, ధుక్) అందుచేతనే గస్తే అను సూత్రం వచ్చింది. గ- ప్రదేశము, ''గావన్త ఆపీడః'' అని గురువులు రెండు చూపినాడు. పింగళుడు పాదాంతములో ఉన్న హ్రస్వాక్షరానికి గురువు అని నిర్ణయం చేసెను. (**A 5-045**)

గ్ధాధి పరః॥ (2-11)(౧-౧౧)

'గ్ధ' ఇతి వ్యఞ్జన సంయోగస్యోపలక్షణా ఉర్థమేతత్ । గ్ధ ఆదిర్యేషాం తే గ్ధాధయః॥ ఆదిశబ్దేన విసర్జనీయానుస్వార జిహ్వామూలీయో పధ్మానీయానాం గ్రహణమ్।గ్ధాదయ : పరే యస్మాత్స గ్ధాధిపరః । తతశ్చాఽయం సూత్రార్థ ః వ్యఞ్జన సంయోగాత్పూర్వస్య హ్రస్వస్యానుస్వార విసర్జనీయ జిహ్వామూలీయోప ధ్మానీయేభ్యశ్చ గురు సంజ్ఞాతిదిశ్యతే॥

సంయుక్తాక్షరమునకు పూర్వాక్షరములును విసర్గ '':'' జిహ్వామూలీయము, ఉపధ్మానీయము' ' లకు పూర్వవర్తి హ్రస్వాక్షరము గురుసంజ్ఞచే గ్రహింపబడును. ''గ్ధ'' అనునది సంయుక్తాక్షరానికి ప్రతీకము.

హే॥ (2-12) (౧-౧౨)

గ ఇత్యనువర్తతే । హే ఇతి ద్విమాత్రోపలక్షణార్థమ్ । తతశ్చాయం సూత్రార్థః - ద్విమాత్రికస్య దీర్ఘస్య 'గ' ఇతి సంజ్ఞా క్రియతే ॥ ॥

ముందున్నా 'గ' అనువర్తించును. హే అనునది రెండు మాత్రల వర్ణము నుదహరించుట కొరకు. కావున రెండు మాత్రలుగ దీర్ఘాక్షరమునకు 'గ' అను (గురువు) సంజ్ఞ చేయబడుచున్నది.

శా వ ః॥ (2-13) (౧-౧౩)

స ఇతి గకారస్య పరామర్శః । స గకారో ద్విమాత్రో ద్వౌ లఘూ కృత్వా గణయితవ్యః॥ సః అన్న సర్వనామముతో గురువును (గ్) సూచించిరి. ఆ 'గ' కారమును రెండు లఘువులు చేసుకుని అనగా రెండు మాత్రలుగా లెక్కించుకొనవలెను.

గ్లౌ॥ (2-14) (౧-౧౪)

అధికారోఽయమాశాస్త్ర పరిసమాప్తేః । యత్ర విశేషాన్తరం న శ్రూయతే తత్ర ''గ్లౌ'' ఇత్యుపతిష్ఠతే, ''గాయత్ర్యావసవః'' (పి.సూ.4 - 03) ఇత్యేవమాదివత్। ప్లుతేనేహ వ్యవహారో నాస్తి । ఈ ఛందశ్శాస్త్రం యావత్తు వేరే విశేష విధి చూపని పట్టుల యందు గ్లౌసూత్రం (గురువు-లఘువులను ఏర్పాటు) అధికారము ఉండును. లౌకికంలో ప్లుతముయొక్క వ్యవహారము లేదు. ప్రత్యభివాదనాదులలో మాత్రం ఉన్నది.

గ్లౌ-గశ్చ, లశ్చ. గురువు, లఘువు అని అర్థము.

అష్టౌ వసవ ఇతి॥ (2-15) (౧-౧౫)

అత్ర శాస్త్రే వసవ ఇత్యుచ్యమానేఽష్ట సంఖ్యోపలక్షితా గురులఘుస్వరూపా వర్ణా గృహ్యన్తే లౌకిక ప్రసిద్ధ్యుపలక్షణార్థమిదం సూత్రమ్ । తేన చతుర్ణాం సముద్రాః, పఞ్చానామింద్రియాణి ఇత్యేవమాదయః సంజ్ఞావిశేషా లౌకికేభ్యః ప్రత్యేతవ్యాః॥ ఇతికారోఽధ్యాయ సమాప్తి సూచకః॥

ఇహ ధ్యాదీనాముపాదాన ప్రయోజనం వర్ణ్యతే, అధ్యయనాద్ధీర్భవతి । యస్య ధీస్తస్య శ్రీః॥ బుద్ధిపూర్వకత్వాద్విభూతేః । యస్య శ్రీస్తస్య స్త్రీ, అర్థమూలకత్వాద్గార్హస్థ్యస్య । ''వరా పా'' ఇత్యనేన సర్వేషాం స్త్రీసాధనోపాయానాం బుద్ధేరుపాయస్య మాహాత్మ్యం దర్శయతి॥ తథా చోక్తమ్ -

శ్లో॥ అర్థాఙ్గులపరీణాహో జిహ్వాప్రాయానభీరవః॥

సర్వాఙ్గేణ పరక్లేశమబుధాః కర్మ కుర్వతే ॥

తత్రాహ శిష్యః - "కా గుహా"? గుహాశబ్దః స్థానవాచకః । కా గుహా యత్రాఽసౌ తిష్ఠతి? ఉపాధ్యాయో బ్రూతే "వసుధా"। పృథివ్యాం లభ్యతే ధీర్నాఽత్ర వివాదః కర్తవ్యః పునరప్యాహ శిష్యః - సాలేక్వ ? సా ధీస్త్వయోపదిష్టా పృథివ్యాం క్వాశ్రయస్థితేన లభ్యతే ?। తత్ర పునరాచార్య ఆహ - "గృహే" । పునరప్యాహ శిష్యః -"కదా సః ?।" సః గృహస్థః పురుషః కదా కస్మిన్ కాలే తాం ధియం ప్రాప్నోతి ? । తత్రోత్తరం గురురాహ - "ధ్రాది పరః" ధారణార్థావబోధపరోఽసౌ యదా స్యాత్తదా ధియం లభతే । భూయోఽపి శిష్యః పృచ్ఛతి - కిం వద ? కింకుర్వన్నసౌ తాం ధియం లభతే? తద్వద । తత్రాహ గురుః -"న హసన్" హాసాదిచాపల్యమకుర్వాణస్తాం ధియం లభత ఇత్యర్థః ।।

ఇతి భట్టహలాయుధకృతాయాం ఛందోవృత్తౌ ప్రథమోఽధ్యాయః ।

ఇచ్చట శాస్త్రమునందు వసువులు అని ఉపలక్షణంగా చెప్పబడుచున్న సంఖ్య చేత గురువులు - లఘువులుగా ఉన్న వర్ణముల పూర్తి సంఖ్య స్వీకరింపబడుచున్నది. లౌకికప్రసిద్ధి గాంచిన వాని యొక్క ఉపలక్షణం కొరకు ఈ సూత్రము వచ్చెను. దాని నుండి నాలుగు సముద్రములు, ఐదు ఇంద్రియములు, పంచభూతములు, ఆరు రసములు, ఏడు స్వరములు, ఋషులు, ఎనిమిది మంది వసువులు, ఎనిమిది దిశలు, తొమ్మిది రత్నములు, దశ-దానములు, అవతారములు, ఏకాదశరుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, 13 మంది విశ్వేదేవులు, 14 మంది మనువులు, 15 తిథులు, 16 కళలు, అట్లే 4 వేదములు, 3 లోకములు, 2 నేత్రములు ఒకటి సంఖ్యకు సూర్యుడు లేదా చంద్రుడు లేదా ఆకాశము మొదలైన సంజ్ఞావిశేష్యములు-సంఖ్యలకు లౌకిక భాషా సందర్భములనుండి తెచ్చుకొనవలెను. 'ఇతి' అను మాట అధ్యాయ పరిసమాప్తిని సూచించును. ఇక ధీ మొదలైన త్రిక సూత్రముల వ్యంగ్యార్థ ప్రయోజనము వర్ణింపబడుచున్నది.

అధ్యయనము చేయుటచే విజ్ఞానము, ధీ కలుగుచున్నది. ఎచ్చట ధీ కలదో అచ్చట 'శ్రీ' సిరిసంపదలు విత్తవేద్యములున్నూ ఉండును. ఏలనవగా బుద్ధిమంతునికి గదా సంపదాది విభూతులు గలుగును. ఎవరికి శ్రీగలదో వారికి 'స్త్రీ' అనగా ధర్మపత్ని గలుగును. గార్హస్థ్యాశ్రమము అర్థమూలకము గాదా?"వరా సా" గార్హస్థ్య గ్రహణోపాయము లన్నిటియందును బుద్ధి యొక్క మాహాత్మ్యమును గురువు చూపుచున్నాడు. సా- అది, ఆ బుద్ధి, వరా - శ్రేష్ఠము అని మరియు చెప్పబడినది.

"అర్ధాంగులపరీణాహి ..." శ్లోకము యొక్క వివరణము -

అర్ధ అంగుళ మాత్రము నాలుక కదలించుటయును ప్రయాస యని భయపడువారు, మొత్తము శరీరమునకు శ్రమ కలిగించు పనులు చేయుదురు. కేవలం శరీరపరిశ్రమ చేసి విత్తసంపాదనము చేయుట బుద్ధిహీనులు చేయవలసినది. బుద్ధిమంతులు వాగింద్రియవినియోగముచే అధ్యయన సంపన్నులై స్వధర్మమార్గమున సర్వార్థములు సాధించుకొనజాలుదురు. ఈ విధముగా బుద్ధి = ధీ, మహోపాయమని ప్రశంసింపబడినది. పింగళుని బృహద్వృత్తము "ధీ" అను అక్షరములోనే ప్రారంభింపబడిన సంగతి గుర్తుంచుకొనుడు . (A17) ఇట్లు గురువు చెప్పగా.

అప్పుడు మళ్లీ శిష్యులు ప్రశ్నించిరి. "కా గుహా?" గుహా శబ్దము స్థానవాచకము. ఆ "ధీ" యొక్క స్థానమేది? ఆయన "వసుధా" అన్నాడు. "పృథివి యందే, ఈ లోకములోనే బుద్ధిని పొందవచ్చును. విచారింపపనిలేదు. "సా తే క్వ"? అది, మీరు చెప్పిన వస్తువు ఎచ్చట దేని నాశ్రయించిన వానికి, ఎచ్చట లభించును? "గృహే" అన్నాడు. ఎచ్చటికిని వెళ్లకయే స్వస్థానమున నింటి యందుండియే బుద్ధిని గ్రహింపవచ్చును. "కదా సః"? ఎప్పుడు ఆ గృహస్థుడు (బుద్ధి) విజ్ఞానమును పొందగలడు?

గురు వంటాడు "ధ్రాది పరః"

ఇచ్చట 'ధ్రా' శబ్దము యోగాభ్యాసములో ధారణ గురించినది కాదు. ధారణార్థము చేసిన అధ్యయనము అభిప్రేతము. అది - అనగా ధారణాధ్యయనమే గాక అర్థావబోధము గావలెను. ఒక్క భాష్యమో ఒక్క కల్పమో తెలుసుకున్నంత మాత్రము చేత నేమగును? వేదము యొక్క సమగ్రమగు అర్థము తెలియుటకు భాష్యార్థములు, షడంగములు, మీమాంసా శాస్త్రము మొదలగువాని నధ్యయనము చేయవలెను. అప్పుడే 'ధీ' లభించినట్లు. మరల శిష్యుని ప్రశ్న. "కిం వద" ఏమి చేసి యతడు ధియమును పొందును? "వ హసన్", పరిహాసాది చిత్త చాపల్యమునకు చోటునివ్వని అధ్యయనాత్మకమగు తపము వలన"ధీ" లభించునని చెప్పబడినది.

ఇది భట్టహలాయుధ ఛందోవృత్తి ప్రథమాధ్యాయము.

నా వక్తవ్యము : విద్యాగ్రహణస్థానము గృహమని ధీ శ్రీ స్త్రీ- యని మూడు విషయములు ధర్మసంగ్రహమునకై ఉపదేశింపడినవి.

గురు శిష్య సంవాద రూపములో గణములకు పేర్లు పెట్టుట, ఎనిమిది మొదలైన సంఖ్యలకు వసువులు మొదలైన సంజ్ఞలు ఇచ్చుట, గురువు లఘువుల లక్షణము. మాత్రల స్వరూపము తెలియజేసి సంపూర్ణవైదిక-లౌకిక ఛందశ్శాస్త్రమునకు పునాది వేసెను.

అధ్యయనము బ్రహ్మచర్యాశ్రమంలో ప్రారంభమైనను, గృహస్థాశ్రమంలో స్వాధ్యాయము నిత్యప్రశ్నము బ్రహ్మయజ్ఞాత్మకమై నడచుచునే ఉండును. భరద్వాజుడు నాలుగు జీవితకాలములు బ్రహ్మచరణము చేసినను ఆయనకు వేదములందు తదధ్యయనమునందు ఆసక్తి నిలిచియే ఉండెను. నిత్యప్రశ్నములో అధ్యయనపరంగా గ్రంథం ఎన్నివార్లు సమాప్తియైనను విద్యలు, వేదములు, షడంగములు, దర్శనములు, ప్రస్థానత్రయము పునఃపునః మొదటినుండి ఆవర్తనము చేయుట విహితము గదా! ''ఋతం తపస్సత్యం తపః.... '' ఇది తపస్సు గృహస్థునికి. గృహస్థుడు గూడా గాయత్రి ద్వారా ధియో యో నః ప్రచోదయాత్ అని (చతురాశ్రమనిష్ఠులెవరైనా సరే) బుద్ధి -'ధీ'ని ధియః ప్రేరకుడైన సర్వేశ్వరుణ్ణి ఆశ్రయింపక తప్పదు. తై. ఉ.4వ.ప్ర. 79వఅనువాకంలో ''తస్మాద్దన్నందదన్సర్వాణ్యేతాని దదాతి...'' అని అన్నదాతకు పునర్జన్మ నివృత్తియును బ్రహ్మప్రాప్తియును గూడ చెప్పబడినవి. అదేవిధముగా 'ధీ' ప్రాప్తి, కేవలం స్త్రీప్రాప్తి కామపురుషార్థ సాధనము మాత్రమే అనిగాక, సావిత్రీమంత్ర పరమార్థమైన మోక్షమునకు గూడా దారిలో ఉన్నది అని చెప్పవలెను.

ద్వితీయోఽధ్యాయః

ఛన్దః॥ (3-01) (౨-౦౧)

అధికారోఽయ మాశాస్త్ర పరిసమాప్తేః। ఇత ఊర్ధ్వం యద్వక్ష్యా మశ్ఛన్దస్త్రోపతిష్ఠతే। ఛన్దఃశబ్దేనాఽక్షర సంఖ్యాఽవచ్ఛేదోఽత్ర అభిధీయతే ॥

అవచ్ఛిన్నః అనగా అవచ్ఛేదకము. ''ఛందః''అను అధికార సూత్రము ఈ శాస్త్రసమాప్తి పర్యంత మన్వయించును. అక్షరసంఖ్య ప్రయుక్తముగుచు విభజింపబడు ఛందస్సు లిచ్చుట చెప్పబడును (''పాదః'' వరకు 4-01).

గాయత్ర్యధికారః -

గాయత్రీ॥ (3-02) (౨-౦౨)

అధికారోయమా ఉఉ ద్వాదశసూత్ర పరిసమాప్తే ః। తాన్యుష్ణిగ్ (పి.సూ3-14) ఇత్యాది ప్రాగుచ్యతే, ఛన్దస్తద్గాయత్రీ సంజ్ఞం వేదితవ్యమ్ ।

ఈ గాయత్ర్య (సూత్రాఉ)ధికారము, ''జహ్యోదాసురీ'' 3-13 వరకు వ్యాపించును.

దైవీ గాయత్రీ లక్షణమాహ

దైవ్యేకమ్॥ (3-03)(౨-౦3)

ఏకాక్షరం ఛన్దో దైవీగాయత్రీ సంజ్ఞాయతే । తత్రాఉయం ప్రదర్శనోపాయః॥ చతురఙ్గ క్రీడాయామివ చతుఃషష్టికోష్ఠాన్ లిఖిత్వా ప్రథమపఙ్క్త్యాం ' ఆర్షీ' నామ లిఖిత్వా ద్వితీయాది కోష్ఠేష్వఙ్క్త్యానాముపరి గాయత్ర్యాది సప్తఛన్దసాం నామాని విన్యసేత్। తత్రద్వితీయాయాం ప్రథమేకోష్ఠే ''దైవీ'' శబ్దం విన్యసేత్, సంజ్ఞాజ్ఞాపనార్థమ్ । ద్వితీయే ఏక సంఖ్యాకమఙ్కం విన్యసేత్ ॥ 3॥

చతురంగ మంటే చదరంగం ఆట. చదరంగంలో మాదిరి ఒక సమచతురశ్రమును, 64 సమాన చతురశ్రములుగా విభజించి వానియందు ఛందస్సుల అంకెలను వేయవలెను. ఈ నిర్మాణము బోధనా సౌకర్యము కొరకు వృత్తికారుడు భట్ట హలాయుధుడు నిర్మించినది. రెండవ పంక్తి మొదటి గడిలో ''దైవీ''అని వ్రాయవలెను.

ఆసురీ గాయత్రీ లక్షణమాహ

ఆసురీ పఞ్చదశ ॥ (3-04) (౨-౦౪)

ఆసురీ పఞ్చదశాక్షరా । తాని చాక్షరాణి గ్లౌ (పి.సూ.2-14) ఇత్యధికారాద్గురూణి లఘూని చ యథాసంభవం ద్రష్టవ్యాని । అత్ర తృతీయాయాం పఙ్క్త్యాం ప్రథమే కోష్ఠే ''ఆసురీ'' శబ్దం వ్యవస్థాయ ద్వితీయే కోష్ఠే పఞ్చదశ సంఖ్యాఙ్కం (15) లిఖేత్ ॥

పదిహేను అక్షరముల ఛందమును ఆసురీ గాయత్రీ అందురు. ఉదా (A1-13) గ్లౌ సూత్రాధికారం చేత దీని యక్షరములు గురువులుగాని లఘువులుగాని యథా సంభవము ఉండవచ్చును. మూడవపంక్తి మొదటిగడిలో ఆసురీ అని వ్రాసి రెండవగడిలో 15 అంకె వేయవలెను.

ప్రాజాపత్యా గాయత్రీ లక్షణమాహ

ప్రాజాపత్యాఽష్టౌ ॥5॥ (3-05)(౨ - ౦౫)

ప్రాజాపత్యా గాయత్ర్యష్టాక్షరా భవతి। యత్ర క్వచిద్వేదే అష్టాక్షరం ఛందస్తత్ప్రాజాపత్యా గాయత్రీతి జ్ఞేయమ్। చతుర్థ్యా మత్ర పఙ్క్త్యాం ప్రథమే కోష్ఠే 'ప్రాజాపత్యా' శబ్దం లిఖిత్వా ద్వితీయే అష్టసంఖ్యాఙ్కం 8 లిఖేత్॥5॥

8 అక్షరముల ఛందస్సును ప్రాజాపత్యా గాయత్రీ అందురు. వేదము నందెచ్చట 8 అక్షరముల ఛందము వచ్చునో అది ప్రాజాపత్యా గాయత్రీ అని చెప్పబడును. నాల్గవ పంక్తి మొదటి గడిలో ప్రాజాపత్యా అని వ్రాసి 2 వ గడిలో 8 సంఖ్య వేయవలెను. (ఉదా A1-14)

ప్రథమ సప్తక చక్రము

పంక్తి	ఛందః	గాయత్రి	ఉష్ణిక్	అనుష్టు	బృహతీ	పఙ్క్తిః	త్రిష్టుప్	జగతి	అక్షరానాంవృద్ధిః/క్షయః
1.	ఆర్షీ	24	28	32	36	40	44	48	4వృద్ధిః
2.	దైవీ	1	2	3	4	5	6	7	1 వృద్ధిః
3.	ఆసురీ	15	14	13	12	11	10	9	1 హ్రాసః
4.	ప్రాజాపత్యా	8	12	16	20	24	28	32	4 వృద్ధిః
5.	యాజుషీ	6	7	8	9	10	11	12	1 వృద్ధిః
6.	సామ్నీ	12	14	16	18	20	22	24	2 వృద్ధిః
7.	ఆర్చీ	18	21	24	27	30	33	36	3వృద్ధిః
8.	బ్రాహ్మీ	36	42	48	54	60	66	72	6 వృద్ధిః

హలాయుధభట్ట విరచితం చతుష్షష్టికోష్ఠాత్మకం చక్రం స్థూలరేఖయా పరిలిఖితమాత్రమితి జ్ఞేయమ్ ॥

యాజుషీ గాయత్రీలక్షణమాహ

యజుషాం షట్ (3-06) (౨-౦౬)

యజుషాం గాయత్రీ షడక్షరా భవతి । యత్ర క్వచిద్వేదే షడక్షర ఛందస్తద్యాజుషీ గాయత్రీతి సంజ్ఞాయతే । అత్ర పంచమ్యాంపఙ్క్త్యాం ప్రథమే కోష్ఠే యాజుషీ శబ్దం వ్యవస్థాప్య ద్వితీయే షట్సంఖ్యాఙ్కం లిఖేత్ ॥

ఆఱు అక్షరముల ఛందస్సును "యాజుషీ గాయత్రి " యందురు. మొదటి గడిలో యాజుష అని ఉంచి రెండవదానిలో "6" అంకె వేయవలెను.

సామ్నీ గాయత్రీ లక్షణమాహ

సామ్నాం ద్విః ॥ (3-07) (౨-౦౭)

షడిత్యనువర్తతే । ద్విరితి క్రియాఽభ్యావృత్తిదర్శనాత్కృత్వసుచోఽర్థ ఆశ్రీయతే । ద్వాదశాఽక్షరేత్య భ్యావృత్యాక్రియతే। తేన ద్విః కృతా ద్విగుణితా షట్సంఖ్యాసామ్నీ గాయత్రీ భవతి । యత్ర క్వచిద్వేదే ద్వాదశాక్షరం ఛందః తత్సామ్నాం గాయత్రీతి సంజ్ఞాయతే । అత్ర షష్ఠ్యాం పఙ్క్త్యాం ప్రథమే కోష్ఠే సామశబ్దం లిఖిత్వా, ద్వితీయే ద్వాదశ సంఖ్యాఙ్కం లిఖేత్ ॥7॥

12 అక్షరముల ఛందస్సును సామ్నీ గాయత్రీ అందురు. (ఋక్ప్రాతిశాఖ్యం 16-12లో "సామ్నాం ద్వాదశ" అని స్పష్టతరంగా ఉన్నది)

ఆర్చీ గాయత్రీ లక్షణ మాహ -

ఋచాం త్రిః ॥ (3-08) (౨-౦౮)

షడిత్యనువర్తతే। అత్రాపి పూర్వవత్ క్రియాభ్యావృత్తిః, తేన త్రిగుణా షట్సంఖ్యా ఋచాం గాయత్రీ భవతి । యత్ర క్వచిద్వేదేఽష్టాదశాక్షరం ఛందస్తదృచాం గాయత్రీ జ్ఞేయా । అత్ర సప్తమ్యాం పఙ్క్త్యాం ప్రథమేకోష్ఠే "ఋక్"శబ్దం వ్యవస్థాప్య ద్వితీయేఽష్టాదశ (18) సంఖ్యాఙ్కం లిఖేత్ ।

6 x 3 = 18. మొదటి గడిలో ''ఋక్'' అని రెండవగడిలో 18 వేయవలెను. 18 అక్షరముల ఛందస్సు ఆర్చీగాయత్రి.

సామోష్ణిగాదీనాం స్వరూప నిర్ణయమాహ —

ద్వా ద్వా సామ్నాం వర్ధేత॥ (3-09) (౨-౦౯)

గాయత్రీత్యనువర్తతే । సామ్నాంపఙ్క్తౌ గాయత్రీ ద్వా ద్వా సంఖ్యాఙ్కౌ గృహీత్వా పూర్వాత్ పూర్వాద్వర్ధేత యావదష్టమం కోష్ఠం ప్రాప్నోతి। అత్ర సామ్నాం పఙ్క్తౌ తృతీయాదిషు కోష్ఠేషు క్రమేణ వర్ధితాన్యక్షరాణ్యఙ్కేన విన్యసేత్ (9)

సామ్నీగాయత్రికి 12 అక్షరములు గదా, రెండు చొప్పున ఎక్కువ చేయుచు పోయిన 14,16,18,20, 22,24 అను అక్షరములు క్రమముగా సామోష్ణిక్, సామానుష్టుప్ మొదలైన వానికి ఉండును.

ఆర్చ్యుష్ణిగాదీనాం స్వరూపం నిరూపణమాహ —

త్రీం స్త్రీన్నృచామ్ (3-10) (౨-౧౦)

గాయత్రీత్యనువర్తతే । ఋచాం ,గాయత్రీ త్రీంస్త్రీన్ సంఖ్యాఙ్కాన్ గృహీత్వా పూర్వవద్వర్ధేత ।అత్రాప్యృచాం పఙ్క్తౌ తృతీయాదిషు కోష్ఠేషు త్రి సంఖ్యాఙ్కక్రమేణ వృద్ధమఙ్కం స్థాపయేత్ ॥(10)

ఆర్చీగాయత్రికి 18 అక్షరములు, మూడు మూడు చొప్పున ఎక్కువ చేయుగా ఆర్చీ-ఉష్ణిక్, ఆర్చీ అనుష్టుప్, ఆర్చీబృహతీ మొదలైనవి వచ్చును. ఆర్చీ జగతికి 36 అక్షరములు (10).

బ్రాహ్మీ ఛందస్సుల గూర్చి మున్ముందు రాగలదు (3-15).

ప్రాజాపత్యోష్ణిగాదీనాం స్వరూపం ప్రదర్శయతి —

చతురశ్చతురః ప్రాజాపత్యాయాః ॥ (3-11) (౨-౧౧)

ప్రాజాపత్యాయాః పఙ్క్తౌ గాయత్రీచతురశ్చతురః సంఖ్యాఙ్కాన్ గృహీత్వా వర్ధేత। అత్రాఽపి తృతీయాఽఽదిషు కోష్ఠేషు విన్యాసః పూర్వవదేవ॥

8+4,12+4, 16+4, 20+4, 24+4, 28+4తో ప్రాజాపత్యోష్ణిగాదులు - ప్రాజాపత్యాజగతి వరకు సిద్ధించుచున్నవి. చతురంగ చక్రము చూడుడు.

దైవీనాం యాజుషీణాఞ్చో ష్ణిగాదీనాం స్వరూపం ప్రతిపాదయితుమాహ —

ఏకైకం శేషే ॥ (3-12) (౨-౧౨)

అనుక్తః శేషః యత్ర గాయత్ర్యాం సంఖ్యా వృద్ధిర్నోక్తా సైకైకం సంఖ్యాఙ్కం గృహీత్వా వర్ధేత । దైవీ, యాజుషీ చ శేష శబ్దే నోచ్యతే । ఆసుర్యాం విశేషాఽభిధానాత్ తేన దైవీ-తృతీయాదిషు కోష్ఠేషు క్రమేణైకైక మక్షరం గృహీత్వా వర్ధేత। తథైవ యాజుషీ ॥ 12 ॥ చెప్పబడనివి మిగిలినవి. అయితే ఇక్కడ దైవీ యాజుషీ అను రెండు ఛందస్సులనే శేషములని అంటాడు. అక్షరవృద్ధిక్రమములు గలవానిలో మిగిలినవి యీ రెండే గదా! ఆసురీఛందస్సులకు విశేష విధి రాబోవుచున్నది.

దైవీ ఛందస్సులకు, ఏకాక్షరవృద్ధి, 1+1=2, 2+1=3, 3+1=4, 4+1=5, 5+1=6, 6+1=7 ఇట్లు దైవీ జగతి వరకు అక్షర సంఖ్య.

యాజుషీ ఛందస్సులలో 6+1=7 యాజుషీ ఉష్ణిక్, 7+1, 8+1, 9+1, 10+1, 11+1=12 యాజుషీ జగతి వరకు వచ్చును.

దైవీవైనను యాజుషీ ఛందస్సులైనను ఏకాక్షరవృద్ధి గలవి.

ఆసుర్యుష్ణిగాదీనాం విశేషవిధిమాహ —

జహ్యాదాసురీ (3-13) (౨-౧౩)

ఏకైక మిత్యనువర్తతే । ఆసురీ గాయత్రీ ఏకైకమక్షరం త్యజేత్ । ఉత్తరేషు కోష్ఠేషు వృద్ధౌ ప్రాప్తాయాం హ్రాసో విధీయతే । తేఽ ఙ్కాః క్రమేణ స్థాప్యాః ॥ (13)

ఆసురీ ఛందస్సులకు, ఒక్కొకటి చొప్పున గాయత్రి నుండి తగ్గించు కొనుచు పోవలెను.

ఆసురీ గాయంత్రికి 15, ఆసురీ ఉష్ణిక్ వెు॥ 15-1=14, 14-1=13, 13-2=12,12-1=11, 11-1=10,10-9=9, ఇట్లు ఆసురీ జగతికి తొమ్మిది అక్షరములు.

ఉష్ణిగాదీనాం ఛందసాం నామ ప్రదర్శనార్థమాహ —

తాన్యుష్ణిగనుష్టుబ్బృహతీపఙ్క్తి త్రిష్టుబ్జగత్యః ॥ (3 - 14) (౨-౧౪)

తాని ఛన్దాంసి గాయత్ర్యాః పురస్తాత్ ఉష్ణిగనుష్టుబ్ బృహతీ - పఙ్క్తి - త్రిష్టుబ్ జగత్యాఖ్యాని క్రమేణ భవన్తి ॥

సూత్రకారుడు ప్రప్రథమంగా (పిం.సూ 3-02) ద్వారా గాయత్రిని చెప్పినాడు - ద్వ్యేకం (సూ 3-03) నుండి 11 సూత్రములతో గాయత్ర్యాది సప్త ఛందస్సులకు దైవ్యాది 6 భేదములను ప్రదర్శించి - యీ సూత్రములో గాయత్ర్యతిరిక్తమైన మిగతా ఆరింటిని ప్రవేశపెట్టినాడు. ఉష్ణిక్। అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి ఇవి. ఇంకా బ్రాహ్మీ ఛందస్సులను, ఆర్షీఛందస్సులను నిరూపించలేదు.

ద్వ్యేకం ఇత్యాది భిరేకాదశ సూత్రైః గాయత్ర్యాద్యాఖ్యానాం సప్తచ్ఛందసాం దైవ్యాది షడ్భేదాన్ నిరూప్య భేదాన్తరం ప్రదర్శయితుమాహ —

తిస్రస్తి స్రః సమాన్యా ఏకైకా బ్రాహ్మ్యః ॥ 3-15 (౨-౧౫)

యాజుషీం పఙ్క్తిమారభ్య తిస్రో యాజుషీ, సామ్నీ, ఆర్షీ చేతి గాయత్ర్యో మిలితా ఏకా, షట్త్రింశదక్షరా ''బ్రాహ్మీ గాయత్రీ'' భవతి। సమాన్యా ఇత్యేక సంజ్ఞా ఇత్యర్థః।। తిస్రస్తిస్ర ఇతి వీప్సయా పరేషాముష్ణిగాదీనామిహ గ్రహణమ్। తథైకకేతి వీప్సయా తా ఏవ బ్రాహ్మ్యో భవన్తీతి విధీయతే। బ్రాహ్మ్య ఇతి గాయత్ర్యాదీనాం జగతీ పర్యన్తానాం విశేషణమ్॥ ఏవం యాజుషీ, సామ్నీ, ఆర్షీ చోష్ణిః జ్మిలితా, ఏకీకృతా ద్విచత్వారింశదక్షరా బ్రాహ్మ్యుష్ణిగ్భవతి। ఏవం తిస్రోఽనుష్టుభః సంగతాః సత్యోఽష్టచత్వారింశదక్షరైకా బ్రాహ్మ్యనుష్టుబ్భవతి। తా ఏవ తిస్రో బృహత్యః సంగతాః సత్యశ్చతుఃపఞ్చాశ దక్షరా ఏకా బ్రాహ్మీబృహతీ భవతి॥ తా ఏవ తిస్రః పఙ్క్తయః సఙ్గతాః షష్ట్యక్షరా ఏకా బ్రాహ్మీపఙ్క్తిర్భవతి। తా ఏవ తిస్రస్త్రిష్టుభః సంగతాః షట్షష్ట్యక్షరా ఏకా బ్రాహ్మీ త్రిష్టుబ్భవతి। తా ఏవ తిస్రో జగత్యః సంగతా

ద్వాసప్తత్యక్షరా ఏకా బ్రాహ్మీజగతీ భవతి। అత్రాఽష్టమ్యాం పఙ్క్త్యాం ప్రథమే కోష్ఠే బ్రాహ్మీశబ్దం వ్యవస్థాప్య ద్వితీయాదౌ క్రమేణ గాయత్ర్యాదీనాం షట్త్రింశదా (36) ద్యఙ్కాన్ విన్యసేత్ ॥ 15 ॥

గాయత్ర్యాది సప్త ఛందస్సులందును ఆయా ఛందస్సులకు సంబంధించిన యాజుషీ, సామ్నీ ఆర్చీ అక్షర సంఖ్యలను కూడినచో తత్తచ్ఛందస్సుల బ్రాహ్మీ ఛందోఽక్షర సంఖ్య వచ్చును. ఉదాః- బ్రాహ్మీగాయత్రికి = యాజుషీ గాయత్రి + సామ్నీగాయత్రీ + ఆర్చీగాయత్రి. 36=6+12+18; అట్లే బ్రాహ్మీత్రిష్టుప్ = యా. త్రిష్టుప్ + సామ్నీ త్రిష్టుప్+ ఆర్చీత్రిష్టుప్. 66= 11+22+33 । ఇదే విధముగా మిగిలిన బ్రాహ్మీ ఛందస్సుల నెఱుంగవలెను.

ఆర్చీగాయత్ర్యాదేరక్షరసంఖ్యాం నిరూపయితుమాహ —

ప్రాగ్యజుషామార్చ్యః ఇతి 3-16 (౨-౧౬)

తిస్రస్తిస్ర ఇత్యనువర్తతే । యజుషాం పఙ్క్తేః ప్రాక్ ప్రాజాపత్యా ఆసురీ దైవీతి యాస్తిస్రో గాయత్ర్యః, తాః సంగతాః సత్యశ్చతుర్వింశత్యక్షరా ఏకా ఆర్చీ గాయత్రీ భవతి । తా ఏవ తిస్ర ఉష్ణిహః సంగతా అష్టావింశత్యక్షరా ఏకా ఆర్చీ ఉష్ణిక్ సంపద్యతే । తిస్రోఽనుష్టుభః సంగతా ద్వాత్రింశదక్షరా ఏకా ఆర్చీ అనుష్టుబ్భవతి । తా ఏవ తిస్రో బృహత్యః సంగతాః షట్త్రింశదక్షరా ఏకా ఆర్చీబృహతీ భవతి। తా ఏవ తిస్రః పఙ్క్తయః సంగతాశ్చత్వారింశదక్షరా ఏకా ఆర్చీ పఙ్క్తిర్భవతి। తా ఏవ తిస్రస్త్రిష్టుభః సంగతాశ్చతుశ్చత్వారింశ దక్షరా ఏకా ఆర్చీత్రిష్టుబ్భవతి । తా ఏవ తిస్రోజగత్యః సంగతాః అష్టచత్వారింశదక్షరా ఏకా ఆర్చీజగతీ భవతి। అత్ర ప్రథమాయాం పఙ్క్త్యాం ప్రథమే కోష్ఠే ఆర్చీశబ్దం వ్యవస్థాప్య ద్వితీయాదిషు క్రమేణ చతుర్వింశత్యాఽఽద్యఙ్కాన్ విన్యసేత్ । ప్రథమ పఙ్క్తేర్ద్వితీయాది కోష్ఠేష్వఙ్కానాముపరి గాయత్ర్యాదీని నామాని విన్యసేత్ । అయం స్పష్టతరః ప్రదర్శనోపాయః ।

ఇతి భట్టహలాయుధకృతాయాం ఛందోవృత్తౌ ద్వితీయో ఽధ్యాయః ॥

అత్ర శ్రీ భట్టహలాయుధ విరచితం చతుఃషష్టికోష్ఠాత్మకం చక్రం 31 అంకిత పృష్ఠే ద్రష్టవ్యమ్.

యాజుషీ ఛందస్సుల పూర్వము వచ్చినవి ప్రాజాపత్యా, ఆసురీ దైవీ లనెడివి. గాయత్ర్యాది

సప్తఛందస్సులకును ఆయా ఛందస్సుల యొక్క ప్రాజాపత్యా ఆసురీ దైవీ అక్షరసంఖ్యలను కలిపి కూడినచో " ఆర్షీ" సంఖ్య వచ్చును. ఉదాః- 8+15+1=24 ఆర్షీగాయత్రికి, ఉదాః- 32+9+7=48 ఆర్షీ జగతికి. జగతి గూర్చి ఇంకను 8-07 సూత్ర వ్యాఖ్యానము చూడవలెను.

శ్రీ భట్టహలాయుధుని చక్ర నిర్మాణము (Table) విచిత్రముగా దోచును. ఏలననగా నిర్వచనము వరుస సూత్రములలో గాయత్రి - దైవీ, ఆసురీ ప్రాజాపత్యా యాజుషీ సామ్నీ, ఆర్చీ;ఉష్ణిగాదులలో సామ్నీ, ఆర్చీ, ప్రాజాపత్యాలకివృద్ధి - దైవీ యాజుషీల వృద్ధి, ఆసురీహ్రాసమున్నా, సప్తఛందోనామములును గలవు.

యాజుషీ, సామ్నీ ఆర్చీలతో దిగువ బ్రాహ్మీ నిరూపణము చూపబడెను.

ప్రాజాపత్యా, ఆసురీ, దైవీలు చేర్చి ఎగువ ఆర్షీ ఛందోనిరూపణము, చిట్టచివరగా చక్రములో అంకెలమీద అనగా ప్రథమ పంక్తిమీద గాయత్ర్యాది సప్తనామములు వ్రాయించుట చేత విచిత్రము. ఇచ్చట సప్తఛందస్సులకు అష్టవిధ భేదములు 7X8=56 చూపుట మాత్రమే గాక పరస్పర సంబంధము ప్రతిపాదించుచు సూత్రకారుడు మితాక్షరములతో పరిమిత సూత్రములలో (16 సూత్రములు) బిగించుట వలన చతురంగము చతుర్దిశలకు సైనికవిన్యాసము వలె నడిచినది - ఇది పిఙ్గలుని సూత్ర క్రమములోనే నడిచినదని గ్రహింపగలరు. ఋ.ప్రాతిశాఖ్యములో నీవిషయము చెప్పబడినది గాని అచ్చట ప్రతిపాదించిన సూత్ర క్రమము వేరు.

ఇది భట్టహలాయుధ ఛందోవృత్తి ద్వితీయాధ్యాయము
పింగలచ్ఛంద సూత్ర ద్వితీయాధ్యాయ సమాప్తిః.

ఇచ్చట మూడవ పరిచ్ఛేదం సమాప్తము. ఈ 56 ఛందస్సుల ఉదాహరణములను అనుబంధము A1 లో చూడగలరు.

అథ తృతీయోఽధ్యాయః -

(సూత్రపాఠస్య చతుర్థపరిచ్ఛేదారంభః)

ద్వితీయాధ్యాయములో ఆర్షీదైవ్యాది భేదములు గల గాయత్ర్యాది సప్తఛందస్సుల అక్షర విధానము చెప్పి ఆ ఛందస్సులకే పాదవ్యవస్థ వర్ణించుచున్నాడు. ఇచ్చటినుండి (పిం.సూ7-05

వరకు) తృతీయాధ్యాయమని వృత్తిలో గలదు

పాదః॥ (4-01) (3-౦౧)

అధికారోఽయ మాఽఽధ్యాయ పరిసమాప్తేః। యదిత ఊర్ధ్వమనుక్రమిష్యామస్తత్ పాదః ఇత్యధి కృతం వేదితవ్యమ్ । వక్ష్యతి చ- గాయత్ర్యా వసవః (4-03) ఇతి ॥

7వ పరిచ్ఛేదం 5 సూ. వరకు దీని యధికారముండును. ప్రతిపాదమునకు కావలసిన అక్షర సంఖ్య యందొక యక్షరము (లేదా రెండక్షరములు గావి) చాలక పోయినచో పూర్తి చేయు విధము చెప్పబడుచున్నది.

ఇయాది పూరణః॥ (4-02)(3-౦౨)

పాదః ఇత్యనువర్తతే, ఇయాదిః పూరణో యస్య స ఇయాది పూరణః। ఆది శబ్దేన ఉవాదయోఽపి గృహ్యన్తే। తత్రాయమర్థః - యత్ర గాయత్ర్యాదిచ్ఛందసి, పాదస్యాక్షర సంఖ్యా న పూర్యతే, తత్రేయాదిభిః పూరయితవ్యా। యథా - ''తత్సవితుర్వరేణ్యమ్।'' ఋ.సం, 3-4-10-5, 3 మం 62సూ 10 మన్త్రం, సామవేద సం. ఉత్తరార్చికం, 2-6-3-10-1, (శు.యు) మాధ్యం. సం. అధ్యా 3 మం 35; అధ్యా 22-9; అధ్యా 30 - 2, తత్సవితుర్వరేణ్యమ్ । తై.సం 1-5-24, 4-1-43, తై. ఆర. 1-11(7), తై. ఆరణ్యకం 10-35 (ఆంధ్ర పాఠము = తై. ఉపనిషత్తు) ఈ మన్త్రములో ''ణ్యమ్''ను ''ణి యమ్'' అని గణించుట ఉపదేశింపబడినది.

''దివంగచ్ఛ సువః పత'' ఇత్యాదయః । (2) దివంగచ్ఛ సువః పత। గచ్ఛ స్వః పత । శు.యు. 12-4 ; ''దివం గచ్ఛ సువః పత।'' అనగా 8 అక్షరములు సరిపోయినవి. గాయత్రి మొదలగు ఛందస్సులకు పాదముల అక్షర సంఖ్య పూర్తి కాకపోయినచో ఇయ, ఉవ మొదలగునట్టివి గల సంధిని విగ్రహము చేసుకొని అక్షరపూర్తి అయినట్లు గ్రహించుటకు ఈ సూత్రము వచ్చినది. మంత్రోచ్చారణలో అనగా జపవేళ, అధ్యయనవేళ, కర్మకాండలోను ''ణియం'' అని చదువరాదు ''ణ్యం'' అనవలసినదే । (శిక్షాశాస్త్రం)

ఇయాదులు - ఇయ, ఉవ, సవర్ణదీర్ఘసంధి గుణ సంధి, వ్యూహ, వృద్ధి, యణ్,

సంయోగము మొదలైన సంధులన్నీ విడదీసి ఇష్ట - అక్షర సంఖ్య సాధించుట జరిగినది. అనగా వ్యూహనమువల్ల ఒక అక్షరం ఎక్కువ చేసిరి.

ఉదా:- ఉపభావః (1) తన్వమ్ - తనువమ్

(2) స్వః - సువః

3. సవర్ణదీర్ఘః, - యన్త్రాయధ్వైఉస్యానతే

అన్య+ఆనతే

4. గుణవ్యూహః - ఉపేన్ద్రమపర్యాణేమ్

ఉప+ ఇన్ద్రమపర్యాణేమ్

5. వృద్ధివ్యూహః - బ్రహ్మైతు సదనాత్

బ్రహ్మ+ ఏతు సదనాత్

3,4,5 కాత్యాయన సమ్మతములు. యణ్ అనటంవల్ల 'యరలవ'లు వచ్చును.

ఋ.ప్రాతిశాఖ్యం లో

శ్లో ॥ వ్యూహేదేకాక్షరీ భావాన్ పాదేషూనేషు సంపదే।

క్షైప్రవర్ణాంశ్చ సంయోగాత్ వ్యవేయాత్సదృశైఃస్వరైః॥

శౌనకవచనము ఋ.ప్రా. 17-22/23

3,4,5 ఏకాక్షరీభావములు (వ్యాకరణం చూడాలి) వజ్రిన్ - వజరిన్ - గూడ।

పూర్వరూపము "నమః పితేవ సూనవే ఉగ్నే సూపాయనో భవ"॥ సూనవే, అగ్నే, అవి వ్యూహనము అగ్నే నుండి 2 వ పాదము అష్టాక్షరమైనది. పైవి రెండు గాయత్రి పాదములు.

క్షైప్రవర్ణముల సంయుక్తాక్షరము -

త్ర్యంబకం - త్రిఅంబకం అని వ్యూహము, త్రియంబకం అని గూడ లేకపోలేదు.

ఇది అనుష్టుప్ - ప్రథమపాదం, ఇప్పుడు 8 అక్షరాలతో పూర్తి యగుచున్నది.

విశేషము - ఛందస్సులో ఒక అక్షరము ఎక్కువ ఉన్నప్పుడు, ఉదా :- ''సువః'' అను దానిని ''స్వః'' చేయుటకు ఈ సూత్రము అధికారమివ్వదు - పైనుదహరించిన సందర్భములు గూడ నిట్టివే.

ఒకటి రెండు అక్షరములధికమైనచో ఎట్లు వ్యవహరింపవలెనో మున్ముందు చెప్పబడును.

ఇప్పుడు ఛందః పాదములకు ఛందోనామములు అక్షరములు చెప్పుచున్నాడు.

''ప్రాజాపత్యాష్టౌ'' మొదలగు ద్వితీయాధ్యాయ సూత్రములు పాదవివక్షలేని 7x8 ఛందస్సుల విషయము. పాదములకు అక్షర సంఖ్య నియమము గూడాగలవి, పాదసంఖ్య గూడా నియమితమైనవి ఋక్కులు - వీనిని '' ఆర్చ'' ఛందస్సులని గూడా వ్యవహరింప వచ్చును. '' ఆర్చీ'' అనే మాట మాత్రము అక్షర ఛందస్సులలో 7వ పంక్తి (చతురంగం)లో విశిష్ట సందర్భములో వాడితిమి, జ్ఞప్తియుంచుకొనుడు. '' ఆర్చీ'' అనునది గాయత్ర్యాదులకు పూర్వ పదవిశేషణము.

గాయత్ర్యాః పాద ఇత్యుక్తే సామాన్యతయా తస్యా అక్షర సంఖ్యాం నిరూపయతి-

గాయత్ర్యా వసవః ॥ (4-03) (3-03)

'పాదః' ఇత్యనువర్తతే । పరిభాషేయమ్ । గాయత్ర్యాః పాదో వసవోఽష్టాక్షరాణి భవన్తి। యత్రగాయత్ర్యాః పాదోఽభిధాస్యతే తత్రాఽష్టారో గ్రాహ్యః॥

పాదవిభజన గల గాయత్రి ఋక్కు పాదాక్షరములు ఎనిమిది. 'వసువులు' = ఎనిమిది, ఈ ఎనిమిది అక్షర సంఖ్యగలవి గాయత్ర పాదములు.

జగత్యాః పాదస్యాక్షరసంఖ్యాం నిర్దేష్టుమాహ —

జగత్యా ఆదిత్యాః॥ (4-04) ॥(3-0౪)

'పాదః' ఇత్యనువర్తతే జగత్యాః పాదో ద్వాదశాక్షరో భవతి। యత్ర క్వచిజ్జాగతః పాదస్తత్ర ద్వాదశాఽక్షరో గృహ్యతే॥

ఎప్పుట జగతీ ఛందః పాదము అని చెప్పబడునో అప్పుట 12 అక్షరములు అట్టి పాదమునకు ఉండును.

విరాజః పాదస్యాఽక్షర సంఖ్యాం నిర్దేష్టుమాహ—

విరాజో దిశః॥ (4-05) ॥ (3-౦౫)

'పాదః' ఇత్యనువర్తతే। యత్ర క్వచిద్వైరాజః పాద ఇత్యుచ్యతే, తత్ర దశాఽక్షరః ప్రత్యేతవ్యః॥

ఎచట విరాజ పాదమని చెప్పబడునో దానికి 10 అక్షరములు అని గ్రహింపవలెను.

వైరాజము, విరాజము = విరాట్ఛందస్సుపాదము.

త్రైష్టుభపాదస్యాఽక్షర సంఖ్యాం నిరూపయతి —

త్రిష్టుభో రుద్రాః ॥ (4-06)॥ (3-౦౬)

త్రైష్టుభః 'పాద:' ఇత్యుక్తే సర్వత్రైకాదశాక్షరో గృహ్యతే। అస్మిన్నేవాఽధ్యాయే పరిభాషైతాశ్చతస్రః॥

ఎప్పుట త్రిష్టుప్ పాదము అని చెప్పబడినదో అప్పుట పాదమునకు, 11 అక్షరములు. గాయత్ర్యాదిగా నాలుగు పాదములు, ఈ అధ్యాయంలో మాత్రమే పరిభాషగా వాడబడును.

గాయత్రీ జగతీ విరాట్ త్రిష్టుభాం చతుర్ణాం పాదవ్యవస్థాం ప్రదర్శయతి —

ఏకద్విత్రిచతుష్పాదుక్తపాదమ్ ॥ (4-07)॥ (3-౦౭)

ఏభిశ్చతుర్భిర్లక్షణైరుక్తః పాదో యస్య తత్ ''ఉక్తపాదం'' ఛందః। యస్య ఛ్ఛందసో యాదృశః పాదః పరిభాషితస్త ఛ్ఛంద స్తేనైవ పాదేన క్వచిదేకపాత్, క్వచిద్ద్విపాత్, క్వచిత్త్రి పాత్, క్వచిచ్చతుష్పాద్భవతి। గాయత్రీ చ త్రిపదైవ। చతుర్భిరష్టాక్షరైః పాదైరనుష్టుబేవ స్యాత్।

'' ఏభిశ్చతుర్భిః'' అనగా సూ.4-03 నుండి నాల్గు సూత్రములవలన ముందు చెప్పబడిన ఏ ఛందస్సుకి ఎట్టి పాదమని చెప్పబడెనో అదే ఛందస్సు అదే పాదముతో ఏకపాది, ద్విపాది, త్రిపాది చతుష్పాది గా ఒక్కొక్కచోట, ఉండును. గాయత్రికి మూడు పాదములే 8x3=24, నాలుగు అష్టాక్షరపాదములున్న ఛందస్సు 8x4=32 గలిగి అనుష్టుప్పు మాత్రమే అవుతుంది.

గాయత్రికి ''వసవః'' అని పాదానికి ఎనిమిది చెప్పివున్నాడు, కాని దాని 4 పాదముల

ఛందము ఎనిమిది అక్షరాల పాదములది కాదు. అందుచేత మరొక సూత్రము వస్తుంది.

పాదచతుష్టయోపలక్షిత గాయత్రీ లక్షణమాహ—

ఆద్యం చతుష్పాద్ఋతుభిః ॥ (4-08) (3-౦౮)

''ఋతు'' శబ్దేన లక్షణయా షడక్షరః పాదోఽభిధీయతే। తైః పాదైశ్చతుష్పాదం గాయత్రం ఛందో భవతి। ఏవం చతుర్వింశత్యక్షరాణి సంపద్యన్తే । యథా -

ద్రోషే గాయ బృహద్(1) గాయ ద్యుమద్ధేహి(2) ।

ఆథర్వణ స్తుహి(3) దేవం సవితారమ్(4)॥ అథర్వవేద, కాం 6 - సూ 1మం1 .

6 అక్షరముల నాలుగుపాదముల చెరసి 24 అక్షరములు ఆర్షీగాయత్రికి సరిపోవును. (పిం.సూ3-16 మరియును చతురంగ ఫలకమునందు చూడుడు) దీనిని ఆర్షీచతుష్పద గాయత్రి యనవలయును.

క్వచిద్గాయత్ర్యా ఏకవింశత్యక్షరాత్మకత్వం లక్షయతి —

క్వచిత్త్రిపాదృషిభిః ॥(4-09)॥ -(3-౦౯)

క్వచిద్వేదే సప్తాక్షరోపలక్షితైః పాదైస్త్రిభిర్గాయత్ర్యేవ భవతి। ఏవమేకవింశత్యక్షరాణి జాయన్తే యథా -

యువాకు హి శచీనాం (1) యువాకు సుమతీనామ్ (2)।

భూయామ వాజదావ్నామ్ (3) ॥

ఋగ్వేదే - అ1అ1 వ32 మం4, మం1సూ18 మం4

వేదమునందెచ్చటైనను ఏడక్షరములది మూడు పాముల ఋక్కు. 7+7+7=21 అక్షరములగును. దీనికిని గాయత్రియనియే పేరుగాని విశేష నామము వచ్చుచున్నది.

సప్తాక్షరాయాః గాయత్ర్యాః సంజ్ఞావిశేషమాహ -

సా పాదనివృత్ ॥(4-10)॥ (3-౧౦)

సైవ గాయత్రీ ''పాదనివృత్'' ఇతి సంజ్ఞాం లభతే । ప్రయోక్తురదృష్టాఽభ్యుదయ సంబంధ జ్ఞాపనార్థమియం సంజ్ఞా, వేదస్యాఽనాదిత్వాన్మహత్త్వేఽపి చ న దుష్టేతి ॥

సప్తాక్షరముల పాదత్రయముగలది ''గాయత్రి పాదనిచృత్'' అని చెప్పబడును. పైన (4-09) వద్ద యిచ్చిన ఉదాహరణ, శౌనకుడు ఋక్ప్రాతిశాఖ్య 16-18లో ఇచ్చినదే. ఈ పాద నిచృల్లక్షణం కాత్యాయనుడు గూడ చెప్పినదే - భేదములేదు (7+7+7=21)ఇట్టి చందస్సుకు గాయత్రీత్వము చెప్పుట ప్రయోక్తకు అదృష్ట ప్రయోజనము కలుగుననియే. అనాది యగువేదము మహత్వము వలన దోషము లేదు.

అతి పాద నిచృల్లక్షణమాహ

షట్కసప్తకయోర్మధ్యేఽష్టావతిపాదనిచృత్॥ (4-11)(౩-౧౧)

ప్రథమః షడక్షరః, ద్వితీయోఽష్టాక్షరః, తృతీయః సప్తాక్షరః। ఏవం త్రిభిః పాదైర్యా గాయత్రీ సా ''అతిపాదనిచృత్'' ఇతి సంజ్ఞాం లభతే। 'త్రిపాత్'' ఇత్యనువర్తనీయమ్, యథా-

''ప్రేష్ఠం వో అతిథిం (1) స్తుషే మిత్రమివ ప్రియమ్। (2) అగ్నిం రథం న వేద్యమ్॥ (3) ఋగ్వేదే అ6-అ6-వ5-మం1; మం8- సూ84- మం1

ప్రథమ పాదానికి 6, రెండవ దానికి 8, మూడవ పాదానికి 7 అక్షరములు గలిగియున్న త్రిపదాగాయత్రికి ''అతిపాదనిచృత్'' అని పేరు 21=6+8+7

నాగీ గాయత్రీ లక్షణమాహ -

ద్వౌ నవకౌ షట్కశ్చ నాగీ॥ (4-12) (౩-౧౨)

ద్వౌ నవాక్షరౌ పాదౌ షడక్షరస్తృతీయః । ఏవం త్రిభిఃపాదైః ''నాగీ'' నామ గాయత్రీ భవతి। యథా-

అగ్నే తమద్యాశ్వం నస్తోమైః (1) క్రతుం న భద్రం హృదిస్పృశమ్ (2)।
ఋధ్యామా త ఓహైః॥ (3)॥

ఋగ్వేదే అ-3,అ-5,వ 10, మం1: మం4-సూ-10-మం1

ఏ గాయత్రి ఛందస్సు మొదటి రెండు పాదములు తొమ్మిది, తొమ్మిది అక్షరములున్నా, మూడవ పాదము ఆఱక్షరములు కలిగి ఉండునో అది నాగీ గాయత్రీ, ఇదిగూడా త్రిపదా గాయత్రియే 9+9+6=24 (తై.సం. భ.భాస్కర భాష్యం 4-4-4 ఈమంత్రమును ప్రాగ్గాయత్రములు గా చూపెనట. ఈ భాష్యభాగం అలభ్యము.)

వారాహీగాయత్రీ లక్షణమాహ —

విపరీతా వారాహీ ॥ (4-13)॥ (3-౧౨)

ఇయమేవ నాగీ గాయత్రీ, విపరీతా యదా భవతి, తదా "వారాహీ" నామ భవతి। ప్రథమః పాదః షడక్షరః ద్వితీయ తృతీయౌ నవాక్షరౌ। యథా-

ప్రీతగ్ స్తుకే స్తుకే (1)యువమస్మాసు నియచ్ఛతమ్ (2)।

ప్ర ప్రయజ్ఞపతిం తిర॥(3) (6+9+9=24)

తై. ఆ. ప్రపా.3 - అను 11, 31 - 32 వరకు ఇచ్చట 6+9+9 అక్షరములు కలిగిన త్రిపదా గాయత్రి యే వారాహీ గాయత్రి యనబడును. ఏత్తి ప్రశ్నములోని పై ఉదాహరణ 3 వ పాదంలో అక్షరములు 8 ఉన్నవి "ప్ర"... వాపిని వ్యూహనము చేత "పర" అను రెండుగా తలంచిన మూడవ పాదమునకు కూడ నవాక్షరత్వం సిద్ధించుట చేత వారాహీ గాయత్రి అనుపేరు సార్థకము.

వర్ధమానా గాయత్రీ లక్షణమాహ—

షట్కసప్తకాష్టకైర్వర్ధమానా॥ (4-14) (3-౧౪)

షడక్షరః ప్రథమః పాదః, ద్వితీయః సప్తాక్షరః తృతీయోఽష్టాక్షరః॥ ఏవం త్రిభిః పాదై"ర్వర్ధమానా" గాయత్రీ భవతి । యథా -

త్వమగ్నే యజ్ఞానాం(1) హోతా విశ్వేషాం హితః (2) ।

దేవేభిర్మానుషే జనే॥ (3)

ఋగ్వేదే అ4-అ.5-వ21-మం1:మం-6,సూ16-మం1

పాదాక్షరములు 6,7,8 ఏ త్రిపదా గాయత్రికి వరుసగా వచ్చెనో అది "వర్ధమానా గాయత్రి" 6+7+8=21

ప్రతిష్ఠాగాయత్రీ లక్షణమాహ—

విపరీతా ప్రతిష్ఠా॥ (4-15)(3-౧౫)

సైవ వర్ధమానా గాయత్రీ విపరీతా యదా భవతి, తదా "ప్రతిష్ఠా" నామ గాయత్రీ భవతి।

అష్టాక్షరః ప్రథమః పాదః, ద్వితీయ స్సప్తాక్షరః షడక్షరస్తృతీయః॥ యథా-

ఆపః పృణీత, భేషజం (1) వరూథం తన్వే౩ మమ(2)। జ్యోక్చ సూర్యం దృశే (3)॥

(ఋగ్వేదే - అ1-అ2వ12, - మం1: మండ 1-సూ 23-మం21

ప్రతిష్ఠా గాయత్రి కంపము 3 అని, ప్రతిష్ఠా గాయత్రీ, వర్ధమానా పాదాక్షర సంఖ్యలకు వ్యతిరేకముగా, 8+7+6=21 తో ఉండును.

విరాడ్గాయత్రీ లక్షణమాహ —

తృతీయం ద్విపాజ్జాగతగాయత్రాభ్యామ్॥ (4-16)(3-౧౬)

తృతీయ శబ్దేనైతదధ్యాష్ట సూత్ర పాఠక్రమాపేక్షయా విరాజమాహ తథాప్యుక్తమ్। ''విరాజో దిశః'' (4-05) ఇతి యదా ద్వాదశాక్షరో ఉష్టాక్షరశ్చ పాదః స్యాత్, తతస్తాభ్యాం ''ద్విపాద్ విరాడ్'' నామ గాయత్రీ భవతి। యథా -

నృభిర్యేమానో హర్యతో విచక్షణో (1)

రాజా దేవః సముద్రియః (2)॥

ఋగ్వేదే అ-7,అ-5,వ-15-మం1 : మం-9 సూ-107 మం16

జగతీచ్ఛన్దపాదము 12 అక్షరములది ఒక పాదము, మరియును గాయత్రీపాదము 8 అక్షరముల గలది చేరిన ఛందస్సు (ఋక్కు) ద్విపాద్విరాట్ అనబడే గాయత్రీ ఛందస్సు ''ద్విపాద్విరాడ్గాయత్రి'' అన్నచో స్పష్టము. 12+8=20, రెండే పాదములు.

ఏకాదశాక్షరా త్రిపాద్రూపాయా విరాడ్గాయత్ర్యా లక్షణమాహ—

త్రిపాత్త్రైష్టుభైః॥ (4-17)(3-౧౭)

'తృతీయమ్' ఇత్యనువర్తతే, ఏకాదశాక్షరైః పాదైః ''త్రిపాద్ విరాడ్'' నామ గాయత్రీ భవతి॥ యథా-

దుహీయన్మిత్ర ధితయే యువాకు(1) రాయే చ నో మిమీతం వాజవత్యై(2)।

ఇషే చ నో మిమీతం ధేనుమత్యై (3) ॥

ఋగ్వేదే అ-1,-అ 8-వ23 - మం-4 : మం 1-సూ-120-మం

ఇతి గాయత్ర్యధికారః।

త్రిష్టుప్ఛందస్సు యొక్క మూడు పాదముల చేరి 11 x 3 = 33 అక్షరములై త్రిపాద్విరాడ్గాయత్రీ'' ఛందస్సు వచ్చును. ఇంతవరకు గాయత్ర్యధికారము.

అథ ఉష్ణిగధికారః। ఇదానీముష్ణిగధికారః ప్రస్తూయతే—

ఉష్ణిగ్గాయత్రౌ జాగతశ్చ॥(4-18)(3-౧౮)

యత్రగాయత్రావష్టాక్షరౌ పాదౌ, జాగతశ్చ ద్వాదశాక్షరః ఏవం త్రిభిః పాదైః 'ఉష్ణిగ్' నామ ఛన్దో భవతి। అత్ర చ క్రమో న వివక్షితః । పాద సంఖ్యామాత్రం విధీయతే।

ఈ ఛందస్సునకు రెండు అష్టాక్షర గాయత్ర పాదములు ఒక ద్వాదశాక్షర జగతి పాదము చేరిన త్రిపాదచ్ఛందము - ఉష్ణిక్ఛందము, మూడు పాదములని విధింపబడినది. పాదముల క్రమము నిర్బంధింప బడలేదు.

పాద క్రమము మారినట్లైన విశేషశబ్దములు సూచింతును.

ఉష్ణిగ్భేదం ప్రదర్శయతి —

కకుబ్మధ్యే చేదన్త్యః॥ 4-19(3-౧౯)

గాయత్రయోః పాదయోర్మధ్యే జాగతశ్చేత్పాదో భవతి, తదేయం, ఉష్ణిక్ 'కకుప్' సంజ్ఞాం లభతే। యథా-

యుష్మాకం స్మా రథాం అను (1) ముదే దధే మరుతో జీరదానవః (2)।

వృష్టిద్యావో యతీరివ(3)॥

ఋగ్వేదే।అ 4-అ,3-వ11-మం-5 : మం 5 సూ53, మం5

ఇందు మొదటి పాదము చివరిదైన 3వ పాదము గూడ ఎనిమిది ఎనిమిది అక్షరములు గలిగి మధ్య పాదము అనగా (రెండవ పాదము) జాగతము. అంటే జగతీ లక్షణ యుక్తము - దీనిలో 12 అక్షరములు చేరి 8+12+8 = 28 అగును.

(ఉష్ణిక్, కకుప్, కకుమ్మధ్యా మున్నగు శబ్దముల వ్యుత్పత్తులు దైవత బ్రాహ్మణము నిరుక్తము మున్నగు వానినుండి సేకరించినవి కొన్ని A5- 111-112, అనుబంధములో చూడగలరు.

పుర ఉష్ణిక్‌లక్షణమాహ—

పుర ఉష్ణిక్పురః॥(4-20)(3-౨౦)

స ఏవ పాదో జాగతశ్చేత్ ప్రథమో భవతి, గాయత్రౌ చ పరతః తదా ''పుర ఉష్ణిక్'' నామ భవతి । యథా

అప్స్వ౧న్తరమృత మప్సు భేషజ(1) మపాముత ప్రశస్తయే(2)।

దేవా భవత వాజినః (3)॥ ఋగ్వేదే అ1-అ2-వ,11-మం4 : మం1- సూ23-మం19.

ఏ ఛందస్సు మొదటి పాదము 12 అక్షరముల జగతితోను మిగిలిన (రెండు మూడు పాదములు) గాయత్రములుగను ఉన్నదో ఆ ఛందస్సు పేరు ''పుర-ఉష్ణిక్ 12+8+8 దీనిలో అప్సు+ అన్త- అని అక్షరగణనంతోనే 12, అక్షరాల సిద్ధిక్షక పరోష్ణిక్ లక్షణము చెప్పుచున్నాడు.

పరోష్ణిక్ లక్షణమాహ

పరోష్ణిక్ పరః॥ 5-21(3-౨౧)

ఏవం జాగతః పాదః పరతశ్చేద్భవతి । పూర్వౌ చ గాయత్రౌ తదా ''పరోష్ణిక్ ''నామ ఛన్దో భవతి।

'' ఉష్ణిగ్గాయత్రౌ జాగతశ్చ'' (4-18) ఇత్యనేన గతార్థమేతత్। విశేష సంజ్ఞాఽభిధానార్థం పునరుచ్యతే ప్రథమసూత్రే(4-20)(3-౨౦) ఉష్ణిగ్గ్రహణ మధికారార్థమ్। యథా -

అగ్నే వాజస్య గోమత(1) ఈశానః సహసో యహో (2)।

అస్మే ధేహి జాతవేదో మహి శ్రవః॥ (3)

ఋగ్వేదే - అ1-అ5-వ 27 మం4 : మం 1-సూ79 మం4

(4-18) సూత్రం ద్వారా ఈ 4-21 సూత్రము చెప్పబడినదే. అయినప్పటికి

విశేషనామకరణము చేయుచున్నాడు. గనుక ఏ ఛందస్సు మొదటి పాదము రెండవ పాదమున్నూ గాయత్రములుగను చివరి పాదము జాగతముగా నుండునో అది ''పరోష్ణిక్'' 8+8+12=28.

ఇంతవరకు 3 పాదముల ఉష్ణిగ్లక్షణములు చెప్పినాడు. వీని మొత్తము అక్షరములు ఆర్షీ ఉష్ణిక్ - అక్షర ఛందస్సుకు సరిపోవుచున్నవి - ఇవి పాద నియమ వశమున విజానికి విశిష్ట ఆర్ష ఛందస్సులే. (ఆర్షీకాదు)

క్వచిత్ సప్తాక్షర చతుష్పాదత్వేపి ఉష్ణిక్ భవతీతి ప్రదర్శయితుమాహ—

చతుష్పాద్భిః ॥ 5-22 (3-౨౨)

సప్తాక్షరైశ్చతుర్భిః పాదైః - ఉష్ణిక్ ఏవ భవతి యథా-

నదం వ ఓదతీనాం (1) నదం యో యువతీనామ్ (2)।
పతిం వో అఘ్న్యానాం (3) ధేనూనామిషుధ్యసి(4) ॥

ఋగ్వేదే అ-6,అ-5 వ 5 మం2 : మం8 సూ69 మం2

పాదానికి ఏడక్షరములున్నూ, నాలుగు (సమ) పాదములున్నూ గల ఛందస్సును ఉష్ణిక్ అనియే అందురు. 7+7+7+7=28 ఇత్యుష్ణిగధికారః। ఇంతటితో ఉష్ణిగధికార సమాప్తి.

పై ఋక్కులో ''అఘ్న్యానాం'' ను అఘ్నియానాం అని వ్యూహనము. (సూత్రం 4-02) చే సప్తాక్షర సాధన.

అథాऽనుష్టుబధికారః- ఇదానీమనుష్టుబధికారః ప్రారభ్యతే।

ఇప్పుడు అనుష్టుప్ అధికారము ప్రారంభింపబడును.

అనుష్టుబ్గాయత్రైః । 5-23 (3-౨౩)

చతుష్పాదిత్యను వర్తతే । గాయత్రైరష్టాక్షరైః పాదైశ్చతుష్పా చ్ఛందః ''అనుష్టుప్'' సంజ్ఞం భవతి । యథా —

సహస్రశీర్షా పురుషః (1) సహస్రాక్షః సహస్రపాత్(2) ।
స భూమిం విశ్వతో వృత్వా (3) అత్యతిష్ఠ ద్దశాఙ్గులమ్ (4) ॥

ఋగ్వేదే అ8, అ-4,వ-17మం1 : మం-10,సూ-90 మం-1

ఎనిమిది అక్షరములు ప్రతి పాదమునకు నాలుగుపాదములు గల ఛందస్సు అనుష్టుప్ సంజ్ఞ గలది. 8+8+8+8=32 (లౌకిక ఛందస్సులో అనుష్టుప్‌కి గణముల వృత్త నియమములు ఉండును). 5-22వల్ల 4 పాదములు.

అనుష్టుభో భేదవిశేషమాహ—

త్రిపాత్క్వచిజ్జాగతాభ్యాం చ ॥ 5-24 (3-౨౪)

అనుష్టుబ్ ఇత్యనువర్తతే । చకారాద్గాయత్ర గ్రహణం చ। గాయత్రేణైకేన పాదేన, తతో ద్వాభ్యాం జాగతాభ్యాం క్వచిత్ ''త్రిపాదనుష్టుబ్'' భవతి।

ఎనిమిది అక్షరముల ఒక పాదము 12 అక్షరములవి రెండు జాగత పాదములు కలిసిన త్రిపదాఛందస్సు గూడ ఒక్కొక్కప్పుడు అనుష్టుప్ కాగలదు. 8+12+12=32 మరి సాధారణ అనుష్టుప్పు 8X4 = ౩2 గదా!

త్రిపాదనుష్టుభః అన్యప్రకారం భేదవిశేష నిరూపణ మాహ —

మధ్యేఽన్తే చ ॥ 5-25 (3-౨౫)

జాగతయోః పాదయోర్మధ్యేఽన్తేచ యథా గాయత్రః పాదో భవతి, తదాప్యనుష్టుబేవ స్యాత్ యథా -

మొదట ''మధ్య పక్ష'' ఉదాహరణము 12+8+12=32

పర్యూషు ప్రధన్వవాజసాతయే (1) పరివృత్రాణి సక్షణిః (2)।
ద్విషస్తరధ్యా ఋణయా న ఈయసే(3)॥

ఋ. సం. అ7, అ5 వ22 మం-1 : మం9 సూ-110 మం-1

''అధ్యా''ను ''అధియా'' గను ''ప్రధన్వ''ను ''ప్రధనువ'' గను లెక్కించాలి.

ఇక ''అన్తపక్ష'' ఉదాహరణము-

మా కస్మై ధాతమభ్యమిత్రిణే నో(1)
మాకుత్రా నో గృహేభ్యో ధేనవో గుః (2)

స్తనాభుజో అశిశ్వీః (3) ॥

ఋ సం॥ అ1-అ8-వ23-మం3 : మం 1 సూ120 మం8

'అభ్యా'ను ''అభియు'' గను, ''అశిశ్వీః''ని ''అశిశువీః'' గను గణించినచో 1,3 పాదములు అష్టాక్షర పరిమాణము గాంచును. 12+12+8=32

ఏ ఛందస్సులో రెండు జాగత పాదముల మధ్య ఎనిమిది అక్షరముల గాయత్ర పాదము ఉండునో అది ''మధ్యే'' పక్షమున త్రిపాదనుష్టుప్''. ఏ ఛందస్సులో రెండు జాగత పాదముల తరువాత అనగా మూడవ పాదము ఎనిమిది అక్షరముల గాయత్రపాదము ఉండునో అది 'అన్తే' పక్షమున త్రిపాదనుష్టుప్. ఇంతవరకు ''చతుష్పాదనుష్టుప్'' మరియును మూడురకముల త్రిపాద అనుష్టుప్పులు వర్ణించబడినవి. ఇంతటితో అనుష్టుబధికారము ముగిసెను.

ఇత్యనుష్టుబధికారః ।

అథ బృహత్యధికారః -

దైవతబ్రాహ్మణంలో ''బృహతీ బృంహతేర్వృద్ధి కర్మణః'' అని నిర్వచించబడినది, నిరుక్తంలో ''బృహతీ పరిబర్హణాత్ '' అని మొదటి యర్థము వృద్ధి యగుట వలన అవి, రెండవది అలంకరించుట వలన 'బృహతి' యని బృహతికి వ్యుత్పత్తులు.

బృహత్యాః సామాన్య లక్షణమాహ—

బృహతీ జాగతస్త్రయశ్చ గాయత్రాః॥ (5-26)(3-౨౬)

ఏకో జాగతః పాదః త్రయశ్చ గాయత్రాః, తదా 'బృహతీ' నామ ఛన్దో భవతి । యథా-

మత్స్వా సుశిప్ర హరివస్తదీమహే (1) త్వే ఆ భూషన్తి వేధసః (2)।

తవ శ్రవాంస్యుపమాన్యు, (3) క్థ్యా సుతేష్విన్ద్ర గిర్వణః (4)॥

ఋగ్వేదే అ6-అ7-వ3-మం2 : మం 8 సూ 99 మం 2

ఒక జగతీ పాదము మూడు గాయత్రి పాదములు కలిసి (12+24=36) అక్షరములలో బృహతి (అర్చబృహతి) అగుచున్నది, ఇది సామాన్యలక్షణము. - బృహతిలో భేదములు ఇక ప్రదర్శింపబడును.

బృహతీభేదంపథ్యాబృహతీలక్షణమాహ।———

పథ్యాపూర్వశ్చేత్తృతీయః ॥5-27(3-౨౭)

''బృహతీ'' ఇత్యనువర్తతే । పూర్వః పాదో జాగతో యది తృతీయో భవతి, అన్యే గాయత్రాః తదాసౌ బృహతీ ''పథ్యా'' నామ ఛన్దో భవతి॥ యథా-

మావిదన్యద్విశంసత (1) సఖాయో మా రిషణ్యత(2)।

ఇన్ద్రమిత్స్తోతా వృషణం సచా సుతే (3) ముహురుక్థా చ శంసత (4) ॥

ఋగ్వేదే అ5-అ-7వ10 మం1 : మండ 8, సూ1, మం1

పూర్వోక్తమైన జాగతపాదము (12 అక్షరములు) తృతీయ పాదముగానుండి 1,2,4 పాదములు గాయత్రములైన ''పథ్యాబృహతీ ఛందస్సు'' అందురు. 8+8+12+8=36.

బృహతీ భేదం న్యఙ్కుసారిణీమాహ-

న్యఙ్కుసారిణీ ద్వితీయః ॥ 5-28(3-౨౮)

''పూర్వశ్చేద్'' ఇత్యనువర్తతే, పూర్వశ్చే జ్జాగతః పాదో ద్వితీయో భవతి, శేషాశ్చ గాయత్రాః, తదా ''న్యఙ్కుసారిణీ'' నామ్నీ బృహతీ భవతి యథా -

మత్స్యపాయి తే మహః (1) పాత్రస్యేవ హరివో మత్సరో మదః (2)।

వృషాతే వృష్ణ ఇన్దు (3) ర్వాజీ సహస్రసాతమః (4)॥

ఋగ్వేదే - అ2-అ-4,వ18 మం : మ1 సూ175 మ1

ఇచ్చట 'మత్సియ' 'వృషణ' ఇతి పూర్వా విరాట్స్యాద్వా న దోషః అవి పం. కేదార నాథ్ . మొదట చెప్పబడినట్లు రెండవది జాగతపాదము మిగిలిన, మూడును గాయత్రములైనచో ''న్యఙ్కు సారిణీ బృహతీ'' అని పేరు 8+12+8+8=36. ముందు న్యంకుసారిణికి నామాన్తరములు (రెండు) చెప్పుచున్నాడు,

న్యఙ్కుసారిణ్యా నామాన్తరే ఆహ ——

స్కన్ధోగ్రీవీ క్రౌష్టుకేః॥ (5-29)(3-౨౯)

ఇయమేవ ''న్య ఙ్కుసారిణీ'' క్రోష్టుకేరాచార్యస్య మతేన ''స్కన్ధోగ్రీవీ' నామ ఛందోభవతి।
ఆచార్యగ్రహణం పూజార్థమ్ ।

క్రోష్టుక్యాచార్యుడు స్కంధోగ్రీవీ యని యీ న్యఙ్కుసారిణినే వ్యవహరించెను.
ఆచార్యుడనుట గౌరవార్థము.

ఉరోబృహతీ యాస్కస్య (5-30)॥ (3-30)

ఇయమేవ న్య ఙ్కుసారిణీ' యాస్కాచార్యస్య మతేన ' ఉరోబృహతీ' నామ్నీ భవతి

ఇదే ''న్యఙ్కుసారిణి''ని యాస్కాచార్యుడు '' ఉరోబృహతి'' యని తాను వ్యవహరించెను.

క్రోష్టుకి, యాస్కుడు అను వారు పింగళుని పూర్వవర్తులు గాని సమకాలీనులు గాని కావచ్చును. భట్ట హలాయుధుడు ఈ ఇరువురిని ఆచార్య శబ్దముతో గౌరవించినాడు. దీనిని బట్టిచూడగా క్రోష్టుకి, యాస్కుడు చెప్పిన వానికి, పింగళుడు ప్రవర్తింప చేసిన ఛందశ్శాస్త్రముతో విభేదములు లేవు. ఇంతవరకు వారి మతభేదము ఈ ఒక్క ఛందస్సు పేరు విషయములోనే. ఉరోబృహతి, స్కంధోగ్రీవీ న్యంకుసారిణీ అనువిశేష పదములతో నీ బృహతి 8+12+8+8=36 పాదా అక్షర సంఖ్యలు గలది.

బృహతీభేదముపరిష్టాద్బృహతీమాహ —

మఱొక బృహతి లక్షణము ఉపరిష్టాద్బృహతియని,

ఉపరిష్టాద్బృహత్యన్తే॥ 5-31 (3-30)

తదా 'ఉపరిష్టాద్బృహతీ' నామ భవతి । యదా జాగతః పాదోఽన్తే భవతి,
తదా''ఉపరిష్టాద్బృహతీ నామ భవతి। యథా-

న తమంహో న దురితం (1) దేవా సో అష్టమర్త్యమ్ (2)।

సజోషసో యమర్యమా (3) మిత్రో నయన్తి వరుణో అతిద్విషః (4)॥

''మర్తియం'' ఇతి పాదపూర్తిః॥ ఋగ్వేదే అ-8,అ.7-వ 13 మం1: మం10, సూ 126, మం.1.

ఏ ఛందస్సు యొక్క మొదటి మూడు పాదములు ఎనిమిది అక్షరములు గాయత్రములుగను నాల్గవది యగు అంతిమ పాదము, 12 అక్షరముల జాగతముగను

ఉండునో 8+8+8+12=36 దానిని ''ఉపరిష్టాద్బృహతీ'' యందురు.

మరొక ''బృహతీ'' విశేషము చెప్పబోవుచున్నాడు.

బృహతీ విశేషః పురస్తాద్బృహతీ లక్షణమాహ —

పురస్తాద్బృహతీ పురః॥ (5-32) (౩-౩౨)

స ఏవ జాగతః పాదః పూర్వశ్చేద్ భవతి, శేషాశ్చ గాయత్రాః, తదా '' పురస్తాద్బృహతీ'' నామ భవతి। యథా -

మహో యుస్పతిః శవసో అసామ్యా(1) మహో నృమ్ణస్య తూతుజిః(2)।

భర్తా వజ్రస్య ధృష్ణోః (3) పితాపుత్రమివ ప్రియమ్ (4)॥

ఋగ్వేదే అ7,అ7,వ6, మం3 : మం 10, సూ 22 మం 3

''బృహతీ జాగతస్త్రయశ్చ గాయత్రాః పిం సూ 5-26 (౩-౨౬)ఇత్యనేనైవ గతార్థమేతత్। సంజ్ఞా విశేష ప్రదర్శనార్థం పునరుచ్యతే। ఏ ఛందస్సు మొదటి పాదము 12 అక్షరాత్మకు జాగతమును, మిగిలిన మూడున్నూ గాయత్ర పాదములో అది ''పురస్తాద్బృహతీ''. ఇది ఈ పరిచ్ఛేదంలోని 26 సూత్రంలో చెప్పినదే. విశేష నామకరణం చేయుటకు మరల చెప్పెను.

''అసామియా'' అని మొదటి పాదం పాద పూరణము.

నవాక్షరచతుష్పాద్బృహతీ విశేషమాహ—

క్వచిన్నవకాశ్చత్వారః (5-33)(౩-౩౩)

క్వచిద్వేదే నవాక్షరాశ్చత్వారః పాదా దృశ్యన్తే, సాఽపి బృహత్యేవ। యథా—

చక్షుషో హేతే మనసో హేతే(1) వాచో హేతే బ్రహ్మణో హేతే (2)।

యో మాఽఘాయురభిదాసతి(3) తమగ్నే మేన్యా మేనిం కృణు(4)॥

కృష్ణయజుర్వేదే, తై.బ్రా. అష్టకం2, ప్రపా4 అనువాకం 2 మంత్రం 1 లక్షణం 9+9+9+9=36 కాని ప్రథమపాదములో ఏకాక్షరాధిక్యము గలదు. ఇది బృహతీయే. దీనిని చతుష్పాద్ భురిగ్బృహతీ యనవలెను.

అన్యవిధాం బృహతీమాహ -

వైరాజౌ గాయత్రౌ చ॥ (5-34)(3-38)

యత్రవైరాజౌ పాదౌ పూర్వౌ దశాక్షరౌ భవతః, తతో గాయత్రౌచ, సాపి బృహతీ। యథా-

క్షాంస్తోస్మితాం హిరణ్య ప్రాకారా(1) మార్ద్రాం జ్వలన్తీం తృప్తాం తర్పయన్తీమ్ (2)
పద్మేస్థితాం పద్మవర్ణాం (3) తామిహోపహ్వయే శ్రియమ్ (4)॥

ఋగ్వేదే - అ4-అ4-వరి. మం4. కృష్ణయజుర్వేదే శ్రీసూక్తే పఠ్యతే। రెండు పూర్వపాదములు దశాక్షరాత్మకములైన విరాట్ పాదములు తరువాతి పాదములు రెండును గాయత్రములు గను గలిగిన ఛందస్సును గూడ బృహతీ యందురు. లక్షణము 10+10+8+8=36.

పై ఉదా : రెండవ పాదంలో 11 అక్షరాలు గలవు. ఏకాక్షరాధిక్యం వలన ''భురిగ్బృహతీ'' యనవలెను.

బృహతీవిశేషమహాబృహతీమాహ —

త్రిభిర్జాగతైర్మహాబృహతీ॥ (5-35) (3-39)

త్రిభిర్జాగతైః పాదైశ్ఛన్దో 'మహాబృహతీ' నామ। యథా- (12, 12, 12)
అజీజనో అమృత మర్త్యేష్వాం (1) ఋతస్య ధర్మన్నమృతస్య చారుణః (2)।
సదాసరో వాజమచ్ఛా స నిష్యదత్ (3)॥

ఋగ్వేదే అ7,అ5, వ22, మం4 : మండలం 9. సూ 110 మం4.

హలాయుధ భట్టు ఇచ్చిన యీ ఉదాహరణ ప్రథమ పాదంలో రెండు అక్షరములు తక్కువగుచున్నవి. 12కి బదులు 10 యే గలవు. అందుచేత నేను మఱొక ఋక్కును ఉదహరించుచున్నాను.

అధ యద్ది మే పవమాన రోదసీ(1) ఇమా చ విశ్వా భువనాభి మజ్మనా (2)।
యూథే న నిః ష్ఠా వృషభో వి తిష్ఠసే (3)॥

ఋగ్వేదే అ.7,అ5 వ 23 మ 9 : మం 9 సూ 110 మం9

దీనికి 12+12+12=36 సరిపోవుచున్నవి.

మహాబృహత్యా నామాన్తరమాహ —

సతోబృహతీ తాణ్డినః ॥ (5-36) (3-36)

ఇయమేవ మహాబృహతీ తాణ్డిన ఆచార్యస్య మతేన ''సతోబృహతీ'' నామ భవతి॥

ఆచార్య తాణ్డీముని ఈ మహాబృహతిని ''సతో బృహతీ'' అని వ్యవహరించినాడు.

ఋ. సర్వానుక్రమణిలో తొమ్మిది విధముల బృహతీలు చెప్పబడినవి.

ఇతి బృహత్యధికారః । ఇంతవరకు బృహతీ అధికారము.

అథ పఙ్క్త్యధికారః॥

పఙ్క్త్యధికారం నిరూపయతి —

పఙ్క్తిర్జాగతౌ గాయత్రౌ చ ॥ (5-37) (3-38)

యదా ద్వౌ పాదౌ జాగతౌ భవతస్తతో గాయత్రౌ చ, తదా పఙ్క్తిః నామ ఛందః ॥ ఏ ఛందస్సునకు రెండు ద్వాదశాక్షర జాగత పాదములు రెండు అష్టాక్షరగాయత్ర పాదములు ఉండునో ఆ ఛందస్సునకు పఙ్క్తియని పేరు 12+12+8+8=40.

'పంక్తి' పద నిర్వచనము దైవతబ్రాహ్మణంలో ఇలా వున్నది. ''పఙ్క్తిః పచనీ పఞ్చపదా'' నిరుక్తంలోనూ, ఋక్ప్రాతి శాఖ్యంలోను పఙ్క్తిః పఞ్చపదా, పఞ్చమం పఙ్క్తిః పఞ్చపదా వీనియందు పంచపాదత్వము, అష్టాక్షరత్వము సామాన్య లక్షణము 8+8+8+8+8=40 ఇది 5-48 సూత్రములో ముందు వచ్చును.

పంక్తి భేదం సతః పఙ్క్తిం లక్షయతి —

పూర్వౌ చేదయుజౌ, సతఃపఙ్క్తిః (5-38) ॥ (3-39)

యత్రపూర్వోద్దిష్టౌ పాదావయుజౌ భవతః ప్రథమ తృతీయౌ పాదౌ జాగతావిత్యర్థః, ద్వితీయ చతుర్థౌ చ గాయత్రౌ తచ్ఛన్దః ''సతఃపఙ్క్తిః'' నామ భవతి । యథా -

అగ్నిహ్ తుర్వ శం యదుం పరావత (1) ఉగ్రాదేవం హవామహే (2)।

అగ్నిర్నయన్న వవాస్త్వం బృహద్రథం (3) తుర్వీతిం దస్యవే సహః (4) ॥

ఋగ్వేదే అ1 అ3, వ11 మ3. మం 1 సూ 36 మం18

12+8+12+8. ఏ ఛందస్సు ప్రథమ తృతీయ పాదములు ద్వాదశాక్షర జాగతములు, ద్వితీయ చతుర్థములు ఎనిమిది అక్షరముల గాయత్రములుగా నుండునో అది ''సతఃపఙ్క్తి'' యనబడు పఙ్క్తి ఛందస్సు.

విపరీతసతః పఙ్క్తిమాహ । —

విపరీతౌ చ॥5-39 (3-3౯)

యదా తావేవ పాదౌ విపరీతౌ భవతః తదాపి సతః పఙ్క్తిరేవ । అయమర్థః - ప్రథమ తృతీయౌ పాదౌ గాయత్రౌ, ద్వితీయ చతుర్థౌ చ జాగతౌ, తదాపి సతః పఙ్క్తిరేవ భవతి । యథా -

య ఋష్వః శ్రావయత్సఖా (1) విశ్వేత్సవేద జనిమా పురుష్టుతః (2)।

తం విశ్వే మానుషా యుగే (3) ఇన్ద్రంహవన్తే తవిషం యతస్రుచః ॥

ఋ.సం. అ6-అ4,వ3-2; మం8- సూ 46-12.

పఙ్క్తిఛందస్సు 40 అక్షరములు - ప్రథమ తృతీయ పాదములు అష్టాక్షరాత్మకగాయత్రములు, ద్వితీయచతుర్థ పాదములు ద్వాదశాక్షరాత్మక జాగతములుగా ఉన్నను ''సతఃపఙ్క్తి అనియే పేరు. ఇది 5-38 కి విపరీతముగా నున్నది.

ప్రస్తారపఙ్క్తిమాహ —

ప్రస్తారపఙ్క్తిః పురతః ॥ (5-40) (3-४౦)

యదా జాగతఃపాదౌ పూర్వౌ భవతః గాయత్రౌ పరతః తదా ప్రస్తారపఙ్క్తిర్నామ ।

యథా-

భద్రమిద్భద్రా కృణవత్సరస్వత్య (1) కవారీ చేతతి వాజినీవతీ(2)।

గృణానా జమదగ్ని వత్(3) స్తువానా చ వసిష్ఠవత్ (4)॥

ఋ.సం.అ5-అ6-వ20-3; మం7 సూ 96-3

రెండు జాగత పాదములు పూర్వ మందుండి, రెండు గాయత్రములు తరువాత వచ్చినవి ''ప్రస్తారపఙ్క్తి''కి. ఇది పఙ్క్తిర్జాగతౌ గాయత్రౌ చ (5-37) ఇత్యనేన గతార్థమిదం సంజ్ఞావిశేషజ్ఞాపనార్థం పునరుచ్యతే. ఇది 5-37 సూత్రములో చెప్పబడిన విషయమే, విశేష సూచనయే ఇది. లక్షణము. 12+12+8+8.

ఆస్తార పఙ్క్తిలక్షణమాహ—

ఆస్తారపఙ్క్తిః పరతః। (6-41) (3-४०)

యదా జాగతౌ పాదౌ పరౌ భవతః, గాయత్రౌచ పూర్వౌ తదా ''ఆస్తార పఙ్క్తిః నామ। యథా-

'భద్రం నో అపి వాతయ (1) మనో దక్షముత క్రతుమ్ (2)।
అధాతే సఖ్యే అన్ధసో వి వో మదే (3) రణన్ గావో న యవసే వివక్షసే (4)॥
(8+8+12+12)

ఋగ్వేదే, అ7,అ7, వ11, మం1; మం 10 సూ 25, మం1, ఇచ్చట రెండు గాయత్రములు పూర్వమున్నవి. తరువాత రెండు జాగతములు వచ్చెను. ఇదియే ''ఆస్తారపంక్తి'' ఛందస్సు. 6-40,6-41 సూత్రములు, మూలపాఠములో పౌర్వాపర్యముల వ్యత్యాసము గలిగి యుండుట గమనార్హము. నేను హలాయుధభాష్యాను సారి క్రమము ననుసరించితిని.

విష్టారపఙ్క్తిమాహ —

విష్టారపఙ్క్తిరన్తః॥ 6-42.(3-४२)

యదా జాగతౌ పాదౌ మధ్యే భవతః, ఆద్యన్తయోశ్చ గాయత్రౌ తదా ''విష్టారపఙ్క్తిః నామ।

యథా -

అగ్నే తవ శ్రవో వయో(1) మహి భ్రాజన్తే అర్చయో విభావసో(2)।

బృహద్భానో శవసా వాజముక్థ్యం౩(3) దధాసి దాశుషే కవే (4) ॥

ఋగ్వేదే - అ8,అ7, వ28 మం1; మం 10,సూ140, మం1.

8+12+12+8

ఏ ఛందస్సు ప్రథమ, చతుర్థ పాదములు అష్టాక్షరాత్మక గాయత్రములు, ద్వితీయ తృతీయ పాదములు ద్వాదశాక్షరాత్మక జాగతములో అది ''విష్టారపఙ్క్తి''యన బడును. ''విస్తార'' అనునదే విష్టార యని యనబడుచున్నది.

సంస్తారపఙ్క్తి మాహ -

సంస్తారపఙ్క్తిర్బహిః ॥ (6-43)॥ (3-४3)

యదా తావేవ జాగతౌ పాదౌ బహిర్భవతః మధ్యే చ గాయత్రౌ ''సంస్తారపఙ్క్తిః'' నామ ఛందః॥ యథా-

పితుర్భృతో న తన్తుమిత్సుదానవః (1) ప్రతి దధ్మో యజామసి (2) ।

ఉషా అప స్వసుస్తమః (3) సంవర్తయతి వర్తనిం సుజాతతా (4)॥

ఋ.సం. అ8,అ8, వ 30 మం3/4;మం10సూ 172 మం3&4

12+8+8+12

ఏ ఛందస్సు ప్రథమ చతుర్థ పాదములు 12 అక్షరాత్మక జాగతములు, మధ్యస్థ ద్వితీయ తృతీయ పాదములు గాయత్రములో అది ''సంస్తారపంక్తి'' ఛందస్సు.

అక్షరపఙ్క్తిలక్షణమాహ —

అక్షరపఙ్క్తిః పఞ్చకాశ్చత్వారః ॥ (6-44) (3-४४)

పఞ్చాక్షరైశ్చతుర్భి : పాదై : ''అక్షరపఙ్క్తిః'' నామ ఛందః॥ నను చత్వా శదక్షరా పఙ్క్తిశ్ఛందః, తత్కథం ''పఞ్చకాశ్చత్వారః'' ఇత్యుచ్యతే? తత్రోత్తరమ్- ''ద్వావప్యల్పశః'' 6-45, ఇత్యస్మాత్ సింహావలోకితన్యాయేనా౽ల్పగ్రహణమనువర్తతే. తేన పఙ్క్తిరల్పత్వం విశేషాత్ప్రతిపాదితం భవతి । యథా-

పశ్వా న తాయుం (1) గుహా చతన్తం (2)।

నమో యుఞ్జానం(3) నమో వహన్తమ్(4) ॥

ఋగ్వేదే అ1,అ5,వ9, మం-1;మం.1- సూ65, మం1

అక్షరపంక్తికి - 5+5+5+5=20 అక్షరములు. అయిదక్షరములవి నాలుగు పాదములు గల ఛందస్సు ఋక్కు"అక్షర పంక్తి" యనబడును. నిజమే, 40 అక్షరములు గలది పంక్తియని చెప్పబడినది. మరి "పఞ్చకాశ్చత్వారః" అని ఎట్లు చెప్పబడుచున్నది? రా బోవు 6-45 సూ. నుండి సింహావలోకనన్యాయమున అల్పాక్షరగ్రహణము అనువర్తించును. అందు పంక్తి యొక్క అల్పత్వము విశేషముగ ప్రతిపాదింపబడినది.

అల్పశః పంక్తిమాహ —

ద్వావప్యల్పశః॥ 6-45(3-४३)

పఞ్చగ్రహణమనువర్తతే । పఞ్చాక్షరాభ్యాం పాదాభ్యామల్పశః పఙ్క్తిర్నామ ఛన్దో భవతి, క్వచిదేవ వేదే, న సర్వత్ర ॥ యథా-

పదో విశ్వాయుః (1) శర్మప్రథాః (2)॥

కృష్ణ యజు.తై. ఆరణ్య4ప్ర 11అను11మం. అల్పశఃపంక్తికి, 5+5=10

ఏ ఛందస్సు ప్రతి ఒక్క పాదానికి ఐదు ఐదు అక్షరములు ఉండి, 2 పాదములు, మాత్రమే ఉన్న ఋక్కు లక్షణము "అల్పశః పఙ్క్తి" అను ఛందస్సు, వేదములో ఎక్కడో కొన్నిచోట్ల ప్రత్యేకవైశిష్ట్యము అనదగి వాడబడినది. సర్వత్రలభింపదు.

పదపఙ్క్తి లక్షణమాహ —

పదపఙ్క్తిః పఞ్చ॥(6-46) (3-४६)

"పఞ్చకాః" ఇత్యనువర్తతే। యదా పఞ్చాక్షరాః పఞ్చ పాదాభవన్తి, తదా, "పదపఙ్క్తిః" నామఛందః। యథా -

ఘృతం న పూతం (1)తనూరరేపాః (2) శుచి హిరణ్యమ్ (3) ।
తత్తే రుక్మో న(4) రోచత స్వధావః (5) ॥

ఋగ్వేదే అ3-అ-5వ10. మం6 మం4,సూ10 మం6.

'పంచకాః' అనునది అనువర్తించును. అనగా పంచాక్షరములు గల పాదములు. ఇట్టివి

ఐదు పాదములు గలదానిని ''పదపంక్తి'' యందురు. పదపంక్తికి - 5+5+5+5+5=25 అక్షరములు.

ప్రకారాన్తరేణ పదపఙ్క్తిలక్షణమాహ—

చతుష్కషట్కౌ త్రయశ్చ॥ (6-47) (3-४८)

చకారః, 'పఞ్చాకాః' ఇత్యనుకర్షణార్థః। యదా ప్రథమశ్చతురక్షరః పాదః, ద్వితీయః షడక్షరః; తతస్త్రయః పఞ్చాక్షరాస్తదా పఞ్చపదా పదపఙ్క్తిరేవ। యథా-

అధా హ్యగ్నే (1) క్రతోర్భద్రస్య(2) దక్షస్య సాధోః (3)।
రథీర్ ఋతస్య (4) బృహతో బభూథ(5) ॥

ఋగ్వేదే - అ.3,అ-5-వ10- మం2; మం 4 సూ 10-మం2

ఏ ఛందస్సునకు మొదటి పాదము నాలుగక్షరములు రెండవది ఆఱక్షరములు, తరువాతి మూడు పాదములున్నూ పంచాక్షరములుగా నున్నవో, అది పదపంక్తియే అని తెలియవలెను. ఈ ఉదాహరణం 5వ పాదంలో 5కి బదులు 6 అక్షరములు గలవు. భురిగ్ అని చెప్పుట తగును, కాని రెండవ పాదములో 6-అక్షరములు లేవు. అయిదే గలవు. చిన్త్యము. ఇచ్చట పాదక్రమము భట్ట హలాయుధుడు చూపిన విధముగా లేదు. మొత్తానికి 4 అక్షరములదొకటి ఆఱక్షరముల దొకటి మిగిలినవి పంచాక్షరములు. ''ద్వౌవా పాదౌ చతుష్కశ్చ షట్కశ్చైక త్రిపఞ్చకాః॥'' అని ఋక్ప్రాతిశాఖ్యం వాక్యంతో పాదక్రమమును సరిపెట్టుకోవచ్చును. ఋగ్వేద మన్త్రమే గదా!

పథ్యాపఙ్క్తిలక్షణమాహ -

పథ్యా పఞ్చభిర్గాయత్రైః॥ 6-48(3-४౦)

పఞ్చభిరష్టాక్షరైః పాదైః ''పథ్యా''నామ పఙ్క్తిర్భవతి। అస్యోదాహరణమ్ -

యో అర్యో మర్త భోజనం(1) పరాదదాతి దాశుషే (2)।
ఇన్ద్రో అస్మభ్యం శిక్షతు (3) విభజా భూరి తే వసు (4) భక్షీయ తవ రాధసః॥ (5)

ఋగ్వేదే. అ1,అ6,వ2 మం1; మం1 సూ81 మం6

ఏ ఛందస్సు యొక్క ప్రతిపాదములోను 8-8 అక్షరములుండునో అట్టివి 5 పాదములు గలిగియుండునో. ఆ ఋక్కు ''పథ్యాపఙ్క్తి'' ఛందస్సు, 8+8+8+8+8=40.

పూర్వార్ధమునందు రెండుపాదములు ఉత్తరార్ధంలో 3 కనుపించుచున్నవి. దీనికి విపరీతముగా గూడా నప్పుటప్పుట ఉండుట చేత దీని అర్ధర్చలకు పాదనియమము లేదు. ఉదా: నకిర్దేవా మినీమసి(1) నకిరా యోపయామసి (2) మన్త్ర శ్రుత్యం చరామసి(3)। పక్షేభిరపి కక్షేభి (4) రత్రా సంరభామహే (5) ॥

ఋగ్వేదే - అ8-అ7-వ22-మం7; (మం10 సూ. 134 మం7)

పఞ్చాక్షరాది పఞ్చపాద పఙ్క్తి లక్షణముక్త్వా సంప్రతి షట్పాదాం జాగతీ పఙ్క్తిమాహ--

జగతీ షడ్భిః ॥ 6-49 (3-४८)

''గాయత్రైః'' ఇత్యనువర్తతే గాయత్రైః షడ్భిఃపాదైః ''జగతీ'' నామ పఙ్క్తిచ్ఛందో భవతి। యథా -

మహో మహతామసి (1) వరుణ మిత్ర దాశుషే (2)। యమాదిత్యా అభి ద్రుహో (3)రక్షథా నేమఘం నశ (4)దనే హసో వ ఊతయః(5)సుఊతయో వ ఊతయః(6)॥

ఋగ్వేదే - అ.6,అ4,వ7, మం1,మం8, సూ 47, మం1,

ఏ ఛందస్సులో 8 అక్షరములవి 6 పాదములుండునో అది ''జగతీపంక్తి'' ఛందస్సగుచున్నది.

ఇతి పఙ్క్త్యధికారః ॥ పంక్త్యధికార సమాప్తి.

అథ త్రిష్టుబ్జగత్యధికారః॥

త్రిష్టుబ్జ్యోతిష్మతీలక్షణమాహ—

ఏకేన త్రిష్టుబ్జ్యోతిష్మతీ॥ 6-50 (3-५०)

త్రిష్టుభః ప్రస్తుతత్వా త్ప్రత్యాసత్తేశ్చ తస్యా ఏవ సంబంధః। ఏకేన త్రైష్టుభేన పాదేనాధికారాత్ చతుర్భిర్గాయత్రైః పఞ్చ పాత్ ''త్రిష్టుబ్జ్యో తిష్మతీ'' నామ ఛందో భవతి । త్రైష్టుభేన సహ

''పఞ్చ భిర్గాయత్రైః'' (6-48) ఇత్యుక్తే చత్వార ఏవ గాయత్రాః పాదాలభ్యన్తే । యథా — "ఉపాధ్యాయేన సహ పఞ్చశిష్యా ఆగతా'' ఇత్యుక్తే ఉపాధ్యాయ పఞ్చమాః ప్రతీయన్తే॥

ఒక ఏకాదశాక్షరాత్మక త్రిష్టుప్ పాదమును, నాలుగు గాయత్రపాదములు (ఎనిమిది అక్షరములవే), చేరిన పంచపాత్ ఛందస్సు త్రిష్టుబ్జ్యోతిష్మతీ యను ఛందస్సగుచున్నది. త్రైష్టు భేన సహ పఞ్చభిర్గాయత్రైః ॥ అని 6-48 సూ. లో అనుట చేత ఇచ్చట నాలుగే గాయత్ర పాదములు సిద్ధించును. ఉపాధ్యాయుడితో సహ అయిదుగురు శిష్యులు వచ్చిరి. అనగా శిష్యులు నలుగురే ఉపాధ్యాయుని అయిదవ వ్యక్తిగా నుంచుకొని శిష్యులు వచ్చిరి. అని యర్థము గావున-

త్రిష్టుబ్జ్యోతిష్మతికి సాధారణలక్షణము 11+4x8=43. ఇది త్రిష్టుప్పు గానే చలామణి యగును (త్రిష్టుప్పు 44 గద).

జగతీజ్యోతిష్మతీలక్షణమాహ—

తథా జగతీ॥ (6-51) (3-౫౧)

ఏకేన జాగతేన పాదేన చతుర్భిర్గాయత్రైః పాదైః పఞ్చపాజ్జగతీ ''జ్యోతిష్మతీ'' నామ ఛందో భవతి। 12+4x8 =44

(అసలు జగతికి 48 గద)

అదే విధముగా ఏ ఛందస్సుకి ద్వాదశాక్షర, జాగతపాదమొకటియును, అష్టాక్షరగాయత్ర పాదములు నాలుగున్నూ ఉండునో అది ''జ్యోతిష్మతీ (నామక) - జగతీ'' ఛందస్సు

12+4x8=44. ఇది ''జగతీ జ్యోతిష్మతీ'' కి సాధారణలక్షణము.

పురస్తాజ్జ్యోతిషమాహ —

పురస్తాజ్జ్యోతిః ప్రథమేన ॥ 6-52(3-౫౨)

ప్రథమేన త్రైష్టుభేన పాదేన, శేషైశ్చ గాయత్రైః పాదైః ''పురస్తా జ్జ్యోతిః'' నామ త్రిష్టుబ్భవతి। యథా -

క్షుధీన్తో అహ్నాయో దేవ సవితః (1) ప చ స్తుషే మఘోనామ్ (2)।

ప్రహో ప్ర ఇంద్రో వహ్నిభి (3)ర్వృషాం చర్షణీ నాం(4)

ఛత్రం రశ్మిం నయోయువే(5) ॥

ఋ॥అ8 అ4వ27 మం4 : మం 10 సూ93 మం9

(అస్యాం ద్వితీయ చతుర్థ పాదయోః వ్యూహేన అక్షరపూర్తిః) పూర్వేణైవ గతార్థ త్వాద్విశేషసంజ్ఞాపనార్థమిదమ్ । ''తథా జగతీ'' ఇత్యనువర్తనీయమ్ । తేనాద్యేన జాగతేన పాదేన చతుర్భిశ్చ గాయత్రైః ''పురస్తా జ్జ్యోతిర్నామ జగతీ భవతి। యథా -

నమోవాకే ప్రస్థితే అధ్వరే నరా (1) వివక్షణస్య పీతయే(2)।

ఆయాతమశ్వినా గత (3) మవస్యుర్వా మహంహువే (4)

ధత్తం రత్నాని దాశుషే (5)॥

ఋగ్వేదే అ.6-అ3-వ17-మం5 : మం8 సూ 35 మం23.

మొదటి పాదము 11అక్షరములు త్రైష్టుభపాదమునను, మిగిలినవి నాల్గును 8అక్షరములగాయత్ర పాదములు గలిగిన ఛందస్సు ''పురస్తాజ్జ్యోతి''యను త్రిష్టుప్ ఛందము. 11+8+8+8+8=43. ఇది 6-50 సూ నుండి వచ్చినది. విశేషసంజ్ఞ కొరకు ఈ సూత్రము. అదే విధముగా మొదటి పాదము 12 అక్షరముల జగతియై మిగిలిన నాలుగు పాదములును అష్టాక్షరాత్మక గాయత్రములగుచో ఛందస్సు ''పురస్తాజ్జ్యోతి నామక జగతీ ఛందస్సు'', లక్షణం. 12+8+8+8+8=44.

పురస్తా జ్జ్యోతి త్రిష్టుప - 11+8+8+8+8=43

పురస్తా జ్జ్యోతి ర్జగతి - 12+8+8+8+8=44

మధ్యేజ్యోతిస్త్రిష్టుబ్జగత్యోర్లక్షణమాహ——

మధ్యేజ్యోతిర్మధ్యేచేవ॥ 6-53(3-33)

యదా మధ్యమస్త్రైష్టుభః పాదో భవతి, ఉభయతశ్చ ద్వౌ ద్వౌ గాయత్రౌ తదా ''మధ్యే జ్యోతిః'' నామత్రిష్టుబ్ భవతి । మధ్యేజ్యోతిరిత్యులుక్సమాసః। యథా-

బృహద్భిరగ్నే అర్చిభిః (1) శుక్రేణ దేవ శోచిషా(2)।
భరద్వాజే సమిధానో యవిష్ఠ్య (3)
రేవన్నః శుక్రదీదిహి (4) ద్యుమత్పావక దీదిహి (5)॥

ఋగ్వేదే అ.4, అ8-వ2 మం2 : మం.6 సూ48 మం2.

ఏ ఛందస్సు త్రైష్టుభపాదము మధ్యలో నుండి, ముందు రెండును వెనుక రెండును గాయత్ర పాదములుండునో అది "మధ్యేజ్యోతి త్రిష్టుప". దీని లక్షణం - 8+8+11+8+8=43.

"మధ్యే జ్యోతిః" అనునది అలుక్సమాసము. "త్రిష్టుబ్జగత్యోః" అను శబ్దము 6-53 ముందు వచ్చినది. ఇది ద్వివచనం ఇక్కడ నుండి త్రిష్టుబ్జగతీలను రెంటిని గూర్చి కలగా పులగముగా వర్ణించుట విశేషము. "తథా జగతీ" ఇత్యనువర్తనీయమ్ । తేన మధ్యమేన జాగతేన, ఏకేన జాగతేన మధ్యమేన తృతీయేనో భయతశ్చ ద్వౌ ద్వౌ గాయత్రౌ, తదా "మధ్యే జ్యోతిః" నామ జగతీ భవతి । యథా -

యస్మై నోక్తం తద్గవలాం (1) శకే యుంత దస్తు బ్రువే (2)।
విశామత్రం విశామహై మయిప్రతం। (3)
సహ వ్రతేము భూయాసం (4) బ్రహ్మణా సక్షమేమహి (5) ॥

ఋగ్వేదే అ8-అ8 వ9 పరి.మం (ఖిలమంత్రము)

ఏ ఛందస్సు మొదట రెండుపాదములు చివరి రెండు పాదములు 8 అక్షరముల గాయత్ర పాదములన్నూ మధ్యపాదము ద్వాదశాక్షరాత్మకజాగత పాదముగను ఉన్నదో అది "మధ్యేజ్యోతిః జగతీ" ఛందస్సు లక్షణం - 8+8+12+8+8 - 44.

ఉపరిష్టా జ్జ్యోతిస్త్రిష్టు బ్జగత్యోర్లక్షణ మాహ—

ఉపరిష్టా జ్జ్యోతిరన్త్యేన॥ (6-54) (౬-౫౪)

(ఇందులో గూడ త్రిష్టుప్ - జగతికి కలిపి యే చెప్పుచున్నాడు) యదా చత్వారో గాయత్రాః పాదా భవన్తి, అన్త్యే చ త్రైష్టుభః తదా "ఉపరిష్టాజ్జ్యోతిః" నామ త్రిష్టుబ్భవతి।

(ఇచ్చట 4 గాయత్ర పాదముల చివర త్రిష్టుప పాదము ఉపరిష్టాజ్జ్యోతిస్త్రిష్టుప్,

లక్షణము- 8+8+8+8+ 11=43.)యథా -

దీనికి ఉదా :-

సంవేశినీం సంయమినీం (1) గ్రహనక్షత్ర మాలినీమ్ (2)।
ప్రపన్నోఽహం శివాం రాత్రీం (3) భద్రే పారమశీమహి (4)
భద్రే పారమశీమహ్యోం నమః (5)॥

ఋ సం.అ8-అ7-వ14 మం4 (ఖిలమన్త్రము)

ఇది రాత్రి సూక్తం ప్రా॥ ఫ్రీడ్రిక్ మాక్స్‌మ్యుల్లర్ పాఠము ఇచ్చుట ఐదవ పాదములో ''మహ్యోం'', 'మహి ఓం' అని వ్యూహనము చేస్తే పాదపూర్తి జరుగును.

తథా జగతీ! ఇత్యనువర్తనీయమ్ । తేన అన్తేన జాగతేన పాదేన శేషైశ్చ గాయత్రైశ్చతుర్భిః ''ఉపరిష్టాజ్జ్యోతిః'' నామ జగతీ ఛందో భవతి। యథా -

లోకం పృణచ్ఛిద్రంపృణ (1)। అథోసీద శివా త్వమ్ (2) ।
ఇన్ద్రాగ్నీ త్వా బృహస్పతిః (3)। అస్మిన్ యోనావసీషదన్ (4) ।
తయా దేవతయాఙ్గిరస్వద్ధ్రువా సీద (5) ॥

తై. బ్రా.అష్ట 3, ప్రపా11 అను6 (పనస 33)

2వ పాదంలో ''త్వం'' ను ''తు- అం'' అని అక్షర పూర్తి చేయుమనిరి. 5వ పాదానికి 12కి బదులు 13 అక్షరములు గలవు. ఏకాక్షరాధిక్యం వల్ల ''భురిక్'' అను విశేషణము గూడా చేర్చవలయును. ఇది బ్రాహ్మణ గ్రంథములో ఋఙ్మంత్రము!

పైన చెప్పబడిన వ్యూహనము సర్వసమ్మతముగాదు.

ఏ ఛందస్సునకు నాలుగు గాయత్ర పాదముల పిదప త్రిష్టుప్ పాదము ఉండునో అది '' ఉపరిష్టా జ్జ్యోతిః త్రిష్టుప్''. లక్షణము :8+8+8+8+11=43 ఏ ఛందస్సునకు నాలుగు గాయత్ర పాదముల పిదప చివరిది ద్వాదశాక్షరజ్యోతి ఉండునో అది ''ఉపరిష్టాజ్యోతిః జగతి'' లక్షణము - 8+8+8+8+12=44.

త్రిష్టుబ్జగత్యధికారమునుగూర్చి చెప్పవలసినది-

1. ఆర్చత్రిష్టుప్‌లు ఆర్చజగతీలు గావి, గావచ్చును. ఇవి 44 అన్నా 43 అన్నా అక్షర ఛందస్సు 44 అక్షరముల త్రిష్టుప్‌కి దగ్గర.

2. అన్నింటికీ 5 పాదములు - (ఋక్కులు), ఇట్టి ఋక్కులలో ఒక పాదము మాత్రము త్రిష్టుప్‌గాని జగతిగాని యుండవచ్చును. కావున నామధేయములో త్రిష్టుప్పనిగాని జగతియనిగాని చెప్పుదుము. ఇన్ని, అంటే 4 గాయత్రి పాదములున్ననూ గాయత్రి యనుమాటయే లేదు.

3. ''జ్యోతి'' యనబడు పాదము మొదట గాని మధ్య గాని చివరగాని ఉండవచ్చును.

జ్యోతి పాదము	జ్యోతి పాదస్థానము		
	మొదట	మధ్య	చివర
త్రిష్టుప్	పురస్తాజ్జ్యోతిః త్రిష్టుప్	మధ్యేజ్యోతిః త్రిష్టుప్	ఉపరిష్టాజ్జ్యోతిః త్రిష్టుప్
జగతీ	పురస్తాజ్జ్యోతిః జగతీ	మధ్యేజ్యోతిః జగతీ	ఉపరిష్టాజ్జ్యోతిః జగతీ

ఇవి ఇంత దగ్గర సంబంధము కలిగి యుండుట వలన ఒకే ఆధికారిక సూత్రములో ప్రవేశపెట్టియున్నాడు.

ఇచ్చట 6-50, 6-51 సూత్రములలో మొదటిది త్రిష్టుబ్జ్యోతిష్మతికిని, రెండవది జగతీజ్యోతిష్మతికినీ విడి విడిగా విచ్చిన సాధారణ లక్షణములు. ఇక 6-52, 6-53, 6-54 లు త్రిష్టుప్‌లకు జగతీలకు గూడ వర్తించునట్టి పురస్తాజ్జ్యోతి మధ్యేజ్యోతి, ఉపరిష్టాజ్జ్యోతి యను విశేషణములలో 6=2x3 విధముల ఛందో భేదములు ప్రవేశపెట్టుట గమనార్హము.

ఇతి త్రిష్టుబ్జగత్యధికారః॥

ఇచ్చట త్రిష్టుబ్జగత్యధికార సమాప్తి.

గాయత్ర్యాదుల యొక్క విశేషసంజ్ఞలు ప్రవేశపెట్టబడును.

అథ గాయత్ర్యాదీనాం విశేష సంజ్ఞాధికారః।

గాయత్ర్యాది ఛందసాం శంకుమతీ సంజ్ఞకం భేదమాహ—

ఏకస్మిన్ పఞ్చకే ఛందః శఙ్కుమతీ॥ (6-55) (3-३३)

యద్యేకః పఞ్చాక్షరః పాదో భవతి, త్రయశ్చ షడక్షరాః తదా "శఙ్కుమతీ" నామగాయత్రీ। యథా-

తిస్రో దేవీర్బర్హి (1) రేదగం సదన్త్విడా (2)సరస్వతీ (30) భారతీ (3)।
మహీ గృణానా (4)॥

కృ. యు. తై. సం. కాం4 ప్ర1 అను8 పనస 30/31 () : 3వ పాదము మధ్యలో (30) వద్ద పనసను త్రుంచుచున్నారు. ఋక్కు (3)వ పాదంలో 3 అక్షరములును (4)వ పాదమున్నూ 31వ పనసలో నున్నట్లు గమనించుడు. పెక్కు యజుస్సులు, ఋక్కులు పంచాశత్తు సంప్రదాయం వల్ల వికరణము నొందినవి.

ఒక పంచాక్షర పాదము మూడుషడక్షరపాదములు గలవు. (5,6,6,6.) ఇది "శంకుమతీ గాయత్రి" 23 అక్షరములే యున్నవి. ఈ ఋక్కు చతుష్పదాగాయత్రి.

ఛందోగ్రహణే ప్రకృతే పునశ్ఛందోగ్రహణం ఛందోమాత్ర ప్రతిపత్త్యర్థమ్। తేన సర్వేషు ఛన్దస్సు పఞ్చాక్షరైకపాదలక్షితాశఙ్కుమతీ భవతి। ఇతరథా హ్యనన్తరమేవ సమ్ప్రత్యయః స్యాత్।

ఇచ్చట "ఛన్దః" అను (పి. సూ. 3-01) అధికారం ఉండనే ఉన్నది. అయినను ఈ సూత్రంలో "ఛన్దః" శబ్దము సామాన్య ఛన్దగ్రహణమును సూచించుటకొఱకు చేర్చబడినది.(ఒక ముద్రితవ్యాఖ్యలో ఈ వ్యాప్తి త్రిష్టుబ్జగతీలకే అని చెప్పబడినది. ఆ హిందీవ్యాఖ్య తప్పు) అందుచేత సమస్త ఋగాత్మక ఛందములందు పంచాక్షరాత్మకమగు ఒక్క పాదము చేరినచో (ఒక్క పాదము మాత్రమే సుమా! " ఏకస్మిన్ పంచకే అంటే ఇదే అర్థము. యాదవ ప్రకాశాచార్యులు చెప్పారు.) శంకుమతీ ఛందము ప్రాప్తించును." "ఇతరథా" అను వాక్యముచే వ్యాఖ్యానించలేదు. ఇచ్చట మనము "శంకుమతీ" యున్నవెంటనే ఏ ఛందస్సు శంకుమతి యగుచున్నదో దానిపేరు చెప్పుట యుచితము. ఉదా : శంకుమతీ గాయత్రి, శంకుమతీ ఉష్ణిక్, శంకుమతీ జగతీ, ఛందోనామము అక్షర సంఖ్యవలననే గ్రాహ్యము. హలాయుధవృత్తిలో చెప్పని విషయము పంచాక్షరపాదము

మొదటిదిగాని చివరిదిగ గాని అయి ఉండి తీరవలెను. లేనిచో శంకువు రూపమెట్లు? ముందు కకుద్మతీ, ఈ శంకుమతీ గూడ విశేషపాదము, స్థాన వివక్షతలేకయే చెప్పబడినవి. శంకుమతి సార్థకనామము గాదు. ''యవ మధ్యా పిపీలికా మధ్యా''లు మాత్రము సార్థకనామములు.

సర్వచ్ఛందసాం కకుమ్మ(ద్మ)తీతి విశేష సంజ్ఞామాహ—

షట్కే కకుమ్మ(ద్మ)తీ॥ 6-56 (3-౫౬)

ఏకస్మిన్ షడక్షరే పాదే, అన్యేషు యథా లక్షణ ముపాత్తేషు ఛందోమాత్రం కకుమ్మతీ (కకుద్మతీ) నామ భవతి॥ ఒక్క ఆఱక్షరముల పాదములో పూర్వోక్త సమస్త ఛందస్సులుగూడ కకుమ్మతీ ఛందస్సులగును. అనగా ఇది ఛందోనామమునకు విశేషణముగా చేరును.

త్రిపాదణిష్ఠమధ్యా పిపీలికామధ్యా ॥6-57(3-౫౭)

''పిపీలికామధ్యా'' అని దీనికి చీమ నడుము ఉపమానము (నిరుక్తము).

యదాద్యన్తౌ పాదౌ బహ్వక్షరౌ మధ్యమోఽల్పతరాఽక్షరః, తదాఽణిష్ఠమధ్యా సతీ ''పిపీలికామధ్యా'' నామ భవతి। అయమర్థః- ఆద్యన్తౌ పాదావష్టాక్షరౌ మధ్యమస్త్ర్యక్షరః, ఏవం త్రిపాద్గాయత్రీ ''పిపీలికామధ్యా''నామ భవతి। ఏవం చతురక్షరే పఞ్చాక్షరేఽపి మధ్యమే పాదే పిపీలికామధ్యా సిద్ధ్యతి। యత్కిఞ్చిత్త్రిపాచ్ఛందో లఘుమధ్యమపాదం తత్సర్వం పిపీలికామధ్యముచ్యతే॥ 57

ఛందమునకు మొదటి పాదము చివరిపాదము ఎక్కువ అక్షరములు గలిగి యుండి మధ్యపాదము స్వల్ప అక్షరములతో నుండినచో ఇట్టి గాయత్రిని ''పిపీలికామధ్య'' యందురు. దీనికి స్పష్టార్థము తెలియజేయుటకు - ఏ ఛందస్సు ప్రథమ పాదమును చివరిది అనగా మూడవపాదమున్ను ఎనిమిది ఎనిమిది పాదములు గలిగి మధ్యపాదము మూడు అక్షరములే గలిగియున్న, 8+3+8=19 త్రిపాద్గాయత్రిని పిపీలికామధ్యా గాయత్రి యందురు. ఇదేవిధముగా ఇతర త్రిపాచ్ఛందస్సులందు మధ్యపాదము అల్పాక్షరయుక్తముగా నుండు చోట ''పిపీలికామధ్య'' యను పేరు వచ్చును.

(పిపీలిక మధ్య యని పాఠాంతరమున్నది)

విపరీతా యువ మధ్యా॥ (6-58) (3-౨౮)

ఆద్యన్తౌ పాదౌ లఘ్వక్షరౌ మధ్యమశ్చ బహ్వక్షరః, సాగాయత్రీ ''యువమధ్యా'' నామ భవతి। ఏవ ముష్ణిగాదిష్వపి యోజనీయమ్॥

ఏ ఛందస్సుయొక్క మొదటిపాదము చివరిపాదము అల్పాక్షరములు గలిగి మధ్యపాదము ఎక్కువ అక్షరములు గలిగి యుండునో అది ''యువమధ్యా'' యవగింజల రెండు చివరలు సన్నగా కొసలుదేరి మధ్యలో మాత్రము లావుగా నుండును. 'లఘ్వక్షరౌ' అనగా రెండు లఘువులు అనిగాదు. స్వల్ప సంఖ్యాక్షరములు గల రెండుపాదములు ఆద్యన్తములకు సూచింపబడెను. ఉష్ణిగాది ఛందస్సులకుగూడ మధ్యపాదము మాత్రము అక్షరబాహుళ్యము గలిగి ఆద్యంతపాదములు చిన్నవిగా నున్నచో యువమధ్యా అను విశేషణము వర్తించును. ఇదియును త్రిపదాఛందస్సులకే!

గాయత్ర్యాదిచ్ఛందసామేకాऽక్షర న్యూనాऽధికత్వే నిచృత్ సంజ్ఞాం భురిక్ సంజ్ఞాఞ్చ దర్శయతి -

- ఊనాధికే నైకేన నిచృద్భురిజౌ॥ (6-59)(3-౨౯)

చతుర్వింశత్యక్షరా ''గాయత్రీ ఏకేనాऽక్షరేణ న్యూనేన సా ''నిచృత్'' ఇతి విశేష సంజ్ఞాం లభతే। ఏకేనాऽధి కేన ''భురిక్'' ఇతి। ఏవముష్ణిగాదిష్వపి ద్రష్టవ్యమ్.॥

24 అక్షరములు గాయత్రికి ఉండవలెను. ఒకఅక్షరము తక్కువ అనగా 23 ఉన్నచో దానికి ''నిచృత్'' అని పేరు గలుగును. నిచృద్గాయత్రీ అందురు. పైన చెప్పబడిన గాయత్రి (24) కంటె ఒక అక్షరము ఎక్కువ యున్నచో ''భురిక్'' సంజ్ఞ గలిగినదగుచున్నది. 25 అక్షరములు వచ్చుటవలన ''భురిగ్గాయత్రి'' యనవలెను. ఉష్ణిగాదులకు ఒక అక్షరము తగ్గిన ''నిచృత్'', ఒక అక్షరము ఎక్కువ ఉన్న భురిక్ అని చెప్పుదురు. ఇక సావిత్రి గాయత్రి మంత్ర విషయము -"తత్సవితుర్వరేణ్యం..." అను ఋక్కు త్రిపదాగాయత్రి.

ప్రథమపాదములో సప్తాక్షరత్వం వలన నిచృద్గాయత్రి యని భట్ట హలాయుధుడున్నూ మరికొందరున్నూ వ్యవహరింతురు.

సర్వచ్ఛందసాం న్యూనాధికత్వే విశేషాఽభిధానాయ సూత్రాన్తరం దర్శయతి-

ద్వాభ్యాం విరాట్ స్వరాజౌ॥ (6-60) (3-౬౦)

''ఊనాఽధిక'' గ్రహణమనువర్తతే। ద్వాభ్యామక్షరాభ్యాం న్యూనాఽధికాభ్యాం గాయత్రీ యథాక్రమం విరాట్ స్వరాట్ - సంజ్ఞా భవతి । ఏవముష్ణిగాదిష్వపి ద్రష్టవ్యమ్॥

పూర్వసూత్రములోని ''ఊనా - అధిక'' గ్రహణము ఇచ్చట అనువర్తించుచున్నది. రెండక్షరముల (ద్వాభ్యాం) తగ్గుదల, రెండక్షరముల హెచ్చుదల వలన క్రమముగా గాయత్రికి '' విరాట్'' అని ''స్వరాట్'' పూర్వ పదములుగా సంజ్ఞ గలుగుచున్నది. వీనిని విశేషణములనవచ్చును.

విరాడ్గాయత్రికి 24-2=22 అక్షరములు

స్వరాడ్గాయత్రికి 24+2=26 అక్షరములు

ఇట్లే ఉష్ణిగాదులకు గూడ ఈ విశేషణములు వర్తించును.

అనుబంధము A4- 020 చూడవలయును 6-59, 6-60 సూత్రముల విషయము ఋగ్వేద ప్రాతిశాఖ్యములో 2 సూత్రములు గానున్నది గాని రెండు, సూత్రములు కలిపి చదువుకొన్నచో సందిగ్ధత తటస్థించును. వ్యాఖ్యాకర్తలు విడివిడిగా వర్ణించిరి. Dr.ఘోష్, ప్రొ. F. Max Mueller మాత్రము ఆప పాఠమును వ్రాసిన పట్టినారు. అనుబంధం (A4-030) చూడుడు.

ఒకటి రెండు అక్షరముల న్యూనాధిక్యతలు వచ్చిన ప్రథమ సప్తక ఛందస్సులను సమాధాన పరచుటకు 6-59, (3-౫౯) 6-60 (3-౬౦) సూత్రముల ద్వారా నిచృద్, భురిగ్ విరాట్, స్వరాట్ లను విశేషణములను పెట్టిన విషయము విదితమే. ఈ సూత్రముల అధికారక్షేత్రము ప్రథమ సప్తకములో వచ్చిన 56 విధముల అక్షరఛందః ప్రకారములకును వర్తించుచున్నది నిర్వివాదాంశము.

పాద పరిమాణములు అక్షరపరిమాణముతోనే నిర్ణయింపబడును - ఋఙ్మంత్రములన్నియును నిట్టివే. ఇవి యీ పై రెండు సూత్రముల పరిధిలోనికి వచ్చునా? వచ్చును. పాద - అక్షర నియమముగలవన్నియును వచ్చును. పాదః , అను సూ 4-01

యొక్క అధికారము 8-07 వరకును గలదు. 8-07A లో 'ఉక్తం'కి నిచృద్ విరాట్టులు అసంభవము, అత్యుక్తంకి విరాట్ అసంభవము గావున మిగిలిన వానికి ఇది వర్తించును. వైదిక పద్యఛందస్సు యొక్క అన్ని పాదముల అక్షరముల మొత్తపు సంఖ్యను మాత్రమే విరాట్స్వరాట్ నిచృద్ భురిగాదులచే చెప్పుదురు.

మం॥ తత్సవితు...ప్రచోదయాత్ = 3 పాదముల మీద ఒకటే అక్షరం తక్కువ కావున ''నిచృద్ గాయత్రి''. భురిగ్ బృహతి (ఆర్షీ) = 36+1=37, స్వరాడ్ ఆర్షీబృహతికి 38, విరాట్ ఉత్కృతి కి 104-2=102. న్యూనాధికత్వము ఏ పాదములో నున్నా సరే మొత్తమక్షరముల సంఖ్యను ఈ విశేషణములు సూచించును.

భట్టహలాయుధుడు ''అధికారోయమా ఉఒ ధ్యాయ పరిసమాప్తేః'' అని చెప్పియున్నాడు. 3వ అధ్యాయపరిసమాప్తి, 7-08 అనగా (3-౬౯) తో జరిగినది.

8-01,(౪-౦౧) నుండి 8-07A (౪-౦౭) (యా. ప్ర) వరకు అనగా అతి ఛందస్సులకు వర్తింపజేయుట భట్టహలాయుధుడు సమ్మతింపలేదు. కాని ఛందోవిశ్లేతలందరు ఈ±1, ±2, అక్షరముల వెసులు బాటులు అన్ని సప్తకములకు వినియోగించినారు.

అపవాదములు : ఛందస్సు	పాదాక్షరం	ఏకపాదంలో సంభవములు	అసంభవములు
ఉక్తం	1	భురిగ్, స్వరాట్	నిచృద్
దైవీ గాయత్రి	1	భురిగ్, స్వరాట్	నిచృద్
దైవీ ఉష్ణిక్ (అత్యుక్త పాదం)	2	నిచృద్	విరాట్
ఆసురీ అతిధృతి	2	నిచృద్	విరాట్
అత్యుక్త పాదము	2	(దైవీగాయత్రి కావచ్చు)	విరాట్

ఇది శాస్త్రము ప్రతిపాదించిన విషయమే గాని ఇట్టి ఉదాహరణములు గాని, యీ నోటులో ,చెప్పిన సందిగ్ధ ఛందో నిర్ణయములు గాని లేవు - సందర్భపడలేదు. ఈ సూచనలు కేవలం శాస్త్ర స్వరూపము తెలుసుకొనుటకుపయోగపడును. ఏకపదలనే చూపితిని.

సందిగ్ధ ఛందస్సులు :-

ఇక ఛందస్సుల సందిగ్ధ పరిస్థితి ప్రదర్శింపబడును.

	గాయత్రి	ఉష్ణిక్	అనుష్టుప్	బృహతి	పంక్తి	త్రిష్టుప్	జగతి
నిచృత్	23	27	31	35	39	43	47
భురిక్	25	29	33	37	41	45	49
విరాట్	22	26	30	34	38	42	46
స్వరాట్	26	30	34	38	42	46	50

పూర్వోక్తలక్షణచ్ఛందసామక్షర న్యూనాధిక్యేపి, నిచృదాది విశేష సంజ్ఞా విధానాత్ ఏకత్ర లక్షణద్వయ ప్రవేశే కిం నామ ఛన్ద ఇతి నిరూప్యన్నాహ—

ఆదితః సన్దిగ్ధే ॥ (6-61) (3-౬౧)

యదా షడ్వింశత్యక్షరం ఛందో భవతి, తదా కిం ప్రతిపత్తవ్యమ్ ? । కిం గాయత్రీ స్వరాడ్? ఉతోష్ణిగ్విరాడ్ ? ఇతి । ఏవం సందిగ్ధే సతి ఛందస్యాది భూతాత్ పాదాన్నిర్ణయః కర్తవ్యః। యది ప్రథమః పాదో గాయత్ర్యాస్తదా గాయత్ర్యే వాఉసౌ । అథోష్ణిహస్తదోష్ణిగ్ ఇతి । ఏవం సర్వత్ర ॥

26 అక్షరముల ఛందస్సు ఎదురైనపుడు ఎట్లు ఉపక్రమించవలెను. స్వరాట్ గాయత్రి యా లేక విరాట్ ఉష్ణిక్ఛందస్సా ? ఈ విధముగా 6-60 సూత్రము దిగువ చూపిన ఛందశ్చక్రమును పరిశీలించినచో అటు విధముల సందేహములు కలుగుటకు ఆస్కారము గలదు. ఈ విధముగు సందేహము ఉన్నప్పుడు ఛందస్సునకు ఆది (మూల) భూతమైన పాదమును బట్టి నిర్ణయము చేయదగును. ఈ ఆది భూతమైన పాదము (ప్రథమ పాదమే అందు చేత ప్రథమ పాదము గాయత్రి యైన స్వరాడ్గాయత్రి యనియు ప్రథమ పాదము ఉష్ణిక్, అయినచో విరాడుష్ణిక్ అనియును నిర్ణయింపవలెను. (ఉష్ణిక్ 7/ గాయత్రి8)

అనుష్టుబాదులకును ఇట్లే సందిగ్ధ స్థితులందు నిర్ణయింపవచ్చును.

ఇట్లే ఇతర చోట్ల గూడ, కాని హలాయుధుని ధారణ కొంతవరకు తప్పు. ఋక్కులలో గాయత్రి, పంక్తి (విరాట్) త్రిష్టుప్, జగతి పాదములే సాధారణము. 7 తో ఉష్ణిక్, 9 తో బృహతి, పాదములు గల ఋక్కులు క్వాచిత్కములు. కావున యీయన మాట చెల్లదు.

అపరమపి సందిగ్ధ ఛన్దోనిరూపణోపాయం దర్శయితుమాహ—

దేవతాదితశ్చ ॥ 7-01 (3-౬౨)

ఇదమపరం నిర్ణయనిమిత్తముచ్యతే సన్దిగ్ధే ఛందసి దేవతాదితశ్చ నిర్ణయః కర్తవ్యః । ఆది గ్రహణం స్వరాది పరిగ్రహార్థమ్ ॥

ఛందోనిర్ణయ విషయమును అనుబంధములో A10-01 నుండి A10-08 వరకు దేవతావిషయ చర్చ చూడవచ్చును.

7-01 టీక:- ఇదిగాక ఛందోనిర్ణయము చేయుటకు నిమిత్తములు చెప్పబడును. ఛందస్సు సందిగ్ధముగానున్నచో దేవతాదులను తెలుసుకొని నిర్ణయింపదగును. ''దేవతాది''అని ఎందుకన్నారంటే స్వరము మొదలైనవి గూడ గ్రహింపబడును. స్వరాదులు ముందు సూత్రములలో 7-02, 7-03,7-04లో రాబోవుచున్నవి. ఇవియును ఛందోనిర్ణయము చేయుటకుపయోగపడును.

అగ్నిః సవితా సోమో బృహస్పతిర్మిత్రావరుణా

విన్ద్రో విశ్వేదేవా దేవతాః ॥ 7-02 (3-౬౩)

గాయత్ర్యాదీనాం జగతీ పర్యన్తానాం యథాక్రమమగ్న్యాదయో దేవతా వేదితవ్యాః । తత్ర సందిగ్ధే ఛన్దసి యదాగ్నేయం, తదా గాయత్రీ । యది సావిత్రం తదోష్ణిగ్ । ఏవం సర్వత్ర । వైదికేష్వేవ ఛందస్సు నివృద్భురిజౌ తథా విరాట్ స్వరాజౌ దృశ్యేతే, న లౌకికేషు । అతో లౌకికేషు సందేహాఽభావాత్త న్నిర్ణయనిమిత్త భూతా దేవతా నేష్యన్తే॥

ముందు చెప్పబడిన, (గాయత్రీ, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతీ, పఙ్క్తిః, త్రిష్టుప్, జగతీ) గాయత్రీ మొదలగు నేడు ఛందస్సులకు క్రమముగా అగ్ని మొదలగు సప్త దేవతలను తెలుసుకొనవలయును.

<u>సప్త ఛందో దేవతలు</u> : (1) అగ్ని, (2) సవితా(3) సోముడు (4) బృహస్పతి (5) మిత్రావరుణులు (6) ఇన్ద్రుడు (7) విశ్వేదేవులు. సందిగ్ధ స్థలములయందు దేవతను చూచి (అనుబంధములో దేవతా విచారము ప్రకారము) తదనుసారము ఛందస్సును నిర్ణయించవలెను. (A10-06)

ఎట్లనగా అగ్నిదేవతా నిర్దేశమైన చోట గాయత్రిని, సవితయున్న చోట ఉష్ణిక్కును, నిర్ధారింపవచ్చును. ఇట్లే మిగిలిన సందిగ్ధ ఛందస్సులను తెలుసుకొనవలయును. దేవతాజ్ఞానము ఛందోనిర్ణయమునకు పనికి వచ్చును. (A10-06) లో ప్రయోజనము వ్రాయబడినది)

లౌకిక ఛందస్సుల సందిగ్ధత చాలా అరుదు. అయినను కొన్ని (మూడుఁ) ఉదాహరణలు మహాకవి ప్రయోగంగా దొరికినవట! ఇవి సాధారణ ఛందోభంగములు కాక లేఖక ప్రమాదములు గావచ్చును.

గాయత్ర్యాది సప్తచ్ఛందసాం సప్తస్వరోచ్చార్యత్వేన సన్దిగ్ధచ్ఛందోనిర్ణయే స్వరస్యాపి హేతుతాం వర్ణయతి —

స్వరాః షడ్జ ఋషభ గాంధార మధ్యమపఞ్చమధైవతనిషాదాః॥ 7-03 (3-౬౪)

(ఏవమేవ అస్య సూత్రస్య పాఠశ్ఛందః శాస్త్రే)

పిఙ్గలనాగ ఛన్దో వివృతి భాష్యములో, (యాదవప్రకాశ భాష్యము) మాత్రము "స్వరాఃషడ్జాదయః" అని పాఠము గలదు).

హలాయుధవృత్తిః - షడ్జర్షభగాన్ధారమధ్యమపఞ్చమ ధైవతనిషాదాః స్వరా గాయత్ర్యాదిషు క్రమేణ ద్రష్టవ్యాః।

గాయత్రి ప్రభృతి సప్తవిధ ఛందస్సులవలె వాని స్వరములు గూడ షడ్జఋషభగాంధార మధ్యమ పఞ్చమ ధైవత మరియు నిషాదములు అను ఏడు గలవు. అనుబంధము (A13-చూడవలయును).

గాయత్ర్యాది ఛ్ఛందసాం వర్ణనిర్ణయమాహ—

సితసారఙ్గ పిశఙ్గ కృష్ణనీల లోహితగౌరావర్ణాః॥ 7-04, (3-౬౫)

గాయత్ర్యాదిషు క్రమేణ వర్ణా వర్ణనిర్ణయ నిమిత్తమభిధీయన్తే ।

గాయత్రిప్రభృతి - సితసారఙ్గ పిశఙ్గ కృష్ణనీల లోహిత గౌరములను వర్ణములు క్రమముగా ఛందస్సులకు చెప్పబడెను. విశేషవిషయములు (A11) లో చూడవలయును. ఋ.ప్రా. లోను మరియు ఉప.ని.సూత్రములోను ప్రతిపాదించిన వర్ణములు పరిభాష అప్పటి ఛందశ్శాస్త్రములలో చూడుడు.

గాయత్ర్యాదిచ్ఛందసాం గోత్ర నిర్ణయమాహ —

అగ్నివేశ్యకాశ్యప గౌతమాఙ్గిరస భార్గవ కౌశిక వాసిష్ఠాని గోత్రాణి॥
7-05,(3-౬౬)

గాయత్ర్యాదీనాం క్రమేణైతాని గోత్రాణి భవన్తీతి వాక్యశేషః। అత్ర రోచనాభాః కృతయః శ్యామాన్యతిచ్ఛందాంసి ", ఇత్యేవమాదికమువధీయతే ఛాందసాః । తన్నోపపద్యతే । కృతీనామతిచ్ఛందసాం చ నిచృద్భురిజోః విరాట్స్వరాజోశ్చ ప్రదేశాఽభావాత్, కశ్చిన్నాస్తి సంశయః। యస్య నిర్ణయ నిమిత్తః వర్ణోపన్యాసః క్రియతే తదపి ఋషిదేవతా స్వర వర్ణానాం జ్ఞానాన్నిఃశ్రేయస మిచ్ఛన్తి ఛాందసాః॥

ఇతి భట్ట హలాయుధకృతాయాం ఛన్దో వృత్తౌ తృతీయోఽధ్యాయః ।

గాయత్రి మొదలగు సప్త ఛందస్సులకు వాని గోత్రములు సప్తప్రకారములు- వరుసగా అగ్నివేశ్య కాశ్యప గౌతమ ఆఙ్గిరస భార్గవ కౌశిక వాసిష్ఠ అనునవి.

ఇచ్చట మరియును ''రోచనాభాః కృతయః । శ్యామాన్యతి చ్ఛందాంసి'' మున్నగు సూత్రములు గూడ ఛాందసులు గ్రహించుచున్నారు. దీనికి కారణములేదు. కృతులు మున్నగు అతి ఛందస్సులకు నిచృద్, భురిగ్, విరాట్, స్వరాట్ అను పదముల వాడుకకు ఉదాహరణములు లేక పోవుట వలన సందిగ్ధత వచ్చుటయే సంభవము కాదు. ఛందోవిషయ సంశయమునకే ఆస్కారములేని సందర్భములో సందిగ్ధఛందోనిర్ణయమును వర్ణాంశము పుట్టదు.

ఇట్లైనను ఋషిదేవతా స్వరవర్ణములు గోత్రములు తెలియుట ద్వారా వేదవాదులు నిఃశ్రేయసమును అదృష్టార్థమును గోరుచున్నవారై దేవతాగోత్రస్వరవర్ణాదులను గూడ వాడుచున్నారు. ఇది భట్ట హలాయుధుని అభిప్రాయము.

పాఠాంతరములో, ఇచ్చటి రెండు సూత్రములకు పౌర్వాపర్యములు వ్యత్యస్తముగా నున్నవి.

పాఠాంతరములో 7-05, (3-౬౭); 7-04, (3-౬౬)గను ఉన్నట్లు గమనిక.

అతిచ్ఛందస్సులను గూర్చి హలాయుధుడు వ్రాసిన అభిప్రాయము సరికాదు. నిజానికి ఇతర వైదిక ఛందో నిర్ణయ కారులు అతిజగతి మొ॥ 14 ఛందస్సులకు గూడ నక్షర న్యూనాధిక్య విశేషణములు చేర్చి వర్ణించియున్నారు. అనుబంధము A4-02 చూడుడు.

ఋ.ప్రా. శాఖ్య భాష్యము ప్రకారము అతి ఛందస్సుల ద్వాభ్యాం న్యూనాతి రిక్తములకు ఇవ్వబడిన అమృత, వృషాదిశబ్దములు సందిగ్ధతను కలిగించుచున్నవి.

1. శక్వరీ 56, అమృత = శక్వరీస్వరాట్ (58), శక్వరీ విరాట్ (54)

2. అతిశక్వరీ 60, వృషా =అతిశక్వరీ స్వరాట్ (62), అతిశక్వరీ [illegible] ([illegible])

3. అష్టిః 64, శుక్ర = అష్టి-స్వరాట్ (66), అష్టి-విరాట్ (62)

సందిగ్ధత, శక్వరీ స్వరాట్ = అతిశక్వరీ విరాట్? అనగా వృషా = అమృత?

అతిశక్వరీ స్వరాట్ = అష్టివిరాట్? శుక్ర = వృషా?

శౌనకాభిప్రాయము ప్రకారము తారాదాదులు న్యూనములకే అని తెలియుచున్నది. (A4-020)

ముద్రిత గ్రంథములలో (ఆర్యసాహిత్యమండల్., అజ్మేర్)

ఇమ ఆ యాత్ర మిన్దవః....ప్రీతయే ॥ ఋ. మం 1, సూ 137, మం.2 ఇది ''విరాట్ శక్వరీ''

''అత్రేదమవధేయమ్- శ్రీమత్పిఙ్గలాచార్యకృత గాయత్ర్యాం లక్షణైర్వైదిక మన్త్రాన లక్ష్యన్తే ప్రత్యుతా న్త్యైర్ఋషిభిస్తత్తచ్ఛన్దోభిరుక్తాస్తే వక్ష్యమాణ నిచృద్ - భురిగ్ విరాట్ - స్వరాడ్రూపైః సమాధేయాః। యథా - స్వరితస్యైకాక్షర త్వేపి దైవీ విరాడ్రూపేణ నా మష్టుప్ఛన్దస్త్వం విరుద్ధమ్। ఏవఞ్చ వేదేషు యే మన్త్రాఃసన్తి, తేషాంకాత్యాయనాదిభిః సర్వానుక్రమణికాకారైర్మన్వాదిభిశ్చ యాని ఛన్దాంసి విహితాని తేషామేవ ''సిద్ధస్యగతిశ్చిన్తనీయా (పాఠాన్తరం - స్థితేర్గతిశ్చిన్తనీయా) ఇతి న్యాయాద్యథాశాస్త్రత్వ ప్రతిపాదనార్థమేవ భగవతా పిఙ్గలాచార్యేణ ఛన్దః శాస్త్రమిదం ప్రణీతమ్, న తు తేషాం బాధనార్థమ్। తథా హ్యేకాక్షరాదిక్రమేణ గాయత్ర్యాది ఛన్దసాం శాస్త్రవిహితత్వ (త్వం ప్రదర్శ్యతే।) పురస్సరం భేదాః ప్రదర్శ్యన్తే। యథా- (A4-05N)

ఉష్ణిగాదిచ్ఛన్దసామప్యనయా రీత్యాక్షర సంఖ్యోహనీయా. ఏవ ఞ్చాథర్వవేదోక్త మన్త్రేష్వపి ఛందః సమాధానమూహ్యమ్ । ''

ఇచ్చట చూపబడినవి యన్నియును గాయత్రియొక్క అక్షర ఛందస్సులే - అక్షర ఛందస్సులలో పిఙ్గలాచార్యులు ఎనిమిది విధములు మాత్రము భేదము చెప్పియున్నారు. వీనికి సరిపోనటువంటి మన్త్రములు ఋక్సంహితగాక మిగిలిన శ్రుతులందు చాల ఉండుటచేత వానికి నితర శాస్త్రకారులును పూర్వమహర్షులు గూడ నిచృత్, భురిగ్ , విరాట్, స్వరాట్‌లను విశేషణములతో వాడుటచే నవి వ్యవహరింపదగును. నిజానికి, 3-౫౯, 3-౬౦ సూత్రములలో వీని వ్యవహారము చెప్పబడియేయున్నది. శౌనకుడు ఋ.ప్రా.లో

వీ శబ్దములను వేర్వేరు అర్థములలో వాడియున్నాడు. ఆగ్రంథము పరిశీలించునప్పుడు సావధానముగ నుండవలెను.

A4-051– గాయత్రి అక్షర ఛందస్సులలో భేదములు

అక్షరములు	గాయత్రి	విశేషనామ	అక్షరములు	గాయత్రి	విశేషనామ
1.	దైవీ గాయత్రి ...		17.	ఆర్చీ	నిచృత్
2.	" "	భురిక్	18 .	ఆర్చీ	-
3.	"	స్వరాట్	19 .	ఆర్చీ	భురిక్
4.	యాజుషీ "	విరాట్	20 .	ఆర్చీ	స్వరాట్
5.	"	నిచృత్	21 .	ఆర్షీ	పాదనిచృత్
6.	"	....	22 .	ఆర్షీ	విరాట్
7.	"	భురిక్	23 .	ఆర్షీ	నిచృత్
7.	ప్రాజాపత్యా	నిచృత్	24 .	ఆర్షీ	---
8.	ప్రాజాపత్యా	"	25 .	ఆర్షీ	భురిక్
9..	"	భురిక్	26 .	ఆర్షీ	స్వరాట్
10.	...	స్వరాట్	27.	గాయత్రి	కాదు
10.	సామ్నీ	విరాట్	28.	గాయత్రి	కాదు
11.	సామ్నీ	నిచృత్	2)	గాయత్రి	కాదు
12.	సామ్నీ	......	30.	గాయత్రి	కాదు
13.	సామ్నీ	భురిక్	31.	గాయత్రి	కాదు
13 .	ఆసురీ	విరాట్	32.	గాయత్రి	కాదు
14.	ఆసురీ	నిచృత్	33.	గాయత్రి	కాదు
14 .	సామ్నీ	స్వరాట్	34.	బ్రాహ్మీ	విరాట్
15	ఆసురీ	-	35.	బ్రాహ్మీ	నిచృద్
16 .	ఆసురీ	భురిక్	36.	బ్రాహ్మీ	--
16 .	ఆర్చీ	విరాట్	37.	బ్రాహ్మీ	భురిక్
17 .	ఆసురీ	స్వరాట్	38 .	బ్రాహ్మీ	స్వరాట్

ప్రతి ఒక్క ఛందస్సు (56టిలో) దిగువకును వెగువకును విస్తరింపుటచేత అక్షరఛందస్సులు చాలయుగుచున్నవి - మిగిలిన రెండుసప్తకములలో గూడ నక్షర ఛందస్సులు గలవు.

A4-052 – ఋగాత్మక మన్త్రములు – వీనిని గూడ నక్షరఛందస్సులుగా చెప్పవీలున్నను - వీనికి అర్థాయాతమగు పాదవ్యవస్థ యుండుటవలన, పాదాక్షరముల నియమద్వయము గలిగి యుండును, అనగా ప్రతియొక్క పాదములోనుండు అక్షరములు ఛందస్సు పేరుతో గుర్తింపబడును. ఋగాత్మకమన్త్రములు అన్ని వేదములలోను గలవు. ఋక్కులలో పాదములు ఒక్కగాయత్రికి తప్పించి (ఎందుకు? గాయత్రి త్రిపదగాప్రసిద్ధము) ప్రాజాపత్యాక్షర ఛందోలక్షణములు గలిగి యుండును.

8 అక్షరములు గాయత్రి పాదము 24 x 1/3 (ఇది అనుష్టుప్కు గూడ పాదమే)

11 '' త్రిష్టుప్ పాదము 44/4

12 '' జగతి పాదము 48/4

10 '' విరాట్ పాదము 40/4

సాధారణముగా ఋఙ్మంత్రములిట్టి సమాన పాదములతోగాని, లేక విషమ పాదములతోగాని దర్శనమిచ్చును. ఇట్టి విషమ వృత్తములకు విశేషనామములు గలవు. పాదము అనగా, ఆర్షీ ఛందస్సు నాల్గవ భాగము. ఒక ఆర్షీగాయత్రికి తప్ప, లౌకిక ఛందస్సులో గాయత్రి పాదము 24/4 = 6 అక్షరములుగలదే - ఉదా:- తనుమధ్యాదివృత్తములు. ఒక ఋక్కులో 1నుండి చాలపాదములుండవచ్చును - 9 వరకు, ఋక్కు సంఖ్యావాచకముతో చెప్పబడును. ఋగ్వేదసంహితలో ఏకపదా ఋక్కు ఒక్కటే యున్నది. మిగిలిన వేదములలో చాల గలవు. పూర్ణాక్షరసంఖ్య ముఖ్యము. చూడు A5-201 నుండి 204 వరకు.

A5 వ్యాకరణ విశేషములు-నిర్వచనములు (వృత్తిలో వచ్చినవి)

A5-001- అయోగవాహములు (యమాదులుగానివి)

1. అనుస్వారము - యజూంషి, హంసః. సంకేతములు / (హ,ర, శ, ష, సలకు ముందు)

2. జిహ్వామూలీయము :- ≍ ఖ, ≍క, ఉదా:- కః కరోతి; దుఃఖము.

3. విసర్జనీయము :- అః, మః

4. ఉపధ్మానీయము :- 'కఃపచతి,' - 'కః ఫలతి;' 2,3,4 ల యందలి విసర్గ ఉచ్చారణలో భేదమువల్ల పేర్లు.

5. వ్యఞ్జనపరః :- శర్మన్, భాక్, న్, క్లవలె అచ్చుచేరనివి వ్యఞ్జనములు, వీని పూర్వాక్షరము వ్యఞ్జనపరత్వంవలన గురుత్వం గాంచును. 'ర్మ', 'భా', అట్లే 'వసన్', ఉష్ణిక్లో 'స' 'ష్ణి' గురువులు. వ్యఞ్జనము అర్ధమాత్ర అనగా ఉచ్చారణకాలము లఘువులో సగము. అర్ధమాత్రలు=వ్యఞ్జనములు. పాదములోనెన్నియున్నను అక్షరగణనలో పనికిరావు. ఋక్కులలో ''వృత్తమ్'' అను విషయములో మాత్రము గురులఘువిజ్ఞానం కావలెను.

A5-002 - గణములు : మాత్రా ఛందస్సులకు వేదములలో గుర్తింపు లేదు. అట్లే గురు లఘ్వాత్మక గణఛందస్సులు లౌకిక ఛందస్సు విషయములలోనే, వైదిక విషయము గాదు.

A5-022 - యమాతారాజభానసలగం, తెలుగు ఛందోగ్రంథములలో య, గణాదిగా వరుసగా ఈ దశవర్ణాత్మిక నుండి గూడ అష్టగణములు చూపియున్నారు. మూడు అక్షర(గణములను) వృత్త ప్రస్తారమువలన $2^3=8$ గణములు లభించును. పింగళుడు ప్రస్తారక్రమముగా అష్టగణములను నిర్వచించెను. ప్రస్తార(ణ)విషయము అనుబంధము A17 లోను వృ.ర. లోనూ చూడగలరు.

వైదికభాగవములో (హలాయుధుడు) ఉదహరించిన లౌకిక వృత్తవములు, (సంగ్రహముగా) చెప్పబడుచున్నవి. యతి విషయము క్వాచిత్కముగా చూపితిని.

A5-030 విద్యున్మాలా :-

అనుష్టుప్‌లో 2^8 = 258 సమవృత్తములలో మొదటిది, 4,4 యతి. ''మ మ గ గ'' గణములు.

A5-031 భుజంగప్రయాతమ్:-

జగతీ ఛందస్సు 2^{12}=124, 096 వృత్తాలు. వాటిలో 658వది.పాదాన్తేయతిః.

A5-032 వసన్తతిలకము:-

శక్వరీ, 2^{14}=14,16,384 వృత్తాలు, వీనిలో 2933వ భేదము ''త భ జ జ గ గా'' - చివరయతి.

A5-033 స్రగ్విణీ - జగతిలో 1171 వది దీనిలో ర ర ర ర గణములు

A5-035 తనుమధ్యా - గాయత్రిలో 13వది. గాయత్రులు 2^6 = 64, ''తయ'' గణములు.

A5-036 కుమారలలితా - ఉష్ణిగ్భేదములు 2^7 = 128లో, 30వది ''జ స గా'', పాదాంతంలోయతి.

A5-037 చిత్రపదా - అనుష్టుప్ ఛందస్సుల్లో 55వది ''భ భ గ గా'' గణములు.

A5-038 దండకంలో - ''న న'' తరువాత అన్నీ రగణములే (i) 2,'ర'లు (ii) 4'ర'లు (iii) 6'ర'లు(iV) 7 'ర'లు - అనగా 27 అక్షరములవరకు, వీనికి విశేషనామములు గలవు,(పి.సూ 17-12). 331రలు ''న న'' తర్వాత వచ్చును. అనగా 999 అక్షరములదండకం కూడా సంభవమే. ఉణసహస్రాక్షరత్వము విదితము.

A5-039 లః సముద్రాగణః//(8-12-సూ) ల్కసముద్రాః, అంటే నాలుగు 'లఘువులు' గలది. అనగా నాలుగు మాత్రలు గల గణములను ప్రవేశపెట్టెను. జాతివృత్తంలో IIII,UII, IUI,IIU,UU ఈ అయిదు విధముల చతుర్మాత్రాగణములుండును. ఇవి కందపద్యములోఉన్నవే.

A 5-040- ''గ్లితి సమానీ'' (సూత్రం) సమవృత్తంలో పాదమునకు 4,6,8 మొదలగు అక్షరసంఖ్యయుండును. గురు లఘు, గురు లఘు క్రమము, ఇది సమానీలక్షణం. 6 అక్షరముల గాయత్రీ భేదంగానీ, 8 అక్షరముల అనుష్టుభ్భేదంగాని, ఏ ఛందస్సైనా UI, UI క్రమము కలిగి యుండుటవల్ల పాదము చివర లఘువుండును. దీనికి పాదాంతంగదా అని గురుత్వమాపాదించుట పొసగదు. ఇంకొక రకపు మాత్రాగణములు చెల్లవు.

ఉదా : '' ఓంనమోజనార్దనాయ, పాపసంఘమోచనాయ।'' (ఇది అనుష్టుప్ క్రిందికి వచ్చును. రెండు పాదములివి.)

A 5-041 ''ల్గితిప్రమాణీ'' ఇదియును సమవృత్తమే. గాయత్రియైన ప్రమాణీవృత్తానికివి IU క్రమము, పాదానికి 6 అక్షరములు, ఇట్టివే సంఖ్యలు.

అష్టి ఛందస్సులో పంచచామరము, అభికృతిలో ''గభస్తిమాలిక'' ఈ కోవలోనివే, పాదాంతములో పైన చెప్పిన క్రమమువలన గురువు ఉండితీరును. దీనికి గూడ పాదాంతాక్షరాన్ని ఎప్పటికీ లఘువుగా తీసుకొన లేము. అనగా చివర లఘ్వక్షరము వేయుటకు వీలులేదు.

ఉదా:- నమామి భక్తవత్సలం, కృపాలు శీలకోమలమ్ । (అనుష్టుప్) రెండు పాదములే ఇచ్చితిని.

A 5-042 గీత్యార్యాలః. మాత్రా సమకజాతి వృత్తములందు ప్రతి పాదానికి 16 మాత్రలు - అన్నీ లఘువులే (10-08 సూ), దీనియందు పాదములు లఘ్వంతములు - చివరియక్షరమును సాగదీయవీలులేదు.

A5-043 ''వాపాదాన్తే<u>ఽ</u> ప్యగ్వక్రః।'' అసౌ అనగా పాదాన్తమునందున్న లఘువు (గ్-వక్రః గురువుగా) వక్రరేఖతో అనగా ''ऽ'' సంకేతముతో (''U'' తో తెలుగులోను) చూపబడును. ప్రస్తారంలో ఇవి గురువునకు వాడు సంకేతములు. ఈ సూత్రం వృత్తరత్నాకరం 1-9లో నున్నది. ..

A 5-044

(a) ''కుడి'' ధాతువు - కుఙ్ అయినందున ''సంయోగే గురు'' అను సూత్రమువల్ల 'కు'

గురువైనది. దీనికి గురుత్వము కలిగిన కారణము చేతనే 'ఆ' ప్రత్యయము చేరుటకు అవకాశవు. కుణ్డ్; 'అ' వచ్చి దానికి టాప్ ప్రత్యయం చేరి కుణ్డా అయింది. అనుస్వారస్థానంలో 'డ'కి సవర్గీయమైన 'ణ' వచ్చింది. ఇచ్చట ''కు''ను గురువుగా నిర్దేశించి టాప్ ప్రత్యయం చేర్చి ''కుణ్డా'' చేయుట అభిమతము. అంతవరకే ఆయనయభిమతము గనుక ''సంయోగే గురు '' అని చెప్పెను. పద్యరచనకు కావలసిన విషయాన్ని చెప్పలేదు.

]□ ''ఇజాదేశ్చగురుమతో అన్పచ్ఛః'' పా-3-1-36॥ ఇజాదులయందు ఋచ్ధాతువుగూడ నున్నది. అన్పచ్ఛః అని ఋచ్ఛధాతువునునిషేధించి ఈహ, ఊహ మొదలగు ధాతువులకు లిట్ నందు ఆమ్ప్రత్యయమును తెప్పించెను. లిట్ పరోక్షభూతకాలము. ''కృ''తో చేరినప్పుడు, ఈహామ్ చక్రే, ఇచ్చట ఆమ్ ప్రత్యయమునాహ్వానించుటకు చేసినదే ''గురుమంత'' ధాతువులను మాట. ఈ రెండు సూత్రములచర్చ ఛందః శాస్త్రములో వేటే యే విధమైన ప్రయోజనమును కలిగియుండలేదు.

A5-045 గావన్త ఆపీడః (11-20) హలాయుధుడు గురువుల నుదహరించుటకు పాదాన్తమునందు (స్వయంసిద్ధ) నిత్యగురుత్వము గలదగు ఆపీడవృత్తమును చూపెను. ఇది పదాచతురూర్ధ్వ ప్రకరణములోనిది. వృ.ర-5. 1. ఇది విషమ పాదవృత్తము. నాలుగు పాదముల వృత్తమేగాని మొదటి పాదం 8, రెండవది 12, మూడవది 16, నాల్గవది 20 వర్ణములుండవలెను. గురులఘువుల నియమములు లేవు. అయితే వచనమువలె గాక శ్రవణమాధుర్యము గూర్చవలెను. ''ఆపీడవృత్తం'' నిజానికి కొంత విశేషలక్షణముగలది. ప్రతిపాదంలో చివరి రెండు గురువులు, మిగిలినవి లఘువులు, 6ల + 2గు; 10ల + 2గు; 18ల + 2గు. ఇంతకూ ఈ వృత్తంలో ప్రతిపాదంలో గురువులు చివరకి . అవి చివర రెండు స్పష్టంగా కనిపించడంవల్ల హలాయుధుడు ''గ ప్రదేశాః '' అని ఈ లౌకిక ఛందస్సునుదహరించినాడు.

A5-046 ఆర్యావృత్తము, మాత్రిక ఛందస్సులలో గణచ్ఛందములు గలవు. వానిలో ఆర్యాసామాన్యా, - పథ్యా, - విపులా, - చపలా- ముఖచపలా, - జఘనచపలా మొ॥ ఆర్యావృత్తభేదములు. సామాన్య లక్షణం, 7 చతుర్మాత్రాగణములు + ఒక గురువు. ఇవి తెలుగు కందపద్యములో వాడుచున్నాము. (A5-039). ఈ లక్షణం 1,2, పాదములకు, 3 గణములు, చతుర్మాత్రాగణములు అనగా ''లౌసః'', అనగా, సః = గురువు, రెండు లఘువులకు సమానము = 2 మాత్రలు, ఇవి గగ, భ,జ,స,నల. ప్రథమార్ధములో 1,3,5,7

స్థానములలో జగణము పనికిరాదు. 6 వది జగణముగాని 'నల' ము గాని ఉండితీరవలెను. యతి:- 6వ గణము నాల్గు లఘువుల 'నల' అయిన ఈ 6వగణం మొదటి లఘువుతో పదము పూర్తికావలెను. 7 వ గణము నాల్గు లఘువుల 'నల' మైన ఆఱవ గణము చివర యతిస్థానము ఇది ప్రథమార్థము - ఇక ఉత్తరార్థము - అనగా 3/4 పాదములగూర్చి. దీనియందు చతుర్మాత్రాగణములైదింటి యందు నేయొక్కటి గూడ 6వగణముగా వేయరాదు. కేవలం ఒక్క లఘువును 6వ గణంగా చేసుకొనవలెను. ఈ రెండు పాదముల ఖండమందు 5వ గణము 'నల' అయినచో 4వ గణము చివరనే యతి. మిగతాలక్షణములు పూర్వార్ధమువలెనే గ్రహించునది.(వృ.ర.2 అధ్యా)

అల్పవ్యయేన సుందరి! గ్రామ్యజనో మిష్టమశ్నాతి।

గగ, జ, భ + నాల్గవ పాదము.

3వ పాదము 12 మాత్రలే. 'రి' ని (గ్రా' సంయుక్తాక్షరత్వంవల్ల) గురువుగా గ్రహించినచో 'భ' గణం 'ర' గణమై 13 మాత్రలైతే ఛందో భంగము. ఇచ్చట 'రి'తో పదము పూర్తి అయినది. (1-08సూ) క్రింద చర్చింపబడినది. ఆర్యావృత్తం విషమవృత్తము వరుసగా పాదాలకు 12,18,12,15 మాత్రలు.

NB:- పింగళ ఛ్ఛందస్సు ''షణ్మాత్రమువాచపింగళసూత్రమ్ - 'మ' గణానికి 3 గురువులు, అనగా 6 మాత్రలు.

A 5-047 జైమినీయమీమాంసా సూత్రములు - అధ్యాయము2, పాదము 1 నుండి:సూ31.అపివాప్రయోగ సామర్థ్యాన్మంత్రో ఒ భిధానావాచో స్యాత్; 32. తచ్చోదకేషు మన్త్రాఖ్యా। 33 శేషే బ్రాహ్మణ శబ్దః 34 అనామ్నాతేష్వమన్త్రత్వ మామ్నాతేషు విభాగః। 35 తేషామృగ్యత్రాఒర్థవశేన పాదవ్యవస్థా। 36 గీతిషు సామాఖ్యా। 37 శేషే యజుః శబ్దః 38 నిగదో వా చతుర్థః స్యాద్ధర్మవిశేషాత్। 40 యజూంషి వా తద్రూపత్వాత్ ॥

A5-048 ఋక్కులు యజుస్సులు:- కొన్ని గ్రంథములందు ఒకే చోట ఉండుట వలన వానిని గుర్తెఱుగుట కష్టమే. '' యత్ర పాదకృతా వ్యవస్థా స మంత్ర,ఋఙ్నామ'' అని శబరస్వామి వివరణ. అర్థకృత్తులుగా పాదములనియున చెప్పలేదు. పాదప్రమాణము మాత్రము ఋక్కులకు పింగలాది శాస్త్రములు చెప్పినది సరిపోవలయునని అర్థము.

శాస్త్రమునకు అనగా ఋగ్లక్షణములకు లోబడని మన్త్రములు / వాక్యములు మధ్య మధ్యవిరామ చిహ్నములున్నను యజుస్సులుగా గ్రహింపబడును.

"తేషామృగ్ యత్రార్థవశేన పాదవ్యవస్థా" (జై. మీ 2-1-35)

1. ఋక్కులకు పాదవిభాగమునకు హేతు భూతమైనది మన్త్రార్థము.

2. పాదములు, ఋక్కులలో 8,10,11,12 అక్షరములతో ముఖ్యముగా గనుపించును. పాదబద్ధే నార్థేన చోపేతా వృత్త బద్ధమన్త్రా ఋచః ।

ఋగ్వేద ప్రాతిశాఖ్యానికి విష్ణుమిత్రుడు వ్రాసిన వృత్తిలో సూత్రకారుడైన శౌనకుని ప్రతిజ్ఞను వర్ణిస్తూ - "సూత్ర కారస్య ప్రతిజ్ఞా - తతః కింక్రుతవానిత్యుచ్యతే - ఋచాం లక్షణమాహ శౌనక ఇతి ।" "ఋచ ఇతి పరిమితాక్షర పాదార్థర్చవిహితా మన్త్రా ః తథా చోక్తమ్।

శ్లో॥ యఃకశ్చిత్పాదవాన్మన్త్రో యుక్తశ్చాక్షరసంపదా।
స్వరయుక్తోఽవసానేన చ తామృచం పరిజానతే॥

అనగా ఋఙ్మన్త్రములో పాదవిభాగము, చెప్పబడిన పాదముల పరిమాణమును గలిగి ఉండును. పాదాక్షర సంఖ్య ఛందః శాస్త్రీయముగ నుండును. ఋక్కునందు అర్ధర్చ విభాగము గోచరించును. అనేక పాదములు గల ఋక్కులో అవసాన చిహ్నములు ఋక్సంప్రదాయ ప్రకారము ఉండును. అవసానములు, అర్థము, పాదములు మాత్రమేగాక ఉదాత్తాది స్వరములున్నదే ఋక్కు, "శేషే యజుః" అని మీమాంసా శాస్త్రము.

నిరుక్తంలో "యజుర్యజతేః" 7-3, నిరు. దీనిచే యజింపబడును గనుక యజుస్సని చెప్పి ఊరుకున్నాడు.

A5-100 నిర్వచనములు (101) సూ ॥ షడంగో వేదః । అధ.సూ ॥ 2 ప్ర. 8ఖం-10సూ. (102) సూ. "ఛందః కల్పో వ్యాకరణం జ్యోతిషం నిరుక్తం శిక్షా ఛందోవిచితిరితి" ॥ 11 సూ "గాయత్ర్యాదీని ఛందాంసి యయా విచీయన్తే, వివిచ్య విజ్ఞాయన్తే సా ఛందోవిచితిః "॥ ఇది ఛందః శాస్త్రవివరణము, సూత్రంలో మొదటిపదము గూడ ' ఛందః" దీనికి " ఛందో వేదః" అని హరదత్తకృతోజ్జ్వలా వ్యాఖ్యా లో (103)

''శిక్షాకల్పో వ్యాకరణం నిరుక్తం జ్యోతిషం తథా। ఛన్దసాంలక్షణం చేతి షడఙ్గాని విదుర్బుధాః॥
సోమయార్యః ॥ తై. ప్రా. 24-6 వివరణే త్రిభాష్య రత్నే ॥ (104)

శ్లో॥ ఛన్దః పాదౌతు వేదస్య హస్తౌకల్పోఽథ పఠ్యతే।

జ్యోతిషామయనం చక్షుర్నిరుక్తం శ్రోత్రముచ్యతే॥

శ్లో ॥ శిక్షా ఘ్రాణంతు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్ ।

తస్మాత్సాఙ్గమధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే ॥

(105) తే ఛన్దోభిరాత్మానం ఛాదయిత్వోపాయం స్త చ్ఛందసాం ఛందస్త్వమ్ ॥

తై. సం 5-6-23 (A9-14)

(106) ఛందాంసి ఛన్దయతీతివా। దై. బ్రా 1.3 పా.(107) ఛన్దాంసి ఛాదనాత్। నిరుక్తమ్ 7 అ. 3పా. (108) ఛది సంవరణే। పాణినీయధాతు పాఠః, చురాదిర్గణః 46. (109) గాయత్రీ గాయతే స్తుతికర్మణః, త్రిగమనా వా విపరీతా, గై ధాతువునుండి ఉత్పన్నము. స్తుతియందు వినియోగము, స్తుతి శబ్దము సామవేదములో వాడుకమాట. మనం 'సూక్తం' అన్నట్లే. త్రిగమనా అంటే మూడు గమనములు గలది. త్రీణి గమనాని యస్యా సా ॥ నిరు. 7-3. (110) గాతారం త్రాయతే యస్మాత్ గాయత్రీ తేన సా స్మృతా-స్మార్త నిర్వచనము (111) ఉష్ణిగుత్స్నాతా భవతి. స్నిహ్యతేర్వా స్యాత్ కాంతికర్మణః. ఉష్ణీషిణీత్యౌపమికమ్. ఉ ష్ణీషం స్నాయతేః । నిరు 7-12. ఈ ఉష్ణిక్ఛందస్సు గాయత్రి కంటె నాలుగక్షరములను తలపాగవలె శిరఃస్త్రాణమువలె నలంకరించుచున్నది. 'ష్ణిహ' ధాతువు. ''ష్ణిహ'' స్నేహనే. పా. ధాతుపా. (చు) 39 - ప. ఇది దేవతలకు ప్రీతిగూర్చునది. ఇష్టము! (112) కకుప్, కకుభినీ భవతి, కకుప చ కుజతేర్వా, ఉబ్జతేర్వా। పద్య ఛందస్సుల మధ్య పాదము పెద్దగా 4 అక్షరములు 8,12,8 వలెనుండుట చేసి ఎద్దుమూపురమును గుర్తు చేయును. 'కకుభినీ' అయినది. 'కుజ' ధాతువు కౌటిల్యార్థములో మూపురమును తెలుపునట్లు కకుప-వంగియుండుట చేత గూని కూడ అంతర్హితము ' ఉబ్జ'వ్యాఖ్యానార్థంలో నతం అని తెలుపును, మూపురమునకిరుపార్శ్వములు వంగియుండుట చూతుము. (112) కకుప్ +మధ్యా=కకుమ్మధ్యా. (113) అనుష్టుప్: ''అనుష్టుబనుస్తోభనాత్'' (దై. బ్రా). అనుష్టుబనుష్టోభనాత్ (భా) గాయత్రీమేవ త్రిపదాం సతీం చతుర్థేనపాదేనాఽనుష్టోభతి''-

ఇతి చ బ్రాహ్మణమ్ (నిరు 7-3). అనుస్తవనము, అనుకరణము చేయుట వలన గాయత్రికి 8 అక్షరములవి 3 పా. = 24, మరి 8 అక్షరముల పాదం చేరి 32తో అనుష్టుప్ (114) బృహతీ - 'పరిబర్హణాత్'' (నిరు) పరివృద్ధాఽసౌ బృహతీ, అనుష్టుభః చతురక్షరైః। 32 కి 4 చే పరివృద్ధి అయినది బృహతి (భా). (114ఎ) పంక్తిః పఞ్చపదా। 8 x 5 = 40. (115) త్రిష్టుప్ స్తోభత్యుత్తరపదా, కా తు త్రితా స్యాత్, తీర్ణతమం ఛందః త్రివృద్వజ్రః తస్య స్తోభతీతివా యత్త్రిరస్తోభత్, తత్ త్రిష్టుభస్త్రిష్టుప్త్వమ్. ఇతివిజ్ఞాయతే, నిరు 7-3, త్రితా అనగా నెక్కువ స్తుతింపబడినది. ఎట్లు; శాకలేయ ఋగ్వేదసంహితలో మొత్తం 10402 ఋక్కులు, వానిలో త్రిష్టుపలు 4253, గా=2451, ఉ = 341, అను = 1348 వగైరా అందుకని తీర్ణతమం అంటాడు. మరియు వజ్రాయుధమును ముమ్మారుస్తుతించిన ఛందస్సు గావున ఇంద్రునికి ప్రీతికరము. (116) జగతీ - జగతీ గతతమం ఛన్దః జలచరగతిర్వా, జల్గల్యమానోఽ సృజత్ ఇతి చ బ్రాహ్మణమ్ (నిరు). మిక్కిలి చివరి వరకు నడకగల ఛందస్సు, క్షీణ హర్షుడై ప్రజాపతి దీనిని దర్శించి నాడని బ్రాహ్మణము. (117) విరాడ్ = ''విరాజనాద్వా విరాధనాద్వా విప్రాపణా ఉధికాక్షరా'' (నిరు), విరాట్ లను పేరు సంపూర్ణాక్షరత్వంవల్లగాని ఊనాక్షరవములుగలుగుటవలనగాని (ఊనం=తక్కువ), అధికాక్షరములు గలుగుటవలన గాని విరాట్. ఈ పిం.ఛం.శాలో విరాట్ రెండర్థములలో వాడబడును , (1) విరాట్ విశేషణము, 2 అక్షరములు తక్కువైన ఛందస్సులకు వాడబడును (మా.సూ 6-51) (2) విరాజోదిశః(సూ 4-05) వివరణ దశాక్షరపాదము (లు) విరాజఃలని చెప్పబడును (118) పిపీలికామధ్యేత్యావమికమ్ - ''పిపీలికాపేలతేర్గతి కర్మణః'' (నిరు 7-3) గత్యర్థక పేలధాతునిష్పన్నము. చిన్నకీటకము, చీమ, చీమకి నడుమసన్నము. క్షీణమధ్య, మధ్య పాదములయక్షర ప్రాయము తక్కువగానున్న ఛన్దస్సులకు సామాన్య విశేషణము. (119) నిచృత్,హింస రహిత ఛందస్సు. ఇవి ఛందోనామములకు నిరుక్తవచనములు.

A5-200 ఇతర నిర్వచనములు - ''పైంగలం'' - పింగల మునిప్రోక్త ఛందః సూత్రమ్ / ఛందోవిచితి, ఇది ఛందఃశాస్త్రమనుమాటకు పర్యాయవాచక పదముగా నిలిచినది. (201) యదక్షర పరిమాణం తచ్ఛన్దః ॥ ఋ. సర్వా 2-6 (202) ఛందోఽక్షరసంఖ్యావచ్ఛేదకముచ్యతే ॥ (203) అక్షరేణ మిమతే సప్తవాణీః॥ ఋ. సం.1-164-24 (204) అక్షరాణ్యేవ సర్వత్ర నిమిత్తం బలవత్తరమ్ ॥ ఋ. ప్రా.17-21,

(205) తాని త్రీణి సమాగమ్య సనామాని సనామతత్। ఏకం భవత్య్యాషిచ్ఛన్దస్తథా గచ్ఛన్తి సమ్ద్రుదమ్ ॥ ఋ. ప్రా.16-07. (206) ఏవం త్రిప్రకృతీ న్యాహూర్యక్తాని చతురుత్తరమ్। ఋషిచ్ఛన్దాంసి॥ ఋ. ప్రా. పటలం 16-సూ.08 (ఆర్షఛందో వివరణము) (207) త్రైః ప్రాయోమన్త్రః శ్లోకశ్చవర్తతే॥ ఋ. ప్రా 16-09

(208) శ్లో॥ ఉదాత్తే నిషాదగాన్ధారావాఽనుదాత్తఽ ఋషభధైవతా।

స్వరితః ప్రభవాహ్యేతే షడ్జ మధ్యమ పఞ్చమాః॥

(209) ''నాచ్ఛన్దసి వాగుచ్చరతి ఇతి నిరు 7-2. పాణినిశిక్షా. దుర్గాచార్యటీకాయాం.।

(210) ఛన్దోహీనో న శబ్దోస్తి న ఛన్దః శబ్దవర్జితమ్ ॥ భరతముని నాట్యశాస్త్రము 14 అధ్యా - 45 శ్లో

(211) ఛన్దోభూతమిదం సర్వం వాఙ్మయం స్యాద్విజానతః।

నాఽచ్ఛన్దసి న వాఽచ్ఛన్దే శబ్దశ్చరతి కశ్చ న॥ ఋగ్యజుషపరిశిష్టంలో కాత్యాయనుడు.

(212) ఛన్దోభాగ్వాఙ్మయం సర్వం, న కి ఞ్చి చ్ఛందసాం వినా॥

A 6 ఛందస్సుల-బీజగణిత సూత్రములు

A6-01 - సంకేతములు

గాయత్ర్యాది ఛందస్సులకెన్నెన్నియక్షరములో నన్నింటిని గుర్తుపెట్టుకొనుట మిక్కిలి కష్టము. 2వ అధ్యాయంలో ఛందస్సుల యంకగణితవృద్ధిక్రమము. ARITHMATICAL PROGRESSION పింగళహర్షి చూపియున్నాడు. ప్రథమసప్తకంలో 56 భేదముల యక్షరసంఖ్య సాధించుటకు లఘు బీజగణితము ELEMENTARY ALGEBRA సూత్రములతో మార్గము చూపబడుచున్నది. గుర్తుంచుకొన వలసినది యొక్కటి గలదు- '' గాయత్రీ చతుర్విగ్ంశత్యక్షరా త్రి పదా షట్కుక్షిః '' తై- ఉప 4-35. ఈసంఖ్య 24. ఇది పింగళుడిచ్చిన ఆర్షీసంఖ్య పిం.సూ. 3-16. ఆర్షీ గాయత్రి = 24. గాయత్ర్యాది సప్తఛందస్సులకు వరుసగా 1 నుండి 7, ఇవే దైవీ అక్షర సంఖ్యలు.

దైవీ సంఖ్యలుః-	అష్టవిధభేదములకు — బైజిక సంకేతములు	
గాయత్రి-1	దై-దైవీ	యా- యాజుషీ
ఉష్ణిక్-2	ఆ- ఆసురీ	మ్నీ-సామ్నీ
అనుష్టుప్-3	ప్రా-ప్రాజాపత్యా	ర్చీ- ఆర్చీ
బృహతి - 4	ర్షీ- ఆర్షీ(ఋషిచ్ఛన్దము)	హ్మా-బ్రాహ్మీ
పంక్తి - 5		
త్రిష్టుప్-6		
జగతి-7		

ఆర్షీసంఖ్య ఏఛందస్సుకైనా సులువుగా. గుర్తుంటుంది. ఎలా? దీనిలో చతురక్షరవృద్ధి నాలుగు (Common difference).

గాయత్రి	24	పంక్తి	36+4
ఉష్ణిక్	24 +4	త్రిష్టుప్	40+4
అనుష్టుప్	28+4	జగతి	44+4=48
బృహతి	32+4		

A6-02 ప్రథమసప్తక ఛందోభేదములకు సూత్రములు

ఈ దిగువ సూత్రములతో భేదములు వచ్చును. ఇవి ఛందస్సుల పరస్పరసంబంధము తెలుసుకొనుటకు విద్యార్థులకుపయోగపడును.

ఆ=16-దై; ప్రా = 4x దై+4; సా్మ్న=ర్షీ x 1/2; ప్రా = ర్షీ-16; యా= ర్షీ x 1/4; ర్చ్= ర్షీ x 3/4; ర్షీ = 4x దై+20; హ్మా = 6xదై + 30; ర్షీ = ప్రా +16

గాయత్రి ఉష్ణిక్ అనుష్టుప్ బృహతి పంక్తి త్రిష్టుప్ జగతిలకు

వరుసగా 6 7 8 9 10 11 12

గాయత్రికి 'యజాషాంషట్' అనే సూత్రంవల్ల గా = 6, అని. పైవి యన్నియును యాజుషీ ప్రమాణములు.

కావున వీనిలో ఏ ఛందస్సునకైనను-

(i) యాజుషీ = 1x (6 నుండి 12) (ii) సా్మ్న=(1+1) (6 నుండి 12)

(iii) ర్చ్ = (1+2) x (6 నుండి 12) (iv) హ్మా= (1+2+3)(6 నుండి 12)

గుణకములు వరుసగా 1; (1+1); (1+2); (1+2+3) యాజుషీ, సామ్నీ, ఆర్చీ, బ్రాహ్మీలకు గలవు.

హ్మా= 2x ర్చ్.

దైవీ ఛందస్సు సంఖ్యనుండి ప్రాజాపత్యోత్తర ఛందోక్షర సంఖ్య తెలియుట :-

దైవీ ఛందస్సులు వరుసగా 1 నుండి 7 ('గా' నుండి 'జ' వరకు) గదా !

యా =1x (5+దై) ర్చ్= (1+2)x(5+దై)

సా్మ్న = (1+1)x(5+దై) హ్మా= (1+2+3)x(5+దై)

ఈ సూత్రములలో '5' అను స్థిరాంకమెందుకు వచ్చినది? అది ప్రాగ్గాయత్రీ ఛందస్సులు ఐదు గనుక- కావున గాయత్రి ఆరవ ఛందస్సు. 24/4=6 (ప్రాగ్గాయత్రుల యాజుషీ సంఖ్యలు వరుసగా 1,2,3,4,5 అని యుండవలెను - ఛందః శాస్త్రములలో వీనిని చెప్పనేలేదు, కేవలము వరుసను అర్థము చేసుకొనుటకు వ్రాసితిని)

A6-03 అక్షర న్యూనాధిక్యతా విశేషణములు:-

ఈ చెప్పబోవు విశేషణములు, (6-59, 6-60 సూ॥లలో వచ్చినవే) ఛందస్సు యొక్క పూర్ణాక్షరసంఖ్యకే వర్తించును. ''పాదః'' అధ్యా. 4-1 సూత్రమునకు తరువాత వచ్చినది కావున ఇవి అక్షర ఛందస్సులకును పాదాక్షరనియతిగల ఋక్కులకును వర్తించును. ఆర్షఛందస్సుల నియమములన్నియును ప్రథమసప్తకానికి వర్తించవు.

నిచృత్ =సంఖ్య-1 విరాట్ =సం-2

భురిక్ = సం+1 స్వరాట్ = సం+2

'సం' అను బీజముద్దిష్ట ఛందోక్షర సంఖ్య "n". న్యూనాధికత్వము వ్యూహనమువలన ఋఙ్మంత్రములో పరిహారముకానిచో నిచృదాది విశేషణములు వేరును. యజుస్సులలో వ్యూహనము చేయవలసిన పనిలేదు. మన్త్రము ఛందోక్షర సంఖ్యకు సరిపోనప్పుడు విశేషణములు వాడుదురు. ఈ విషయములో అపవాదములు గలవు. ఋగితరవేదములందు ఏకపదా ఋక్కులు యజుస్సులుగాను, కొన్ని యజుస్సులను ఋక్కులుగాను భ్రమపడుటకును ఆస్కారము లేకపోలేదు.

A6-04 ద్వితీయ సప్తకము

	అతిజగతి - శక్వరి	అతిశక్వరి	అష్టి	అత్యష్టి	ధృతి	అతిధృతి
ఆర్షీ అక్షరసంఖ్య	52	56	60	64	68	72	76
దైవీ సంఖ్య	8	9	10	11	12	13	14

రెండవ సప్తకంలో గూడా ప్రథమ సప్తకములో వలె దైవీ, ఆసురీ, ప్రాజాపత్యా భేదములను 8-07 సూత్రం వద్ద రేఖాపటములో చూడవచ్చును. ఇవి పింగళసూత్ర సంభూతములుగావు. నిదానసూత్రకారుడు పతంజలి నిర్దేశించినవిగా తెలియవలెను. ఈ ఛందస్సులకు దైవీ 8 నుండి 14 వరకు అక్షర సంఖ్య, ఆసురీ 8 నుండి 2 వరకు, ప్రాజాపత్యా 36 నుండి 60, ఆర్షీ 52 నుండి 76 వరకు.

అతి ఛన్దస్సూత్రములు దైవీ నుండి తెలియుటకు :-

(i) ఆ = 16-దై (ii) ర్షీ = 4దై+20 (iii) ప్రా = 4 దై+4=ర్షీ-16 మరియును గుణకార, భాగాహారముల తరువాతనే సంకలన వ్యవకలనములు చేయవలెను

A6-05 తృతీయసప్తకము -

దీనికి ఆర్షీ సంఖ్య తప్పించి మిగిలిన సప్తవిధభేదములలో నొక్కటిగూడ నన్వయించదు కాని A6-03లో చెప్పిన విశేషణములు వాడబడుచున్నవి.

A 7 – ఛందస్సుల వర్గీకరణము

A7-01 - సాధారణ విధిః-

ఛందస్సులను రెండు మూడు విధములుగా వర్గీకరణముచేసి చూపవచ్చును. సాధారణముగా (1) లౌకికములు (2) వైదికములు

A 7–02 – హలాయుధ విధిః-

హలాయుధభట్టు మూడు విధములుగా చూపెను. (1) వైదికములు (2) లౌకికములు (3) ఉభయాత్మకములు. ఉభయాత్మకములనగా వైదిక-లౌకికమను రెండు లక్షణములును గలవి. లౌకిక ఛందస్సులనగా "అథ లౌకికమ్, 8-08 (౫-౧౧)" తరువాత ప్రవేశపెట్టబడినవి.

ఈ విభాగము నందు చూపబడిన విభజనమునకు భట్ట హలాయుధుని సమర్థనము వివరించుచున్నాను.

8-08, సూత్రమును వ్యాఖ్యానిస్తూ పూర్వేషాం ఛందసాం వైదికత్వమేవ। ఇతః ప్రభృత్యార్యాదీనాం చూలికా పర్యన్తానాం లౌకికత్వమేవ। సమాన్యాదీనాముత్కృతి పర్యన్తానాం వైదికత్వం లౌకికత్వం చ। (5 వ అధ్యాయం వృత్తి) - దీని భావము-

(1) 24 అక్షరములనుండి 104 అక్షరముల పర్యన్తము వైదికములు. నా అభిప్రాయంలో 4 నుండి 20 వరకునున్న ఉక్తాదులు గూడ వైదికములలో చేర్చవలసియున్నవి. ఇవి పైంగళములని నేను వేరొక చోట వ్రాసియున్నాను.

(2) ఆర్యాదులతో స్వరా అర్థం చార్యార్థమ్ 8-14 (౪-౦౪), నుండి "చూలికైకాన్న త్రింశదేకత్రింశదంతేగ్" 10-12 (౪-౫౨) వరకును కేవలం లౌకికములే. లౌకిక ఛందస్సూత్రములు 5 నుండి 8 అధ్యాయములలో గలవు. వీని మూల పాఠము ఈ గ్రంథములో నివ్వబడినది, అనువాదం లేదు.

(3) సమాన్యాదులు : 'గ్లౌసిసమానీ' నుండి 11-05 (౫-౦౫) నుండి ఉత్కృతి ఛందస్సు నందలిదైన అపవాహక 17-11 (౭-౩౧) మనువృత్తము 26వ ఛందస్సు. 104 అక్షరములు గలది. ఈ రెండు సూత్రముల మధ్య పఠింపబడునవన్నీ, లౌకిక-వైదిక

లక్షణములుగలవి. '' ఉత్కృతి పర్యన్తానాం'' అనువాక్యము సూత్రమున కన్వయింపరాదు. అక్కడ ఉత్కృతి ప్రారంభ ఛందస్సు, ఈ సందర్భములో సమాన్యాదులే గాక జగతి (15-07)(౬-౨౭) నుండి చూడగా 17-11 (౭-౩౧) వద్ద అనగా ఉత్కృతి చివరికి వచ్చుచున్నది. ఉత్కృతి యను శబ్దములేదు గాని చూపబడినవి 26 ఛందస్సులే.

ఛందస్సులు దైవీ ఆసురీ ఆర్షీ....బ్రాహ్మీ అను అష్టభేదములతో నున్నవి గదా! ఇవి యన్నియును లౌకిక ఛందస్సులేనా యని సందేహమువచ్చును. అందుకు, '' ఆత్రైష్టుభాచ్చ యదార్షమ్'' (౪-౦౩) సూత్రానికి ''గాయత్ర్యాదిత్రిష్టుప్ పర్యన్తం యదార్షం ఛన్దోజాతం వైదికే వ్యాఖ్యాతం, లౌకికే చ ద్రష్టవ్యమ్ । కిం చ తదార్షమ్? చతుర్వింశదక్షరా గాయత్రీ, అష్టావింశత్యక్షరోష్ణిక్, ద్వాత్రింశదక్షరాఽనుష్టుప్, షట్త్రింశదక్షరా బృహతీ చత్వారింశదక్షరాపఙ్క్తిః, చతుశ్చత్వారింశదక్షరా త్రిష్టుప్'' అని వైదికభాగంలో చెప్పిన ఆర్షీ ఛందస్సులు లౌకికవములోను వచ్చినవి. ఈ సంఖ్యలు 8-10 (౪-౧౦), ''పాదశ్చతుర్భాగః'' అను సూత్రాధికారం వల్ల పాదానికి నాలుగవ వంతు అక్షరములు కలిగి యుండును. ఎట్లనగా ఆర్షీగాయత్రికి 24 లౌకికంలో 24/4= 6 అక్షరములు గాయత్రి పాదానికి. అతి ఛందస్సులలో జగతి (ఆర్షీ)కి, లౌకికంలో 48/4=12 అక్షరాలు పాదానికి.

శౌనకుడు ఋక్ప్రాతిశాఖ్యంలో (ఋ.ప్రా 16-9) ''ఋషిచ్ఛందాంసి। తైః ప్రాయోమన్త్రః శ్లోకశ్చ వర్తతే'' ॥ అని వైదికమునకును లౌకికమునకును ఆర్ష ఛందస్సులనే ప్రమాణముగా చెప్పినప్పుడు పింగళునితో నేకీభవించుట జరిగినది.

శ్లోకోదాహరణాలుః- అత్యష్టి 68 శిఖరిణిపాదం 17, మందాక్రాంత వృత్తము గూడ నిదే! అనుష్టుప్పు 32, పాదము 8. ఇకపోతే వైదికంలో గణముల నియమం లేదు. లౌకికవములందు గణములు, మాత్రలు, యతులు, వైషమ్యములు చూసుకోవాలి. కుతూహలం ఉన్నవారు వేదములలోనే గాక తమ తమ నామధేయములలో గూడా గణములు, ఛందస్సులు చూచుకొనవచ్చును. ఋగ్వేద విషయంలో ఋ.ప్రాతిశాఖ్యంలో సూత్రప్రాయముగ చూపిన వృత్త తత్వం లౌకికంలోనికి ప్రాకినది.



వాఙ్మయము
A7-03
వైదిక ఛందస్సులు
లౌకిక ఛందస్సులు
అక్షరాత్మకములు
పాదాక్షర గణానుసారి ఋఙ్మంత్రములు
ఋ+య+సా+అథ
కేవలాక్షరగణానుసారి గద్యమంత్రములు
య+సా+అ
(పద్యము) ఋక్కులు
(గద్య) యజుస్సులు
ఉభయాత్మకము
ఏకపద
ద్విపద
త్రిపద పంచపద నవపద
చతుష్పద షట్పద అష్టపద
బంధములు ప్రగాథములు
అ–వి
స–వి
అ–స–వి
అస–వి
అతిచ్ఛందస్సులు
విచ్ఛందస్సులు 104
ప్రాగ్గాయత్రులు
గాయత్ర్యాదులు ప్రథమ సప్తకంలో అష్టవిధభేదములు
అతిఛందస్సులు ద్వితీయ సప్తకంలో చతుర్విధభేదములు
కృత్యాదులు తృతీయసప్తకంలో అర్ధచ్ఛందస్సులు
24–48
52–76
80–104
సాంకేతిక– అక్షర వివరణము –
అ= అర్ధసమ
స= సమ
వి= విషమ
V= టిక్
స్వరాట్ +2
భురిక్ +1
నిచృత్ –1
విరాట్ –2
–3
కృత
త్రేతా
ద్వాపర
కలి



నోటు:-

అక్షరము – ఏకమాత్రికమైనా ద్విమాత్రికమైనా ఉండును.

వర్ణము – లఘువనియో గురువనియో నిర్దిష్టమైనది,

మాత్రికములు – మాత్రాకాలము సంగీతశాస్త్ర ప్రకారముగాక ఛందః శాస్త్ర ప్రకారము ఉండును.

A8-0 స్వాధ్యాయము - వైదిక చ్ఛందశ్శాస్త్రము

పింగళచ్ఛందశ్శాస్త్రాధ్యయనము, బ్రహ్మ యజ్ఞములోనున్నదా? అను ప్రశ్నకు నిశ్చయముగా ఉన్నదని చెప్పవలెను. దీనికి బ్రహ్మయజ్ఞమనేమి? స్వాధ్యాయమనగా నేమి? వేదాంగములేవి? వేదాంగములు బ్రహ్మయజ్ఞములో వచ్చునా? ఛందఃశాస్త్రమునకు వేదాంగత్వము గలదా? వైదిక ఛందమును చెప్పిన గ్రంథములు ఇంకను కొన్ని యుండగా పింగళ ఛందః సూత్రమునే వేదాంగమనుటకు కారణమేమి? వీనికి ప్రమాణ వాక్యములు గలవా?

స్వాధ్యాయము :- ఉపనీతునికి వేదాధ్యయనము విహితము, దీనియందు అధ్యాపకుడు ప్రవచనము చేయునప్పుడు వటువులు నేర్చుట, నేర్చినది, ధారణార్థము ఆవర్తనము చేయుట విధి. ఉపనయనమే ప్రతివేదమునకు విడిగా విధింపబడినది. ఏదో ఒక వేదశాఖతోనే వేదారంభము ఉపాకర్మసమయము నందు చేయబడుచున్నది. ఏ శాఖవారైనను ఇంచుమించు ఆచారమిదియే. అధ్యయనమారంభించిన వారుగాని అధ్యయనం పూర్తి చేసుకున్నవారుగాని నిత్యము పఠించుటను స్వాధ్యాయమనుచున్నారు. మొదట నాలుగు వేదములొకటిగా ఉన్నవని అవియజూరూపంలో ఉన్నవని చెప్పబడినను, మన వైదిక సంస్కృతి యంతటను, వేదము నాలుగు వేదములుగా దర్శనమిచ్చినది.

గౌతమ ప్రణీతం ధర్మసూత్రం 7వ అధ్యాయమునకు తన మితాక్షరా వ్యాఖ్యలో హరదత్తుడు చతుర్దశ విద్యలను చూపెను.

శ్లో : అఙ్గాని, వేదాశ్చత్వారో మీమాంసాన్యాయవిస్తరః ।

పురాణం ధర్మశాస్త్రం చ విద్యాహ్యేతాశ్చతుర్దశ ॥

యని చెప్పి చతుర్దశ విద్యాస్థానములను పేర్కొనెను.

ఆరు వేదాంగములతో నాలుగు వేదములు, మీమాంస, న్యాయవిస్తరము, పురాణము. ధర్మశాస్త్రము గలిపి 14 విద్యలు.

మీమాంస- అనగా పూర్వోత్తరమీమాంసలు రెండును కలిపియే గ్రాహ్యములు. ముండకోపనిషత్తు. 1-1-4/5 వాక్యములు - "ద్వే విద్యే వేదితవ్యే । ఇతి హస్మ తద్

బ్రహ్మ విదోవదన్తి పరా చైవాపరా చ । తత్రాపరా ఋగ్వేదోయజుర్వేదః, సామవేదోఽథర్వవేదః, శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛన్దో జ్యోతిషమితి । అథ పరా, యయా తదక్షరమధిగమ్యతే ॥ నృసింహ తాపిన్యుపనిషత్తులో (1-2)'' ''ఋగ్యజుః సామాథర్వాణశ్చత్వారో వేదాః సాఙ్గాః సశాఖాశ్చత్వారః పాదాభవన్తి॥''

స్వాధ్యాయ బ్రాహ్మణంలోనున్నంత స్వాధ్యాయ బ్రహ్మయజ్ఞ ప్రశంస మరి యే ఇతర శ్రుతి యందును గానరాదు.

శ్రుత్యాచమనము -''యత్సవ్యం పాణిం పాదౌ ప్రోక్షతి యచ్ఛిరశ్చక్షుషీ నాసికే శ్రోత్రే హృదయం వఽఽలభతే తేనాఽథర్వాఙ్గిరసో బ్రాహ్మణానీతిహాసాన్పురాణాని కల్పాన్గాథానారాశంసీః ప్రీణాతి॥ ఈ ఆచమనమునకు గొప్ప ఫలము గలదని సంస్తుతి చేయబడినది.

ఇచ్చట ఆచమనవిధానములో కడపటిదైన అంగస్పర్శన క్రియామాత్రము చేత అథర్వాంగిరస వేదము, బ్రాహ్మణేతిహాసాదులు ప్రీతి చెందుచున్నవి. ఈ గ్రంథములన్నియును పఠింపవలెనను మాట ముఖ్యకల్పముగా దీనిలో చెప్పబడ లేదు. కాని ఆంధ్రబ్రాహ్మణుల యొక్క బ్రహ్మయజ్ఞవిధానములో చతుర్దశవిద్యలు చోటు చేసుకొన్నవి. బ్రహ్మయజ్ఞారంభములో ప్రణవోచ్చారణము చేయుచు ప్రణవమును, మరియును వ్యాహృతి త్రయమును భూః భువః, స్వః, గూడ వేదత్రయ ప్రతినిధిగా సత్య స్వరూపము గాతలంచుట బహు శ్రుత్యభిప్రాయము.

ఇక దేవీ భాగవతము, 11 స్కంధము, 20 అధ్యాయంలో బ్రహ్మయజ్ఞవిధి గలదు-

శ్లో॥ ... . ఇషే త్వోర్జ ఇతీవహి॥

అగ్న ఆయాహి రిత్యేవం శన్నోదేవీరితీతిచ।

అథైతస్య సమామ్నాయో వృద్ధిరాదైజితీవహి॥ 8

శ్లో॥ అథశిక్షాం ప్రవక్ష్యామి, పంచసంవత్సరేతిచ।

యమరసతజభనే త్యేవ గ్లౌర్గ్మా ఇత్యేవకీర్తయేత్॥ 9

శ్లో॥ అథాతో ధర్మజిజ్ఞాసా అథాతో బ్రహ్మ ఇత్యపి।

తచ్ఛంయోరితి ప్రోచ్య బ్రహ్మణే నమ ఇత్యపి॥ 10

దేవీభాగవతంలో కొన్నివిషయములు ఋష్యాదికము తర్పణాదులు శాఖాంతరములకు సంబంధించిన విషయములు చెప్పబడినవి. 9వ శ్లోకంలో ''యమ'' అని.

నిరుక్తములో యాస్కుడు - సాక్షాత్కృత ధర్మాణ ఋషయో బభూవుః। తేఽవరేభ్యోఽసాక్షాత్కృత ధర్మభ్య ఉపదేశాన్ మన్త్రాన్ ప్రాదుః। ఉపదేశాయ గ్లాయన్తోఽవరే బిల్మగ్రహణాయేమం గ్రంథం సమామ్నా సిషుర్వేదం చ వేదాఙ్గాని చ॥ నిరు. 1-20.

శ్లో॥ షడ్భిరఙ్గై రుపేతాయ వివిధైరవ్యయైరపి।

శాశ్వతాయ నమస్కుర్మో వేదాయ చ భవాయ చ॥. (భాష్యము) ఈ షడఙ్గముల తోను దశావ్యయములతోను శివతత్త్వము 14 విద్యలుగా ప్రకాశించుచున్నది.

చతుర్దశవిద్యాధ్యయనములో ప్రవృత్తి ఉత్తమోత్తమము. అశక్తులను దృష్టిలో నుంచుకొని ఉపనీతుల అధ్యయనం గూర్చి యాజ్ఞవల్క్యుడు- ''వేదానధీత్య, వేదౌ వా వేదం వాపి యథాక్రమం'' ఇతి. ఏక వేద పక్షే పితృపితామహాది పరంపరాప్రాప్త ఏవ వేదోఽధ్యేతవ్య ఇత్యభిప్రేత్య, ''స్వాధ్యాయోఽధ్యేతవ్యః'' తై. ఆ. 2-15 ఇతి ''స్వ'' శబ్ద ఆమ్నాతం తచ్చాధ్యయనం న కామ్యం కింతు నిత్యమ్'' అని.

స్వాధ్యాయ శబ్దానికి పితృపితామహాదుల ద్వారా సంక్రమించిన వేదము ముఖ్యము అని, ఇది పఠించుట నిత్యమని అనగా తప్పదని చెప్పబడెను.

సూ: అథాఽపి వాజసనేయి బ్రాహ్మణమ్। బ్రహ్మయజ్ఞో హ వా ఏష యత్స్వాధ్యాయ స్తస్యైతే। ఆప. ధర్మ.సూ 1-12-3సూ ''అథాపి, అపి చ స్వాధ్యాయో నామ యదేష బ్రహ్మయజ్ఞః, బ్రహ్మవేదః తత్సాధనోయాగః యథా దర్శపూర్ణమాసాదయః పురోడాశాదిసాధనాః, హ వై, శబ్దౌ ప్రసిద్ధిం ద్యోతయతః (హరదత్త కృతోజ్జ్వల వ్యాఖ్యాయామ్)

బ్రహ్మయజ్ఞ విధిలో చేయబడు అధ్యయనమే స్వాధ్యాయము.

పంచమహాయజ్ఞముల ప్రశంస మన్వాది శాస్త్రములందును, పురాణములందును గూడ

గలదు. దేవయజ్ఞః పిత్ర్యయజ్ఞో భూతయజ్ఞోమనుష్యయజ్ఞో బ్రహ్మయజ్ఞ ఇతి । అవి స్వా. బ్రా. లోనే ఉన్నది.

ఇట్లు చెప్పబడిన అయిందింటిని ఇదివరకు వైశ్వదేవ పరులు అనుష్ఠించుచుండిరి. ఇందలి బ్రహ్మయజ్ఞము నొక్క మంత్రముతోనే సరిపెట్టుటగలదు. స్వాధ్యాయపరమైన బ్రహ్మయజ్ఞం యొక్క విధివిధానములు, ఫలశ్రుతి వేఱుగనున్నవి.

బ్రహ్మయజ్ఞప్రయోగ గ్రంథములందు, (ఆంధ్ర దేశములో ముఖ్యముగా రెండు గలవు. ఒకటి క.మార్కండేయ శర్మగారి నిత్యకర్మాష్టకము, 2వది, చల్లా, లక్ష్మీనరసింహశాస్త్రిగారి ''బ్రహ్మయజ్ఞము'' (బందరు). వీనిలో దీని వహాలిక సిద్ధాంతములు గాని మాహాత్మ్యముగాని వర్ణింపబడ లేదు. తైత్తిరీయారణ్యకం, 2వ ప్రపాఠకానికి ఉన్న సాయణ భాష్యములోని, సారాంశము వ్రాసి సాంగస్వాధ్యాయ స్వరూపమగుట వలన బ్రహ్మయజ్ఞమును ప్రకాశింపజేయుట నా ఆశయము. కేవలం వేదభాగములే పఠించుచు సాంగాధ్యయనము గూర్చి తలపెట్టనిచో, వేదపురుషుని అంగములను నిర్లక్ష్యము చేసిన యట్లగును. పూజలలో గూడ అంగపూజకు ప్రాముఖ్యంగలదు. అందుచేత స్వాధ్యాయ బ్రాహ్మణం నవమానువాకము నుండి 13 అను వాకం వరకు పఠింపబడిన శ్రుతి విశేషములను సంగ్రహపఱచి యథాఽవకాశం వ్రాయుచున్నాను.

కల్పాదియందు పుట్టుటచే అజాలనబడెడి పృశ్నులు స్వయంగా తాము నిర్మలులైనప్పటికి తపము చేసిరి. స్వయంభుబ్రహ్మ మూర్తీభవించి వీరికి ప్రత్యక్షమయ్యెను. సర్వకామప్రదమైన యొక యజ్ఞమును కోరుకొన్నవారై ఆదేవతనుపాసించిరి (స్వయంభుబ్రహ్మను) ఆ దేవతాఽను గ్రహమువలన (ముందు చెప్పబోవు) బ్రహ్మయజ్ఞము వారికి గోచరించినది. ఆ యజ్ఞమును ఋషులు ఆచరించి, తద్వారా దేవతలను పూజించిరి.

''యదృచోధ్యగీషత''....బ్రహ్మయజ్ఞమంటే, ఏమిటి? బ్రహ్మ=వేదము దాని అధ్యయనము, ఇది యజ్ఞమెట్లా అయింది? అవే ఆపోహనుతొలగించుట కొఱకు ఆహుతీ విశేషములను శ్రుతి చెప్పుచున్నది- పాదబద్ధ మన్త్రముల (ఋక్కులు) ను ఆ ఋషులు అధ్యయనము జేసిరి. అంటే క్షీరాహుతి హోమం వల్ల దేవతలకు కలిగే తృప్తి ఋగధ్యయనమువల్ల సంపన్నమయినది - యజురధ్యయనం వల్ల ఘృతాహుతులు, సామాధ్యయనం వల్ల సోమాహుతులు అథర్వాంగిరసము (అథర్వవేదము) వల్ల తేవ

ఆహుతులు, బ్రాహ్మణ (ఆరణ్యకం ఇట్టిదే)ములు, "వాయవ్యగం శ్వేతమాలభేత" వంటి కర్మబోధకములు, ఇతిహాసములు, మహాభారతాదులు; పురాణములు బ్రహ్మాండాదులు. లేదా ''దేవాసురాస్సంయత్తా ఆసన్'' గూడనితిహాసములే. వేదములో సంకేతమాత్రముగా వచ్చిన ఇతిహాసము గాక రామాయణమహాభారతాదులలో ఉన్న ఇతిహాసములు గ్రహింపవలెను. '' ఆత్మావా ఇదమగ్ర ఆసీన్నాన్యత్కి౦చన మిషత్'' మొదలుగా సృష్ట్యాది మొదలైనవి చెప్పినవి పురాణములు. కల్పములు శ్రౌతగృహ్య కర్మలను ప్రతి పాదించునవి. కాష్ఠ్యాదులు యమగాథలతో పరిగానము చేయబడినవి, గానము చేయబడు విశేష మంత్రములు గాథలు. ''నరాశంస'' పదము గలిగినవి నారాశంస్యలు, ''హోతా యక్షన్నరాశంసమ్'' మొదలైనవి. ఇవి మన్త్ర బ్రాహ్మణములలో పఠింపబడునవైనను, ఫలాతి శయము దెలుపుట కొఱకు పునరుక్తి. నారాశంస్యలు గూడా బ్రాహ్మణములలోనివే అయినను విశేష అంగముగా చెప్పబడినవి.

బ్రాహ్మణేతిహాసముల యనంతరము చెప్పబడిన వాని యధ్యయనము మేదాహుతులు అనగా మాంసాహుతుల వంటిదై దేవతల ఆకలి రూపమగు కష్టమును తీర్చెను. స్వాధ్యాయము జేయుటచే కలిగిన తృప్తివలన ఆకలి విస్మరింపబడెను.

ఇచ్చట ఒకవిషయము దేవతల శరీరములు మన శరీరముల వంటివి గావు. ఆకలి బాధ, తృప్తి వలన మనసునుండి తొలగును. అంతట క్షుద్రూప పాపరహిత దేవతలు స్వర్గమునకు వెళ్లిరి.

ఋషులు, పృశ్నులు, ముందు చెప్పిన అధ్యయన ఫలము చేత జగత్కారణుడైన బ్రహ్మయొక్క సాయుజ్యమును గాంచిరి. బ్రహ్మజ్ఞానము ఉత్పత్తి యగుట ద్వారా బ్రహ్మయజ్ఞమును ముక్తికారణమనుట యుక్తమే. అందుచేతనే జ్ఞాన సాధనములలో వేదానువచనమునకు ప్రాధాన్యమిచ్చి వాజసనేయులు చెప్పుచున్నారు.

''తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన'' అని. ఇక తై. ఆ. లో '' మహాయజ్ఞాః సతతి ప్రతాయన్తే సతతి సంతిష్ఠన్తే .... బ్రహ్మయజ్ఞ ఇతి''

ఈ యజ్ఞము ప్రతిదినము అనుష్ఠింపబడును ప్రతిదినము సమాప్తి జేయబడును. కొన్ని యజ్ఞములు దినాంతరములందు సమాప్తి చేయబడును. బ్రహ్మయజ్ఞాదులు - ఒక దినముననే - ప్రారంభము సమాప్తియును గలవి.

బ్రహ్మయజ్ఞము యొక్కలక్షణము :-

"యత్స్వాధ్యాయ మధీయీతైకామప్యృచం యజుః సామవా తద్బ్రహ్మయజ్ఞః సంతిష్ఠతే" - సాధారణముగా పితృపితామహాది పరంపరగా సంప్రాప్తమైన వేదశాఖయే స్వాధ్యాయము, అయినను తెలిసిన ఋగాది అన్యతమమగు దాని వాక్యము నొక్కటైనను పఠించి అంతటితో పూర్తి జేయుట కూడ బ్రహ్మయజ్ఞమే. కాని విశేషాకారంగా అధ్యయనం చేసే బ్రహ్మయజ్ఞఫలం విడివిడిగా ప్రశంస గాంచుచున్నది.

"యదృచో உధీతే పయసః కూల్యా......"

కూల్యాః అంటే మహానదులు. ఋగధ్యయనము వలన స్వధాకారంతో దత్తమైన హవీరూపమైన క్షీరపూర్ణమహానదులు అతని (యజమానుని) పితరుల కొరకు ప్రవహించును. యజురధ్యయనము ఘృతమహానదులను, సామాధ్యయనము సోమరసమహానదులను, అథర్వ వేదాధ్యయనము, మధుప్రవాహములను, బ్రాహ్మణములు వాని అధ్యయనము మాంస సంబంధి ప్రవాహములను గూర్చును. ఈ విధముగా పితృతృప్తి గూర్చి ప్రశంసించినది. దేవతాతృప్తినిగూడా, ఇదే విధముగా బ్రహ్మయజ్ఞాధ్యయనము, ఏయే ఆహుతులు కలిగించునో చెప్పెను. ఘృతాహుతులు, సోమాహుతులు మేదాహుతుల యొక్క ప్రవాహములుగా దేవతలకు సంతృప్తిని గలిగించును. ఇట్లు తృప్తులైన దేవతలు యజమానునికి ఆయుస్సు, తేజస్సు, శ్రియము, బ్రహ్మవర్చస్సు అన్నాద్యము మున్నగు వానిని ఇచ్చి సంతోష పెట్టుదురు. తేజస్సనగా శరీరకాంతి, వర్చస్సనగా బలము.

11వ అనువాకంలో బ్రహ్మయజ్ఞము చేయునతడు నివాసగృహముల ఆచ్ఛాదనములు (ఇంటికప్పులు) గూడ కనపడని యంత దూరము గ్రామము నుండి తూర్పునకు గాని ఈశాన్యమునకుగాని వెళ్లి, (సూర్యోదయానంతరం) ఉపవీతుడై ఉత్తరీయమును, నూలుపోగుల ఉపవీతమును ఉపవీతిగా ధరించి పూర్వమే శుచిగా నున్నను, "విద్యుదసి విద్యమే.." అను మన్త్రముతో హస్తద్వయప్రక్షాళనమును, ఈ అనువాకములో జెప్పినట్లు శ్రుత్యాచమనమును అవయవ స్పర్శ సహితముగా చేసుకొనవలెను.

ఆచమనాది క్రియాఫలమును శ్రుతి చక్కగా ప్రశంసించినది. ఆసనము మీద గూర్చుండి ఆచమించుట నిషేధింపబడుట చేత ఆచమనమైన తరువాతనే ఆసనగ్రహణము. విశాలమైన దర్భాసనము మీద చక్కగా గూర్చుండుట. "దక్షిణోత్తరౌ పాదౌకృత్వా" అనునది

సుఖాసనము విధానము. దర్భాస్తరణము ప్రయోజనము ఏమి? అధ్యేష్యమాణము బ్రహ్మ (=వేదము), ఇది సః రస మగుట యే! ''సరసమేవ బ్రహ్మ కురుతే'' అని ఉందిగా!

సాధారణముగా ఆచమనమునకు ముందే పవిత్రము ధరింతురు. ''పవిత్రకర ఆచామేత్'' అని యున్నది. కాని ఇచ్చట విశేషవిధి. ఇక్కడ మాత్రము ఆచమనక్రియ పూర్తి అయిన తరువాతనే సుఖాసీనుడై పవిత్రము ధరించి '' ఓమితి ప్రతిపద్యతే''. (శ్రౌతాచమనమునకు మన్త్రమున్నది గాని ఈ శ్రుత్యాచమనమునకు మన్త్రము విధింపబడలేదు.) '' ఏతద్వై యజుః''. '' ఓం'' అనునది యజుస్సు, ఇది త్రయీవిద్యకు, అనగా త్రివిధాత్మక సంపూర్ణవేదమునకు సంక్షిప్తప్రతినిధి రూపము. ''ఓం'' యొక్క ప్రశంస ఆథర్వణికులు, ఛందోగులు, ఐతరేయుల, పిప్పలాదులు, జాబాలురు, వారివారి శాఖలయందు పఠించు వేలు వాక్యములనుదహరించి వేదభాష్యకారులు, ప్రణవముతో చేయు నధ్యయనారంభము యొక్క ఔచిత్యమును మనోహరముగ గీర్తించియున్నారు.

(1) ఓమిత్యేకాక్షరం బ్రహ్మ (2) ఓమితి బ్రహ్మ.... (3) ఋచో అక్షరే పరమే, అనునవే గాక (4) మాండూక్యోపనిషత్తు (5) ఛాందోగ్యమును ఎంతయో మహత్త్వమును చెప్పినవి.

''త్రీన్నేవ ప్రాయుఙ్క్త భూర్భువః స్వరిత్యాహ – ఇచ్చట ''సువః'' అనువ్యాహృతి ''స్వః'' అని చెప్పబడినది. ఇది ఆరణ్యక పాఠము ఋ. వే.లో శు.య.వే.లో ఇట్లే పలుకుదురు. ఇది సత్యస్వరూపము. ఆ ముల్లోకములను ప్రతి పాదించునట్టి మువ్వేదములను పఠించినట్లగును. ఈ వ్యాహృతులే వేదసారము గదా.

తరువాత గాయత్రి పఠనము పదశః, అర్ధర్చశః, అనవానముగ పఠించుట (మూడు పాదములు గలిపి విరామరహితముగా పఠించుట), తరువాత స్వశాఖ నుండియు మఱియును బ్రాహ్మణారణ్యకాదులు, అన్యవేదములు, షడంగములు, అర్థసహితముగా పఠించుట చెప్పి ''నమో బ్రహ్మణే'' అను పరిధానీయము, ముమ్మారు చదివి ప్రణవంతో పూర్తి చేసి * బ్రహ్మయజ్ఞాంగతర్పణము చేయుట సాధారణవిధి.

ఈ ''తత్సవితుః'' అనే సావిత్రీఋక్కునందు ప్రతిపాదిత దేవత సవిత, శ్రియః ప్రేరకుడు. కావున బ్రహ్మయజ్ఞంవలన కర్త శ్రీలు పొందును-

* వృష్టిరసి వృశ్చ మే .... '' అని హస్తప్రక్షాళనం పిదప

ఒకరోజు చేయుబడు బ్రహ్మయజ్ఞం విధానమేమనగా ''తదాది దివసేషు, ప్రజ్ఞాతయైవ ప్రతిపదా, పూర్వస్మిన్ దివసే కించిత్పఠిత్వా, పరేద్యురనుష్ఠానాయాఽయముపక్రమ ఇతి యా ప్రతిపత్ప్రజ్ఞాతా యః ప్రారవ్యప్రదేశే (శో) బుద్ధ్యా స్థాపితస్త్యైవ ప్రతిపదా ప్రారంభప్రదేశేన ఛందాంసి, వేదావయవాన్ పరేద్యుః ప్రతిపద్యతే, ప్రారభతే। పూర్వేద్యుర్యావదధ్యవసితం తత ఏవారభ్యోత్తరే ద్యురధీయీత న తు విప్రయుక్తం కంచిద్వేదభాగమ్॥'' (ఇది 11 వ అనువాక భాష్యము).

పూర్వదినమున ఎంతవరకు పఠించెనో, (ప్రశ్నాంతం గాని అనువాకాంతంగాని పనస చివరగాని ఆపినచోటు గుర్తుపెట్టుకొని తరువాతి దినము చేయు బ్రహ్మయజ్ఞాధ్యయనము అచ్చటినుండి ప్రారంభింపవలెను. ప్రతిరోజు పూర్వోక్త గ్రంథములు ఇట్లే క్రమముగా పూర్తి అయినచో, మరల వానిని ప్రారంభించవచ్చును. ఈ క్రియ యావజ్జీవము సాగును.

అశక్తుడికి అనుకల్ప విధానమును శ్రుతి చెప్పినది. బయటకి వెళ్లుట కశక్తుడు గ్రామమునందే, మనసున పఠింపవలెను. సూర్యోదయం వెంటనే చేయలేనిచో పగలు గాని రాత్రి గాని చేయవచ్చును. శుచియను ఋషి ఈయనకే ఆహ్నేయుడని పేరు. ఈయన మనసాధ్యయనము గూడ ముఖ్య పక్షమే అని చెప్పెను. గ్రామమునందు మనసాధ్యయనము, అరణ్యములో గూడ అశక్తుడు మనసుతో చేయుట, శక్తిమంతుడు యథోచ్చారణము చేసి, కొన్ని సందర్భములలో జిహ్వోస్పందన మాత్రముగను, చేయవచ్చును. దర్భాసనాదులు చెప్పియున్నను. శక్తిలేని వానికి, అలసట మొదలైనవి తప్పించుకొనుటకు మెల్లగా విశ్రమించి (వ్రజన్) గాని కూర్చుని గాని పడుకొని గాని నియమము లేకుండనైన స్వాధ్యాయము శక్త్యనుసారము తప్పక చేయవలెను. అంగలోపమైనదని ముఖ్యము వదలివేయుట యుక్తము గాదు. ఈ విధముగ, రెండవ పక్షము ననుసరించియైనను స్వాధ్యాయము చేసిన వాడు తపస్వియగును. అధ్యయన ఫలము గాంచును. పుణ్యుడును పంక్తి పావనుడునగును.

మరియును మధ్యందినమున ''ప్రబలమధీయీత'' అనగ ఉచ్చతరస్వరమును ప్రయోగించి అధ్యయనము చేయవలెను. ఆకాశములో గనుపించు ఆదిత్యుడే దీని ప్రాప్తియోగ్యుడు. కావున ఆదిత్యరూపుడైన బ్రాహ్మణుడు బిగ్గరగా చదివి ఆదిత్యుడు తీక్ష్ణమగుచున్నట్లు తపము చేసినవాడగును.

ఏ రోజు బ్రహ్మయజ్ఞ మారోజే ప్రారంభింపబడి అదే దినమున పూర్తి చేయబడును.

ప్రాతఃకాలము ప్రారంభించిన బ్రహ్మయజ్ఞమునకు సాయంతనమే అవభృథము. యజ్ఞాంత అవభృథ స్నానము వంటిది . అపోపస్పర్శనము చేసి ఇంటికి వచ్చి ఏది ఇచ్చునో అది బ్రహ్మ యజ్ఞమునందు దక్షిణ. బ్రహ్మయజ్ఞంలో దేవర్షి పితృ తర్పణములు జలముతోనే ఇవ్వబడును. దక్షిణతో క్రతువులకు పూర్తిగదా! ఇది ఇంటి వద్దనే జరుగును. ఈ జలతర్పణముతో బ్రహ్మయజ్ఞమునకు పరిపూర్తి.

వేదాధ్యయనము నివారించు సాధారణ అనధ్యయనకారణములు బ్రహ్మయజ్ఞమునకు యజ్ఞాంగత్వమున యోగ్యములై ఉపకరించు చున్నవి. ఆపస్తంబులు అనధ్యాయ హేతువులుగా చెప్పిన ఉఱుములు, మెఱుములు, (అపర్తౌ=అభ్రంద్రృశ్యమానం యావత్) వర్షము కలిసివచ్చినప్పుడు మూడు దివసములనధ్యాయము. పిడుగులు పడుట తడినేల ఎండి పోవునట్లు గాలి వీచుట అమావాస్యాదివసము వేద సాధారణ గ్రహణ అనధ్యాయ కారణములైనను బ్రహ్మయజ్ఞాధ్యయనము చేయుటకు నిషిద్ధములుగావు.

ఈ యజ్ఞానికి - మేఘము హవిర్ధానము, మెఱుపులే యజ్ఞాగ్ని, వర్షము హవిస్సు, ఉఱుములు వషట్కారములు, (వషట్ - హవిః ప్రదానవాచకము) అవస్ఫూర్జనము,పిడుగు ఇది అనువషట్కారము. వీచుచున్న వాయువు (యజమానుడే) ఆత్మ అని చెప్పబడినవి. అమావాస్య - స్విష్టకృత్తు అను ఆహుతి. సోమయాగంలో హవిర్ధానము యాగానికి విరోధము ఎట్లుగాదో, అట్లే మిగిలిన వానిని ఊహించవలెను. అకాలమునందు ఉత్పాత రూపమైన వాయువు యజమాన స్థానములో ఉండి ప్రకృతిలోని సంపూర్ణ వర్షప్రక్రియను జరిపించుటను ఒక యజ్ఞముగా భావించుటకు వీలుపడుచున్నది. ఇట్లు అనధ్యాయ నిమిత్తములగు పరిస్థితి యందు స్వాధ్యాయము చేయువాడు తపస్సు చేసినట్లగును. ఈ బ్రహ్మ యజ్ఞమను కృచ్ఛ్రచాన్ద్రాయణాదుల వలెనే తపోరూపమగుట చేత దీనికి అనధ్యాయములు, పైన చెప్పబడినవి లేవు. చాన్ద్రయణాదులను ''మేఘములని, వర్షములని''సాకులతో ఆపటం జరుగదు గదా! ఒక్కనాడు గూడ విడువకుండా బ్రహ్మయజ్ఞము చేసినవాడు, మరణానంతరం స్వర్గమునకు వెళ్లును, బ్రతికి ఉన్నప్పుడే పంక్తిపావనుడగును సమానులందుత్తముడగును. లోకములలో ఉత్తమమనగా స్వర్గమే. విత్తపూర్ణమైన భూమిని బ్రాహ్మణులకు దానమిచ్చిన వాడెట్టి స్వర్గ భోగములనుభవించునో అంత భోగమే కాకుండా మరియును ఎక్కువ ఫలమును పొందును.

అనధ్యాయహేతువులు ఈ బ్రహ్మయజ్ఞానికి రెండు మాత్రమే (1) నైమిత్తికము, ఆశౌచము గలిగినప్పుడు. స్వయముగా మలినముగా ఉన్నప్పుడు. (2) శ్మశానమువలె చోటు అయోగ్యముగా ఉన్నప్పుడు మాత్రం బ్రహ్మయజ్ఞమునకు ఉపక్రమించరాదు - అనధ్యాయము. అనధ్యాయ ప్రదర్శనము ఆప.ధ. సూ. 1వ ప్రశ్న 3వ పటలం 10,11,12వ ఖండిక, 1వ సూత్రం వరకు, స్వాధ్యాయ ప్రశంస, అనధ్యాయ నిమిత్తములు విస్తరించి యున్నవి చూడగలరు.

మరియును ''స్వాధ్యాయేనాపహతపాప్మా స్వాధ్యాయో దేవపవిత్రం.... తస్మాత్స్వాధ్యాయోఽధ్యేతవ్యో యం యం క్రతుమధీతే తేన తేనాస్యేష్టం భవత్యగ్నేర్వాయో రాదిత్యస్య సాయుజ్యం గచ్ఛతి తదేషాఽభ్యుక్తా ।...

స్వాధ్యాయమువలన నిర్ధూత పాపుడగును. స్వాధ్యాయమును దేవతలుగూడ పవిత్రముగా భావింతురు. అందుచేత తప్పక బ్రహ్మయజ్ఞముగా స్వాధ్యాయము వేయవలెను, ఏ ఏ యజ్ఞ సంబంధములగు మన్నములను అధ్యయనము చేయునో ఆయాక్రతువుల నాచరించిన వాడు పొందెడి ఇష్టఫలములు గాంచును. అగ్ని వాయురాదిత్య దేవతల సాయుజ్యముగాంచును అని వక్కాణింపబడినది- స్వాధ్యాయబ్రాహ్మణము 15వ అనువాకంలో బ్రహ్మయజ్ఞము త్రివిధఋణవిముక్తికి, మోక్ష ప్రాప్తికిని ఎట్లు సోపానమైనదో వర్ణింపబడినది.

వ్యాహృతి త్రయము, వేదత్రయము, అగ్నివాయురాదిత్యులు, భగవత్సమీపమున నుండుట చేత వీరితో సాయుజ్యము భగవత్సామీప్యము గలుగించుననుటలో సందేహము లేదు. ఇచ్చట త్రివిధ - ఋణవిముక్తి. జ్ఞాన ప్రతిబంధకమైన ఋణత్రయం తొలగుట వలన ముక్తిహేతువు.

A9 - వేదములందు ఛందఃప్రశంసలు

A9-01 ఓమితి ప్రతిపద్యత ఏతద్వై యజుః । తై. ఆ. ప్ర 2-11-4

A9-02 గాయత్రీం ఛన్దసాం మాతేదం బ్రహ్మజుషస్వ మే । తై. ఉ. 4-34 అను

A9-03 తేఽబ్రువన్నఙ్గిరస ఆదిత్యాన్ ॥19॥ క్వ స్థ। క్వ వస్సద్భ్యో హవ్యం వక్ష్యామ ఇతి॥ ఛన్దస్స్విత్యబ్రువన్। గాయత్రియాం త్రిష్టుభి జగత్యామితి । తస్మాచ్ఛన్దస్సు సద్భ్య ఆదిత్యేభ్యః। అఙ్గిరసః ప్రజా హవ్యం వహన్తి । తై. య. బ్రా 2-2 19/20.

A9-04 గాయత్ర్యుష్ణిగనుష్టుబ్బృహతీ పఙ్క్తిస్త్రిష్టుబ్జగత్యై ।
అథర్వ కాం 19 సూ 21, ఒకటేమన్త్రము.

A9-05 యుక్తేవాచే శతపదీం గాయే సహస్ర వర్తని।
గాయత్రం త్రైష్టుభం జగత్ (2)॥ సామ.సం. 1829

A9-06 గాయత్రం త్రైష్టుభం జగద్విశ్వా రూపాణి సమ్భృతా
దేవా ఓకాంసి చక్రిరే ॥3॥ సామ.సం.1830

A9-07 యశ్ఛన్దసామృషభో విశ్వరూపశ్ఛన్దోభ్యశ్ఛన్దాగ్ంస్యావివేశ। సచాగం శిక్యః పురోవాచోపనిషదిన్ద్రో జ్యేష్ఠ ఇన్ద్రియాయ ఋషిభ్యో నమో దేవేభ్యస్స్వధా పితృభ్యో భూర్భువస్సువ శ్ఛన్ద ఓమ్ ॥ తై. ఉ. 4-9

A9-08 అగ్నేర్జాతాన్ప్రణుదా నస్సపత్నాన్....। చతుశ్చత్వారిగ్ంశస్తోమో వర్చో ద్రవిణగ్ం షోడశస్తోమ ఓజో ద్రవిణం పృథివ్యాః పురీషమసి ॥26॥ అప్సో నామ। ఏవశ్ఛన్దో వరివశ్ఛన్ద శ్శంభూశ్ఛన్దః పరిభూశ్ఛన్ద ఆచ్ఛచ్ఛన్దో మనశ్ఛన్దో వ్యచశ్ఛన్ద స్సిన్ధు శ్ఛన్దస్సముద్రం ఛన్దస్సలిలంఛన్ద స్సంయచ్ఛన్దో వియచ్ఛన్దో బృహచ్ఛన్దో రథన్తరంఛన్దో నికాయశ్ఛన్దో వివధ శ్ఛన్దో గిరశ్ఛన్దో భ్రజశ్ఛన్దస్సంష్టుప్ఛన్దోఽనుష్టుప్ఛన్దః కకుప్ఛన్దస్త్రికకుప్ఛన్దః కావ్యంఛన్దోఽఙ్కుపంఛన్దః ॥27॥ పదపఙ్క్తిశ్ఛన్దోఽక్షరపఙ్క్తిశ్ఛన్దో విష్టారపఙ్క్తిశ్ఛన్దః క్షురో భృజ్వాఞ్ఛన్దః ప్రచ్ఛచ్ఛన్దః పక్షశ్ఛన్ద ఏవశ్ఛన్దో వరివశ్ఛన్దో వయశ్ఛన్దో వయస్కృచ్ఛన్దో విశాలంఛన్దో విష్పర్ధాశ్ఛన్ద శ్ఛదిశ్ఛన్దో

దూరోహణంఛన్ద స్తన్ద్రంఛన్దోఽఙ్కాఙ్కం ఛన్దః ॥28॥ తై.సం. 4-3-12అను

A9-09 అష్టాక్షరా గాయత్రీ । గాయత్రీ బ్రహ్మవర్చసమ్ । గాయత్రియైవ బ్రహ్మవర్చసమవరున్ధే। తై.బ్రా2-7-9

A9-10 యః కామయేత బహోర్భూయాన్ థ్స్యామితి। సప్తదశశారదీయేన యజేత। బహోరేవ భూయాన్ భవతి। మరుత్స్తోమో వా ఏషః । మరుతో హి దేవానాం భూయిష్ఠాః॥ 30॥ బహుర్భవతి। య ఏతేన యజతే। య ఉ చైన మేవం వేద। పఞ్చశారదీయోభవతి। పఞ్చ వా ఋతవస్సంవత్సరః। ఋతుష్వేవ సంవత్సరే ప్రతితిష్ఠతి। అథో పఞ్చాక్షరాపఙ్క్తిః॥ పాఙ్క్తో యజ్ఞః । యజ్ఞమేవా వరున్ధే । సప్తదశగ్గంస్తోమానాతియన్తి। సప్తదశః ప్రజాపతిః। ప్రజాపతేరాప్త్యై॥31॥ తైబ్రా 2-7-31

A9-11 వసవస్త్వా పురస్తాదభిషిఞ్చన్తు గాయత్రేణ ఛన్దసా। రుద్రాస్త్వాదక్షిణతోఽభిషిఞ్చన్తు త్రైష్టుభేన ఛన్దసా। ఆదిత్యాస్త్వా పశ్చాదభిషిఞ్చన్తు జాగతేన ఛన్దసా। విశ్వేత్వాదేవా ఉత్తరతోఽభిషిఞ్చన్త్వానుష్టుభేన ఛన్దసా। బృహస్పతి స్త్వోపరిష్టాదభిషిఞ్చతు పాఙ్క్తేన ఛన్దసా॥

తై.బ్రా 2-7-54

A9-12 తద్యథా హ వై సూతగ్రామణ్యః। ఏవఞ్ఛన్దాగ్ంసి । తేష్వసావాదిత్యో బృహతీ రభ్యూఢః॥ 65 ॥ సతో బృహతీమస్తువతే సతో బృహన్ ప్రజయా పశుభిరసానీత్యేవ। తై .బ్రా 2-7-66

A9-13 ఏకాక్షరాద్విపదాగ్ం షట్పదాశ్చ । వాచన్దేవా ఉపజీవన్తి విశ్వే॥ వాచఙ్గన్ధర్వాః పశవో మనుష్యాః । వాచీమా విశ్వా భువనాన్యర్పితా ॥62॥ సా నో హవఞ్జుషతామిన్ద్రపత్నీ। వాగక్షరం ప్రథమజా ఋతస్య । వేదానాం మాతాఽమృతస్య నాభిః। సా నో జుషాణోపయజ్ఞమాగాత్। అవన్తీ దేవీ సుహవా మే అస్తు । యామృషయో మన్త్రకృతో మనీషిణః । అన్వైచ్ఛన్దేవాస్తపసా శ్రమేణ । తాన్దేవీం వాచగ్ం హవిషా యజామహే॥ తై.బ్రా 2-8-62/63

A9-14 గాయత్రో వై పర్ణః। గాయత్రాః పశవః। తస్మాత్త్రీణి త్రీణి పర్ణస్య పలాశాని। త్రిపదా గాయత్రీ। యత్పర్ణశాఖయా గాః ప్రార్పయతి। స్వయైవైనా దేవతయా ప్రార్పయతి। ⟨పౌరోడాశిక బ్రాహ్మణం.⟩ తై.బ్రా 3-2-1/2

A9-15 సావిత్రియర్చా। సవితృప్రసూతం మే కర్మాసదితి। సవితృప్రసూతమేవాస్య కర్మ భవతి। పచ్ఛోగాయత్రి యత్రిష్టుప్ర్ధత్యాయ। (ఉత్పవన విధి) తై.బ్రా 3-2-37

A9-16 యో వా అయథా దేవతం. యజ్ఞముపచరతి। ఆదేవతాభ్యో వృశ్చ్యతే। పాపీయాన్ భవతి। యో యథా దేవతమ్। న దేవతాభ్య ఆవృశ్చ్యతే। వసీయాన్ భవతి। తై.యు. బ్రా 3అ 3ప్ర-72

A9-17 త్ర్యవిర్వయ స్త్రిష్టుప్ఛన్దో దిత్యవాడ్వయో విరాట్ఛన్దః పఞ్చావిర్వయో గాయత్రీ ఛన్దస్త్రివత్సోవయ ఉష్ణిహా ఛన్దస్తుర్యవాడ్వయో ఽనుష్టుప్ఛన్దః పష్ఠవాడ్వయో బృహతీ ఛన్ద ఉక్షావయస్సతో బృహతీ ఛన్ద ఋషభో వయః కకుప్ఛన్దో ధేనుర్వయో జగతీ ఛన్దో ఽనడ్వాన్ వయః పఙ్క్తిశ్ఛన్దో బస్తోవయో వివలంఛన్దో వృష్ణిర్వయో విశాలంఛన్దః పురుషోవయస్తన్ద్రం ఛన్దో వ్యాఘ్రోవయో ఽనాధృష్టంఛన్దస్సింహో వయశ్ఛది శ్ఛన్దో విష్టమ్భో వయో ఽధిపతిశ్ఛన్దః క్షత్రంవయో మయన్దం ఛన్దో విశ్వకర్మా వయః పరమేష్ఠీఛన్దో మూర్ధా వయః ప్రజాపతిశ్ఛన్దః॥ 10॥ తై.సం.కాం 4-ప్ర3-10

A9-18 త్రిగం(స్త్ర)వానమ బ్రూయాద్రాజన్యస్య త్రయో వా ఇన్ద్రే రాజన్యాత్పురుషా బ్రాహ్మణో వైశ్య శ్శూద్రస్తానేవాస్మా అనుకాన్కరోతి పఞ్చదశామ బ్రూయాద్రాజన్యస్య పఞ్చదశో వై రాజన్యస్య స్వే వర్గం స్తోమే ప్రతిష్ఠాపయతి త్రిష్టుభా పరిదధ్యాదిన్ద్రియం వై త్రిష్టుగిన్ద్రియకామః ఖలు వై రాజన్యో యజతే త్రిష్టుభైవాస్మా ఇన్ద్రియం పరి గృహ్ణాతి యది కామయేత॥57॥ బ్రహ్మవర్చసమస్త్వితి

గాయత్రియా పరి దధ్యాద్బ్రహ్మవర్చసం వై గాయత్రీ బ్రహ్మవర్చసమేవ భవతి సప్తదశాను బ్రూయాద్వైశ్యస్య సప్తదశో వై వైశ్యస్స్వ ఏవైనగ్ం స్తోమే ప్రతి ష్ఠాపయతి జగత్యా పరి దధ్యాజ్జాగతా వై పశవః పశుకామః ఖలు వై వైశ్యో యజతే జగత్యైవాస్మై పశూన్ పరిగృహ్ణాత్యేకవిగ్ంశతిమను బ్రూయాత్ప్రతిష్ఠాకామస్యైకవిగ్ంశ స్తోమానాం ప్రతిష్ఠా ప్రతిష్ఠిత్యై॥58॥ చతుర్విగ్ం శతిమను బ్రూయాద్బ్రహ్మవర్చసకామస్య చతుర్విగ్ంశత్యక్షరా గాయత్రీ గాయత్రీ బ్రహ్మవర్చసం గాయత్రియైవాస్మై బ్రహ్మవర్చసమవరున్ధే త్రిగ్ంశతమను బ్రూయాదన్న కామస్య త్రిగ్ంశదక్షరా విరాడన్నం విరాడ్విరాజై వాస్మా అన్నాద్యమవరున్ధే ద్వాత్రిగ్ంశతమను బ్రూయాత్ప్రతిష్ఠాకామస్య ద్వాత్రిగ్ంశదక్షరాఽనుష్టుగనుష్టుప్ఛన్దసాం ప్రతిష్ఠా ప్రతిష్ఠిత్యై షట్త్రిగ్ంశతమను బ్రాయాత్పశుకామస్య షట్త్రిగ్ంశదక్షరా బృహతీ బార్హతాః పశవో బృహత్యైవాస్మై పశూన్ ॥59॥ అవ రున్ధే చతుశ్చత్వారిగ్ంశతమను బ్రూయాదిన్ద్రియ కామస్య చతుశ్చత్వారింశదక్షరా త్రిష్టుగిన్ద్రియం త్రిష్టుభైవాస్మా ఇన్ద్రియ మవరున్ధే ఽష్టాచత్వారిగ్ంశతమను బ్రాయాత్పశుకామస్యాష్టా చత్వారిగ్ంశదక్షరాజగతీ జాగతాః పశవో జగత్యై వాస్మై పశూనవరున్ధే సర్వాణి ఛన్దాగ్ంస్యనుబ్రూ యాద్బహుయాజినస్సర్వాణి వా ఏతస్య ఛన్దాగ్ంస్య వరుద్ధాని యో బహు యాజ్యపరిమితమను బ్రూయాదపరిమితస్యావరుద్ధ్యై ॥60॥ తై.సం. 2-5-60

A9-19 నివీతం మనుష్యాణాం ....యత్రాఽఽహుమన్వాహాసురం తద్యన్మధ్రం మానుషం తద్యదన్తరా తత్పుదేవ ముత్తరాఽనూచ్యగ్ం సదేవత్వాయ విద్వాగ్ంసో వై ॥61॥ పురాహోతారో అభూవన్ తస్మాద్విధృతా అధ్వానోఽభూవన్॥

(హా త్ర.బ్రా) తై.సం.2-5-61 పం

A9-20 చతస్రశ్చ మే ఽష్టౌ చ....అష్టాచత్వారిగ్ంశచ్చ। తై.సం.4-7-20 పం

A9-21 ఏకా చ మే తిస్రశ్చ....మ్మే త్రయస్త్రిగ్ంశచ్చ। తై.సం. 4-7-19.

A9-22 యద్దశ యూపా భవన్తి। దశాక్షర విరాట్ । అన్నం విరాట్ । విరాజైవాన్నాద్యమవరున్ధే । (83 పనస) తై. బ్రా 3-8-21-83

A9-23 మా ఛన్దః ప్రమా ఛన్దః ప్రతిమా ఛన్దోऽస్త్రీ విశ్ఛన్దః పఙ్క్తిశ్ఛన్ద ఉష్ణిహా ఛన్దో బృహతీ ఛన్దోऽనుష్టుప్ఛన్దో విరాట్ఛన్దో గాయత్రీఛన్ద స్త్రిష్టుప్ఛన్దో జగతీఛన్దః పృథివీ ఛన్దోऽన్తరిక్షం ఛన్దో ద్యౌశ్ఛన్దస్సమాశ్ఛన్దో నక్షత్రాణి ఛన్దో మనశ్ఛన్దో వాక్ఛన్దః కృషిశ్ఛన్దో హిరణ్యం ఛన్దో గౌశ్ఛన్దోऽజా ఛన్దోऽశ్వశ్ఛన్దః। తై.సం.4-3-13 ప.

A9-24 మాచ్ఛన్దః ప్రమాచ్ఛన్దః ప్రతిమాచ్ఛన్దో అస్రీవయశ్ఛన్దః పఙ్క్తిశ్ఛన్ద ఉష్ణిక్ ఛన్దో బృహతీ ఛన్దో అనుష్టుప్ఛన్దో విరాట్ఛన్దో గాయత్రీ ఛన్దస్త్రిష్టుప్ఛన్దో జగతీ ఛన్దః । 14-18 పృథివీఛన్దోऽన్తరిక్షం ఛన్దో ద్యౌశ్ఛన్ద : సమాశ్ఛన్దో నక్షత్రాణిఛన్దో వాక్ ఛన్దోమనశ్ఛన్దః కృషిశ్ఛన్దో హిరణ్యం ఛన్దో గౌశ్ఛన్దోऽజాచ్ఛన్దో అశ్వశ్ఛన్ద ॥

శు.య. 14-19.

A9-24(ఎ) మా అసి। ప్రమా అసి। ప్రతిమా అసి॥ 15-16॥ సంమా అసి। విమా అసి। ఉన్మా అసి....॥16-17 తై. ఆ. 4 ప్ర - 5 అనువాకం 17 మం.

A9-24 (బి) అగ్నిర్జ్యోతిర్జ్యోతిరగ్నిస్స్వాహా సూర్యోజ్యోతిర్జ్యోతి స్సూర్య స్స్వాహేత్యాహ। తై. ఆ. 5 ప్ర 8 అను 39 మం.

A9-25 హిగ్ంసశ్శుచిషదిత్యాదధాతి। బ్రహ్మణై వైనముపావహరతి। బ్రహ్మణాऽऽదధాతి। అతిచ్ఛన్దసా ऽऽదధాతి। అతిచ్ఛన్దా వై సర్వాణి ఛన్దాగ్ంసి। సర్వేభిరేవైనచ్ఛన్దోభిరాదధాతి। వర్ష్మ వా ఏషా ఛన్దసామ్। యదతిచ్ఛన్దాః। యదతిచ్ఛన్దసా దధాతి। వర్ష్మైవైనగ్ం సమానానాం కరోతి ॥58॥ తై .బ్రా. అష్ట 1-ప్ర 7-58

A9-26 సవితాऽసి సత్యసవ ఇత్యాహ । గాయత్రీమేవైతే నాభివ్యాహరతి। ఇన్ద్రోऽసి సత్యౌజా ఇత్యాహ । త్రిష్టుభమేవైతే నాభివ్యాహరతి ॥61॥ మిత్రోऽసి సుశేవ ఇత్యాహ।

జగతీమేవైతే నాభివ్యాహరతి। సత్యమేతా దేవతాః। సత్యమేతాని ఛన్దాగ్ంసి। సత్యమేవావరున్ధే। వరుణో౽సి సత్యధర్మేత్యాహ అనుష్టుభమేవైతే నాభివ్యాహరతి। సత్యానృతే వా అనుష్టుప్। సత్యానృతే వరుణః। సత్యానృతే ఏవా వరున్ధే। 62 ॥ తై.బ్రా. 1-7-62/వ.

A9-27.అగ్నిష్టోమమగ్ర ఆహరతి। యజ్ఞముఖం వా అగ్నిష్టోమః। యజ్ఞముఖమేవారభ్యసవమాక్రమతే। అథైషో౽భిషేచనీయశ్చతుస్త్రిగ్ంశః పవమానో భవతి। త్రయస్త్రిగ్ంశద్వై దేవతాః। తా ఏవాప్నోతి। ప్రజాపతిశ్చతుస్త్రిగ్ంశః। తమేవాప్నోతి।

తై.బ్రా 1-8-27వ

A9-28 అనుష్టుప్ప్రథమా భవతి। అనుష్టుగుత్తమా। వాగ్వా అనుష్టుక్। వాచైవప్రయన్తి। వాచోద్యన్తి। ఉద్వతీర్భవన్తి। ఉద్వద్వా అనుష్టుభో రూపమ్। ఆనుష్టుభో రాజన్యః ॥30॥ తస్మాదుద్వతీర్భవన్తి। సౌర్యనుష్టుగుత్తమా భవతి। సువర్గస్య లోకస్య సమష్ట్యై।

తై.బ్రా 1-8-30/31

A9-29 సమిధ్వన్తమీ। సప్తపదా శక్వరీ। శాక్వరో వజ్రః। అగ్నిహోత్ర ఏవ తథ్సాయం ప్రాతర్వజ్ర యజమానో భ్రాతృవ్యాయప్రహరతి। భవత్యాత్మనా। పరా౽స్య భ్రాతృవ్యో భవతి॥ తై. బ్రా 2-1-44

A9-30 పఙ్క్తి పఙ్క్తీ వై యజమానః। త్వఙ్మాగ్ంసగ్ం స్నావా౽స్థిమజ్జా। ఏతమేవతత్పఞ్చధా విహితమాత్మానం వ్వరుణపాశాన్ముఞ్చతి। భేషజతాయై నిర్వరుణత్వాయ। తగ్ం సప్తభిశ్ఛన్దోభిః ప్రాతరహ్వాయన్। తస్మాత్సప్త చతురుత్తరాణి ఛన్దాగ్ంసి ప్రాతరనువాకే౽నూచ్యన్తే॥ తై.బ్రా 1-5-46

A9-31 యే వై చత్వారస్తోమాః। కృతన్తత్। అథ యే పఞ్చ। కలిస్సః। తస్మాచ్చతుష్టోమః। తచ్చతుష్టోమస్య చతుష్టోమత్వం। తదాహుః। కతమాని తాని జ్యోతీగ్ంషి య ఏతస్య స్తోమా ఇతి। త్రివృత్ పఞ్చదశ సప్తదశ ఏకవిగ్ంశః। (54)

ఏతాని వావ తాని జ్యోతీగ్ంషి। య ఏతస్య స్తోమాః। సోఽబ్రవీత్ । సప్తదశేన
హ్రియమాణోవ్యలేశిషి। భిషజ్యత మేతి । తమశ్వినా ధానాభిరభిషజ్యతామ్ । పూషా
కరమ్భేణ । భారతీ పరివాపేణ । మిత్రా వరుణౌ పయస్యయా। తదాహుః ॥55॥
యదశ్విభ్యాన్ధానాః। పూష్ణః కరమ్భః । భారత్యై పరివాపః। మిత్రా వరుణయోః
పయస్యాఽథ। కస్మాదేతేషాగ్ం హవిషామిన్ద్ర మేవ యజన్తీతి । ఏతా హ్యేనన్దేవతా ఇతి
బ్రూయనాత్ । ఏతైర్హ వివ్భిరభిషజ్యగ్గ్ంస్తస్మాదితి। తమ్వ్యసన్నోఽష్టాకపాలేన
ప్రాతస్సవనేఽభిషజ్యన్ । రుద్రా ఏకాదశ కపాలేన మాధ్యన్దినే సవనే । విశ్వేదేవా
ద్వాదశకపాలేన తృతీయసవనే ॥56॥ స యదష్టాకపాలాన్ప్రాతస్సవనే కుర్యాత్ । ఏకాదశ
కపాలాన్మాధ్యన్దినే సవనే। ద్వాదశ కపాలాగ్ం స్తృతీయ సవనే । విలోమ తద్యజ్ఞస్య క్రియేత।
ఏకాదశకపాలానేవ ప్రాతస్సవనే కుర్యాత్ । ఏకాదశకపాలాన్మాధ్యన్దినే సవనే ।
ఏకాదశకపాలాగ్ంస్తృతీయ సవనే । యజ్ఞస్య సలోమత్వాయ । తదాహుః। యద్వసూనాం
ప్రాతస్సవనమ్ । రుద్రాణాం మాధ్యన్దినగ్ం సవనమ్। విశ్వేషాందేవానాన్తృతీయ సవనమ్।
అథ కస్మాదేతేషాగ్ం హవిషా మిన్ద్రమేవ యజన్తీతి। ఏతా హ్యేనన్దేవతా ఇతి బ్రూయాత్।
ఏతైర్హ్యవివ్భిరభిషజ్యగ్గ్ం స్తస్మాదితి ॥57॥(ఏకవిగ్ంశ ఆహుస్తృతీయ సవనే ప్రాతస్సవనంపఞ్చ చ ॥)

।11। తై. బ్రా 1-5-57వ

A9-32 తస్యావాచోఽవ పాదాదబిభయుః। తమేతేషు షట్సుఛన్దస్సుశ్రయన్ ।
యదశ్రయన్ । తచ్ఛ్రాయన్తీయస్య శ్రాయన్తీయత్వమ్ । యదవారయన్ । తద్వారవన్తీయస్య
వారవన్తీయత్వమ్ । తస్యావాచ ఏవావపాదాదబిభయుః। తస్మా ఏతాని సప్త చతురుత్తరాణి
ఛన్దాగ్ంస్యుపాదధుః । తేషామతి త్రీణ్యరిచ్యన్త। న త్రీణ్యదభవన్ । 58 ॥ సబృహతీ
మేవాస్పృశత్। ద్వాభ్యామక్షరాభ్యామ్ । అహోరాత్రాభ్యామేవ। తదాహుః। కతమా సా
దేవాక్షరా బృహతీ। యస్యా న్తత్ప్రత్యతిష్ఠత్। ద్వాదశపౌర్ణమాస్యః । ద్వాదశాష్టకాః।
ద్వాదశామావాస్యాః । ఏషావావ సదేవాక్షరాబృహతీ ॥ 59॥ యస్యాన్తత్ప్రత్యతిష్ఠదితి।

యానీ చ ఛన్దాగ్ంస్యత్యరిచ్యన్త। యానీచ నోదభవన్ । తాని నిర్వీర్యాణి హీనా న్యమన్యన్త। సొ ఉ(బ్రవీద్బృహతీ। మామేవ భూత్వా । మాముపసగ్గ్ంశ్రయతేతి । చతుర్భిరక్షరైరనుష్టుగ్బృహతీ న్నోదభవత్ । చతుర్భిరక్షరైః పఙ్క్తిర్బృహతీమత్యరిచ్యత। తస్యామేతాని చత్వార్యక్షరాణ్యపచ్ఛిద్యాదధాత్ ॥60॥ తే బృహతీ ఏవభూత్వా। బృహతీ ముపసమశ్రయతామ్ । అష్టాభిరక్షరైరుష్ణిగ్బృహతీన్నోదభవత్। అష్టాభిరక్షరై స్త్రిష్టు గ్బృహతీమత్యరిచ్యత। తస్యామేతాన్యష్టావక్షరాణ్యపచ్ఛిద్యాదధాత్। తేబృహతీ ఏవ భూత్వా। బృహతీ ముపసమశ్రయతామ్ । ద్వాదశభిరక్షరైర్గాయత్రీ బృహతీ న్నోదభవత్। ద్వాదశభిరక్షరైర్జగతీ బృహతీమత్యరిచ్యత। తస్యామేతాని ద్వాదశాక్షరాణ్యపచ్ఛిద్యాదధాత్ ॥61॥తే బృహతీ ఏవ భూత్వా । బృహతీముపసమశ్రయతామ్ । సో ఉ బ్రవీత్ప్రజాపతిః। ఛన్దాగ్ంసి రథో మే భవత। యుష్మాభిరహమేతమధ్వానమనుసఞ్చరాణీతి । తస్య గాయత్రీ చ జగతీ చ పక్షావభవతామ్ । ఉష్ణిక్చ త్రిష్టుప్చ ప్రష్ట్యౌ । అనుష్టుప్చ పఙ్క్తిశ్చ ధుర్యౌ । బృహత్యేవోద్ధిరభవత్ । స ఏతఞ్ఛన్దోరథమాస్థాయ । ఏతమధ్వానమను సమచరత్ । ఏతగ్ం హ వై ఛన్దో రథమాస్థాయ। ఏతమధ్వానమను సఞ్చరతి। యేనైష ఏతత్సఞ్చరతి। య ఏవం విద్వాన్త్సోమేన యజతే । య ఉ చైనమేవం వేద॥62॥ (సావ్యంలో ఆధ్వర్యవబ్రాహ్మణమ్) తై.బ్రా 1-5-62

A9-33 అతిచ్ఛన్దసాదధాతి । అతిచ్ఛన్దా వై సర్వాణి ఛన్దాగ్ంసి। సర్వేభిరేవైన ఞ్ఛన్దోభిరాదధాతి। వర్ష్మ వా ఏషా ఛన్దసామ్ । యదతిచ్ఛన్దాః। యదతిచ్ఛన్దసాదధాతి। వర్ష్మైవై నగ్ం సమానానాఙ్కరోతి॥ (రాజసూయబ్రాహ్మణమ్) తై. బ్రాహ్మణమ్,1-7-58

A9-34 త్రిణవేన స్తోమేనైభ్యో లోకేభ్య ఉ సురాన్ప్రాణుదత। త్రయస్త్రిగ్ంశేన ప్రత్యతిష్ఠత్। ఏకవిగ్ంశేన రుచమధత్త। (26) సప్తదశేన ప్రాజాయత। య ఏవం విద్వాన్త్సో మేన యజతే । సప్తహోత్రైవ సువర్గం లోకమేతి । త్రిణవేన స్తోమేనైభ్యో లోకేభ్యో

భ్రాతృవ్యాన్ ప్రణుదతే। త్రయస్త్రిగ్ంశేన ప్రతితిష్ఠతి। ఏకవిగ్ంశేన రుచం ధత్తే । సప్తదశేన ప్రజాయతే।... ॥ తై. బ్రా. 2-2-26

A9-35. స మనోఽసృజత। మనసోఽధిగాయత్రీమసృజత । తద్గాయత్రీం యశ ఆర్ఛత్ । తామాలభత। గాయత్రియా అధిఛన్దాగ్ంస్యసృజత। ఛన్దోభ్యోఽధి సామ। తథ్సామ యశ ఆర్ఛత్ । తదాలభత॥6॥ సామ్నోఽధి యజూగ్ంష్యసృజత। యజుర్భ్యోఽధి విష్ణుమ్। (హోతృబ్రాహ్మణమ్) తై.బ్రా 2-3-6

A9-36 హోతా యక్షదిడస్పదే। ....। గాయత్రీఞ్ఛన్ద ఇన్ద్రియమ్ । ఉష్ణిహఞ్ఛన్ద ఇన్ద్రియమ్ .... జగతీ ....। విరాజఞ్ఛన్ద ఇహేన్ద్రియమ్ ।...ద్విపదఞ్ఛన్ద ఇన్ద్రియమ్ ।* కకుభం ఛన్ద ఇహేన్ద్రియమ్ ।... అతిచ్ఛన్దసఞ్ఛన్ద ఇన్ద్రియమ్ ।.. (ఇది 17వ అనువాకంలో, ఇట్లే 18వ అనువాకంలో "సమిద్ధో అగ్నిస్సమిధా ...."19వ అనువాకంలో గూడా తృతీయా విభక్తితో. 20వ అనువాకంలో గూడా "దేవం బర్హి ... వసువనే వసుధేయస్య వేతు" ...

చతురవర్ధయత్।" తై. బ్రా 2 - 6 ప్రపాఠకము

A9-37 అముష్మిఀల్లోక ఉ న్యవర్తత । యదష్టావుపదధాతి। గాయత్రియా తత్సంమితమ్ । యన్నవ। త్రివృతా తత్ । యద్దశ।విరాజా తత్। యదేకాదశ। త్రిష్టుభా తత్। యద్ద్వాదశ॥54॥ జగత్యా తత్ । ఛన్దస్సంమితాని స ఉపదధత్కపాలాని।

తై.బ్రా అ3-ప్ర2-(54/55)

A9-38 దివ శిల్పమవతతమ్ । పృథివ్యాః కకుభిః శ్రితమ్ । ... । ఆపో వైద్యుతాః। ఘ్రాపశ్మైవైష్ణేతన్మహిమానం వ్యాచష్టే । అనుష్టుభర్త్యా। అనుష్టుభః ప్రజాపతిః। ప్రాజాపత్యో వేదః। వేదస్యాగ్రగ్ంం ముఖ్యమార్ణవాని ॥6॥ స్వేనైవైనాన్ ఛన్దసా। స్వయా దేవతయా సమర్ధయతి। తై.బ్రా. అ3-3-6 పన స.

A9-39 ఛన్దాగ్ంసి వా ఆజ్యమ్ । ఛన్దాగ్ంస్యేవ ప్రీణాతి। చతుర్ధసాహ్యం గృహ్ణాతి। చతుష్పాదః పశవః। పశూనేవావరున్ధే । అష్టావుపభృతి। అష్టాక్షరా గాయత్రీ । గాయత్రః

ప్రాణః। ప్రాణమేవ పశుషు దధాతి।...(24)　　　తై.బ్రా. అ3-3-24వ.

A9-40 ఆశిషమేవైతామాశాస్తే పూర్ణపాత్రే। అన్తతో ఉనుష్టుభా। చతుష్పదా వైతచ్ఛన్దః ప్రతిష్ఠితం పత్నియై పూర్ణపాత్రే భవతి। అస్మిం. ల్లోకే ప్రతితిష్ఠానీతి। అస్మిన్నేవలోకే ప్రతితిష్ఠతి। అథో వాగ్వా అనుష్టుక్। వాఙ్మిథునమ్ ।...

తై. బ్రా అ3-3-74వ.

A9-41 గాయత్రియా సోమ అభృతః ॥ 24॥ స్తోమష్ఠీథాయునన్నయితుమ్ ॥

తై.బ్రా 3-7-24వ

A9-42 ఓషధీరాప ఇహ శక్వరీశ్చ।　　　తై.బ్రా 3-7-58వ

A9-43 జ్యోగ్జీవా జరామశీమహి। ఇన్ద్రశాక్వర గాయత్రీం ప్రపద్యే। తాన్తే యునజ్మి। ఇన్ద్రశాక్వర త్రిష్టుభం ప్రపద్యే। తాన్తే యునజ్మి। ఇన్ద్రశాక్వర జగతీం ప్రపద్యే। తాన్తే యునజ్మి। ఇన్ద్రశాక్వరానుష్టుభం ప్రపద్యే। తాన్తే యునజ్మి। ఇన్ద్రశాక్వర పఙ్క్తిం ప్రపద్యే। ॥ 81॥ తాన్తే యునజ్మి। ఆఉహన్థిఖ్యామరుహమృతస్య పత్నీవః। గాయత్రేణ ఛన్దసాబ్రహ్మణాచ। ఋతగ్ం సత్యేధాయి। ......।　　　తై. బ్రా 3-7-81/82

A9-44 అష్టాచత్వారిగ్ంశతమశ్వర్యాపాణి జుహోతి। అష్టాచత్వారిగ్ం శదక్షరా జగతీ। జాగతో உశ్వః ప్రాజాపత్యస్సమృద్ధ్యై।...　　　తై. బ్రా 3-8-31

A9-45 త్రిగ్ంశదక్షరా విరాట్। అన్నం విరాట్। విరాజైవాన్నాద్యమవరున్ధే।

తై. బ్రా 3-8-40

A9-46 సావిత్రమష్టాకపాలం ప్రాతర్నిర్వపతి। అష్టాక్షరా గాయత్రీ। గాయత్రం ప్రాతస్సవనమ్। ప్రాతస్సవనాదేవైనం గాయత్రియాశ్ఛన్ద సో உధి నిర్మిమీతే। అథోప్రాతస్సవనమేవ తేనాప్నోతి। గాయత్రీం ఛన్దః। సవితే ప్రసవిత్ర ఏకాదశకపాలం మధ్యన్దినే। ఏకాదశాక్షరా త్రిష్టుప్। త్రైష్టుభం మాధ్యన్దినగ్ం సవనమ్। మాధ్యన్దినాదే వైనగ్ం సవనా త్రిష్టుభశ్ఛన్దసో ఉ ధినిర్మిమీతే ॥44॥ అథోమాధ్యన్దినమేవ సవనం

తేనాప్నోతి। త్రిష్టుభం ఛన్దః । సవిత్ర ఆసవిత్రే ద్వాదశకపాలమవర్గౌష్లౌ। ద్వాదశాక్షర్లా జగతీ । జాగతం తృతీయసవనమ్। తృతీయసవనాద్దేవైనం జగత్యాశ్చచ్ఛ సోऽద్ధినిర్మిమీతే। అథో తృతీయ సవనమేవ తేనాప్నోతి । జగతీం ఛన్దః॥

అశ్వమేధ బ్రాహ్మణం. తై. బ్రా. 3-8-44/45.

A9-47 ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వేనిషేదుః।
యస్తన్నవేద కిమృచా కరిష్యతి యఇత్ తద్ విదుస్తే అమీ సమాసతే॥

అథ. సం. కాం 9-10సూ-మం 18

A9-48 ఛందః పక్షే ఉషసా పేపిశానే సమానం యోని మనుసంచరేతే।
సూర్యపత్నీ సంచరతః ప్రజానతీ కేతుమతీ అజరే భూరి రేతసా॥

అథ సం.కాం. 8-9-12

A9-47 ఛందస్సుల మహాత్మ్యములో ప్రశంసింపబడినది.

A9-48 ఛందస్సునకు రెండు పక్షములు. రెండును ఒకటే ఛందస్సులో పరస్పరానుకూలముగా ప్రవర్తించును. ఏవిధముగా సూర్యపత్ని ప్రభ ఉషఃకాలమునుండి ప్రకాశింపమొదలిడునో అట్లే ఛందస్సు యొక్క రెండు పక్షములునన్నా అక్షీణవిశేషబలములో సంచరించును.

A9-49 సప్తర్షుపర్ణాః కవయో నిషేదుః సప్తచ్ఛన్దాంస్యను సప్త దీక్షాః॥ (అథ.సం.8-9-17) సప్త ఛందస్సులను సప్తదీక్షలను తీసుకొని సప్తకవులు (ఋషులు) ఉత్తమమగు సప్తపత్రములలో నున్నారు.

A9-50 సప్తహోమాః సమిధో హ సప్తమధూని సప్తర్తవో హ సప్త ।
సప్తాజ్యాని పరి భూత మాయన్తాః సప్తగృధ్రా ఇతి శుశ్రుమాప్లయమ్॥ (18)
సప్త ఛన్దాంసి చతురుత్తరాణ్యన్యో అన్యస్మిన్నధ్యర్పితాని।

క్థం స్తోమాః ప్రతితిష్ఠన్తి తేషు తాని స్తోమేషు కథమర్పితాని ॥ (19)

కథం గాయత్రీ త్రివృతం వ్యాప కథం త్రిష్టుప్పఞ్చదశేన కల్పతే।

త్రయస్త్రింశేన జగతీ కథమనుష్టుప్ కథమేకవింశః ॥ (20)

అష్ట జాతా భూతా ప్రథమజర్త స్యాష్టేన్ద్రర్త్విజో దైవ్యా యే।

అష్టయోనిరదితిరష్టపుత్రాష్టమీం రాత్రిమభి హవ్యమేతి॥ (21)

ఇత్థం శ్రేయో మన్యమానేదమాగమం యుష్మాకం సఖ్యే అహమస్మిశేవా।

సమానజన్మా క్రతురస్తి వః శివః స వః సర్వాః సం చరతి ప్రజానన్ ॥22॥

అథ.సం. కాం. 8-సూ9-మం (18-22)

ఏడు యజ్ఞములు, ఏడు సమిధలు ఏడుమధువులు ఏడు ఋతువులు సప్తవిధఘృతములు అన్నియును జగత్తులో దొరకునవి ''సప్తగృధ్రములు'' వానితో గలవు అని వినుచున్నాము. సప్త ఛందస్సులు, వానిలో శ్రేష్ఠమైనవి నాలుగు. అవి ఒకటి మరొక దానిలో సమర్పితము. స్తోమములు దానిలో నెట్లున్నవి? గాయత్రి త్రివృతము నెట్లు వ్యాపించెను? త్రిష్టుప్ పంచదశ (స్తోమ)మును ఎట్లువ్యాపించును? 33లో (త్రయస్త్రింశస్తోమము) జగతీలో నెట్లుండును. అనుష్టుప్ ఏకవింశతిలో నెట్లుండును?

సత్యము కంటె మునుపు ప్రవర్తక పురుషుని వలన అష్టభూతములు పుట్టినవి. ఓ ఇంద్రుడా ! దివ్య ఋత్విక్కులు గూడ నెనిమిదిమంది. అదితి యెనిమిది (మంది)కి నుత్పత్తికారిణి, ఆమెకు అష్టపుత్రులు గలరు. అష్టమీ రాత్రిద్వారా హవ్యమును గ్రహించును.

ఈవిధముగా తలంచునట్టి నేను నీమైత్రిలోనికి వచ్చితిని. నేను సేవనీయురాలను,

నీతో జన్మించిన యజ్ఞము కల్యాణకారిణి యందరికి నగుగాక ! మీ యందరి యందును నీ యజ్ఞము నడచుగాక !

A9-51''గౌరిన్మిమాయ సలిలాని తక్షత్యేకపదీ ద్విపదీ సా చతుష్పదీ।

అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా భువనస్య పఙ్క్తిస్తస్యాః సముద్రా అధి వి క్షరన్తి॥'' అథర్వసం.కాం. 9-10-21

కావ్యమయీ వాగ్రూపీ గోవు ఒకటి, రెండు, నాలుగు, ఎనిమిది లేదా తొమ్మిది పాదములు గలదై వేయిఅక్షరాలవరకు స్వరూపము గలిగి యున్నది. జలములు సుడులు తిరుగునప్పటి శబ్దమువలె ధ్వనిచేయుచున్నది. భువనపంక్తిగానుండి ఇంకను ఎక్కువగాంచి సముద్రాలను గూడ స్వరనముతో నింపుచున్నది. పైన చెప్పబడినవి ఛందోపాదములే-999 అక్షరముల ఛందస్సు ఈ గ్రంథములో వర్ణితము.

A9-52. ఋక్చ మే సామ చ మ ఇత్యాహ ॥40॥ ఏతద్వై ఛన్దసాగ్ం రూపగ్ం రూపేణైవ ఛన్దాగ్ంస్యవ రున్ధే గర్భాశ్చ మె వత్సాశ్చ మ ఇత్యాహైత ద్వై పశూనాగ్ం రూపగ్ం రూపేణైవ పశూనవ రున్ధే కల్పాఞ్జుహోత్యక్లృప్తస్య క్లృప్త్యై యుగ్మదయుజె జుహోతి మిథునత్వాయోత్తరావతీ భవత్యో౽భిక్రాన్త్యై ఏకా చ మె తిస్రశ్చ మ ఇత్యాహ దేవఛన్దసం వా ఏకా చ తిస్రశ్చ (41) మనుష్యఛన్దసం చతస్రశ్చాష్టౌ చ దేవఛన్దసం చైవ మనుష్య ఛన్దసం చావ రున్ధ ఆ త్రయస్త్రిగ్ంశతో జుహోతి త్రయస్త్రిగ్ంశద్వై దేవతా దేవతా ఏవావ రున్ధ ఆ౽ష్టాచత్వారిగ్ంశతో జుహోత్యష్టాచత్వారిగ్ంశదక్షరా జగతీ జాగతాః పశవో జగత్యై వాస్మై పశూనవ రున్ధే వాజశ్చ ప్రసవశ్చేతి ద్వాదశం జుహోతి ద్వాదశమాసాస్సంవత్సర స్సంవత్సర ఏవ ప్రతి తిష్ఠతి॥42॥ తై. సం. 5-4- (39-42)

A9-53 ఏవశ్ఛన్దో వరివశ్ఛన్దః శమ్భూశ్ఛన్దః పరిభూశ్ఛన్ద ఆచ్ఛచ్ఛన్దో మనశ్ఛన్దో వ్యచశ్ఛన్దః సిన్ధుశ్ఛన్దః సముద్రశ్ఛన్దః సరిరం ఛన్దః కకుప్ ఛన్దస్త్రికకుప్ ఛన్దః కావ్యం

ఛన్దోఽ అఙ్క్వపం ఛన్దోఽక్షరపఙ్క్తిశ్ఛన్దః పదపఙ్క్తిశ్ఛన్దోవిష్టారపఙ్క్తిశ్ఛన్దః క్షురశ్ఛన్దో భ్రజశ్ఛన్దః ॥ 4॥

A9-54 ఆచ్ఛచ్ఛన్దః ప్రచ్ఛచ్ఛన్దః సంయచ్ఛన్దో వియచ్ఛన్దో బృహచ్ఛన్దో రథన్తరశ్ఛన్దో నికాయశ్ఛన్దో వివధశ్ఛన్దో గిరశ్ఛన్దో భ్రజశ్ఛన్దః సఙ్స్తుప్ ఛన్దోఽనుష్టుప్ ఛన్దఽఏవశ్ఛన్దో వరివశ్ఛన్దో వయశ్ఛన్దో వయస్కృచ్ఛన్దో విష్పర్ధాశ్ఛన్దో విశాలం ఛన్దశ్ఛదిశ్ఛన్దో దూరోహణం ఛన్దస్తన్ద్రం ఛన్దో ఽఙ్కాఙ్కం ఛన్దః॥5॥ శు.య. మా. సం. 15-4/5

A9-55 వృత్తరత్నాకరం తృతీయోఽధ్యాయము ''వర్ణసమవృత్తాని'' అను పరిచ్ఛేదంలో అథ ఉక్తా, అత్యుక్తా, మొదలైనవి గలవు. వృ.ర. ప్రథమాఽధ్యాయము 19వ శ్లోకములో నగము ఉక్తాది జాతి పరిగణనములో చూడవలయును

'' ఉక్తాఽత్యుక్తా తథా మధ్యా ప్రతిష్ఠాఽన్యా ''సు'' పూర్వికా।'' 26 ఛందస్సులలో గాయత్రికి ముందే పేర్కొనబడినవి.

A9-56 ప్రజాపతిరగ్నిమచినుత స క్షురపవిర్భూత్వా ఽతిష్ఠత్తం దేవా బిభ్యతో నోపాయన్తే ఛన్దోభిరాత్మానం ఛాదయిత్వోపాయన్తచ్ఛన్దసాం ఛన్దస్త్వం బ్రహ్మవై ఛన్దాగ్ంసి బ్రహ్మణ ఏతద్రూపం యత్కృష్ణాజినం కార్ష్ణీ ఉపానహావుప ముఞ్చతే ఛన్దోభిరేవాత్మానం ఛాదయిత్వా ఽగ్నిముప చరత్యాత్మనోఽహిగ్ంసాయై...4తై. సం. కాం.5-ప్ర6-పం23

A9-57 కనీయాగ్ంసి వై దేవేషు ఛన్దాగ్ంస్యాసఞ్జ్యాయాగ్ంస్యసురేషు తే దేవాః కనీయసా ఛన్దసా జ్యాయశ్ఛన్దోఽభి వ్యశగ్ంసన్తతో వై తేఽసురాణాం లోకమవృఞ్జత యత్కనీయసా ఛన్దసా జ్యాయశ్ఛన్దోఽభి విశగ్ంసతి భ్రాతృవ్యస్యైవ తల్లోకం వృఙ్క్తే షడ్షడ్ర్గాణ్యతి రేచయన్తి షడ్వా ఋతవ ఋతూనేవ ప్రీణాతి చత్వార్యి పూర్వాణ్యవ కల్పయన్తి ॥42॥ చతుష్పద ఏవ పశూనవ రున్ధే ద్వే ఉత్తరే ద్విపద ఏవావ రున్ధే ఽనుష్టుభమభి సంపాదయన్తి వాగ్వా అనుష్టుప్తస్మాత్ప్రాణానాం వాగుత్తమా॥
(సౌమ్యంలో అధ్వర్యవము) తై.సం. 6-6-42/43

A9-58 అగ్నేర్గాయత్ర్యభవత్సయుగ్వోష్ణిహయా సవితా సం బభూవ।
అనుష్టుభా సోమ ఉక్థైర్మహస్వాన్ బృహస్పతేర్బృహతీ వాచమావత్॥
విరాణ్మిత్రావరుణయోరభిశ్రీరిన్ద్రస్య త్రిష్టుబిహ భాగో అహ్నః।
విశ్వాన్ దేవాఞ్జగత్యా వివేశ తేన చాక్లృప్ర ఋషయో మనుష్యాః॥

ఋ.సం.10మం.130 సూ 4-5 మం.

A9-59 త్రయస్త్రిగ్ంశద్వై దేవతాః। తా ఏవాప్నోతి। ప్రజాపతిశ్చతుస్త్రిగ్ంశః।

తై. బ్రా. 1-8-27

A-10 - ఋషి – దేవత – ఛందః సంబంధములు

A10-01 - ఋషివిచారము

తైత్తిరీయశాఖ విషయము ముఖ్యముగా వివరింపబడియున్నది. సంహితలో ఉదాహరణమునకు శ్రీ రుద్రమనబడు పన్నము 4 వ కాండలో 5వ ప్రపాఠకము – దీనికి కాండర్షి అగ్ని.

రుద్ర పారాయణమందు మాత్రం అఘోర ఋషి :,(రుద్రాధ్యాయం) దీనిలోని (i) మానోమహాన్తం, (ii) మానస్తోకే.. అను ఋక్కులకు ఇతర సర్వవేదశాఖలలోను కుత్సఋషి యని.

శివపంచాక్షరి, అష్టమానువాకంలోనిది. ఈ యజుస్సునకు వామదేవఋషి అని వివరణములు గలవు. ఈ విధమగు భేదములు విస్మయము కలిగింపక మానవు. ఈ సంహితలో మన్త్ర మన్త్రమునకు ఋష్యాదులు చెప్పబడలేదు. ఋఙ్మంత్రములకు ఋగ్వేదముతో పాఠభేదము లేని వానికి ముఖ్యంగా ఋగ్వేదంలో ఆ ఋక్కుకి చెప్పిన వివరణము గ్రహించుటయందు ఆపత్తిలేదు. కొన్నిటికి యాస్కోక్త – యజుర్వేదానుక్రమణి చూడదగును. ఈ గ్రంథము దొరకుట లేదు.

ఏ మంత్రమునకు మంత్రద్రష్టపేరు ఎచ్చటను చెప్పబడలేదో అనగా వేరొక శాఖలో లేని మన్త్రములకు కాండర్షినే మన్త్రద్రష్టగా స్వీకరించుట దగునని పండితాభిప్రాయము. మన్త్రములకు, ద్రష్టలు, స్మర్తలు అయిన ఋషులు ఎంతెట్లు పూజార్హులో ప్రయోగద్రష్టలు గూడ పూజార్హులే.

శ్రీరుద్రమునకు, అనగా నమకమునకు (+చమకమునకు), జపాభిషేకప్రయోగద్రష్ట అఘోరఋషి, అని ప్రయోగప్రవక్త బోధాయన మహర్షి వాక్యము. కొన్ని యనువాకముల నుండి చిన్న చిన్న యజుస్సులను ప్రత్యేక సాధనలకు ఉపాసనాపరులు వాడుకొందురు. భట్ట భాస్కర భాష్యములో ఋషి, దైవచ్ఛందాదులు ప్రయోగవినియోగములును గలవు – వీరు వీనిని ప్రయోగ గ్రంథములనుండి సంగ్రహించినట్లూహింపబడుచున్నది.

ఋషిభేదమువలె ఛందో భేదములుండుట సంభవము అని గ్రహింపవలెను. యజుర్మంత్రములకు అనగా యజుస్సులకు ముఖ్యముగా వాస్తవ పరిస్థితి యిదియే.

అవాస్తవిక ఛందో నామముల చర్చలో శుక్ల కృష్ణ యజుర్వేదముల రుద్రాధ్యాయ ఛందోలక్షణము విమర్శింపబడినది. (A19) అనుబంధములో చూడుడు.

A10-02 - దేవతావిచారము

హిందువులకు 33 కోట్ల దేవతలుంటారు అని పెక్కుమంది ఆక్షేపించుట వినుచున్నాము. మన దైవ సంపత్తికి ఆనందించి పులకరించే వాళ్ళూ లేరు. ఈ ఆక్షేపణ అసంబద్ధము అని రెండవవారిని ఒప్పించటానికి సిద్ధపడుతున్న వాళ్ళూలేరు. అసలు పోనీ ఒక్క దేవతన్నా (దైవమన్నా) ఉన్నాడోలేదో కనుక్కోడానికి ప్రయత్నం చేయాలనే నవతరం వాడూ లేడు.

పాశ్చాత్య బోధనా పాటవం వల్ల మనవారికి లభ్యినది యేమనగా - ఆనాటి ఆదిమానవుడు, అగ్నిని, సూర్యుడిని వృక్షములను సర్పములను నదులను పూజించేవాడు అని. నిజానికి ఈ నాడు మాత్రం మార్పేముంది? పంచభూతములు నవగ్రహములు నక్షత్రములు పురాణపురుషులు, ఈ నాటి పురుషులు, సూర్యచంద్రులు, ప్రతిష్ఠ లేని విగ్రహములు గూడ మనవారి పూజలందు కొనుచున్నవి. ఒక విధంగా మానవుడు ఈ నాడు గూడ తపస్సు చేస్తూనే ఉన్నాడు - ప్రతిదానికి, కుళాయి నీటికి, విద్యుచ్ఛక్తి లోపించినచో పునస్థాపనము కొఱకు, వంటగేస్ రిఫిల్ వచ్చేవరకు, స్టాపువద్ద బస్సువచ్చేవరకు - ఒకటే ధ్యాస! నేటి దేవతా పూజలు గొప్పవంటారు - ఎందుకు? నేడు జీవించియున్నట్టివారికిని, చనిపోయినట్టి వారికిని రాజకీయ ప్రాధాన్యతను బట్టి వారి విగ్రహములు చేయించి. చిత్రపటములు గూడ పెట్టి, హారాదులు వేసి భజనలు చేయుటయే గాక విదేశీయ మిత్రుల చేత గూడ నివాళులర్పింప జేతురు.

అన్ని వర్గముల వారు గూడ ఈ నాడు పితృకర్మలయందు ఉదాసీనులు - ముఖ్యముగా ప్రత్యాబ్దికములయందు. అంత్యక్రియలు మాత్రము వైభవముతో జరిపించి తన్మూలముగా గొప్ప ప్రతిష్ఠగాంచి రాజకీయోపలబ్ధికై తపించుట సాధారణము. సాంవత్సరీకములు గూడ ప్రజాకర్షణ దృష్టితోనే నడచును.

పితరులు గాని, ప్రకృతి శక్తులుగాని, దేవతలుగాని పిశాచాదులుగాని పాశ్చాత్యుల మతవిశ్వాసములో నున్నవే.

మానవునికి కోరికలనంతములు, అపాయములుగూడ పెక్కువే. మఱి వీటిని

సాధించుటకును, అపాయములను తప్పించుకొనుటకును, శతకోటి ఉపాయములవసరమేగదా! ప్రయోజన వైవిధ్యము, పూజా సౌలభ్యము, పూజకుని మానసిక దౌర్బల్యమును అనుసరించి క్రొత్త దేవతలను, భజనవిధానములను, నియమ దీక్షలను నిరంతరము నవీనులు ఆవిష్కరించుచునే యున్నారు. మనము అడుగవలెనేగాని, నిమిషములో స్కూటర్ మొదలైన వానిని పూజించుటకు ఏర్పాటుచేయరా?

బాహ్య వస్తువులకే గాక, మానవశరీరంలో దశేంద్రియములకు, సప్తధాతువులకు, అంతశ్చక్రములకును ఇట్లు ప్రతిదానికి దేవత, అధిదేవత ప్రత్యధిదేవత కావలసి వస్తూవుండగా – మన బహుదేవతా వాదము నాక్షేపించుట యవివేకము '' ఒక సూర్యుండు సమస్త జీవులకు దానొక్కొక్కడై తోచు''. ఈ విషయంలో సందేహము లేదు.

A10-03 దేవత యనగా నేమి?

1. యాజ్ఞవల్క్యుడు :"యస్య యస్య మన్త్రస్య ఉద్దిష్టా యా చ దేవతా తదాఽఽధారం భవేత్తస్య దైవతం, దేవతోచ్యతే!" ఏ మన్త్రముతో ఏదేవత ఉద్దేశింపబడినదో అదే ఆధారదైవతమగుచున్నది – దీనినే దేవత యందురు.

2. దేవత యనగా మన్త్రంలో అంతర్యామిత్వమైన అగ్నీంద్రాదికములు

3. యాస్కుడు నిరుక్తంలో "అథాతో దైవతం। తద్యాని నామాని ప్రాధాన్య స్తుతీనాం తద్దైవతమిత్యా చక్షతే। సైషా దేవతోప పరీక్షా। యత్కామ ఋషిర్యస్యాం దేవతా యామార్థపత్యమిచ్ఛన్‌స్తుతిం ప్రయుంక్తే తద్దైవతః స మన్త్రో భవతి'' । (నిరు 7-1)

''దేవో దానాద్వా దీపనాద్వా ద్యోతనాద్వా ద్యుస్థానో భవతీతివా । యోదేవః సా దేవతా'' (నిరు 7-15)

మన్త్రములందు చేయబడుస్తుతులలో ఏయే పేర్లు వచ్చునో వారే ఆమన్త్రానికి దైవతములు. ఋషిఏదైనను కావలెనని ఉద్దేశించి యే దేవతయందు స్తుతి చేయునో మన్త్రమున కదియే దైవతము కలదగుచున్నది. ప్రధానముగా,

త్రయస్త్రిగ్ంశద్వై దేవతాః। తా ఏవాప్నోతి । ప్రజాపతి శ్చతుస్త్రిగ్ంశః। తై.బ్రా 1-8-27మరియును A9-27

పింగళ సూత్రములోనే గాక నితరవైదిక ఛందః ప్రకరణములలో దేవతలు ప్రతి ఛందస్సునకు చెప్పబడినవి - మంత్రోక్తదేవత, వినియోగదేవత, ఛందః ప్రతి పాదితదేవత నామ ధేయములలో విశేష భేదమున్న విషయము విదితమే. ఛందో న్నిర్ణయము కొఱకు దేవత నెఱుగవలయును - ఆఛందో దేవతను మంత్రోక్త దేవతనుండిగాని, వినియోగదేవత నుకల్పోక్తదేవత పేరు నుండిగాని తెలుసుకొనుటకు నిరుక్తశాస్త్రము సహాయకారి. తద్వారా విరోధ పరిహారము సాధ్యము గావున - దేవతా పరిజ్ఞానము, ఛందోన్నిర్ణయము జరుగును. విస్తారమగు చర్చ ఆవశ్యకము.

7-02 సూత్రంలో సప్త ఛందస్సులకును దేవతలు చెప్పబడియున్నారు. ఛందో న్నిర్ణయము జేయుటకు ఈ దేవతను తెలియవలెను గదా! దేవతను తెలుసుకొనవలెనన్న నిరుక్త శాస్త్రమునాశ్రయింపక తప్పదు.

నిరుక్తము ఏకేశ్వర (ఏకదేవతా) తత్వమును స్వీకరించి యే యున్నది. వేదమే "ఏకం సద్విప్రా బహుధా వదన్తి "ఋ. సం. 1-164-46 చెప్పినది. దేవతాద్వైతవు గ్రంథవములన్నిటి యందును పోషింపబడినది. ప్రధాన దేవత పరమేశ్వరుడే ఈ వేదాభిప్రాయమును భగవద్గీతలో గూడ చూడ వచ్చును. సంహితాబ్రాహ్మణారణ్యకములలో ఏకదైవత్యమునుగ్గడించు మంత్రములు చాల గలవు.

నిరుక్తం 7 - "మహాభాగ్యాత్ దేవతాయాః ఏక ఆత్మా బహుధాస్తూయతే॥

"ఏకస్యాత్మనో అన్యేదేవాః ప్రత్యఙ్గాని భవన్తి॥ ఈ ఈశ్వరీయభాగ్యము వలన పరమాత్మ ఒక్కటియే అనేకవిధములు - దీనికే ఇతరదేవులు, దేవతలు ప్రత్యంగములు.

"తిస్రఏవ దేవతా ఇతి నైరుక్తాః॥ అగ్ని : పృథివీస్థానః, వాయుర్వేంద్రో వాన్తరిక్షస్థానః, సూర్యోద్యుస్థానః ॥ తాసాం మహాభాగ్యాదేకైకస్యాఽపి బహూని నామధేయాని భవన్తి"॥
7-2-5

బ్రహ్మవిష్ణుమహేశ్వరులనిగాక వేదాంగములందు ప్రాముఖ్యంగల నిరుక్తము, మూడే ప్రధాన దేవతలు అని చూపినది. దిగువ వైదిక దృష్టిలో పరస్పర సంబంధము స్పష్టముగా చూపబడుచున్నది. "అగ్నిః పృథివీస్థానః, వాయుర్వేన్ద్రోఽన్తరిక్షస్థానః, సూర్యోద్యుస్థానః" నిరు. 7-2 పా.1

A10-03 నైరుక్తికాభిప్రాయ చక్రము

	అగ్నిః	వాయుః/ఇంద్రః	ఆదిత్యః
1. లోకము	భూలోకము	అంతరిక్షలోకము	ద్యులోకము
2. సవనము	ప్రాతస్సవనము	మాధ్యందిన సవనము	తృతీయసవనము (సాయం)
3. ఋతువు	వసన్తర్తువు	గ్రీష్మర్తువు	వర్షర్తువు
4. ఛందస్సు	గాయత్రీఛందస్సు	త్రిష్టుప్ ఛందస్సు	జగతీ ఛందస్సు
5. స్తోమము	త్రివృత్ స్తోమము	పంచదశస్తోమము	సప్తదశస్తోమము
6. సామము	రథన్తరసామము	బృహత్సామము	వైరూపం సామము
7. స్థానము	ప్రథమ స్థానము	మధ్యమ స్థానము	ఉత్తమస్థానదేవతలు
8. సంస్తవి దేవతలు	ఇంద్రుడు, సోముడు వరుణుడు, పర్జన్యుడు ఇళా, ఋతువులు	వరుణ, పూషా, బ్రహ్మణస్పతి, పర్వతము, కుత్స, విష్ణు, వాయుమిత్రా -వరుణులు	అగ్ని, సోమ, చంద్రమస, వాయువు, సంవత్సరుడు,
9. స్త్రీదేవతలు	అగ్నాయి, పృథివీ ప్రథమ స్థాన-దేవత	మధ్యమస్థాన పఠిత స్త్రీ దేవతలు నిరు.6 అధ్యా-5	ఉత్తమస్థాన స్త్రీలు దేవపత్న్యః
10. కర్మ		రసానుప్రదానము, వర్షాది వృత్రవధ, బలము	

11. భక్తి శేషం

ఋతువు	శరత్తు	హేమంతము	శిశిరర్తువు
ఛందః	అనుష్టుప్	పంక్తి	అతిచ్ఛందాంసి
స్తోమః	ఏకవింశస్తోమః	త్రిణవస్తోమః	త్రయస్త్రింశత్ స్తోమః
సామ	వైరాజంసామ	శాక్వరంసామ	రైవతంసామ

A10-04 – ఋషి – దేవత

ఋషి-దేవతల విషయములో వైదికములో విచిత్రసంబంధములు విస్మయము గలిగింపవచ్చును - కాని యవి సహజములే.

కొన్ని ప్రయోగములందును సూక్తములందును ఋషి-దైవతములకు ఐక్యము చూడవచ్చును. ఋగ్వేదుల ఆశ్వలాయన ప్రయోగములో సప్తర్షిహోమమును చేయుదురు. (తైత్తిరీయుల నవర్షి (కాండర్షి) హోమము వంటిది) ప్రతి ఋషికి ఒక మంత్రముగలదు. మంత్రద్రష్టఋషియును, ఆ మంత్రమునకు దేవతగూడను, నతడే - అతనిని గూర్చియే గదా నిచట హోమము చేయ బడుచున్నది. ఉదా : వశిష్ఠమన్త్రానికి వశిష్ఠుడే ఋషి, దేవత గూడా వశిష్ఠుడే.

సరస్వతీ రహస్యానికి ఆశ్వలాయనుడు ''అహమేవాశ్వలాయన ఋషిః'' అని ఇట్లా స్వయంగా చెప్పుకున్నాడు.

ఒక అథర్వవేదీయ బ్రహ్మయజ్ఞమంత్రానికి, అథ.సంహిత, కాం 19-12సూ. ఋషి బ్రహ్మ, దేవతగూడ బ్రహ్మయే

ప్రాజాపత్యవ్రతాంగ హోమాదులలో కాండర్షిః ప్రజాపతి అనగా ఋషిప్రజాపతి. మన్త్రదేవత గూడ ప్రజాపతియే. ఇట్టివి బహుసందర్భములు గలవు.

A10-05 - ఛందస్సుల-దేవతలు

నిరుక్తము ప్రకారము దేవతలన్నిటిని మూడే దేవతలుగా పరిగణించినట్లు A10-03లో చూచియుంటిరి. అప్పట ఛందఃశాస్త్రము సప్తఛందస్సులకు సప్తదేవతలను కొంతవరకు ఋగ్వేద సంహితాధారముగా చూపినది. (A9-52) దీనికి పింగలసూత్రము 7-02 గలదు.

పై మన్త్రము నాధారముగా ఋ. ప్రాతిశాఖ్యంలో శౌనక మహర్షి

• శ్లో॥ దైవతం ఛందసామత్ర వక్ష్యతే తత ఉత్తరమ్।

అగ్నేర్గాయత్ర్యతోఽధి ద్వే భక్త్యా దైవతమాహతుః ।

సప్తానాం ఛన్దసామృచా॥ (ఋ.ప్రా 17 పటలం 6 శ్లో)

ఉవట భాష్యంలో ''తస్మాదగ్నేర్గాయత్రీ భవతి। సావిత్ర్యుష్ణిక్। సౌమ్యనుష్టుప్। బార్హస్పత్యా బృహతీ । మైత్రావరుణీ విరాట్। ఐన్ద్రీ త్రిష్టుప్ । వైశ్వదేవీ జగతీ।''

A10-06 - దేవతాజ్ఞాన ప్రయోజనము : ఛందసాం దేవతాజ్ఞానే ధర్మః ప్రయోజనం భవత్యేవ। సంశయే ఛందసాం దైవతేనా ఽధ్యవసాయో భవతి। యథా ''తవ స్వాదిష్ఠా'' (ఋ.సం-4-10-5) శివా న సఖ్యా (ఋ.సం. 4-10-8) ఇత్యుష్ణిగనుష్టుభోర్మధ్యే, ఘృతం న పూతం (ఋ.సం 4-10-6) ఇతి షడ్వింశత్యక్షరే ద్వే ఋచౌ దైవతేన స్వరాజౌ గాయత్ర్యావధ్యవసీయేతే॥ న విరాజౌ వృష్ణిహౌ ॥

దేవతా జ్ఞానము, ధర్మప్రయోజనకరమే గాక సందిగ్ధ ఛందోనిర్ణయము కొఱకు ఆశ్రయము గూడ కాగలదు.

న పఙ్క్తేః । 17-07॥

పఙ్క్తే ర్దైవతమేతే ఋచౌనాహతుః । సప్తసు మధ్యే యస్మాత్పఙ్క్తిస్తస్మాదిదముచ్యతే ।

సా తు వాసవీ॥ 17-08॥ (భా.) సా పంక్తిర్వాసవీ వేదితవ్యా।

ప్రాజాపత్యాత్యతిచ్ఛన్దాంసి ॥17-09॥ (భా.) యాతిచ్ఛన్దాంసి సా ప్రాజాపత్యా వేదితవ్యా॥

విచృన్దా వాయుదేవతా ॥ 17-10॥ (భా.) యా విచృన్దా ఋక్సావాయుదేవతా వేదితవ్యా॥

యస్మా సాద్విపదా పౌరుషం ఛన్దః॥17-11॥ (భా.) యా ద్విపదా ఋక్సా పౌరుషీ వేదితవ్యా॥

బ్రాహ్మైత్వేకపదా స్మృతా 17-12॥ ఏకపదా ఋక్కు బ్రహ్మ దైవత్యము. ఇవి ఉవట భాష్య వాక్యములు. ఆయన ఋ.ప్రా. సూత్రములకు వ్రాసినవి. అర్థము సులభమని తెలుగు వ్రాయులేదు. ఈ సూత్రములు మూల పాఠములో ఒకదాని కొకటి చేరి శ్లోకరూపముగా నుండుటవలన సంధివశాత్తు సూత్రాంతపదములు విసర్గాదులను గోల్పోయినవి - కొన్నిగలవు.

పింగళసూత్రములో అతిచ్ఛన్దస్సులకు, విచ్ఛన్దస్సులకు, ద్విపదాలకు ఏకపదాలకు (ఋ.సం.లో ఏక పద ఒకటియే గలదని యొక వాదము. మూడని కొందరు) దైవత్యం చెప్పలేదు. పఙ్క్తిఛందస్సుకు పింగళుడు మిత్రావరుణౌ అని చెప్పగా "వాసవీ దైవత్యం" అంటాడు శౌనకుడు. ఋగ్వేదీయులు ఋగ్వేద ప్రాతిశాఖ్యం యొక్క పక్షము గ్రహింతురుగాక ! వాసవీ అనగా ఇష్టదేవత "విరాణ్మిత్రావరుణయో :" అని (ఋ.సం. 10-130 - 4/5 ఇచ్చట మనము ప్రసిద్ధమైన చతుష్పదా విరాట్‌ను గ్రహించినచో 40 అక్షరములు - అది పంక్తి ఛందస్సే ! అందుచేత పింగళుడు పఙ్క్తికి మిత్రావరుణదైవత్యం అని సూత్రీకరించుటలో దోషములేదు. ఈ రెండు పేరాలలో వ్రాసిన కారణములవలన ఋ.ప్రా. శ్లోకములు, ఉవట భాష్యవాక్యములను ఎత్తి వ్రాయవలసి వచ్చినది. త్రిష్టుప్‌కి ఇంద్రశబ్దముతో చెప్పి పంక్తికి వాసవీ యని యచ్చుటచే యనేల?

శౌనకుడు, తన మరియొక ప్రబంధమగు "బృహద్దేవతా" అను గ్రంథము 8వఅధ్యాయంలో "పంక్త్యస్త్రిష్టుభశ్చైవ విద్యాదైన్ద్ర్యశ్చ సర్వశః" అనువాక్యంలో "వాసవీ" అంటే ఐంద్రమే అని స్పష్టీకరించి పోరు దీర్చాడు. అసలు పేచీ ఋ.ప్రా. 17-08 ద్వారా ఆయన తెచ్చినదే .

''విరాజశ్చైవ మిత్రస్య స్వరాజో వరుణస్యచ'' అని మైత్రా వరుణే - విరాట్. ఋ. సం (A9-58) పక్షము కొంతమార్పు చేసినట్లు తోచుచున్నది.

ఋ.ప్రా. లో శౌనకుడు 17-6 ''సప్తానాంఛందసామ్వృచా'' అనికూడా ఏడు ఛందస్సులలో పంక్తిని వదలి వేయుట ఎట్లు జరిగెను? ఋ.ప్రా. 16-01 నుండి 16-09 వరకు బృహతి తరువాత పంక్తిని చెప్పియున్నాడు గాని, విరాట్ అని చెప్పలేదు.

అథర్వవేద సంహితలో సప్తఛందోనామములు ఒకచోట వచ్చినవి. (A9-04 చూడుడు) మరియును తాండ్యబ్రాహ్మణములో ''పంక్తిర్వై పరమా విరాట్'' అని యున్నది. అనగా 5x8 = 4x10 = 40 , (అక్షరాలు 8 గాయత్రికి, 10 చా ॥ విరాట్‌కి ప్రతిపాదములోనుండును)

A10-07 – సారాంశము :-

ఒక్క పంక్తి తప్పించి ఆఱు ముఖ్య ఛందస్సులు ఋ.సం., ఋ.ప్రా., బృహద్దేవతా, ఉ. ని. సూత్రములు, పింగళుడిచ్చిన దేవతలనే క్రమముగ చెప్పినవి - భేదములేదు. ఒక్క పంక్తి విషయములో మాత్రము, ఋ.ప్రా. మరియును బృహద్దేవతా ఇంద్రుడని చెప్పినవి. ఉపనిదాన సూత్రము ఇంద్రుడనియును మిత్రావరుణుడనియును చెప్పెను.

ఋ. ప్రా., ఉ. ని.సూ., బృ.దే., గ్రంథములు అతి చ్ఛందస్సులకు ప్రజాపతిని, విచ్ఛందస్సులకు వాయువును, ద్విపదలకు పురుషుని, ఏకపదాలకు బ్రహ్మను, బేర్కొన్నవి. ఋక్సంహితలో, ఏకపద ఒకటి యే యని యందురు.

న్యూనాధికములకును మరియును కకుప్ఛందస్సులకును దేవతా వర్ణనమిట్లు గలదు.

న్యూనాధికాదులకు దేవతలు :-

		ఋ. ప్రా.	ఉ.ని.సూ.	బృ.దే.
నిచృత్	- 1			ఇంద్ర
విరాట్	- 2	మిత్రావరుణులు	ఆదిత్యుడు	మిత్ర
భురిగ్	+ 1	-	-	వాయు
స్వరాట్	+ 2	-	-	వరుణ
కకుప్		-	సవితా	-

ముఖ్యవిషయము - మొదటి సప్తకంక్రిందనున్న 56 అక్షర ఛందస్సులైనా, అతి ఛ్ఛందస్సులైనా (2/3 సప్తకములు) వ్యూహనము చేసినా గూడ శాస్త్రోక్త అక్షర సంఖ్య నందుకొనని యెడల పతంజలిప్రోక్త త్రేతా, ద్వాపర, కలి, యుమాహములతో వ్యవహరించినను, పింగళ సూత్రము 7-02 లో ఇచ్చినదేవతలు గాని, ఋ.ప్రా.శాఖ్యములో చెప్పిన విశేషణములుగాని నిలవక తత్తచ్ఛందస్సుల స్వకీయ దేవతపేరు అస్తంగతమై పోవుట చేత ఇక్కడ పైన చెప్పినట్లు దేవతలను గ్రహింపవలసి యున్నది.

పింగళపక్షము:- కాని ఈ వాదము పూర్తిగా చెల్లదు. ఎందువలన? ప్రక్క ప్రక్కన నుండు వార్షీ ఛందస్సుల భేదము నాలుగక్షరములు మాత్రమే. విరాట్ - స్వరాట్ కారణముల వలన సందిగ్ధత వచ్చుటయును, దానికి ''దేవతాదితశ్చ ''- సూత్రము మొదలు పరిహారమార్గము ప్రతి పాదించుట జరిగినది.

సందిగ్ధతా పరిహారమైన తరువాత సరియైన ఛందస్సు ముందటిదో వెనకటిదో నిర్ణయమగుచున్నది గదా! మరి సరియైన ఛందస్సు తెలిసిన తరువాత పింగళోక్త స్వకీయ దేవత ప్రతి ఛందస్సునకు వచ్చును. ఇచ్చట ఋ.ప్రా., ఉ.ని.సూ., బృ.దే. చెప్పిన దేవత యట్లుగాదు. ఈ విమర్శన విరాడ్స్వరాడ్సందిగ్ధత విషయములోనే స్వీకార్యము.

భురిగ్, నిచృత్ కకుప్‌లకు సారణిలో నిచ్చిన పక్షము పనికి వచ్చును.

A10-08 - ఛందోవైచిత్ర్యములు (వైదిక)

కొన్ని వైదిక ఛందస్సులలో పరస్పర సంబంధమును పరిశీలించినచో వైచిత్ర్యము గోచరించును.

యజూరూపమంత్రమునందు చూడుడు :-

ఇషేత్వోర్జేత్వా	దైవీ పఙ్క్తిఛందస్సు
ఇషేత్వా	దైవీ అనుష్టుప్పు
త్వా	దైవీ గాయత్రి (పద పాఠంలో మంత్రము)
ఇషే	దైవీ ఉష్ణిక్ (పద పాఠంలో మంత్రము)

మధ్యలో అవసానరహితంగా నున్న యజురాత్మక అనువాకాన్ని పదపాఠం నేర్చి, వికృతులు గాను చదవడానికి అనుక్రమం, ఉత్క్రమం. అభిక్రమం, సంక్రమములు అనునవి క్రమముగా సంధులు చేసుకుంటూ పోవడం జరుగుతుంది. పదవముల సరళి పైవానికి AA,BB,BA,AA,AB, ఇవి వివిధ పద్ధతులలో పఠించినప్పుడు అసంఖ్యాకములుగా ఛందస్సులు దర్శనమిస్తాయి. ఈ AAమొదలైన వే క్రమం, జటా, ఘనం, రథం మున్నగువానిలో నన్నింటిలోను ప్రయోగింపబడును. వీనికి మూలము పదపాఠము. సంహితరచించిన వాడే, ఆ భగవంతుడే, పదపాఠము గూడ ఉపదేశించెను. ఇవి అనగా పదపాఠములు గూడ మన్త్రద్రష్టలకు గోచరించినవే. ఇవి పరమప్రమాణములుగ స్వీకరింపబడి సంహితా పాఠమును గూడ సరి చేసుకొనుటకు పనికి వచ్చుచున్నవి. పదపాఠప్రవక్తలలో అత్రి, శౌనకుడు, యాస్కుడు మున్నగువారిని పేర్కొనుచున్నారు . పదపాఠము, క్రమ, జటా, ఘనములు నేర్చుటకు ప్రౌఢ విద్యార్థులు గూడ శతాధికావర్తనము చేసిన గాని ప్రావీణ్యమురాదు. ఈ అభ్యాసము శరీరవ్యాయామము వంటిది గాదు. అభ్యాసము నందు పుణ్యము పురుషార్థములు లేక పోయినచో నెవరభ్యసింతురు? మన్త్రములను విఱుచుట మన్త్రాంగములను కూర్చుట వినియోగవములో సర్వసాధారణవు. ఇది ఇట్టివానికి మహత్ప్రయోజనవు, మన్త్రాత్మకత్వము కొన సాగుటకు వానికి నూతనసిద్ధమగు ఛందస్సులే కారణము. మన్త్రాత్మకత్వము కొనసాగుటయేగాదు. ఉద్దిష్టదిశలో మన్త్రశక్తి బహుగుణీకృతమగుచున్నది.

కావున పదక్రమాది వికృతులకును విలోమ పఠితభాగములకును గూడ ఛందస్సులు గలవు అని నిస్సందేహముగా చెప్పుచున్నాను.

కొన్ని అస్త్రమన్త్రములు విలోమవృత్త- ఋక్కులు గావా?

A10-09 - అంతర్గత ఛందస్సులు (వైదికవాఙ్మయంలో)

తై. ఆరణ్యక. 10 ప్రపా. 35వ అనువాకం లో ఓగ్ం సత్యమ్ । తరువాత ఆంధ్రపాఠము)

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి। ధియో యో నః ప్రచోదయాత్ ॥
త్రిపదాగాయత్రి ఋక్కు " ఆర్షీ గాయత్రి" యని పూర్తి పేరు. 24 అక్షరములు

" ఓం" దైవీ గాయత్రి ఏకాక్షరా(1)

తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి । ఆసురీగాయత్రి పంచదశాక్షరములు(=15)
ధియోయోనః ప్రచోదయాత్ । ప్రాజాపత్యాగాయత్రి దీనికి అష్టాక్షరములు (8)

అప్పుటనే చతుర్వింగంశత్యక్షరా త్రిపదా అని ఆమ్నాతమైనది. ఇది నేను చేసిన గారడీకాదు. ''ప్రాగ్యజాషామార్ష్య ఇతి''॥ అను సూత్రవివరణం చూడండి. '' అరుణము'' అనబడు తై. ఆ.1ప్రపా.లోను, తైత్తిరీయ సంహితలోను, ఋగ్వేదసంహితలోను ఈ గాయత్రికి ' 'ఓం' లేదు ఇది'' ఓం'' లేని పక్షము.

"తత్" దైవి గాయత్రి

"సవితుర్వరేణియం భర్గో దేవస్యధీమహి"। అసురీ గాయత్రి. ఇది శాస్త్రీయమే. ఇచ్చట ''ణ్యం''ను వ్యూహనము చేసితిమి."ధియోయోనఃప్రచోదయాత్"॥ ప్రాజాపత్యా గాయత్రి

దైవి గాయత్రి + ఆసురీగాయత్రి + ప్రాజాపత్యాగాయత్రి = ఆర్షీగాయత్రి

మరియును 1+15+8=24

2 x ఆర్షీగాయత్రిలు (24) = జగతి (48)

4 x ప్రాజా. గాయత్రి (8) = అనుష్టుప్ (32)

3 x గాయత్రి పాదాలు (8) + జగతి పాదం (12) = బృహతి (36) ఈ విధంగా శతశః సమీకరణములు లెక్కకు మాత్రమేగాక, వేదముల మంత్రములలో నంతర్గతములైయున్నవి. అవి అట్లు పడి యున్న వవి తలచకుడు.

గాయత్రి +4 = ఉష్ణిక్కు, అంటే ఉష్ణిక్కులో గాయత్రి ఉన్నది. అట్లే అనుష్టుప్‌లో ఉష్ణిక్, బృహతిలో త్రిష్టుప్ ఒక దానిలో నొకటి స్వాత్మార్పణం చేసుకొని అంతర్గతములుగా నిమిడి యున్నవి. ఇచ్చట ఒకసప్తకము చూపబడినది, మిగిలిన రెండు సప్తకములు గూడ నింతే.

''సప్తఛ్ఛందాంసి చతురుత్తరాణ్యన్యో అన్యస్మిన్నధ్యర్పితాని'' - అని అథర్వవేదము (A9-50, 19వ ఋక్కు ప్రశంసించినది)

విచ్ఛందస్సులలో అతిఛందస్సులు మున్నగు చిన్నవన్నియు నున్న విషయము నిజమేగాని, "చతురుత్తరాణి '' అన్న ముక్క చతురక్షర వృద్ధిగల ఆర్షీ ఛందస్సుల విషయమే అనియును, మరియును ఆర్షీ ఛందస్సులు 6 నుండి 26 వరకే యనియును తెలియును. 1-5 ప్రాగ్గాయత్రులలో గూడ చతురక్షరవృద్ధియున్నది - సప్తఛందాంసి అన్న అథర్వవాక్యము ప్రాగ్గాయత్రులను చెప్పినట్లు గాదు గదా! అయిననూ లక్షణవ్యాప్తివలన ప్రాగ్గాయత్రి పంచకమునిందులో జేర్చుచుంటిని. ''చతురుత్తరైః'' అని ఉన్నచోట బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి ఛందస్సులను చెప్పదగదు.

లౌకిక సాహిత్యములో చిత్రకవిత్వము వ్రాసిన ప్రబంధయుగ కవులు రెండు పద్యముల లక్షణములను సమర్థించుకొనుచు పెద్ద పద్యములోపల చిన్న పద్యములను ఇమిడ్చి గర్భవృత్తములు వ్రాసిరి. కొన్ని గద్యలు చదువుతున్నప్పుడు, పద్యార్ధములు, లేదా పద్యపాదముల్లో అర్ధపాదములో అక్కడక్కడ స్వభావ సిద్ధములైన లయలతో దర్శనమిచ్చును. ఇట్టి సందర్భములను సులువుగా పసి గట్టగలరు. ఈ పింగళశాస్త్రాధ్యయనానంతరము కృష్ణయజుర్వేదీయ సంహితారణ్యక బ్రాహ్మణములలో గూడ అప్రసిద్ధమైన పద్యాత్మక (ఋక్కులను) మంత్రములను యథాలాభము పసిగట్టగలరు.

నిగదములు, చూర్ణికలు, అక్షరఛందస్సులు మాత్రమేగాక, ఋఙ్మంత్రములు గూడ గణవృత్తములు కుండెడి లయాత్మకత కలిగి గానమునకు తగిన నడకలు ప్రదర్శించుచున్నవి. ఈ ధోరణిని ఆగమములందు చూడగలరు.

దురదృష్టవశాత్తు హస్తలిఖిత గ్రంథములందు గాని ముద్రితగంథములందుగాని పాదవిభజనకు నోచుకొనక చూర్ణికలు మొదలైనవి కొండవీటి చేంతాళ్లవలె పరిగణింపబడి దేవాలయ ప్రాకారములందే త్యజింపబడుచున్నవి.

వేదములనుండి చిత్రకవిత్వము లౌకికములోని కెట్లు ప్రవేశించినదో తదుపరి అనుబంధములలో చూడుడు. (A15,A16)

A10-10 - యజుస్సుల ఛందఃస్వభావము

విరామ చిహ్నము అనువాకాంతములోమాత్రమే గలిగి ఉన్న పెద్దమంత్రములు యజుర్వేదములో నున్నవి.

ఉదా: తై.సం. 4-5 ప్రపాఠకంలో 2వ అనువాకం "నమో హిరణ్యబాహవే..." A19-లో వర్ణింపబడినది. ఇట్టి అనువాకములనుండి వేద భాష్యకారులు శ్రౌతసూత్రకారులు యజుస్సులను గ్రహించు విధానము వివిధముగా నున్నది. ఇది ఛందోవిషయము గనుక దిగ్దర్శనమాత్రము ప్రదర్శింతును.

వివిధవిధానములను తలంచి విస్మయపడవలసిన పనిలేదు. యజుర్వేద (తైత్తిరీయ) స్వభావమేయిది.

భట్టభాస్కరుడు శతరుద్రీయహోమ ప్రపాఠక భాష్యంలో (తై.సం. 4-5-2) "త త్ర త్రిష్వనువాకేషు, నమస్కారాది నమస్కారాన్తమేకం యజురితి శాకపూణిః॥ నమస్కారాద్యమేకం యజుః, నమస్కారాన్తమేకం యజురితి యాస్కః॥ అష్టావనువాకా అష్టాయజూగ్ంషీతి కాశకృత్స్నః" అని మూడు మత భేదములను చూపించెను. ఇట్టి సందర్భములు చాల గలవు.

రుద్రం ద్వితీయానువాకంలో 231 అక్షరములున్నయ్యని అట్టివి అవాన్తర భాగములు లేవి మంత్రములని కాశకృత్స్నుని అభిప్రాయము. 231 అక్షరాలు! శాస్త్రం 104 వరకే చెప్పిందని " ఛందోమీమాంస" గ్రంథకర్త సంకోచము.

శాకపూణి పక్షముగా గాని, యాస్కమతము ప్రకారముగా గాని అక్షర ఛందస్సును యజుస్సునకు చెప్పుటలో కష్టము లేదుగాని కాశకృత్స్నుని ప్రకారము ఛందస్సు చెప్పుటెట్లు? ఉత్కృతి మీదనుండు విచ్ఛన్దస్సుల లోనికి పోయినదిగదా!

దానిని వర్ణించుటకు " ఏకత్రిగ్ంశదుత్తరద్విశతాక్షర విచ్ఛన్దః" అనగా 231 అక్షరములు విచ్ఛందస్సు అని చెప్పుకొనవలెను. కాశకృత్స్నుడు ఉపాయము జెప్పలేదు. విచ్ఛందస్సులు- ఇవి వేదోక్తములే. వేద విరుద్ధములుగావు. 513 అక్షరాలుంటే 513 అక్షరముల

విచ్ఛిన్నస్వనమవ్వును గదా! విచ్ఛిన్నస్వులను విసర్జించుట న్యాయముగాదు. ఛన్దస్మరణము నిత్యము!

శాకపూణి యాస్కమతములు – ''నమో హిరణ్యబాహవే'' నుండి మూడనువాకములను గూర్చి మొదట శాకపూణి మతము.

శాకపూణి – నమః మొదటను నమః చివరను వచ్చిన భాగములను యజుస్సులుగా గౌరవించెను.

యాస్కుడు – నమః పూర్వమున్న మంత్రభాగమొకయజుస్సని, నమః చివరనున్న భాగమొకయజుస్సని స్వీకరించెను.

ఈ విధముగా మధ్య విచ్ఛేదములేని మన్త్రభాగమును (కొందరు కండి కలని యంటారు) చిన్న పరిమాణం గల ఛందస్సుల పరిధిలోనికి తెచ్చుటకు చేసిన ముక్కలు గావు. శ్రౌతకల్పములందు ప్రయోగకాలములో వినియోగార్థము చేసినది యీ చిన్నయజుస్సుల విభాగము. చిన్నయజుస్సులుగా విభజింపబడిన తరువాతనే ఛందస్సు చెప్పబడును.

ఉదా : వామదేవఋషి అష్టమానువాకం నుండి ''నమః శివాయ''ను విడదీసిన తరువాత (దైవీ) పఙ్క్తిఛందస్సు చెప్పెను.

అన్తర్గత ఛందస్సులలో 'గర్భ' శక్వరీ – దీనికి ఉదాహరణము. సామవేద సంహితలో మహానామ్న్యార్చికంలో గలదు. మొత్తము మన్త్రమును అనుబంధం A2-145 లో చూడవచ్చును. మన్త్రములో కొన్ని పదములను ఉపసర్గలందురు (వ్యాకరణార్థములో ఉపసర్గలుగావివి) అట్టి ఉపసర్గలకు నడుమనడుమ విడిగా నున్న పురీష పదములలో వరుసగా నేర్పడిన ఛందస్సు ఈ శక్వరి. ఈ విచిత్ర ఛందస్సును యజుస్సుగా గ్రహింపవలయును. పురీషపదములలో నేర్పడినదే ఈ శక్వరీ ఛందస్సు.

(i) ఒక శక్వరీకి 8 అక్షరములవి 7 పాదములు, మొత్తం 56

(ii) ఒక అనుష్టుప్‌కి 8 అక్షరములు 4 పాదములు మొత్తం 32

(iii) ఒక త్రిపదా గాయత్రికి 8 అక్షరములవి 3 పాదములమొత్తం 24

అనుష్టుప్	+	త్రిపదాగాయత్రి	=శక్వరి
4 గాయత్ర పాదాలు	+	3 గాయత్ర పాదాలు	=7 పాదములు
32	+	24	=56 అక్షరములు

ఈ సమీకరణము ''సప్త్య వాజసాతయే'' తై.సం. 5 కాం, 4 ప్రపా. 12 అనువాకంలో అశ్వము మూడుపాదములపై నిలబడుట, నాలుగు పాదములతో పరుగిడుటకు ఛందస్సు సాజాత్యము. శక్వరి (గర్భ) ఛందస్సు.

యజుర్వేదములో పెద్ద మన్త్రములు చాలాగలవు. నమో హిరణ్యబాహవే..అనువాకములో చూచియున్నారు. ముద్రిత గ్రంథములలో వీనికి విభాగములు గలవు. తైత్తిరీయ సంహితలో ఏబదిపదములు కాగానే ఒక విరామ చిహ్నము, సంఖ్య వేయుట గలదు. యజుస్సులకు పరిమితి లేదు గనుక ఇట్టి అవాంతరవిరామములతోనెట్లో సరిపెట్టుకొనవచ్చును. ఋగాత్మకానువాకం ''నమస్తే రుద్రమన్యవ'' అను దానిలో చూడుడు. అంతరాయములు -హస్తే 1) ధిషు 2) ఇషవః3) ఉభాభ్యాం 4) ధేహితమ్ ॥ 5).

1) నుండి 4) వరకు ఒక్కొక్క భాగములో ఏబదిపదములు 4x50 = 200 మిగిలిన 22 పదములు 5)లో చూపబడినవి. వీనికి ఆంధ్రులు మహారాష్ట్రులు పంచాశత్తులందురు, తమిళులు, మలయాళీలు పంచా(యి)తీలనుచున్నారు. పంచాశత్తును గాని యిట్టి విభాగములనుగాని ''పనస''లనివ్యవహారము. ఇది సార్వత్రపాఠవైచిత్ర్యము. అధ్యయనాధ్యాపన సౌకర్యము కొఱకే ఏర్పడినది. ఇట్టి విభజనమును ఛందఃశాస్త్రము స్వప్నములో గూడ తలపలేదు.

నిజానికి ఈ అనువాకంలో అన్నియును ఋక్కులు, 3వది విషమ పదా ఋక్కుబృహతి, 7వది ఆస్తారపంక్తి, 8వది షట్పద జగతీ, మిగిలినవి అనుష్టుప్పులు. మొత్తం 15 మన్త్రములు. (అగ్నిర్ఋషి) పంచాశత్తులను గుర్తించుకొనుటకు ''హస్తే ధిష్యేషవ ఉభాభ్యాం ద్వావింశతిశ్చ॥'' అను సూత్రవాక్యము* ఇట్లే గ్రంథమంతటనుండును. (విరామము

లేని చోట స్వరాక్షర సంధులు పాటించవలెను) అనువాకాంతములో నే విరామము అభిషేకంలో-.

A10-11 - **శుక్లయజుర్వేదము - విషయము:- స్వామి దయానందసరస్వతి** పెద్ద మన్త్రములను కొన్నిటిని విభజించి ఋష్యాదికమును ప్రతిభాగమునకును విడివిడిగా చూపెను.

ముద్రితగ్రంథములలో అధ్యాయారంభములందు ఇవ్వబడిన కొన్ని అనుక్రమణికలు కొన్ని లోపభూయిష్ఠములు.

ఒకటి రెండు ఉదాహరణములు. అనంతర అనుబంధములోని స్వరచర్చకు గూడా ఈ మన్త్రమునే సందర్భముగా తీసుకొన బోవు చుంటిని గనుక పూర్తిగా మన్త్రమునకు సంబంధించిన విషయము లిచ్చుటనే వ్రాయుచున్నాను.

[1]ప్రాణాయ మే వర్చోదా వర్చసే పవస్వ [2]వ్యానాయ మే వర్చోదా వర్చసే పవస్వో[3]దానాయ మే వర్చోదా వర్చసే పవస్వ [4]వాచే మే వర్చోదా వర్చసే పవస్వ [5]క్రతూదక్షాభ్యాం మే వర్చోదా వర్చసే పవస్వ[6] శ్రోత్రాయ మె వర్చోదా వర్చసే పవస్వ[7] చక్షుర్భ్యాం మే వర్చోదసౌ వర్చసే పవేథామ్॥
శు. య. మా.సం. 7 అ. 27 మం.

ఈ మన్త్రము చాతుస్స్వర్య స్వరప్రక్రియ చూచినచో నిది యొకటే మన్త్రము. అన్తర్విరామములు లేవు. దీనిని 7 ఛందస్సులుగ విభజించి ఋషిదేవతా ఛందస్స్వరములను చూపియున్నారు. ''ఉద్దానాయ'' 3వ ఛందస్సైనది.

ఛందస్సుల ఋషిదేవతా స్వరములు

మన్త్రభాగం	ఋషి	దేవతా	ఛందస్సు	స్వరము
1	దేవశ్రవాః	యజ్ఞపతిః	ఆసుర్యనుష్టుప్	గాంధారః
2	"	"	"	గాంధారః
3	"	"	ఆసుర్యుష్ణిక్	ఋషభః
4	"	"	సామ్నీగాయత్రీ	షడ్జస్వరః
5	"	"	ఆసురీగాయత్రీ	షడ్జః

6	"	"	అనుర్యనుష్టుప్	గాంధారః
7	"	"	అనుర్యుష్ణిక్	ఋషభః

ఈ విభజనము పిఙ్గల ఛందశ్శాస్త్రమునననుసరించియే యున్నది. శేషమన్త్రములకు ఆద్యన్తములు మాత్రమే వ్రాయుదును.

శు. య. మా. సం. 40 వ అధ్యాయము - ఇదే " ఈశావాస్యోపనిషత్తు". ఋషి దీర్ఘతముడు 4వ మంత్రానికి దేవత బ్రహ్మ. శేషమన్త్రములకు దేవత " ఆత్మా" .

	ఛందస్సు	స్వరము
1. ఈశావాస్యమిదగ్ం...కస్యస్విద్ధనమ్। (1)	అనుష్టుప్	గాంధారః
2. సపర్యగాచ్ఛుక్రం... సమాభ్యః ॥8॥	స్వరాడ్జగతి	నిషాదః
3. అసుర్యానామ.... ఆత్మహనో జనాః ॥3॥	అనుష్టుప్	గాంధారః
4. అనేజదేకం... దధాతి ॥4॥	నిచృద్ త్రిష్టుప్	ధైవతస్వరః
5. విద్యాంచావిద్యాం...అమృతమశ్నుతే ॥14॥	స్వరాడుష్ణిక్ (30 అక్షరములు)	ఋషభస్వరః

ఇక ఋ.సం. 1మం 164 సూక్తము నుండి

(1) సప్తయుఞ్జన్తి రథమేక చక్రమేకో అశ్వోవహతి సప్తనామా।
త్రినాభిచక్రమజరమనర్వం యత్రేమా విశ్వా భువనాధితస్థుః॥

(2) సాకంజానాం సప్తథమాహు రేకజం షళిద్యమా ఋషయో దేవజా ఇతి ।
తేషామిష్టాని విహితాని ధామశః స్థాత్రేరేజన్తే వికృతాని రూపశః॥

(3) సమానమేతదుదకము చ్చైత్యవచాహభిః।
భూమిం పర్జన్యా జిన్వన్తి దివంజిన్వన్త్యగ్నయః॥ 5॥

ఇది వరుసగా (1) త్రిష్టుప్ఛన్దస్సు ధైవతస్వరము (2) జగతీ ఛన్దస్సు నిషాదస్వరము (3) అనుష్టుప్ ఛన్దస్సు గాన్ధారస్వరము - ఈ ఋక్కులు అరుణ పాఠంలో గూడ నున్నవి. యజుర్వేదులకు పరిచితములే.

పంచరుద్రముల లోని ఒకరుద్రసూక్తమునుండి, ఋ.సం. 2 మండలం 33 సూ. 2 మం.

త్వాదత్తేభి రుద్రశన్తమేభిః శతంహిమా అశీయ భేషజేభిః॥
వ్యస్మద్ద్వేషోవి తరం వ్యంహో వ్యమీవాశ్చాతయస్వావిషూచీః॥

ఇది పంక్తి ఛందస్సు, పంచమ స్వరము.

" ఆతే పితర్మరుతాం..." ఋ.సం. 2. మం. 33 - 1 మం.నిచృత్త్రిష్టుప్ ధైవత స్వరము.
ఇవి స్వామి దయానందుల భాష్యాను సారము ముద్రిత గ్రంథములో గలవు.

A11-00 - ఛందశ్చక్రములు

ఐదు ఛందశ్చక్రములు ఋషి-దైవత-ఛంద-గోత్ర-లోక-స్వర-వర్ణములు, ప్రామాణిక ఛందోగ్రంథములనుండి సంపాదించినవి యొకచోట చూపబడును. అంతర్గత-ఛందస్సులతోను, విడి మంత్రములతోను వింతవరకు స్వరములు చూపబడినవి. స్వరములును వర్ణములను, గోత్రములు, ఛందో దేవతలు మున్నగునవి విచారింపబడును. సందిగ్ధ ఛందోనిర్ణయమునకివి యెంతవరకు పనికి వచ్చును? మరియే ఇతర ప్రయోజనములు గలవు? తదుపరి అనుబంధములలో వచ్చును. వర్ణము A12లోను, స్వరము A13లోను వచ్చును.

A11-0 - ఛందశ్చక్రములు

ఏ. పింగళ సూత్రము:

	24	28	32	36	40	44	48	
	గాయత్రి	ఉష్ణిక్	అనుష్టుప్	బృహతి	పంక్తి	త్రిష్టుప్	జగతి	అతిఛన్దాంసి
	104	100	96	92	88	84	80	
	*ఉత్కృతి	అభికృతి	సంకృతి	వికృతి	ఆకృతి	ప్రకృతి	కృతి**	
	76	72	68	64	60	56	52	
	*అతిధృతి	ధృతి	అత్యష్టి	అష్టి	అతిశక్వరి	శక్వరి	అతిజగతి	
స్వరములు	షడ్జ	ఋషభ	గాంధార	మధ్యమ	పంచమ	ధైవత,	నిషాద	
వర్ణం	సిత	సారంగ	పిశఙ్గ	కృష్ణ	నీల	లోహిత	గౌర	శ్యామ
గోత్రం	అగ్నివేశ్య	కాశ్యప	గౌతమ	ఆంగిరస	భార్గవ	కౌశిక	వాసిష్ఠ	
ఛందోదేవత	అగ్ని	సవితా	సోమ	బృహస్పతి	మిత్రావరుణౌ	ఇన్ద్రః	విశ్వేదేవాః	

౨. ఋక్ప్రాతి శాఖ్య ప్రకారము చక్రము

ఛందస్సు	గాయత్రీ	ఉష్ణిగ్	అనుష్టుప్	బృహతి	పంక్తి	విరాట్	త్రిష్టుప్	జగతి
దేవతా	అగ్నిః	సావిత్రీ	సౌమ్యః	బార్హస్పత్య	వాసవీ	మైత్రావరుణా	ఐన్ద్రీ	వైశ్వదేవీ
వర్ణము	శ్వేత	సారఙ్గ	పిశఙ్గ	కృష్ణ	నీల	పృశ్ని	లోహిత	సువర్ణ

౩. ఉపనిదాన సూత్రము ప్రకారము - చక్రము

వర్ణము	శుక్ల	సారఙ్గ	పిశఙ్గ	కృష్ణ	నీల	పృశ్ని	లోహిత	గౌర

౪. శు.యజుర్వేద వా. సంహిత ప్రకారము - చక్రము

దేవత	బృహస్పతి	రుద్రాః	మరుతః	ఆదిత్యాః	వసవః	విశ్వేదేవాః	ఇన్ద్రః	వరుణః
లోకము	గా	వాక్	కృషి	మనః	నక్షత్ర	హిరణ్య	అజా	అశ్వ

*దయానంద సరస్వతి క్రమము.

**రోచనాభాః కృతయః

***అనుక్తఛందస్సుల వర్ణములు యదేచ్ఛముగా

A11 - ఛందశ్చ్రక్రమము

౫. శేషవిషయములు

ఛందస్సులు	ఋగ్వే. ప్రాతి. వర్ణం	ఉప నిదానసూత్రం వర్ణం	శుక్ల యజు అ౧౪ మం౧౮/౧౯	శు.యు. లోకం	వర్ణం (పింగా. వర్ణ)
నివృద్	శ్యావ	శ్యావ			
భురిగ్	పృషత్	శ్యామ			
కకుప్		పిశఙ్గ			
మా			అగ్ని	పృథివీ	
ప్రమా			వాత	అన్తరిక్షం	
ప్రతిమా			సూర్య	ద్యౌ	
అస్రీవయ (ఉపమా)			చంద్రమా	నమా	
యాజుషి, సామ్నీ ఆర్చీ, బ్రాహ్మీ	కపిల				
ఏకపదా	బభ్రు	నకుల			
ద్విపదా	గౌర	బభ్రు			
౧౦౪-౫౨ అతిఛ్ఛన్దస్సులు	అరుణ	-			
>౧౦౪ నివృత్తమ్ములు	శ్యామ	శ్యామ			
కృతయః ౧౦౪-౮౦					రోచనాభాః
౭౬-౫౨ అతిఛ్ఛన్దాంసి					శ్యామాని
అనుక్తానాం					కామతోవర్ణాః

౬. వార్ణికపరిభాషికపదములు

	English		English
అరుణ	Bright Red	నీల	Blue
కపిల	Yellowish Brown	పృశ్ని	Variegated
కామతః	as desired	పృషత్	Speckled
కృష్ణ	Black	బభ్రు	Brown
గౌర	Whitish	(గో)రోచనాభాః	?
నకుల	Techneumon(Gray)		లోహిత ← Red
శ్యామ	Dark	సారఙ్గ	Dappled
శ్యావ	Dark Brown	సిత	White
శ్వేత	White	సువర్ణ	Golden

NB:-'గోరోచనాభాః' త్రివేంద్రం వ్రాతప్రతిలో
'రోచనాభాః' మైసూరు వ్రాతప్రతిలోను గలదు.

A12 - ఛందోవర్ణవిచారము

ప్రథమ ఛందశ్చక్రములో ఛందస్సుల వర్ణములు (రంగులు) చూపబడినవి. 24 నుండి 104 అక్షరముల వరకు గల ఛందస్సులకు ప్రథమ చక్రములో చూపబడిన వర్ణములు, నిచృత్, భురిగ్, కకుప్, అను విశేషణములు గ్రహించిన ఛందస్సులకు వర్తించవు. నిచృత్ లకు ఉప. ని. సూ (గార్గ్య), ఋగ్వేద ప్రాతిశాఖ్యల ప్రకారము ''శ్యావ'' (DARK BROWN) వర్ణము వచ్చును.

భురిగ్ విశేషణము గల ఛందస్సైనను ఋ.ప్రా. ప్రకారము ''పృషద్వర్ణము''. ఉ.ని.సూ. ప్రకారం ''శ్యామ'' వర్ణము చెప్పబడెను. స్వరాట్, విరాట్‌లకు దేవతలను చెప్పినారు గాని వర్ణము చెప్పలేదు. సారాంశము చూడుడు. మరి ఉష్ణిక్కులు - కకుప్ ప్రకృతి కలిగియున్నచో ''సారఙ్గవర్ణము'' గాక ''పిశఙ్గవర్ణము'' ప్రాప్తించును. ఇట్లే యాజుషీ, సామ్నీ, ఆర్చీ, బ్రాహ్మీ, విశేషణవములుగల (4 x 7 ఛం = 28) (అక్షర) ఛందస్సులు ''కపిలవర్ణము''లోనికి పోవును. అనగా.కపిలవర్ణము ఈ ఛందస్సులకు కలుగును. కాని వర్ణవికారములు చెప్పలేదు గనుక దైవీ, ఆసురీ, ప్రాజాపత్యా, ఆర్షీ ఛందస్సులు మొదటి ఛందశ్చక్రము ప్రకారము పింగళోక్తవర్ణములే కలిగియుండునని తలంపవలయును. రెండవ సప్తకంలో దైవీ, ఆసురీ, ప్రాజాపత్యా, ఆర్షీభేదము లుండినను, వానికి అతిచ్ఛందస్త్వ లక్షణం వలన సహజ వర్ణములు నిలువవు. అతి చ్ఛందస్సులకు ఋ. ప్రా.లో అరుణ వర్ణం చెప్పబడినది.

నారాయణీయాఖ్యకి ఉపనిషత్తులో (తై.ఉ.४) గాయత్రి, చతుర్విగంశత్యక్షరాను ఓం చేర్చి చెప్పుకొనుటవలన ''శ్వేతవర్ణా'' (సిత) ఆర్షీ గాయత్రికి పింగళమహర్షి చెప్పిన వర్ణమే. కాని ఋగ్వేదంలో ఋక్కు తత్ తో ప్రారంభమగుటవలన 23 అక్షరములగుట వలన నిచృత్ గాయత్రి గానే గ్రహించుట జరుగును. కావున ''శ్యావ వర్ణము'' సంప్రాప్తమగును. (ఛందశ్చక్రము 5 చూడుడు) ఇయాది పూరణము కర్మకాండకు ఛందఃశాస్త్రమునకు సంబంధించినదేగాని, అధ్యయన - అధ్యాపనములలో, మంత్రోపాసనములోను మనముపయోగింపము గదా! ఇది ఛందస్తత్త్వము తెలుపునే గాని, ఇట్టి వ్యూహనములు ఆమ్నాత పాఠమును భ్రష్టము చేయును. మరి వ్యూహన ప్రయోజనమేమి? వ్యూహనముచే విర్దిష్టప్రాయమును అందుకొను మన్త్రము కర్మాంగములో ఆవశ్యకమగు ఛందస్సుయొక్క అక్షరసంఖ్యకు సరిపోవుటచేత మన్త్రము ఆకర్మ యందు

వాడుట సమర్థింపబడును. పారాయణకాలములో వ్యూహనము పనికిరాదు. లౌకిక వృత్తములు పూర్వము వ్యాకరణ లక్షణములతోనే యుండెడివి. ఈనాడు కొందరు సంధులు చేయుటలేదు. ''మాతాన్నపూర్ణేశ్వరీ''లో మాతా అన్నపూర్ణేశ్వరీ అని అన్నచో మొదటి తగణము భ్రష్టమగును. మనము చదువునపుడు లేనిచోట సంధులు చేసినను గణ భంగము గలుగును. ఉదా : శ్రీసూక్తంలో ''బాహ్యే అలక్ష్మీః'' అని ఉండగా ''బాహ్యేఽలక్ష్మీః'' అనరాదు. ఇది వైదికోదాహరణము.

పూర్వ గ్రంథములలో ప్రతి మంత్రమునకు వర్ణమును, స్వరమును పూర్వర్షులు చూపలేదు. ఋక్సర్వానుక్రమణిక, ఋగ్వేదానుక్రమణిక యును చూడుడు. స్వామి దయానంద సరస్వతి, ఆయన అనుయాయులు మాత్రము తమచే ప్రకటింపబడిన ఋ. సం., శు. య. సా. సంహితా మున్నగు వాని భాష్యములలోను చూపియున్నమాట నిజమే.

పూర్వపద్ధతిలో గొప్ప లోపమేమియు లేదు. ఎట్లు? ఋషిదైవశ్ఛందములను ప్రదర్శించునాచారము ఋ. సంహితలో నున్నదే. ఛందస్సును మనము సరిగా చెప్పినచో పింగళ శాస్త్ర ప్రకారమేగాక మిగిలిన వైదిక ఛందోగ్రంథముల ప్రకారముగూడ వర్ణము, గోత్రము, స్వరము తమంతట తామే విశదమగుచున్నవి. పింగళమహర్షి యొక్కడే స్వరమును చెప్పియున్నాడు.

స్వర-వర్ణ-గోత్రములు విస్పష్టముగా తెలిసియుండి ఛందస్సు మాత్రము సందేహాస్పదముగ నున్నట్టి ఋక్కులు గాని యజుస్సులుగాని, సాములుగాని, మనకు సందర్భపడుట సంభవము గానపుడు, ఈ మూడును (స్వర, వర్ణ, గోత్రములు) సందిగ్ధ ఛందోన్నిర్ణయన-విషయంలో ప్రాధాన్యత వహింపజాలవు.

సరియేగాని, అంత మాత్రముచేత, ఈ మూడు విషయముల పరిజ్ఞానము నిష్ప్రయోజనము గాదు.

వీని ప్రయోజనము ఈ గ్రంథములో మున్ముందు సూచింపబడును.

A13 - స్వరవిచారము

సందిగ్ధ ఛందోనిర్ణయము నందు స్వరము ప్రయోజనకారి కాదన్న విషయము పూర్వము తెలుపబడెను. అయినను "స్వరాః షడ్జాదయః" (7-03) అని పింగళుడు వచించెను. ఒక్క పింగళ సూత్రములో దప్ప స్వరము ఏ ఛందశ్శాస్త్రకారుడును చెప్పియుండలేదు. ఇదియును ప్రథమ సప్తకమునకే పరిమితము. స్వరముగూడ ఛందోనిర్ణయమునకు సహకారి యని గదాహలాయుధ వృత్తి.

ఆర్షీ ఛందస్సులన్నిటికినీ 104 అక్షరముల వరకును విరాట్ స్వరాట్ విశేషణములు సంభవము. హలాయుధుడు, అతిజగతినుండి ఉత్కృతివరకు ఈ సందిగ్ధత స్వీకరించ లేదు.

ఈ సూత్రము ప్రయోజనము తెలియవలెనన్న స్వర విషయములో గంభీర చర్చ అవసరము.

వేదముల ముద్రిత గ్రంథములందు, దయానంద భాష్యానుసారులైన ఋగ్వేద, యజుర్వేద (శుక్ల) గ్రంథములందు స్వర నిర్దేశము ఎట్టిదో అంతర్గత ఛందస్సుల చర్చలో చూపితిని. గాయత్ర్యాదులకు చేర్చబడెడి విశేషణములు నివృత్ మొదలైనవి, దైవీ, ఆర్షీ మొదలైనవి పాటించక ముఖ్య ఛందోనామములు మాత్రమే తీసుకుని ఆయన స్వరము వ్రాసినట్లు స్పష్టము. తృతీయ సప్తకముతో సహా మూడు సప్తకములకు స్వర నిర్ణయము తదుపరి చేయబడెను. ఇది పింగళ సూత్రానుసారమే జరిగినది. దీనికి ఆర్ష ఛందస్సులే గ్రహింపబడెను. స్వరములకును వానికి చూపిన ఛందస్సులకును క్రమమును పరిశీలించుడు.

A13-01 - ఏకవింశతి ఛందస్సుల స్వరక్రమము -

	షడ్జ	ఋషభ	గాన్ధార	మధ్యమ	పంచమ	ధైవత	నిషాద - క్రమము
	24	28	32	36	40	44	48 - ఆరోహణం
D	104	100	96	92	88	84	80 - అవరోహణం
D	76	72	68	64	60	56	52 - అవరోహణం

కేవలం D-దయానంద ప్రతిపాదితము. ఇచ్చట విశేషమేమనగా 8-01 నుండి 8-07

మాత్రముల ద్వారా అక్షరావరోహణ క్రమములోనే అతిఛ్ఛందస్సులను పింగళుడుచెప్పెను. ఈవిధముగా ప్రతిష్ఠింపబడిన సంబంధమును పం.యుధిష్ఠిర్ మీమాంసకుడు మాత్రము సమ్మతించలేదు. (1959)

A13-01 - స్వరక్రమ వ్యత్యాసము

			అతి-ఛ-న్ద-స్సు-లు						విచ్ఛందస్సులు
స్వరములు	ప్రథమసప్తకము పింగళుడు, స్వామిదయానంద్, యుధిష్ఠిర్		ద్వితీయసప్తకము స్వామి దయానంద్, యుధిష్ఠిర్-మీమాంసక్		తృతీయ సప్తకం స్వామిదయానంద్,		యుధిష్ఠిర్-మీమాంసక్		
	అ	ఛం	అ	ఛం	అ	ఛం	అ	ఛం	
ని	48	జగతి	52	అతిజగతి	80	కృతి	104	ఉత్కృతి	స్వరాలు చెప్పబడలేదు.
ధ	44	త్రిష్టుప్	56	శక్వరి	84	ప్రకృతి	100	అభికృతి	
ప	40	పంక్తి	60	అ. శక్వరి	88	ఆకృతి	96	సంకృతి	
మ	36	బృహతి	64	అష్టి	92	వికృతి	92	వికృతి	
గ	32	అనుష్టుప్	68	అ.అష్టి	96	సంకృతి	88	ఆకృతి	
రి	28	ఉష్ణిక్	72	ధృతి	100	అభికృతి	84	ప్రకృతి	
స	24	గాయత్రి	76	అ.ధృతి	104	ఉత్కృతి	80	కృతి	

లేఖకభ్రాంతివలన తృతీయ సప్తకమునకు స్వామి-దయానంద్ తప్పుగా చూపినట్లు యుధిష్ఠిరమీమాంసకుడు భావించెను. (అ=అక్షరసంఖ్య) ఈ స్వరము స్థాయికి సంబంధించినదని ఏ గ్రంథకారుడు గూడ చెప్పలేదు.

గమనిక : ఇచ్చట 3 సప్తకములలోని ఛందస్సులు ఒకే స్థాయిలోని షడ్జాది స్వర సప్తకమునకు ఆరోహణ అవరోహణ విధముగా కూర్చబడినది. (ఇది మధ్యమ స్థాయి)

(2) షడ్జాదులు మూడు స్థాయిలలో సాధారణముగా సంగీతములో

ప్రయోగించబడుచున్నవి. మంద్రం మధ్యమం, తారము అని, 104 వది ఉత్కృతి నుండి కృతికి, అతిధృతి నుండి (52)అతిజగతికి పింగళుడు ప్రతిపాదించిన క్రమముగా మధ్యమస్థాయి షడ్జము నుండి తారస్థాయి నిషాదము వరకు కూర్చుట గూడ సంభవమే. ఈ స్థాయిలను (OCTAVES) అందురు. పియానో మున్నగు వాద్యయంత్రములందు $7\frac{1}{2}$ (OCTAVES) స్థాయిల వరకు ఉండును.

(3) ఏదైనను 2, 3 ఛందస్సప్తకముల స్వరనిర్ణయము యొక్క సామంజస్యమునకు ఆధారము మృగ్యము.

(4) గాయత్రి 24 కి దిగువన ఉన్న ఐదు ప్రాగ్గాయత్రులకును, ఉత్కృతి 104కి పైన ఉన్న విచ్ఛందస్సులకును ఛందఃశాస్త్రకారులలో ప్రాచీనులుగాని అర్వాచీనులుగాని స్వరములను నిర్దేశింపలేదు.

ఆయన నుడివిన ఆరోహణ - అవరోహణములు గానములో సందర్భపడును గాని ఇప్పుట వ్రాసినది గీతముల విషయముగాదు. ఒక్కొక్క ఛందస్సుకు ఒక్కొక్క స్వరమని ప్రదర్శింపవలసియున్నది. (ఛం. మీ. 202 పే)

సూ॥ స్వరాః షడ్జర్షభగాంధారమధ్యమపఞ్చమధైవతనిషాదాః ॥

(3-౬౪) 7-03 (పి.సూ)

"యస్యయస్య మన్త్రస్య యేన యేన స్వరేణ వాదిత్రవాదనపూర్వకం గానం కర్తుం యోగ్యమస్తి తదర్థం షడ్జాది స్వరోల్లేఖనం కృతమస్తి" ఇట్లు స్వామి దయానందులు తమ ఋగ్వేదభాష్యం భూమికయందు వ్రాసినారట. అనగా ఏ మన్త్రానికి యే యే స్వరంతో వాదిత్రవాదనసహితంగా గానము చేయుట యోగ్యమో ఆ కారణంచేత షడ్జాది స్వరముల వర్ణనము ప్రతిపాదనము చేయుబడినది. అందుచేత ఏకైమాత్రీవేద్‌భాష్యకార్ స్వామి దయానందసరస్వతీ ప్రతిమన్త్రమునకును షడ్జాదిస్వరముల నిర్దేశము చేసిరి. (ఛం. మీ. 202, 203) ఇట్లు ఋగ్వేదమునకును శుక్లయజుర్వేదమునకును ప్రతిమన్త్రమునకు వారిగ్రంథములలో స్వరములు నిర్దిష్టములు.

"స్వరము తెలిసియుండుట వలన సందిగ్ధ ఛందస్సు నిర్ణయము చేయుట అనుమాట అట్లుంచి సాధారణ దృష్టితో ఛందస్సులు వాని గాన యోగ్యత విచారింపవలెను.

అతి ఛందస్సులకు గూడ (7-02) అగ్ని సవితాదులే దేవతలని చెప్పలేదు; "ప్రాజాపత్యా అతిఛన్దసః" అని "విచ్ఛన్దసోవాయుదేవతాః పురుషోద్విపదానాం దైవతమ్। బ్రాహ్మ్య ఏకపదా స్మృతాః" అని (యా. ప్ర. 31 పేజి) ఇతరత్ర విచ్ఛన్దస్సులు పాదం

లెక్కన, వృత్తత్వము లెక్కన విరూపములు'' గోత్రవర్ణ స్వరములు పింగళుడు వర్ణింపకపోవుటకిది కారణము గావచ్చును. అనాదిష్టములు అని తలంచి ప్రాగ్గాయత్రులను వదలియుందురు.

అయినను ఋ. ప్రాతిశాఖ్యము; ఉ.వి.సూత్రములు వర్ణములను అతి ఛందస్సులకు చెప్పకపోలేదు. ''రోచనాభాః కృతయః శ్యామాన్యతిచ్ఛందాంసి,...''అను మూడు సూత్రములను, ఈ మూడును పింగళునివే స్వీకరింపకపోయినను భట్టహలాయుధుడు పిఙ్గళసూత్ర సారాంశము నెఱింగియే ''ఛాందసులు వీనిని పఠింతురని'' చెప్పెను. కాని, అతి జగత్యాది ఛన్దస్సులకు నివృత్, భురిగ్, స్వరాట్,విరాట్‌లను సందేహకారణములగు విశేషణములు, ప్రయోగింపబడకపోవుటచే హలాయుధుని అభిప్రాయము ప్రకారము వర్ణ స్వరాదులు గొప్ప విశేషణములు అతి ఛందస్సులకు వాడబడవు. సందిగ్ధతకు కారణమే పుట్టనపుడు తన్నివృత్తికి వర్ణగోత్ర స్వరములు పనికివచ్చు ననుటలో వివేకమేమి యుండును? 2, 3 సప్తకములలో సందిగ్ధత సంభవింపనప్పుడు, స్వరములు నిర్ణయించుట కూడా అనావశ్యకమే యగును.

A13-03 - ఛందఃస్వరనిర్దేశము గానముపకా యును విషయము :
''ఇషేత్వా'' దైవీ అనుష్టుప్ గాంధారస్వరము. '' ఓం'' దైవీ గాయత్రి స్వరము షడ్జము వీనినిగూడ గానము చేయువలెనా ? సామవేదంలో శక్వరి, అష్టి మున్నగు అతి ఛందస్సులు గలవు. అతి ఛందస్సులు గనుక గానయోగ్యములు గావా? యజుర్వేదములు వాద్యములతో గానము చేయువలెనా? ఋగ్వేదము? గానం చేయు ఋఙ్మంత్రములే గదా సామవేదంలోనికి వచ్చినది?

ఈ దృష్టితో చూచినచో అతి ఛందస్సులకు దేవత, వర్ణము, గోత్రము, స్వరము వ్రాయుట అనావశ్యకము,అసంగతమును అని అనిపించకమానదు. కాని ఇది సరికాదు.

A13-04 - శిక్షోక్త స్వరములు - గానస్వరములు

సప్తస్వరములు సామవేదము యొక్క గానములందు మాత్రమే వచ్చుచున్నవి, గాని ఋగ్యజురథర్వణములందు గానరావు. ఈ వేదములందు ఉదాత్తానుదాత్త స్వరిత ప్రచయాదులు అను చాతుఃస్వర్యలక్షణము సర్వసాధారణముగా గలదు. వీనిలోనే ఉచ్చతరములు నీచతరములు గూడ సందర్భపడును. దీనికి మూలం శిక్షావ్యాకరణాదులే. కించిద్భేదములు లేకపోలేదు.

శ్లో॥ ఉచ్చౌ నిషాదగాన్ధారౌ నీచావృషభధైవతౌ।
శేషాస్తు స్వరితా జ్ఞేయాః షడ్జమధ్యమ పఞ్చమాః॥

యాజ్ఞవల్క్యశిక్ష.

శ్లో॥ ఉదాత్తశ్చాఽనుదాత్తశ్చ స్వరితశ్చ స్వరాస్త్రయః।
హ్రస్వోదీర్ఘః ప్లుత ఇతి కాలతోనియమా అచి॥ ౧౧
ఉదాత్తే నిషాదగాన్ధారావనుదాత్త ఋషభధైవతౌ।
స్వరిత ప్రభవాహ్యేతే షడ్జమధ్యమ పఞ్చమాః॥ ౧౨

''స్వరాస్త్రయః'' - ముఖ్య స్వరములు మూడే'' అను పాణినీయశిక్ష సామ-గానమునకు చోటు చేయుటకొఱకు 12వ శ్లోకం,స్వరితంలోనే మూడుస్వరములు త్రైస్వర్యమునకు చాతుస్స్వర్యము వ్యవహారమేలనో ఇదివరకు చూపబడినది.

గాన ప్రకృతిగలవి సామ(ము)లు - సామవేదములో సామయోనులని చెప్పబడు ఛందస్సులు ఋగ్వేదములో దొరకును. మిగిలిన సామలు సామ వేద-సహజములు. ఋగ్వేదములో మిగిలిన మన్త్రములలోను, శుక్ల యజుర్వేదములోను, తైత్తిరీయాది కృష్ణయజుశ్శాఖలలోను, అథర్వణవేదములోను కంప స్వరితములు, ప్లుతములు ఎన్ని వచ్చినా వాని ఉచ్చారణ గానము కానేరదు. అనువాదనము సంభవము. మంత్ర త్రైస్వర్యము వీణమీద ప్రయోగింపవచ్చును. కొందరు నేర్పరులైన వైణికులు స్వరములే గాక మాటలను గూడ పలికించుట గలదు. అది మనుష్యవాక్కును చిలుకపలుకును పోలి యుండును. సామవేదమొక్కటే గాన యోగ్యము. మరియును అతిఛందస్సులు, విచ్ఛందస్సులు గాన యోగ్యములు కావని చెప్పక తప్పదు. వానిని 48 అక్షరముల దిగువ ఛందస్సులుగా విభజించిన సందర్భములందు గూడ సామాతిరిక్తములకు గానములేదు.

గానము లేని వేదభాగమునకు గూడ ఒకవిధమగు నాదము మాత్రము గలదు. దాని స్వరూప మెఱుగుటకు వివిధవర్ణములెట్లు పుట్టుచున్నవో చూడవలెను. ఐదు స్థానములందు వాయు సంసర్గము - అభిఘాతము చేయుటవలన వర్ణములు పుట్టుచున్నవి. ఇది నాదము. ఆపిశల శిక్షలో వాయుతాడనము తీవ్రత చూపుటకు మూడు విధముల బంతుల దెబ్బల నుదహరింపబడెను. ఇనుపబంతి దెబ్బ స్పర్శములకు యమములకును, చెక్కబంతి దెబ్బతో, అన్తస్థవర్ణముల జననము; ఊష్మములు స్వరవర్ణములకు ఉన్నిబంతి (ఊర్ణ పిండః) చెప్పబడినవి. వర్ణోత్పత్తి వలన వర్ణములు చేరి పదములు వాక్యములు కాగలవు. వర్ణమునకును దుందుభి ధ్వనికిని భేదము గమనార్హము.

తై. ప్రాతిశాఖ్యనకు స్థానములు ప్రయోగ తారతమ్యము చేత ఏడు. 1. ఉపాంశుః, 2. ధ్వానః, 3. నిమదః, 4. ఉపబ్దిమత్, 5. మన్ద్రమ్, 6. మధ్యమం, 7. తారమ్, ఈ స్థానములందు జనించు శబ్దలక్షణములు తై. ప్రా.లో అ. 23-4 నుండి 12 సూత్రములలో వర్ణితములు. 1 నుండి 4 స్థానజన్యములు సువ్యక్తములుగావు. కాని ఒకదానికంటె ఒకటి శ్రవణమునకును, బుద్ధికిని స్పష్టతరముగా గోచరించును. " ఉరసి మన్ద్రమ్" - (10 సూ) శబ్దము ప్రయోగించువాని పొట్ట (ఉరము) నుండి ఉద్భవించినట్లు ఇతరులకు తెలియబడును అక్షరవ్యఞ్జనములను వివక్షచేయుటకు శ్రోత సమర్థుడగునో అది "మన్ద్రం" అనబడు ఐదవ వాచస్థానము.

"కణ్ఠే మధ్యమమ్" ॥ (11వ సూ) "శిరసి తారమ్" ॥ (12 వ సూ)

కణ్ఠస్థాన ప్రయుక్తమని తెలియబడునది మధ్యమము - 6వ వాచస్థానము, శిరస్థాన ప్రయుక్త శబ్దమని తెలియబడునది "తారం" అను సప్తమ వాచస్థానము.

పాణినీయ శిక్షలో

శ్లో॥ "ప్రాతః పఠేన్నిత్యమురఃస్థితేన స్వరేణ శార్దూల రుతోపమేన।
మాధ్యన్దినే కణ్ఠ గతేన చైవ చక్రాహ్వ సంకూజితసన్నిభేన॥
తారం తు విద్యాత్సవనే తృతీయే శిరోగతం తచ్చ సదా ప్రయోజ్యమ్।
మయూరహంసాన్యభృతస్వనానాం తుల్యేన నాదేన శిరస్థితేన॥ (10)

మన్ద్రమధ్యమ తారవాచస్థానములందు, ప్రతియొక్క దానియందు సప్తస్వరభేదములున్నవి. "మన్ద్రాదిషు త్రిషు స్థానేషు సప్తసప్త యమాః॥" తై. ప్రా. 23 అ - సూ 23, "త్రిషుమన్ద్రాదిషు స్థానేషు ఏకైకస్మిన్ సప్త-సప్త యమా భవన్తి। యమాః స్వరాః ఉదాత్తాదయ ఇతి యావత్। సప్త సప్తేతి వీప్సయా ఏకైక స్మిన్నితి లభ్యతే। కే తే యమాః ? తేషాం నామాని-

సూ॥ క్రుష్టః ప్రథమః, ద్వితీయః, తృతీయః, చతుర్థః, మన్ద్రః, అతిస్వార్యః, ఇతి తేషాం నామధేయాని. తై. ప్రా. 23-14 ... ఏతే ఖలు యమా నామ॥" ఇచ్చట యమములనబడునవి సప్తవిధ స్వరములు. తేషాం దీప్తిజోపలబ్ధిః ॥ 23-15 వ వివరిస్తూ విలోమంగా ఒక దాని కంటె నొకటి యెక్కువ దీప్తిమంతముగా ఉండును. క్రుష్టము మిక్కిలి హెచ్చుస్వరము.

సూ॥ ద్వితీయ ప్రథమ క్రుష్టాస్త్రయ ఆహ్వరకస్వరాః ॥ (23-16)

ఆహ్వరకస్వరములు (ఆహ్వరకములనిగూడ) సామవేదుల వలన తెలియదగినవి.

మధ్య చతుర్థ తృతీయ ద్వితీయములు తైత్తిరీయములు. ఇవి తైత్తిరీయుల (యమములు) స్వరములు. 23.సూ॥ తచ్చతుర్యమమిత్యుక్తమ్॥ నాలుగు స్వరములే తైత్తిరీయులవి.

శ్లో॥ క్రమవిక్రమ సమ్పన్నామద్రుతామవిలమ్బితామ్।
సిహోచ్చస్వారసమ్పన్నాం వదేద్ధ్రుతవతీం సమామ్॥
వదేద్ధ్రుతవతీంసమామ్॥ (తై. ప్రా. 23-24)

ధృతవతీం = ప్రశస్తాంప్రచయ స్వరామ్ అని అర్థము. ఇది తైత్తిరీయ స్వరవిషయము. మిగిలిన తైత్తిరీయ విశేషములు తరువాత వచ్చును. శుక్లయజుర్వేద స్వరము పాణినీయశిక్షలోనిదే. ఎక్కువ భేదము లేదు.

A13-05 - సామస్వరము : గీతిషు సామాఖ్యా (జై. సూ 2-1-36) కా సామ్నో గతిరితి? స్వర ఇతి హోవాచ॥ (ఛాం. ఉప 1-8-4) సామశబ్దము కేవలం సంహితోక్త మన్త్రములకే గాక, గానముచేయబడు సామమన్త్రములకు వాడబడును. ఇవియే సామలు. కేవల గానములు సామలు గావు. సామములకు గానమే ముఖ్యము గనుక స్వరలక్షణములు ప్రధానము.

శ్లో॥ సప్తస్వరాః త్రయోగ్రామాః మూర్ఛనాస్త్వేక వింశతిః
తానా ఏకోన పఞ్చాశత్ - ఇత్యేతత్స్వరమణ్డలమ్॥
నారదీయ శిక్ష (2వ కండిక 4వ శ్లో)

మరియును సామవిధాన బ్రాహ్మణము ననుసరించును నారదీయ శిక్షలో సామస్వరనిర్ణయ మెట్లున్నదో చూడుడు.

శ్లో॥ యఃసామగానాం ప్రథమః సవేణోర్మధ్యమ స్వరః॥
యోద్వితీయ స్సగాన్ధారః తృతీయ స్త్వృషభస్స్మృతః॥ (1)
చతుర్థః షడ్జ ఇత్యాహుః పఞ్చమోధైవతో భవేత్।
షష్ఠో నిషాదో విజ్ఞేయః సప్తమః పఞ్చమః స్మృతః॥ (2)

సామవేదగానానికి ఏడు స్వరములు మూడు గ్రామములు, 21 మూర్ఛనలు, 49 తానములు గలవు. ఇది స్వరమండలము ధైవతనిషాదములు తారువారైనను సామస్వరాజ్ఞాను సారముగా సామస్వరములు (నా.శి.) చెప్పబడును.

అతిక్రుష్టః	పఞ్చమః	ప
1. ప్రథమః (వేణోః ప్రథమస్వరః)	మధ్యమః	మ
2. ద్వితీయః	గాన్ధారః	గ
3. తృతీయః	ఋషభః	రి
4. చతుర్థః	షడ్జః	స
5. పఞ్చమః (మన్ద్రః)	నిషాదః	ని
6. షష్ఠః (అతిస్వార్యః)	ధైవతః	ధ-(ద)
7. సప్తమః	పఞ్చమః	ప

(క్రుష్టః) తద్యోఽసౌక్రుష్టతమ ఇవ సామ్నః స్వరస్తం దేవా ఉపజీవన్తి ‘ప’

1. యోఽవరేషాం మనుష్యాః	మ
2. యోద్వితీయస్తం గన్ధార్వాప్సరసః	గ
3. యస్తృతీయస్తం పశవః	ఋషభః
4. యశ్చతుర్థస్తం పితరోయే చాఽణ్డేషు శేరతే	షడ్జః
5. యః పఞ్చమస్తమసురరక్షాంసి	నిషాదః
6. అన్త్యఃయోఽన్త్యస్తమోషధయో వనస్పతయశ్చాన్యజ్జగత్.	ధైవతః

ఇది సామవిధాన బ్రాహ్మణము ప్రకారము.

సప్తస్వరమండలంలో, ఉద్గాతలు 1. వికార 2. విశ్లేషణ 3. వికర్షణ 4. అభ్యాస 5. విరామ 6. స్తోభాఖ్యములైన ఆఱురకముల సామ వికారములతో గానముచేయుదురు. సంగ్రహముగా సంహిత – గాన సంహితలకు గల సంబంధమిట్లుండును.

“అగ్న ఆయాహి.... ” సామ 1-1-1

1. వికారము	:	అగ్నే → ఓగ్నాయి చలి
2. విశ్లేషణ	:	పీతయే → వోయి తోయాఽయి
3. వికర్షణ	:	యే → యాఽ 3 యి
4. అభ్యాసము	:	తోయాఽయి। → తోయాఽయి। తోయాఽయి। అని పునరుచ్చారణం
5. విరామము	:	గృణానోహవ్యదాతయే। → గృణానోహ। వ్యదాతయే।

గృణానోహా'' అనేదానియొక్క పదాన్తము కాకపోయినను గాన సౌకర్యము కొరకు శబ్దమధ్యములోనే విరామము! అందు చేత విరామ చిహ్నము పెట్టబడినది.

6. స్తోభము : ఋగ్విలక్షణావర్ణములు,

ఉదా : ఔహోవా। హో ఉ। మొదలైనవి ఋఙ్మంత్రములనుండి సామగానము'' గౌతమస్య ద్వే, కశ్యపస్యైకం అను సామగానత్రయము సంభవించును. గౌతమునివి రెండు విధముల పర్కములు." కశ్యపునిది ఒక విధముగు ''బర్హిషము'' అని వ్యవహారము,గానములు ప్రధానముగా గ్రామం, గేయం (ప్రకృతిగానం), ఊహ, ఊహ్య, నామకములు. సామగానగ్రంథములందు 1,2....7 వరకు అంకెలు వేసి స్వరసప్తకము చూపుదురు. సామ సంహితలో 1, 2, 3 క, ఉ, ర అను అక్షరములు ఒక్కొక్కప్పుడు చేరి వున్నవి, అక్షరములకు వేసిఉండును. నేనిచ్చిన వివరణము గ్రంథ ద్వయముప్రకృతి తెలియుటకే గాని స్వరము విశదముగా తెలుగుటకు కాదు.

A13-06 – తైత్తిరీయ విశేషములు (తై.ప్రా.)

సూ॥ మన్ద్రాదయో ద్వితీయాన్తాశ్చత్వారస్తైత్తిరీయకాః॥ (17)

సూ॥ ద్వితీయాన్మన్ద్ర స్తైత్తిరీయాణామ్॥ (18)

సూ॥ తృతీయశ్చతుర్థావనన్తరమ్ ॥(19)

తచ్చతుర్యమ మిత్యాచక్షతే॥ (20)

తస్మిన్ ద్వియమాన్తరావృత్తిః (21).

ద్వితీయ స్వరః-ఉదాత్తము; మన్ద్రః - అనుదాత్తము; తృతీయాఖ్యః -ప్రచయము; చతుర్థాఖ్యః - స్వరితము; 21వ సూత్రం ప్రకారం స్వరితము లో రెండు యమములు ఇచట యమములనగా షడ్జాదిస్వరములు (MUSICAL NOTES), ఉదాత్తానుదాత్త లక్షణముల సమాహారమగుటవలన స్వరితము చతుర్థప్రకార స్వరము. మఱొకవిధముగా ఉదాత్తానుదాత్తముల మధ్యలోనే స్వరితము యొక్క ఉచ్చారణ ఉండును.

సూ॥ తామపదేశ్యామః (22)॥ తచ్చతుర్యమమిత్యక్తమ్ (23)॥ ఛన్దోగప్రక్రియాసిద్ధమును తైత్తిరీయ పూర్వాచార్యోపదిష్టమును చెప్పబడినది. ఛందోగ ప్రక్రియ శాఖా చన్ద్ర న్యాయముగ చెప్పుట కొఱకనియే అన్నాడువైదికాభరణ భాష్యకారుడు.

ప్రచయముల విషయములో రెండు పక్షములు గలవు. ఉదాత్త సమమని ఒక పక్షము, అనుదాత్తసమమని మరియొక పక్షము. ఏది ఎట్లైనను ప్రచయం కేవలం ఉదాత్తం గాదు,

కేవలం అనుదాత్తం గాదు. తత్తల్లక్షణములలో అసంపూర్ణత! ఇదియును మంత్రమునకు ప్రధాన స్వరము కాజాలదు! ప్రధాన శ్రుతివాహకము కాజాలదు. ఈ ప్రచయములవే ''ధృతవతీః'' అని ''ధృతం'' స్వరమని చెప్పుదురు. ఇది వేదపఠనములోని స్వరలక్షణము.

స్వరములకు ఋషి దేవతా వర్ణములు, బ్రాహ్మణాది వర్ణములను గూడ చెప్పవలెను. వాజసనేయుల దైనను విషయము అందరికీ ముఖ్యమే.

శ్లో॥ శుక్లముచ్చం విజానీయాన్నీచం లోహితమేవ చ।
శ్యామంతు స్వరితం విద్యా దగ్నిరుచ్చస్యదేవతా॥
నీచే సోమం విజానీయాత్స్వరితే సవితా భవేత్।
ఉదాత్తం బ్రాహ్మణం విద్యాన్నీచం క్షత్రియమేవ చ॥
వైశ్యం తు స్వరితం విద్యా దుదాత్తంతు భారద్వాజమ్।
నీచం గౌతమమిత్యాహు ర్గార్గ్యం తు స్వరితం విదుః॥
విద్యాదుదాత్తం గాయత్రం నీచం త్రైష్టుభమేవ చ।
జాగతం స్వరితం విద్యాదేవమేవ నియోగతః॥
త ఏవ వేదే విజ్ఞేయాస్త్రయ ఉచ్చాదయః స్వరాః॥
ఉచ్చేనిషాదగాన్ధారౌ నీచావృషభధైవతౌ॥
శేషాస్తు స్వరితా జ్ఞేయాః షడ్జ మధ్యమ పఞ్చమాః॥

''పంచమాః'' కి బదులు ''ధైవతాః'' అని ఒక ముద్రితపాఠం. అపపాఠమే అది.

స్వరములకు, ఉచ్చనీచములని, బ్రాహ్మణాది వర్ణములని, లోహితాది (రంగు) వర్ణములని, దేవతలని, ఋషులని గూడ వర్ణనము గలదు. సంహితోపాసకులకు ఈ విషయములు మిక్కిలి విజ్ఞానదాయకములు-

A13-07 - స్వర విజ్ఞాన చక్రము

	స్వరము	యమ	స్థానం	దేవత	ఛందస్సు	వర్ణం రంగు	వర్ణం	ఆర్షమ్
1	ఉదాత్తం	ని గ	ఉచ్చ	అగ్ని	గాయత్రం	శుక్లం	బ్రాహ్మణం	భారద్వాజ
2	స్వరితం	స మ ప	మధ్య	సవితా	జాగతం	శ్యామం	వైశ్యం	గార్గ్య
3	అనుదాత్తం	రి ధ	నీచ	సోమ	త్రైష్టుభం	లోహితం	క్షత్రియం	గౌతమ

ఈ పై చక్రములో చూపబడినవి సంహితోపాసకునికి పనికివచ్చునవి గాని వాజసనేయ మాధ్యందినీయ శాఖల ముద్రిత సంహితా పాఠముల మన్త్రములకు చూపెడి ఛందో ఋషి దేవతా, షడ్జ, గోత్రములు గావు- ఆ గ్రంథములందు పింగళ ఛందశ్శాస్త్రానుసారమే ఋషి దైవచ్ఛందాదులున్నవి. అవి మన్త్ర ప్రయుక్తములు, మరల ఛందోజ్ఞాన పాఠములు వేరుగా నుండును.

ఈ విధముగ స్వరశాస్త్రమును పరామర్శించిన తరువాత సామవేద గానములు తప్పించి మిగిలిన వేదములను ఎట్లు చదువవలెను? కాలముతోగాని, కర్మతోగాని సంబంధము ఎట్టిది? అను విషయము విచారింపబడును.

A13-08 - శ్రుతులనుచ్చరించుట ఎట్లు?

ప్రవచనోచ్చారణము - కర్మాంగోచ్చారణము

త్రైస్వర్యపఠనము : ''స్వరతీతి స్వరితః। అశేషవిష్వాద్యో య ఉదాత్తానుదాత్తవికారః'' - నారదీయ శిక్షలో - ''స్వరమేది?'' యనే ప్రశ్నకు సమాధానము ప్రథమ ప్రపాఠకము ౮వ కండికలో)

'' ఉచ్చాదుచ్చతరం నాస్తి'' నీచాన్నీచతరం తథా।

త్రైస్వర్యే స్వర సంజ్ఞాయాం కిం స్థానం స్వర ఉచ్యతే? ॥ 6

ఉచ్చ నీచయోర్మధ్యే సాధారణ; ఇతి శ్రుతిః।

తం స్వరం స్వరసంజ్ఞాయాం ప్రతిజానన్తి శైక్షికాః॥ 7

"స్వరితే షడ్జమధ్యమ పఞ్చమ స్వరా అంతర్భవన్తి"- అని పైన చెప్పబడియున్నది. కావున సాధారణ శ్రుతియైనది మన్త్రము యొక్క ఛందస్సులకు స్వరిత స్వరము. పింగళ మాత్రంలో ఛందస్సులకు ప్రథమసప్తకానికి వరుసగా షడ్జ ఋషభ గాన్ధార మధ్యమ పఞ్చమ దైవత నిషాదములతో చూపబడెను. మన్త్రములోని స్వరితమును మధ్యమ స్థాయికి సంబంధించిన ఛందః ప్రతి పాదితమైన (ఒకానొక) స్వరముతో సాధారణ శ్రుతి చేసుకొనవలెను.

అనగా గాయత్రికి షడ్జము -మధ్యమస్థాయి షడ్జమునకు తత్సవితుర్వరేణ్యం -- త్సు, రే, ర్గో, స్య, నః, యాత్॥ అను స్వరితాక్షరములు సమానముగునట్లు సమను స్వనము చేసుకొనవలెను. (తై.సం)

హంసవత్యుపనిషత్: శ్చు, సు, తా, తి, ద్వ, ద్ర, వ్యో, బు, ఆ – ఈ స్వరిత అక్షరములను మధ్యమ స్థాయి నిషాదముతో అనుస్వనము. ఎందుకు? జగతీఛందస్సు గదా! (బు.వే)

శున్ధధ్వం : శున్ధధ్వం దైవ్యాయ కర్మణే దేవయజ్యాయై ॥

అను సామ్నీ ఉష్ణిక్ - యజుస్సు, న్ధ, వ్యా, ర్మ మధ్యమ స్థాయి, బుషభముతో సమను స్వనము.

నమశ్శివాయ : నమశ్శివాయ, ఇదియజుస్సు – పజ్క్తి (దైవి) ఛన్దస్సు. మః, య - స్వరితములు మధ్యమ స్థాయి పఞ్చమంతో సమనుస్వనము. (శ్రీరుద్రము)

సహస్రశీర్షా : సహస్రశీర్షా పురుషః – అనుష్టుప్ఛన్దస్సు మధ్యమస్థాయి గాన్ధారములో స్ర, రు అనే స్వరితములకు మంత్రము సమనుస్వనము– బు.సం., శు. య., తై. ఆరణ్యక; అథర్వ; సామ 617 మం

(ii) ప్రాకృతిక స్వరములు :-

ఇక సప్తస్వరముల సర్వసమ్మత శ్రుతులెఱుగుటకు శార్ఙ్గదేవుడు సంగీతరత్నాకరములో ప్రకృతిలోని చైతన్య స్వరములను చూపినాడు.

శ్లో॥ మయూరచాతకచ్ఛాగ క్రౌంచ కోకిలదర్దురాః।

గజః సప్త షడ్జాదీన్ క్రమాదుచ్చారయంత్యమీ॥

నెమిలి షడ్జధ్వనిని, చాతకము బుషభ ధ్వనిని, మేక గాంధార ధ్వనిని, క్రౌంచ పక్షి మధ్యమ ధ్వనిని, కోకిల పంచమ ధ్వనిని పలుకును.

శ్లో॥ షడ్జం మయూరోవదతి గావో బుషభ భాషిణః।

అజావికంతు గాన్ధారం క్రౌంచః క్వణతి మధ్యమమ్॥

నెమలి షడ్జధ్వనిని, గోవులు బుషభధ్వనిని, మేకలు, గొఱ్ఱెలు గాంధారమును

క్రౌంచము మధ్యమమును పలుకును. వాక్కులలో మనుష్య వాత్రు యోగము విషయంలో స్వర భేదములుండ వచ్చును. కావున ప్రకృతి - జీవుల స్వరములను ప్రామాణ్యముగా చూపినాడు.

శ్లో॥ పుష్పసాధారణేకాలే పికఃకూజతి పంచమం।
దైవతంహేషతే వాజీ నిషాదం బృంహతే గజః॥

పుష్పాలు పూచు కాలమున కోయిల పంచమధ్వని పలుకును. గుఱ్ఱము సకిలించు శబ్దము దైవత ధ్వని. ఏనుగు ఘీంకారము నిషాదమును గలిగియుండును. (ఛాగము=మేక, క్రౌంచము= ఒకానొక పక్షి, మయూరము=నెమలి, చాతకము=వానకోయిల, దర్దురః=కప్ప, మబ్బు ఒక వాక్య విశేషణము, శబ్దార్థదీపిక.

(iii) సమన్వయము (Tuning)

స్వరితాన్నిగూర్చి చెప్పెముందు స్వః। అను స్వరితమును చూడుడు.

ఇది వర్ణాత్మకము, వ్యాకరణ శిక్షా ప్రాతిశాఖ్యములలో చెప్పబడిన స్థానమునందు ఉద్భవించును- ఇది, దీని వర్ణోత్పత్తి స్థానము. స్వరితాక్షరము గనుక దీనికి నాదోత్పత్తి స్థానము మఱొకటి యుండును. వేదనాదము నందును సంగీతమునందుముగూడ ద్వివిధములగు స్థానములుండును. ఇందులో పరస్పర విరోధములేదు.

(iv) ప్రణవాశ్రయము = మన్త్రములో, అనగా మన్త్రమధ్యములోవచ్చు స్వరితమును ఛందస్శాస్త్రోక్త స్వరము స్థాయిలో ఉంచి పఠనము ప్రారంభించుట ముఖ్యకార్యము. దీనికి ప్రణవమును-వేదారంభ ప్రణవమును ఆశ్రయించవలెను. వేదారంభ ప్రణవము ఉదాత్తమా, అనుదాత్తమా, స్వరితమా, ప్రచయమా, దీర్ఘమా ప్లుతమా, ఎన్నిమాత్రలు అనువిషయము తైత్తిరీయ ప్రాతిశాఖ్యములో 18వ అధ్యాయంలో విమర్శింపబడినది-

1. ఓంకారం తు ప్రణవ ఏకేఽర్ధ తృతీయ మాత్రం బ్రువతే।

కొందరు ప్రణవమును 3 1/2 మాత్రలు పలుకుచున్నారు.

2. ఉదాత్తానుదాత్త స్వరితానాం కస్మింశ్చిదితిశైత్యాయనః॥

శైత్యాయనుడు - ఓమ్, ఓమ్, ఓమ్. అను మూటిని ఒప్పుకొనెను.

3. ధృతః ప్రచయః కౌణ్డిన్యస్య - హరిః ఓమ్॥ అనువప్పుడు ఓం వర్ణసంధి లేకపోయినదిగాని ధృతప్రచయత్వము గలదు. ఇట్టిది వేదము చివర - అట్లే అధ్యయనాంతమున వచ్చునుగాని అధ్యాయారంభమున వాడుకలేదు. అధ్యాయారంభమున హరిః ఓం। అనుటయే ఇచ్చట ప్రణవము ఉదాత్తమే సంభవము.

4. ''మధ్యమేనసవాక్ప్రయోగః॥'' కౌండిన్యాభిప్రాయము. ఉదాత్తానుదాత్తముల మధ్యస్వరమని (త్రిభాష్యరత్న వ్యాఖ్య)

5. సూ : స్వరితః ప్లాక్షి ప్లాక్షాయణయోః॥

ప్లాక్షిప్లాక్షాయణులను నిర్దతి ప్రవక్తలతోను ఈ 2, 3, 4,5 సూత్రములతోను త్రిభాష్యరత్నకారుడేకీభవించుటలేదు.

ధృతము, ప్రచయములవలెనే స్వరితము గూడా మధ్యస్వరము. ధృతము ఉదాత్తమునకును, ప్రచయము అనుదాత్తమునకును సన్నిహితములు. స్వరితము మధ్యస్థానములో స్వయంప్రకాశమానం (స్వరాట్) వలెనుండి స్వరితమనిపించుకొనును.

స్వరితములో నిజానికి రెండు స్వరములుండును.'సమాహారస్స్వరితః'అనుటచేత నొకటిగా స్వీకరింపబడుచున్నది.

6. సూ:- ఉదాత్తోవాల్మీకేః । వాల్మీకి యుదాత్తమని చెప్పెను.

7. సూ :- యథాప్రయోగంవా సర్వేషామ్। యథాప్రయోగంవా సర్వేషామ్॥

అధ్యాయాంతము సూచించుటకు సూత్రమునకు ద్విరావృత్తి. ఈచివరి సూత్రమునకు తై. ప్రా. భాష్యకారులు రెండువిధములుగా నర్థమును వ్రాసిరి. ఉదాహరణములద్వారా వివరింపబడును. దీనియర్థము మొదటిది .

1) ఓం ఇషేత్వా।

2) ఓం ఆపఉన్దన్తు, ఓం। ఆపః

3) ఓం త్ర్యంబకం యజామహే

4) ఓం వ్యృద్ధం

ఇచ్చట 1)లో ఇ అనుదాత్తమగుటవలన ఓం అనుదాత్తముగాను, 2)లో అ ఉదాత్తమగుటవలన ఉదాత్తముగాను ఓం ఉన్నది. 3) 4) లలో త్ర్యం,వ్య స్వరితములు. వీనికి ముందు ప్రణవము స్వరితముగా ప్రయోగింపవలెనని చెప్పుట సులభమేగాని శిక్షాశాస్త్రవిరుద్ధము. రెండు నియమములు గలవు. 1. స్వరితము తరువాత ఉదాత్తమురాదు. 2. అట్లే స్వరితము తరువాత స్వరితము ఎట్లు? కావున 3), 4)వాడుట సంభవముగాదు ఏలననగా కంపములు వచ్చును. ఋగ్వేదములో నిట్లు గలదు.

రెండవది : ''అధ్యాపన -అధ్యయన పరంపరలో ఏవిధముగా '' ఓం''ను వాడుచుండిరో అట్లే ప్రయోగించుడు'' అని.

అధ్యాపన – అధ్యయన పరంపర విచ్ఛిన్నముగాకపోయినను అధ్యేతృమాంద్యమువలన పాఠములో శైథిల్యము వచ్చుట సంభవమనియేగా షడంగములును, ప్రాతిశాఖ్యములు, నితర లక్షణ గ్రంథములు అంగరక్షకములుగా వచ్చినవి! మహర్షులు ప్రణవ విషయములో నేకాభిప్రాయము గల్గియుండలేదని వ్రాయుట నాకిష్టములేదు. ప్రాతిశాఖ్యభాష్యకారులు మాత్రము నానార్థములు వ్రాసిపెట్టిరి. ఒక విషయమును గమనించుడు. తై. ప్రా. గ్రంథకర్త శైత్యాయన, కౌండిన్య, వాల్మీకి, ప్లాక్షి ప్లాక్షాయణులు అయిదుగురి అభిప్రాయములలో నే ఒక్కదానినిగూడ తప్పుబట్టి కొట్టివేయులేదు. మహర్షుల తపః ఫలములు మనకు విజ్ఞానదాయకములు. అనగా శైత్యాయనాదులలో నెవరు చెప్పినది (గౌణముగా) స్వీకరించినను పాపములేదు.

స్వరిత ప్రణవము విషయములో విమర్శ యవసరము. వేదనాద స్వరములం స్వరితము మధ్యవర్తి. మన్త్రములకు, (ఛందస్సులకు) షడ్జాదులు చెప్పబడినవి. మధ్యస్వరములో ప్రణవమునుచ్చరించి అదే స్థాయిలో మన్త్రము పఠించుట సుకరము. ప్రణవమును మనము మన్త్రము ముందు చేర్చుకొని పఠించునెడల ప్రణవమునకును మన్త్ర ప్రథమ వర్ణమునకును మధ్య విరామం అనుల్లంఘనీయము. ఉదాత్తములకు పైకిని అనుదాత్తములకు క్రిందికిని పోవుచు పఠించుచు నాదమును స్వరితసమానముగా స్థిరముగా నిలుపుకొనవచ్చును.

ఇది నారదీయ శిక్షా పక్షమునునుసరించిన మాట!

వేదారంభ ప్రణవము నిజానికి మరొక విధముగా వాడబడుచున్నది. అది హరిః ఓం।

అనిగాని హ్రరిః ఓం । అనిగాని వాడుక. ముద్రిత గ్రంథముల ప్రకారము చదువరుగాని చదివెడి వారి ప్రకారమే పండిత ప్రవరులు నడిపిన సంస్థలు ముద్రించినవి అని గమనిక.

హరిః ఓం । (i) ఆనందాశ్రమ్ సంస్థా, పుణె వారి పరిశోధిత సభాష్య గ్రంథములు.

(ii) స్వధర్మ ప్రకాశిని, మ్యానల్లకుంట, హైదరాబాదు-44. వారి అపూర్వమగు పూర్వముద్రణలు.

(iii) వైదికవర్ధిని ప్రెస్, కుంభకోణం.

(iv) T.T.D. Religious Publications Series No. 401. లోను

(v) రామకృష్ణ మఠ్ మైలాపూరువారు, మద్రకోశాదులలో హ్రరిః ఓఽమ్ అని వేసిరి

హరిః ఓమ్ (i) గోమఠం రామానుజ జ్యోతిషికులు, మైసూరు. వారు ముద్రించిన తెలుగు లిపి యజుర్వేద గ్రంథములన్నిటిలోను హరిః ఓమ్ । సంపూర్ణముగా ఉదాత్తమే.

(ii) వైదిక సంశోధన మండల్, పుణె వారు ''హరిః'' ని ఉదాత్తముగా ప్రణవము ముందు వేసిరి. (తైత్తిరీయ భాష్యము)

వ్యాసశిక్షా గ్రంథోపోద్ఘాతములో ప్రా॥ పి. యన్. పట్టాభి రామశాస్త్రిగారు ఈ విధమైన ప్రమాణము వ్రాసిరి. ఇది ఎచ్చటిదో తెలియకున్నది.

శ్లో॥ ఆద్యన్తప్రణవౌ నిత్యౌ యథా హరి పదం తథా।
సవిసర్గం హరిపదం ప్రణవాత్పూర్వ మిష్యతే॥ 1

శ్లో॥ హరిపదే విసర్గస్య న సన్ధిః ప్రణవోత్తరే।
విసర్గస్యార్ధమాత్రత్వం విరామో మాత్రిక స్మృతః॥ 2

శ్లో॥ ఆదౌ హరిపదం సర్వముదాత్తశ్చోచ్యతే బుధైః
అన్తే రి శబ్దః స్వారః స్యాద్విసర్గః ప్రచయః స్మృతః॥ 3

అనగా - హరిః ఓమ్ ! సర్వోదాత్తముగా అరంభము. విసర్గ సన్ధిలేదు. ఇవి రెండు పదముల వాక్యము.

శ్రీపాద సాతవలేకర్ చే (స్వాధ్యాయ మండల్ పార్డీ, వల్సాడ్ (గుజరాత్) వారివి) సంపాదిత వైదిక గ్రంథములలో ఓం పాఠారంభమునగాక ఆ పుటలో పైన (LOGO) లో వేసిరి. లేదా గ్రంథము పై కవరు మీద చూడగలము.

గమనిక : తమిళులు హరిః ఓమ్ । అని సర్వానుదాత్తముగా బ్రహ్మయజ్ఞములోను, "చతుర్వేదావధానులు" చెప్పినప్పుడును పలుకుచున్నారు. కాని ముద్రిత గ్రంథములు కొన్ని చూచితిని. దీనికి ప్రామాణ్యము మృగ్యము.

వేదము మొదట ఓం స్పష్టముగా ఉదాత్తమే। సమాప్తి కాలంలో మాత్రము హరిః ఓం॥ అని 'రిః' లోని విసర్గకు గల ప్రచయస్వరము ' ఓం' కి వచ్చును. ఇది ప్రాసంగికమే. ప్రణవముయొక్క మాత్రలు కాలనియమములో నిచ్చుట నా చర్చలో పనిలేదు.

సూక్తం మధ్యలో గాని (ఋ. వే.) అనువాకం మధ్యలోగాని (య.వే.) నానా ఛందస్సులు వచ్చుట పూర్వము ప్రదర్శింపబడినది. స్వరముతో ప్రతి ఛందస్సును, పోనీ ఋక్కుల విషయమే అనుకోండి, చదువవలెనని అనాదిష్టమగు చోట్ల ఓం ను వాడుటకు పిలులేదు.

అందరికిని తెలియుటకు శార్ఙ్గ దేవుడు, సంగీత రత్నాకరములో సూచించిన ప్రాకృతిక స్వరములను గుర్తెచ్చుకొని మన్త్రముయొక్క ప్రధాన స్వరమును అనుస్వనము చేసుకొనుట యొక మార్గము. అనుస్వనము (TUNING), సుస్వర ప్రయోగము, అభ్యాసము వలనే సిద్ధించును. లక్షణ సహితముగా ప్రవచనము చేయువారివద్ద నభ్యసించిన వానికి ఈ మెలకువలు సులువుగా తెలియగలవు.

A13-08 - త్రై స్వర్యముగా సవనత్రయ పాఠము.

ఇది ప్రాతస్సవన - మధ్యందిన సవన - సాయం సవన - సోమాభిషవణములందు వాడబడు పఠన విధానము. ప్రాతః కాలము మన్ద్ర స్థాయిలోనుమధ్యాహ్నవేళ మధ్యస్థాయిలోను సాయం సమయములో ఈ కర్మయందు తారస్థాయిలోను ఆయా ఛందస్సులు సూచించిన స్వరముల ప్రకారము మాధ్యమిక స్వరము నేర్పరచుకొని పఠించవలెనని శిక్షా - ఛందశ్శాస్త్రముల సారాంశము. ఈ మౌలిక విధి గృహ్యప్రయోగములోగూడ నన్వయింపక పోదు.

ఉదా : ఋగ్వేదుల బ్రహ్మయజ్ఞం మధ్యాహ్న సంధ్యావందనాత్పూర్వము చేయుదురుగనుక, మంద్రస్థాయి. యజుర్వేదులు మధ్యాహ్న సంధ్యావందనము చేసుకొనిన పిదపనే బ్రహ్మయజ్ఞము చేయుదురు కావున మధ్యమస్థాయి పఠనము చెప్పబడినది.

ఏ స్థాయిలో పఠించువారైనను ఛందస్సు ప్రకారము అడుగడుగునా స్వరము మార్పిడి చేయవలసి వచ్చుట-శాస్త్రాభిప్రాయమే గాని ప్రతి ఛందస్సుకు గొంతు సవరించుకొనవలసి యుండును. అనేక ఛందస్సులు గల అనువాకం పఠించుట యందే సమస్య. (ఏక) ఛందస్సూక్తం పఠించుటలో సమస్యలేదు.

A13-09 - ఏకశ్రుతిపాఠము : శిక్షాశాస్త్రములో, వ్యాకరణములో ఏక శ్రుతి శబ్దమును ప్రచయమునకు (ధృతమునకు) వాడిరి.

''దూరాత్సం బుద్ధౌ ఏకశ్రుతిః'' - ఇది ఉచ్చస్వరము ప్రయోగించుటవలన వాక్యములో వివిధాఉదాంతర స్వరముల వివేకము కలుగక ఏకశ్రుతిగా వినిపించును. ఏకస్వరము, తానస్వరము ప్రావచన స్వరము, - ఏకశ్రుతి గాథాస్వరము అను శబ్దములు తైత్తిరీయాదుల వలె త్రైస్వర్య లక్షణముగాని, శతపథబ్రాహ్మణాదుల వలె ద్వైస్వర్య లక్షణముగాని, అనగా స్వర వికారము వైశిష్ట్యము లేక ప్రయోగింపబడు వాదము - (మనుష్యవాక్యు) ఇది ఏకశ్రుతి.

A13-10 - ప్రావచన / ప్రవచన స్వరము : ఇది రెండు విధములు వాజసనేయ సంహితాగతమని, బ్రాహ్మణగతమని, కాత్యాయనోక్తి. మొదటిది త్రైస్వర్యమును రెండవది ద్వైస్వర్యమును పోషించుచున్నది. కావున ప్రవచన స్వరము అనుమాట ఏకశ్రుతికి తగదు.

సూ : ఏకశ్రుతి దూరాత్సంబుద్ధౌ॥ (పాణి. సూ. 1-2-33)

యజ్ఞకర్మణి - అజపన్యూంఖ సామసు (పా.సూ.1-2-34)

ఉచ్చైస్తరాం వా వషట్కారః (పా.సూ.1-2-35)

విభాషా ఛన్దసి॥ (పా. సూ 1-2-36) ఇచ్చట జపము అనగా ఉపాంశూచ్చారణము. న్యూంఖములు, నిగదములు, నిగదవిశేషములు, సామలు - సామవేదీయులు తప్పించి యజ్ఞములందు ఏకశ్రుతికి చోటుగలదు. దేవతల

నాహ్వానించునప్పుడు శస్త్రములను (ఋగ్వేదీయములు) ఏకశ్రుతిలోనే చదువుదురు. వషట్కారానికి ఏకశ్రుతిలో విశేషము ఉచ్చైస్తరశ్రుతి. ఉదా : సోమస్యాగ్నే వీహి౩వౌ౩షట్ (వౌషట్ గూడ నొక విధమైన వషట్కారము. ''విభాషాఛన్దసి'' సూత్రమున్నది గదా అవి యజ్ఞంలో ఛందస్సులకు మన ఇష్టప్రకారము త్రైస్వర్యమో ఏకశ్రుతియో పెట్టి పఠించుటకు వీలులేదు. బ్రాహ్మణ , కల్పముల ప్రకారమే జరుగును.

A13-11 - త్రైస్వర్యపాఠము

శస్త్రాదులు పఠించునపుడు ఏకశ్రుతియే. '' ఓమ్''ను - ఇది యజుస్సు - విడిగా నుచ్చరించునప్పుడు షడ్జస్వరము - దైవీగాయత్రిగదా! ఏకాక్షరపదము, స్వరత్రయములో మంద్ర మధ్య తారములలో ఒకదానియందు ప్రణవ నాదోపాసన - యతీశ్వరులు చేయుదురు. ప్రాతర్మధ్యందిన సాయసమయములందు స్థాయి భేదముతో నాదోపాసన జేయుడనుశాస్త్ర వచనములుగానరావు. అక్షర ఛందస్సులలో 31 గాయత్రి భేదములు సంభవమని చూపబడినవి. అర్థపాద ఛందస్సులలో గాయత్రులనేకములు గలవు. (A2) అను క్రమణికలో చూడుడు. గాయత్రి యనుటవలన ఛందస్సు కారణం చేత షడ్జ స్వరము విధింపబడుచున్నది. ఇట్లే ప్రథమ సప్తకములోని ప్రతి ఛందస్సు యొక్క నానారూపములకును స్వరములు తెలియవలెను.

ఓం - మన్త్రములో భాగమైనచో మన్త్రముయొక్క ఛందస్సులో నిమిడిపోవును. ఉదా: (i) ఓమితి బ్రహ్మ। (ii) ఓగ్ం సువః ఓం విడిగా నున్నప్పుడు దైవీగాయత్రి ఛందస్సు. స్వరాదులు దీనిని బట్టియే యుండును. ఇవి యజుస్సులు.

తైత్తిరీయోపనిషత్తునకును, కొన్ని బ్రాహ్మణారణ్యకములకును కొన్నిచోట్ల ఖిలమన్త్రములలో కొన్నింటికిని వ్యాకరణ - శిక్షా శాస్త్రసమ్మత త్రైస్వర్యలక్షణము లేదు. వీనిలో కొన్ని వేదసంహితలలోని మన్త్రములున్నచోటులయందు శుద్ధస్వరము దొరకును. ఉదా :-

(i) మాంగల్యం తంతునానేన......	అనుష్టుప్
(ii) అపవిత్రః పవిత్రోవా....	అనుష్టుప్
(iii) యజ్ఞోపవీతం పరమం పవిత్రం.....	త్రిష్టుప్
(iv) లక్ష్మీంక్షీరసముద్రరాజతనయాం....	అతిధృతి (శార్దూలవృత్తం)

ఇవి ముఖ్యాతి ముఖ్య వినియోగములో నున్నవి. పురాణోక్తములనటాలవ పురాణోక్తములు మన ఆర్థిక ప్రయోగములో వచ్చుచున్నవి. పై మన్త్రములకు శాస్త్రీ స్వరములేదు గాని పరంపరానుగతమగు త్రై స్వర్యలక్షణము గలదు. అట్టి స్వరముతో పఠింతురు. కొన్ని ముద్రిత గ్రంథములలో గణపత్యథర్వశీర్షము, పాణినీయశిక్షా మున్నగునవి స్వరపాఠముతో గలవు.

సాగంహితోర్దేవతోపనిషదః అను ఋషులకు సంబంధించినవి - ఋషి ప్రోక్తములగుట చేత శిక్షా వల్ల్యాదుల స్వరపాఠము యొక్క అదృష్ట ప్రయోజనము స్వీకరింపబడుచున్నది. పురాణోక్త కర్మలయందు స్వరముతో చదువబడినవి గూడ లౌకిక ఛందస్సులలో నున్నవి. ఒక్కొక్కచోట ముఖ్యముగా అనుష్టుప్‌లలోను త్రిష్టుప్‌ల లోను విషమ ఛందస్సులు వైదికములను పోలియుండుట గమనింతుము.

ఋగ్వేదసంహితలో ప్రథమ మండలం మొదట్లో 1, 2, 3,4 షడ్జసూక్తములు గాయత్రిలో నడిచినవి. షడ్జస్వరము, ఒకే స్వరములో చదువవచ్చును.

సామవేదము సంహిత ''అగ్న ఆయాహి'' గూడా గాయత్రితో ప్రారంభము మొదటి ప్రపాఠకము 34 వ మన్త్రం వరకు షడ్జమే. తరువాత బృహతి -మధ్యమస్వరం.

అథర్వవేదము ప్రథమ కాండం - ఒకటవ అనువాకం ''యేత్రిషప్తాః'' అనే అనుష్టుభాత్మక ఋక్కుతో ప్రారంభం. అనువాకం అంతయును ఒకే స్వరము. గాన్ధారము.

శుక్ల యజుర్వేదము ''ఇషేత్వోర్జేత్వా.... భాగం-'' వరకు స్వరాడ్బృహతి - మధ్యమ స్వరం; ప్రజాపతిరనష్టి.......పశూన్‌పాహి। వరకు బ్రాహ్మ్యుష్ణిక్ - ఋషభస్వరం, తరువాత మార్పులు గలవు..

ఈ యజుర్వేదంలో యజుస్సులు గానియ్యండి ఋక్కులుగానియ్యండి చదివేటప్పుడు మంత్ర భాగాలకు వేసిన స్వరాలు వెతుక్కుంటూ ఆ శ్రుతిలో చదవాలి. మొత్తం కండికలకనిగాని అనువాకానికనిగాని ఏ ఒక్క స్వర నిర్ణయించినా చాలదు. ఎందుకని? ఇవి విభజింపబడియున్నవి.

కృష్ణయజుర్వేదము తై. సం 1 కాం 1 ప్రపా 1 అనువాకము.

ప్రథమ పక్షము : ఇషేత్వా । దైవీ అనుష్టుప్; ఊర్జేత్వా । దైవీ అనుష్టుప్; ఆపస్తంబ ప్రయోగం.

2వ పక్షము ఇషేత్వోర్జేత్వా । దైవీపంక్తి. బౌధాయనప్రయోగం

వాయవః స్థోపాయవః స్థ । ప్రాజాపత్యా గాయత్రి ।

దేవోవః సవితా ప్రార్పయతు శ్రేష్ఠ తమాయ కర్మణే । ద్విపదా విరాడ్ గాయత్రి.

(8+8) ద్విపదా అన్నాడు, ఋక్కు! అని ఉంది. దీనికి స్వరాడ్గాయత్రి అని ఉండాలి (16 +2)

ఆప్యాయధ్వమఘ్నియా దేవభాగ-మూర్జస్వతీః పయస్వతీః -

ప్రజావతీరనమీవా అయక్ష్మా-మావస్తేన ఈశతమాఘశగ్ంసః॥ మధ్యే జ్యోతి త్రిష్టుప్॥ (11, 8, 11, 11) ఋక్కు.

రుద్రస్యహేతిః పరివోవృణక్తు । ఏకపదాత్రిష్టుప్ (11) ఋక్కు.

ధ్రువా అస్మిన్ గోపతౌ స్యాత బహ్వీః । ఏకపదా త్రిష్టుప్ (11)

యజమానస్యపశూన్ పాహి॥ యాజుషీ బృహతి(యజుస్సు)/

ఋక్సామాథర్వణములకు వాని సంహితా గ్రంథములందు సూక్తారంభమునగాని, ప్రపాఠకారంభమునగాని ఛందస్సులు పాఠ్య స్వరములు వ్రాయబడి యున్నవి చూచియుందురు.

శుక్లయజుర్వేదములో చిన్నవి పెద్దవి యజుస్సులుండుటవలన నానా ఛందస్సులు వచ్చుచుండును. ఇదియజుర్మంత్ర విషయము. అనగా పఠనపాఠనములలో శు. య. లో మంత్రములు పఠించుటకు ఛందోఽను గుణముగ తత్తత్స్వరములతో పలుమారులు శ్రుతి చేసుకొనుచుండవలెను.

ఈ అభిప్రాయము స్వామి దయానంద పక్షమునమసరించినది.

A13-12 -తైత్తిరీయశాఖ :

(i) చిన్నయజుస్సులు : యజుస్సులకు కల్ప ప్రయోజనముల ననుసరించియే మనము

ఛందోనిర్ణయము గ్రహింపవలెను. యజుస్సు ఏకాక్షరమైతే దైవీ గాయత్రియనవలసినదే. ''ఓం'' ''భూః'' అనునవి ఉదాహరణములు. ఇషేత్వా, ఊర్జేత్వా యనునవి రెండు వినియోగములనుబట్టి రెండు దైవీ అనుష్టుప్ మన్త్రములు ——— ఆపస్తంబోక్తి ప్రకారము,5 అక్షరములపంక్తి - ఇషేత్వోర్జేత్వా- (బౌ. శ్రౌ).

20, 16,12, 8, 4 అక్షరముల ఛందస్సులు - యజుస్సులా ఋక్కులా యను విషయము పాద అర్థ వ్యవస్థనుబట్టి యుండును. ఋగ్వేదములో ఏకపద యొక్కటేయనిరి. గనుక యిది మిగిలిన వేదముల విషయమే-4 అక్షరములను ఋక్కుగా నాలుగు పాదములున్నట్లు భావించుట యసాధారణ విషయమేగాన యజుస్సులే యగును. ఈ విషయము ప్రాగ్గాయత్రీ ఛందస్సులలో కొంత వర్ణింపబడినది.

మన్త్రమును యజుస్సులుగాత్రుంచి నమః, స్వాహా, మొ॥ చేర్చినప్పుడు, సంధులు జరిగి స్వరమార్పిడి యగుట గమనింపవలెను.

(ii) –పెద్ద యజుస్సులు : తైత్తిరీయ సంహితా / బ్రాహ్మణములలోను మధ్యలో విరామ చిహ్నము లేక ఋగాత్మకములుగాక, గద్యమన్త్రములని చెప్పబడుచున్న మన్త్ర - అనువాకములు 104 అక్షరముల పైనవి చాల గలవు. పారాయణ కాలములో విరామము నొద్దనే ఆపుదల. అధ్యయనములో విరామము గాక మరియును 50 పదముల తరువాతి విరామముగా పంచాశద్విరామములున్నవి. ఆరణ్యక బ్రాహ్మణ గ్రంథములలో వాక్యసమూహము 10 గాని, 5 గాని అయిన తరువాత ఈ గౌణ విరామము. ఇవి, యీగౌణ విరామములు ఛందస్సునకు విరుద్ధములే. పెద్ద యజుస్సులకు కర్మకాలములో ప్రయోగదృష్ట్యా విభజనము గలదు. పారాయణ కాలములో లేదు. అప్పుడు ఛందస్సులట్టివన్నియును విచ్ఛందస్సులనబడును. విచ్ఛందస్సులనుక్తముల వర్గములోనికి వచ్చును. అనుక్తములకు వర్ణములు చెప్పిరి. కొందరు స్వరములుచెప్పలేదు. A 11లో ఛందశ్శాస్త్రములు చూడుదు.

అనుక్తానాం కామతోవర్ణాః అని యున్నది. అనుక్తములకు స్వరములు చెప్పబడలేదు. ''కామతో స్వరాదయశ్చ'' అని లేదుగదా! పెద్ద ఛందస్సులకుస్వరాదులెట్లను విషయము పిం. సూ.; ఉ. ని. సూ.; ని. సూ.; ఋ. ప్రా. సర్వానుక్రమణికలను అనుసరించి చెప్పజాలము.

శాస్త్రములో చెప్పినవే పాటించుట కష్టముగా నున్నది. అవి యాచరింపనివో

ప్రత్యవాయదోషము. చెప్పని వానిని గురించి యాలోచింపదగును. అంతియే.

స్వామి దయానంద సరస్వతి వీని విషయంవములో ప్రశంసనీయంవంగు కృషిచేసియున్నారు.

ప్రతి మన్త్రమును స్వరములో (ఛందశ్శాస్త్రోక్త) పఠించుటలోనడుగడుగున శ్రుతిమార్పిడి చేసుకొని పఠించుట కష్టమగు విషయమే.

నాటకములలోను / హరికథా కాలక్షేపములలోను హార్మోనిస్టు స్థాయి - రాగము - తాళమునకు దారితీయుచుండును. ఇట్లు సందర్భ శ్రుతిలో మన్త్రమారంభించుటలేదు గనుక శాస్త్రము నన్వర్థకమునవచ్చునా? ఛందోవిజ్ఞానము లేకపోవుటవలన వచ్చుదోషములు శాస్త్రములలో చెప్పబడినవి. ఛందః శాస్త్రము నెఱుగుటవలన లోనుగులు తెలిసినప్పుడు కొంత మనః క్లేశము కలుగవచ్చును.

కావున శాస్త్రవిధిగా పఠించుటకుపాయముల నన్వేషింపవలెను.

ఋషిదైవచ్ఛందాదులు పారాయణ ఖండము (అనువాక మో॥ ప్రపాఠకమో సూక్తమో) అంతటికిని అనుక్రమణీలోవలె మొదటనేస్మరించుట సాధారణము. ఉదా. దేవీసూక్తము, ఒకే ఋషిదేవతా గల వర్గమునకు సామూహికముగా చెప్పుకొనుచు ప్రాయోగిక సూక్తములని వర్గములన్నిటికి యచ్చటచ్చట నుచ్చరించుట. ఉదా : సూర్య సూక్తం. రెండవ విధానములో మన్త్రోచ్చారణ సమయమునందే ఛందస్సు స్మరించుటచే స్వర చింతనము సులభము. ఈ ఉదాహరణలు ఋగ్వేదీయంవములు. యంజుర్వేద (తై. సం) మునకిట్టియేర్పాట్లు లేవు.

శాస్త్ర విధిగా పఠించుట యే అత్యుత్తమము -

A13-13 - గౌణ పద్ధతికి కొన్ని సూచనలు :

1. య.వే.లోకొన్ని ఋగాత్మక భాగములకు ఋషిదైవతాదులు తెలియవు. అప్పుడు ఈ మన్త్రములు పాఠభేదములేక ఋ.వే.లో గాని అథర్వణ వే లోగాని యున్నచో "మానో మహాన్తం .... కొల్పార్షమని నట్లు శౌనక, కాత్యాయన, వేం.మా., ఐతరేయ బ్రాహ్మణములలోని వివరణము గ్రహింపవచ్చును.

శ్రీ రుద్రాధ్యాయము, భగవద్గీత, సుందరకాణ్డముల యొక్క పూర్తి పాఠములు అనుష్టుప్ఛందస్సు అని చెప్పబడినవి. శంకర భగవత్పాదుల సౌందర్యలహరిని గూడ

యనుష్టుప్ఛందస్సంటారు. - అనగా గ్రంథములలో వృత్తములు ఇతర ఛందస్సులేవైనా సరే. అవాంతర ఛందస్సులేవియున్నను అభీష్టమగు ఛందస్సును మహానుభావులు వ్రాసిపెట్టిరి. సౌందర్యలహరి శిఖరిణీ వృత్తములు 4 x 17 = 68 అక్షరములు. అనుష్టుప్ఛంటాడు. ఇట్టి నిర్ణయములను చూడగా ఛందశ్శాస్త్ర విద్యార్థికి మతి పోగొట్టుకొను అవకాశముగలదు. ఋషి ప్రాయులైన మహానుభావులు చేసిన ఋషి ఛందాదులు జపయజ్ఞమునుద్దేశించినవి - వీని త్రోసిపుచ్చక, వారే పరిస్థితులలో ఇట్టి నిర్ణయములు చేసిరో యాలోచింపవలయును. అనుష్టుప్పు 8 + 11 + 12 కలయికగా 31గా తలచుటచే, గాయత్రి, త్రిష్టుప్, జగతి గుణములు భావింపబడెను. వీనిలో నానా ఛందస్సులున్నను వానిని అనుష్టుప్పు మీద గౌరవముతో (లేదా వ్యామోహముతో) మార్పిడి చేసుకున్న ఫలితమే యిది. ఈ విధముగా ఛందస్సులను గౌణముగా వర్ణించుట యుండనేయున్నది. వేదములనుండియే యీ విజ్ఞానము పౌరాణిక గ్రంథముల లోనికిని, శుద్ధలౌకికములోనికి గూడ ప్రవేశించినది.

యజూరాత్మక బృహత్కండికలను (కండికలని సామాన్య ముగా శు.య. వాడుకయిది; కృ. య.లో కొన్ని యనువాకముల మధ్యమధ్య అవసాన విహ్నములుండును. కాని యంతమాత్రమున వానికి యథాతథం యజుస్సులుగా వినియోగం లేదు.

ఉదా : అగ్నిశ్చమామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః। పాపేభ్యోరక్షన్తామ్। ... తావన్మాత్రవినియోగం లేదు. వినియోగములో తేభ్యః। వరకే యున్నచో దాని నొక యజుస్సని వ్యవహరింపవచ్చును. వాస్తవ స్థితియట్లు గాదుగదా! ఛందస్సు అని స్వీకరించుటతప్ప వేరుపాయము లేదు. విచ్ఛందస్సులు గూడ వేదసమ్మతములే. ఛందస్సు బ్రాహ్మజగతి (72)పరిధిలోనికి వచ్చినదైనచో స్వరము తెలియును. శాస్త్రోక్త స్వరముతో చదువుటకు వీలువడును. ఇది పింగలానుసారి అభిప్రాయము.

అతిఛందస్సుల (అతి జగతినుండి ఉత్కృతి) మధ్యలోనిదైనచో ఛందస్సును స్వామి దయానంద్ చూపిన స్వరముతో పఠింపవచ్చును.

విచ్ఛందస్సులు - అనగా మధ్య ఆపుదలలేని పెద్ద అనువాకములనువిభజింపకయే యథాతథముగ చదువుటకు స్వరమెట్లుండవలెనో చెప్పుటకు ఏవిధమైన ఆధారములు గనుపించుటలేదు.

త్రైస్వర్యవిధానము తెలిసియున్నను మన్త్రమన్త్రమునకు ఛందః ప్రయుక్త స్వరము

వాడవలెనన్నచో ఛందస్సుల నుపేక్షింపరాదు. ఛందః శాస్త్ర ప్రోక్తమగుటవలన ఈ విశిష్ట స్వరమునుగూడ లక్షణములలో చేర్చుకొనవలసియుండును. అప్పుడే ప్రవచనాధ్యయనములు ''సలక్షణముగా'' అనగా సర్వలక్షణ సహితముగా సాగును. ఈ దిశయందు మనవేదాచార్యులు చక్కగా విచారించి ఈ లక్షణమును స్వీకరింతురుగాక! ఒక్కొక్క యజుర్భాగమున కొక్కొక్క ఛందస్సు లేదా పంచాశత్తున కొకటి చొ॥ గూడ సమర్థనీయమే.

అధ్యాపన కాలములో మంత్రభాగమును విడదీయుటను బట్టి మిగిలిన లక్షణములను అధ్యాపకుడే విచారించి బోధించును. అంతయును ఆయనవశమే.

A14 - సందిగ్ధ ఛందోనిర్ణయానికి శౌనకోక్తపద్ధతి

ఛందస్సుల విషయములో సందేహము ఏర్పడుటకు కారణములు పింగళఛన్దఃసూత్రము 6-60 (3-౬౦) 6-61(3-౬౧)లకిచ్చిన నా వివరణములో స్రస్ఫుటము. ఈ సందిగ్ధత ఆర్షపాద ఛందస్సులమధ్య ఒక ఛన్దస్సు మధ్య ఒక ఛన్దస్సు యొక్క స్వరాట్ పై ఛన్దస్సు యొక్క విరాట్‌తో సమానాక్షరత్వం కలిగివుండటం వలన వచ్చును. అక్షర ఛన్దస్సులలో గూడా సంభవమే. వృత్తికారుడు పాదాక్షర సంఖ్యలో సందేహముల గూర్చి చెప్పక మొత్తము ఛందోఽక్షర సంఖ్యలో సందిగ్ధతలనే చర్చించినాడు.

ఇవి గాక ఆర్షపాదఛన్దస్సులలో ఇతరకారణముల వలన గూడ సందిగ్ధత ఏర్పడుటకు ఆస్కారముగలదు. ఏ శాఖ అయినను ఋఙ్మంత్రముల విషయములో శౌనకుడిచ్చిన విజ్ఞాన దాయకసూచనలు (ఋ.ప్రా.లో) సమస్యలు పరిష్కరించుకొనుటకుపయోగింపగలవు. ఆయన సందిగ్ధఛందో నిర్ణయము కొఱకు వ్రాసినవిగావు. ఛందఃపాదమును గుర్తెఱుగుటకు యీ సూచనలనిచ్చినట్లు తెలియగలదు. (దేవతాజ్ఞానం - A10-06).

A14-01 - పాదాక్షర సంఖ్య :-

శ్లో॥ ''అక్షరాణ్యేవ సర్వత్ర నిమిత్తం బలవత్తరమ్ ।
విద్యాఽద్విప్రతిపన్నానాం పాదవృత్తాక్షరైర్‌ఋచామ్''॥ ఋ.ప్రా. 17-21

పాదముల (VERSES) విషయంలోను, వృత్త (RHYTHM) విషయంలో = (లఘు/గురుక్రమము) అక్షరముల విషయంలో, సందిగ్ధతకలిగినప్పుడు - ఛందో నిర్ణయమునకు అక్షరముల సంఖ్యయే బలవత్తరకారణము.

ఉదా: సూర్యే .... మధులాచకార'' ఋ.సం., మం1-సూ 191 - మం.10. కాత్యాయనీయ సర్వానుక్రమణీప్రకారము, 10,11 మహాపంక్తి, మూడవది (12) మహాబృహతియగు గాక..

। ఇయత్తికా .... మధులాచకార॥మం.11 ॥

త్రి : స్తప్తవిష్ఫులిఙ్గకా .... మధులాచకార . మం - 12 (అదే సూక్తం) ఈ మూడు ఋక్కులును, ఆర్య సాహిత్యమండల్, అజ్మీర్ (1952) ముద్రిత ఋ.సం. గ్రంథములో నిచృద్ -, నిచృద్బ్రాహ్మ్యను ష్టుప్పులుగను చివరిది విరాడ్ బ్రాహ్మ్యనుష్టుప్ గను చూపబడినవి. శౌనకుడు వీని పాదముల విప్రతిపత్తిని చూచి వీనిని 46,47,46 అక్షరగణనమూలముగానే ''పాదైర్విప్రతిపన్నాస్త్రిప్రోక్షరైః జగత్యోఽఉద్యవసీయన్తే'' అని ఋగ్వేదంలో ఆర్షపాద ఛన్దస్సుగా ఉవటుడు అక్షర నిమిత్త ఛన్దస్సును స్వీకరించినాడు. యజుస్సుల విషయంలో వలెనే మొత్తము అక్షరముల సంఖ్యనే విచారణలోనికి తీసికొనెను.

।సమానాం సవత్రీనాం ... ...। ఋ.సం. 10-191-13ను పంక్తియని,

। అభ్రప్రుషో న వాచా ... ...। ఋ.సం.10-77- 1ను త్రిష్టుప్ అని,

। యేనః స్సపత్నా అపతేభవన్తు ... । ఋ.సం.10-128-9 త్రిష్టుప్పుల సూక్తమైనను మొత్తం అక్షరగణనా ప్రాబల్యం చేత జగతియని చేసిన నిర్ధారణలు ఋగ్వేదప్రాతిశాఖ్యకర్త శౌనకునివి, వేద ప్రయోజనమును దృష్టిలోనుంచుకొని చేసిన నిర్ధారణలు - అట్లే గ్రహింపదగును. మన శాస్త్రవిజ్ఞానము ఋషుల నిర్ణయములను తిరుగవ్రాయుటకుగాదు.

A14-02 - వ్యూహవాదులు

సూ। వ్యూహేదేకాక్షరీభావాన్పాదేషూనేషు సంపదే । ఋ. ప్రా. 17-22

సంధివశమున ఏకాక్షరత్వం పొందిన వానిని పాదసంపూర్తి కొరకు సంధివిచ్ఛేదనము ద్వారా రెండు అక్షరములుగా విడదీసుకొనదగును. ఇట్లు ఒక అక్షరం వృద్ధి.

ఉదా:

ప్రేతా జయతా నరః (ఋ.సం.10-103-13)

పాస్మాకేభి రైతరీ న శూషైః (ఋ.సం. 6-12-4)

ఊనవములకు:-

సేమం యజ్ఞం మధుమన్తం కృధీ నః (ఋ.సం. 3-4-2)

సంపదకు:-

ఏళాయామోపగవ్యన్త (ఋ.సం. 1-33-1) ''ఆ ఇళాయామోపగవ్యన్త'' ఇది నిచృద్ త్రిష్టుప్. ఎంతవరకు కావలయునో అన్ని సంధ్యక్షరములను మాత్రమే వ్యూహనము చేయవలెను.

శ్లో। క్షైప్ర వర్ణాంశ్చ సంయోగాన్వ్యవేయాత్సదృశైః స్వరైః ॥ (23)

అన్తస్థములు గలిగిన సంయుక్తాక్షరములు - వీనిని వ్యవధానం చేయువచ్చును - సాదృశ్యమున సమాన స్థానములు గలిగిన స్వరములతో (అచ్చులు) వ్యవధానము. త్ర్యంబకం యజామహే - త్రి + అంబకం, (ఋ.సం.- 7-59-12), ఉద్వత్స్వస్మాఅకృణోతనా (ఋ.సం.1-161-11) గోర్న పర్వ వి రదా తిరశ్చా (ఋ.సం.1-61-12)

ఉదాహరణములందు - ''ప్రత్యగ్ర భీష్మ నృతమస్య నృణామ్ (ఋ.సం.5-30-12) సంపది : అగోహ్యస్య యదసస్తనా గృహే (ఋ.సం. 1-161-11) ఇచ్చట 2 క్షైప్రసంధులు గలవు - (పదకాలంలోని వికర్షణం వల్ల వచ్చేవి క్షైప్ర సంధులని కొందరు) పాదపూరణార్థం తు క్షై ప్రసంయోగైకాక్షరీ భావాన్ వ్యూహేత్ । క్షైప్ర సంయోగమనగా ''య''కార 'వ'కారములు గల సంయోగములు (కాత్యాయనీయ సర్వానుక్రమణీ పరిభాషా.సూ.6.) యణ్ - ఇది యని కొందరు. దధి+అత్ర) = దధ్యత్ర (ఆదేశము) యణ్ ఆదేశము లేని క్షైప్రములు. వరేణ్యం = వరేణియం (యకారం)పదకాలం అనగా పదపాఠం చెప్పుచున్నపుడు. దివంగచ్ఛ స్వఃపత = ... సువఃపత (వకారం) ప్రబ్రహ్మైత్వితి = బ్రహ్మ + ఏతు+ ఇతి -ఏఙః పదాన్తాదతి ॥ (పా.సూ.అష్టా. 6-1-105) ఏఙ్ అంటే ఏ, ఓ లు అగ్నేఽత్ర, వాయోఽత్ర అనేవి అగ్నే+అత్ర, వాయో+అత్ర అనివిడదీయుట, అగ్నే, వాయోలను పదములు 'ఏ' తో 'ఓ'తో గాని సమాప్తియగుట చేత మాత్రము.

తరువాత (1) సవర్ణ దీర్ఘసంధులు, గుణసంధులు, వృద్ధిసంధులు గూడా విడదీయవచ్చును.

(1) అద్యాద్యాశ్వఃశ్వ (ఋ.సం.8-61-17):

అన్తస్థములైనను రేఫలకారములు విడదీయబడవు.

॥శ్లో॥ పదాభేదేన పాదానాం విభాగోఽభినమీక్ష్యతు ।

ఛన్దసః సంపదం తాం తాం యాంయాం మన్యేత పాదతః ।

(ఋ.ప్రా.17-24)

అక్షరసంపదను ఆలోచించి పూర్వాపరపాదములను విభజించుకొనవలెను. పదమును ఖండనము చేయరాదు. మాధ్యందినసవనం లోని ''మాధ్యం దినస్యసవనస్య, వృత్ర హన్న నేద్య పిబా, సోమస్యవ జ్రివః'' । ఋ.సం.8-37-1.

ఈ సూక్తంలో ఈ పాదము, 6 మన్త్రములలో వచ్చుచున్నది. 8 అక్షరములుగా పదభేదములతో పాదవిభజము చేసిన గూడ ప్రాయ-వృత్త సంపద కలుగుచున్నది. మాధ్యందినస్యసవస్య, అనియే విభాగము చేయవలెను - అట్లే 3వ ఋక్కులో ఏకరాళస్య భువనస్య, అని విభజింపవలెను.

A14-03 - ప్రాయ-వృత్త-అర్థములు -

'ప్రాయోఽర్థోవృత్తమిత్యేతే పాదజ్ఞానస్యహేతవః। ఋ.ప్రా. 17-25.
పాదముల ప్రకృతినెఱుంగుటకు ప్రాయము, అర్థము, వృత్తము అను మూడు కారణములు. ప్రాయః అనగా ఛందోఽధికారము ప్రకారము అక్షర సంఖ్య.

1. త్రిష్టుభః ప్రాయః - గోర్న పర్వవిరద (ఋ.సం.1-61-12) ఇది సహజముగా దశాక్షర, వ్యూహనము చేసిన ఏకాదశాక్షరత గలుగును.

2. అర్థము।

స గృణానో అద్భిర్దేవవానితి సుబన్ధుర్నమసా సూక్తైః।
వర్ధదుక్థైర్వచోభిరా హి నూనం వ్యధ్వైతి పయస ఉస్రియాయాః॥

ఋ.సం.10-61-26. దేవతాః విశ్వేదేవాః, త్రిష్టుప్ అని కాత్యా.సర్వా.57-19-61.

3. వృత్తము -

ఇలాయ్యస్య పర్శుర్నాశ తమా పవస్వ దేవ సోమ।
ఆఖుం చిదేవ దేవ సోమ। ఋ.సం.9-67-30.

ఇది సహజముగా ఏకాదశాక్షర, వికర్షణము చేసి ద్వాదశాక్షరము చేయబడుచున్నది.

హిరణ్యకర్ణం ....।

అర్యో గిరః సద్య ఆజగ్ముషీరో స్రాశ్చాకన్తూభయేష్వస్మే ఋ.సం.1-122-14.
భురిక్ పఙ్క్తి (అజ్మేర్ గ్రంథము) - ఇచ్చట వృత్తవశాత్ ''ఆజగ్ముషీరా'' అని పాదాంతము.

శ్లో॥ ప్రాయోఽర్థో వృత్తమిత్యేతే పదజ్ఞానస్యహేతవః।
బలీయః స్యాద్విరోధే చ పూర్వం పూర్వమితి స్థితిః॥ ఋ.ప్రా.17-25.
(ఋగ్వే.అనుక్రమణీ. 6-7-14)

విశేషసన్నిపాతేతు పూర్వం పూర్వం పరంపరమ్ ॥ ఋ.ప్రా.17-26.

ప్రకరణం, అర్థం వృత్తజ్ఞానము అనగా (లఘు - గురువుల భావము) పాదమై ఉంగుటకు హేతువులు - వీని యందు పరస్పరవిరోధమున్నచో పూర్వము, పూర్వము చెప్పబడినది తరువాతి దాని కంటె బలీయము.

విదానసూత్రంలో గూడా - ''ఛందోజిజ్ఞాన నాలుగింటితో చేయవలెను - 1.పదైః 2.అక్షరైః, 3.వృత్త్యా, 4.స్థానేన'', వృత్తి = వృత్తము; స్థానము అంటే ''వినియోగస్థానము.'' స్థానం అంటే మఱొక అర్థం కూడా చెప్పాలి. ''త్రిష్టుప్పన్న్యసూక్తం మధ్యలో ఒకమంత్రము వ్యూహనము చేసినా ఒకటి రెండక్షరముల న్యూనత వుంటే స్థానవశాత్తు త్రిష్టుప్పుందన్నుగా నిర్ణయించుట సబబు. ఈ ఉపాయములలో అప్రయోజకమైనవి వదలి మిగిలిన వాని సహాయముతో విమర్శింపవలెను, సందిగ్ధతచే దూషితమైన ఛందస్సును బాగుచేయుటకు వృత్తజ్ఞానము కంటె వేరు ఉపాయము లేదు''. (ఋ-అను.,వేం.మా.వాక్యము)

వేంకటమాధవుని ప్రకారం ''ప్రాయః'' అంటే సూక్తంలో ఋక్కుయొక్క స్థానం. (పైన చూడవలెను)

అర్థము :- పూ.మీ. ప్రకారము అవాంతరార్థము పాదముతో సంపూర్ణమగును అనే దృష్టితో పాదనిర్ణయం చేయుట అర్థప్రయుక్తపద్ధతి. ఈ పాదం, ''అగ్నిమీళేపురోహితమ్'' । విషయంలో అర్థము పూర్తిగా వచ్చును. ''హి'' అను లఘ్వక్షరము గాయత్రి యొక్క సహజ ''వృత్తికి'' సరిపోయినది.

త్వం జఘన్థ నముచిం మఖస్యుం
దాసం కృణ్వాన ఋషయే విమాయన్ (2)।
త్వం చకర్థ మనవే స్యోనాన్ (3)
పథో దేవత్రాఞ్జసేవ యానాన్ (4)॥ ఋ.సం.10-73-7.

''స్యోనాన్పథః'', అంటేగాని పాదానికి అర్థం పూర్తి కావడం లేదు. అయినను ప్రాయబలీయత్వం వల్ల స్యోనాన్, తో పాదాంతమగుచున్నది. ప్రాయబలీయత్వం యిచ్చట పాదాక్షరసంఖ్యయే.

A14-04 - విరుద్ధ సందర్భములు :

(1) ప్రాయము - అర్థము మధ్యవైరుధ్యమున్నచోట

అర్థవశాత్తు ''సవితా'' అనుచోట పాదాంతము ఉండవలెను - ప్రాయబలీయత్వం వల్ల లేదు.

''ఊర్ధ్వో వాజస్య సవితా యదర్శ్వభిః । అని పాదాన్తము (ఋ.1-36-13).

(2) ప్రాయము - వృత్తము మధ్యవైరుధ్యమున్నచో ప్రాయబలీయతవల్ల నిర్ణయము.

ప్రత్యగ్ర భీష్మ వ్రతమస్య వ్రాణామ్ ॥ ఋ.సం.5-30-12. అని పాదాక్షరములు 11, ఏకాదశాక్షరపాదము, వృత్తంలోనించి వికర్షణము లేదు. వ్యూహనము చేసి 12 చేయలేదు గూడ.

(3) అర్థము - వృత్తము, మధ్యవైరుధ్యము

యదగ్నే స్యామహం త్వం - త్వం వా ఘాస్యా అహం।

వృత్తవశముచేత మొదటి అహం, వద్ద పాదాన్తము లేదు. స్యామహంత్వమ్ వద్ద అర్థబలీయత్వం వలన పాదాన్తము. ఋ.సం.8-44-23.

ఇచ్చట అర్థము ఓ అగ్నీ నేను నీవు అయినట్లైతే; త్వం వద్దనే అర్థసమాప్తి. అహం వద్ద పద సమాప్తి తలపెట్టినచో ఉపోత్తమాక్షరము / penultimate లఘువు - నిజానికి లఘుయాంసము గాయత్రికి వృత్తలక్షణమే సిద్ధించును. కాని అర్థము (అన్వయము) యొక్కువ బలవంతము వృత్తము కంటె.

ప్రాయః > అర్థః > వృత్తమ్, బలాబలము లిట్లున్నవి. చూడుడు.

ఋ.ప్రా.17-26. వ్యాఖ్య.

A14-05 - గురుగరీయు, లఘులఘీయప్రతిపాదనము

ప్రాయః శబ్దానికి మరొక అర్థము :

సూ: సవ్యఞ్జనః సానుస్వారః శుద్ధోవాపిస్వరోఽక్షరమ్ । (ఋ.ప్రా.18-32)

శుద్ధ స్వరములైనను వ్యఞ్జన సహితములైనను, అనుస్వారమున్నను గూడ అక్షరమనబడును.

సూ॥ వ్యఞ్జనాన్యుత్తరస్యైవ స్వరస్యాన్త్యంతు పూర్వభాక్ । ఋ.ప్రా.18-33.

తదన్య = త త్+అన్య, త్ 'త'ను వదలి 'అ'తో కలిసింది.

తన్నః = త త్ + నః,

వ్యఞ్జనములుత్తరవర్తిస్వరమునే అనుభవించును.

తత్; వాక్ అనువానిలో పదాంతవ్యఞ్జనములు పూర్వాక్షరములనుభజించును. ఇవి పూర్వాక్షరముల యొక్క సంపత్తి ''క్'', 'వా'కి సంబంధించినది.

సూ॥ విసర్జనీయో ఽను స్వారో భజేతే పూర్వమక్షరమ్ । ఋ.ప్రా.18-34

విసర్గయును, అను స్వారము పూర్వాక్షరము సంపత్తులు.

సూ॥ సంయోగాదిశ్చైవం చ॥ ఋ.ప్రా.18-35.

సంయుక్తాక్షరములోని మొదట హల్లు ఐచ్ఛికముగా పూర్వాక్షరము యొక్క సంపత్తి

సూ॥ సహక్రమః పరక్రమే ॥ ఋ.ప్రా.18-36

సంయుక్తాక్షరములోని రెండవహల్లు ద్విరుక్తమైనప్పుడు. ఉదా:- ఊర్జ్జమ్; అర్క్క్యః॥ ద్విరుక్తహల్లులోని రెండు హల్లులును ఐచ్ఛికముగా పూర్వాక్షరము యొక్క సంపత్తి.

సూ॥ గుర్వక్షరమ్ ॥ ఋ.ప్రా.18-37.

అక్షరము బరువైనది.

లఘు హ్రస్వాన వేత్సంయోగ ఉత్తరః॥ ఋ.ప్రా.18-38. మీద సంయుక్తాక్షరము లేని యెడల హ్రస్వం లఘువు.

సూ॥ అనుస్వారశ్చ॥ ఋ.ప్రా.18-39

ప్రక్కన అను స్వారము వచ్చిన లఘువుగాదు.

సూ॥ సంయోగం విద్యాద్వ్యఞ్జనసంగమమ్॥ ఋ.ప్రా.18-40. శ్రేష్ఠం, శ్రేష్ఠంలో, శ్రే,ష్ఠ రెండును సంయోగములే,

సూ॥ గురుదీర్ఘమ్॥ ఋ.ప్రా.18-41

దీర్ఘాక్షరము గురువు. ఈ,ఆ.మొ॥

గరీయస్తు యది సవ్యఞ్జనం భవేత్ ॥ 18-42

రాష్ట్రే, లోష్ట్రే వీనిలో ఆ, ఓ అను నక్షరములు ర్,ల్, అను వ్యఞ్జనములు గలిగియున్నవి రా, లో అయినవి కానగరీయములు.

సూ॥ లఘు సవ్యఞ్జనం హ్రస్వమ్ ॥ ఋ. ప్రా.18-43. అ,ఇ,ఉ మున్నగు అచ్చులు హ్రస్వములు, వ్యంజనములకు ఇవి చేరినను లఘువులే, క,కి,ను,వృ మొ॥

సూ॥ లఘీయో వ్యంజనాదృతే॥ ఋ. ప్రా.18-44.
హల్లు లేని హ్రస్వ అచ్చులు అ ఇ ఉ ఋ మొ॥ మిక్కిలి తేలిక ''లఘీయములని'' శౌనకుడు. ఈయన ఛందః ప్రమాణము ప్రాయము నిర్ణయించుటకు పాదాక్షరసంపదయే ముఖ్యమనియున్నాడు గాని గురుగరీయలఘులఘీయగణన పనికి వచ్చునని చెప్పలేదు.

ఋగ్వేదము, దీనిలో ఆర్షపాదఛందస్సులే గనుక పాదాంతములో ఉపోత్తమాక్షరము (penultimate syllable) యొక్క స్వభావమును వృత్త ప్రకృతిగా వర్ణించి ఆర్షపాదఛందములందు పాదము గాయత్రి జగతిలలో ఒకటిగా వచ్చునని గాని త్రిష్టుప్ విరాజములలో నొకటిగావచ్చునని గాని యూహించుటకు గురులఘుప్రయోజనము చూపినాడు. దీనికి గరీయమైన గురువైనను చెల్లును. లఘువు లఘీయ భేదము గణనీయముగాదు. ఇంతకంటె గరీయ, లఘీయముల ప్రతిపాదనము ఛందస్సును వర్ణించుట పనికి వచ్చునని ఏ ఛందశాస్త్రకర్తగూడ చూపలేదు. ఇక నీ వృత్తలక్షణప్రయోజనము వర్ణించబడును.

A14-06 - వృత్తనిర్ణయము:

> శ్లో॥ వర్ణిష్ఠాణిష్ఠయోరేషాం లఘూపోత్తమమక్షరమ్ ।
> గుర్వేవేతరయోర్ ఋక్షు తద్వృత్తం ఛందసాం ప్రాహుః ॥ ఋ. ప్రా.17-39.

ఏషాం పాదానాం వర్ణిష్ఠాణిష్ఠయోరష్టాక్షర ద్వాదశాక్షరయోః పాదయోరుపోత్తమమక్షరం లఘు భవతి । యథా .....

''అగ్ని మీళే పురోహితం'' ఋ.సం.1-1-1. ఇచ్చట అక్షరం 'హి' లఘువని ఉవట వ్యాఖ్యానంలో చూపబడినది. మిక్కిలి పొడవైన జగతీపాదము 12, మిక్కిలి చిన్నదైన పాదముగాయత్రి (8 అక్షరములు) చివరి నుండి రెండవ అక్షరము - తేలిక, లఘువుగాని లఘీయసి గాని యుండును. వైరాజత్రైష్టుభములందు (10,11 అక్షరములవి) ఈ ఉపోత్తమాక్షరము గురువు గాని గరీయసి గాని యుండునని చెప్పుచున్నారు. ఇదియే పద్య

(ఆర్చిక) ఛందస్సుల వృత్తలక్షణము. ఋ.ప్రా.17-39లో చెప్పిన ప్రక్రియ నాలుగువిధములుగా ప్రధానములని తలంపబడుచున్న ఛందస్సులలో నుండి రెండు, రెండుగావిడదీయుటకు కొంత పనికి వచ్చును. ఏలననగా అపవాదములు గూడ చాలగలవు.

A14-07 - సందిగ్ధ ఛందస్సులు - (హలాయుధుడు చూపినవి. 6-61, 6-60 వివరటిప్పణి) గాయత్రి-ఉష్ణిగ్, ఉష్ణిగ్-అనుష్టుప్ మొదలగు వాని న్యూనాధిక వ్యాప్తి జన్యమైన సందేహములను నివృత్తి చేసుకొనవలెనన్న, ఋషి, దేవతా సాహచర్యము, ఆసూక్తంలో ఇతరములు ఋక్కుల ప్రకృతి, వృత్తము ప్రాయము అర్థము మున్నగు విషయములన్నియును పరిశీలించవలయును. యజుస్సుల యొక్క కేవల అక్షర ప్రయుక్త ఛందోన్నిర్ణయమునకు ఇన్ని విషయములవసరములేదు. అనగా అర్థమును బట్టి యజుస్సు అనుటకంటె ప్రయోగమును బట్టి యజుస్సు విభజనమని చెప్పుటమేలు. వీనికి వృత్త లక్షణము, అర్థ విచారము (గౌణము) కంటె ప్రాయము (అక్షర సంఖ్యయే) ముఖ్యము-దేవత ముఖ్యము.

ఋక్కులనగనే ప్రతి పాదమును ఆలోచింపవలసినదే, అనగా ముందు చెప్పబోవు యతి విరామముల వలన పాదాంతము తెలియగలదు. అనగా పాదప్రమాణము ఛందస్సు తెలియును. పాదారంభము, పాదావసానము, ఋగ్విరామము మొ॥ లక్షణముల పరిచయము చూడుడు. గ్రంథాంతర విషయముగుటచే సంక్షేపముగా వ్రాయుచున్నాను.

వృత్తజ్ఞానము ఋఙ్మంత్ర ఛందోజ్ఞానమునకు పనికి వచ్చును. నిర్ణయమునకనేక విషయముల యవగాహనయవసరము. శౌనకుని మూల సూత్రముల పాటించి గూడ ఋ.సం.యొక్క ఋక్కుల సంఖ్య ఇంతయని చెప్పుట యందు మత భేదములనేకములు వచ్చినవి. ఇట్టి ఆసక్తికర విషయములను సర్వానుక్రమణికలలో చూడవచ్చును.

A14-08 - ఋగ్విరామము: పాదవిభజన నిమిత్తములును యతి విరామములు తెలుసుకొన్నను, పాదప్రమాణము(ప్రాయం)తెలియుట వలనను ఛందః పాదము నిర్ణీతమగుచున్నది - దీనికి శౌనకునిసూచనలు సర్వానుదాత్తపాదములు - పాదారంభసూచకములు.

1. చతుష్షష్టియందు. పాదారంభమున అనుదాత్తం పదము ఉండదు. ఉదా:- అద్రివః
2. ఉకారం ఉండవచ్చును, ఉదా: ఉల్లోకోయస్తే అద్రివః (ఋ.3-37-11)
పాదారంభము తెలిసిన తత్పూర్వపాదసమాప్తి విస్పష్టమగును.
పాదారంభమున వచ్చు ఇతర అనుదాత్తపదములు చెప్పుచున్నాడు.
3. వశాసూక్తములలో, ఇయుక్షతి.
4. 'అభిష్టే'తో ప్రారంభింపబడు ఋక్కులలో (Stanzas)
వ - తరువాత వచ్చు పదములన్నియును అనుదాత్తములు.
5. మధుచ్ఛందస ద్రష్టసూక్తములలో ఋతావృధా అనుదాత్తం.
6. ''స్తోమ'' అను పదమునకు పూర్వము ఉండు ''అధాయి'' అనుదాత్తం.
7. ఋత అను పదమునకు పూర్వము ప్రిథక్ అనుదాత్తం.
8. హువే తురాణామ్‌లో మొదటి పదం అనుదాత్తము.
7. తృపన్మరుతః పిదవచ్చు పదము సర్వానుదాత్తము
8. ప్రేదం బ్రహ్మ '' సూక్తంలోని మొదటి ఆరు ఋక్కులలో 5 పాదములు పూర్తిగా అనుదాత్తములు. మరియును మొదటి నుండి 14 వ పాదము.
9. గాయత్రం 8, వైరాజం 10, త్రైష్టుభం 11, జాగతం 12 అక్షరాలు గలవి.

ఈ నాలుగు రకముల పాదముల యోగము వలననే అన్ని ఋక్కులు సర్వసాధారణముగ ఏర్పడును.

ఏక పదా; ద్విపద, త్రిపద ఋక్కులు సమపాదములు గలవి; విషమ పాదఋక్కులు చతుష్పాదములు, అతోర్ధ్వములయందే సాధారణంగా వచ్చును.

10. ఏక పద 10వ మండలం ''విమద'' భాగమునందొక చోటనే ఒకటియే గలదు. అదియును సూక్తారంభము లోనే. ఇది దశాక్షర విరాజపాదము (యాస్కుడు), ఏకపదలితర వేదములలో గలవు.
11. కొన్ని ఏకపదలు ఋక్కుల తర్వాత మకుటం వలె, వరుసగా ఉండవచ్చును. (12 నుండి 16) (వీనిని ఏకపదలనుట న్యాయమా?)
12. 16 అక్షరముల వరకు పాదములు 11 గలవు, త్రికద్రుక సూక్తంలో, 18 అక్షరములది 'వకుల' సంబంధము గలది యొకటి ఉన్నది.

A14-09 - పాదారంభములు – పాదావసానములు

ఋక్కుల యొక్క పాదములు సాధారణముగా గాయత్ర జాగత, విరాట్, త్రైష్టుభములే ఉండును. ఋగ్వేద సంహితలో త్రైష్టుభఛందస్సులే యెక్కువ. గాయత్రి అనుకొనవలదు. పాదారంభము నందుండెడి సర్వానుదాత్తపదములు, ఋ.ప్రా.లో చెప్పియుండుట వలన ఋగారంభములు పాదారంభములను గుర్తింపవచ్చును. ఋక్కులలో అవసానములును, అర్ధర్చాదుల విరామ చిహ్నములును – పాదములసంఖ్య మీదను అర్థవ్యవస్థ మీదను ఆధారపడియుండును – అర్థవశాత్తు పాదమని గదా దీనికి మూలము.

శ్లో॥ ''తత్రార్చామవసానాని ప్రాయేణార్థాను రూపతః ।
అవస్యేదన్తతస్త్రత ద్విపదైకపదాఋచః ॥ ఋగ్వేదానుక్రమణీ.6-8-2.

పాదద్వయము మధ్యనుండు అల్ప-అవసానమును లౌకిక ఛందస్సులలో పాదాంతయతిగా వ్యవహరించుట పుట్టినది. వేదములో పాదాంతయతులు చూపుటకు ప్రయత్నము లేదు. అర్ధర్చలు చూపుటకు అల్పావసాన చిహ్నము. '।' ఋగ్విరామము చూపుటకు ''॥'' పూర్ణవిరామ చిహ్నములుండును – వీని అన్నింటికివి ఋగ్విరామములనియే వ్యవహారము – శ్లోకములలో రెండవ పాదము చివరి పదము పూర్తిగావలెను. తెలుగు పద్యములలో పాదమధ్యయతులకు. నానావిధసాజాత్యములుండుటచే నవి విశిష్టములు – పాదాంతములను పదములుల్లంఘించుటయొకటి, తెలుగులో మాతుము.

A14-10 - ఋగ్విరామములు – సూచనా పద్ధతి

(A,B .... H వరకు వరుసగా ఏడు పాదములు చూపబడినవి)

ఋక్కు ప్రకృతి	సూచనా పద్ధతి
1. (ఎ) ఏకపదలు (ఏ) ద్విపదలు	(i)A॥ (ii)AB॥
2. త్రిపదలకు, 2వపాదము చివర మరియును చిట్టచివర – తద్విపరీతం గూడా	(i)AB । C॥ (ii) A। BC॥
3. చతుష్పదలు	
(1) 2వ పాదాంతం + చివర	(i)AB । CD ॥

(2) 1వ పాదాంతం + చివర	(ii)A । BCD ॥
(3) 3వ పాదాంతం + చివర	(iii)ABC । D ॥
4. పంచపదలు	
(1) ప్రతి 2 పాదముల తర్వాత+ చివర	(i) AB । CD । E ॥
(2) రెండవ పాదము తర్వాత + చివర	(ii) AB । CDE ॥
(3) మూడు పాదముల తర్వాత + చివర	(iii)ABC । DE ॥
5. షట్పదలు	
(1) ప్రతి రెండు పాదముల తరువాత	(i) AB । CD । EF ॥
(2) ప్రతి మూడు పాదముల తరువాత	(ii)ABC । DEF ॥
(3) రెండవ పాదాంతం, ఆఱవ పాదాంతం	(iii)AB । CDEF ॥
6. సప్తపదలు	
(ఎ) మొదటి మూడుపాదముల తరువాత మిగిలినవి, రెండు రెండు పాదముల తరువాత	(i)ABC । DE । FG ॥
7. అష్టపదలు	i)ABC। D । E । FGH॥
పంక్తిలో	(i)AB । CDE । భావము పూర్తియైన చివర

అవసానములు/విరామములు చూచి ఋక్ఛందస్స్వరూపమును పరోక్షముగా తెలుసుకొనవలెను. విరామచిహ్నములకు శాస్త్రపద్ధతియున్నది గనుక ప్రకటించువారు తమ సంహితా గ్రంథములందును ప్రయోగ గ్రంథములందును ఋషి దేవతా ఛందస్స్వరములు, పాద విభజనము సర్వానుక్రమణికలకును ఋ. ప్రాతిశాఖ్యమునకును సమ్మతముగా నుండునట్లు ప్రకటించినప్పుడే ప్రామాణికతగలుగును. మంత్రము, ఛందస్సు వికృతమైనచో ఋషిదైవతాదికము ఛందఃప్రాకృతిక స్వరమున్నూభ్రంశము చెందియర్థ వికారము గలిగించి ప్రమాదకారకముగును.

అశాస్త్రీయ ఛందోగ్రహణము వలన గూడా మన్త్రము మిథ్యాప్రయుక్తమగును గనుకనుద్దిష్టార్థము సాధింపకపోగా యజమానులకు తీవ్రనష్టము సంభవించును. ఈ విషయములు శ్రుతులు విస్పంకోచముగా చెప్పియేయున్నవి.

A15 - 01 - అష్ట గణలక్షణ చక్రము (త్రికములుమాత్రమే)

క్రమ సంఖ్య	గణ నామం	రూపం	దేవత	నక్షత్రం	రాశి	జన్మవారం	జాతి	మాస	పక్ష
1	మ	UUU	పృథ్వి	రోహిణి	వృషభ	శని	శూద్ర	పౌష	శుక్ల
2	య	IUU	జలం	జ్యేష్ఠ	వృశ్చిక	సోమ	వైశ్య	ఆషాఢ	శుక్ల
3	ర	UIU	అగ్ని	అశ్విని	మేష	రవి	క్షత్రియ	పౌష	శుక్ల
4	స	IIU	పవన	పూ.భా.	కుంభ	బుధ	వైశ్య	కార్తీక	శుక్ల
5	త	UUI	ఆకాశ	రేవతి	మీన	భౌమ	శూద్ర	చైత్ర	శుక్ల
6	జ	IUI	సూర్య	శ్రవణ	మకర	శుక్ర	బ్రాహ్మణ	మార్గశిర	శుక్ల
7	భ	UII	చంద్ర	రేవతి	మీనం	గురు	దేవతా	ఆశ్విన	శుక్ల
8	న	III	స్వర్గ	అనూరాధ	వృశ్చిక	బుధ	క్షత్రియ	జ్యేష్ఠ	శుక్ల

A15 - 01 - అష్ట గణలక్షణ చక్రము (త్రికములుమాత్రమే)

క్రమ సంఖ్య	గణ నామం	తిథి	వర్ణం	దేశము	పురి	పర్వత	ఫలం	మిత్రాది	ఫలము	స్త్రీ
1	మ	10	మిశ్రిత	జాలంధర	స్వర్గ	శైలాద్రి	లక్ష్మి	మిత్ర	శుభ	కమలా
2	య	12	శ్యామ	కోసల	విపులా	వంశక్షైవర్త	వృద్ధి	దాస	శుభ	బ్రహ్మాణి
3	ర	9	రక్త	మహేంద్ర	మకరధ్వజ	మలయాచల	మృత్యు	శత్రు	అశుభ	స్వధా
4	స	6	నీల	విడంబర	కంకేర	సేతుబంధ	పరదేశ	శత్రు	అశుభ	గారుడీ
5	త	3	ధూమ్ర	కుంతల	చమ్పావతి	ఋష్యగిరి	శూన్య	ఉదాసీన	సమాన	శూన్య
6	జ	5	రక్త	ప్రబల	చిత్రపురి	ఉదయాచల	రోగ	ఉదాసీన	అశుభ	అరుపా
7	భ	13	శ్వేత	కుష్ఠ	ప్రభావతిపురి	కుమారగిరి	యశ	దాస	శుభ	శుక్లా
8	న	15 పూర్ణిమా	గౌర	క్రౌంచ	కాంచీపురి	వజ్రగిరి	సుఖ	మిత్ర	శుభ	సంజీవని

A15 - గణవృత్తావిర్భావము

వేదమునుండియే వైదిక ఛందస్సులు ఆవిష్కరింపబడెనన్నది నిర్వివాదాంశము. భగవత్ప్రోక్తమై మౌలిక రూపముతో వెలిగిన శాస్త్రమును పింగళాది మహర్షులు గ్రంథస్థము చేసిరి.

లౌకిక కావ్య నిర్మాణమునకు ఆదికవి వాల్మీకి అని తెలియును. ప్రాకృతాది ప్రాచీన భాషలకు సమాంతరముగ వైదిక భాషను సంస్కరించి ఏర్పరుచుకొన్న భాషలో సాగినది. రామాయణ కావ్యమునకు ముందు రెండు భాషలూ వున్నవి. వ్యాకరణములు కూడ ఉండినవి. హనుమంతుడు నవవ్యాకరణవేత్త.

॥శ్లో॥ త్రిషష్టిః చతుఃషష్టిర్వా వర్ణాశ్శమ్భుమతే మతాః ।
ప్రాకృతే సంస్కృతే చాపి స్వయం ప్రోక్తాస్స్వయంభువా ॥

అని, స్వయంభువు మనకు కావలసిన శాస్త్రముల ప్రవచనం ప్రారంభించినాడు. మరి లౌకిక ప్రయోజనమైనను మానవ కళ్యాణ కారకుడు కళాత్మకమైన పద్యములను (వృత్తములను) ఛందస్సులనుండి ప్రసాదించి యుండడా? ప్రథమకావ్యమునకు పూర్వము అనుష్టుబ్వృత్తము (శ్లోకములు) వున్నట్లు ఉపపత్తిలేదు. ఏలననగా లౌకిక భాష (ప్రథమ) శ్లోకముగా ''మానిషాద ....'' అను శబ్దములతోనే వచ్చినదని యందురు.

A15-01 - అష్టగణ లక్షణ చక్రము (పేజి 288,289)

A15-02 ప్రసిద్ధ వృత్తములు: ఛందస్సుల ప్రస్తారము వలన వృత్తములు కోట్లలో వున్నను కొన్ని వృత్తములు వేదము నుండి వచ్చినవి. పరిశోధకులు వేదమంత్రములందు కొన్ని మాత్రమే శాస్త్రోక్తవృత్తములను చూపిరి. లోకములోనికి గూడ అన్ని వృత్తములు రాలేదు - కారణములు ఆలోచింపవలెను.

1. ప్రాచీనులు ప్రతి గణమునకును అధి భౌతికములైన విశేష గుణములను స్వీకరించియున్నారు. దేవత నక్షత్రం రాశి, వారం, జాతి, వర్ణం, పక్షం, తిథి, దేశము, నగరము, పర్వతం, శత్రుమిత్ర సమత్వము, శుభాశుభఫలములు. కొన్ని గణములు వృత్తారంభములో ముఖ్యంగా కావ్యారంభ పద్యములో అత్యంత శక్తిమంతముగా వుండి ప్రభావమును చూపును --- (అష్టగణలక్షణ చక్రము).

2. తరువాత గణమైత్రి విచారించెడివారు.
3. వృత్తములో యే యే స్థానములందు వర్ణ మాలలోని యే అక్షరము అశుభకారకమో విచారణ ఉండెడిది.
4. పద్యము సాధారణ వ్యక్తి నాదముతోగాని, రాగములతోగాని పఠించుటకు, గురులఘువుల క్రమమును యతి విరామముల వ్యవస్థలను సౌకర్యము కొరకు ఏర్పరుచుకొనవలసిన ఆవశ్యకత ఉండెను. ఆ విధముగ వృత్తములు నిర్వచింపబడెను.

భరతముని మున్నగువారు సంగీత శాస్త్రమును - నాట్యశాస్త్రమును దృష్టిలో నుంచుకొని హావభావప్రకటనమునకు గేయగాన యోగ్యములైన కొన్ని వృత్తములను మాత్రము మిక్కిలి ఆదరించిరి. ప్రాకృతము, దేశభాషలును స్వీకరించిన ఛందస్సులు కొన్ని కాలగర్భమున కలిసిపోగా మిగిలినవి నేటి ఛందోగ్రంథములలో వున్నవి - కొన్ని నామమాత్రకముగానే వున్నవి. ఒకే వృత్తానికి, గణములు భేదించకపోయినను, నాలుగు - ఐదు పేర్లు మారును. కేవలం 'యతి'లో మత భేదమున్నను వృత్తమును వేఱుగా గుర్తించి మరొక పేరు నిచ్చిరి.

A15-03 - గణగుణ చక్రము

గణదేవతాఫలములు ఈ విధముగా చెప్పబడినవి.

శ్లో॥ మో భూమిః శ్రియమాతనోతి, య జలం వృద్ధిం, ర వాగ్నిర్మృతిం
సో వాయుః పరదేశదూరగమనం, త వ్యోమ శూన్యం ఫలమ్ ।
జః సూర్యోరుజమాదదాతి విపులం, భేన్దుర్యశోనిర్మలం
నో నాకస్య సుఖప్రదః ఫలమిదం ప్రాహుర్గణానాం బుధాః ॥

గణ దేవతా నామమన్త్రములు - పూజా విధానంలో చూడగలరు.
అనుబంధము - A20

AI5-03 గణగుణచక్రము

క్రమసంఖ్య	గణము	రూపము	దేవతా	ఫలము	మిత్రాది	శుభాశుభములు
1	మ	U U U	మహీ	లక్ష్మీః	మిత్రం	శుభం
2	య	I U U	జలం	వృద్ధిః	మిత్రం	శుభం
3	ర	U I U	అగ్నిః	మృత్యుః	శత్రుః	అశుభం
4	స	I I U	వాయుః	విదేశః	శత్రుః	అశుభం
5	త	U U I	నభః	శూన్యం	ఉదాసం	అశుభం
6	జ	I U I	రవిః	రోగః	ఉదాసం	అశుభం
7	భ	U I I	శశీ	యశః	దాసం	శుభం
8	న	I I I	స్వర్గః	సుఖం	మిత్రం	శుభం

A15-04 - లౌకిక ఛందస్సుల సాక్షాత్కారము

పింగళ సూత్రమునకు పూర్వము ఛందశ్శాస్త్ర కారులు వైదిక ఛందస్సులను గూర్చియే వ్రాసిరి. కొందరు వైదికము - లౌకికము వ్రాసియుందురు, తదుపరిగూడ ఉభయవిధములుగాని ఏదో ఒక్కటియే గాని వ్రాయుచుండిరని తెలియును.

ఒక విషయము ఆలోచింపదగియున్నది వైదిక ఛందస్సులనెఱిగి ఈ శాస్త్రమును వేదములో ఋక్కులకు అన్వయించు అభ్యాసము చేయుచుండగా కొందరు మేధావంతులకు, (ఋషి ప్రాయులగు) గ్లా (సూత్ర) భావస్ఫురణ కలిగి 1)వృత్తఛందస్సులు 2)ఉచ్చారణకాల పరిమాణమువల్ల పాదవ్యాకోచసంకోచములు చెందు మాత్రా ఛందస్సులును (స్థూలముగా ఇవి గూడా వృత్తములే) సాక్షాత్కరించియుండును. వీని యొక్క మననము, రటనము చేయుచుండగా వేదమునుండి అసంఖ్యాక వృత్తములుద్భవించియుండవచ్చును. వృత్తములలో, గద్యలలో రచనలు ప్రారంభమైన కొలది కాలములో శాస్త్రకారులు వానికి నియతాకారములు గూర్చిరి. శుభాశుభములు, కావ్యాలంకార రసోత్పత్తులు అను ప్రయోజనములు గూడ దృష్టిలో నుంచుకొని వృత్తలక్షణములు నిర్ణీతములై ఛందశాస్త్రమునకు లౌకిక శాఖ ఏర్పడినట్లు తలంపవచ్చును. (గణ గుణ చక్రము) భాష పుట్టి అనేక ఉపయోగములలోనికి వచ్చిన తరువాతనే వ్యాకరణము పుట్టినది - అట్లే పద్యరచనలు సాగిన తరువాతనే ఆకాలమున లౌకిక ఛందస్సు ఒక శాస్త్రముగ ఆవిష్కృతమైనది.

కరుణారసోద్రేకములో పుట్టముని (వాల్మీకి) నోట అనుష్టుబ్వృత్తము పలికినది. ఇది ఋగ్వేదమూలమే అనుట న్యాయ్యము. అనగా వాల్మీకికి పూర్వమే వ్యాసమహర్షి నాల్గుగా వేదమునేర్పరిచెను. కల్పకల్పాంతరములను వర్ణించు పురాణములను లౌకిక ఛందస్సుల్లో పద్యములలో వ్రాసెను. అగ్ని పురాణము పింగళ ఛందశాస్త్రమును ప్రశంసించునట్లు, వ్యక్తమే. చారిత్రకముగా ముందువెనుకలు - క్రమము నిశ్చయింపవలెనన్న అది కాకదంత పరీక్షవంటిదే.

ఋగ్వేదము బీజముగా లౌకి ఛందశ్శాస్త్రమావిర్భవించెననుటలో విప్రతిపత్తి లేదు.

ఈ విషయమును అత్యంత శ్రమ కోర్చి పరిశోధన గావించి. శ్రీమతి డా. పీతాంబర్ ప్రభాశర్మాగారు మనపరిచిత లౌకిక ఛందస్సులకు వేదాంగమూలకత్వము ప్రదర్శించిరి.

A15-05 - ఛందస్సులకు వేద వేదాంగమూలకత్వము

లౌకికములకు వైదిక ఛందస్సులు మూలమని, ఛందశ్శాస్త్రమునకు ఋగాది వేద వాఙ్మయమేమూలమని భావింపబడుచున్నది. వేదములో సంకేతములు గ్రహించి ''మా'' నుండి ఉత్కృతి పర్యన్తము ఛందస్సులు పింగళ శాస్త్రములో చెప్పబడెను. పింగళుడు లౌకిక ఛందస్సుల నెచ్చట సంపాదించెను? వేదముల నుండియే గ్రహించి యుండును. వేదము కంటె ప్రమాణ గ్రంథము లేదు గదా!

A15-06 - ఛందస్సులకు లౌకిక వృత్తోదాహరణలు

ఛందోనామ	వృత్తనామ	ఛందోనామ	వృత్తనామ
ప్రాగ్గాయత్రులు			
1.మా/ఉక్తా	శ్రీవృత్తము	14.శక్వరీ	వసన్తతిలకా
2.ప్రమా/అత్యుక్తా	స్త్రీవృత్తము	15.అతిశక్వరీ	మణిగుణనికరమ్
3.ప్రతిమా/మధ్యా	1.నారీ2.మృగీ	16.అష్టిః	పంచచామరమ్
4.ఉపమా/ప్రతిష్ఠా	కన్యా	17.అత్యష్టిః	శిఖరిణీ
5.సమా/సుప్రతిష్ఠా	ప్రీతిః	18.ధృతిః	కుసుమితలతావేల్లితా
గాయత్ర్యాదులు		19.అతిధృతిః	శార్దూలవిక్రీడితమ్
6.గాయత్రీ	తనుమధ్యా	కృత్యాదులు	
7.ఉష్ణిక్	మదలేఖా	20.కృతిః	సువదనా
8.అనుష్టుప్	విద్యున్మాలా,	21.ప్రకృతిః	స్రగ్ధరా
	అనుష్టుప్-శ్లో॥		
9.బృహతీ	హలముఖీ	22.ఆకృతిః	భద్రకమ్
10.పంక్తిః	మత్తా	23.వికృతిః	అశ్వలలితా
11.త్రిష్టుప్	శాలినీ	24.సంకృతిః	తన్వీ
12.జగతీ	తోటకం	25.అభికృతిః	క్రౌంచపదా
అతిచ్ఛందస్సులు		26.ఉత్కృతిః	భుజంగవిజృంభితమ్
13.అతిజగతీ	ప్రహర్షిణీ		

ఒక్కొక్క వృత్తమునకు ఛందశాస్త్రకారులు వారి యిష్టము వచ్చిన పేరులు పెట్టియున్నారు. 26 అక్షరములపైన దండకములు, చండవృష్టిప్రపాతాదులు 999 అక్షరముల వరకు వ్యాపింపగలవు. తెలుగువారు లయగ్రాహి మొదలగు ఉద్ధురమాలా వృత్తములను మరియును వృత్తమాలికలను వాడుట గలదు.

ఉదాహరణకు 26వ దగు ఉత్కృతి ఛందస్సులో 6,71,08,864 సమ వృత్తములు, భిన్నలక్షణములు గలవి సంభవము. 26 వరకు, అనగా 1 నుండి 26 వరకు ఉండు ఛందస్సులకు మొత్తము 13,42,17,726 సమభిన్నవృత్తములు సంభవము. ఇది సమవృత్తప్రస్తారజన్యము మాత్రమే. నాలుగు పాదముల వృత్తములో పాదపాదమునకు సమానవృత్తమును గాని నానా అసమాన వృత్తములనుగాని ఊహింప వచ్చును. వీనినే క్రమముగా సమవృత్తములని, విషమ వృత్తములని గూడ అందురు. మరియును ఇష్టమువచ్చినట్లు వృత్తములు 1,2,3,4 పాదస్థానములలో కూర్చుకొనవచ్చును. 26వ ఛందస్సు వరకే ఈ విధముగా చాలా పెద్ద మొత్తములో వృత్తములు గోచరించును. వృ.ర.సేతుటీకలో సమవృత్తముల ప్రస్తారవిషయములు సులభ పద్ధతిలో తెలుసుకొనవచ్చును.

శ్రీమతి డా.పీతాంబర్ ప్రభాశర్మాగారి గ్రంథములో ఋగ్వేదసంహిత నుండి వార్ణిక వృత్తముల ఉదాహరణలు గలవు.

A15-07 - ఋగ్వేదమునందు వృత్తములు (పేజి 296,297)

A15-07 - ఋగ్వేదములో వృత్తముల కొన్ని ఉదాహరణములు (డా.పీతాంబర్ ప్రభాశర్మా)

క్ర.	మన్త్రవర్ణము	సందర్భము	వృత్తమ్ ఛన్దః	అక్షరసంఖ్య
1.	ఉదగాదయమాదిత్యోవిశ్వేనసహసా సహాద్విషన్తంమహ్యంరన్ధయన్మోఅహం ద్విషతే రథమ్ ॥	ఋ.సం. 1-50-13	శ్లోకం-అనుష్టుబ్వృత్తమ్	8
2.	ఉతబ్రువన్తునో నిదోనిరన్యతశ్చిదారత।	ఋ.సం. 1-4-5	పఞ్చ చామరమ్	16
	అథాసఇన్ద్రసోమపాగిరాముపశ్రుతిం చర।	ఋ.సం.1-10-3		,,
	తిరఃసముద్రమోజసా మరుద్భిరగ్నఆగహి।	ఋ.సం.1-19-8		,,
3.	యోమేసహస్రమమిమీతసవానతూర్తః।	ఋ.సం. 1-126-1	వసన్తతిలకా	14
4.	అమీయఋక్షానిహితాసఉచ్చా, నక్తం దదృశ్రేకుహచిద్దివేయుః।	ఋ.సం. 1-24-10	ఉపజాతి (ఉపేన్ద్రవజ్రా + ఇన్ద్రవజ్రా)	11
5.	బృహస్పతిర్నఃపరిపాతుపశ్చాదుతోత్త రస్మాదధరాదఘాయోః। ఇన్ద్రఃపురస్తాదుతమధ్యతోనః సఖాసఖిభ్యోవరివఃకృణోతు।	ఋ.సం. 10-42-11	ఉపజాతి (ఉపేన్ద్రవజ్రా + ఇన్ద్రవజ్రా)	11
6.	తిగ్మాయుధాయభరతా శృణోతునః॥	ఋ.సం.7-46-1	లలితా	12
7.	సహస్రంతఇంద్రోతయోనఃసహస్రమ్।	ఋ.సం. 1-167-1	భుజఙ్గప్రయాతమ్	12
8.	వయశ్చనామీపతయన్తఆపుః।	ఋ.సం. 1-24-6	ఉపేన్ద్రవజ్రా	11
9.	స్వాయుధాస ఇష్మిణః సునిష్కా	ఋ.సం.7-56-11	మయూరసారిణీ	10
10.	పవమాన ఋతుభిఃకవే ,	ఋ.సం. 9-66-3	శశికరీ (వా.వ.)	9
11.	వృషభోనతిగ్మశృఙ్గః ,	ఋ.సం. 10-86-15	దగీశ (వా.వ.)	8

12. ప్రియన్నప్రద్మపురఏతి ,	ఋ.సం.10-20-5	హంసరుతం	8
13. అభిగిరానమువ్వరన్ ,	ఋ.సం. 9-67-9	సుమాలతి(హే)	8
14. వయంతేరుద్రాస్యామ ,	ఋ.సం. 5-70-2	కంసహారి (వా.వ.)	7
15. స్వస్తి మిత్రావరుణా ,	ఋ.సం. 5-51-14	హేరకాన్తా(వా.వ.)	7
16. గామశ్వం పోషయిత్న్వా ,	ఋ.సం. 4-57-1	కిర్మీరం (వా.వ.)	7
17. పుత్రోనహ్వార్యాణామ్ ।	ఋ.సం. 5-9-4	విద్యుల్లేఖా	6
18. త్వం నఃపాహ్యంహసః ,	ఋ.సం. 6-16-30	నదీ	6
19. నమోయుజానం,నమోవహన్తమ్ ।	ఋ.సం.1-65-1	కంఠీ	5
20. ఇయంవేదిః పరో అన్తః ,	ఋ.సం.1-164-35	వ్రీడా	4
21. కణ్వాసస్త్వా , ,	ఋ.సం.1-44-8	కన్యా	4
22. కృణుష్వపాజః ప్రసితిన్నపృథ్వీం ,	తై.సం.1-2-14(1)	ఉపేంద్రవజ్రా	11
23. యోనోఅరాతింసమిధాన చక్రే ।	తై.సం. 1-2-14(4)	ఇంద్రవంశా	11

A15-08 - దర్శనములందు వృత్తములు -

పెద్ద సంఖ్యలో అపరిచిత వృత్తములను దర్శన గ్రంథముల సూత్ర పాఠముల నుండి చూపియున్నారు. ఆమె రచనలో తత్తద్గ్రంథములలో మొత్తమెన్ని సూత్రములున్నవి, (ఎ),వానిలో వృత్తలక్షణములు వర్ణించు సూత్రములెన్ని, (బి),ఆమె సప్రమాణముగా ఇచ్చిన ఉదాహరణములెన్ని (సి), పట్టికలో చూడగలరు.

		ఎ	బి	సి
1.	పాణిని అష్టాధ్యాయి (వ్యాకరణం)	3976	392	31
2.	పూర్వమీమాంసా (జైమినీయ)	2746	214	20
3.	సాంఖ్యదర్శనమ్ ।	527	102	10
4.	యోగదర్శనమ్ (పతఞ్జలినా)	195	---	22
5.	న్యాయదర్శనమ్	523	58	8
6.	వేదాన్తదర్శనం (బ్రహ్మ సూత్రాణి శారీరక మీమాంసా, ఉత్తర మీమాంసేతి ప్రసిద్ధమ్)	555	130	12

2. ఉదా : విభక్త్యేతి చేన్న - సోమారాజీ వృత్తం

6. (ఎ) కమ్పనాత్, స్వాప్యయాత్ - మృగీ ..

(బి) తద్ధేతు వ్యపదేశాచ్చ - అనుష్టుబ్విషమపాదము (అనగా అనుష్టుప్ ప్రథమ పాదము/తృతీయ పాదము లక్షణము గలది.)

ఇట్లే డా.Ms. సీతాంబర ప్రభాశర్మాగారి గ్రంథములో ఋగ్వేద మన్త్రములు 219, వృత్తగుణము గలవి చూపబడెను. (1986) వానినుండి స్థాలీ పులాక న్యాయముగా 23 ఉదాహరణములను ఇచ్చట చేర్చుడమైనది. ఆ వృత్తము ఏ ఛందస్సునకు చేరినదో, చతురక్షరం, పఞ్చాక్షరం ఇత్యాది; పరిచితనామము, అపరిచిత శాస్త్రకారుల గ్రంథములలో ఇచ్చిన నామములు; గురులఘుక్రమ సంకేతము మరియును దాని గణక్రమము, టిప్పణి, విశ్లేషనముగా వ్రాసి యున్నవి. ఈ గ్రంథము ఒక ఉత్తమ సిద్ధాంతగ్రంథముల కోవలోనిదని చెప్పవచ్చును. ఈ ఉదాహరణముల తదుపరి (1994 ''ఛందఃశాస్త్రమ్'' గ్రంథ ప్రస్తావనలో ఇచ్చిన ఉదాహరణములును చూడగా పం. అనంత యజ్ఞేశ్వర్ ధూపకర్ గూడ లౌకిక ఛందస్సులకు - వేదమే మూలమను భావము ధ్రువీకరించియున్నారు.

A15-09 - జాతుల ప్రస్తావన

ఋగ్వేదములో - సంస్కృతాది భాషలలో వాడుకలో ఉన్న జాతులు/ఉపజాతులు బహుసంఖ్యలో ఉన్నట్లు ఛందశ్శాస్త్రములో గూడ ప్రస్తావన గలదు. నిర్ణయసాగర్ ప్రెస్సు వారు పింగళ ఛందస్సూత్రమును మొదట పం.కేదారనాథ సంపాదకత్వంలో వేసిరి. అనేక సంవత్సరములుగా అలభ్యమైనది. పం.అనంతయజ్ఞేశ్వర్ ధూపకర్ గారి విశల్యకరణి అను టిప్పణితో ప్రచురింపబడినది (1994) అందులోని ప్రస్తావన వాక్యములు వ్రాయుచున్నాను.

A15-10 - "లౌకిక ఛందసాముత్పత్తిః :- అథాధీయమానేష్వేవామ్నాయేషు కేషాం చ వర్ణానామర్ధర్చాం పాదానాం చ శ్రుతి మనుసందధానాః పరమర్షయః తత్రాక్షరపరిచ్ఛేదం లఘుగురు నియమంచ విదానమదదీధరన్ । తానేవ చామ్రేడ్యామ్రేడ్య స్వయం వృత్తాని విరచయామాసుః । క్వచిద్వ్యాక్షర సంఖ్యానిరపేక్షమేవోచ్చారణకాలసామ్యమాత్ర ॥ విశిష్ట వృత్త సాధకం పశ్యన్తోమాత్రావృత్తాని కల్పయాంబభూవుః । దృశ్యన్తేహి నానా విధవృత్తానాం మాతృకాయమాణా మన్త్రభాగా వేదే । యథా -

ప్రాద్విష్ప్రాగస్తుశస్తమః ' (ఋ.సం. 1-16-7) ఇతి ప్రమాణ్యాః ।
పూషణ్వతే తేచకృమా కరమ్భం (ఋ.సం. 3-52-7) ఇతీన్ద్రవజ్రాయాః ।
స్తుహిశ్రుతం గర్త సదం యువానం (ఋ.సం.2-33-11) ఇత్యుపేన్ద్రవజ్రాయాః ।
అమీచ ఋక్షానిహితాసఉచ్చా,
నక్తం దదృశ్రే కుహచిద్దివేయుః । (ఋ.సం.1-24-10) ఇత్యుపజాతేః ।
ఇన్ద్రాసోమాద్దుష్కృ క్షేమాస్తుగం భూత్ (ఋ.సం.7-104-7) ఇతి శాలిన్యాః ।
ఆ దేవానామభవః కేతురగ్నే (ఋ.సం.3-1-17) ఇతి వాతోర్మ్యాః ।
రథం న దుర్గాద్వసవః సుదానవః (ఋ.సం.1-106-5) ఇతి వంశస్థస్య ।
యువా హ సన్తా ప్రథమం వి జజ్ఞతుః (ఋ.సం.9-68-5) ఇతీన్ద్రవంశాయాః ।
అథాన ఇన్ద్రసోమపా - గిరాముపశ్రుతిం చర । (ఋ.సం.1-10-3) ఇతి నరాచస్య।

ఏవమేవాన్యేషామపి వృత్తానాం మూలభూతాః పాదాశ్చార్ధర్చాశ్చ తత్ర తత్ర ఉపలభ్యన్తే। తతశ్చ వేద ఏవ మూలం లౌకికానామపి ఛన్దసామితి యుక్త మిత్యుత్పశ్యామః॥" పం. అనంతయజ్ఞేశ్వరధూపకర్.

సకల విధలౌకిక వృత్త ఛందస్సులకు గూడ వేదమేమూలము.

సంస్కృత ఛందస్సులు, ప్రాకృతములోనికి ఇతర భారతీయ దేశభాషలలోనికివి విశృంఖములుగా వ్యాపించినవి. దేశభాషల సంగీత సాహిత్య నాట్యశాస్త్ర సాంగత్యమువలన మాత్రా ఛందస్సులకు ఎక్కువ చోటు దొరికినది.

A15-11 - వైదిక ఛందస్సుల ఆధునిక వికారము :

పాశ్చాత్యులు కొందరు వైదిక ఛందస్సుల స్వరూపము స్థూలముగా తెలిసినప్పటికిన్నీ స్వతంత్రముగా ఇంగ్లీషు ప్రోసొడీ, పద్ధతిలో ఋగ్వేదమును తీసుకొని వెళ్ళు ప్రయత్నము చేసియున్నారు.

భారతీయుల సాంస్కృతిక చరిత్ర (cultural history) యొక్క రూపురేఖలు తీర్పువెమములో చేసిన పని భరతమాతకు నొసట సున్నపుబొట్టు పెట్టిన చందముగానున్నది. పాశ్చాత్య జీవనవ్యామోహితులై, మనవారు వేదముల ముఖ్యప్రయోజనముల దృష్టిని విస్మరించి భారతీయ వైదిక ఛందశ్శాస్త్ర అధ్యయనమును వీడి దూషిత మార్గమునవలంబింపకుండుటకు విషవృక్షము వంటి "VEDIC METRE " గ్రంథము అయిష్టముతోనే పరిచయము చేయబోవుచున్నాను.

A16 - గద్యపద్య సమన్వయము

మా॥ వాచ్యృష్టపి వాగుచ్చరతి -(నిరుక్తంలో బ్రాహ్మణమని)

శ్లో॥ మయరస్తజభ్నగైర్లాన్తైరేభిర్దశభిరక్షరై : ।
సమస్తం వాఙ్మయం వ్యాప్తం త్రైలోక్యమివ విష్ణునా ॥ వృ.ర.1-6

A16 - 01 -ఛందోవ్యాప్తి

భాషయందు, వైదిక భాషయందుగాని సంస్కృత ప్రాకృతాది ద్రవిడ భాషలయందు గాని వర్ణములన్నియును గురులక్షణములో లఘులక్షణములో కలిగియుండుట వలన వాఙ్మయమన్తయును ఛందోగణములకు లోబడి, ఏదో ఒక విధమైన పద్యలక్షణము ప్రదర్శించును. పదములు ఏకాక్షరముతో ప్రారంభించిన 'మా' ఛందస్సు యొక్క ఒకే పాదమగును. చతురక్షరమైన పదముగాని, వాక్యముగాని 'మా' అనబడు ప్రథమ ఛందస్సు 4 పాదములగును. ఇట్లే పెద్దవాక్యములకు తెలియవలెను. 'ఉక్తం' ఛందస్సు గూడ నిదియే. పాదపాదమునకు అర్థము వెదుకవలదు. పరీక్షలో పద్యభాగమునిచ్చి ఇది ఏ వృత్తభాగమో (లేదా ఏ పద్య భాగమో) తెలుసుకొనుడని ప్రశ్నవేయుట గలదు. ఇచ్చిన భాగమును గురులఘువులుగా వ్రాసుకొని గణవిభజనము చేసుకుని ఫలానా వృత్తం అని చెప్పుట సాధ్యము. దీనిని SCANSION అందురు. లోకములోనున్న వచన మంతయును ఛందశ్శాస్త్రరీత్యా పద్యలక్షణమును ఛందస్సంబంధమును త్రోసివేయజాలదు. ఛందస్సు విక్రమించి అకారాది క్షకారాన్తములో ఏర్పడిన వాఙ్మయమును అధిష్ఠించియున్నది. విస్తరించి యున్నది. ఆచ్ఛాదించియున్నది. ఆచ్ఛాదనము చేసిన వస్తువు తిరోధానమగును. అనగా అదృశ్యమగును, మాడజాలము. ఇచ్చట ఆచ్ఛాదనము వస్త్రఛత్రాదులు మనిషిని రక్షించినట్లు గద్యమును పద్యమును మంత్రమును మనుష్యవాక్కును రక్షించును. ఛందోవిజ్ఞానముతో ప్రయోగింపబడినప్పటనే రక్షణ, మునులు వాజ్నియమముగలిగి వృథా వాక్ప్రయోగము చేయక సత్యవ్రతులై సమాధినిష్ఠులై దర్శించినవి ఆమ్నాయములు. ప్రయోగకాలములో ప్రయోక్తకు రక్షణ కల్పించును, ఛన్దఃశాస్త్రము శాసనరూపముగుట వలన ఆమ్నాయ పాఠముల స్వరూపమును రక్షించుట ఆశించిన ప్రయోజనము.

కవిగాని శాస్త్రకారుడు గాని ఛందస్సులనుద్దేశించి వ్రాయకపోయినను - మేము పద్యముల నడుములు విరగఁగొట్టి నడక చెడగొట్టి కుంటుతూమిమ్మల్ని గూడా కుంటినడక

నడిపిస్తాం అనే వారుండినను, ఛందస్సు ఉండనేవుంది.

నానారకముల వైషమ్యం, 5,7,9,11 పాదములు. పాదములకు వర్ణం సంఖ్యగాని, పాదవశాత్తు నియమములుగాని లేక అంతవరకు చెప్పబడిన ఛందోలక్షణములను అతిక్రమించియున్నది—'గాథా' అని మరియొక లక్షణము చెప్పబడెను. పాదవిభజనంలేక పోవటం జరిగినచో గద్యయగుచున్నది.

A16 - 02 -గాథా : 'అత్రానుక్తంగాథా' (పిం.సూ. ౮ -౯)

శ్లో॥ విషమాక్షరపాదం పాదైరసమం 'దశధర్మ'వత్
యుచ్ఛన్దోనోక్తమత్ర గాథేతి తత్సూరిభిః ప్రోక్తమ్ ॥ (వృ.ర-5-12)

శేషంగాథాస్త్రిభిః షడ్భిశ్చరణైశ్చోపలక్షితాః॥ (వృర-1-18)

ఇవి దండకలక్షణ కథనానంతరము 3,6,5,7 పాదములు గలిగి పాదవైషమ్యంగల ఛందస్సులకు గాథయని చెప్పి, తరువాత అన్ని లక్షణములకు అతీతమైన ఛందస్సులను 'గాథా' అని వర్ణించిరి. దీనికి మహాభారతంలో ఉన్న -

దశధర్మం నజానన్తి ధృతరాష్ట్ర ! నిబోధ తాన్ ।
మత్తః ప్రమత్త ఉన్మత్తః శ్రాన్తః క్రుద్ధో బుభుక్షితః ॥
త్వరమాణశ్చ భీరుశ్చ లుబ్ధః కామీ చ తే దశ ఇతి।
ఈ ఉదాహరణము - (షట్పదగాథా)

A16 - 03 -గద్యలు :-

గద్యలను ప్రవేశపెట్టుటకు ముందు - గద్యలకు దారితీయుచున్న (1) విషమ ఛందస్సులు (2) గర్భవృత్తములు (3) భిన్నవృత్త సంయోగ జన్యములు (4) వృత్తాఽఽవృత్తి వృత్తములు (5) విలోమ పఠజాయమానవృత్తములు (6) గద్యాంతర్గత వృత్తముల సంగ్రహము చూపుచున్నాము.

ఈ వృత్తరహస్యములు తెలిసిన తరువాత వృత్త సుగంధము గద్యలయందు గూడ ఆఘ్రాణింపగలరు.

A16 - 04 -విషమఛందస్సులు:

పింగళఛందఃసూత్రములో పాదః అను సూత్రము తరువాత ఋక్ఛందస్సులు అనగా ఆర్షపాదఛందస్సులు చూపబడినవి. వీనియందు వైషమ్యమును పరిశీలింపవలెను. వార్ణిక గణములు లేకపోయినను వృత్తాత్మకత్వము గలదు. (ఋక్సంహిత) పాదాక్షర సంఖ్య ప్రతి పాదములో సమానముగా నుండకపోవుట చేతనే విషమత్వము. అక్షర పరిమాణ భేదమును బట్టియే వీనిని విషమవృత్తములనుట- ఇవియే లౌకిక ఛందస్సులలో గూడ ఇంకా విరివిగా ఉన్న విషమ ఛందస్సులకు బీజము. నవకవితలో మాత్రా సామంజస్యము కనిపించినను, వార్ణికంగా వైషమ్యము చాలగనుపించును.

A. వైదిక ఛందస్సులలో వైషమ్యమునకు ఉదాహరణములు :

8 8 11 8 8	మధ్యేజ్యోతిస్త్రిష్టుప్	A2
8 8 8 12	ఉపరిష్టాద్బృహతి	A2
8 12 8 8	న్యంకుసారిణీబృహతి	A2
12 8 8	త్రిపాద్ అనుష్టుప్	సూ 5-25
9 9 6	నాగీ గాయత్రి	సూ 4-12

ఋగ్వేదములోనేగాక అర్ధసమవిషమవర్ణవృత్తములు ఇతరత్ర యెక్కువ వైషమ్యము గూడ చూపుటచే నాయా వేదభాగములందలివి (ఋక్కులు) వృత్తములు అన్న విషయం చప్పున స్ఫురించదు.

B.లౌకిక ఛందస్సులలో (1) పాదముల అక్షరసంఖ్య సమానముగా నుండనిచో వైషమ్యము. (2) గణములు - వానిక్రమము మారినచో ఒకటే ఛందస్సు ఐనను వృత్తనామము భేదించును.

అతిధృతి ఛందస్సు - 19 అక్షరాల వృత్తములే ఇవి. శార్దూలవిక్రీడితము, మేఘవిస్ఫూర్జితము, ఛాయా అన్నీ అతి ధృతులే గాని గణక్రమములో భేదమున్నది. ఈ మూడు వృత్తముల పూర్తి పాదములు యధేచ్ఛంగా సంయోజనము చేసి ఒక చతుష్పాద-అతి ధృతి మనము చేసుకున్నా విషమవృత్తమే.

(3) సమవృత్తమొకటే అయినను కొందరు ఛందశ్శాస్త్రకారులు యత్యక్షర నియమమును వారు ప్రతిపాదించినది వేఱుగా నుండుట చేత వృత్తానికి మఱొక పేరు పెట్టియున్నారు. చాల ఉదాహరణములు గలవు.

A16 - 05 -గర్భవృత్తములు:-

వైదిక ఛందస్సులందు ఉదా. ఉపరిష్టాద్బృహతిలో 3 గాయత్రి పాదములు ఒక జగతి పాదము, మధ్యేజ్యోతిస్త్రిష్టుప్, 8,8,11,8,8, ఇచ్చట త్రిష్టుప్ పాదము ఒకటి కలిసినది. ఈ పద్ధతియే లౌకిక వార్ణిక గణఛందస్సులలో చూడవచ్చును.

ప్రమాణికా రెండుపాదములు

ఉదా: ప్రమాణికా పదద్వయం,

వదన్తిపఞ్చచామరమ్ ।

జ ర లగ

పఞ్చచామరవృత్తం ఒకటే పాదము

। ప్రమాణికా పదద్వయం వదన్తిపఞ్చచామరమ్ ॥

జ ర జ ర జ గ

సమీకరణం : జరలగ + జరలగ = జరజరజగ

ఇచ్చట సమవృత్తపాదసంయోగము చూపియున్నారు.

ఉదా:- శీర్ణఘ్రాణాంఘ్రిపాణీన్	- కిర్మీరవృత్తం	మరగ
వ్రణిభిరపఘనైః	- మధు	ననగ
ఘర్ఘరావ్యక్తఘోషాన్	- భూరిధామా	రరగ

కిర్మీర+మధు+భూరిధామా = మరభనయయయ

ఈ ఉదాహరణం మయూరుడి సూర్యశతకం లోనిది.

స్రగ్ధరా లక్షణం - "మ్రభ్నైర్యానాంత్రయేణ త్రిముని యతియుతా స్రగ్ధరా కీర్తితేయమ్" ॥ ఛందోమం. 2 స్తబకం 21, మూడు వృత్తముల పాదాన్తములు ఎంతో పొందికగా సప్తమస్థాన స్రగ్ధరా వృత్తయతులకు సరిపోవుచున్నవి. ఈ సందర్భము కాకతాళీయము అనిపించదు సరికదా ఇట్టి శుభప్రద వృత్తముల కూడిక మహావృత్తముల జన్మ దాత్రియని చెప్పవలయును.

గద్యలలోను, వేదములలోను లౌకిక వృత్తములు గుర్తించు నిమిత్తము విభిన్నవృత్త సంయోగజన్య ఉదాహరణవులు మరి కొన్ని యివ్వబడునవి. వృత్తనామములు అపరిచితములుగాని ప్రమాణికములు గావనజాలము. ఇవి ఛందోమఞ్జరీ, వాగ్వల్లభము, మందారమరందము, రత్నమఞ్జూషా, ప్రాకృతపైంగలము, ఛందోఽనుశాసనము మున్నగు

ప్రసిద్ధ గ్రంథములలో చెప్పబడినవే. గ్రంథములు ప్రసిద్ధములైనను - ఉపలభ్యములుగాక పోవుటచే అప్రసిద్ధములను భ్రమగలుగుటకు వాస్కారము గలదు.

A16 - 06 - భిన్నవృత్త సంయోగజన్యములు

క్రౌఞ్చపదా	= చమ్పకమాలా + మణిగుణనికరః
25వ ఛందస్సు	= భమసగ + ననననస
	= భమసభ నననననగ
శార్దూలవిక్రీడితము	= పీథీ + కుహీ + రాజరాజీ
19వ ఛందస్సు	= మస + జస + తతగ
	= మసజసతతగ
స్రగ్ధరా	= నిర్ముక్తమాలా + హంసమాలా
21వ ఛందస్సు	= మరభనలగ + రరగ
	= మరభన యయయ

A16 - 07 -వృత్తావృత్తివృత్తములు:-

సమానికా x 2	= చిత్ర (వా.వ)
ప్రమాణికా x 2	= పంచచామరము
ద్రుతవిలంబితం x 2	= శమ్బరమ్ (వా.వ)
భామినీ x 2	= మేదురన్త (వా.వ)
పఙ్క్తి x 2	= చమ్పకమాలా (వృ.ర) భమస గగ

A16 - 08 -విలోమపాఠజాయమాన వృత్తములు :

హ (గణము)	UI	వ	IU (గణము)
సార	UI	మహీ	IU
త్రవు	UUII	భ్రమరీ	IIUU
ఇన్ద్రవజ్రా	UUI UUI IUI UU	ఈహామృగీ	UUI UII UUI UU
	త త జ గగ		త భ త గగ
పంచచామరం	జరజరజగ	చిత్రం	రజ రజ రల

ఇంకను చాల ఉదాహరణములు దొరకును.

A16 - 09 - గద్యాంతర్గత వృత్తములు

అల్పాక్షర వృత్తములతో ప్రారంభోదాహరణములు

శ్రీః	గ	మహీ	లగ	
స్ను	ల	సార	గల	ఇవి అన్నియును సర్వసాధారణ
స్త్రీ	గగ	మధు	లల	వృత్తములు గావు.
కామ	గగ			

యే యం నో భూః సాకిం తేభూత్ ? -- వాక్యము
ఇందులో యే ఒక్క అక్షరమైనను శ్రీవృత్తపాదమే
పాదమును చిన్నగీత '-' తో వివక్ష చేయుచున్నాను.

యే - యం । '।' నిలువుగీత రెండవ పాదములచివర అర్ధవృత్తచిహ్నము.
నో - భూః ॥ రెండు నిలువుగీతలు చతుష్పాద్వృత్త సమాప్తి, ఇది 'శ్రీ'వృత్తము.

సా - కిం ।
తే - ఉభూత్ ॥ 2వ శ్రీవృత్తము.
యేయం - నో భూః ।
సా కిం - తే ఉభూత్ ॥ స్త్రీవృత్తం ఒకటే

యేయం నో భూః - సాకింతేఉభూత్ । ఇది కన్యావృత్తపాదద్వయం అనగా అర్ధవృత్తము. దీనిని ఒకటే పాదముగా తీసుకోవచ్చును. దిగువ చూడుడు.

యేయం నో భూః సాకింతేఉభూత్ - అష్టాక్షరత్వం చేత అనుష్టుప్ పాదము.
గణవశాత్తు మ మ గ గ, విద్యున్మాలా వృత్తములో ఒక పాదమే.

దీనిని అర్ధపాదముగా తీసుకుంటే 16 వ ఛందస్సు అష్టి క్రిందకు వస్తుంది. ఛం.మం. 2స్తబకము 16 గురువుల ఛందస్సు - సూ॥ యస్మిన్సర్వేగా రాజన్తే బ్రహ్మాద్యంతం రూపంనామ।

యేయం ... . అర్ధపాదమగుటచేసి ''బ్రహ్మరూపం'' అనువృత్తము తాలూకు అర్థ భాగము.

ప్రతి వాక్యము గూడ ప్రస్తారవశాత్తు సమానశాస్త్రములచే చెప్పబడిన వృత్తముల యొక్క గుణితమో, శ్రీవృత్తద్వయం చూశారు గదా ; వృత్తమో, స్త్రీ వృత్తం వలె; అర్ధవృత్తమో పాదవృత్తమో, పాదార్ధమో యీప్రకారము ఏదో ఒకటి కావడానికి అవకాశము ఉన్నది.

విషమ పాదముల కల్పన ప్రామాణిక గ్రంథములలో సూచింపబడినదే.

1. ఛన్దస్సు ఏ పాదమునాకాపాదముగా నెఱుగుట.

2. లో అతిఛందస్సులనుటకు పాదములు ఐదు నుండి ఏడు వరకు ఇంకా ఎక్కువ పాదములు గల ఋక్కులు చూపియేయున్నారు.

1. ఛన్ద ఏకపాదికమ్ । (అగ్నిపురాణం, 330-2)

2. పఞ్చపఞ్చ్యే ... షట్ సప్తేత్యతిచ్ఛన్దసామ్ ॥ (శాం. శ్రౌ.సూ 7-27)

A16 - 10 - గద్యలక్షణమ్ :-

సూ॥ వృత్తమ్, సమమర్ధసమం విషమఞ్చ । (పి.సూ .౫-౧౧,-౧౨)

అక్షరయోయస్య .... విశారదాః (వృ ర. 1-14-16)

గద్య వాక్యములలో ఏదో ఒకటైనా అడుగడుగునా ప్రసిద్ధముగాగాని అప్రసిద్ధముగాగాని ఉన్న వృత్త భాగము ఉండును.

సాహిత్యదర్పణంలో గద్య లక్షణము చెప్పబడినది.

శ్లో ॥ వృత్త బన్ధోజ్ఝితం గద్యం ముక్తకం, వృత్తగన్ధి చ ।

భవేదుత్కలికా ప్రాయం చూర్ణకం చ చతుర్విధమ్ ॥ సా.ద.6-566

గద్య నాలుగు విధములు - పూర్వాచార్యులు వృత్తగన్ధి గద్యలోమాత్రమే వృత్తభాగములుండుట గుర్తించిరి. గద్యవాక్యములలో వృత్తములు సరిపోవుట చూచితిమి గనుక మిగిలిన గద్యలలో వృత్తములు ఇముడ జాలవనుట సరికాదు. పూర్వాచార్యులు వృత్తగన్ధిలో గూడ ప్రసిద్ధఛన్దస్సులనే అన్వేషించిరి - తదితర లక్షణకారులు చెప్పిన జాతులు గూడ గ్రహించినచో ఒక్క గద్య గూడ వృత్తగర్భితం గానిది కానరాదు - అని చెప్పవచ్చును.

A16 - 11 - వృత్తగన్ధి గద్య -

జయతు భువననాథః ప్రార్థ్యమానః సురౌఘైరవనతాంసలాంసైః ప్రకృతమను విధేయ తాత్పర్యప్రయుక్తమానసైః స్వపరిరక్షణ దక్షతామనువిచిన్త్య స్వార్థార్థవాహ పరివారకత్వమువ గమ్య కృపాలు తైకనిధిరధిభువనమనిశమ్ ।

జయతు .... సురౌఘైః వరకు ప్రారంభంలో మాలినీ వృత్తం.(1)
ఒక పాదం చూపియే వృత్తగన్ధి యున్నాడు - దుఃఖ భఞ్జనుడు.

	గద్యభాగము	వృత్తము పేరు
1.	జయతుభువ సురౌఘైః	మాలిని
2.	అవనతాంసలాంసైః	ప్రకాశితా(భరత)
3.	ప్రకృతమను.... ర్య	కుపురుషజనితా (వృ.ర)
4.	ప్రయుక్తమానసైః	వలీముఖీ
5.	స్వపరి .... క్షతామ్	కరశయు (వా.వ)
6.	అనువిచిన్త్య	కలలి (వా.వ)
7.	స్వార్థార్థవాహ	కిఙ్కర్కి (వా.వ)
8.	పరివారకత్వ	మధుమారకం (వా.వ)
9.	మవగమ్య	కారు పీరుచ (వా.వ)
10.	కృపాలుతైకనిధి	స్తరధి (వా.వ)
11.	రధిభువన మనిశం	హరిపదం (వా.వ) హ్రాతపదం చ.

వా.వ.అని చూపిన లక్షణములు - వాగ్వల్లభంలో దుఃఖభఞ్జన కవి వర్ణించినాడు.

A16-12 - ముక్తక గద్యలో వృత్తములు

ఈ ఉదాహరణకి వృత్తగన్ధి కాదనబడిన గద్యనొకదానిని తీసుకొంటిమి. గద్యభాగము స్వరూపము తెలుసుకొనవలెనన్న A1, A2, A3, A4 గాని C1, C2, C3, C4, C5, C6 గాని కలిపి చదువుకొనుడు.

ఇంకను పలువిధములుగా ముక్తక గద్యను విభజింపవచ్చును. వృ.ర.,శ్రు.బో., పిం.సూ; తప్పించి మిగిలినవి వాగ్వల్లభములోనివే.

A16-12 – ముక్తక గద్య

క్రమం	ఉదాహరణ గద్య ముక్కలు	వృత్తములు			
		లక్షణము	ప్రకారాంతరముల పేర్లు		
			A	B	C
A_1	స జయతి జగతాం	ననగ	మధుమతి	-	-
B_1	స జయతి	నల	-	పటు	-
C_1	స	ల	-	-	స్ను
A_2	విధాతా సమస్తం మేనపాలితం	యయరలగ	ప్రతాపావతార	-	-
B_2	జగతాం విధాతా	సయ	-	కమనీ	-
C_2	జయతి జగతాం	నస	-	-	సరి
A_3	భువనం తస్మై	స గ గ	ప్రగుణమ్	-	-
B_3	సమస్తం యేన పాలితం	య ర ల గ	-	అనుష్టుప్	-
C_3	విధాతా సమస్తం	య య	-	-	సోమరాజీ
A_4	నమోస్తు సతతం	జ స	కుహా	-	-
B_4	భువనం తస్మై నమో	స త గ	-	మాయావినీ	-
C_4	యేనపాలితం	రలగ	-	-	వైనసమ్
A_5	-	-	-	-	
B_5	ఉస్తు సతతమ్	న గ	-	సతీ	-
C_5	భువనం	స	-	-	రమణ
A_6	-	-	-	-	-
B_6	-	-	-	-	-
C_6	తస్మై నమోఽస్తు సతతమ్	త భ ల గ	-	-	వితానం

A16-13 - గద్య ప్రక్రియలు

గద్యప్రక్రియలను గురించి గఙ్గాదాసు తన ఛందోమఞ్జరి షష్ఠస్తబకారంభంలో:-

1. శ్లో॥ పద్యం గద్య మితి ప్రాహుర్వాఙ్మయం ద్వివిధం బుధాః ।
ప్రాగుక్తలక్షణం పద్యం, గద్యం సమ్ప్రతి గద్యతే ॥ 1॥

శ్లో॥ అపాదః పదసన్తానో గద్యం తత్తు త్రిధా మతమ్ ।
చూర్ణకోత్కలికాప్రాయవృత్తగన్ధిప్రభేదతః ॥2॥

శ్లో॥ అకఠోరాక్షరం స్వల్పసమాసం చూర్ణకం విదుః ।
తత్తువైదర్భరీతిస్థం హృద్యతరం భవేత్ ॥3॥

శ్లో॥ భవేదుత్కలికాప్రాయం సమాసాఢ్యం దృఢాక్షరమ్ ।
వృత్తైక దేశ సమ్బన్ధా ద్వృత్తగన్ధి పునః స్మృతమ్ ॥ 4॥

A16-14 - చూర్ణకం -

"స హి త్రయాణామేవ జగతాం గతిః పరమపురుషః పురుషోత్తమో దృప్తదానవభరణే భఙ్గురాఙ్గీ మవని మవలోక్య కరుణార్ద్రహృదయస్తయా. భారమవతారయితుం రామకృష్ణ స్వరూపేణాంశతో యదువంశేఽవతార । యస్తు ప్రసఙ్గే నాఽపి స్మృతోఽభ్యర్చితో వా గృహీతనామా పుంసాం సంసారసాగరపారమవలోకయతి।"- కోమలాక్షరములు, అల్పసమాసములు గలిగి వైదర్భీరీతిలో నుండుట దీని గుణము. ఇది సుందరము.

A16-15 - ఉత్కలికాప్రాయం -

ప్రణిపాత ప్రవణ సప్రధానాశేషసురాదివృన్దసౌన్దర్య ప్రకటకిరీటకోటినివిష్ట స్పష్టమణిమయూఖచ్ఛటాచ్ఛురితచరణనఖచక్ర ! విక్రమోద్దామవామపాదాఙ్గుష్ఠ నఖరశిఖర ఖణ్డిత బ్రహ్మాణ్డవివరనిస్సరచ్ఛరదమృతకరప్రకరభాసుర సురవాహినీప్రవాహపవిత్రీ కృతవిష్టపత్రితయ కైటభారే ! క్రూరతర సంసార సాగరనానాప్రకారావర్త వివర్తమాన విగ్రహం మామనుగృహాణ।

దీని యందు సమాస బాహుళ్యమును, స్పర్శములందు వర్గద్వితీయ వర్గచతుర్థ భూయిష్ఠముగను సంయుక్తాక్షర షకారాది కఠోర వర్ణక్లిష్టముగ నుండి, దూరాన్వయమును, క్లిష్టాన్వయమును గూడా చేసుకొనవలసిన గద్య ఉత్కలికాప్రాయ గద్య.

A16-16 - వృత్తగన్ధి గద్య

జయ జయ జనార్దన! సుకృతి మనస్తడాగవికస్వర చరణ పద్మ ! పద్మపత్రనయన! పద్మాపద్మినీ వినోదరాజహంస! భాస్వరయశః పటలపూరితభువనకుహర! హరకమలాసనాది వృన్దారక వృన్దవన్దనీయపదారవిన్ద ద్వంద్వ। ద్వన్ద్వ నిర్ముక్త యోగీన్ద్ర హృదయమన్దిరా విష్కృత నిరఞ్జన జ్యోతిః స్వరూప ! విశ్వరూప! అనాథనాథ! మామనవధిభవదుఃఖవ్యాకులం రక్ష ! ఇది ఛందోమంజరి ఉదాహరణము.

దీనియందు పద్య ఖండములు, పద్యపాద ఖండములు మనము చదువునప్పుడు స్వయం వ్యక్తములగుచు పద్యనడకల వయ్యారములు గులుకుట ఈ గద్య లక్షణము. వివిధ ప్రాసాలంకారములు, యమకములు, ముక్తపదగ్రస్తములు, వర్గపఞ్చమాక్షరములు, అను నాసికాక్షరములు ధ్వన్యను కరణములు చేరి గద్యము, గద్యమో పద్యమో యెఱుగ జాలనట్లుండును.

వైదికులు కల్పములందు ప్రయోగించు గద్యలను సంగ్రహముగా చూపుచున్నాను. ఉదాహరణములు.

A16-17 - లఘు చూర్ణికా

స్వస్త్యష్టాశీతి సహస్రాణాం ద్విజగురుదైవత్యానాం - సమస్తజగదాధార మహామండూక కూర్మయజ్ఞవరాహ శేష పృథ్వీనాం పురందర పావకయమనిర్ఋతివరుణ ..... నిరంతరమనుకూలాః శుభాశ్శోభనాః। అస్యముహూర్తస్య ...... వరదాభవంతు।

యా.స్మా. 350 పే

A16-18 - మహాచూర్ణిక

స్వస్త్యష్టాశీతి ..... దైవత్యానాం. పురుహూతహుతవహ దండధరనిశాచరపాశపాణి .... వరదా భవంతు। యా.స్మా.351 పే

A16-19 - మహాసంకల్పః

అస్యశ్రీమదాది నారాయణస్య .... సహిరణ్యోదక కన్యా మహాదానం కరిష్యే।

యాజ.స్మార్తానుక్రమణిక, బందరు, 346-350 పే.

A16-20 - ఆశీర్వాదగద్య

ఇమౌదమ్పతీవన్దారుక బృన్దారక బృన్దాగ్రగణ్య కోటీరకోటి తట ఘటిత చటులమణి పటల .... ప్రభావౌ భూయాస్తామితి భవన్తోమహాన్తోఽను గృహ్ణన్తు । ఉదకశాన్త్యాది. పు.౨౩౪

A16-21 - వేంకటేశ్వర గద్య (టి.టి.డి)-

A16-22 - నాటకములు :

నాటకరంగంలో నాందీ, ప్రస్తావనా, ఏకపాత్రాగద్యలు అన్ని భాషలలోను దొరకును. గద్యలో పద్యభాగములుండుట చేతనే గాక గద్యలకు సంగీతము కూర్చి చదువుటగలదు.

A16-23 - హరికథ:

హరికథా కాలక్షేపములో గద్యకు - వాద్యానుసరణముతో నానారాగములను
* చేస్తున్నారు, కవిత్వాన్ని (పద్యమును) సంగీతముతో భావప్రకటనమని
వచనమునకు సంగీతం చేర్చుట అసమంజసం కాదు గనుకనే - గద్యరూపకమైనను కవిత్వమనుచున్నారు. కవిత్వమున్నప్పుడు గద్యలో ఛందస్సులు గర్భితములైనప్పుడు పద్యమనుట దోషము కాదు. బహుపద్యత్వం వచ్చింది గదా! మంచి ఛందస్సు గల వృత్తమును గాని, గేయముగాని సరియైనవరుసతో రాగంతో పాడక సాహిత్యమును హత్య చేయువారు లేరా? ఏమాత్రము లయ లేక గమనశీలతకు నోచుకోని పద్యమును గూడా సమర్థవంతముగా రాగతాళములతో చక్కగ గానముచేయగల విద్వాంసులు గూడ ఉన్నారు. ఛందస్సులకును, సంగీతంలో రాగములకును హావభావాభినయ నృత్య విషయములకును సంబంధము గలదు. భరతముని సుమారు ఏబది ఛందస్సులను గ్రహించి ఏ ఛందస్సు ఎక్కడ ప్రయోగించుట మిక్కిలి యోగ్యమో వ్రాసి యున్నాడు.

గద్యాత్మకములుగాఉన్న యజుర్వేదానువాకములకు, వైదిక ఛందోనియమముల ప్రకారము (అక్షరతః- ఋగాత్మకముగా, ఉభయాత్మకంగా ఉన్నచోట పాదతః గూడా) ఛందస్సులు వర్ణించుపద్ధతి ఈ నా గ్రంథములో విపులముగా చూపబడినది.

A16-24 - వ్యాకరణ - దర్శన సూత్ర గ్రంథములందు వృత్తములు

ఇక వృత్తములు (గ్లా అధికారములోనివి) ఉన్నట్లు

1. పాణిని వ్యాకరణం - 32 పాదములు 8 అధ్యాయాలు 3978 సూత్రాలు.

* చేస్తున్నారు కవిత్వాన్ని, (పద్యమును) సంగీతముతో భావప్రకటనమని

392 సూత్రాలకు వృత్తలక్షణాలు గలవట - 31కి ఉపపత్తి గలదు.
ముందు సూత్ర పాఠమిచ్చి వృత్తనామము వ్రాయుచున్నాను.

ఉదా: i. అదే ఙ్గణః - లాసినీ

ii. తృతీయాసమాసే - సోమరాజీ

iii. నీచైరనుదాత్తః - తనుమధ్యా

iv. ఆమన్త్రితం పూర్వమవిద్యమానవత్ - ఇన్ద్ర వంశా

2. పూర్వమీమాంసా (సూ.2-3-11; 2-1-43; 6-5-52)

i. సమాప్తిరవిశిష్టా - కుమారలలితా

ii. శేషే బ్రాహ్మణశబ్దః - మదలేఖా

iii. ప్రయోగాన్తరే వోభయానుగ్రహస్స్యాత్ - భుజంగప్రయాతం.

3. సాఙ్ఖ్యదర్శనసూత్రములో - 3-23; 6-25;

i. జ్ఞానాన్ముక్తిః - కన్యా

ii. ధ్యానం నిర్విషయం మనః । - అనుష్టుప్ సమపాదవృత్తం.

4. న్యాయదర్శనము - (3-1-34)

i. మహదనుగ్రహణాత్ - మధుమతీ

5. వైశేషికము - (8-1-1)

i. ద్రవ్యేషు జ్ఞానం వ్యాఖ్యాతమ్ । - విద్యున్మాలా.

6. వేదాంతదర్శనము - 1-1-5-9; 2-1-3-9;

i. స్వాప్యయాత్ - మృగీ

ii. న తు దృష్టాన్తభావాత్ - హంసమాలా

A16-25 - సారాంశము :

సమస్తవాఙ్మయము గ్లా - సూత్రాధికారములో నుండుటవలన గద్య పద్య లక్షణములు తిలతండులములవలె కలిగియున్నది. ఈ అనుబంధము ద్వారా ఛందస్సులవేగాక, వృత్తములను గద్యప్రాయమగు సూత్రములలోను మంత్రములలోను, బ్రాహ్మణ వాక్యములలోను, గద్యాత్మక (యజుస్సులు) పద్యాత్మక (ఋక్కులు) ఉభయాత్మక (రెండుసుగల) యజుర్వేదాను వాకములలోను గూడ దర్శింపవచ్చునని నిరూపింపబడెను.

A17 – బృహద్వృత్తము –

A17-01 - 26వ ఛందస్సులో వార్ణిక వృత్తము

పింగళ ఛందశ్శాస్త్రము ధీశ్రీస్త్రీమ్‌తో త్ర్యక్షరాత్మక గణముల లక్ష్యలక్షణ ప్రతిపాదక సూత్రములతో ప్రారంభింపబడినది. ''మయరసతజభనలగ – సంమితం భ్రమతి వాఙ్మయం జగతియస్య, సజయతి పింగలనాగః ... ...'' జగత్తులో లౌకిక వైదిక వాఙ్మయములు రెండును తావన్మాత్ర గణనిర్దేశముతో పరిమితాక్షరములైనవి.

మయరసతజభనలగం అను వృత్తలక్షణమునకు లక్ష్యవృత్తము యొక్క పాదము చూడుడు. ఇది మకారాది సంజ్ఞలు వదలివేసి సంజ్ఞిపదములతో నేర్పడినది.

"ధీశ్రీస్త్రీ వరాసాకాగుహావసుధా సాతేక్ష్వకదానకింవద న హసగ్ర్హే"॥

దీని యందు 26 అక్షరములున్నవి – ఉత్కృతి ఛందస్సు 26 x 4 = 104 మొత్తం అక్షరములున్నవి. ఉత్కృతి వరకు ఉన్న లౌకిక ఛందస్సులలో నిముడని వానిని గాథా శబ్దముతో వ్యవహరింతురు. వేదమన్త్రములు 104 అక్షరములు మించక పోవుట చేత 26 అక్షరముల వరకే వార్ణిక ఛందస్సులు సూత్రీకరింపబడెను. ఛందశ్శాస్త్రకారుల యొక్క సమ్మతిగలదు. ఋగాత్మకమన్త్రములు 104 కంటె పొడవు లేవు. కొన్ని యాజుష మన్త్రములయనువాకములు బహుదీర్ఘములు. పొడవైనమన్త్రములను ప్రయోగకారులు యజుస్సులుగా విభజించుటవలన వినియోగములందు 104 పరిమితిమించక కేవల అక్షరగణానుసారి ఛందముల పరిధిలోనికి వచ్చును. అందుకే, ధీశ్రీ .... గ్ర్హే ॥ అను సూత్రసమూహము 26 అక్షరముల వరకు సీమితము చేసినది. ఈ చెప్పిన పైంగల వృత్త పాదము 6,71,08,864 వృత్త ఛందస్సులలో నిది యొకటి.

కా, క్వ, కదా, కిం ప్రశ్నార్థకవములు గురుశిష్యప్రశ్నోత్తరాత్మక సంవాదరూపముగ హలాయుధుడు మనోహరముగ చూపియున్నాడు.

"Halayudha indeed tries to extract sense out of these sutras in his comments Pingala Sutra.1-15; but the artificial nature of the explanations is quite evident."

Prof. H.D.VELANKAR's in introduction of the Chandonusasana.

ఇది కేవలం లక్షణ ప్రతిపాదనార్థమై యిచ్చిన వాక్యముగాదు. మఱియును 26

సంఖ్యమహాత్వమును చూడుడు. హలాయుధుడు వ్రాసిన యర్థములో నేకీభవించక కేవలం ఇది హలాయుధుని వివరణము కృత్రిమమని త్రోసివేయుటకు వీలులేదు.

మయరసతజభనలగ వృత్తపాదము మొత్తము గాని భాగములు గాని అసాధారణ క్రమములో నుండుట చేత పద్యపఠన సౌకర్యము లేక యున్నది. మొదటనున్న మ-య గణముల క్రమము శుభప్రదమే. పఠన సౌకర్యముకొఱకు గణక్రమము నేర్పఱుపకపోవుట, లయకు ప్రాధాన్యము నీయకపోవుట - కేవలం అక్షరగణనను పాటించుటవలన ధీశ్రీస్త్రీ వైదిక ఛందస్సునకు ప్రతీకముగా నుండి లౌకిక పద్యఛందస్సునకు ప్రారంభముగానున్నది.

A17- 02 ప్రత్యయము - లఘువిధి

పింగళుడు చెప్పిన అత్యంత పెద్ద వృత్త లక్షణము దశవర్ణసూచితము - ఉత్కృతి (26). "ధీశ్రీస్త్రీమరాసాకాగుహావముధాసాతేక్ష్వకదానటింవద నహస గ్రాహే" ॥ - పింగళ ప్రోక్తము. ఈ పాదము దాని లక్ష్యమే :- ప్రస్తారవశాత్తు n =26 వ ఛందస్సులో 6,71,08,864= వృత్తములు గలవు. అట్లే 1 నుండి 26వ ఛందస్సు వరకు ప్రస్తారవశాత్తు వచ్చు (సమ) వృత్తముల మొత్తము సంఖ్య 13,42,17,726 (=N)

పైన $N = 2x2^n-2$, ఇందులో n ప్రస్తార వృత్తఛందస్సు ఉదా : 26 సంఖ్య ధీశ్రీస్త్రీ....వృత్తమునకు - 3,32,12,041 ఇది ఉద్దిష్టవిధానము ప్రకారము వచ్చిన సంఖ్య. 26వ ఛందస్సులో 6, 71, 08, 864 వృత్తములుండగా మూడు నాలుగు వృత్తములకు మాత్రము శాస్త్రకారులు పేర్లిడిరి. ఈ వృత్తమును ఉద్దిష్టసంఖ్యలోనే గుర్తెరుగవలయును. పేరులేనిది గదా! దీనిని 26వ ఛందస్సులో 3,32,12,041 వది అని చెప్పుకొనవలెను.

A17-03 - వైదిక ఛందస్సులో ప్రత్యయ చర్చయేల?

వృత్తలక్షణమునుండి ఛందస్సులో ఎన్నో వృత్తమో తెలుసుకొనుటకును, ఎన్నో వృత్తమో సంఖ్య చెప్పినప్పుడు మొత్తము ప్రస్తారము చేయకుండగ గురులఘువుల వరుస కనుగొనుటకు వలయు సామాన్య గణితమును పింగళ ప్రోక్త పాదమునే తీసుకొని చూపబోవుచున్నాము.

A17-05 - ప్రత్యయ ఉదాహరణము

లఘుస్థానం				ఉద్దిష్ట వృత్త సంఖ్యా జ్ఞానవిధి		వస్తలబ్ధి ప్రత్యయము		శేషి సంఖ్య వలన గురువు
	2^0	U	ధీ	ప్రథమాక్షరము	1	2)3,32,12,041+1	శేషి	U
	2^1	U	శ్రీ		2	2)1,66,06,021+1	శేషి	U
	2^2	U	స్త్రీ		3	2)83,03,011+1	శేషి	U
4	2^3	I	వ		4	2)41,51,506		I
		U	రా		5	2)20,75,753+1	శేషి	U
		U	హా		6	2)10,37,877+1	శేషి	U
		U	కా		7	2)5,18,939+1	శేషి	U
8	2^7	I	గు	128	8	2)2,59,470		I
		U	హో		9	2)1,29,735+1	శేషి	U
10	2^9	I	వ	512	10	2)64,868		I
11	2^{10}	I	ను	1024	11	2)32,434		I
		U	ధా		12	2)16,217+1	శేషి	U
		U	హా		13	2)8,109	శేషి	U
		U	తే		14	2)40,55+1	శేషి	U

15	2^{14}	I	కృ	16384	15	2)2028		I
16	2^{15}	I	క	32768	16	2)1014		I
		U	దా		17	2)507+1	శేషం	U
18	2^{17}	I	ప	131072	18	2)254		I
		U	కం		19	2)127+1	శేషం	U
20	2^{19}	I	వ	5,24288	20	2)64		I
21	2^{20}	I	ద	1048576	21	2)32		I
22	2^{21}	I	వ	2097152	22	2)16		I
23	2^{22}	I	హ	41,94,304	23	2)8		I
24	2^{23}	I	ప	83,88,608	24	2)4		I
25	2^{24}	I	గ్రి	1,67,77,216	25	2)2		I
		U	హీ	......	26	1	శేషం	U

మొత్తము 3,32,12,040 (దీనికి ఒకటి చేర్చవలెను)

గ.వ ఛందస్సులో సమవృత్తాలు = 2^n; $2^{26} = 6,71,08,864$

న్యాయముగా - ఇది లౌకిక ఛందః శ్శాస్త్రములో చివర వచ్చును. కానీ పింగళుడు వైదిక ఛందస్సు మొట్టమొదటనే వ్రాసిన పద్యము (పాదము) యొక్క అనువృత్తి చివరి అధ్యాయం చివరికి వచ్చినది. ఇచ్చట సంగ్రహముగా చెప్పక తప్పదు. మరియును వృత్తలక్షణముల మొదళ్లు వైదిక గ్రంథములలో చూపు ప్రయత్నమునకు ఇది ఉపష్టంభకముగుచున్నది.

ఇది పింగళసూత్రములో 1-12లో ఛందోవర్గమునకు అనగా లౌకిక - వైదికముల రెండింటికిని ఆవశ్యకమైనది - ప్రత్యయ విధానము అందుచేతనే ''శాస్త్రాదౌ'' శాస్త్రము మొదటనే గురు/లఘు నియమములును, గణములును చెప్పబడినవి. 6,7 ప్రత్యయ విధులలో రెండు మాత్రము ఉదాహరణలో చూపబడుచున్నవి.

అవి యేమనగా (1) ఉద్ది ష్టవృత్తసంఖ్య, (2) నష్టలబ్ధివిధియునువి.

A17-05 - ప్రత్యయ ఉదాహరణము (పేజి 316, 317)

1) ఛందస్సు సంఖ్య చెప్పి గురులఘువులక్రమము తెలిసిన అది ఎన్నవ వృత్తమో తెలుసుకొను ప్రక్రియ (ఎడమ) - లఘ్వక్షరముల స్థానములు సూచించు ప్రస్తార వృత్తముల మొత్తములన్నిటిని కూడి దానికి ఒకటి కలుపుట.

26 వర్ణముల ప్రస్తారములో ''ధీశ్రీ... ... వృత్తము 3,32,12,040 + 1 వదిగా తెలుగవలయును. ఇది 26 వ ఛందస్సని తెలిసెను గనుక వృత్తనామమునకు ప్రత్యామ్నాయము.

2) ఛందస్సు ఎన్నవదో, దానిలో ఇష్టవృత్త క్రమసంఖ్య తెలిసినచో ఆ వృత్తములో గురు లఘు క్రమము అనగా గణ క్రమము తెలుసుకొనుట. రెండవ ప్రక్రియ కుడి వైపున చూపబడినది. వృత్తక్రమ సంఖ్యను 2చే భాగాహారము, బేసి సంఖ్య వచ్చిన (మొదటి బేసిగా వున్నది గూడ) గురువుగా వేసుకొనవలెను - మిగిలినవి లఘువులు. భాగాహారము సాగించుటకు బేసి సంఖ్యలకు +1 కలుపుచు పోవలెను. బేసి సంఖ్య 1తో ముగించవలెను. బేసి సంఖ్య ఒకటి వలన 26వ అక్షరము గురువు. ఈ విధముగా గణ క్రమము ప్రస్తారము చేయకుండగనే తెలుసుకొనవచ్చును.

A18 - సప్తసంఖ్యా

అథర్వవేద సంహిత ప్రథమకాండ 'మేధాజనన'మను మొదటి సూక్తములో మొదటి మన్త్రము.
(అథర్వాఋషిః, అనుష్టుప్ఛందః, వాచస్పతిర్దేవతా)

యే త్రిషప్తాః పరియన్తి విశ్వారూపాణి బిభ్రతః ।
వాచస్పతిర్బలాతేషాం తన్వో అద్యదధాతు మే ॥ అథర్వ.సం.1-1-1

విశ్వమును వ్యాపించిన పదార్థములు రెండు విధములు. కానరానివి ఆత్మ, పరమాత్మ, కనిపించునవి అతి స్థావరములు, స్థావరములు జంగమములు.

వీని మూలకములు : పృథ్వి, అప, తేజ, వాయు, ఆకాశ తన్మాత్ర మరియు నహంకారములు. ఇవి సత్వ రజస్తమో గుణముల మూటితో ముప్పిరిగొన్నవి. 3 x 7 = 21 విధములు అగుచు విశ్వమంతయును చుట్టబెట్టినవి. నానారూపములు ధరించినవి. నా శరీరమునందు బుద్ధిరూపమైన బలమును త్రిస్సప్త విషయాత్మకమైన సౌష్ఠవమును నేడు వాచస్పతి నాకు ప్రసాదించును గాక అని ప్రార్థన.

పింగళ మహర్షి లక్ష్యలక్షణాత్మకమగు తన బృహద్వృత్తములో మొదటి అక్షరము ''ధీ''ని అందుచేతనే యుంచినాడు. ధీశ్రీస్త్రీమ్.

కొన్ని బ్రాహ్మణగ్రంథములు మూడు ఛందస్సులను మాత్రమే చెప్పినవి. 1.గాయత్రి, 2.త్రిష్టుప్ 3.జగతి.

యద్గాయత్రే అధిగాయత్రమాహితం త్రైష్టుభాద్వా త్రైష్టుభంనిరతక్షత ।
యద్వాజగజ్జగత్యాహితం పదం య ఇత్తద్విదుస్తే అమృతత్వమానశుః ॥
ఋ.సం.1-164-23

ఇచ్చట మూడు ఛందస్సులు ప్రముఖంగా చెప్పబడినవి. కొన్నిచోట్ల, ఉష్ణిక్, బృహతి, పంక్తి ఉపేక్షింపబడి, నాలుగవి గాయత్రి, అనుష్టుప్, త్రిష్టుప్ జగతిలను చెప్పిరి.

దశాక్షరముగల విరాట్ను గూడ గ్రహించిరి - ఇవి సంపూర్ణ ఛందోవిషయములు గావు. పాదాక్షరముల సంఖ్యను బట్టి తీసుకొన్నవి. దీనికి కారణము ఋగ్వేదసంహితయే. దీనియందు ఋక్కులు ముఖ్యముగా 8,10,11,12 అక్షరముల వలన నేర్పబడినవే గదా!

1. గాయత్ర్యుష్ణిగను .... జగత్యై ॥ A9-04
2. అగ్నేర్గాయత్రమభవత్ ...... ఋషయోమనుష్యాః ॥ A9-58 ఋ.10-130-3/5
3. సప్తచ్ఛందాంసి .... కథమర్పితాని ॥ A9-50
4. గాయత్ర్యుష్ణిగనుష్టుప్చ బృహతీ చ ప్రజాపతేః ।
   పంక్తిస్త్రిష్టుబ్జగతీ చ సప్తచ్ఛందాంసి తానిహ ।
   అష్టాక్షర ప్రభృతీని । ఋ.ప్రా.16-1

సప్తఛందస్సులు చెప్పబడినవి. పింగళుడు 7 ఛందస్సులను తీసుకొని త్రిసప్తములు చేసినాడు. ఈ ఛందస్సుల సంఖ్య 'సప్త' దీనికి మూలము వేదములందే గలదు. ఛందస్సులకు, ఆజ్యము, పశువులు, ప్రజాః, అన్నాద్యము ఇన్ద్రియము, కాంతి (రుచం) ప్రాణము, స్వర్గలోకము, భేషజము వాక్కు, బ్రహ్మవర్చస్సు, శత్రునాశనము, సామ్రాజ్యాధిపత్యము మొదలుగా కామ్యార్థములతో సాదృశ్యముగాని సామ్యముగాని చెప్పబడినది. సప్తసంఖ్యావాచకముగా మంత్రములును బ్రాహ్మణవాక్యములును బహుళముగా దర్శనమిచ్చుట చూడగా ఈశ్వరుని విశ్వనిర్మాణ యజ్ఞము సప్తఛందస్తంభమంటపము లో జరిగినట్లు తోచును.

నేను వైదిక వాఙ్మయములో దర్శించిన సప్త సంఖ్యాక విషయముల సంగ్రహమును ఇచ్చట ప్రదర్శించుచున్నాను.

1. సప్తతే అగ్నే .... సప్తవతీ ఋక్కు
2. సప్తప్రాణాఃప్రభవన్తి.... .... సర్వరూపాః।దహరవిద్యా॥ తై.ఉ.4-12-1
3. సప్తాస్యాసన్ పరిధయ .... పురుషసూక్తం ॥ తై,ఆ,3 -
4. సప్తదిశో నానాసూర్యాః .... ఋ.సం.9-114-3
5. సప్తమర్యాదాః కవయ.ః .... ఋ.సం. 10-5-6
6. సప్తయుఞ్జన్తిరథమేకచక్రం .... ఋ.సం. 1-164-2
7. సప్తవీరాసో అధరాత్ .... ఋ.సం. 10-27-15
8. సప్తస్వసౄరరుషీర్వా .... ఋ.సం. 10-5-5

9. సప్తహోతారఋతుమిదీళతే .... ఋ.సం. 6-80-16
10. సప్తహోత్రాణి మనసా .... ఋ.సం. 3-4-5
11. సప్తానాం సప్తఋషయః .... ఋ.సం. 8-28-5
12. సప్తాపోదేవీః సురాణాం .... ఋ.సం. 10-104-8
13. సప్తార్ధగర్భాభువనస్య .... ఋ.సం. 1-164-36
14. సప్తాస్యాసన్పరిధయః .... ఋ.సం.10-90-15 పైన (3 లో గూడ)
15. సప్తింస్పృజన్తి .... ఋ.సం. 9-29-2, సా.మ. 1766
16. సప్తీచిద్ధామ .... ఋ.సం. 8-33-18
17. సప్త మే సప్తశాకిన .... ఋ.సం. 5-52-17

1. సప్తసమిధః అశ్వత్థ, ఉదుంబర్యపలాశ, శమీ, వికంకత, అశనిహతవృక్ష, పుష్కరపర్ణరూపాః - ఇవి వానస్పత్యములు.
2.ఇంధనము (ఇంద్రియవిశేషములు. ముండ ఉ. I (2)8(విషయములు) ఇంద్రియ జీవ స్థానములు నాడీ స్థానములు ఏడు- ఏడు.
3. సప్తస్వప్త : సప్తఋషులు మొదలైన నానాసప్తకములు
4.(ఎ)సప్తప్రాణములు :
సప్తార్చులు : గుహయందున్నపరమాత్మవలన - తరువాత వివ రింపబడును.
సప్తజిహ్వాలు : " " "

సప్తశీర్షములు : సప్తశీర్షణ్యావైప్రాణాః కేవలం రంధ్రము మాత్రములు గాక, వల్మీకరంధ్రముల నుండి సర్పములు తలలను బయటికి పెట్టి బాహ్యప్రకృతిని చూచినట్లు శిరోరంధ్రములైన రెండు కండ్లు రెండు ముక్కురములు, రెండు చెవులు, నోరు అను వీని ద్వారా ప్రాణములు సర్పము ల వలె సంచరించును. (4బి) సప్తార్చులు - ఈ సప్తేంద్రియముల ప్రకాశశక్తులే. (సప్తార్చిస్సులు) సర్పసంచారము గల ప్రాణములీ శరీర వల్మీకమునువిడిచి పోవుటయే - మరణము.

సప్తజిహ్వాలు : (ఆథర్వణికులు చెప్పినవి) అగ్నియొక్క జిహ్వాలు - కాళీ, కరాళీ, మనోజవ, సులోహిత (సు)ధూమ్రవర్ణ, స్ఫులింగినీ, విశ్వరుచిదేవీ. (ముండక. ఉ.I (ii)4) .

సప్త(గ్రామ్యాః) పశవః । తై.సం.6-1-8 అజాఽశ్వోగార్మహిషీ వరాహోహస్త్యశ్వతరీ చేతి -

అథారణ్యాః, ద్విఖురాశ్చైకఖురా శ్చపక్షిణశ్చ, సరీసృపాశ్చ, శ్వాపదాశ్చమర్కటాశ్చ, (అశ్వతరీ= కంచరగాడిద)

సప్తాస్యాసన్పరిధయః -

పురుషయజ్ఞములో ఈ సంకల్పరూపయజ్ఞానికి, ఆహవనీయేష్టికి మూడు, ఔత్తర వేదికములు మూడు ఆదిత్యుడు ఏడవ పరిధికి ప్రతినిధి. అని ఋగ్వేదభాష్యంలో సాయణులు.

మంగలభాష్యంలో పఞ్చతన్మాత్రలు మహత్, అహంకారము యజ్ఞేశ్వరుని చుట్టు పరిధులుగా కూర్చినట్లు (ఆరణ్యకం చిత్తి ప్రశ్నంలో) భావన. పశ్చిమమున ఒకటి, దక్షిణమున 3, ఉత్తరమున 3, (తూర్పున ఆదిత్యుడు రక్షకుడు) పరిధుల ప్రయోజనము పరిధి బ్రాహ్మణములో చూడవలయును. మహీధరుడు - ఇష్టికస్యాహవనీయస్య సప్తఛందాంసిః-గాయత్ర్యా దీని అని ఏడు ఛందస్సులను సంకల్పయజ్ఞానికి చెప్పినాడు.

సప్తస్వరములు : షడ్జ, ఋషభ గాంధార, మధ్యమ, పంచమ ధైవత, నిషాదములు.

సప్తధామప్రియాణి: ఆహవనీయ గార్హపత్యదక్షిణాగ్ని, సభ్యావసథ ప్రాజహితాగ్నీధ్రీయాని, సోమయాగే వహ్నిధారకాణి. సప్తసంఖ్యాకాని -

సప్తధా(త్వా)యజన్తి :- ఏడు విధములగుయాగముల చేత, అగ్నిష్టోమోఽత్యగ్నిష్టోమ ఉక్థః షోడశ్యతి రాత్రోఽప్తోర్యామోవాజపేయశ్చేతి.

సప్తయోనీః - ఆహవనీయాదులు, సప్తధామముల సందర్భమే.

సప్తహోతారః - హోతృప్రముఖాః వషట్కర్తారో, హోతా, ప్రశస్తా, బ్రాహ్మణాచ్ఛంసీ, పోతా, నేష్టా, ఉఽగ్నీధ్రో, అచ్ఛావాకశ్చేతి.

సప్తర్షయః - సప్తఋషులు రెండు విధములు (1)(అష్టే) మరీచి,అత్రి,అంగిరస, పులస్త్య, పులహ, క్రతు,వసిష్ఠ, (2)కశ్యప, అత్రి,భరద్వాజ, విశ్వామిత్ర,గౌతమ,జమదగ్ని, వశిష్ఠ.

సప్తధామములు: కాశీ, మధురా, కాంచీ,విశాల, అవంతి, అమరావతి,ఉజ్జయినీ.

సప్తధామములు: అయోధ్యా,మధురా, మాయాకాశీ,కాంచీ,అవంతికా । పురీ ద్వారవతీ, చైవ సప్తైతే మోక్ష దాయకాః ॥

త్రిస్సప్త సమిధలు:- ఇధ్మము 21 సమిధలు (శ్రౌతం) - స్మార్తంలో ఇరవై మాత్రమే.

త్రిస్సప్త సంస్థాః - (ఎ) సప్త పాక యజ్ఞములు - (i)అష్టకా, (ii)పార్వణః (iii)మాసి శ్రాద్ధం (iv)శ్రావణీ (v)ఆగ్రహాయణీ (vi)చైత్రీ (vii)ఆశ్వయుజీ

(బి)సప్తహవిర్యజ్ఞసంస్థాః -

(i)అగ్న్యాధేయం (ii)అగ్నిహోత్రం (iii)దర్శపూర్ణమాసౌ

(iv)చాతుర్మాస్యాని (v)ఆగ్రయణేష్టిః (vi)నిరూఢపశుబన్ధః (vii)సౌత్రామణీ

(సి)సప్తసోమసంస్థాః -

(i)అగ్నిష్టోమః (ii)అత్యగ్ని ష్టోమః (iii)ఉక్థ్యః (iv)షోడశీ (v)వాజపేయః (vi)అతిరాత్రః (vii)అప్తోర్యామః

సప్తపరిధులు: (పురుషసూక్తం, ఉవట భాష్యము) పృథివి, జల, తేజ, వాయు ఆకాశ, మన, బుద్ధి, అనునవి.

సప్తజిహ్వాలు: సుప్రభా, కృష్ణా, రక్తా, కనకా, హిరణ్యా, బహురూపా, అతిరిక్తా (అగ్నిజిహ్వాలు)

సప్తపురుషులు: నక్షత్ర, మాస, అర్ధమాస, ఋతు, సంవత్సర, దివారాత్రులు.

సప్తమధువులు: (అ.కాం.9-18) క్షీరాదులు

సప్తసూర్యులు: (తైత్తి - 1ప్రపాఠకం) అరోగః, భ్రాజః, పటరః, పతఙ్గః, స్వర్ణరః, జ్యోతిషీమాన్, విభాసః.

సప్తవర్ణాః- లోహిత, ఊదా, నీల, ఆకుపచ్చ, పసుపు, నారింజ, ఎఱుపు రంగులు.

సప్తవర్ణాః (ఛందసాం):- సిత, సారంగ, పిశంగ, కృష్ణ, నీల, లోహిత, గౌరావర్ణాః । ;

సప్త ధాతువులు:- త్వక్, అస్థి, మేద, రుధిర, మజ్జా, మాంస, శుక్లములు.

సప్తర్త్విజః - 'సప్తహోతలు' చూడుడు.

సప్తమూర్ఛనలు:- నిజానికి ఇవి త్రిస్సప్త సంఖ్య గలవి, షడ్జములో 7, మధ్యమములో 7, గాంధార గ్రామములో 7, ఏక వింశతి.

సప్తసాగరములు:- లవణ, ఇక్షు, సురా, సర్పి, దధి, క్షీర, శుద్ధోదక ధారకము లేదు సముద్రములు.

సప్త పర్వతములు:- మేరు కైలాస,మలయాచల, మందర, పారియాత్ర, వింధ్య, ఋష్యమూకము?

సప్తగిరయః- శేషాచల, వేంకటాచల,వృషాచల,గరుడాచల, నారాయణాద్రి, వృషభాద్రి, వృషాద్రి.

సప్తకులపర్వతా ః - మహేంద్రో మలయః సహ్యః శక్తిమాన్ ఋక్షపర్వతః, వింధ్యశ్చపారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః ॥

సప్తవ్యాహృతులు: భూఃభువః, సువః,మహః,జనః, తపః, సత్యం

సప్తఊర్ధ్వలోకములు :- భూలోక భువర్లోక సువర్లోక మహర్లోక జనోలోక తపోలోక సత్యలోకములు.

సప్త పాతాళములు: అతల, వితల, కుతల, సుతల, తలాతల, పాతాళములు (సప్త అధోలోకములు)

సప్తరశ్మలు: (1)సుషుమ్న (2)హరికేశ (3)విశ్వకర్మ (4)విశ్వవ్యచా (5)సంపద్వసు (6)అర్వాగ్వసు (7)స్వరాడ్వసు. (ఇవి గ్రహయోనులు) మేఘములు అవి! ఋ.వే.2-12-12 సాయణ భాష్యము.

సప్తాంగములు, సప్తప్రకృతులు : రాజ్యాంగములు స్వామ్య మాత్య సుహృత్కోశరాష్ట్రదుర్గ బలాని.

సప్తవారములు: భాను, ఇందు, భౌమ,బుధ,గురు, శుక్ర,మంద.వాసరాః

సప్తదిశః - సోమమునుంచినది గాక మిగిలిన దిక్కులు ఏడున్నూ

సప్తాహః - ఏడు దివారాత్రములు చేయబడు ఉత్సవము, భాగవతసప్తాహము మొ॥

సప్తకర్ణః మహర్షి పేరు (అరుణ పాఠములో)

సప్తవర్షన్యాః - వర్షకారకములు మేఘములు

సప్తనద్యః - ఏడు నదులు, సోమధారా నదీగఙ్గా పవిత్రా విమలోదకా సోమపుత్ర పురోగాశ్చమహానద్యోద్విజోత్తమాః ॥ వాయు.పురా 51-22. (రశ్మలతో సంబంధం)

సప్తదీక్షాః - 1. కేశశ్మశ్రువపనము 2. స్నానము 3. క్షౌమవస్త్ర పరిధానము 4. నవనీతాభ్యంజనము 5. నేత్రాంజనము 6. పవనము (పవిత్రీకరణము) 7. కృష్ణాజిన ధారణము + కృష్ణవిషాణ గ్రహణము.

సప్తగానవములు: - సామవేదుల ప్రకృతిగాన ప్రకారములు 1. గాయత్రము 2. ఆగ్నేయము 3.ఐన్ద్రము 4.పవమానము 5.అర్కద్వంద్వవ్రత 6.శుక్రియము 7. మహానామ్ని

సప్త పర్వములు: - సామవేదుల ఊహగానప్రకారములు 1.దశరాత్రము 2. సంవత్సరము 3.ఏకాహము 4. అహీనము 5.సత్రము 6. ప్రాయశ్చిత్తము 7.క్షుద్రము

సప్తతంతువు:- అనగా యజ్ఞము.

సప్తద్వీపములు:- జంబూ, ప్లక్ష కుశక్రౌఞ్చశాకశాల్మల పుష్కరాః ద్వీపాః

సప్తరశ్మిః, సప్తాశ్వః - సప్తఛందస్సులను సప్తేంద్రియములను నియమించు సూర్యుడు.

సప్తార్యలు :-"ఉదయాచలతిల కాయేత్యారభ్య సప్త ఆర్యాగీతాః సూర్యనారాయణస్య ప్రసిద్ధాః

సప్తశతీ: చండీ సప్తశతీస్తోత్ర గ్రంథము (మార్కండేయ)

సప్తద్వీపా : భూమండలము.

సప్తఛందసాం గోత్రాణి: అగ్ని వేశ్య, కాశ్యప, గౌతమ, ఆంగిరస, భార్గవ, కౌశిక, వాసిష్టాని గోత్రాణి.

సప్తభిఃపుత్రైరదితిః - ఏడుగురు పుత్రులతో దేవతల వద్దకు అదితి వెళ్లినది. మిత్రః, వరుణః, ధాతా, అర్యమా, అంశుః, భగః, ఇన్ద్రః । అష్టాపుత్రాసోఅదితేః । అని ముందే చెప్పబడినది.

ఈయనయే మార్తాండుడు వివస్వంతుడని, తై, ఆ.ప్ర 1-14 - (5/6)

సప్తమరుద్గణాః - 1.వరాహవః 2.స్వతపసః 3.విద్యున్మహసః 4.ధూపయః 5.శ్వాపయః 6. గృహమేధాః, ఈ ఆరింటిలో అంతర్గతులై శిమివిద్విషులను మరుద్గణమున్నది, (ఒక్కొక్క గణములో 7 విధములు - వాయువులు మొత్తము 49.. తై.ఆ.ప్ర -9అను 37/38.

సప్తవర్షన్యాః - ''వర్షన్యాస్సప్త పృథివీ మభివర్షన్తి- పైవి సప్తవాయుగణములు సప్తమేఘములను ప్రేరేపించి వర్షమంతటను కురిపించును. (39 మం)

సప్తభిర్వాతైరుదీరితాః - తత్రైవ.

సప్తకోటిమన్త్రములు: (ఆగమ/పురాణ ప్రసిద్ధి) 1.పూర్వామ్నాయము 2 కోట్లు
2. దక్షిణామ్నాయము 1 కోటి
3. పశ్చిమామ్నాయము 1కోటి

4. ఉత్తరామ్నాయము 2 కోట్లు

5. ఊర్ధ్వామ్నాయము 1 కోటి

1,2,3,4,5, వరుసగా సద్యోజాతవామదేవ అఘోరతత్పురుష ఈశానముఖోద్భూతములు. ఇవి ఏడు కోట్లు అనుత్తరామ్నాయము - పాతాళ దిగున్ముఖమవి, సప్తకోటిమన్త్రములు జనించినవని ఆస్తికులు.

సప్తాశ్వములు: సూర్యాశ్వములుగా చెప్పబడినవి ఛందస్సులే, విష్ణుపురాణంలో

శ్లో॥ హయాశ్చసప్తఛందాంసితేషాంనామానిమే శృణు ।
గాయత్రీచబృహత్యుష్ణిగ్ జగతీ త్రిష్టు బేవచ ।
అనుష్టుప్ పంక్తిరిత్యుక్తాశ్ఛందాంసి హరయోరవేః ॥

సప్తసిన్ధవః - ఋగ్వే.సం.10-75 నదీసూక్తములో 7 నదులయొక్క మూడు విధముల ప్రవాహములు । ప్రసప్తసప్తత్రేధాహి చక్రముః । 7 x 3 = 21

ఋ.సం.2-12-12 లో సిన్ధు గఙ్గయమునా సరస్వతి, శుతుద్రి, మరుద్వృధా, ఆర్జీకీయా.

పైన చెప్పినవి 7 x 3 =21 ఛందస్సులు గూడ గావచ్చును, అని యెవరును అర్థముగ్రాయలేదు.

సప్తచిరజీవినః - అశ్వత్థామా, బలిః, వ్యాసః, హనుమాన్, విభీషణః, కృపాచార్యః (పరశురామః) భార్గవః.

7 + 7 =14 కోట్ల మహామన్త్రముల స్మరణము. శ్రీరుద్రయామళములోని శివప్రోక్త ఆమ్నాయ స్తోత్రములో చెప్పబడినది. ఈ ఆమ్నాయములకు మూలాధారము నుండి ద్వాదశాంతమువరకు న్యాసము గలదు.

ఇన్ని కోట్ల మహామన్త్రములుండునని తలంచుట కష్టమే. ఏలననగా మనకు తెలిసిన గ్రంథములతో అంచనా వేసినచో నేమగునో గమనించుడు.

కృష్ణయజుర్వేద తైత్తిరీయసంహిత -

కాండములు 7, ప్రపాఠకములు 44 - అనువాకములు 651, పనసలు 2198, పదములు 1,92,090, అక్షరములు 2,53,868.

ఋగ్వేద సంహిత, 10 మండలములు - 10,580 ఋక్కులు (శౌనకుని నిర్ణయము)
శతపథ బ్రాహ్మణంలో ఋక్సంహిత ఋక్ప్రమాణమును గూర్చి వర్ణింపబడినది "స ఋచో వ్యూహత ద్వాదశ బృహతీ సహస్రాణి, ఏతావత్యోహ్యృచో యాః ప్రజాపతి సృష్టాః" కావున బృహతి 36 అక్షరములు. 12000 ఋక్కులు x 36 = 4,32,000 అక్షరములు, ఇప్పటి ఋక్సంహితలో క్షైప్రప్రశ్లేషాభినిహిత సంధులను వ్యూహనము చేసినను 3,97,265 అక్షరములగుచున్నవి. పైన చెప్పిన సంఖ్య వేద చతుష్టయములో ఋగాత్మకములు గా వున్న మంత్రాక్షర సంఖ్యగా తలంపబడుచున్నది.

ఋగ్యజుస్సంహితల్లో మొత్తము 6,51,133 అక్షరములు

సామాథర్వణముల సంహితలు సుమారు 6,00,000 అక్షరములు (కేవలం ఊహ)

అనగా 12 1/2 లక్షల అక్షరములు. కొన్ని మన్త్రములు ఈ వేదములందు వచ్చినవే వచ్చియున్నవి. ప్రతి అక్షరమును ఒక మంత్రముగా తలచినను, 14 కోట్లు ఎక్కడ ? 12 1/2 లక్షలు ఎక్కడ? ఊహింపజాలము. ఒక పరమాణువిస్ఫోటము వలన అపరిమిత శక్తి ఉద్భవించుట జరిగినది. ఇది ఊహింపలేకుంటిమి.

మన్త్రములకు క్రమ, జటా, ఘనాది పాఠములు విలోమపాఠములు, సంపుటీకరణములు లెక్కలోనికి తీసుకొనవలెను. స్వాగాయత్రి ప్రతి అక్షరమునకును ఋషి దైవతములు సాంఖ్యాయన పరిషత్తువారి గ్రంథముల ద్వారా తెలియుచున్నవి. ఉవాచ గూడ మన్త్రమని తెలియును గదా! ప్రస్తారము వంటి ప్రక్రియ permutations, combinations ద్వారా ద్విసప్తకోటి సాధించుట కష్టముగాదు.

మనుష్యుల కోరికలకు తగినన్ని మహామన్త్రములు దొరకునని ఆమ్నాయస్తోత్రము ధైర్యము గలుపుచున్నది. ఇంత మంత్రజాలమును సూక్ష్మీకరించి ప్రణవము, పంచాక్షరి, అష్టాక్షరివి ఇచ్చెను చాలవా?

1 నుండి 26 ఛందస్సులకు ప్రస్తారవశాత్తు మొత్తం సమవృత్తములు 13.42 కోట్లు అవి A15-06 చూపబడెను. మంత్రములు అన్నీ ఛందస్సులే!

A19 - అవాస్తవిక ఛందస్సులు

ఛందస్సులకు ఛందోనామములు ముఖ్యముగా యజుర్వేదము, బ్రాహ్మణములు మొదలగువాని నుండి వచ్చినవి. ఛందశ్శాస్త్రకారులు వీని నామధేయములకు అర్థస్ఫోరకములగు విశేషణపదములను చేర్చిరి. అక్షర సంఖ్యయును పాదవ్యవస్థయును ఛందోనామముల వలన తెలియుటయే వీని ముఖ్యోద్దేశము. యజ్ఞకర్మ ముఖ్యమగుటచే కల్పములును బ్రాహ్మణములను శాస్త్రవిరోధమున్నను స్వవచన విరోధమున్నను కొన్ని ప్రయోజనములనాశించి ఛందస్సులకు నామధేయములిడినట్లు గ్రంథమునందు చూపబడినది. ఈ అవాస్తవిక ఛందస్సు లనర్థకములని అనిష్టదాయకములని తలపరాదు.

ఇచ్చట ఛందశ్శాస్త్రసమ్మతము లైనవి వాస్తవికములని తద్వ్యతిరిక్తములు అవాస్తవికములని గ్రహింతురుగాక. ఈ అనుబంధములో నేనిచ్చుచున్న ఉదాహరణములు నిశితముగా పరిశీలించిన యెడల, అవాస్తవికత యేమన్త్రమున కెట్టిది ? అట్టి దోషము లేకారణమున గ్రంథములో చోటు చేసుకొన్నవి. వీనికి పరిహారము గలదా యను విషయములు ఈ గ్రంథాధ్యయనము చేసిన వారికి సులభములు గాగలవు.

A19 -01 - సార్థక ఛందస్సులు (ఇచ్చట వేదాంగమైన పింగళ ఛందస్సు, ఋ.ప్రాతిశాఖ్యము తీసుకొంటిని) తద్వ్యతిరిక్తములు విలక్షణములని చేసిన వ్యవస్థలో కొన్నికొన్ని ఇవి -

1. మహామన్త్రములు
2. అధ్యాయములు/ గ్రంథములు
3. శ్రీరుద్రము/రుద్రప్రశ్నము శుక్లయజుస్సులో

అధ్యాయముతో సంతులన పరిశోధనమునూ

చేర్చబడినవి. సందిగ్ధ ఛందో నిర్ణయము అనుబంధములోను సూత్రటిప్పణిలోను విస్తృతముగా చర్చింపబడినది. ఇది రెండు సన్నిహితఛందస్సుల మధ్య ఏది నిజమని తెలిసికొనుటకు వచ్చిన శాస్త్రము. అవాస్తవిక ఛందస్సు ప్రవక్తల మౌఢ్యం వల్లగాని, ఉద్దేశ్యపూర్వక నిర్ణయం వల్లగాని వస్తుంది. అవాస్తవికత తెలుసుకొని పాఠకుడు సత్యం తెలుసుకోగలడు.

A19 -02 - నమక చమక సందర్భములు

శ్రీకృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత మంత్రములకు ప్రతి చోట ఋషి దైవచ్ఛందములు స్మరించు పద్ధతిగానరాదు. ప్రయోగములందు చెప్పుచున్నారే వానికి మూలవేమి? శ్రీరుద్రమని శ్రీరుద్రాధ్యాయమని నమక ప్రపాఠకమని చెప్పబడు రుద్రమన్త్రసముదాయము కొఱకు ఛందస్సులను అవాస్తవికముగ రుద్రాభిషేక సమయములందు చెప్పుచున్నారు. ప్రయోగ గ్రంథములలో నిట్లు లేకపోలేదు. వస్తు-స్థితి యేమి?

అస్య శ్రీరుద్రస్యప్రశ్నస్య అఘోర ఋషిః అనుష్టుప్ఛందః .... వినియోగః సకలస్య రుద్రాధ్యాయస్య శ్రీరుద్రోదేవతా ఏకాగాయత్రీ ఛందః (1), తిస్రోఽనుష్టుభః (3), తిస్రఃపఙ్క్తయః(3), సప్తానుష్టుభో(7) ద్వేజగత్యౌ(2). పరమేష్ఠి ఋషిః శ్రీసాంబసదాశివప్రీత్యర్థే జపాభిషేకే వినియోగః'' అని అంటే సంపూర్ణ అధ్యాయానికి నమకచమకము వగైరా వగైరాలకు కలిపి 1+3+3+7+2 = 16 ఋక్కులేయనియనుట, (1)శ్రీశివపూజ, శ్రీరామాపవర్ప్రెస్, పేజి-263(2) మహాన్యాసమ్ (చిన్నసైజు) వా.రా.స్వామి అండ్ సన్సు పేజి.2 (3) సశాస్త్రీయరుద్రాభిషేక విధిః (మహాన్యాసపూర్వక) పేజీ.23 లో ఛందస్సు ప్రాముఖ్యం గూర్చిగూడా వ్రాశారు. 171 పేజీలో వివరణమిచ్చినదే. ''నమస్తే'' అనువాకము, శుక్లయజుర్వేద పాఠముతో పోల్చి చూపుచున్నాను.

A19 -03 - నమస్తే అనువాకము

క్రమసంఖ్య	ఋక్కు	ఛందస్సు+ అక్షర సంఖ్య	
కృ.య.శు.య		కృ.యజుః	శుక్ల.యజుః

1		నమస్తే రుద్ర...... ఉత తే నమః	ఆర్షీ అనుష్టుప్(32)	
	1	నమస్తే రుద్ర.....। బాహుభ్యాముత తే నమః	-	ఆర్షీగాయత్రీ(24)
2	-	యాతఇషుః..... మృడయ।	అనుష్టుప్ (32)	
	2	యాతేరుద్రశివా ...అభిచాకశీహి।	-	ఆర్షీస్వరాడనుష్టుప్34
3	-	యాతేరుద్ర....అభిచాకశీహి।	36 బృహతీ	----
	3	యామిషుం....పురుషం జగత్।	------	విరాడార్ష్యనుష్టుప్ 30
4	-	యామిషుం ....జగత్।	నివృదనుష్టుప్(30+)	----
-	4	శివేన వచసా ....సుమనా అసత్।		నివృదార్ష్యనుష్టుప్ 31
5	-	శివేన వచసా ..... సుమనాఽఅసత్॥	నివృదనుష్టుప్ 31	---
-	5	అధ్యవోచత్... ...పరా సువ।	----	విరాట్ పంక్తిః (38) భురిగార్షీ బృహతీయని ఒక గ్రంథంలో
6	-	అధ్యవోచత్.........యాతుధాన్యః।	నివృదనుష్టుప్ 31	----
-	6	అసౌయస్తామ్రో అరుణ....ఈమహే।	--	నివృద్ పంక్తిః, 39
7	-	అసౌయస్తామ్రః ....ఈ మహే।	ఆస్తార పంక్తిః 8 X 4 + 7=39	---
-	7	అసౌయోఽవసర్పతి..మృడయాతినః।	--	విరాడార్షీపంక్తిః 38
8	-	అసౌయోఽవసర్పతి... .... నః।	షట్పద జగతీ 46	--
-	8	నమోఽస్తు నీలగ్రీవాయ...అకరం నమః।	---	నివృదార్ష్యనుష్టుప్ 31
9	-	నమోఽస్తు.........అకరం నమః।	అనుష్టుప్(32)	----
-	9	ప్రముఞ్చ ధన్వనః ...... భగవోవప।	----	విరాడనుష్టుప్(30) (భురిగార్ష్యుష్ణిగ్ ఇతి కస్మింశ్చిత్ పుస్తకే)
10	-	ప్రముఞ్చ ధన్వనః ...... వప।	విరాడనుష్టుప్(30)	
-	10	విజ్యం ధనుః ....విషఙ్గధిః।	----	భురిగార్ష్యనుష్టుప్ 33
11	-	అవతత్య ధనుః ...... సుమనాభవ।	నివృదనుష్టుప్(31)	---
-	11	యాతేహేతిః .... పరిభుజ।	----	నివృదనుష్టుప్ (31)
12	-	విజ్యంధనుః ...... విషఙ్గధిః।	నివృదనుష్టుప్ 31	---
	12	పరితే ధన్వనః .... నిధేహి తమ్।	---	విరాడనుష్టుప్(30) (నివృదనుష్టుబితి కశ్చిత్ పుస్తకపాఠః)
13	-	యాతే హేతిః ..... పరిబ్భుజ।	నివృదనుష్టుప్ (31)	---
	13	అవతత్య ధనుస్త్వగ్ం.....సుమనా భవ।	---	నివృదార్ష్యనుష్టుప్(31)

14	-	నమస్తే అస్త్వాయుధాయ...తవ ధన్వనే।	విచృదనుష్టుప్(31)	---
	14	నమస్త ఉ ఆయుధాయ...తవ ధన్వనే।	---	విరాడనుష్టుప్(30)
		(కొందరు భురికార్ష్యుష్ణిగని)		
15	-	పరి తే ధన్వనః....నిధేహితమ్।	విచృదనుష్టుప్(31)	---
	15	మా నోమహాన్తం.......రుద్రరీరిషః।	---	విచృదార్షీజగతి(47)
-		కృ.యు. అనువాకము పూర్తి అయినది	---	---
	16	మానస్తోకే.....నదమిత్వా హవామహే।	---	విచృదార్షీజగతి(47)
			కృ.యు.	శు.యు.
		మొత్తము	అనుష్టుభః 12	గాయత్రీ 1
				అనుష్టుభః 3
				పంక్తయః 3
				అనుష్టుభః 7
			పంక్తి 1	
			బృహతీ 1	
			జగతీ 1	జగత్యౌ 2
			--------	-------
		మన్త్రములు	15	16

కృష్ణయజుర్వేదములో మొదటి అనువాకానికి 419 అక్షరాలు, మంత్రములు 15. నేను పైన వ్రాసినవి వివరణములు నేను చేసిన అక్షరగణన ఆధారముగను, శ్రీరుద్రాధ్యాయము వా.రా.స్వామి, చెన్నై, మరియు తైత్తిరీయ సంహితకు భట్టభాస్కర భాష్యానుసారముగను సరిపోవుచున్నవి. శ్రీ రుద్రమునకు చేయబడుచున్న అవాస్తవిక ఛందఃస్మరణము శుక్ల యజుర్వేదము 16 వ అధ్యాయం మొదటి 16 మన్త్రములకును సరిపోయినవి. ''కశ్చిత్ పుస్తక పాఠః'' అనబడినవి నాలెక్కకు సరిపడినవి. అన్నియును ఆర్ష ఛందస్సులు గనే గలవు. తైత్తిరీయములో 15 మంత్రములే గాని 16 లేవు. ఈయున్న 15టిని సకలమైన రుద్రాధ్యాయానికి యనుట ''దశదానములకు తోటకూరకట్ట'' యున్నట్లున్నది.

కావున మన తైత్తిరీయాభిషేక ప్రయోగమంతయు వ్యాపించిన ఋక్కులు - యజుస్సులు లెక్కచూచుకొనవలెను.

A19 -04 - రుద్రాభిషేక ప్రయోగంలో శ్రీరుద్రమనబడు నమకాధ్యాయ వివరణము.

అను వాకం	మన్త్రము దాని స్వరూపము	ఛందస్సు	అక్షరసంఖ్య ఆమ్నాతములు	అధ్యాహృతములు
A.	ప్రయోగప్రాప్తయజుస్సు			
	ఓం నమోభగవతేరుద్రాయ।(ఓంనం)			10
1	ఋఙ్మంత్రానువాకము-(మొదటిది)			
	నమస్తే రుద్ర .... విధేహితమ్ ॥	15 ఋక్కులు	419	
	ప్రయోగ ప్రాప్తయజుస్సు -			
B.	నమస్తే అస్తుభగవన్ .... దేవాయనమః ॥			70
	ఎనిమిది యజూరాత్మకానువాకములు -			
2	నమోహిరణ్య.....................నమః ॥	యజుస్సులు	232	
3	నమస్సహమానాయ ....వో నమః ॥	యజుస్సులు	273	
4	ఆవ్యాధినీభ్యో.................వో నమః ॥	యజుస్సులు	233	
5	నమోభవాయచ ....ద్వీప్యాయచ ॥	యజుస్సులు	175	
6	నమోజ్యేష్ఠాయ ....శ్రుతసేనాయచ॥	యజుస్సులు	168	
7	నమోదుందుభ్యాయ........వాస్తుపాయచ॥	యజుస్సులు	175	
8	నమ స్సోమాయచ... .... ప్రవాహ్యాయచ॥	యజుస్సులు	183	
9	నమ ఇరిణ్యాయచ... ... ఆమీవత్కేభ్యః ॥	యజుస్సులు	201	
	ఋఙ్మంత్రానువాకము (రెండవది)			
10(i)	ద్రాపే అంధసస్పతే ....లోహిత।	రెండును కలిపి	15+	
(ii)	ఏషాం .... నామమత్ ॥	ఆస్తారపంక్తి	23	
(iii)	యాతేరుద్ర .... భేషజీ।	రెండు కలిపి	16 +	
(iv)	శివారుద్రస్య .... జీవసే ॥	అనుష్టుప్పు	16	
(v)	ఇమాగ్ం రుద్రాయ.... ....మతిమ్।	ఆర్షీజగతి(విచృత్)	24+	
(vi)	యథానః .... అనాతురమ్ ॥		25	

(vii) మృడానో .... విధేయతే ।		ఆర్షీజగతి(విరాట్)	23 +
(viii) యచ్ఛంచ .... ప్రణీతౌ ॥			23
(ix) మానోమహాన్తం ....ఉక్షితమ్ ।		ఆర్షీజగతి	24 +
(x) మానోవధీః .... రుద్రరీరిషః ॥			24
(xi) మానస్తోకే .... అశ్వేషురీరిషః ।		ఆర్షీజగతి(విరాట్)	24 +
(xii) వీరాన్మానో .... విధేమతే ॥			22
(xiii) ఆరాత్తే .... తే అస్తు ।		ఆర్షీ త్రిష్టుప్	23 +
(xiv) రక్షాచనో .... ద్విబర్హాః ॥			21
(xv) స్తుహిశ్రుతం .... ఉగ్రమ్ ।		త్రిష్టుప్	22 +
(xvi) మృడాజరిత్రే .... సేనాః ॥			21
(xvii) పరిణోరుద్రస్య .... అఘాయోః		త్రిష్టుప్	22 +
(xviii) అవస్థిరా .... మృడయ ॥			23
(xix) మీఢుష్టమ .... సుమనాభవ ।		త్రిష్టుప్	16 +
(xx) పరమే వృక్ష ఆయుధం ....ఆగహి ॥		(పంచపదా)	27
(xxi)(xxii) వికిరిదవిలో .... తాః ।		అనుష్టుప్	16 +16
(xxiii)(xxiv) సహస్రాణి సహస్రధా.... ... ముఖాకృధి ॥		అనుష్టుప్	16+16

11. ఋగ్యజురాత్మకానువాకము (అవతానానువాకము)

	ఋఙ్మంత్రములనుషంగమంత్రములతో	ఋక్కులు		
i	సహస్రాణి సహస్రశో...... అధిభూమ్యామ్	అనుష్టుప్	15	
ii	తేషాగ్ం .... తన్మసి ।		15	
iii	అస్మిన్మహతి .... భవాఅధి ।	అనుష్టుప్	14	
iv	తేషాగ్ం .... తన్మసి ।			15
v	నీలగ్రీవాః .... క్షమాచరాః।	అనుష్టుప్	16	
vi	తేషాగ్ం .... తన్మసి ।			15
vii	నీలగ్రీవాః .... ఉపశ్రితాః।	అనుష్టుప్	16	
viii	తేషాగ్ం .... తన్మసి ।			15
ix	యేవృక్షేషు .... విలోహితాః।	అనుష్టుప్	16	

x	తేషాగ్ం	తన్మసి।			15
xi	యే భూతానాం	కపర్దినః।	అనుష్టుప్	17	
xii	తేషాగ్ం	తన్మసి।			15
xiii	యేఅన్నేషు	జనాన్।	అనుష్టుప్	16	
xiv	తేషాగ్ం	తన్మసి।			15
xv	యేపథాంపథి	యువ్యుధః।	అనుష్టుప్	15	
xvi	తేషాగ్ం	తన్మసి।			15
xvii	యే తీర్థాని	నిషఙ్గిణః।	అనుష్టుప్	16	
xviii	తేషాగ్ం	తన్మసి।			15
xix	య ఏతావన్తశ్చ	వితస్థిరే।	అనుష్టుప్	16	
xx	తేషాగ్ం	తన్మసి।		15	
	యజుస్సులనుషఙ్గములతో				
xxi	నమోరుద్రేభ్యో..పృథివ్యాం..అన్నం..దధామి।		అష్టిః (భురిగ్)	65	
xxii	నమోరుద్రేభ్యో..అన్తరిక్షే..వాత..దధామి।		అష్టిః (భురిగ్)	65	
xxiii	నమోరుద్రేభ్యో..దివి...వర్షం..దధామి॥		అష్టిః (భురిగ్)	65	
	ఋక్కులు - ప్రయోగప్రాప్తములు				
(C)	త్ర్యంబకం	మామృతాత్	అనుష్టుప్ ఋక్కు		32
(D)	యోరుద్రోఅగ్నౌ	నమోస్తు।	అనుష్టుప్ ఋక్కు		33
(E)	తముష్టుహి	దువస్య।	నిచృత్త్రిష్టుప్ ఋ.సం. 5-42-11		43
(F)	అయంమే	మర్శన॥	అనుష్టుప్ (ని)		31
(G)	యేతేసహస్రం	యజామహే	అనుష్టుప్ (భు)		33
(H)	మృత్యవే	స్వాహా।	విరాట్		10
(I)	ఓం నమోభగవతే	మృత్యుర్మేపాహి।	ఆర్చీగాయత్రి		18
(J)	ప్రాణానాం	అప్యాయస్వ	ఆర్చీఉష్ణిక్		21
(K)	ఓం నమోరుద్రాయ	మృత్యుర్మేపాహి।	ఆసురీ అష్టిః		14

ఇందులో 'సి' నుండి 'జి' వరకు ఋక్కులు -

A19 -05 - అక్షర విధాన నిర్ణయము

కృష్ణయజుర్వేద (తైత్తిరీయ) శ్రీ రుద్ర - అధ్యాయానిది ఏ ఛందస్సు ?

శ్రీరుద్ర నమకాధ్యాయ ప్రయోగమన్త్రములు - తై.సం. 4 కాం, 5 ప్రపాఠకంలోని మన్త్ర భాగమే గాక వీనియందు మరికొన్ని ఋక్కులు యజుస్సులు చేరియున్న విషయము A19-04 లో చూచియుందురు. ఋఙ్మంత్రాక్షర సంఖ్య, యజుర్మంత్రాక్షరసంఖ్య లెక్కించి, ఋక్కులు యజుస్సులు అను భేదము నిర్లక్ష్యము చేసి చేయబడు నిర్ణయము లెట్లనగా

	అక్షర సంఖ్య	
	ఋక్కులు	యజుస్సులు
1వ అనువాకము	419	---
2,3,4,5,6,7,8,9 అనువాకాలు	---	1640
10వ అనువాకము	498	---
11వ అనువాకం ఎనిమిది అనుషంగములు చేరగా	292	---
12వ మన్త్రమగు యజుస్సు సానుషంగం త్రిః పఠితము కాగా	--	195
ప్రాయోగిక యజుస్సులు		
ఋక్కులు ఎ + బి		80
C నుండి 'G' ఋక్కులు	172	
H నుండి K యజుస్సులు	---	63
	1381 +	1978 =
		3359 అక్షరాలు

3359/32 = 105 అనుష్టుప్పులు ఒక అక్షరం తక్కువగా లెక్క .

A19 -06 - సారాంశము :

